# TELUGU NAVALALLO TELANGANA JANA JEEVANAM

(Research Thesis for the fulfilment of Doctor of Philosophy in Telugu)


BY

**MARAMRAJU UDAYA**

Supervisor:

Dr. C. ANANDA LAKSHMI

HYDERABAD UNIVERSITY



AUGUST 1991

C. ANANDALAKSHMI
READER
DEPARTMENT OF TELUGU
UNIVERSITY OF HYDERABAD

# CERTIFICATE

This is to certify that this dissertation titled **"TELUGU NAVALALLO TELANGANA JANAJEEVANAM"** submitted for the award of the Degree of DOCTORATE IN PHILOSOPHY is a record of research work done by **M.UDAYA** during the period of her study as a RESEARCH STUDENT under my supervision.

PLACE:

DATE :

C. ANANDALAKSHMI
RESEARCH SUPERVISOR

HEAD Department of Telugu
University of Hyderabad, HYDERABAD

31.1.92

# D E C L A R A T I O N

I solemnly declare that th is dissertation titled **"TELUGU NAVALALLO TELANGANA JANAJEEVANAM"** being submitted for the Degree of **DOCTORATE IN PHILOSOPHY** in Telugu is written by me under the guidance of SMT. C. ANANDALAKSHMI, Reader, Department of Telugu, University of Hyderabad, Hyderabad and embodies the results of original research undertaken by me.

It has not previously formed thebasis for the award of any degree, Diploma or such other similar titles.

M. Udaya

PLACE: Secunderabad

DATE :

( M. UDAYA )

# కృతజ్ఞతలు


హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చేరిన నాటి నుంచి నా కన్నివిధాలా సమయోచిత సలహాలను ఇస్తూ, ముందుకు నడిపించిన డీన్, ఫాకల్టీ ఆఫ్ హ్యూమానిటీస్ ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి, నా ఈ పరిశోధనకు పర్యవేక్షకురాల్లై, ఎప్పటికప్పుడు పరిశోధనా మార్గాన్ని నిర్దేశిస్తూ, నాకు సహాయ సహకారాలు అందించిన డా|| శ్రీమతి ఆనందారామం గారికి,

ఇంకా నన్ను అనేక విధాల ప్రోత్సహించిన

ఆచార్య రవ్వా శ్రీహరి గారికి

ఆచార్య కె.కె. రంగానాథ చార్యులు గారికి,

పరిశోధన ఆద్యంతమూ నా తోడు నీడగా నిలిచిన మా శ్రీవారు

మారంరాజు పద్మాకర్ రావు గారికి,

కావలసిన పుస్తకాలనందజేసి, సహకరించిన

డా|| వరవరరావు గారికి

దాశరథి రంగాచార్య గారికి

డా|| ఏటుకూరి ప్రసాద్ గారికి

నిఖిలేశ్వర్ గారికి

వాసిరెడ్డి నవీన్ గారికి

కోరినప్పుడు తగిన సలహాల నిచ్చిన ఆప్తులైన

డా|| శ్రీమతి లావి ప్రేమలతగారికి,

డా|| సుదర్శన్ సింగ్ గారికి,

సిద్ధాంత గ్రంథాన్ని సమర్పిస్తున్న దశలో తగు సూచనలు చేసిన

డా|| వెలుదండ నిత్యానందరావు గారికి

రాధా కృష్ణగారికి,

టైప్ ప్రతి తయారు చేసి ఇచ్చిన

చి|| ప్రేమ్‌కుమార్ గారికి,

నా హార్దిక కృతజ్ఞతలు.

# ఆముఖం

సమాజమెప్పుడూ ముందుకే సాగుతుంది. అయితే నేపథ్య స్థితిని, జరిగిన సంఘటనలను, కలిగిన అనుభవాలను విస్మరించి వెళ్ళదు. అలా వెళ్ళడం అసంభవమే కాక అసాధ్యంకూడా! సమకాలికులకోసం భవిష్యత్తరాలకోసం సామాజికాంశాలను, జరిగిన సంఘటనలను యథాతథంగా రికార్డుచేసి భద్రపరచేవాడు చరిత్రకారుడైతే కళాత్మక దృష్టితో వ్యాఖ్యానించేవాడు సృజనాత్మక రచయిత.

బ్రిటిష్ పాలనలోని ఇండియాలో జరిగిన స్వాతంత్ర్యోద్యమానికి, నిజాం పాలనలోని తెలంగాణాలో తలెత్తిన ఉద్యమానికి ఎంతో అంతరం కన్పిస్తుంది. సిపాయిల తిరుగుబాటు (1857) నాందిగా, స్వాతంత్ర్యోద్యమ (1947) భరత వాక్యంగా సాగిన భారత స్వాతంత్ర్య సంగ్రామానికి ప్రధాన గమ్యం ఒక్కటే. అది ఆంగ్లేయులు ఈ దేశం విడిచి వెళ్ళాలని మాత్రమే కాని తెలంగాణాలో వచ్చిన పోరాటానికి కారణాలనేకం. ఈ పోరాటాల లక్ష్యం నిజాంని గద్దె దింపడం లేక గోల్కొండ ఖిల్లా కింద అతడిని సమాధి చేయడం ఒక్కటే కాదు అది ఒక భాగం మాత్రమే. భూస్వాములు జమీందార్లు, దేశపాండేలు, దేశముఖ్‌లు, పటేల్, పట్వారీలు మొ॥ దోపిడీదార్ల కబంధ హస్తాలనుండి విముక్తి పొంది స్వేచ్ఛావాయువులు పీల్చాలనుకోవడం—

జీవనోపాధికి మూలమైన 'భూమి' ని సొంతచేసుకొని ఆత్మగౌరవంతో బ్రతకాలనుకోవడం —

తరతరాలుగా నరనరాలలో బానిసభావం నిండుకొని అస్థిరకాలుగా విలువదోపిడీ చేయబడి అణగారి పోయిన జాతిలో కలిగిన ఆవేదన —

ప్రబుద్ధమైన చేతన —

గుణాత్మకమైన ప్రగతిశీలమైన పరిణామమే తెలంగాణా పోరాటాలు. ఫ్యూడలిజానికీ భూస్వామ్య దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణా పోరాటాన్ని, ఆర్యసమాజం, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు, కాంగ్రెసుల పాత్ర – రజాకర్లు, నిజాం తదనుయాయులపాత్ర – సామాన్య ప్రజలు నలిగిపోయిన తీరు – కదలి తిరగ బడిన విధం – పోలీసుచర్య పోరాట క్రమాలు – పరిణామాలు మొ॥ విశాలాంధ్ర సిద్ధించాక, ప్రజా రాజ్యం పరిఢవిల్లాక గ్రామ జీవనంలో కలిగిన మార్పులు – మారిన దోపిడీ విధానాలు, కార్మికోద్యమాలు, గిరిజన పోరాటాలు, నక్సలైట్ ఉద్యమాలు మొ॥ వాటన్నింటిని ఎంతో శక్తివంతంగా తెలుగు నవలా కారులు తమ నవలల్లో చిత్రీకరించారు. ఆ పరిస్థితులకు దర్పణం పట్టారు. వట్టికోట ఆళ్వారుస్వామి ప్రభృతులు ఆ పోరాటాల్లో ప్రత్యక్ష భాగస్వాములై కారాగార క్లేశాలు, అజ్ఞాత వాసాలు, అనుభవిస్తూ ఉద్యమాలు నడిపిన వారుకావడంతో వారి నవలల్లో వాస్తవిక దృక్పథం, ఉద్యమ శీలం ప్రతిభావంతంగా ప్రభావ వంతంగా చోటుచేసుకుంది.

వట్టికోట 'ప్రజలమనిషి' 'గంగు', దాశరథి 'చిల్లరదేవుళ్ళు' 'జనపదం' సరిపల్లి 'యుగసంధి' అల్లం రాజయ్య 'ఊరు', 'కొలిమంటుకున్నది', 'అగ్నికణం', 'ఇంకా సింగరేణి మండుతోంది', 'జాతర', 'నల్ల వజ్రం', 'బతుకు', 'బతుకుపోరు', 'కొమురం భీం' మొ॥ నవలలు ఉద్యమ శీలంలో తెలంగాణ జన జీవితాన్ని చిత్రించిన నవలలు. ఇంకా కొన్ని ఉండకపోవు, కాని ఇవి ప్రధానంగా ఆ దృక్పథంలో వచ్చినవి. కనుకనేను వీటినే ముఖ్యాధారాలుగా గ్రహించాను, తెలంగాణ పరిస్థితులను పరిశీలిస్తూ. పోలీసు చర్యకు ముందు ప్రజా జీవితాన్ని ఆనాటి రాజకీయ సామాజిక స్థితిగతులు – పోలీసు చర్య తదనంతరం వచ్చిన ఉద్యమాలను – వాటి రాజకీయ సామాజిక స్థితిగతులు పైన పేర్కొన్న నవలల్లో ఏ విధంగా ప్రతిఫలించబడ్డాయో గుర్తించడం గమ్యంగా నా సిద్ధాంత గ్రంథం సాగింది.

నేను ఈ నవలలు వెలువడ్డ కాల క్రమాన్ని ప్రాతిపదికగా గ్రహించలేదు. చరిత్రలో భాగమైపోయిన తెలంగాణ పోరాటంలో వివిధ దశల కాలక్రమాన్ని ప్రాతి పదికగా స్వీకరించి, ఆ సంఘటనలు ఏ నవలల్లో ఉంటే వాటిని ఉదహరించుకొంటూ ముందుకు సాగిపోయాను.

నా సిద్ధాంత గ్రంథం ఐదు అధ్యాయాలుగా విభక్తమైంది. భూమికా ప్రాయమైన ప్రథమాధ్యాయంలో తెలంగాణలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను విహంగ వీక్షణ ప్రాయంగా సమీక్షించాను.

తెలంగాణకే కాకుండా అసలు భారతదేశానికే ఆయువు పట్టు అయిన పల్లె సీమల్లో పాదుకొని పోయిన అజ్ఞాన దురహంకార దౌర్జన్య సంస్కృతిని నిర్మూలించడానికి చేసిన పోరాటాన్ని ద్వితీయాధ్యాయంలో సవిమర్శకంగా పొందు పర్చాను.

తృతీయాధ్యాయంలో వెట్టి, బేగార్ సంస్కృతి ఫలితంగా పెరిగిపోయిన నగరాలలోనికి పేదలను – కూడుకోసం, కూలీకోసం, పట్నంలో బతుకుదామని వచ్చిన రిక్షాలాగే బడుగువారి 'బతుకు'ల, 'మాయజలతారు'ల్ని, ఆరోగ్యాన్ని బలిపెట్టి బొగ్గుతీసి యజమానులను బలిపించే 'నల్ల వజ్రాల' సింగరేణి కార్మికుల గుండెల మంటలు' ప్రదర్శింప బడ్డాయి.

నాగరికతా లేశం సోకని కార్ఖాన వ్యాపారుల, అధిక పాలనాధికారుల మోసాలకు, పీడింపులకు బలియై పోయే అడవితల్లి ముద్దు బిడ్డల జీవితంలో కల్గిన పరిణామాన్ని, తలెత్తిన చైతన్యాన్ని నాల్గవ అధ్యాయంలో విశదీక రించాను.

దేవదాసీలపేర, వేశ్యలపేర, ఆడబాపలపేర ఇంకా రకరకాలుగా స్త్రీలను లైంగికంగా దోపిడీ చేయడమే గమ్యంగా సాగిపోయిన ఫ్యూడల్ సంస్కృతిని ఎదిరించి నిలవడమే కాకుండా పురుషులకే స్ఫూర్తి దాయినులై తెలంగాణ పోరాటంలో, ఉద్యమాలలో క్రియాశీలక పాత్రలు వహించిన మహిళల చైతన్య శీలాన్ని ఐదవ అధ్యాయంలో ప్రస్ఫుటీకరించాను.

# విషయానుక్రమణిక


| | | పేజి.నెం. |
|---|---|---|
| 1. | తెలంగాణ ప్రత్యేక పరిస్థితులు - తెలంగాణ జన జీవితాన్ని చిత్రించిన నవలలు. | 1 |
| 2. | తెలుగు నవలల్లో తెలంగాణ పల్లె జీవితం | 30 |
| | ఎ. దళితుల 'వెట్టి'- మాలమాదిగల జీవితం | 45 |
| | బి. రైతు పోరాటాలు | 73 |
| 3. | తెలుగు నవలల్లో తెలంగాణ నగర జీవితం - రాజకీయ సంబంధాలు | 118 |
| | కార్మిక జీవితం - పోరాటాలు | 158 |
| 4. | తెలుగు నవలల్లో తెలంగాణ గిరిజన జీవితం | 188 |
| | గిరిజన పోరాటాలు | 294 |
| 5. | తెలుగు నవలల్లో తెలంగాణ స్త్రీల స్థితిగతులు | 247 |
| | ముగింపు | |
| | ఉపయుక్త గ్రంథ సూచిక | 351 |

తెలంగాణ ప్రత్యేక పరిస్థితులు -
తెలంగాణ జన జీవితాన్ని
చిత్రించిన నవలలు.

# తెలంగాణ ప్రత్యేక పరిస్థితులు

ప్రతి జాతికి చరిత్ర వెన్నెముకలాంటిది. చరిత్రను బట్టే వర్తమానం భవిష్యత్తు ఆధారపడి ఉంటాయి. దేశమాత దాస్యశృంఖలాలను తెంచటానికి ఎందరో మహానుభావులు ఉద్భవించారు. వారుచేసిన త్యాగాలు వారు చూపిన కార్యదీక్ష వల్లనే మనకు స్వాతంత్ర్యం లభించింది. స్వేచ్ఛ దొరికింది. యావద్భారతమంతా స్వతంత్ర్యం వచ్చిందన్న ఆనందంతో స్వేచ్ఛా వాయువులు పీలుస్తుంటే హైదరాబాదు సంస్థానంలో మాత్రం నిజాం ప్రభువు భారత పతాకాన్ని ఎగురవేయరాదని, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర్యంగా ఉంటుందని ప్రకటించాడు. నిజాం రాజు వైఖరి స్వతంత్ర భారతావనికి ఒక జటిల సమస్యగా తయారైంది. కాటం లక్ష్మీనారాయణగారి మాటల్లో చెప్పాలంటే
'' భారతావనికి నడిబొడ్డున రాచపుండు పుట్టిందన్న మాట.'' [1]

తెలంగాణను డా॥ దాశరథిగారు ' నా తెలంగాణ కోటి రతనాల వీణ 'గా చెప్పుకున్నా స్వాతంత్ర్యానికి పూర్వం ఆనాటి తెలంగాణ నిజాం దాస్య శృంఖలాల్లో నలిగింది. చాలా దయనీయ స్థితిలో ఉండిన ప్రాంతం. హైదరాబాద్‌లో పోలీసు చర్య జరగక ముందు అప్పటి నిజాం రాష్ట్రంలో అంతర్భాగమైన తెలంగాణ ప్రాంతంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు నెలకొని ఉండేవి, పోలీసు చర్యకు పూర్వం తెలంగాణ ప్రాంతంలో అధికార రూపంలో వున్న చెల్లిన దేవుళ్ళు గ్రామ గ్రామంలో వెలిసారు. వారి అధికార దర్పానికి ఎందరో అమాయక ప్రజలు నామ రూపాలు లేకుండా నశించిపోయారు. ఈ నిరు పేదలు ఆ అధికారుల సంతోషాలకు, భోగ విలాసాలకు ఉపకరణాలుగా మాత్రమే ఉపకరించారు.[2]

'' హైదరాబాద్ సంస్థానపు వైశాల్యం 82,698 చదరపు మైళ్ళు. ఇంగ్లండు స్కాట్లండ్ కలిపిన వైశాల్యాన్ని మించింది. నామ మాత్రపు నైజాం ప్రభుత్వం కూడా రాజ్యమంతటా ఉండేది కాదు. ఈ రాజ్యంలో ప్రభుత్వం వారి సొంత ఖర్చుయానికి ఉండిన సర్ఫేఖాస్ వైశాల్యం 8,100 చదరపు మైళ్ళు. నిజాం బంధువులకు చెందిన పాయెగాల విస్తీర్ణం 3262 చదరపు మైళ్ళు. రాష్ట్రవ్యాప్తంగా ఉండిన 1167 జాగీర్ల వైశాల్యం 11,000 చదరపు మైళ్ళు. ఈ 12, 362 చదరపు మైళ్ళలో ప్రభుత్వం మృగ్యం. [3]

1951 లెక్కల ప్రకారం 90 లక్షలు తెలుగు మాట్లాడే ప్రజలు.[4] తెలంగాణలో 8, మహారాష్ట్రలో 5, కర్ణాటకలో 2 జిల్లాల ప్రాంతాలు ఈ సంస్థానాధీనంలో వుండేవి. నిజాం హైదరాబాదును పరిపాలిస్తున్నపుడు హైదరాబాద్ 2 భాగాలుగా ఉండేది. 1) జాగీర్ ఇలాకా, జాగీర్దార్లు, సంస్థానాధీశులు, ముక్తేదార్ల స్వాధీనంలో ఉన్న ఇలాకాని ' జాగీర్ ఇలాకా ' అనేవారు. ఈ ఇలాకా అధికార్లకు సర్వాధికారాలుండేవి. హైదరాబాద్ రాష్ట్రం వైశాల్యంలో జాగీరు ఇలాకా వైశాల్యం మూడొంతులుండేది. ఈ ఇలాకాలో పన్ను వసూలు చేయడానికి రెవెన్యూ అధికారులు నియమింప బడేవారు. సంస్థానాధీశులు ప్రభుత్వానికి '' పేష్కష్ '' అనే పన్ను చెల్లించేవారు. చిన్న జాగీర్దార్లకు, ముక్తేదార్లకు తమ ఇలాకాలో గ్రామాల్లో భూమి శిస్తు వసూలు చేసే అధికారం ఉండేది. వీరే కరణాలను, పటేళ్ళను నియమించేవారు.

ప్రభుత్వాధీనంలో ఉన్న ప్రాంతాన్ని '' ఖాల్సా ఇలాక '' అనేవారు, వీరిలో తహసీల్దారు, సబ్ ఇన్స్పెక్టరు మొ॥ వారుండేవారు, తహసీల్దార్ పర్యటన అట్టహాసంగా ఉండేది. వారం రోజుల ముందే డేరాలు వేసేవారు. ఆ ఊరి కరణం, పటేండ్లు తదితరులందరూ బాజా భజంత్రీలతో ఊరి పొలిమేర వద్ద హాజరై వారిని ఎదుర్కొంటుండేవారు. తహసీల్ దారుతో పాటు భార్య పిల్లలు, బంధువులు, స్నేహితులందరూ ఉండేవారు. వచ్చిన వారందరికీ భోజన వసతులకు తక్కిన సదుపాయాలను కల్పించడమంతా పటేండ్లవి, కరణాలది. వరుకులు కావల్సిన వస్తువులన్నీ సరఫరా చేయాలి. దీన్ని ' సరూ బరాహి ' అనేవారు. 5

హైదరాబాద్ సంస్థానానికి రాజైన ఏడవ నిజాముకు డబ్బుపై ఎక్కడా లేని ఆశ ! ఇతనికి నజరానాలంటే మోజు. ఇతని ఆధ్వర్యంలో క్రమశిక్షణ, కిందినించి పై వరకెళ్లే అర్హతలు, నిబంధనలు, నియమాలు ఏవీ ఆచరణ యోగ్యానికి కాకుండా పోయాయి. ఏ అధికారి వల్ల తనకు నజరానా ఎక్కువ ముడుతుందో ఆ అధికారి ప్రభువు అనుగ్రహానికి పాత్రుడయ్యేవాడు. తన తండ్రి హయాంలో ఉన్న సాలార్‌జంగ్‌ను ప్రధాన మంత్రి పదవి నుండి తొలగించి తనే స్వయం ప్రభువు, స్వయం ప్రధానిగా పరిపాలన సాగించాడు. సమర్థత అర్హతలు అనే నశించి నజరానాలు సమర్పించుకునే కొలత బద్దను ఒకటి పెట్టుకొని అదే మెరిట్‌గా ప్రభుత్వోద్యోగులను నియమిస్తూ, ప్రమోషన్లు ఇస్తుండేవాడు ఈ పదవులు ప్రభువుగారి ఫర్మాన్ ద్వారా నియమించ బడేవి. ఈ రకంగా నియమింప బడ్డ అధికార్లు ఏ క్రమ శిక్షణకు లోబడి ఉండక తాము ప్రభువుకు మాత్రమే బాధ్యులమని భావిస్తూ డబ్బును సంపాదిస్తుండేవారు. ఈ నజరానాలు ఆరవ నిజాం కూడా

తీసుకునేవాడు, కాని వాటిని తను ఉపయోగించుకునే వాడుకాదు. 7 వ నిజాం మాత్రం తన ఇష్టం వచ్చినప్పుడు ఏ అమీర్ లేక జాగీర్దార్ దేవిడీకో వెళ్ళడం, నజరానా పేరుతో డబ్బును హస్త గతం చేసుకోవడం నిజాం అవలంభించిన పద్ధతి. ఒక ఇంటి యజమానే కాకుండా కుటుంబ సభ్యులంతా నజరానాను చెల్లించవలసిందే. ఈ రాజు అంతటితో ఆగకుండా వారిదగ్గర ఏమైనా విలువైన ఆభరణాలు, విల గల నగలూ ఉంటే నజరానా పేరుతో అవి కూడా కాజేసేవాడు. ఈ రకంగా ఎన్నో కుటుంబాలు బాధలు పడవలసివచ్చేది.[6]

ప్రజాక్షేమం పట్ల పాలకుడైన నిజాంకు ప్రజలపై ఏమాత్రం ఆసక్తిలేదు. ప్రజల సౌకర్యాల నిమిత్తం ఖర్చు చెయ్యవలసి వస్తే సంస్థానం సాధారణ ఆదాయం నుండి ఖర్చు చెయ్యాల్సిందే తప్ప నవాబు ఏ బాధ్యతా తీసుకోడు. దానికొక చిన్న ఉదాహరణ! '' ఒకసారి సర్ఫుఖాస్ జిల్లాలో జిల్లా సంఘ సభ్యులు కొండా వెంకట రంగారెడ్డిగారు ప్రాథమిక పాఠశాల స్థాపించే నిమిత్తం నిజాంగారి అనుమతి కోసం రాసుకున్నారు. అప్పుడు నిజాం' జాగీరు ఆదాయం జాగీర్దారు కుటుంబం ఖర్చులకు నిర్దేశించ బడ్డది. కనుక ఆ డబ్బుతో పాఠశాల ఏర్పరచటానికి వీలులేదు. అందుకొరకు దివానీకి (ప్రభుత్వానికి) వ్రాసుకోవలెను' అనే ఫర్మానును (నిజాంరాజు ఉత్తర్వు) జారీచేశాడు. ఈ ఆధారంతో విద్యాశాఖాధికారికి వ్రాసుకోగా ఆ గ్రామంనుండి మాకు ఎలాంటి ఆదాయం రావటంలేదు. కా బట్టి పాఠశాల నెలకొల్పుటకు వీలు పడదు''.[7] అనే జవాబు వచ్చింది.

ఇదేకాక నిజాంకు సంవత్సరానికి సొంతఖర్చుల నిమిత్తం 70 లక్షలు సంస్థానపు ఖజానా నుంచే ముట్టచెప్పేవారు.

హైదరాబాద్‌లో తప్ప మిగిలిన ఏ సంస్థానంలోను, ఉర్దూ మాట్లాడే ప్రజలు అధిక సంఖ్యలో లేరు, ఉన్నా పదిశాతానికి తక్కువ వుండేవారు. అయినా అది నిజాం రాజ్యం కావడం మూలాన ఉర్దూనే అన్నిస్థాయిల్లో, కోర్టుభాషగా, పరిపాలనా భాషగా చేశారు, తక్కిన అన్ని భాషలు అణచి వేయబడి ప్రాథమిక దశనుండి బోధనా భాషగా ఉర్దూను ప్రజలప్పై రుద్దారు.

పాఠశాలలు ప్రారంభించాలన్నా, గ్రంథాలయాలు నెలకొల్పాలన్నా నిజాంరాజు అనుమతిని పొందాల్సిఉంది. అంతేగాక పాఠశాలల్లో ప్రార్థనా గీతాన్ని ఒకటి పఠింపచేయాలని నిజాం ఆదేశించాడు.

'' తా అబద్ ఖాలిఖె ఆలంయొ రియాసత్ రఖే
తుర్ఝుకో ఉస్మాన్ బసద్ ఇజ్జత్ సలామత్‌రఖే''

"ప్రపంచ సృష్టికర్త ప్రళయం వరకూ ఈ రాజ్యాన్ని ఉంచనీ ఓ ఉస్మాన్ ! నిన్ను నిండు దర్పంతో క్షేమంగా ఉంచనీ." 8 దేశభాషను అణగదొక్కుతూ, పాఠశాలల్పైనా పెట్టుకోనివ్వని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ బోధనా భాషగా పెట్టిన నిజాం క్షేమాన్ని కోరడం, అతన్ని చిరస్థాయిగా ఉండాలని ప్రార్థించటం అత్యవసర అని యువకులు గుర్తించి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఆ నాడు నూటికి ఆరుగురుమాత్రమే అక్షరాస్యులు. మతం ప్రకారం హిందువులు ఒక కోటి 40 లక్షలుండగా ముస్లింలు పదిహేను లక్షలు మాత్రమే ఉన్నారు. జాగీర్దార్ల పరిపాలన చాలా ఘోరంగా ఉండేది. న్యాయనిర్వహణ పోలీసు అధికారులు కూడా వీరితో కలిసి వారందరూ ఆ ప్రాంతానికి సర్వాధికారులుగా చెలామణి అయ్యేవారు. చాలా జాగీర్లలో ల్యాండ్‌సెటిల్‌మెంట్ జరిగేదికాదు. దున్నుకునే వాడికి భూమిస్తైన

పట్టాపాక్కులేక కేవలం శాశ్విత కౌలు దారుగానే ఉండేవాడు. హైదరాబాద్ సంస్థానంలో ముఖ్యంగా జాగీర్దార్ ప్రాంతాల్లో దోపిడీకి హద్దు అదుపు లేక పోయివి. ఈ దోపిడికి పైన బ్రిటీష్ ప్రభుత్వం, వాళ్ళకింద నిజాంనవాబు, ఆ నవాబుకింద జాగీర్దార్లు, జమీందార్లు, పాండేలు, దేశ్ముఖ్‌లు, పటేళ్ళు, పట్వారీలు, వీళ్ళంతా ఒక దొం తరగా ఉండే వారు. అట్టడుగున మగ్గుతున్న నిజాం సంస్థాన ప్రజలందరూ ఈ భారాన్ని మోసేవారు. వీరి జీవితాల్ని చూసిన శ్రీ రావినారాయణరెడ్డిగారు '' ఈ తేళ్ళల కను సన్నలలో మెలిగే స్థానికాధికారులు కూడా ఒకరిని మించి ఒకరు పోటీ పడేవారు''[9] అన్నమాటలు అక్షర సత్యాలు!

వీరేకాక దేశ్ముఖ్‌లు, దేశ్‌పాండేల అమానుష చర్యలు చెప్పనలవికావు. వీరు తప్పుడు పద్ధతులద్వారా సామాన్య ప్రజల భూమిని లాక్కొని వారిని కౌలుదార్లకింద మార్చి వేసారు. వారికి సేరేదార్లు(గుమాస్తాలు) ఉండేవారు. ఈ సేరేదార్లు దొర్లన్న పూర్వకంగా పంటల వసూలు, గ్రామానికి సంబంధించిన సమాచారాలు అందజేస్తూ దొరలకు అన్ని రకాల సేవలు చేసే బంట్లు. తెలంగాణలో వ్యవసాయ కూలీల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉండేది. మక్తేదార్లు, పట్టేదార్లు మొ|| భూస్వాములు వ్యవసాయ కూలీలను నానా హింసలు పెట్టి వారిచేత వెట్టిచాకిరీ చేయించుకునే వారు. ఈ వెట్టి తెలంగాణ ప్రజల రక్తంలో ఎలా ఇంకిపోయిందో క్లుప్తంగా వివరిస్తాను.

## వెట్టి -

తెలంగాణ ప్రాంతం వెట్టి చాకిరీకి పుట్టినిల్లు, వెట్టి విధానమంటే నిర్బంధ చాకిరి, ప్రతిఫలం ఏ మాత్రం లేకుండా నిర్బంధంగా పనిచేయటాన్నే వెట్టి చాకిరి అంటారు.

ఈ వెట్టి చాకిరి అన్ని వర్ణాల ప్రజలందరికీ వర్తించేది. ఈ వెట్టిచాకిరీకి అప్పుడప్పుడు నామ మాత్రపు డబ్బు కొంత ముట్టచెప్పేవారు. నిర్బంధ వెట్టి అన్నప్పుడు అది వంతుల వారీగా ఉండేది. దీనికి గురిఅయ్యేవారు పేరులేని నిరుపేదలు. ఉప వస్త్రానికి నోచుకోని నిర్భాగ్యులు.

దొరగారి బంధువులకు ఉత్తరాలురాసి ప్రయాణాలకు పంపడం, ఉద్యోగుల సరకుల సామాన్లు మోయడం, భూస్వాముల ఇళ్ళలో దీపాలు వెలిగించటం, పక్కలువేయడం, కాళ్ళుపట్టడం ఇవన్నీ వెట్టిలో భాగాలే. వీరిలో హరిజనులే ఎక్కువ, గ్రామాలలో మాల మాదిగలు, చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి మొ॥ ప్రతి పనివారంతా ' వెట్టిచాకిరీ ' చేయవలసి వచ్చేది. వంతు పనివారు ఆ సమయానికి ఇంట్లో లేకుంటే అతని భార్యగాని, తల్లిగాని, మొత్తానికి ఆ కుటుంబంలో ఎవరో ఆ వెట్టి చేయవలసి వచ్చేది. చాకిరీ చేసినందుకు వారికి ఏ విధమైన ప్రతిఫలం ముట్టేది కాదు. ఈ పద్ధతిని ' బేగారీ ' అనేవారు.

ఇంతేగాక అధికారులు గ్రామానికొస్తే ఈ వెట్టి మరింత ఎక్కువ. వీరు గ్రామాలకొస్తే కోళ్ళు, గొర్రెలు తెగాలి, అవి ఉచితంగా రావాలి, దుకాణాలనుండి అధికారులకు సామాను ఉచితంగా సరఫరా కావాలి. తినగలిగినంత తిని మిగిలినవి ఇళ్ళకు తీసుకు పోయేవారు.

దొరగారు కట్టుకునే బంగాళాలు, కొనేకార్లు, చేసుకునే పెళ్ళిళ్ళకు అయ్యే ఖర్చు మామూళ్ళ పేరుతో గ్రామ ప్రజల నెత్తిన రుద్దబడుతుంది. ఎవరింట్లో బిడ్డపుట్టినా, పెళ్ళి జరిగినా, కోడలింటికి వచ్చినా, పిల్ల కాపురానికెళ్ళినా కుటుంబాలలో తగాదాలు వచ్చి తిరిగి సఖ్యపడాలన్నా అపరాధమో బహుమానమో, నజరానాగా దొరగారికి కొంత రుసుము చెల్లించుకోవాలి. అలా ఇవ్వకుంటే ఏవో చిక్కులు,

ఏదో సమయంలో దెబ్బలు తగలక మానవు. పోలీస్ స్టేషన్లో కేడీ కేసును నమోదు చేసారు. బలాత్కారంగా వసూలు చేయడం ఎలాగూ మానరు. తిట్లు, తన్నులు కొసరుగా పడేస్తారు. ఈ దుర్భర జీవితాన్నుంచి శాశ్వతంగా విముక్తి పొందినా అంటే మరణించినా బాడిద పన్ను చెల్లించాలి.

దొరలు ప్రయాణం చేసేప్పుడు బండిముందు పరిగెత్తించడం, కోళ్ళ గుదెట్టడం వంగబెట్టి బండలెత్తడం, ఎండలో నిలబెట్టడం వంటి ఎన్నో క్రూర శిక్షలు విధించేవారు. తెలంగాణలో గుర్రపు ప్రయాణాలు చాలా అరుదు. తహసీలు కార్యాలయానికి సర్కారు పనిమీద పోతున్నప్పుడు పటేల్ పట్వారీలు గుర్రాలమీద పోయేవారు. తమవద్ద గుర్రాలు లేనప్పుడు ఇవి ఎవరిదగ్గరున్నా వెట్టికి తెప్పించుకునే హక్కు వీరికి ఉండేది.

ఈ వెట్టిని స్త్రీలుకూడా అనుభవించారు. స్త్రీలకు మంచి బట్టలు కట్టుకోవడానికి, పూలు పెట్టుకోవడానికి ధైర్యంచాలేదికాదు. దొరైనా దొరసానైనా పిలిస్తే కయ్యంముందు కూర్చున్నా లేచి వెళ్ళాల్సిందే. ఆడబాపలుగా, బానిసస్త్రీలుగా భూస్వామి అవసరాలను, అతనికుటుంబ అవసరాలను, తమచాకిరీతో తీర్చేవారు. పొలాల్లో పనిచేస్తున్నంతసేపూ ఆడవాళ్ళను చంటిపిల్లలకు పాలిచ్చేటందుకు కూడా వెళ్ళనిచ్చేవాళ్ళు కారు. ఆడవాళ్ళను చెరచడం ఆ నాటి భూస్వాములకు సర్వ సాధారణం వీరిని ఎదిరించే,అడిగే ధైర్యం ఎవరికీ ఉండేదికాదు. నిజాం ప్రభువుకు వీటిగురించి తెలిసినా పట్టించుకునే వారుకాదు.

అగ్రకులాలమని చెప్పుకునే బ్రాహ్మణులు కూడా ఈ వెట్టి చాకిరీ నుంచి తప్పించుకోలేక పోయారు. దొరగారి దివాణానికి విస్తళ్ళు కుట్టి పంపడం వారు చేయవలసిన పని![11]

ఆ నాడు బ్రిటీష్ ఇండియా ప్రజలే పౌరహక్కులు లేక అంధకారంలో పడి ఉండే వారంటే, అంతకంటె హీనంగా దేశీయసంస్థానాల ప్రజలు ఉండేవారు. కాని మరీ నికృష్ట జీవితాన్ని గడుపుతూ, స్వేచ్ఛ లేక అడుగడుక్కి నిర్బంధాలకు గురి అవుతూ నిజాం ప్రభుత్వంలో నున్న ప్రజలు హక్కులంటే ఏమిటో తెలియని జీవులు. జాగిర్దార్లకు, జమీందార్లకు ఊడిగం చేయటమే తమ విధి అనుకునే జీవచ్ఛవాలు.[12]

ఈ విధంగా వెట్టి కేవలం బానిసత్వంలోకి నెట్టింది 'నే బాయనుదొర' అన్నది తెలంగాణ రైతాంగానికి ఒక ఊత పదంగా మారి, ప్రజల జీవిత విధానాన్ని అట్టడుగు స్థాయికి దిగజార్చింది ఈ వెట్టి విధానం!

ఇటువంటి పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్న సమయంలో నిజాం సంస్థానంలో ' ఇత్తెహాదుల్ ముసల్మీన్' అను సంస్థ నిజాం ఏర్పాటు చేశాడు. ఈ సంస్థ మొట్టమొదట రాజకీయేతర సంస్థగా ప్రారంభమ్మైంది. ముస్లిములందరిలో ఐక్యత కలిగించడమే ఆ సంస్థ ఆశయంగా పేర్కొన్నారు. హిందువులను ముఖ్యంగా హరిజనులను ఇస్లాం మతంలో చేర్చడంకోసం అంజుమన్ తబ్లీగులిస్లాం అనే సంస్థ ఉండేది. దీనికి నిజాం 20 లక్షలు కేటాయించేవాడట. నిజాం అనల్ మలిక్'' అనే నినాదాన్నిస్తే,'' కృణ్వంతో విశ్వమార్యం'' అన్నది ఆర్యసమాజం సూక్తి!

ప్రపంచంలో అన్ని మతాలకన్నా ఆర్యమతమే ఉత్తమమైనదని చెప్తూ, హిందూ మతాచారాలను, హిందూ సంస్కృతిని హిందూ మతాన్ని నిజాం నవాబు నాశనం చేస్తుండగా దానికి వ్యతిరేకంగా ఆర్య సమాజం ప్రారంభమైంది. నిజాం ప్రభుత్వమత తత్వ విధానాలకు వ్యతిరేకంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి హైదరాబాద్‌కి వచ్చి సభల్లో ఆర్య సమాజ కార్యకర్తలు ఉపన్యాసాలిచ్చేవారు. ముస్లిం పక్షపాత విధానాలను బట్టబయలు చేస్తూ మత హక్కులను సాధించడంకోసం వీరు పెద్ద ఎత్తున సత్యాగ్రహం చేసారు.

ఆర్య సమాజ సంస్థ ప్రజల్లో చైతన్యం కల్గిస్తున్నప్పుడే ఆంధ్రమహా సభలు ఏర్పడ్డాయి. తెలంగాణలో ఆంధ్రమహాసభ ఒక చిన్న సంఘటనతో అంకురార్పణ జరిగింది. 1921 నవంబర్ 12వ తేదీన జరిగిన వివేక వర్ధిని థియేటర్‌లో కర్వే పండితుని అధ్యక్షతలో హిందూ సంస్కార సభ జరిగింది. వారి వారి మాతృభాషల్లో ప్రసంగించవచ్చిన వారిని సభలో కొందరు చప్పట్లు చరిచి వేళాకోళం చేశారు. వేదికపైనున్న సభ్యులు మాడపాటి హనుమంతరావు మొ॥ వారు ఆంధ్రజాతికే అవమానం జరిగినట్లు భావించి 11 మందితో కలిసి అదే రాత్రి ఆంధ్ర జన సంఘాన్ని స్థాపించారు. ఆంధ్ర జన సంఘాలు ఊరూర వెలసి వెట్టిని నిషేధిస్తూ వర్తక సంఘాలు మొ॥ వాటిని ప్రచారంలోకి తెచ్చాయి. ఈ ఆంధ్ర జన సంఘాలన్నింటిని ఒక వేదికమీదకి తీసుకొని వచ్చి ఆంధ్రమహా సభలను ఏర్పరచారుమాడపాటి వారు. ఆంధ్ర మహా సభలు మొత్తం 12 జరిగాయి.

మొదటిది 1930లో జోగిపేటలో జరిగింది. ఆరవ మహా సభలోనే అతివాదులు, మితవాదులుగా బయటపడ్డారు. 11వ మహా సభతో ఆంధ్ర మహా సభ చీలిపోయింది. తర్వాత ఈ సభలు స్టేట్ కాంగ్రెస్‌లో లీనమైపోయాయి. ఆ నాటి హైదరాబాద్ సంస్థానంలో ప్రజలకు రాజకీయ స్వేచ్ఛ లేదు. ప్రజలు చైతన్య వంతులై ఎదురు తిరుగుతారనే భయంతో ప్రతి ఉద్యమాన్ని నిజాం మొగ్గలోనే తుంచి వేసేవాడు. ఎలాంటి రాజకీయ వేదికనైనా అభివృద్ధి చెందనిచ్చేవాడుకాదు. రాజకీయ కార్య కలాపాలపై నిషేధం వున్నందుకు ప్రజలు సాహిత్య సాంస్కృతిక మత పరమైన సంస్థలు స్థాపించుకునేవారు.

ఆంధ్ర మహాసభలు ముఖ్యంగా తెలుగు భాషపరిరక్షణ, గ్రంథాలయోద్యమం వంటి సాంస్కృతిక కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చాయి. వెట్టివంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆందోళన జరిగింది. క్రమక్రమంగా జాగిర్దార్ వ్యవస్థ రద్దు కావాలని, ఫ్యూడల్ రాచరికానికి చిహ్నమైన నిజాం గద్దెదిగాలనేది రాజకీయ నినాదాన్ని లేవదీసింది.

ఈ ఆంధ్రమహాసభలు మొదట విద్యావంతులద్వారా ఏర్పరచబడింది. గ్రంథాలయోద్యమంతో ప్రారంభమైనా రానురాను ప్రజలతో సాన్నిహిత్యం ఏర్పరుచుకుంది. మహా సభలో చీలికలు ఏర్పడటంవల్ల, గ్రామీణ ప్రాంతాలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి మూల కారణాలైన భూ సంబంధాల విషయంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని తలపెట్టింది. మానవుడు కేవలం జీవిక కోసమే కాక అస్తిత్వం కోసం, గౌరవప్రదమైన జీవనకోసం, ఆత్మగౌరవంకోసం, ప్రతిష్ఠకోసం పోరాటాన్ని జరుపుతాడు. అతని నిరంతర అన్వేషణలో ఆరోగ్య ప్రదమైన స్వేచ్ఛా వాయువులు పీల్చాలని, పరితపిస్తాడు.

అందువల్లనే మానవుడు పీడనపై తిరుగుబాటు చేసాడు. గాంధీగారు '' ఒక మనిషి తన శరీరంలాక పేరొకరి కళేబరంలో జీవించే స్థితికి ఎట్లాగైతే ఇష్టపడడో, అలాగే జాతులు కూడా ఇతర జాతులక్రింద పడివుండే పరాధీన స్థితికి ఇష్టపడవు. ఆ జాతులు ఎంత గొప్పవైనా, ఎంత మహిమాన్వితమైన వైనా సరే '' అంటారు ఒకచోట! హైదరాబాదు ప్రజలు అటువంటి పీడనను ఎదుర్కొదలచి నిజాంతో సంసిద్ధపడి, హైదరాబాద్‌ను ఇండియన్ యూనియన్‌లో చేర్చింవారు. సంవత్సర కాలం పాటు జరిగిన ఈ సంగ్రామమే తెలంగాణా పోరాటాలు. ఆంధ్ర మహా సభలు జరుగుతున్నపుడే ప్రజలు సాంస్కృతికంగా, రాజకీయ పరంగా కార్యోన్ముఖులవుతున్న సమయం అది.!

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రజాపోరాటాలు దేశమంతటా వ్యాపించాయి. వివిధ రాష్ట్రాలలో రైతాంగ జనసామాన్యం అనేక తిరుగుబాట్లు చేసింది. 1944లో హైదరాబాద్ సంస్థానంలో పోరాటం తీవ్రరూపం దాల్చింది. నిజాంరాజు బ్రిటిష్ ప్రభుత్వంతో స్నేహ భావంతో ఉండేవాడు. భారతదేశనుంచి బ్రిటిష్ ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌ను వేరు పరచాలన్నది నిజాం ఆశయం. ప్రజలు ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొనడం చూసి వాళ్ళను మున్ననూర్ ఖైదులో నిర్బంధించేవారు. బ్రిటిష్ సామ్రాజ్య ప్రభుత్వానికి తాబేదార్లు అయిన నిజాం సంస్థానాధీశులు, తమ పెత్తనాన్ని, రాచరికాన్ని శాశ్వతంగా కొనసాగించాలనికలలు కన్నారు. ప్రజలను బానిసలుగా చేసికొని సంస్థానంలో జాతీయ భావాలు పొడసూపకుండా అనేక కట్టుదిట్టాలు చేసుకున్నారు. స్టేట్‌లోనికి రాకుండా బయటి వారికి నిర్బంధాలు, నిషేధాలు జారీ చేసారు, ఏ రాజకీయ సాంస్కృతిక సంస్థలను ఏర్పడనీయకుండా, స్వతంత్ర భావాలు వ్యక్తం చేయనీయకుండా వారి నిరంకుశపాలన సాగించారు.

'' సైనికదాడులనైనా అరికట్టవచ్చునేమోగాని, ప్రజల హృదయాంతరాళాలనుండి వెల్లుబికి వచ్చే స్వతంత్రభావ తరంగాలను ఆపజాలరనేది చరిత్రలో రుజువైన సత్యం'' అని మాదల వీరభద్రరావు ఆనాటి ప్రజా పోరాటాన్ని తమగ్రంథంలో వివరించారు.[13] వెట్టికి, ధాన్యంలెవీకి వ్యతిరేకంగా పోరాటం జరిగింది. దొడ్డికొమరయ్య 1946లో మరణించడంతో పోరాటం పతాకస్థాయిని అందుకుంది. అదేకాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం రాజీలేని పోరాటాన్ని బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా చేపట్టింది.

ఏడవ నిజాం యొక్క పరిపాలనలో రాష్ట్రం ఆర్థిక పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించినా వేళ్లూనుకుపోయిన ఫ్యూడల్ వ్యవస్థ వల్ల సామాన్య ప్రజానీకానికి పెద్దలాభం కలగలేదు. '' పటేల్ పట్వారీలనబడే గ్రామాధికారులు వందలాది ఎకరాలు సంపాదించుకొని, ఫ్యూడల్, భూస్వాములుగానే ఉండిపోయారు. ఈ విధంగా వాస్తవంగా దున్ని పండించే రైతు కౌలుదారి స్థితికి దిగజార్చబడ్డాడు. వీరి పుణ్యంవల్ల యావత్తు తెలంగాణ ఎండిపోయిన గడ్డివాములా తయారైంది. అది మంటలు లేపటానికి ఒక అగ్గిపుల్ల కోసం ఎదురు చూసింది. అగ్గిపుల్లను ఎవరుగీసి పారవేసినా గడ్డివాము భగ్గుమంటుంది.''[14] ఆ అగ్గిపుల్లనుగీసినవాళ్లే కమ్యూనిస్టుపార్టీ. ఈ పార్టీవాళ్లు గ్రామాలను రక్షించుకోవటానికి ప్రజలందరికీ శిక్షణలు ఇచ్చారు. కర్రలు, వడిసెలు, రాళ్లు, ఉపయోగించటం నేర్పారు. భూస్వాముల గుండాలదాడులనుండి ఎన్నో గ్రామాలను రక్షించారు.

నిజాం తన సంస్థానం స్వతంత్రంగా ప్రకటించడంతో రజాకార్లు దోపిడీకి, హత్యలకు నియమింపబడ్డారు. నిజాం ప్రభుత్వం పోవాలని, నిజమైన ప్రభుత్వం రావాలని ప్రజలు ప్రతిఘటించారు. ప్రజల ప్రతిఘటనను గమనించి

ఏడాది గడవక ముందే యూనియన్ సైన్యాలు నిజాం సంస్థానంలో ప్రవేశించాయి. 1948 సెప్టెంబర్ 13 న పోలీస్ చర్య జరిగింది. 13 నుండి 17 వరకు జరిగిన ఈ పోరాటంలో నిజాం లొంగాడు. కాళోజి వ్రాసిన '' మనకొంపలార్చిన, మనస్త్రీలను చెరచిన, మనపిల్లలను చంపి మనల బంధించిన మాన వాధములను, మండలాధీశులను కండ కండగ కోసి కాకులకు వేయాలె, కాలంబురాగనే కాటేసి తీరాలె.''[15] అన్న మాటలకు కార్యరూపానిచ్చారు.

నిజాం పతన మై సైనిక ప్రభుత్వం ఏర్పడిన పిదప కూడా రాష్ట్రంలో కమ్యూనిస్టు సాయుధ పోరాటం కొనసాగింది. ప్రజల ప్రతిఘటనకు తట్టుకోలేక భయపడిపారిపోయిన గ్రామాధికారులు సైన్య సహాయంతో తిరిగి గ్రామాల్లో ప్రవేశించారు. కమ్యూనిస్టులు నిజాం వ్యతిరేక పోరాటంలోనే కాంగ్రెసు కార్య కర్తలపై దాడులు చేయటం ప్రారంభించారు.[16] నెహ్రూ ఈ విషయమై చర్చలు జరపడానికి వచ్చినపుడు పార్టీ వారు దాన్ని నిరాకరించారు. రావినారాయణరెడ్డిగారు '' ఆ సందర్భములో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు అసంభవమైయుండేవికావు. ఇటువంటి చర్చలు జరుపటానికి పండిత నెహ్రూ ప్రత్యేక ప్రతినిధి శ్రీ ద్వారకా నాథ్ కట్జూ ఇక్కడికి వచ్చిరి. ఐతే నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోయడమే ఆనాటి కమ్యూనిస్టుల ప్రధాన అవగాహన అవడంవల్ల ఆయనతో చర్చలకు నిరాకరించారు''[17] అని తమ గ్రంథంలో తెలియజేసారు.

ఈ సాయుధ పోరాటం 5 సంవత్సరాలు సాగింది. కమ్యూనిస్టులు ప్రాణ రక్షణ కోసం అడవుల్లోకి వెళ్లాల్సి వచ్చింది. చాలా మంది కమ్యూనిస్టులు చనిపోవడంతో పోరాటం సన్నగిల్లింది. గ్రామస్థులను వేరి అచాకే

తెలుస్తుమని బాధించేవాళ్ళు.[18] గ్రామస్థులు నలిగి వాడలిపోయారు, జాతీయ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతుందనే సమాచారం జనానికి తెలిసింది. ఆ రకంగా ప్రజలు కమ్యూనిస్టుల్ని విరసించారు. '' పోలీసు చర్య అనంతరం పోరాటంలో ప్రజల పాత్ర సన్నగిల్లటం ప్రారంభమ్మైంది. వారు స్వయంగా పాల్గొనడం మానివేశారు. అందువల్ల ఆ పోరాటానికిగల ప్రజాస్వభావం పోయివరకు అది కొద్దిమంది దళ సభ్యులు సాగించే వ్యక్తిగత హింస కిందికి దిగజారింది. ఈ నాటి నక్సలైట్ల ఉద్యమ స్వభావమదిప్పే. పోరాటంసాగించవలెనన్న అభిప్రాయం కొందరు వ్యవసాయ కూలీలు, పేద రైతులకు ఉండేవి. ధనిక వర్గం, మధ్యతరగతి రైతుల వ్యతిరేకత వలన వారు 'ఏమీ చేయలేకపోయారు'' అని రావినారాయణరెడ్డిగారు తమగ్రంథంలో తెల్పారు.[19] ఆ రకంగా 1951లో పోరాటం ఉపసంహరించుకోబడింది.

1952లో తెలంగాణలో పరిస్థితి మారింది. జనరల్ ఎలక్షన్స్‌లో కమ్యూనిస్టులు అధిక స్థానాలని సంపాదించారు. కాంగ్రెసు పార్టీవారు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి జమీందారీ జాగిర్దారీని రద్దు చేసారు.

1954లో భూములు లేని వాళ్ళకు భూముల్ని పంచే కార్యక్రమాన్ని వినోభాజీ భూదానోద్యమం పేరుతో ప్రారంభించారు. కొంతవరకు మాత్రమే ఇది ప్రయోజనాన్నిచ్చింది. లేనివాళ్ళు లేనివాళ్ళు గానే ఉండిపోయారు.

తెలంగాణలో ఉద్యమాలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. ఫ్యూడల్ భూస్వామ్య సంబంధాలనుండి విముక్తి పొందడానికి ప్రయత్నాలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి.

ఈ ఉద్యమాల్లో పేర్కొనదగింది నక్సలైట్ ఉద్యమం. పశ్చిమబెంగాల్‌లోని నక్సల్‌బరీలో తలెత్తిన ఉద్యమంతో "దున్నేవాడిదే భూమి" అన్న నినాదానికి మళ్ళీ ప్రాముఖ్యం వచ్చింది. రాజ్యాధికారాన్ని తుపాకీ గొట్టం ద్వారా సాధించుకోవాల్సిందే తప్ప పార్లమెంటరీ ద్వారా వీలు కాదని (Power comes out of the barrel) నక్సలైట్ పోరాట ఉద్దేశం. మధ్యలో 1969 - 1972 ప్రాంతంలో తెలంగాణా ఆంధ్ర వేర్పాటు ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమం లోపభూయిష్ఠంగా తయారయి చప్పగా చల్లారిపోయింది.

ఈ రైతాంగపోరాటం శ్రీకాకుళం, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని రైతాంగ పోరాటాల్లో పునరుజ్జీవనాన్ని పొందింది. రైతాంగాన్ని సంఘటితంచేయటాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ 1972లో తెలంగాణా జిల్లాల్లో రైతుకూలీ సంఘాలను నిర్మించింది. ప్రజలు భూమి మీదహక్కు కోసం పోరాటాలు చేస్తున్నారు. దొరల ఆధీనంలో వున్న పట్టాలను ఆయా వృత్తుల వాళ్ళు సాగుకు తెచ్చుకోవటం, తమ హక్కుల సాధనకోసం బంజరు భూముల పట్టాలకోసం పోరాటాలు, దొరలను, గుండాలను ప్రతిఘటించటం, కూలీరేట్ల పెంపుదలకు సమ్మె కట్టడం, అక్రమంగా పోలీసులు పెట్టే చిత్రహింసలకు, కుట్రకేసులకు గురిఅవుతూ తమ అంతిమ విజయంకోసం పోరాటాలు సాగిస్తూనే వున్నారు.

తెలంగాణా రైతాంగ పోరాటానికి మరొక ముఖం గిరిజన రైతాంగ పోరాటం. దీనికి 1857కి ముందే చరిత్రవున్నా 1858లో గోండు తిరుగుబాటు జరిగింది. తిరిగి 1940లో కొమరంభీంని ఉరి తీసి చంపడంతో అణచివేయబడింది.

1975 తరావత సి.పి.ఐ. సహాయంతో రైతుకూలీ సంఘాలుగా సంఘటితమై ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్‌లో సభను పెట్టుకొంది. కొందరి ఆదివాసుల మరణంతో పోరాటం ఉధృతమైంది.

ఈ పోరాటాలక్రమాన్ని చూసున్నప్పుడు రమణారెడ్డిగారు '' తెలంగాణ పోరాటం దీర్ఘకాలిక పోరాటం భారత పీడిత ప్రజల లాంగ్ మార్చ్ '' అన్నమాటలు అక్షర సత్యాలనిపిస్తాయి.[20] కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 - 51 వరకు ఈ 5 సంవత్సరాలకాలంలో ఇదివరకెన్నడూ లేనంతగా ఏ ఉద్యమకాలంలో కూడ లేనంతగా సాహిత్య సాంస్కృతిక సంచలనం ప్రజాజీవితాన్ని ప్రభావితంచేసింది.[21]

తెలంగాణలో ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో, ప్రజలు తమ జీవనాన్ని సాగిసున్నప్పుడు దానిని ప్రతిబింబిస్తూ కొన్ని నవలలు వెలువడినాయి. ఆనాటి సంఘటనలు, పోరాటాలు యథాతథంగా చిత్రింపచేయడం ఈ నవల్లోని విశిష్టత. వీటిలో రాజకీయోద్యమాలు, సాంఘిక సంఘర్షణలు స్పష్టంగా కన్పిస్తాయి. ఈ నవలలు తెలంగాణ ప్రజా జీవితంలో వచ్చిన మార్పుల్ని, సంఘర్షణల్ని చిత్రించాయి. వీటిలో కొన్ని నవలలు స్థూలంగా సామాజిక స్వరూపాన్ని కల్గి ఉన్నా, చాలామటుకు రాజకీయాన్ని ప్రాధాన్యం చేస్తూ వెలువడ్డవి. ఈ నవలల్లో, కొన్ని పోరాట కాలంనాటి తెలంగాణ సమాజాన్ని కథావస్తువుగా తీసుకుని కథనడిపించినవి. తెలంగాణ పోరాట కాలం తరావత నున్న పరిస్థితులను, నాటి గ్రామీణ జీవితాన్ని, కార్మిక జీవితాన్ని విశ్లేషిస్తూ రాసిన నవలలు మరికొన్ని ! నవల పుట్టుకకు దోహదమైన సమకాలీన సమాజాన్ని వాస్తవిక దృక్పథంతో రచయిత విశ్లేషించడంవల్ల, "సమస్యను విశదీకరించడానికి, లోతుగా చిత్రించడానికి అనువైన చారిత్రక, రాజకీయ,

ఆర్థిక, సామాజిక, నైతిక, తాత్విక విషయాల్ని అఖరికి మనస్తత్వాన్ని కూడా చిత్రించకల్గి, సమగ్రసామాజిక చైతన్య ప్రతిబింబకరణ మాధ్యమంగా విశిష్టతను సంపాదించుకొంది నవల. గొప్ప నవలను ఆధునిక మహాకావ్యం అనీ, గద్య రూపంలో ఉన్న మహేతిహాసం అని అంటారు విమర్శకులు'[22] అని నవలను పరిచయం చేసిన పి. సంజీవమ్మగారి మాటలు ఈ తెలంగాణా నవల లన్నింటికి సరిగ్గా అమరు తాయని నా ఉద్దేశం.

ఆంగ్లేయుల ప్రభావంవల్ల వచ్చిన ప్రక్రియలలో నవల ఒకటి. ఈ నవలల్లో వస్తు వైవిధ్యంవుంది. సామాన్య మానవుడు కథానాయకుడు అయ్యాడు. సామాన్య స్త్రీ కథానాయిక అయింది. నవలల్లో సామాజిక పరిస్థితి నిక్షిప్తమయి వుంది. భిన్నదశలలో పరిణామం చెంది ఉన్నత దశను చేరుకొంది. ఈ రకంగా నవల సమాజ జీవిత చిత్రీకరణ సమర్థంగా రూపొందించుకుంది.

ఈ నవలలు, పాత్రపోషక ప్రధానంగా రాయటం జరిగింది. పాత్ర కోసం సన్నివేశాలు కల్పించటం, కథ అల్లటం, ఇతివృత్తం రూపొందించటం, వస్తువు ఏర్పరచటం, ఇవన్నీ ఒక పాత్రవల్ల చేయటం ఒక ప్రత్యేక విధానం. ఉదాహరణకి 'జాతర' నవల్లో రాధ కోసం 'జాతర' ను సృష్టించారు రచయిత.

నవలల్లో ఉద్యమపాత్రలను ప్రవేశ పెట్టి నవలల్లో జాతీయోద్యమ ప్రభావం చూపించారు కొందరు రచయితలు. సమాజ స్థితిగతుల్ని చక్కగా అవగాహన చేసుకున్న రచయితలు తమ రచనలోని పాత్రలన్నీ సమాజంనుంచి ఉద్భవించే విధంగా వాటిని నడిపించారు. వారి పాత్రలు కన్న గొడుగులు కాకుండా కలకాలం నిలిచే అపూర్వ పాత్రలను సృష్టించారు. పురాణ కథల్లోనైతే వున్నటువంటి పాత్రలు గాకుండా

నిత్య జీవితంలో ఎలా వుంటాయో అలా పాత్రలను చిత్రీకరించే సామర్థ్యం వీరిలో వుంది. సంఘంలో తనకు తెలిసిన మనిషిని పాత్రగా మలచటంతోపాటు ఆ మనిషిని యథాతథంగా ఆ పేరుతోనే తన నవల్లో పాత్ర చేయటం జరిగింది. దాశరథి రంగాచార్యగారి ' చిల్లరదేవుళ్ళు ' నవలలో మాడపాటి హనుమంతరావు గారు ఈ సృజనాత్మక సాహిత్యంలో ఒక పాత్రగా మనకు గోచరిస్తారు. మరికొన్నిటిలో అవసరం వచ్చినపుడు రచయితే ఉద్యమకారుడుగా దర్శనమిస్తాడు. ' ప్రజలమనిషి ' నవలలో వటీకోట ఆళ్వారుస్వామిగారు కంఠీరవం పాత్రద్వారా దర్శనమిస్తాడు.

జమీందార్ల, జాగీర్దార్ల పాత్రలను తీసుకురావటానికి గ్రామీణ వాతావరణంతో పాటు గ్రామ ప్రజల్నీ పాత్రలుగా చేసి నవల అంతా పేర్చటం ఈ నవలల్లో విశేషం.

1938 - 1940 ప్రాంతాల మధ్య తెలంగాణాలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటాలు, ఉద్యమాలు భూమి సమస్యలు నవలల్లో చిత్రింప బడ్డాయి. ఆ పోరాటాలు, భూస్వాముల దౌర్జన్యాలు, మతంమార్పిడి, గ్రంథాలయ ఉద్యమాల స్వరూపం గురించి ప్రజలమనిషి, గంగు, చిల్లరదేవుళ్ళు నవలల్లో చూస్తాం. వర్గ సంఘర్షణ, కార్మికుల సమస్యలు, వాళ్ళ బాగోగులను గురించి యుగసంధి, మరియులలాలు, మొ॥ వాటిలో చూడవచ్చు. అందుకే నవలను గురించి

పురాణ గాథలు నవలలు కాకూడదని వీరేశలింగం పంతులుగారు ఆనాడే చెప్పారు. '' ఎవరు నమ్మినను ఎవరు నమ్మకపోయినను వాస్తవమును మరుగుపరచక చెప్పుట చరిత్రకారుని విధాయక కృత్యము, పురాణగాథలయందువలె మనుష్యులు లేడిరూపము ధరించిన రని కాని, పురుషులు కేవల స్త్రీలుగానే మారుతారనిగాని అసాధ్యమైన సంగతి యుండెడియు దెలుపబడ లేదు'[23] అన్నారు. కాబట్టి పంతులుగారి ఉద్దేశం చరిత్రకారులంటే నవలాకారులని మనం అన్వయించు కోవాలి. తెలుగు నవలా వస్తువు సమాజమంత విస్తృతంగా సమాజ జీవితమంతా చిత్రిస్తూ సామాజిక చైతన్యకారకంగా వుంది.

వట్టికోట, దాశరథి, అల్లంరాజయ్య, బొల్లిముంత శివరామకృష్ణ మొ॥ వారందరూ తమ చుట్టూవున్న మనుషుల్ని యథాతథంగానో, లేదా కొద్దిమార్పులతోనో తమ నవలా సాహిత్యంలో పాత్రలుగా మలిచారు. వీరిపాత్రలన్నీ వాస్తవానికి సమాజంలో తమ కాలంలో వారి చుట్టూ జీవించిన వ్యక్తులు.

తెలంగాణా ప్రజాజీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని వట్టికోట, మహీధర, బొల్లిముంత, పసుపులేటి, లక్ష్మీకాంతమోహన్ గార్లు నవలలు రచించారు. వీరు తమ నవల లన్నింటిలోనూ స్వాతంత్ర్యానికిముందు నిజాం పరిపాలనలోనణచబడిన ప్రజానీకాన్ని భూమి సమస్యని ప్రధానంగా తీసుకొని రచించారు. 'సింహగర్జన' రచయిత లక్ష్మీకాంత్ మోహన్‌గారు మాత్రం పోలీసుచర్య కూడా తమ నవలో రూపొందించారు. తర్వాత దాశరథి రంగాచార్య 1948నుండి1968 వరకు తెలంగాణా చరిత్రను జనపదంలో నవలద్వారా తెలియజేసారు.

నా ఈ పరిశోధనాంశంగా తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ జనజీవనానికి సంబంధించిన నవల లను తీసుకోవటం జరిగింది. ఈ నవలల్లో కొన్ని ప్రజారాజకీయ నవలలైతే మరికొన్ని మధ్య తరగతి వారి జీవితాన్ని చిత్రించినవి.

వరవరరావుగారు '' తెలంగాణ విమోచనోద్యమ నవలల్లో అన్నిటిగురించి పరిశీలన చేయడం కూడా ఈ పరిశోధనా పరిధిలో లేదు, 1956కు పూర్వం రచింపబడిన, నాటికొనసాగింపే అయి 1962 దాకా రచింపబడిన నవలలను మాత్రమే స్వీకరించడమైనది.'' అని తమ సిద్ధాంత గ్రంథంలో తెలియజేశారు.[24] ఆ నవలలు ప్రజలమనిషి, గంగు, ఓనమాలు, మృత్యువునీడల్లో, మృత్యుంజయులు, సింహగర్జన, ఈ ఆరు నవలలు పోరాట కాలంనాటి తెలంగాణ సమాజాన్ని కథావస్తువుగా కథనపరిచినవే. ప్రజలమనిషి నవలలో 1935- 1940 వరకు తెలంగాణ ప్రజా జీవితం కన్పిస్తుంది. 1940-45 వరకు ' గంగు ' లో, 1947 నుంచి ఓనమాలులో, మృత్యువునీడల్లో, మృత్యుంజయులు, నవలల్లో తెలంగాణ ప్రజా జీవనం కన్పిస్తాయి. వెట్టితోపాటు, వివిధ సమస్యల్ని చిత్రించడంతోపాటు యూనియన్ మిలటరీ పోలీసు ప్రవేశం, తర్వాత పరిస్థితుల్ని కూడా చిత్రించిన నవల ' సింహగర్జన '.

వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజలమనిషిలో తెలంగాణలో ఆంధ్రమహాసభ, గ్రంథాలయోద్యమ, 1938లో కాంగ్రెసు పుట్టుక, రాజకీయ పోరాటాలను చూస్తాం, సంభాషణల్లో పాత్రలచేత తెలంగాణ సర్వసామాన్య భాష ప్రయోగించటం వలన నవల శిల్పం దృష్టితో సజీవంగా ఉంది. వీరి రెండోనవలే ' గంగు ' ఇది అసంపూర్ణ నవల, ప్రజల మనిషి వలెనే గంగు కూడా తెలంగాణ రాజకీయ ప్రజా

ఉద్యమాలను చిత్రించింది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాటాన్ని ప్రారంభించడానికి ముందు దశ ఈ నవలలో కన్పిస్తుంది. ఈ రెండు నవలల తర్వాత మహీధర రామ్మోహనరావు 'ఓనమాలు' (1956) 'మృత్యువు నీడలో' (1957) అనే నవలలను తెలంగాణ ఉద్యమాన్ని చిత్రిస్తూ రచించాడు. వీరు స్వయంగా ఆ సమయంలో తెలంగాణను చూడలేదు. ఉద్యమంలో పాల్గొనలేదు. పార్టీ పత్రికలో పనిచేయడం వల్ల పరిచయమైన వ్యక్తుల అనుభవాలతో సంఘటనతో ఈ నవలలను రాసారు. <u>ఓనమాలు</u> నవలలో నిజాం ప్రభువు చేతుల్లోంచి తెలంగాణకు విమోచన కల్గించాలని, జమిందార్, జాగిర్దార్ వ్యవస్థ రద్దై దున్నే వాడిదే భూమి కావాలనే కమ్యూనిస్టు ఉద్యమం కన్పిస్తుంది. దీనికి కొనసాగింపే మొదట ' దావానలం ' పేరుతో వచ్చిన ' మృత్యువునీడలో ' అనే నవల !

'' ప్రజాకార్యకర్తలు ముఖ్యంగా కమ్యూనిస్టులు రహస్యంగా సంచరిస్తూ రహస్యంగా కార్యకలాపాలను సాగిస్తూ వాళ్ళు వేసే ప్రతి అడుగు ' మృత్యువునీడలో ' లాగా ఉన్నదని సూచించడానికి రచయిత ఈ పేరును పెట్టాడు '' 25

తెలంగాణ రైతాంగ పోరాటాన్ని చిత్రించిన మొట్ట మొదటి నవల 1947లో బొల్లిముంత శివరామకృష్ణ రచించిన "<u>మృత్యుంజయులు</u>'' ఈ నవల నిజాం పాలనలో ఆంధ్రమహాసభలు, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో చైతన్యవంత మవుతున్న రైతుల ఉద్యమాలను రచయిత పేర్కొన్నారు. నవల చివరలో సాయుధమైన మిలిటరీని ఎదిరించడానికి సాయుధపోరాటమే జరగాలని రచయిత సూచించాడు.

'' భూస్వామ్య దోపిడీ వ్యవస్థ ప్రజల పాలిట మృత్యువని, చాలా కాలంగా మృత్యువు కోరల్లో చిక్కుకున్న ప్రజల్లో మృత్యువును జయించాలనేది రూపం ధరించి శక్తిగా

మారిందని సూచించడానికి రచయిత ఈ నవలకీ పేరు పెట్టాడు'' [26]

తెలంగాణ రైతాంగ పోరాటంగురించి వచ్చిన నవలల్లో 'సింహగర్జన' రెండు విధాల ప్రత్యేకమైన నవల. పోలీసుచర్య తర్వాత యూనియన్ పోలీసులకు మిలిటరీకి వ్యతిరేకంగా రైతాంగం చేసిన పోరాటం ఈ నవలలో చిత్రించారు రచయిత.

ఉద్యమం జరుగుతున్నప్పటికన్నా తర్వాత కాలంలో ఆ ఉద్యమాన్ని గురించి సంపూర్ణమైన అవగాహన, సక్రమమైన ఆలోచన ఏర్పడుతుంది. అందువల్లనే ఉద్యమ కాలంలో కన్నా దాని తర్వాత ఉద్యమాన్ని వ్యాఖ్యానిస్తూ, విశ్లేషిస్తూ, క్రమ సురూపాన్నిస్తూ కొన్ని నవలలు వచ్చాయి. ఈ నవలలు ఉద్యమాన్ని అవగాహన చేసుకోవటానికి తోడ్పడుతాయి. 1946-48లో జరిగిన తెలంగాణ ఉద్యమాన్ని పోరాటాన్ని చిత్రిస్తూ 1950 తర్వాత చాలా రచనలు వచ్చాయి. డా॥ భాస్కర భట్ల కృష్ణారావు రచించిన యుగసంధి ఒకటి. ఈ నవల్లో ఆంధ్రమహాసభలు, రజాకార్ల దురాగతాలతో పాటు దేశ రాజకీయాలు కూడా చోటు చేసుకున్నవి.

దాశరథి రంగాచార్య రచించిన 'చిల్లరదేవుళ్ళు' అన్న నవల 1943కు పూర్వ భూస్వాముల పాలక వర్గాల దౌర్జన్యాలను చిత్రిస్తూ 1970లో వచ్చింది. ఈ చిల్లర దేవుళ్ళు నిజాంపాలనలో వున్న దేశ్‌ముఖ్‌లు, పటేళ్ళు, పట్వారీలు, వాళ్ళ అధికారంతో దౌర్జన్యంతో సామాన్య ప్రజలు నలిగిపోయిన విధానాన్ని రచయిత ఈ నవల ద్వారా మన కళ్ళముందుంచారు. వీరు తెలంగాణ ప్రజా జీవితాన్ని నవలల్లో చూపించారు. వీరి 'మోదుగుపూలు' నవలా ఇతివృత్తం కూడా నిజాం పరిపాలనలోని దౌర్జన్యమే! ఇది 1971లో వెలువడింది. ఈ నవల్లో రజాకర్ల దురాగతాలు, ఉద్యమాలు వివరించబడ్డాయి.

వీరిదే మరొక రచన 'మాయజలతారు' ఈ నవల ముఖ్యంగా నగర జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. 'మోదుగుపూలు' కొనసాగింపే 'జనపదం' (2 భాగాలు) అని చెప్పుకోవచ్చు, 1948 - 68 దాకా తెలంగాణ జీవితంలో వచ్చిన మార్పుల్ని పరిణామాల్ని, ఉద్యమాల్ని 'జనపదం' వివరించింది. రంగాచార్య తెలంగాణ ప్రజా జీవితాన్ని తన నవలల్లో దర్శింపచేశారు. తెలంగాణ ప్రజల విరాట్ రూప దర్శనమే వీరి నవలలకు మూలం. కమ్యూనిస్టు పార్టీ తర్వాత నక్సలైట్ పోరాటం ఉధృతం దాల్చింది. అప్పుడే తెలంగాణలో వేర్పాటు ఉద్యమం 'ప్రత్యేక తెలంగాణ' కోసం మొదలైంది. అవగాహన లోపంవల్ల ఏర్పడిన ఆ ఉద్యమాన్ని ఇతివృత్తంగా తీసుకొని నవీన్ 'ముళ్ళ పొదలు' రచించారు. ఈ నవలలో నిరుద్యోగ సమస్యను చిత్రిస్తూ యువకుల్లో ప్రబలిన అసంతృప్తిని కూడా పేర్కొన్నారు.

ఈ వేర్పాటు ఉద్యమం సాగుతున్నప్పుడే పోరంకి దక్షిణామూర్తిగారు 'ముత్యాలపందిరి' ని రచించారు. ఈ నవల తెలంగాణ మాండలికాన్ని తీసుకొని వ్రాసిన ఒక ప్రణయగాథ అయినా దీన్లో పద్మశాలీల జీవితం, వేర్పాటు ఉద్యమ ప్రసక్తిని కూడా మనం గమనించవచ్చు. 'పక్షులు', పుత్తడి' నవలల్లో కూడా తెలంగాణ జీవితాన్ని దర్శించవచ్చు. 'పుత్తడి' అన్న నవలలో మురికి పేటలను చక్కగా చిత్రీకరించారు.

నక్సలైట్ పోరాటాన్ని ఇతివృత్తంగా 'దున్నేవాడిదే భూమి' నినాదాన్ని సాహిత్యంలోకి ప్రవేశపెట్టి రచనలు చేసారు. గ్రామాల్లో జరుగుతున్న పోరాటాలను మనం ఈ నవలల్లో చూడొచ్చు. రైతాంగ జీవితానికి సంబంధించిన నవలల్లో సరిపల్లి కృష్ణారెడ్డి రచించిన 'ఉప్పెన' తిరునగరి రామాంజనేయులు 'సంగం' అల్లంరాజయ్య వ్రాసిన 'ఊరు' 'అగ్నికణం,' 'కొలిమంటుకున్నది' అన్న నవలలు గ్రామ జీవితాన్ని

చిత్రిస్తూ, స్త్రీ పాత్ర ప్రధానంగా ఉన్న నవలలు. బోయ జంగయ్య 'జాతర' సి.హెచ్.మధు 'తూరుపు ఎరుపులో' మన దేశంలో పారిశ్రామిక ఉద్యమాలు ఎన్ని వచ్చినా పకడ్బందీగా ఉన్న పారిశ్రామిక నవల తెలుగులో ఇంతవరకు రాలేదు అంటే ఇంకా ఫ్యూడలిజంలోనే ఉన్నామనిపిస్తుంది. పోరాటం సమాజంలో అంతర్భాగం కాలేదు. కార్మిక సమస్యలను గురించిన నవలలు ఇప్పుడిప్పుడే తెలుగులోకి వస్తున్నాయి. సింగరేణి కార్మిక జీవితం గురించి జాతశ్రీ 'సింగరేణి మండుతోంది' అన్న నవల రాయగా, పవన్ కుమార్ 'నల్ల వజ్రం' అనే నవలను రచించారు. ఈ రెండే కాక బీడి కార్మిక పోరాటం గురించి బి.యస్. రాములు 'బతుకు పోరు'ను నవలీకరించాడు. నగర జీవితాన్ని ప్రతిబింబిస్తూ తిరుపతయ్య 'బతుకు'ను రచించారు.

తెలంగాణ నగరాలలో, పట్నాలలో కాంగ్రెసు కమ్యూనిస్టుల రచయితలు పోరాటాలను దృష్టిలో పెట్టుకొని రాసిన నవలలు కొన్నైతే గ్రామాలలో గిరిజన ఉద్యమాలను, అడవిలో గిరిజనులు తమ భూములకోసం జరిపే పోరాటాన్ని చిత్రించే నవలలు మరికొన్ని ! వీటిలో అల్లం రాజయ్య, సాహు కలిపి రచించిన 'కొమరం భీం' అన్న నవల వసంతరావు దేశపాండే 'అడవి' సాధన 'అడవిలో అన్నలు' పులి ఆనందమోహన్ 'వసంతగీతం' అన్నవి.

కొమరంభీం రచయితలో, అల్లం రాజయ్య గిరిజన ఉద్యమ సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసినవాడు, సాహు గిరిజనోద్యమాన్ని రాజకీయ చైతన్యంతో నడిపి జైలులో వున్న వాడు.

ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రవెల్లి గ్రామంలో 1981లో జరిగిన రైతుకూలీ ఉద్యమానికి సమిష్టి చైతన్యానికి గత చరిత్రలో మరుగుపడిన గిరిజనుల పోరాటాలకు సమన్వయాన్ని కుదురుస్తూ ప్రస్తుత పోరాటానికి ఒక కొత్త అర్థాన్నిస్తూ ఈ రచయితలు చారిత్రక దృక్పథంతో ఈ నవలలను రాసారు.

ప్రతిరచయితకీ కొన్ని సిద్ధాంతాలు, దృక్పథాలు ఉంటాయి, తాను ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నా తన సిద్ధాంతాలను ప్రత్యక్షంగా చెప్పుకోవడానికి, సిద్ధాంత ప్రచారానికి సాహిత్యాన్ని వాడుకొంటున్నట్లు కన్పించదు. వాస్తవాన్ని అరటిపండు ఒలిచి ముందు పెట్టినట్లుగా చిత్రిస్తారు. అయితే నవల అన్నప్పుడు కొంత కల్పితం లేకపోతే రాణించదు. ఈ విషయాన్ని ఆకళింపు చేసుకున్న రచయితలు వాస్తవ ఘటనలకు పేర్లు పెట్టడంలోనో, ఘటనలలో స్వల్ప మార్పులను ప్రవేశ పెట్టడంలోనో చేసారు. ఈ రచయితలు ఒక ఘటన వెనుక ఉన్న చారిత్రక సత్యాన్ని ఎంతో వివరంగా అందంగా కళ్ళకు కట్టినట్లుగా చిత్రీకరించారు.

జరుగుతున్న దౌర్జన్యాన్ని కళ్ళకు కట్టించడం వల్ల ఆశించిన ప్రయోజనం పరోక్షంగా నెరవేరితే, వాటి పరిష్కారానికి చేసే ప్రయత్నాలు ప్రత్యక్షంగా ఫలితాలు చూపిస్తాయి. వీటిలో కొన్ని నవలలు (జనపదం, మోదుగుపూలు, కొలిమంటుకున్నది) దౌర్జన్య నిరసనతోనే సరిపెట్టుకోక దౌర్జన్య ప్రతిఘటనను కూడా నిరూపిస్తాయి. "ఆకృతి మీద పడిన ప్రభావంకంటె ఆలోచన మీద పడిన ప్రభావం గుణవంతం."[27]

భారతదేశంలో ఇంతవరకూ ఇన్ని ఉద్యమ నవలలూ తెలుగులో తప్ప ఏ భాషలోనూ రాలేదు. అందువల్లనే "ఒకప్పుడు బెంగాలు భారత దేశ శిరస్సు, తెలుగువారి పేరు భారతంలో చిట్టచివరి లో చివరి పంక్తిలో కనబడేది, కాని ఈనాడు

తెలంగాణ రక్తతర్పణం చేసి భారతదేశ శిరోభూషణంగా చేసింది తెలుగు జాతిని."[28] అని గంగినేని వెంకటేశ్వర్లు తెలంగాణ ప్రాముఖ్యాన్ని ప్రశంసించారు.

పైన పేర్కొన్న నవలల్లో తెలంగాణ జన జీవనం ఏ రకంగా ప్రతిబింబించిందో అన్ని వర్గాల ప్రజలు పీడనకు ఎలా గురికాబడ్డారో మున్ముందు అధ్యాయాల్లో వివరిస్తాను.

## 1వ అధ్యాయం

1. వెల్దుర్తి మాణిక్యరావు - హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర - ముందుమాట,
2. దేవులపల్లి రామానుజరావు - చిల్లరదేవుళ్ళు ముందుమాట
3. దాశరథి రంగాచార్య - చిల్లరదేవుళ్ళు (నవల) (పేజీ - 2)
4. వరవరరావు - తెలంగాణ విమోచనోద్యమం - తెలుగు నవల - పేజీ - 27
5. మందుముల నర్సింగరావు - యాభై సంవత్సరాల హైదరాబాద్ - పేజీ - 13
6. మందుముల నర్సింగరావు - యాభై సంవత్సరాల హైదరాబాద్ - పేజీ - 44
7. వెల్దుర్తి మాణిక్యరావు - హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర - పేజీ - 12
8. వెల్దుర్తి మాణిక్యరావు - హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర - పేజీ - 223
9. రావి నారాయణరెడ్డి - వీరతెలంగాణ - నా అనుభవాలు, జ్ఞాపకాలు - పేజీ - 11
10. వెల్దుర్తి మాణిక్యరావు - హైదరాబాదు స్వాతంత్ర్యోద్యమ చరిత్ర - పేజీ - 182
11. పుచ్చలపల్లి సుందరయ్య - వీరతెలంగాణ విప్లవపోరాటం - పేజీ - 42
12. వెల్దుర్తి మాణిక్యరావు - హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర - పేజీ - 391
13. మాదాల వీరభద్రరావు - జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్జ్వల పాత్ర - పేజీ - 9
14. పి. వెంకటరామారావు - ఆంధ్రదేశచరిత్ర - ఆధునికయుగం - పేజీ - 130
15. మాదాల వీరభద్రరావు - జాతీయస్వాతంత్ర్యసమరంలో ఆంధ్రుల ఉజ్జ్వలపాత్ర పేజీ - 241
16. మందుముల నర్సింగరావు - యాభై సంవత్సరాల హైదరాబాద్ - పేజీ - 391
17. రావి నారాయణరెడ్డి - వీర తెలంగాణ నా అనుభవాలు, జ్ఞాపకాలు - పేజీ - 31
18. " రాజమ్మ అనే ఒక కోయ యువతిని అరెస్టుచేసి గెరిల్లా తావులు చూపియమని ఆమెను హింసించడం మొదలు పెట్టారు. తలంతా గొరిగి సున్నపుబొట్లు పెట్టి ఊరంతా తిప్పారు. చలిలో తెల్లవారు ఝామున చెర్లో రొమ్ములలోతు నీళ్ళలో తెల్లవారి 8 గం|| దాకా ఉంచి ఆచూకీ చెప్పమని అడిగారు. ఆమె చెప్పకపోయే సరికి 'నీకు కాసులు, వడ్డాణం కావలెనా'

అంటూ గదికాల్చి మెడపట్టు, నడుముపట్టూ, వాతలుపెట్టారు, ఎన్ని చేసినా ఆవిడ చలియలేదు'' అని ప్రేమావతిగారు తమ సిద్ధాంత గ్రంథంలో పేర్కొన్నారు - పేజీ - 210

19. రావి నారాయణరెడ్డి - వీరతెలంగాణ - నా అనుభవాలు జ్ఞాపకాలు - పేజీ - 84

20. కె.వి. రమణారెడ్డి - తెలంగాణపోరాట పాటలు - పేజీ - 43

21. కె.వి. రమణారెడ్డి - తెలంగాణపోరాట సాహిత్యం

22. పి. సంజీవమ్మ - తెలుగునవలల్లో సామాజిక విశ్లేషణ, పేజీ - 212

23. వ్యాస సంకలనం - కలం బొమ్మలు - పేజీ - 4

24. వర వరరావు - తెలంగాణ విమోచనోద్యమం తెలుగు నవల - పేజీ - 8

25. యం. సుజాతారెడ్డి - తెలుగునవలానుశీలనం - పేజీ - 89

26. యం. సుజాతారెడ్డి - తెలుగునవలానుశీలనము - పేజీ - 90

27. జి.వి. సుబ్రహ్మణ్యం - ఆంధ్రసాహిత్య విమర్శ, ఆంగ్లప్రభావం - పేజీ - 11

28. గంగినేని వెంకటేశ్వర్లు - ఎర్ర జెండాలు - పేజీ - 114

...

తెలుగు నవలల్లో తెలంగాణ
పల్లె జీవితం.

ఎ) దళితుల వెట్టి - మాల మాదిగల
జీవితం.

బి) రైతు పోరాటాలు.

## పల్లె జీవితం

అప్పటి తెలంగాణ గ్రామీణ జీవితం, గ్రామీణుల బ్రతుకు బరువును వాళ్ళు పడిన కష్టాలూ, కార్చిన కన్నీళ్ళూ, డేగకాళ్ళలో చిక్కుకు పోయిన కోడిపిల్ల లాంటివి. జమిందార్ల పంజాలో నలిగిపోయే గ్రామజీవితం బహుదుర్భరంగా ఉండేది. జాగిర్దార్లు, ప్రజలకీ నిజాం రాజుకీ మధ్య వారధిలాగా పరిపాలనా యంత్రాంగంలో పనిచేయాలి. కాని ఆ బాధ్యతని వాళ్ళు పూర్తిగా విస్మరించి వారధులుగా కాక దళారుల్లాగ వ్యవహరించేవారు. సమయం వస్తే వాళ్ళు అటు నిజాం మాటను లెక్కచెయ్యక, ఇటు ప్రజల యోగక్షేమాలను పట్టించుకోక ఇష్టారీతిన దోచుకునేవారు.

గ్రామాలలో సర్వాధికారం కరణాలు దొరలదే, రైతులంతా వీరి చెప్పు చేతల్లో ఉంటుండేవారు, గ్రామాల్లో భార్యా భర్తల, తండ్రీకొడుకుల అన్నదమ్ముల మధ్య వచ్చే తగవులన్నింటిలో దొరలజోక్యం కల్పించుకొని లంచాలెక్కువ ఇచ్చినవారికి లేదా వారి అడుగులకు మడుగులొత్తే వారికి అనుకూలంగా తీర్పునిచ్చేవారు. ఇష్టంలేని కుటుంబాల మధ్య తగాదాలు సృష్టించి ఉభయుల నుండి లంచాలు లాగడం లేదా వాళ్ళకు ఉన్న భూములనుండి కొంత భూమిని లాక్కోవడమో చేసేవారు.

'ప్రజలమనిషి' నవలలో ఇటు వంటి సంఘటనే చూసాం. రఘునాథాచారుల వద్ద భూమిని తిరిగి గుంజుకున్న దొర తనకు ఎందుకూ కొర గాకున్న అతని కొడుకు వెంకటాచారిని చేరదీసి ఆ కుటుంబాన్ని చీల దీసాడు.

ఒక సారి ఆర్య సమాజ నాయకుడు విజయ్‌దేవ్ వినయంగా ' మీకు ఆస్తి పాస్తులున్నాయి, హాయిగా కాలం గడుపుతున్నారు. మీరు పరిస్థితులను ప్రజల మనసు లాని దృష్టిలో పెట్టుకొని లంచాలు మామూళ్ళు మానుకుంటే ఎంతో బాగుంటుంది. '' అని

రాంభూపాల్‌కు విశదోధ చెయ్యడానికి సిద్ధ పడాడు దానికి '' మేము పెత్తందార్లకింద ప్రజలమే మామూళ్ళు మొ॥ నవి చేతి చెమటకిందికిరావు '' అంటూ ఐనా ఇటువంటి వాటిలో శోకం కలిగించకోవద్దనే కటువైన సమాధానం వస్తుంది. '

' ప్రజలమనిషి, గంగు, నవలలద్వార సర్ఫుఖాస్ గ్రామాలలో పోలీసు, అటవి, ఎక్సైజు, విద్య, వ్యవసాయం, రెవెన్యూశాఖలుండేవని తెలుస్తుంది. ప్రజలమనిషి కథా కాలంనాటి ముందు ప్రజల్లో బానిసతనం పేరుకుపోవడంతో సంస్థాన ప్రభుత్వం, నిరంకుశత్వం రాజ్యం చేసింది. దానివల్ల ప్రజలకు ఉండే చట్టాలేమిటో, వారికి గల హక్కులేమిటో పరిపాలన ఎలాగుండేది కూడా పట్టించుకోని సామాన్యులే ఎక్కువ. కాని ప్రజలమనిషి కథాకాలం నాటి ప్రజలలో కొద్దిపాటి చైతన్యం పెరగగా గంగు కథాకాలంనాటికి ఆ చైతన్యం బూజులు దులిపింది. కనుకనే ప్రజలమనిషి కథా జీవితంలో కేవలం రెవెన్యూ, పోలీసు, న్యాయశాఖల పరిపాలనా రకాలే కనిపించగా గంగు కథా జీవితంలో మిగిలిన శాఖల పరిపాలనా రకాలు అడుగడుగునా ద్యోతక మౌతాయి. ప్రజలమనిషిలో ప్రభుత్వోద్యోగుల పాత్ర పరిమితమైతే గంగులో వారి పాత్ర అపరిమితం. అక్కడ పాఠకులు వెదికి పట్టుకోవల్సిన ఉద్యోగపాత్రలుంటే ఇక్కడ ఉద్యోగులే వెదికి పట్టుకోవల్సిన పాత్రలుగా ప్రజలున్నారు. దీనికి కారణం ప్రజల అవసరాలు పెరగడంతోపాటు చైతన్యంకూడా కొందరిలో నైనా తగినస్థాయిలో పెరగడంతో ప్రభుత్వలోకం అడుగడుగునా కనిపిస్తుంది. ఈ అధికార్లు ప్రజల బాగోగుల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం మొదటి నుంచి అలవాటై వీరిలో ఏ పొరపాటు వచ్చినా సహించరు. పరిస్థితుల్ని అర్థంచేసుకోరు. వీరెప్పుడూ ప్రజల సుఖ సంతోషాలుగాక తమ లాభనష్టాలను గూర్చి ఆలోచించేవారు. వీరికి ఏవ్యక్తితో

అవసరం వస్తే వారితో వెట్టి చాకిరీ చేయించుకునేవారు. ఎప్పుడైనా ప్రజల దగ్గరనుండి వస్తువు తీసుకున్నా వెల చెల్లించకుండానే ' మీదెక్కడికిపోదు ' అనే వారు. చివరకు ఎదురుతిరిగినవారి ఇళ్ళు దోపిడి చేయించడానికి వెనుకాడేవారుకారు. ' గంగు ' నవలలో ఆ విధంగానే నాగభూషణం ఇల్లు జగ్గయ్యదొర దోపిడీ ఏర్పాటు అతని మీది కక్షతో స్వయంగా చేయించాడు. వారికొక్క పైసా బాకీ ఉన్నా కుప్పలదగ్గరే పట్టుకునేవారు వసూలుకు! లేదా వసూలు ఇవ్వని వారి భూమో, ఇల్లో, తాకట్టు పెట్టుకునేవారు. వడ్డీలకు వడ్డీలు కట్టి వడ్డీ వ్యాపారంకూడా చేస్తుండేవారు. అంతేగాక నాగులకు వడ్లు ఇచ్చేవారు. ఈ నాగులిచ్చే పద్ధతి కూడా ఒక రకమైన వడ్డీ వ్యాపారమే. డబ్బుకు బదులు ధాన్యాన్ని ఇస్తారు. నాగుల వడ్లను వెంటనే చెల్లించాలని హుకుం జారీ చేసాడు దొర. (గంగు) ఇచ్చిన ధాన్యాన్ని రెండింతలుగా వసూలు చేసారు. అంటే నాటికి నూరుశాతం వడ్డీ అన్నమాట!

ప్రజలందరూ తమకి అణిగి మణిగి ఉండాలనుకుంటారు ఈ జాగీర్దార్లు. లేకుంటే సహించరు. తమకెవరైనా ఎదురై దండం పెట్టకుంటే ' గాడ్దెకొడుకు '' దండంలేదు, దస్కంలేదు! (116 - గంగు) అనుకుంటూ దానిక్కారం వాళ్ళను భయ భక్తులు సన్నగిల్లుతున్నాయనే అందుకు వారిని అదుపులో ఉంచడానికి తగిన పథకాలు వేసేవారు. తమదగ్గర పనిచేసే వారిని ఇష్టమొచ్చినట్లు హింసించేవారు. జమీందారు భార్య రమణమ్మ ఆడ బాప నేలమీదేసి హరకతో కొట్టింది. హరిజనుల వీపుపై బండలుంచి ఎండలో నిలబెట్టాడు వెంకటాన్. ఈ వెంకటాన్‌కున్న అధికారాలతో, హద్దు మెట్టు జాలని అరాచకాలకు అవకాశమిస్తూ, ప్రభుత్వం యావత్తు అతనికి సంక్రమించినట్లు అహంభావంతో అరాటంతో ఉంటాడని రచయిత వివరిస్తూ, ఇటువంటి వాళ్ళు ప్రతి ఊళ్ళో,

ఒక పెత్తందారో, కరణమో, పటేలో, ఇంకెవరో మొత్తానికి ఒక ఇంద్రుడు ఉంటాడు. మొత్తం గ్రామాన్ని ఆడిస్తుంటాడు (197 - గంగు)

వీరు శిస్తులను మొదలైన పన్నులను తమకు వేయునపుడు ఇష్టమొచ్చినంత వసూలు చేస్తుంటారు. ఎవరైనా ఎదురుతిరిగి డబ్బు ఇవ్వకపోతే వారిని కుప్పలదగ్గర పట్టుకొని ఆ కుప్పలను దోచుకునేవారు. పైకం ఇస్తే నే కుప్పదగ్గరకి నేను రానని అందరి ముందూ బెదిరించేవారు (40 - గంగు) వారు ఇక లేకపోయిన పక్షంలో 'వసూలు చేసే శక్తి నాకు లేదనుకున్నావా? మేము గాజులు తొడుక్కొని కూర్చున్నామా'' అని కూడా ప్రతీకారం చేయగల సమర్థులు.

వీళ్ళ ఆగడాలకు అంతుండదు. దీనికితోడు ప్రభుత్వోద్యోగులు ఎప్పటికప్పుడు ఆలోచనలు చెప్తూ, అన్నింటికి అండగా ఉంటారు. దాంతో గ్రామ పెత్తందార్లకు పట్టపగ్గాలుండవు (57 - గంగు) ఇలా వీరు శివమెత్తినట్లు ప్రవర్తించేవారు. గ్రామంలోని భూమంతా వీరి ఆధీనంలోనే ఉంటుంది. ముఖ్యంగా చెరువు కట్ట కింద సారవంతమైన భూమే ఉంటుంది. దాన్ని ప్రజలు '' ఈ దొర తండ్రో తాతో చెరువును ఏపియించిండంట. ఇగ దానికింద ఆ కట్టంతా ఆళ్ళదిగాకపోతే ఇంకెవరికుంటది'' (55 - గంగు) అని చెప్పుకొని సమాధాన పడేవారు. గ్రామంలో దొర పొలాలు తడిసిన తరువాతే మిగిలిన వాళ్ళకు నీరు లభించేది. ఇతరుల కుండేది కూడా ఒకటో, అరో ఎకరం ముక్క మాత్రమే. అదికూడా ఈ దొరల తండ్రో, తాతో ఏ బ్రాహ్మణునికో, ఇంకెవరికో దానమిచ్చినదయి ఉంటుంది. కంఠీరవం తాత కాలంలో భుజంగరావు దానమిచ్చిన చెరువుకింద నిక్షేపంలాంటి పొలాన్ని కొడుకు రామ భూపాలరావు తిరిగి తీసుకున్నాడు ' ప్రజలమనిషి ' లో (పేజీ - 12)

వీళ్ళ భూమిని వీళ్ళు దున్నుకోరు సరికదా దున్నియ్యకోరు కూడా! అంటాడేలక్, ఇంకెవరికో కౌలుకిస్తారు. అదీ వాళ్ళు తమ అదుపు ఆజ్ఞల్లో ఉన్నంతవరకే! మాటపెడినా మాటకు మాట ఎదురు పలికినా, గుడిపేరుతోనో, మనేదు లేక బడి పేరుతోనో దాని లాక్కుంటారు (గంగు)లో జగ్గయ్య దొర అంటాడేలనుండి ఈ విధంగానే లాక్కోవడానికి ప్రయత్నించి ప్రజల ప్రతిఘటన వలన విఫలుడయ్యాడు. చివరకు పెనుగులాటలో ఎవరికీ దక్కకుండా '' ఈ పొలాలన్నీ ప్రభుత్వ స్వాధీనంలో ఉంటాయి. '' అని మెజిస్ట్రేట్ ప్రకటిస్తాడు(242 పేజీ)

ఈ దొరలు ప్రజలు అధికార్ల వద్దకు పోయి ఫిర్యాదు చేయడం కూడా సహించరు. అది వారికి అవమానంగా భావించేవారు" ఇక ముందు నుండైనా వాళ్ళు కాపాడుకొని మెలుగు, ఫిర్యాదుకొచ్చినన్ను, ఫిర్యాదును! ఆకాశం సొన్నయి దిగొచ్చినా యీ మొనగాండ్లకు ఊళ్ళో న్యాయం చెప్పేటోడు లేక అధికార్ల దగ్గరకు వచ్చి వారు! నోరు మూసుకొని చక్కగ ఇంటికాడ బతుకు''(పేజీ - 109) అంటూ వెంకటస్వామి వంటి వాళ్ళు తీవ్రంగా బెదిరిస్తుండే వాళ్ళు. గ్రామ ప్రజలకు మద్దతుగా వచ్చి ఊర్నుంచి వచ్చి నిలిచే వాళ్ళతో ' మర్యాదగ చెప్తున్న! ఇక మీదట మీరు మా ఊరు శివారు దాటితే మర్యాద దక్కదు'' అని వారిని కూడా హెచ్చరించేవారు(పేజీ - 109)

ఈ జాగీర్దార్లు ఎంత క్రూరంగా హింసించినా ఎంత దారుణంగా దోచుకున్నా ప్రజలు కిమ్మనకుండ ఊర్కొనేవారు. పైగా '' ఎవరు చేసిన పాపం వారే అనుభవిస్తారు''(పేజీ - 69) అనుకొని సమాధాన పడేవారు. అజ్ఞానంలో ఉన్న ప్రజలకి మూఢ విశ్వాసాలు కూడా తోడై నిలుస్తాయి. అందుకే ప్రజలు దొరలు అన్యాయం చేస్తున్నా, కష్టాలకు గురిచేస్తున్నా వాళ్ళను మాత్రం ఏం అనరు. జమీందారీ దౌర్జన్యాలు వాళ్ళకి తెలిసినా, జమీందార్లు చచ్చిన తర్వాత అనుభవిస్తారనే అమాయక మూఢ

నమ్మకం కల్గి ఉంటారు. (పేజీ - 59) ఈ మూఢ నమ్మకాన్ని ఆసరా చేసుకొని పెత్తందార్లు, జమీందార్లు గ్రామాల్లో, ముకుటంలేని మహారాజుల్లాగా వెలిగిపోతుంటారు. ప్రజలు సైతం వారే సర్వస్వం అని తలుస్తూ ' వారే ఊరు ఊరే వారు ' అనే భ్రమలో వెట్టిచాకిరీ చేసేవారు. ప్రజల ఆర్థిక స్థితిగతులు, మూఢాచారాలు, అంధ విశ్వాసాల ఆసరాతో ఈ గ్రామ పెద్దలు తమ విలాసవంతమైన జీవితం గడిపేవారు.

ప్రతి గ్రామంలోనూ ప్రజలకు తగాదాలు రావటం సర్వ సాధారణం! అయితే ఈ తగాదాల్లో, ఎక్కువగా దొరలు కల్పించినవే అయి ఉంటాయి. పరిష్కారం కోసం గ్రామ పెద్దల, లేదా దొరల దగ్గరకి రావడం జరుగుతుంది. వారు తగాదా పరిష్కరించినందుకు తగువు పన్ను, లయం ఇరు పక్షాల వారి దగ్గర్నుంచి తీసుకుంటారు. ఈ పరిస్థితిని గ్రహించి ' గంగు ' లో ఆంధ్రమహాసభ నాయకులు ప్రజలకు, గ్రామ ప్రజలు పరస్పరం తగాదాలు పెట్టుకొని పెత్తందార్ల వద్దకు వెళ్లడం, లయాలు గుప్పించి తీర్పులు చేయించుకోవడం వద్దంటూ సలహా ఇస్తారు. (పేజీ - 295)

ఈ వ్యవస్థలో తరతరాలనుంచి వేరి పునాదులు బలంగా ఉన్నాయి. అవి అంతంత మాత్రం చేత పడిపోయేవి కావు, ఈ గ్రామ వ్యవస్థ, సమాజం బాగుపడాలంటే వేళ్ళు తొలగాలి. ''ప్రజలు గట్టిగా నిలబడి బలంగా ఎదుర్కొంటేగాని వేండ్లు తొలగరు'' (209 - గంగు)

గ్రామానికి ప్రభుత్వాధికారులొస్తే, వచ్చిన అధికారులతో ఒకే పంక్తిలో కూర్చుండి, విందులారగించే దొరలను, అధికారులను చూసిన ప్రజానీకం తాము పడే బాధలను ప్రభుత్వాధికారులకు చెప్పుకున్నా ప్రయోజనం లేదనీ, అవి తప్పవనీ, వెట్టి చాకిరీ చెయ్యటానికే పుట్టినామని, వారి బతుకు లింతేనని నిస్సహాయంతో కుమిలేవారు.

చెప్పిన పాదుపనులన్నీ కడుపులు మాడ్చుకొని చేసినప్పటికీ దొరల, అధికారుల కోప తాపాలకు గుర్రై తన్నులు, గుద్దులు, తిట్లు తినాల్సి వచ్చిన రోజులవి. దొరలు ఎన్ని పనులు చెప్పినా ఎంత పని చెప్పినా నోరు మెదపక పనులు చేసిపెడ్తే మధ్యయుగాల నాటి బానిస వ్యవస్థ అది!

భూస్వాములు బంజరులను, అగ్రహారాలను ఖరీదుచేసి వారికి గల పలుకుబడితో, గుండాల సహాయంతో దౌర్జన్యకాండను సాగిస్తూ, రైతాంగాన్ని దోపిడీ చేస్తూ పీల్చి పిప్పిచేస్తూ వచ్చారు. సర్వత్రా భూస్వాముల కోరిక కృషి ఒక్కటేలా కన్పిస్తుంది. ఆదిగ్రామాలలో గల భూమినే, చుట్టు పక్కల ఊళ్ళనీ కూడా చుట్ట బెట్టుకోవాలనే దొక్కటే! అదే పరమార్థంగా కృషి చేసారు. అసలు ఆనాటి తెలంగాణ సమస్య ఇది.

వందల ఎకరాల పట్టుతో భూములను దొరలు తమస్వాధీనంలోనే ఉంచుకునే వారు. దీనికి ఉదాహరణంగా 'ప్రజలమనిషి, గంగు' నవలలో, రాంభూపాల్‌రావు, జగ్గయ్య దొరల చెరువుకింది పొలాలు కనిపిస్తాయి. పట్టుతు భూమి ఆ యా గ్రామాల్లో ఎన్ని ఎకరాలు, ఎక్కడ ఉన్నదీ ప్రజానీకానికి తెలియని రోజులవి. పట్వారీకి కూడా లెక్కలేని రోజులు కూడా! ప్రజలు దొరలిచ్చిన భూములను రుణాలు చెల్లించటం కోసం, మళ్ళీ ఆ దొరలకే ఇచ్చేవారు. దానికి ఉదాహరణంగా కొమరయ్య వంటి రైతు భూముల్ని, వకీలు వెంకటేశ్వర్రావుకే తెలియని అతని భూమిని 'ప్రజలమనిషి'లో దొర తిరిగిస్వాధీనం చేసుకోవడం మనం చూడొచ్చు. అయితే అప్పుడో, కొందరు కార్యకర్తలు, నాయకుల పోరాట ఫలితాలుగా స్వాధీన పరుచుకున్న భూముల్ని తిరిగి ప్రజలకు ఇచ్చి వేయడం జరిగింది. కాని

ఇటువంటి సంఘటనలు చాలా అరుదుగా కన్పిస్తాయి. జాగిర్దార్లకు రెండయముల కోటలాంటి అధికారాలుండేవి. వారి జాగీరుల్లో న్యాయ నిర్వహణ, పోలీసు అధికారాలు కూడా వారి స్వంతం. ఆ యా ప్రాంతాల్లో జాగీరులే సర్వాధికారులు. కనుకనే '' ఆసినే, అధికారాన్ని పోత పోస్తే తయారయిన విగ్రహాలు, పల్లెల్లో పెత్తందార్లు, భూస్వాములైనా, బెమ్మిని తిమ్మి చేసినా, తిమ్మిని బెమ్మి చేసినా వాళ్ళు ఆడింది ఆట, పాడిందిపాట '' అని పోరంకి దక్షిణామూర్తిగారు వారిని అభివర్ణించారు.[2]

గ్రామ ప్రజల అవసరాలు తీర్చడం తమకర్తవ్యం అని దొరలు తలపోయరు. కాని ప్రజలు వేళకు చేసే సేవల్లోమాత్రం ఏలోటు జరగకూడదు. అందుకే ' ప్రజలమనిషిలో ' బిడ్డ పెండ్లి దిగ్విజయంగా జరిగి దొర ఘనతకు ఎలాంటి లోటురాకుండా చూసే బాధ్యత గ్రామ ప్రజల కర్తవ్యంగా నిర్ణయించబడ్డది[ పే- 15] పెళ్ళికి కావల్సిన కూరగాయలు, పాలు, వెన్న నెయ్యి మొ॥ సామాను కాక బేగారి వాళ్ళను, అతిథుల పశువుల మేతకు కూడా మనుష్యులను ఏర్పాటు చేసినాడు దొర! పెళ్ళిరోజు పెండ్లి వారు వెళ్ళే మార్గంలో గల ఇండ్ల వాళ్ళందరూ వారి వారి ఇండ్లకు అలుకులు, సున్నాలు తోరణాలతో అలంకరించాలని రామ భూపాల్ రావు ఆజ్ఞాపించాడు[ పే- 16] ఏ ఇంటి నుంచీ నీళ్ళు బయటకు కన్పించొద్దు. కాని దొర స్నానపు నీటి వరద గురించి మాత్రం ప్రజలు అడగొద్దు.

దొరల ఇండ్లలోకూడా గృహసమస్యలుండేవి. అయితే ఇవి ప్రజల నాలుకల మధ్యకు వచ్చేవికావు కాని ప్రజల సమస్యలు మాత్రం వీధుల్లో. చర్చియ వస్తు " పెండ్లి బాపతు ప్రైకం ఈ పర్యాయం పూర్తిగా తీసికొని రమ్మన్నాడు." (ప్రజలమనిషి, పేజి- 20) అంటూ అల్లుడు కొండలరావు తన మామ రామ భూపాలరావుతో తండ్రి చేసిన హెచ్చరికగా కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు. అంతకు మునుపే ఎన్నో వాయిదాలు పెట్టాడు రామభూపాల్‌రావు. ఇంత నిష్ఠూరంగా అడిగినా కూడా ప్రయోజనం లేకపోగా " వరదక్షిణ ప్రైకం వసూలు చేసుకోలేని అసమర్థుడని తండ్రికోపపడతాడని ఆరాటపడ్డాడు" (ప్రజలమనిషి, పేజి - 20) కొండలరావు. ఇటువంటి సమస్యలు ప్రజలెవ్వరికీ తెలియనివ్వరు.

ఈ జాగిర్దార్లు, దేశ్‌ముఖ్‌లకు సంస్థానంలో వున్న అధికారులను ఏదోవిధంగా గుప్పిట్లో పెట్టుకున్నా, చట్టం కన్నుమూసి ఏ విధమైన అరాచకాలు చేసినా, మతాన్ని ఏవిధమైన స్వ ప్రయోజనాలకు వాడుకున్నాగాని ప్రభుత్వమంటే మాత్రం ఒక విధమైన భయం వుండేది. ఈ విధమైన భయం కల్గటానికి కారణం సహజంగా వీరు అవినీతి మార్గాలద్వారా చేస్తున్న ప్రజాద్రోహమే! ప్రభుత్వానికి తమ అవినీతి కరమైన పనులు తెలిసినప్పుడు తమకు సహాయం పలికే సమర్థత వుండదనే తెలుసు, కాబట్టే రామభూపాల్‌రావు వంటి వ్యక్తులు " ప్రభుత్వం తలచుకుంటే ఏమైనా అవుతుంది" (ప్రజలమనిషి, పేజి - 123) అంటాడు ఇతని ప్రవర్తన ఆలోచన ధోరణికి మనోభిన్నంగా కన్పిస్తాయి. తమ చేతుల్లో అన్ని అధికారాలూ వుండవనే తెలిసికొని, ఆ ఆశక్తితోనే " చూడాలె ఆఖరికేమవుతుందో." (ప్రజలమనిషి - పేజి - 123) అంటాడు.

'' తరతరాల నుంచి శిథిలంగాక బలంగా వున్న మా పునాదులు, అంతంత మాత్రంతో పడిపోయేవి కావు'' (గంగు 206) జగ్గయ్య ముఖం ఎర్రగా చేసుకొని గొంతు పెద్దగా చేసుకొని అన్నమాటల్లో, దొరతనపు అలవాట్లు కన్పిస్తాయి. ఆ అలవాట్లు కనబడని చట్టాలు. పెత్తందార్లలో ఈ దొరలది మకుటం లేని రాజరికం, చట్టం ఎరగని శాసనాధికారం! అది ఒక్క కుల పెద్దరికం వలన లభియైన పెత్తనం మాత్రమువల్ల, కాకడబ్బు, భూమి, కులం, దర్పం, ధాష్టీకం. మొ॥ కూడా వీళ్ళలో చోటు చేసుకున్నవి.

ఈ నవలలో జాగీర్దార్లు, పెత్తందార్లు కాక ఆ నాటి ఉద్యోగస్థులు కూడా అధికారదుర్వినియోగం చేసేవారు. (ప్రజలమనిషి, పేజీ- 47) హైదరాబాద్ వెళ్ళే రైలు ఒక స్టేషన్‌లో ఆగినపుడు టిక్కెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణికుణ్ణి ఒక పోలీసు చూసి స్టేషన్ మాస్టరుతో కలిసి, డబ్బులు లేకపోవడం వల్ల ఇద్దరూ కలిసి ఆ ప్రయాణికుని వెండి దండ కడియం కాజేస్తారు. ఈ రకమైన సంఘటనలు ఎన్నో కన్పిస్తాయి ఈ నవలలో!

ఈ ఉద్యోగులు ఆనాటి నిజాం సంస్థానంలో వుంటూ, వారికి వంతపాడుతూ వాళ్ళ క్షేమం కోరకే ఉద్యోగాలు చేస్తూ ప్రజలను బానిసలుగా చూస్తూ జలగల్లా పీల్చేవాళ్ళు! వీరు జాగీర్దార్లకు నమ్మిన 'తొత్తు'లుగా వ్యవహరించేవారు. ప్రతి క్షణం అధికారం చెలాయిస్తూ పెత్తందార్లకు అండదండలుగా వుండే వారు. ఈ పెత్తందార్లు, జాగీర్దార్ల నీడలో బతుకుతూ వారితో చేతులు కలిపి అమాయకమైన ప్రజలను శిస్తుల పేరుతో దోచుకునేవారు.

ఒక చిన్న సంఘటన ద్వారా వీరి బలం, ఎట్లా వుంటుందో ప్రజలమనిషిలో తెలియ పర్చారు వట్టికోట వారు!

డిమ్మగూడెంలో జరుగుతున్న మత పరివర్తన కార్యక్రమంలో అంజుమన్ నాయకుల వెంట వచ్చిన పోలీసులను చూసి '' మీ వెంట ఈ పోలీసులెందుకు? '' అని కంఠీరవం వేసిన చిన్న ప్రశ్నకు బదులుగా అతన్ని నిర్బంధించి నిజామాబాద్ జైల్లో, హైదారాబాద్ జైళ్ళ మధ్య ఉంచారు.

అందుకే రచయిత '' పోలీసు శాఖ వ్యవహారాలకు సంబంధించిన ప్రభుత్వనియమాలు, చట్టాలు మార్పులు, వివరాలు ఎంతటి విద్యావంతుడికి కూడా పరిపూర్ణముగా తెలిసికోవడము కష్టమైనపని ''అని( ప్రజలమనిషి, పేజి- 182) తీర్పునిచ్చారు.

ఇటు అధికారులు, అటు ప్రభుత్వం ప్రజలను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తూ, అనేక చర్యలు తీసుకుంటూ వుండేవారు. అమాయక ప్రజలను న్యాయస్థానాలవెంట తిప్పుతుండేవారు. వీరిని '' ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నదానికంటె ఎక్కువ భూమిని దున్నుతున్నారని, వావటాలు వేళ్ళ వాడుకుంటున్నారని, గెట్లులకు దున్నారని, కొంతరాళ్ళు పడిపోయాయని అనుమతి లేకుండా ఇండ్లను మార్చి కడుతున్నారని, దున్నలకు ఎద్దులకు మూతాడు కట్టలేదని, కొమ్ములకు బొడ్డెలు వేయించలేదని. ఈ విధంగా ప్రజలను ఇబ్బంది పెట్టడంమొదలైంది''( ప్రజలమనిషి పేజి- 182) ఈ రకం బాధలు, ఇటువంటి అన్యాయాలను సహించలేక ఎప్పుడైనా ప్రజలు ఎదురుతిరిగితే గిర్దావరు, పోలీసులు, మేస్త్రీ వన్ని ఈ జాగీర్దార్ల సహకారంతో ప్రజలను అణిచివేసారు( ప్రజలమనిషి 160-162,పేజీలు) మరే వీలుకాని పరిస్థితుల్లో, రామ భూపాల్‌రావు అనుమతితో పట్వారీ పదవిని

ఇప్పిసాడు, పెదరికానికి! ఈ శిక్ష ప్రజలకి, దొరకి!

వీరికి వేసిన శిక్షలుకూడా వీరిని మార్చలేవు. దొంగ సాక్ష్యాలతో ఇతరుల భూమిని ఆక్రమించి పెద్దమనిషిగా ఊరేగుతున్న రాం భూపాల్ రావుకి ఒక సం॥ మాత్రమే కఠిన శిక్ష విధిసారు.

ఒకసారి అధికారుల్లో ఒకడైన అహెస్‌కు ఆ ఊర్లో ఒక్కడు కూడా మంచి నీళ్ళు ఇవ్వడానికి ముందుకు రాడు. అప్పుడు కొందరు అధికార్లు ప్రభుత్వానికి జీవనాళాలైన గ్రామాధికారులే విధంగా ప్రజలముందు ఫలవన్నై పోవటం పరిపాలనా వ్యవస్థకే గొడ్డలిపెట్టుగా భావించారు!'' అన్న సానుభూతిని వ్యక్తం చేసాడు. అయినా ఈ ప్రభుత్వ వ్యవస్థ మర్రిచెట్టులాగా విస్తరించి పోయింది. దీన్ని పెకడం ఒకరిద్దరితో అయ్యేపనికాదు.

తన శిక్ష ముగిసిన తర్వాత రాంభూపాల్‌రావు తిరిగి అధికార పర్వం అందుతో ప్రజలపై కక్ష కొనసాగిసాడు.

ఈ అధికార్లలో చిన్న ఉద్యోగులు ప్రజలపై కొంత సాను భూతిని వ్యక్తం చేసేవారు. వారి సేవలను ప్రజలకు అందియాలనుకునేవారు. అందియేవారు!

' ప్రజల మనిషిలో ఒక తురక పంతులు రఘునాథాచార్యులను బడికి పిలిపించి'' పెద్ద కొడుకును చెడగొట్టింది చాలక, చిన్నకొడుకును కూడా తయారు చేస్తున్నారు'' అంటూ అందరికి విద్యా బుద్ధులు చెప్పి పాఠ్యమైయాల్సిన మీరే మీ పిల్లల విషయంలో ఈ విధంగా అశ్రద్ధ చేసి మీరు నేర్చుకున్నదేమిటి? సమాజానికి నేర్పేదేమిటి? అని కటువుగా అన్న ప్రశ్నలో ఇతని సేవాదృష్టి కన్పిస్తుంది కాదే. కంఠీరవం వంటి వ్యక్తులు సమాజ సేవకు తొలిపాఠాలు వీరివద్దనుంచే నేర్చుకున్నారు.

అదే బడిలో క్రౌర్యం గల సోమాని పంతులు చేతిలో కంఠీరవం అన్నయ్య వెంకటాచార్యులు ఎందుకూ పనికి రాని వాడిగా తయారవుతాడు.

ఈ నవలల్లో లంచగొండి తనంకూడా మనకు కన్పిస్తుంది. లంచం తీసుకునే వాళ్ళు ఎక్కువగా రెవెన్యూ శాఖలో కన్పిస్తుంటారు. ఈ శాఖలో చిన్న, పెద్ద ఉద్యోగులంతా అవినీతిపరులు! చాలా నీతిగా వుంటూ, లంచం తీసుకోని వాళ్ళు చాలా తక్కువగా కన్పిస్తారు. కొందరు చాలా నిజాయితీతో వ్యవహరిస్తుంటారు '' నీ బట్టల్లో లంచం వాసన వస్తున్నది. మొదటి సారి చెప్తున్న, జాగ్రత్తగా వుండు.'' (గంగు - 58) అన్న అధికారులు కూడా ఈ నవలల్లో వున్నారు. "గంగు" లో తహశీల్దారు మస్లి మెట్ల గ్రామాన్ని పర్యటించినపుడు తనకు కావల్సిన వంటసామాను కోసం మొదలే డబ్బులిస్తాడు. ఆ గ్రామంలో వెంకటావు దొర ఇతనికి తెలియకుండా చింతల్లోంచి పోనగాయ కోయించి వంటవానికి పంపుతాడు. భోజనం చేస్తున్నపుడు పోనగాయ పప్పుడిని చూసి తనకు తెలియకుండా తెంపిన మనిషిని, వంటవాణ్ణి, వెంకటావును పిలిపించి '' పేలంగాని ప్రభుత్వం చింతలనుండి అక్రమంగా పోనగాయ తెంపినట్లు పంచనామా చేయిస్తాడు'' (గంగు - 59) ఇటువంటి నిజాయితీ అధికార్లు అక్కడ కూడా కన్పిస్తున్నా, వారిపై దొరలు పగ బట్టి వారికి కొద్ది రోజుల్లోనే పిచ్చి పట్టేట్లు చేస్తారు.

ఈ లంచగొండి తనానికి కారణం వారికి జీతాలు తక్కువగా వుండటమే! అందుకే వాళ్ళు '' మీ అసుంటి మా రాజులు ఆదుకోకపోతే ఈ జీతాలతో ఏం బతికి పెండ్లిళ్ళు చేస్తాం ? ఏదో మీ అసుంటి తెలిసిన మారాజులు అయినకాడికి సాయం చేస్తే మా రోజులు గడుస్తాయి!'' (గంగు - 67) అంటాడు.

కొందరు అధికార్ల కింద వుండే ఉద్యోగులు ' మీ యిష్టమొచ్చిన అయిదారుగురు దొరలకు ఉత్తరాలు రాసియిస్తే ఇన్ని బియ్యం, మేకపిల్లో, గొర్రెపిల్లో అడుక్కొచ్చుకుంట '' ( గంగు పే- 68) అని వేడిని బతిమాలే వారు.

కొందరు పొట్ట గడవక ఇటువంటి సహాయాలు అడుగుతుంటే మరికొందరు విలాస జీవితాలకి అలవాటుపడి గ్రామాలకు వెళ్ళి దొరలతోటల్లో మకాం వేసేవారు. గంగులో వెంకట్రావుతోటలో మకాం వేసి ముసాఫర్ఖానాకంటె ఇక్కడ బాగుందని హద్దులు లేని భోగ విలాసాలకు అలవాటు పడి, మంచిగా పాడే భోగంవాళ్ళను కూడా పిలిపించుకొని అనుభవిస్తుంటారు మునిసిఫ్, అమీన్, తహశీల్దారు! ఇటువంటి అధికార్లు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా దొరలకు లాభాలు, సంపదలు చేకూరుస్తూ వారి క్షేమాలు కోరుతూ తమ పబ్బం గడుపుకునేవారు.

వీరిలో లంచగొండి తనమే కాక, మూర్ఖం, సంస్కార హీనత్వం, కన్పిస్తుంటాయి; ఈ అధికార్లు సామాజిక జిజ్ఞాస లేని మొద్దులుగా రాజకీయ చైతన్యం లేకుండా వుండే వారు. అందుకే ' గంగు ' నవల్లో కంఠీరవం ఒక మునిసిఫ్ అధికారి నిజాయితీని చూసి '' హైదరాబాదు వంటి జాగీర్దార్ నిరంకుశ యంత్రాంగంలో మీవంటి చైతన్య పూరితుడైన ఉద్యోగి ఎట్ల మనగలుగుతున్నాడా '' అని ఆశ్చర్య పోతాడు, మళ్ళీ అదే శాఖలో పని చేస్తున్న అహంగారంతో, మిడి మిడి జ్ఞానంతో వున్న అమీన్ను చూపిస్తూ నవనీతం ' శాంతిని కాపాడి రక్షణ కలిగించాల్సిన అమీన్, ఒకడిని కొట్టి బాధ్యతారహితంగా వీధిలో పడవేసి నిష్క్రమించగా వున్నాడంటే యెంత నిరంకుశుడో చూడండి'' ( గంగు - 92) అని మునిసిఫ్తో అంటాడు

వారికున్న అధికారాలు వారికి తెలియవు అని ఎంతవరకు పరిమితమో కూడా తెలియదు. ప్రజలకుండే అధికారాలు, చట్టాలు తెలియవు, వాటిని చేసే అధికార్లు కూడా లేరు. వీరి నిరంకుశాన్ని కొన్ని ఉదాహరణల ద్వారా చూపించవచ్చు. "ఎక్కువ నీల్గితే లాభంలేదు చెడిపోతావు, తల్లికి తండ్రికి కరువవుతావు జాగ్రత్త'' (గంగు 112) "ఇహ మీరు బుద్ధి కలిగి ఉండకపోతే మొత్తం గూడానికి నిప్పంటియేస్తా'' (గంగు- 113) ప్రజల్లో వీళ్ళ నిరంకుశత్వాన్ని ఎదుర్కొనే ధైర్యం ఎవరికీ లేదు, ఎవ్వరైనా ఎదురు తిరిగితే ఇక వాడి గతి కుక్కగతి! వారికి విధించే శిక్షలు పశువులకు కూడా వేయనివి!

'' బొరడి ముందు పేపెట్టుకు కట్టేయి ఈ పశువులను'' (గంగు- 112)

'' మొదలే చెప్పాను నీల్గవద్దని, ఇప్పుడు నిన్ను చంపి పూడ్చి పెట్టినా దిక్కు లేదని తెలుసుకో'' (గంగు- 112)

'' మోసాలు పట్టి నోరు తెరచి నోట్ల ఉప్పుయుండి నోరు ఎండి పోయినట్టుంటది. కొయెం తడి అవుతుంది''

'' ఈ పందిని దాంట్ల వేసి కట్టి వేలాడదీయుండి. చింత బండోలె వలగ కొట్టుండి. ఏమైనా కాని చూద్దాం. తెలిసిపోతుంది నిజాం ప్రభుత్వ మంటే యేమిటో''! (గంగు- 120- 122)

'' బొక్క బొక్క విరగగొట్టి, కుక్కలకు వేయిస్తా. ఎవడు అడ్డం వస్తాడో చూస్తా'' చేయని నేరాలకు ఈ రకమైన శిక్షలు విధిస్తూ దొరల మెప్పుకోసం ప్రజలపై అధికారాలు చెలాయించే వారు.

వారిదృష్టిలో మనిషి ద్విపాదపశువుగా, నోరులేని యంత్రంగా కన్పించేవాడు. సంపన్నవర్గాల సుఖసంతోషాలకు భోగవిలాసాలకు ఉపకరించడమే ఆనాటి తెలంగాణ నిరుపేదలపరమార్థం

## దళితులవెట్టి- మాలమాదిగల జీవితం:-

తెలంగాణ గ్రామాల్లో రెడ్డి, కరణం, రైతు, కోమటి, చాకలి, మంగలి, మాల , మాదిగలు ముఖ్యులు, గ్రామ వ్యవస్థకు వీరు మూల స్తంభాలు. ఈ గ్రామాల్లో రెడ్డి మకుటం లేని మహారాజైతే అతనికి సహచరులు కొందరు పటేల్, పట్వారీలుగా నియమింపబడే వారు.

నైజాం ప్రభుత్వ బహిరంగ జైలులో ప్రజలు చదవడం, రాయడం, మాట్లాడడం, ఆలోచెయడం ఇవన్నీ నిషేధాలైన ఆ రోజులలో, ఇక అట్టడుగు వర్గ ప్రజల గురించి ఆలోచెయే సమయం ఎక్కడుంది? వారి జీవితమంతా దొరల, దేశ్‌ముఖ్‌ల, గడీలలో ఊడిగం చేయటంతోనే సరిపోయింది. వారు మనుషులుగా పరిగణింపబడే వారుకాదు. ప్రతిఫలం లేని వెట్టి ఎంత చేసినా భూస్వాములకు తృప్తి లేదు. వారికి కనీసం ఊపిరి పీల్చుకోవటానికైనా సమయం ఇవ్వరు. ఒక్కొక్కసారి తొలికోడైనా బద్ధకించి అలస్యంగా కూస్తుందేమోకాని దొరలగడీలల్లో పనిచేసే వాళ్ళు మాత్రం చీకటి సాయంతో లేచి సూర్యునికి మేల్కొలుపు పాడుతుంటారు. అంత పొద్దున్నే కూడా భూస్వాములు తమ నోటి దురదను, చూపిస్తూనేవుంటారు.

'సంగం' నవల ప్రారంభంలోనే హృదయాన్ని ఆవేదనపరిచే ఆ చల్లని తెల్లవారు ఝామున వెట్టి వారిని సేతి సింధీలు తరుముతూ '' మాకేలవడా! ముచ్చట్లు గాదు బే! కామ్‌కరో '' అంటూ బూతులు తిడుతుంటారు. '' ఇటువంటి పనులు, వెండి కట్లున్న పట్టుడు కర్రలతో యమభటులాగా సేతి సింధీలు లాఠీ కర్రలతో, పటేలు పట్వారీలు పనిచేసే వారిని చెండుకు తింటూ బజార్లు వూడిపిస్తున్నారు. పెద్ద గుర్రం సవారీతో, బజార్లన్నీ సర్వేపేస్తున్న పోలీసు పటేల్ అప్పటి దాకా వూడ్చి,అలత

తీర్చుకుంటున్న ఒక వృద్ధ కళేబరాన్ని, గుర్రాన్ని కొరడాతో ఒకటి చరచి తురున దూసుకపోయాడు. పెళ్లికు ' అల్లా ' అని మూలిగి, పనిలో నిమగ్నమయ్యాడా బక్కజీవి ' !

ఆ రకంగా రోజు తెల్లవారుతుంది వారిజీవితాల్లో, అది మొదలు ఏ మధ్యరాత్రివరకో వారి ఉడిగం కొనసాగుతూనేవుంటుంది. దొరల ఇంటిపనులు, బజారు పనులు మొ|| వెన్నో, అన్నిరకాల పనివాళ్ళు విరామమెరుగకుండా పనిచేస్తూనే వుంటారు. దొరలు లేచి కాల కృత్యాలు తీర్చుకోకముందే మంగళ్ళు గడీలో హాజరుకావాలి. ఆరక్షణ మాలస్యమైనా భరించరు. '' చంకలో పొది తగిలించుకొని అప్పుడే వస్తున్న మంగలి నారాయణ, పట్వారీకి దూరంనుంచి కనపడగానే '' గిప్పటిదనకా, ఎవనివి పీకుతున్నవు '' ' కేకలేశాడు పట్వారీ ' ' కాల్మొక్తా, గిప్పటిదనకా పటేలు గుర్రానికి, మాలీష్ జేసొస్తున్న. జర్రాలశమైంది. బాయెను ' వీరికే కాక వీరి గుర్రాంకి కూడా మాలీష్ చెయ్యాలి. ఈ రకమైన సన్నివేశమే ' మోదుగుపూలు ' నవలలో కూడా చూస్తాం, మంగలి రావడు రాలేదని నిప్పులు కురుస్తుంటాడు అమీను. '' ఏంటి బేగం సాబ్‌కు గడ్డ అయిందని ఎరికలే వస్సే కట్టు కట్టొద్దు బే మాదర్ ఛోత్ '' వస్తనే ఉంటినికదా బాయెను. తాసిల్దారుకు మాలీష్ చేసి వస్తున్న. కాల్మొక్త! '' జవాబ్ చెప్తులేస్ బే హరామ్జాదే '' అని లేచి కర్ర అందుకొని రావడి మీద పడ్డాడు అమీను. బలంకొద్దీ కొట్ట సాగాడు. ' కొట్టకు బాయెను కాల్మొక్త, తప్పయింది. ఇగనుంచి చేయను. మల్ల చేస్తే పానాలు తీయిరి. బత్కనియ్యరి కాల్మొక్త. బేగంసాబ్‌కు కట్టు కట్ట ' అని బతిమాలుతున్నాడుకాని కదలడు కర్ర విరిగేదాకా కొట్టాడు అమీను. ముక్కలైన కర్ర పారేసి జాప్ బఖ్త్ కట్టు కట్టుపో మంగలోళ్ళకు ఖే మస్తు ఎక్కింది '' అని ఉరిమాడు
(పేజీ - 24 - 25)

ఒకసారి తట్టనెత్తిన వేసుకుపోతున్న పల్లెవాణ్ణి పిలిచి వాణ్ణి తిద్దుత్తా తట్టలో ఏమున్నాయో చూపించమంటాడు అమీను, కోళ్ళను తెస్తే తలా ఒక్కటి చొప్పున పోలీసాయన, మున్షీరాయన, దొరబాబు తీసుకున్నారని తట్ట ఖాళీగా వుందని చెప్తాడు. తనకు ఇవ్వలేదని కోపంతో వాణ్ణి చితక్కొట్టి కొట్టి పారేస్తాడు.

ఇటువంటి సంఘటన నిజంగానే హైదరాబాద్‌లో జరిగిందట. నిజాం తండ్రి మహబూబ్ అలీఖాన్ చిన్నవాడిగా వున్నప్పుడే రాజయినాడట. దివాన్ 9 మందిని కొత్వాళ్ళుగా వారి బంధువులనే నియమించారట. ఒక పల్లెవాడు 8 సొరకాయలు అమ్ముకోడానికి పట్నంరాగా 8 మంది కొత్వాళ్ళు ఆ సొరకాయల్ని లాక్కున్నారట. 9 వ వాడికి మిగలకుంటే ఆ పల్లెవాణ్ణి హింసించగా వాడు వెళ్ళిపోతూ '' అంధేర్ నగరీ చౌపట్‌రాజా, ఆక్ హై ఖుద్దా నౌ హై కొత్వాల్, నవాబ్ క్యా దివాన్ క్యా'' అని రాజభవనం గోడలపై రాసి వెళ్ళిపోయాడట (పే - 26)

ఇదే నవలలో తాసిల్దారు ఒక అందమైన భవనం కట్టాలనుకుంటాడు, దానికి కావల్సిన హంగులన్నీ అమర్చమని చెప్తూ, పాత హిందూ దేవాలయంలో వున్న స్తంభాలని పెరికించి తన భవనంలో పెట్టమని గ్రామ పెద్దలతో అంటాడు. దాని ఖర్చును గురించి ప్రస్తావిస్తూ, ' వడ్డెరోళ్ళు రాయి ఎట్టికి కొట్టిరి. ఇటిక చేసెటోడు ఎట్టికి చేసె, కోయోండ్లు కలపకొట్టి తెచ్చిరి. సుతారోండ్లు ఎట్టికి పనిచేసిరి' అని చెప్తాడు. ఎవరన్నా పని ఎగ్గొట్టారని తెలిసిందో వాళ్ళని '' నల్లుల్లోలె నలిపేస్తం, కుక్కిన పేలోలె పడుండ్రి రాయికొట్టుండ్రి. పైసడిగినోళ్ళ చింతపెట్టుకు కట్టి తోలొల్చిపిస్త'' అంటూ పనికి పైసలు ముట్టకపోగా గుడిసెకు ఐదు రూ॥ వసూలు చేస్తాడు. ఇయ్యనోళ్ళ భగవాలుండ వనుకో. పనిగల కొండకు పోతరు' అంటూ గ్రామాధికారులు బెదిరిస్తారు, గిర్దావరుకు

కూడా దీనిలో భాగముంటుంది" ఇటుకవేసే వాళ్ళతో, సున్నం చేసే వాళ్ళతో, బండవాళ్ళతో కూలీలతో, తాపీపనివాళ్ళతో వెట్టి చేయించడానికి వస్తున్నాడు, బెదిరిస్తున్నాడు, తన మామూళ్ళు వసూలు చేసుకుంటున్నాడు." (పే - 49)

ఆఫీసరు వస్తున్నాడంటే వెట్టి వాళ్ళ హడావుడి అంతంతకాదు. ఆఫీసరుతో పాటు వారి సామాన్లు మోయడం, కొయ్యపెట్టెలను మోసుకపోవడం. ఎంతమంది వున్నా తక్కువే" వారి వెనుక గుర్రంమీద స్వారీ చేస్తూ, ఒక టోపీ వాలా గుర్రంతో పాటు నడిపించేందుకు, అప్పుడప్పుడు ఆ వెట్టి వాళ్ళను కొరడాతో చరుస్తున్నాడు. చొక్కాలు లేని శరీరం మీద కొరడా వాతలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి" అంత హడావుడి పడినా ఆఫీసరు వస్తున్న జాడే వుండదు! మొదుగుపూలు నవలలో కూడా ఒక నవాబు వచ్చినప్పుడు వెట్టివాళ్ళ శ్రమను చూపిస్తాడు రచయిత.

రావడు మొదట తాసిల్దారింటికెళ్ళి మాలీష్‌చేసి సాహుకారువెంకయ్య ఇంటికి వస్తుండగా దారిలో అమీన్ వచ్చి పొలానికి కట్టె కట్టమని తీసికెళ్తాడు. ఆ పనిచేసి వచ్చే సరికల్లా సాహుకారింట్లో పూజ జరిగిపోతుంది. వాద్యంవాయించే రావడు రాలేదని కోపంతో రావడి తండ్రి బతుకున్నప్పుడు తీసుకున్న 100 రూ॥ అప్పు ఇయ్యమంటాడు. దానికి" బాకీయాడిదుండి కాల్మొక్త, అయ్యతీసుకునే. అయ్యాళ్ళనే తీర్చిబాయెను. ఇన్నేండ్లనుంచి వెట్టిచేస్తిమి. ఇంకేంబాకీ? గులాపోడి ఇక పైకమిచ్చే పనేసేడిది. లేకుంటే లేదు కాల్మొక్త" అని తెగేసిచెప్పి వెళ్ళిపోతాడు మంగళ్ళు తెగబడ్డా రనుకుంటూ వాడి భూమి కాజేయాలనే దురుద్దేశంతో అమీన్‌కి దరఖాస్తు పెట్టి భూమి తన పేర రాయించమంటాడు. అమీను మంగలి రావణ్ణి పిలిపించి బాకీ ఎందుకివ్వవని ప్రశ్నిస్తాడు. బాకీ లేదనే చెప్తుండగానే' జవాన్ చెప్పుతోటి బే కొమటొని సామ్ము

వున్నానికొచ్చిందనుకున్నవ్! భూమిరాసియ్యి బాకీకింద' అని బాదుతుంటాడు '' బాకీ తీసుకోలేదండీ అంటుంటే బాదుతరేముండి? చంపుండి చేరున్నీ. భూమి వదులుకోను బాయను. అదిపేరుల నోటికాడి ముద్ద కాల్తోకా.'' అంటాడు దాంతో ' యాళ్ళాడ కట్టుండి లం... కొడుకును. తడాఖాచూపిస్తు. ముసిదిగాలె మంగలిగాడికొడుకుల్ని'' అని ఆదేశిస్తాడు. నల్గురు జవాన్లు, రావడిని దూలానికి తలక్రిందుగా వేలాడదీస్తారు. చింతబరిగెలతో వాణ్ణి బాదబాదుతుంటారు. బాధ భరించలేక రాసిస్తానని ఒప్పుకుంటాడు. రావడి అంగుష్ఠంతో సావుకారు ఒళ్ళు నొప్పులతో రావడు ఇళ్ళకు చేరుకుంటారు.

తల్లిసమానమైన వారి భూమిని దౌర్జన్యంగా వాళ్ళు గుంజుకు పోతుంటే అశక్తతతో కళ్ళ వెంబడి నీరుకారుస్తూ ' మానపోయేట్లున్నది' అనుకుంటూ ఊర్కుండి పోతారు.

తెల్ల జాతివాళ్ళు, నల్ల జాతివాళ్ళని, అమెరికన్లు, నీగ్రోలను బానిసలుగా చూసేవారని, చాకిరీ చేయిస్తూ కొరడాలతో కొడ్తూ, బరువులు మోయిస్తారని పుస్తకాల్లో చదివిన రామారావుకి తెలుగు గడ్డమీనే బరువులుమోస్తూ గుర్రాలముందు పరిగెత్తే ఆ బడుగు జీవులను, గుర్రాలకు, ఆ పేదమనుష్యులకూ ముక్కురంధ్రాలనుండి పడే నురుగును చూస్తూ మధ్యయుగంనాటి అమానుషత్వం అటంకం లేకుండా సాగి పోతున్నందుకు ఆశ్చర్యపోతాడు. (పేజీ - 108)

ఆఫీసరు రాంగానే మంచం మీద సాగిలపడంగానే మంగలినారాయణ ఆఫీసరు కాళ్ళకున్న బూట్లు విప్పి, వాటిని తనపై పయిటతో తుడిచి మంచంకిందపెడతాడు. కాళ్ళు చాచి మంచంమీద పవళించగానే ముక్కంటి, నారాయణ వంగి పెరికాలు వత్తుతూ వున్నారు. ఇవన్నీ వింతలుగా రామారావుకి కవి పియైనా పల్లెపట్నాల్లో, పల్లెగ్రామాల్లో

అధికార్ల కింద జరిగే తంతు ఇదే! అందుకే 'ఏంత' అని రామారావు చెప్తూనా తల్లి, శాంతమ్మ మామూలే, అనుకుంటూ వెళ్ళిపోతుంది.

కేసులు కట్టలేరని ఆఫీసరు ముందర అబద్ధాలాడడం పట్వారీలకి పరిపాటి. రైతులు ఎన్ని ప్రమాణాలు చేసినా ఆఫీసర్లు విన్పించుకోరు. రసీదులు చూపమని బెదిరిస్తుంటారు. కాని పట్వారీలు ఎప్పుడూ రసీదులు ఇయ్యరు. ఆ నిజం ఒక్క భగవంతుడికే తెలుసు. 'ఆడదాని మెళ్ళో నల్లపూసల తీశ్ళఅమ్మి సిస్తు గట్టిన దొరా,' అని బిడ్డమీద ప్రమాణాలు చేసిన ఆ రైతుబిడ్డని నమ్మకుండా వాని వీపుపై బండను పెట్టమంటాడు, ఆ ఆఫీసరు! పేజి - 11 - సంగం - ఆ రైతుమీద పెట్టి వాడిని కూర్చోమంటాడు. జాగీర్దారు పేటకు వస్తుందని తెలిసి వారి పటాలం దిగకముందే ఏర్పాట్లు చేస్తారు వెట్టివాళ్ళు! గొండ్లు తాటాకుకొట్టటం, కోయలు వాసాలుకొట్టి తేవటం కాక బండ్లు ఎడ్లకి కట్టారు రైతులు. వ్యాపారులందరూ కిరాణికీ పలావుకు అయిన సామాగ్రి ఇవ్వాలి. మరగళ్ళు మసాలాలు నూరాలి. చాకళ్ళు మేనాలు మోయాలి, డేగిచాలు తోమాలి. అధికార్లు తప్ప ఊరంతా వెట్టి చాకిరి చేయాల్సిందే. "పెద్దదొర వేటలో మిరప చెట్లేయటానికి పోవాలె" అని జనమంతా హడావుడిగా వెళ్తుంటారు. 'పైసలిస్తరా' అని రామారావు అడిగిన ప్రశ్నకు "కూలా! దానింట పీనుగెల్ల. ఎవరిస్తరు దొరా కూలీ, అంత ఎట్టి" అంటూ అతన్ని ఎగాదిగా చూసిసాగిపోతారు.

దళితులను, వెట్టి మాల మాదిగలను కట్టుదిట్టంలో ఉంచుకోడానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు గ్రామాధికారులు. వారు గ్రామంలోకి వస్తుంటే శరీరమంతా వంచి నిలబడాలి. చెప్పులు కూడా వేసుకోనివ్వరు. పొరపాటున అరుగుమీద కూర్చుంటారని అసలు ఇళ్ళముందు అరుగులే తీసివేయిస్తారు. ఏ పండుగ పబ్బాలకి,

కాసం తెల్ల బట్టలు తొడుక్కున్నా భయంగానే వుండేవారు. ఎప్పుడైనా దొరకంట బడిందా 'దానికి యిక్కు ముదిరిందిరో' అని కళ్ళల్లో నిప్పులు పోసుకుంటారు.

'సంగం' నవలలో తన కళ్ళతో ప్రత్యక్షంగా చూస్తున్నా రామారావు సుహాసుడు సత్యంతో వారిజీవితాలెలా వున్నాయో చెప్పుకొస్తాడు. ఈ భూస్వామిక వ్యవస్థ గురించి చెప్తూ. "తన్ని వెట్టి చాకిరీ చేయించటం, వీపులమీద, వెట్టివాళ్ళ నెక్కించటం, ఎంత అనాగరికంగా వుందనీ! పోళ్ళుగొడ్ల, పేళ్ళ, దున్ని రెక్కలు ముక్కలయ్యేలా రాత్రింపగళ్ళు చాకిరీ చేసి, బండలు పొలాన్నిగూడ పంట పొలాలుగా చేసుకుంటే దాన్ని పెద్దలు కావాలనే ఖుష్ ఖరీదనే, గద్దల్లా తన్నుకుపోతున్నారు. కబంధుల్లా ఆ భూముల్ని కబళిస్తున్నారు. జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు దేశ్‌పాండేలు, దొరలు, సర్కారోళ్ళు, ఓహ్! ఒకరుకాదేమండీ, ఎవనికివాడే ఒక బకాసురుడు."

ఆకులమ్మేదున్న యువతిని, కాళ్ళకు చుట్టుకున్న తల్లినే బట్టలు వల్చి బర బరా బజారులోనికి ఆ కంకరరాళ్ళ మీద ఈడ్చుకొచ్చారని చెప్తూ. వీళ్ళలో ఆడ, మగ భేదం కూడా లేదని చెప్తూ. మానవత్వం పూర్తిగా నశించిందంటాడు. నేరాన్ని మించిన దండం ఉండరాదని మన ప్రాచీనార్ష శాస్త్రాల ఆదేశం, కాని వీరి ఆశయం ప్రజా పీడనం.

ఆ దొరలను ఎదిరించే ధైర్యం లేక ఎవరికి వారు తమ తలరాత అని, ఎవనికర్మ కెవడుకర్త, చేసుకున్న వానికి చేసుకున్నంత అని కర్మ సిద్ధాంతాన్ని వల్లె వేసుకుంటూ జీవితాన్ని గడుపుతారు. జనం దొరలకి ఇంత వెట్టిచేస్తున్నా కనీసం సానుభూతి కూడా చూపరు వారు. ఏ పొరపాటు జరిగినా సహించరు. ఇదేనవలలో పోలయ్య అనే వాని భూమిని దొర ఏరకంగా దోచుకున్నాడో చెప్తాడు.

దొరగుర్రాలని కాస్తూ వుండగా ఒక సారి మేక మెక్కి గుర్రాన్ని చంపేసింది. తన గుర్రం చనిపోయినందుకు దానికి బదులుగా ఆరు ఎకరాలను దొర లాక్కుంటాడు. ఒక గుర్రం ఖరీదును ఆరు ఎకరాల పొలంతో ముడిపెట్టాడు ఆ దొర. అప్పటికి ఆ పొలం తీసుకుని కూడా పది ఏళ్ళవుతుంది.

ఇటువంటి స్థితులకు తలవొగ్గి వుంటున్న దళితులు కొందరైతే మరికొందరు హరిజనులు ఈ అమానుష చర్యలకు బలిగాకుండా వుండాలని మతం మార్చుకోవడం, తమ బ్రతుకు బాగవుతుందన్న ఆశతో మతం మార్చుకొని ముస్లిములుగా మారిపోతారు. తురకలుగా మారిన హరిజనులకు నీళ్ళు పుట్టకుండా శిక్షలుపెట్టి వత్తిడి తేవాలి అన్నదే 'పాలమనిషి' లో రామభూపాల్‌రావు, వెంకటాద్రి ఆలోచన. మతం మార్చుకున్న హరిజనులకి ఎలా పొట్ట వెళ్ళదీసుకోవాలో అర్థంకాలేదు. మహమ్మదీయులుగా మారిన హరిజనులు జీతగాండ్లుగా పనిచేయడానికి వెనుకాముందాడారు. పటేళ్ళు, పట్వారీలు మహమ్మదీయులే అవుతారని, చెప్పిన మతప్రచారకుడి గురించి వాళ్ళు ఎక్కువ రోజులు ఎదురుచూడక గ్రామంలో పని కోసం వెళ్ళారు. అందరూ వాళ్ళను ఆశ్చర్యంతో చూస్తుంటారు. జీతాలు పెట్టుకోకపోవడం మాట అటుంచి పాత బాకీలు వసూలు చేయడానికి వత్తిడి ప్రారంభిస్తారు. వెంకటాద్రి వాళ్ళను '' ఈ మాదిగోళ్ళు, జీతాలు, నాతాలు, తెగలు, కళ్ళాలు మానుకొని ఏంచేస్తురు '' అని ఎక సెక్కెం మాడుతాడు. దాంతో మొగవాళ్ళకు మొహం చెల్లక ఆడవాళ్ళను కూలీకు పంపిస్తారు. '' ఇటూ బొట్టూ, మొలతాడు లేనిది మన కళ్ళాల లోనికి వస్తూ పోతిరిగనిస్తుమా మరి ఆ ఆడోళ్ళను మాత్రం కూలికెందుకంట పిలిచేది '' అని రాంభూపాల్‌రావు హరిజనులపై ఆర్థిక దిగ్బంధం చేసాడు.

న్యాయస్థానంలో ' సర్కారు భూములు, కొలువులా ఇస్తానంటే మా బతుకులు బాగయితాయని తురక మతంలో చేరామని కాని బట్టా, బొట్టూ, మొలతాడు లేకుంటే రైతులు కళ్లాల కాడికి రానివ్వడం లేదని 'ముషీన్‌సాబ్‌గా మారిన మల్లిగాడు అనే హరిజనుడు న్యాయాధిపతితో విన్నవించుకుంటాడు. తిరిగి ఆర్య సమాజంవారి సహాయంతో ముస్లింలైన హరిజనులు హిందువులుగా మారు బడతారు. కాని సరిగ్గా పంటలకాలంలో ఈ మత పరివర్తనం జరగడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నది. ఈ మత పరివర్తన 'చిల్లరదేవుళ్ళు' నవలలోకూడా కన్పిస్తుంది. ఆ ఊరి హరిజనులతో బహద్దూర్ యార్‌జంగ్ హిందువులు, హరిజనుల్ని చాలా నీచంగా చూస్తున్నారని, వారిని ఉద్ధరించడానికి ఇస్లాం మతం వెలిసిందని తన ఉపన్యాసంలో చెప్తాడు. హిందూ మతంలో కులాలున్నట్లు ముస్లిం మతంలో ఉండవని వారికి అందరూ సమానులే అని బోధిస్తాడు. ఈ మాటలు విన్నరెడ్డి కరణాల కళ్ళు ఎర్ర వారుతాయి. అయినా నోరుదాటి ఒక్క మాటైనా బైటికి రానీయలేదు. ఖాజీ ఆదేశంప్రకారం పెతులు గొరగంగనే తమ ఆస్తి పోయినట్లు బాధపడి చేష యుమ్ము కున్నారు హరిజనులు, మొలతాళ్ళను తెంపి పైజామా కుర్తాలు తొడుక్కొని మహమ్మద్, హసన్, హుస్సేన్ మొ॥ పేర్లు మార్చుకొని ద్రౌపదీ వస్త్రాపహరణమప్పటి పాండవులవలె ఒక పక్క నిలబడ్డారు.

ఈ హరి జనులతో పాటు వారి భార్యలుకూడా మతం మార్చుకోవల్సివస్తుంది. వేళ్ళ పుస్తెలు తెంపడానికి వస్తాడు ఖాజీ దానికి వాళ్ళు ఒప్పుకోరు. '' పుస్తె తెంపితే మా పెద్దాయనకు గండమొస్తది, పుస్తె ఉంటేతురకల్ల కలుపుతే కలుపరి , లేకుంటే మాల మాదిగోళ్ళంగనే ఉంటం'' అంటూ వెళ్ళి పోవడానికి సిద్ధపడ్డారు. కాని

వాళ్ళ మనస్సులో అక్కడున్న కొత్త చేరలు రెపరెపలాడుతాయి. ఈ సంఘటన రెడ్డిని, కరణాన్ని సంతోషపరిచాయి. అధికారులకు కోపంవచ్చినా గత్యంతరం లేక పుస్తెలు తెంపకుండ బొట్టు చెరపేసి ఇస్లామ్ మతంలోకి మారుస్తారు. చివరకు పంక్తి భోజనాలు పెడుతున్నపుడు " మేం మాదిగోండ్లతో తినమండీ" తురకోండ్లనైతే మాత్రం కులం తగ్గుతదా, " మాదిగవాండ్లు మాదిగలే" అని ఒకడంటే " మేం దక్కలోండ్లతోటి తినమండీ" అని ఇంకొకడు వేర్వేరు పంక్తుల్లో కూర్చుంటామంటారు. బహదూర్ యార్జంగ్ ఉపన్యాసమంతా బూడిదలో పోసినపన్నీరవుతుంది.

ఈ మతం మార్చుకొన్న హరిజనులను గ్రామ పెత్తందార్లు పనుల్లోకి రానివ్వరు. భూములిస్తామని, ఉద్యోగాలిస్తామని, విద్య చెప్పిస్తామని, బావులు తవ్విస్తామని చెప్పిన ఆ ఇస్లామ్ మతస్థులు మళ్ళ మొఖంచూపియరు. వీళ్ళిద్దరి మధ్య హరిజన జీవితమే చిన్నాభిన్నమై పోయింది. రెక్కాడితేగాని డొక్కాడని స్థితిలో ఉండే వీరు ఏ పనులూ లేక అల్లాడి పోతారు. చివరికి వీళ్ళు మళ్ళ ఆ గ్రామాధికార్ని ఆశ్రయించకతప్పలేదు. వచ్చిన వాళ్ళతో వెటకారంగా ' మీ కష్టాలన్నీ ముసల్మానులతోనే చెప్పుకోమంటాడు దొర. " అందరమొకటే నని నేతులు చెప్పిండు కాదండాయన! తేర మన్నెటాల్నెల్ల తురకలు రానిస్తామన్నుకున్నామయ్యల? మదర్ సాబ్ సుత అన్నడండ్రి, వాసే మీరెప్పుడి తురకలాగ్గ ఈ కల్లెబ్బుకుంటే నెమ్మైతాదనుకొని ఇటుకులపోలు రానియ్యకపోయిన్రు, అటు తురకోల్లు రానియ్యకుండైన్రండి" అంటా 'కోమటాయన అప్పుపుట్టనియ్యకపోయె, కుమ్మరోడు కుండలియ్యకపోయె, మంగలాయన గొరగడాయె, వడ్లాయన పన్లు చెయ్యనాయె, కులపోడు పిల్లనియ్యమన్రి, చేస్తమన్రి, ఇగ ఉన్నొక్కటే, గులాపోళ్ళం, కొనాలు పడునట్టె బ్రైండోండ్లు పట్టనియ్యరాయె,

బొడ్డాయికి ఏటను నరుకుత మంది ఊళ్ళోళ్ళు నరుకనేయర్రెరి, అందుకే తిరిగి హిందువులమ్మైతామని దొరతో వాళ్ళ గోడు వినిపిస్తారు. దానికి ప్రయత్నం చేస్తానంటూ, తాను చెప్పినట్టు పని ఉండాలని ఆదేశిస్తాడు రెడ్డి. దొర సహాయంతో ఆర్య సమాజంలో పని చేస్తున్న నరేందర్‌జీ గంగాజలంతో వాళ్ళను శుద్ధి చేసి మాంసం తినొద్దని, కల్లు, సారాయి తాగొద్దని, శుచిగా ఉండాలని చెప్పి హిందువుల్లో కలిపి వేస్తాడు. ఇటువంటి సంఘటనే ' ప్రజలమనిషి ' నవల్లో కూడా కన్పిస్తుంది. (పేజీ - 125)

ఈ సంఘటనతో దొరకి హరిజనులపై జాలి ఉందనుకుంటే మాత్రం అది పొర పాటే! ఊర్లోకి అధికార్లు వస్తున్నప్పుడు వెట్టి చెయ్యొద్దన్నా వినకుండా '' బంద్లు, ఎత్తి, పెట్టే మాదిగోండ్లను తోలురి. అడవికి వాసముతెప్పుమురి, గొండోళ్ళను తాటాకు కొట్టేయమనురి'' అంటూ ఆజ్ఞాపిస్తాడు. మంచాలు ఇవ్వం అన్నవాళ్ళతో మున్నా రోళ్ళను తోలి ఇండ్లల్లోంచి గుంజుకరమ్మనురి, ఇయ్యకుంటే ఇండ్లల్ల మాల మాదిగులను కొట్టిస్తమని చెప్పుమనురి'' అంటాడు.

ఒక సారి చింతల తోటనుంచి చింతకాయలు దొంగతనంగా ఎవడో తెంపుతుండగా దొర చూస్తాడు, అది చూసిన దొర మండి పడి ఆగమంటాడు, దొరమాటను వినకుండ వాడు పరుగెత్తుతాడు, అది తనకవమానంగా భావించి దగ్గరలో జొన్నచేను కాపలా కాస్తున్న పెంటిగాన్ని కర్రతో బాదుతాడు, పారిపోయింది చాకలి పేరిగాడు అని తెల్సుకొని ఊరు అదిరిపోయేలాగ తగిన శాస్తి చెయ్యాలని అనుకొంటాడు నిజానికి ఆ చింత చెట్లు ప్రభుత్వం వాళ్ళవి. ఏ డాదికి ఒకసారి వేలం పాట పెట్టాలి న్యాయంగా అయితే! ఆ ఊర్లో దొర అధికారమున్నంత వరకు అది సాగదు, కరణానికింత, పటేలుకింత ఇచ్చి మిగిలింది బిసకిమ్మి సొమ్ము చేసుకుంటాడు, ప్రభుత్వం చింతలపై

తనకెంత హక్కు ఉందో చాకలి పేరిగానికి అంతే హక్కు ఉంటుంది. తన జాగీరైనట్లు అందరినీ బెదిరించడం, తండ్రి తాతలసొమ్ము పోతున్నట్లు ఆగ్రహించడం దొర మనస్తత్వాన్ని వ్యక్తం పరుస్తుంది.

ఈ దొరలు అధికార చిహ్నంగా వాళ్ళు, ఆడవాళ్ళు బండిలో ప్రయాణం చేస్తున్నప్పుడు వెట్టిమనిషి బండిముందు పరుగెత్తాలి, ఆ ఎద్దులకు దొరికినంత తిండి గూడ అతనికి దొరుకుతుందో, లేదో చెప్పడం కష్టం, మనిషి ఉరుకుతుంటే అతని వేగానికి తగ్గట్లు ఎద్లు ఉరుకుతాయని దొరలు భావిస్తారు. ఆ మనిషి శరీరంలో సత్తువ లేకున్నా, కడుపునొప్పిలాంటిదేమైనా వచ్చినా ఈ దొరలు వినకుండా ముళ్ళు గర్రతోసుకొని బాదుతారు( పే - 64 - చిల్లరదేవుళ్ళు) ముందర మనిషి లేకుంటే ప్రయాణం మానుకుంటారు కాని వాళ్ళ ప్రభుత్వంలో తమ శాసనాలని మాత్రం మార్చడానికి ప్రయత్నించరు. తర తరాలుగా వస్తున్న అధికారాన్ని పదిపోనియ్యరు. అందుకే ఆనాటి ప్రజలు వీరి దౌర్జన్యాన్ని పాటలుగా పాడుకునే వారు. ఆ పాటల్లో వెట్టి ఎట్లా ఉండేదో తెలుస్తుంది.[3]

ఇదే నవల్లో దొరకోసం సారంగపాణి పట్నం నుంచి గాజు బిందెలు తెస్తాడు, ఆ బిందెల్ని పనివాడు ఇంట్లో అమరుస్తున్నప్పుడు చేయిజారి ఒక బిందె పగిలి ముక్కలౌతుంది. దాంతో రెడ్డి ఉగ్రుడై లాగి చెంప మీద కొట్టి, అరుగుమీద నుంచి కిందపడేట్లు తంతాడు. అతను '' దొరా! పిల్లలుగలోన్ని '' అంటూ పరుగెడతాడు, దొరకింద పని చేసే మనుషులంతా రాతి మనుషులే, చేయిజారి పడిపోయిన గాజుబిందెకోసం ఒక మనిషిని విచక్షణారహితంగా కొట్టడం వాళ్ళ ఆ మానుషత్వానికి ఉదాహరణ. తిండికి లేక డొక్కకు మాడే వాడికి ఏనుగులా తిని ఏనుగంత బలంతో వాడి కోడు భరించగలడా అన్న ఇంగిత జ్ఞానం ఉండదు.

ఈ దొరలకు సరితూగే వారే గ్రామకరణాలు, గుడిని మింగేది ఒకడైతే గుడిలో లింగాన్ని మింగేది మరొకడన్నట్లు, అమాయక ప్రజలను దోచుకోవడంలో వారికి వారే సాటి. దొరలు అధికారంతో ప్రజలను దోచుకుంటే కరణాలు మోసంతో వాళ్ళ భూములను లాక్కొని మోసం చేస్తారు. ఒకే భూమిని ఇద్దరికి అమ్మి రెండు వైపులా పైకాన్ని తీసుకొని వాళ్ళలో వాళ్ళకు తగాదాలు పెట్టి తమాషాలు చూస్తారు.

'చిల్లరదేవుళ్ళు' నవలలో లంబాడీల భూమిని నారయ్య అనే వానికి కరణం అమ్మడం చూస్తాం. లంబాడీలంతా కలిసికట్టుగా వచ్చినప్పుడు ఇంట్లో దాక్కుంటాడు. వాళ్ళని అణచివేయడానికి పోలీసులతో వచ్చి లంబాడీలను బాగా కొట్టించి వాళ్ళు చెప్పిన మాటలను వినిపించుకోకుండా "మొగోళ్ళను కంబాలకు కట్టండ్రి, ఆడోళ్ళను కచేరులపడేయండ" ని ఆదేశిస్తాడు. స్తంభాలకు కట్టిన లంబాడీలను పోలీసులు కర్రలతో బాదుతారు, వాళ్ళ దెబ్బలకి చర్మం చిట్లి రక్తం కారుతుంది. తుడుచుకోవడానికి వీలులేకుండా పగ్గాలతో కట్టిన కట్లను చూసుకుంటూ రోషంతో కండ్లలో నిప్పులు కురిపిస్తారు. వాండ్ల గాయాలతో పాటు గుండె మండుతుంది. గౌండ్ల వాళ్ళతో కల్లుకుండలు తెప్పించుకొని తాగుతూ లంబాడీలను తిట్టి ఒక లంబాడీ భార్యను పట్టుకొంటాడు అమీన్ లంబాడీ భార్య లక్ష్మిని వశపర్చుకో ప్రయత్నించినప్పుడు లక్ష్మి అమీన్ పీకనొక్కింది. అతన్ని పురుగుకన్న హీనంగాచూసి అమీన్ను అవమాన పరుస్తుంది. నరరూపరాక్షసుల పరిపాలనలో ఉన్న అమీన్ పిస్టలు గుండు లక్ష్మి గుండెలో దూసుకుపోయింది. అది గమనించి కోపావేశంలో భీక్యా గొంతు పిసుకొని తిడుతూంటె, తక్కిన లంబాడీలంతా అమీన్ను, కరణాన్ని తిడుతుంటారు. ఇంత గడబిడ జరుగుతున్నా గ్రామంలో ఒక్కరూ తలుపులుతీయరు. బైటకిరారు, పోలీస్

లాకాలో సాక్ష్యం చెప్పడానికి లంబాడీలనదుముకు తాళ్ళు గట్టి బండికిగడారు, వాళ్ళు బండి వెంట పరుగెత్తలేక పడిపోతే బండ్లు లాక్కుపోతాయి. భూమి రాపిడికి చర్మం లేచి రక్తం కారుతుంది. ఆ స్థితిలో ఉన్న వాళ్ళని చూసి '' ఈ దేశం ఏ మహా సర్కారున్నదనుకుంటున్నారా? దొరలు, కరణాలు రాజ్యమేలుతున్నారు, పోలీసోళ్ళు వాళ్ళ చేతుల్లో కుక్కలు. ఎప్పుడిరగబడ్డి పోతదో ఈ దొరల రాజ్యం '' అంటాడు వాళ్ళను వెళ్ళిమ్మిన కుమ్మరి పోలీసువాళ్ళు కొట్టిన దెబ్బలకు భీక్యా ప్రాణాలు వదులుతాడు. చెయ్యని నేరాలు ఒప్పించడానికి, ఇస్లాం మతంలో కలపడానికి లంబాడీలందరినీ జనపనార ములకలతో భుజాలనుంచి పాదాల వరకు బిగియకట్టేస్తారు. బాకళ్ళు కుండలతో తలపైనుంచి నీళ్ళు పోస్తుంటే నీళ్ళకు తడిసిన జనపనార గట్టిగా బిగుసుకొంటుంది. ఒళ్ళంతా పానమవుతున్నా లెక్క చేయకుండా 'చేయంది ఎట్ల ఒప్పుకుంటమండి' అంటారు తిరిగి వాళ్ళను బావగొట్టి జనపనార తలలకు కట్టి రెండు చివర్లు కలిసేచోట పుల్లలు పెట్టి తిప్పుతారు. అప్పటికీ ఒప్పుకోకుంటే అమీన్ రాక్షసుడై కర్రలకు కారంపూసి ఆసనాలలో పెడ్తాడు. ఈ బాధలు భరియలేక లంబాడీలు చివరికి ఒప్పుకుంటారు.

ఈ రచయితే రచించిన ' జనపదం 'లో కూడా పోలీస్ ఇన్స్పెక్టరు గ్రామ ప్రజలను హింసించి గాంధీ జయంతి నాడు మానవ జాతి సిగ్గుపడే విధంగా ప్రజలను నగ్నంగా గాంధీ విగ్రహం చుట్టూ తిప్పిస్తాడు. మొక్కిస్తాడు, అవమానపరుస్తాడు.[4] ఈ నవలలో సంఘటనలు కల్పితంకాదు. తెలంగాణలోనే కాక ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉంటాయి. 1949 జులై 14 కృష్ణా జిల్లా ఎలమర్రుగ్రామంలో అనుమానిస్తే గ్రామంలోని పురుషులందర్నీ నిర్బంధించి గుడ్డలు ఊడదీయించి తను స్త్రీల ముందే గాంధీ విగ్రహం చుట్టూ తిప్పించింది భారత ప్రభుత్వమిలటరీ. ఇలాంటివే

కాటూరు గ్రామంలో కూడా జరిగింది.[5]

లంబాడోళ్ళైనా, ఎరుకవాళ్ళైనా, మాల మాదిగోళ్ళైనా సమస్యలు వేరైనా వాళ్ళ బాధలు మాత్రం ఒకటే! 'చిల్లరదేవుళ్ళు' లో అమీనుకు, 'మోదుగపూలు' లో ఉన్న అమీనుకు తేడా ఏమీ కన్పించదు. తాసిల్దారు పేరిగాని బిడ్డను పట్టుకొచ్చి ఇంట్లో పడేస్తారు. ముళ్ళ పారిపోయిందని తెలుసుకొని పేరిగాన్ని తీసుకొచ్చి నోసలు చిట్లి పండ్లు విరిగి నేరుగా తను మాట్లాడే స్థితిలో లేకున్నా కర్రలు విరిగేట్లు కొడుతుంటారు. ఆ స్థితిలో మాత్రం పోసుకొంటాడు పేరయ్య, కాలితో తన్ని గొలుసులతో కట్టి కొయ్యకు కట్టేస్తారు. పెద్దోళ్ళందరూ పేరయ్యను వదిలేయమని అర్థించటానికి అతని పెళ్ళాం పేరమ్మను పంపుతారు. కట్టుకొయ్యకు ఉన్నోడు కాటికి పోవల్సిందే తప్ప తిరిగి ఇంటికి పోవలసింది ఉండదు. ఐతే ఆ రోజు ముస్లీముల పవిత్రదినం కావటంవల్ల అతను వదిలిపెట్టబడ్డాడు. 'చిల్లరదేవుళ్ళు' నవలలో, చింతలు దొంగతనం చేసిన పేరిగాన్ని తప్పించుకుంటుండగా చూసి వాడి లాక్కొని 'పిల్లలుగలోణ్ణు' అని చెప్తున్నా వినకుండా కర్రతో కొడుతుండగా కణత మీద దెబ్బ తగిలి ప్రాణం విడుస్తాడు. ఒక్కక్షణం గుండె గుభేలుమన్నా మరుక్షణంలోనే రాక్షసుడిగా మారి తోటలో పాతిపెట్టమని ఆజ్ఞాపిస్తాడు రెడ్డి. ఈ నవలలోని పేరయ్య దొర అమానుష, రాక్షస కృత్యాలకు బలైపోతే 'మోదుగపూలు' లోని పేరయ్య తన చావుకు కారణమైన గ్రామాధికారి నాశనం తొందరలో ఉందని తెలుసుకొని మూడు రోజుల తర్వాత కన్నుమూసాడు. అతని మరణం సామాన్య మరణం కాదు. ఆ రోజు గుడ్‌ఫ్రైడే, అంటే క్రీస్తు శిలువ ఎక్కినరోజు, కట్టుకొయ్యనే శిలువగా మార్చి పేరయ్య క్రీస్తుగా కట్టుకొయ్య శిలువగా చేసి పేరయ్య సమాధి నిర్మిస్తారు. ఆ సమాధి

దౌర్జన్యానికి చిహ్నంగా రాక్షసత్వానికి సమాధిగా ఉండి ప్రజల్ని ఎప్పటికప్పుడు తన బాధితుల్ని గుర్తించమనేట్లు చేస్తుంది. ఆ రకంగా పేరయ్య అమరుడయ్యాడు.

అయితే రంగాచార్యగారి 'చిల్లరదేవుళ్ళు' వారి మొదటి నవల కాబట్టి దీన్లో కాల్పనికత చోటుచేసుకుంది. పెరిగాని మరణం, ఇతర దుష్కార్యాలు రెడ్డి మనసులో భయం పుట్టించాయి. అతను పశ్చాత్తాపపడ్డట్లు వర్ణించాడు రచయిత. నిజానికి అటువంటి పశ్చాత్తాపం జీవితంలో ఎవరూ పడలేదు. పట్వారీలు, ఎప్పటికీ రాళ్ళు కోడీ ఎలా లేదని చెప్పి కూలి ఇవ్వమని అడిగితే తన అధికారం అవమానిస్తున్నట్లు వినిపిస్తుంది దొరకు 'మోదుగపూలు' లో దాని కంతటికి కారణం 'సంఘం' అని తెలుసుకుంటాడు. ప్రజల్ని అదుపులో ఉంచడానికి ఇండ్లలో దుండగుల్ని దూర్చినాడు. దోపిడీలు చేయిస్తూ, కట్టు గాయాలకు కట్లు కడ్తూ, కొందరి మీద బండలెత్తుతూ ఊరంతా వాడలగొట్టిస్తూ డబ్బును వసూలు చేసాడు అమీన్.

ఆ మీన్ అరాచకత్వం ఈ రెండు నవలల్లోనూ ఒకేతీరుగ సాగింది. వేయని నేరానికి లంబాడీలు ఒప్పకపోతే ( చిల్లరదేవుళ్ళు)'మోదుగపూలు'లో వేయని ఖూని ఒప్పుకోమని లంబాడీలను ఎలా హింసలు పెట్టారో అలాంటి శిక్షలే అనుభవించాడు రఘు. నిజాం రాజ్యంలో పోలీసులు రక్షక భటులుకారు రాక్షస భటులు. వారికి ఏ కోశానా పిసరంత మనసుంటుందని నమ్మకం లేదు. ప్రజలను వాడలగొట్టడంలో వేయని నేరాన్ని ఒప్పించడం వాళ్ళను మించిన వారు లోకంలో మరెవ్వరూ ఉండరు.

దొర దౌర్జన్యానికి మరో యథార్థ దృశ్యం ఈ నవల ప్రారంభంలోనే కనబడుతుంది. దొరలకండ్లలో ఏ వస్తువు కనబడ్డా అదిగడిలోకి చేరవలసిందే నోరు ఉన్న జీవాలైనా, నోరులేని జీవాలైనా వారి ఆజ్ఞకు బద్ధులు కావలసిందే.

వెంకటరెడ్డి కొత్తగా కొనుక్కున్న ఎడ్లను చూసి పూర్ణమ్మారెడ్డికి కన్ను కుట్టింది. వాటిని ఎలాగైనా తన సొంతం చేసుకోవాలని అనుకుంటాడు. అది గమనించిన వెంకటరెడ్డి తన దగ్గర ఉన్న పొగాకుమూల్యంగా ఇస్తాడు, అది తీసుకొని పూర్ణమ్మారెడ్డి దగ్గరపనిచేసే వాళ్ళు కొట్టడానికి వచ్చాడని అబద్ధం చెప్పి ఎడ్లను బంజరులోకి తరుముతాడు. పొగాకు ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది పైగా ఇనుపకడ్డీతో మాత్రం దెబ్బలుతప్పలేదు. అంతటితో ఊర్కోలేదు దొర, ఎడ్లను తనకమ్మినాడంటూ కాగితం రాయించుకొని పైసలుకూడా ఇవ్వడు, కనీసం ఆఫీసు సాబ్‌కు చెప్పుకుందామన్నా అతనూ దొర దిక్కే మాట్లాడుతాడని కిమ్మనకుండా ఊర్కొంటారు ఆ దంపతులు. అంతటితో ఆగిపోకుండా పూర్ణమ్మారెడ్డి గ్రామ పంచాయితి జరిపించి పూర్ణమ్మారెడ్డికి ఎదురు తిరిగి మాట్లాడి నందుకు నూరురూపాయలు జరిమానవేస్తాడు. రూపాయలకు బదులుగా కల్లంలో వున్న ధాన్యాన్ని తీసికెళ్తాడు.

ఈ దొరలు తమకు అమలు పర్చేది ఒకన్యాయం, ప్రజలకు తీర్పు చెప్పేది మరొక న్యాయం, హరిజనుడైన పెంటయ్య, జగ్గయ్య దొర దగ్గరికి వెళ్ళి, తన భార్యపై బొక్కలముత్తుడు కన్నువేసి తనకాపురం చెడగొడుతున్నాడని చెప్పుకోగా యాభై రూపాయలు జమానతు ఇవ్వాలని తీర్పుచెప్పాడు.'' మళ్ళెప్పుడైనా నీమీద నీ మొగుడు షికాయతు చేశాడంటే నెత్తిగొరిగించి గాడిదమీద ఎక్కించి సున్నంబొట్టుపెట్టి ఊళ్ళోనుండి వెళ్ళగొట్టిస్తా.'' అని పెంటయ్య భార్యకు భయం చెప్పాడు దొర(పేజి- 12, గంగు) వాళ్ళు మాత్రం పరస్పరం చెరువమ్మ.

''పశువులను పూజించినట్లే మనుషులను కూడ పూజిస్తే ఎంత బాగుంటుంది. ఆవులను బండ్లకు కట్టేస్తున్నగానే బండ్ల ముందర మాత్రం మనుషులు కుక్కల్లాగ ఉరకాలె ఇదేమిటి'' (పేజీ- 47) ఈ మాటలతో అక్కడ చేరిన జనం ముఖాలు వికసించాయి కాని అమీన్ ముఖం ముడుచుకుపోయింది.

అమీన్ దౌర్జన్యానికి నిదర్శనంగా పై సంఘటన 'గంగు'లో చూస్తాం. పోలీసు అధికారులకు ప్రతిఫలం లేకుండా రోజు హరిజనులు కోళ్ళు తెచ్చి యివ్వాలి, అది రోజువారీ, రైతులు వాళ్ళ పొలాల్లో పుల్లలు విరవనీరు హరిజనుల్ని. ఒకనాడు మడిమెలు గ్రామ హరిజనుడు, మద్దుడు పోశయ్య 'కోళ్ళు ఎక్కడా దొరక్క పోవటంతో పప్పు కోళ్ళు తెచ్చి యిచ్చాడు. అమీన్ వాణ్ణి పిలిపించి తిట్టాడు. రోజూ కాకపోయినా ఏదో ఒక రోజు పెట్టను కొట్టేయకుంటే ఈ తిప్పలు తప్పుతాయని అంటూ రోజూ చేసే ఈ పని మాపు చేయించమని ప్రాధేయపడాడు. పొలాల్లో కోళ్ళు పెరిస్తే దొరల చేత తన్నులు, కోళ్ళు లేకపోతే అధికారుల చేత తన్నులు! మా తాత ముత్తాతల నుంచీ తన్నులు తింటున్నారు, ఇప్పుడు తన్నులు అంటె దిగులయితున్నదిరా (పేజీ - 74) అని అమీన్ హుంకరించాడు. మొట్టమొదటి సారిగా ''అన్యాయంగా తన్నులెందుకు''? అన్నాడు. తరతరాల నుండి తన గుండెల్లో మౌనంగా అన్యాయాన్ని భరిస్తున్న జీవితం ప్రశ్నించడం నేర్చుకొంది. తాతముత్తాతల్నుండి తన్నులు తింటున్నవాళ్ళకి వాళ్ళ జీవితం నేర్పిన మొదటిపాఠం. వాస్తవిక జీవితాన్ని ప్రశ్నించడం నేర్చుకున్నారు. వారిదుర్భర జీవితమే వాళ్ళకి ప్రశ్నించటం నేర్పింది. ఈ మాట తెలంగాణా ప్రజా చైతన్యంలో ఒక మలుపు.

అట్టడుగున పడి అధికారుల పద ఘట్టనలచే నలిగి పోతున్న జనం ప్రశ్నించడం నేర్చుకున్నారు. '' కండ్లు నెత్తికెక్కుతున్నాయిరా'' అన్న అమీన్ మాటలకు "ఎందుకుదొరా! తిండికెళ్ళనోళ్ళకు మాకెందు కట్లయిలాడి'' అన్న సమాధానం విని అమీన్ మండి పడ్డాడు. తాను దొరోన్ని అయినా చూడకుండా తన మేకపోతును పేల్లు అక్కడి అధికార్లకు పంపించాడన్న విషయం ప్రస్తావిస్తూ, కాస్త దయ తలచమని ప్రార్థించాడు. ఆ మాటలు వినిపించుకోకుండ అమీన్ పోశయ్యను బయటికి తోసెయ్యమని జవాన్ను ఆజ్ఞాపించాడు. పోశికడుపు మీద బూటుకాలితో బలంగా తన్నాడు. కణతకు, దెబ్బ తగిలి కిందపడి స్పృహ తప్పి పడిపోయాడు ఆ బక్క జీవి దొరల అధికార దర్పానికి అహంభావానికి మనుషుల ప్రాణాలు బలికావటంకూడ సాధారణం ఆ వ్యవస్థలో! సామాన్య జనం ఏ చిన్న తప్పుచేసినా, దొరలకు ఒక చిన్న మాట జవాబుచెప్పినా శిక్షలు విపరీతంగా వుండేవి. శిక్ష ముఖ్యంగా తప్పుచేసినందుకుగాదు. తమ పెత్తనాన్ని ఆధికారాన్ని ధిక్కరించడామా తప్పుచేసి? అన్న దొరల మనస్తత్వం ప్రధానమ్మైంది. అక్కడ ఆ వ్యవస్థలో న్యాయ చట్టాలు ఏ వీ పనిచేయవు. ప్రభుత్వం అంటే ప్రభువుల ఉప ప్రభువుల పెత్తనమే. వేరిమాటే ఒక శిక్ష. ఊరి పెద్దలు లేక, పెద్దమనుషులు అనబడువాళ్ళు, వారి ' చిల్లరదేవుళ్ళు' గా వెలసి న్యాయవ్యవస్థను తమ గుప్పిట్లో బంధించి ఇష్టం వచ్చినట్లు ఆడించే వారు. జనాన్ని. అతన్ని రోడ్డు పక్కకు ఈడ్చించి వేశాడు అమీన్.

కింద పడి శవంలాగా వున్న పోశయ్యను నవనీతం, నాగభూషణం ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా వారికి మంచి వైద్యసదుపాయం లేక రోగిని ఇంటికి పంపేశారు. వాడ జనులంతా పోశయ్యను చూసి గొల్లుమంటారు. అధికారులందరూ ఒకచోట వున్నారని తెలిసికొని హరిజనులందరూ గుంపుగా న్యాయం కోసం వెళ్ళారు.

తహశీల్దారు వాళ్ళను చూసి ఎగతాళిచేసాడు, వెళ్ళిపొమ్మని బెదరించకుంటాడు. అతనికి వాళ్ళమీద ఏమాత్రం సానుభూతి లేదు, హరిజనుల స్త్రీలు ఉక్రోషం పట్టలేక అందర్నీ అమ్మ అయ్యని కాళ్ళు పట్టుకొని బతుకుతున్నాం మామీద అందరికీ పగనే మేమేం పాపమేసి పుట్టినమో
" మాదిగకులమే పాపపు కులం అందర్నీ ఒక్కసారి సంపెయ్యరి పీడ పోతది"
(పేజీ - 107) అని అంటారు. వాళ్ళ మాటల్లో నిస్సహాయతతో కూడిన రోషం తొంగి చూస్తుంది. అంతేకాక బలవంతంగా వాళ్ళచేత తెల్లకాగితాలమీద వేలిముద్రలు పెట్టించుకుంటారు అధికారులు. ఆ ఊళ్ళో వుంటున్న నవనీతం నాగభూషణం లు హరిజనుల్ని రెచ్చగొడుతున్నారని, పెట్టికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని, కాబట్టి వాళ్ళమీద తగు చర్య తీసుకోవాలని ఆ కాగితాలమీద పిటీషనురాసాడు.

నవనీతం, నాగభూషణం, వీరునాగయ్యల్ని జైల్లో నానాహింసలు 'పెట్టినా తృప్తి పడలేదు ఆ అధికారులు వాళ్ళను పోలీసులు తీసుకెళ్ళిన తర్వాత వెంకటాద్రి దొర ఊర్లో వున్న హరిజనులమీద ఇతర వర్గాల మీద విరుచుకపడ్డాడు. వాళ్ళకు ఊపిరి ఆడనియ్యకుండా ఐదురోజులవరకు ముప్పతిప్పలు పెట్టి హింసించాడు. ముందు ముందు ప్రజలు తమ మాట వినరని, తన పెత్తనానికి ముప్పు వస్తుందేమోనన్న ఆలోచనతో ప్రజలు హద్దు మీరి పోతున్నారన్న భయంతో అందర్నీ బెదిరించి అదుపులో పెట్టడానికి ప్రయత్నించాడు.

ఇదే నవలలో దళితుల పై దొర ఏరకంగా దౌర్జన్యం చూపించాడో 'రాజం' అనే మాటల్లో సుజాతకు " ఒకటా నుండి చెప్పటానికి, బంటోళ్ళను పిలిపిస్తే కయ్యలో ఒక కట్టెపుల్ల ఇర్గొడ్దన్నాడు, గొల్లోండ్లను పిలిపిస్తే ఎను పోతే జీవాలను (మేకలు) వదలొద్దన్నాడు, ఇక గొండోండ్లను దమ్మిడి దమ్మిడి కక్కేందాక

వదలిపెట్టనని బండెలెక్కుతాడు. మాదిగ జనం అప్పుడిన్ని ఇప్పుడిన్ని గింజలు తీసుకపోయిరి. అందర్నందర్నీ పిలిపించి కత కిరికిరిలో. ఇన్నూర, మున్నూర గోటీయి, గింజలు వసూలు చేస్తాడు, 'ఏందోగని సుజాతమ్మగోరు . దొర మాత్రం తాచుపాము పగ పట్టినట్టు. ఎట్లనుందర పడుడో ఏమో గాని''. (పేజీ- 134) అని చెప్పుకొస్తాడు.

అంటాడేలు జగ్గయ్య దొర అధీనంలో వున్న తుమ్మలకుంట భూమిని తాతలకాలంనుంచి కౌలుకు చేస్తున్నారు. బీడుగా వున్న ఆ భూమిని సాగుచేసి కుంట పోశారు. అప్పటినుంచే అదే వారికి జీవనాధారమైంది. అటువంటి కుంటను ఒక రోజు జగ్గయ్య దొర అంటాడేలను పిలిపించి ఇకపై దాన్పైన ఎవరికీ అధికారం లేదని, ఆ కుంటను ఎవరికీ కౌలుకు ఇవ్వదలేదని చెప్తాడు. అంటాడేలంతా నోరు తెరుస్తారు. తమ పొట్టలపై కొట్టే ప్రయత్నం జరుగుతుందని ఆందోళన పడ్తారు. ఆ భూమిలో దేవాలయం, ధర్మశాల కట్టిస్తున్నానని చెప్తాడు. '' ఉటున్న పాటు మామీద గుట్టవేసినట్టు 'ఏం దొరో ఇదే,మేం ఏం తిని బతకమంటరు'' '' ఎందుకండీ మా పొట్టమీద కొడ్తారు'' పంటపొలంలో గుడెందుకు.? మీకు చోటు వుండుగుండెగదా'' (పేజీ-181) అని ప్రశ్నల వర్ష కురిపిస్తారు, వాళ్ళ ఆకలి ప్రశ్నయే చైతన్యానిస్తుంది. ఆ భూమి వాళ్ళ బతుకు తెరువు, అందుకే ఏ విధంగా దాన్ని వదులటానికి వాళ్ళ ఇష్టం పడరు. ఆ భూమిని తహసీల్దారుకి ఇచ్చేసానని జగ్గయ్య దొర చెప్పడంతో సర్కారు మీకే కాదు మాకు వుందంటా న్యాయంకోసం' సంఘ పోళ్ళదగ్గరికిపోదాం పదండి'' అంటూ వెళ్తారు. సంఘపోళ్ళు ఆగ్రామంలోకి వచ్చినపుడు వాళ్ళ సంతోషాలకు అవధులులేవు. హరిజనులు వాయిద్యాలతో వచ్చి చేరారు. బండివెనుక వస్తున్న ఆడవాళ్ళు, పిల్లలందర్ని

కింద అనుభవించిన కష్టాల్ని అవమానాల్ని చెప్పుకు పోతున్నారు. ఒక స్త్రీ హృదయ విదారకంగా విలపిస్తూ అధ్యక్షుని కాళ్ళు గట్టిగా పట్టుకుని "మీరు ఇక్కడే వుండాలి కొడుకా! లేకపోతేమా బతకలేం. దిక్కులేని పక్షులమైతం'' అని ప్రాధేయపడింది. ఆ దృశ్యం చూసిన నాయకుని కళ్ళల్లో నీళ్ళు తిరుగుతాయి. వారి హృదయవేదన గ్రహిస్తాడు.

'కొలిమంటుకున్నది' ఈ నవల్లో దళితులను దొర ఎంత హీనంగా చూసేవాడో చిత్రించబడింది. నర్సింహ, తనవాట్కగా నిజాయితీగా దొరేసింది తప్పని చెప్తాడు, అన్యాయంగా తన పొలంలో వున్న సుంఖాలు పీక్కోవడం మంచిది కాదని గడీలోకి వెళ్ళి ధైర్యంగా అడుగుతాడు. ఆ మాటలతో రెచ్చిపోతాడు దొర. '' కనిగిట్ల అడిగినోళ్ళ ఇడ్సి పెట్టుకుంటబోతే రేపు గడిగోడల ఎగలాకర్, అని పెట్టుకుండే కూలీ లంజకొడుకులు ఏడాగుతారు? ఓ కెల్లి తన్నంగనే కండ్లు నెత్తికెక్కి ఎగురుతండ్రు. అలుసిస్తే గడీతలుపులే పీకత్రు. ఇయ్యాల నర్సిమ్మడు. రేపులట్టుగాడు. ఎల్లుండిపొట్టిగాడు. గిట్ల సంకరోల్లు ఏమనుకున్నారో' అని నర్సింహని అణిచివే ప్రయత్నం చేస్తుంటాడు. (పే. - 40)

అతని భూమిని స్వాధీనం చేసుకొని అతన్ని పంచాయితీలో అవమాన పరుస్తాడు. అయితే దొర చేస్తున్న పనులకు నర్సింహ ఊరుకోడు. మాటకు మాట సమాధానం ఇస్తూనే ఉంటాడు. ' దొరా! నన్నిరిసి కట్టేసినవ్ నోరుమూసినవ్ బండ లెత్తినవ్, బరిగెలతోని గొట్టి సెయ్యని నేరాలు ఒప్పిత్రు. నన్నొక్కన్నేగాదు, తమరు తెలుసుకుంటె ఈడ కూకున్నోళ్ళెవలన్నైన గట్లనే తన్నారు. గీ ఊరుబుట్టిన కాన్నుంచి నా తలెత్తికలని సూసిన, గీడ కూసున్నోల్లంత సూసి సూసి కండ్లు

మాతలు బడోపెల్లె, మేమంత మీ సెప్పులకింద సీమలోలె బతుకుతున్నామ్ అనుకుంటాండ్రు నిమ్మెమ్మ, మాబట్టుల్ పోసలు ఇరుకబడి, తోలుబొమ్మలాడిచ్చినట్టుగ ఆడిస్తుండ్రు. అప్పులు, అడ్డీలు పెచ్చులుగట్టి మాపోర్లకు తియ్యరాని లాశాలేసిండ్రు. ఇగో...నేను తమరి ఉప్పు పప్పు సిన్నప్పుడెప్పుడో తిన్న..............గీ ఊరికి దొరవు కావచ్చు పలెకురాలమాలుకు దొరవు గావచ్చు. మంది సేరట్ల కంటాలు అడ్డమునాశ్రి పెట్టి, గిదేందంటే సెప్పుతో గొట్టడం దొరతనంగాదు." అని జవాబిచ్చి పంచాయితీలో లేసి ముందు జరిమానా కట్టమని తెగేసి చెప్పాడు సంగం. ఊళ్ళోకి వచ్చినపుడు దొరదొర్సానులు ఏకరువు పెట్టారు ఒక్కొక్కరూ!

'' ...దుమ్మంగ సోతకాక నాగలాపి ఒడ్డుమీద గొర్రెచ్చిన్న, ఏమ్మాయమైందో? మడికట్టుమీన ముల్లు గట్టిగ్గా దునక గొడ్డును గొట్టినట్టు కొట్టిండు. నే కాళ్ మొక్కుత దొర అరంరోజులపటి పెరం గొట్టిండు. కాళ్సేతులు సులుకు సులుకున పొడుస్తున్నయ్, నన్ను సంపకుండ్రి దొర, గిప్పుడే గిరుచ్చి ఒడ్డు మీన పిరిగిపోయిన దొర, అని కాల్లకంగి మొక్కిన, ఉకున్నాడా? తోలు పికుల గొట్టిండు'' అని తన చిరిగిన బనీను విప్పి వీపును వాళ్ళకి చూపించాడు. వీపంతా జెర్రిపోతులంత వాతలతో చర్మం చిట్లిపోయుంటుంది! పేజి - 121 !

ఇదేవిధంగా దొరకు, నర్సింహకు చాలా పోట్లు మాటా మాటా పెరుగుతుంది. అన్యాయాన్ని సహించని నర్సింహ దొరకు ఎదురు తిరిగినపుడల్లా, దొర తన చెప్పుతో నర్సింహను కొడుతుంటాడు, నర్సింహ ఎదురు మాట్లాడుతునే వుంటాడు. సంగంతో కలిసిన నర్సింహాన్ని చూస్తూ, "పోరా పో ! పోరా కుక్క, నీ అసంటోల్లను నా ఎంటిక లంత మందిని సూసిన. గీ ముసలెద్దులు, కుక్కకుయికుయిలు నారోమం పీకలేవు.

మాదిగపోడు, ఈడుసెప్పుకునే మొగోడట, ఏలంజకొడుకో ఇనే మొగోడట, ఏం చేతువురా నేడిక్కడ్నుకాడ సెప్పుక పో. సంగాలు పెడుతారుర్రా, మూతి మీన మీసాలు మొలిసి నాయిరా! అప్పుడే కండ్లు నెత్తికెక్కినయ్, పాటలుపాడుతారు, లెక్కపాటలు గడుతారు, ఏంజేస్తుండిరా నీ సంగం గింగం, ఐయాలే తుపాకినేసి సంపితే ఏమనుకున్నారో. నీయవ్వల కుక్కల ఎవడన్న నోరుదెరిసిండో సెప్పుతోని నాలుక తెగ్గోస్తా.'' అంటూ దొర కుడికాలు మొలలచెప్పుమీద లేచి ఫెడీ ఫెడీన కొడ్తాడు. ఎంత కొట్టినా నర్సింహ లో మార్పు లేదు. సంగం సహాయంతో దొరను ఎదుర్కొంటూనే ఉంటాడు. ఊరి పూటి దొర బతుకనివ్వడు. ఏ ఊరిలో అయిన కూలోడు తప్ప బతకద్దు, భూమిఉంటె ఒక పూటసత్తింటాడు, తింటే బతుకుతాడు, బతుకుతే ఎదురుతిరుగుతాడు, బానిసవాడు బద్మాష్ అయితాడు, అందుకే భూమి లేకుండా చేయాలని అనుకుంటారు దొరలు, అటువంటి వాళ్ళని ఆ దొరతనాని పాతర పెడ్తానని ప్రతిజ్ఞచేసాడు నర్సింహ.

బొత్తయ్య కడుపులో ఆకలి భరించలేక కల్లంలో వడ్లు పొత్తబాట్లు తొడుకుంటున్నప్పుడు దొరకళ్ళకి పడుతాడు, మరుసటిరోజు ఊరిపెద్దల సమక్షంలో పంచాయితి జరుగుతుంది. బొత్తన తరఫున పిర్రలింగడు క్షమాపణ చెప్పుకుంటాడు. తన్నినా గుద్దినా మీరేనని చేసిన తప్పుకు ముల్లుగుమ్మ సందులేకుంట తన్నులు తినవే తిన్నాడని అతన్నొదయతలచి వదలిపెట్టిండని పొగేయపడాడు. పెద్దమనుషులందరు కూడ బదరుక్కాని' ఎన్నినా మాదిగలంజకొడుకులకు మోరలెత్తిపికుదిరింది. గాంధిసి సవరాజ్యమున్నకాన్నుంచి గవుండి పెరిగిపోయింది. సాహురాకినట్టు లోకంగనే గిట్టుండ బడిరి. నెలకోరండగ లోకంగనే నేనే మొగోన్నని మీసాలదిప్పబడిరి. వారో బొత్తడు అరికల్లం ఇంట్లకు తెచ్చుకుంటననుకున్నావురా. ఇగ కత్తులంజకొడుక, ఇవ్వారకు కానకుంటె ఎంటెతుక పోయినవో కత్తు...'' అంటూ ఐదునూర్ల రూపాయల

దండుగేసిండు. ఆ దండుగ కిందుగ గుడిసేకున్న పదిగుంటల పెరడు భీమయ్య తీసుకున్నాడు. దుర్గి కడెంబిడ్డెలు కోమటిరామలింగం తీసుకున్నాడు. నూరూపాయలు అప్పుకూడ తెచ్చాడు. పెద్దోడు పడ్డీకిందికే పోసింది, పులిసింది తిని అర్థనాయాలానికి కుదురాడు. అప్పులేర్పుదాక పోరగాన్ని జీతంపేదు, రూపాయలకు వడ్డీపేదు. ఈ రకంగా దండుగ రూపాయలన్ని పేరాట్టేనమోటికే పేరాయి. నాలుగొందలు దొరకు అందితే మిగిలినవన్ని పెద్దమనుషులుపంచుకున్నారు.

ఇన్ని జరిగినా బొతోడు మెడకు ఉరి బిగియకోలేదు. మాడ్చుకున్న మొఖంతోటి చచ్చినవాడులాగ దొరకు పనులు చేస్తునే ఉన్నాడు, పెట్టిన నిలబెడ్తునే ఉన్నాడు. ఫ్యూడల్ వ్యవస్థమనుషులందర్ని వ్యక్తులుగా గుర్తించదు. వారి దృష్టిలో వ్యక్తులంటే దొరలు, భూస్వాములు, వారికే అధికారాలుంటాయి, హక్కులుంటాయి. వారితోనే ప్రభుత్వం నడుస్తుంది. వారికోసమే, దాన్ని నడిపిస్తుంది. మిగతా వారంతా ప్రాణం ఉన్న జనం, అంతే వారికి వ్యక్తిత్వంవుండకూడదు, ఉన్నా దాన్ని ఈ వ్యవస్థ గుర్తించటాన్ని ఇష్టపడదు. దొరకు సేవ చేయుటానికి వీళ్ళు జీవిస్తారు. ఈ జనం ఆ దొరలకు సకల భోగాలు సమకూరుస్తారు. '' జనానికి ప్రాణంవుందని మాత్రం గుర్తించింది ఆ వ్యవస్థ, ఎందుకంటే ప్రాణం ఉంటేనే సేవలు చేయుగలరువారు. కుక్కలకూ గుర్రాలకూ ప్రాణంవుంది. అరకకు కట్టిన ఎద్దుకంటే కడపోనుడు అరకతోలేవాడు, ఎందుకంటే ఎద్దులను కొన్నాడు దొర. సేవకుడు అలాకాదు అతను జన్మాంత సేవకుడు. అతన్ని కొట్టడానికే చంపడానికే అధికారం ఉండి సాయిమిది.'' పలుకులు దేవాంశ సంభూతులనే భూస్వామ్య సిద్ధాంతాన్ని పలుకులే కాక పాలితులు కూడా తిరకరుపుడ్డిగా నమ్మడం' ఈ వ్యవస్థలోని దౌర్భాగ్యం'' అని రంగాచార్యులుగారు వివరించి పరిచయంచేసారు.

సమాజంలో ఎన్నో వర్గాలున్నాయి. ఆ వర్గాలన్నింటి అట్టడుగున మరో వర్గంవుంది. ఈ వర్గంలో పుట్టినవాడు జన్మించడు, భూమ్మీదపడతాడు, పుట్టగానే అందరూ ఏడుస్తారుగాని వీడు ఏడిపిస్తూ పుడతాడు. జీవితం అంతా అలాగే ఏడుస్తాడా అనిపిస్తుంది. వాడు పుట్టిన దినం ఆనందం చుట్టుపక్కల వారెవరికీ వుండదు. మగపిల్లవాడు పుడితే కష్టంచేసేందుకు మరోచెయ్యి వచ్చిందని సంతోషిస్తారు. ఆడపిల్ల పుడితే చాకిరీ చేసేందుకు మరో జీవి వచ్చిందని నిట్టూరుస్తారు. వీరు ప్రకృతిమాత ఒడిలో పెరిగి పెద్దవుతారు. ఎండ, వాన, మట్టి, ముళ్ళు, ఆకాశం, సొంతం లేకర చేయక నిరంతరం కష్టించి రెక్కలు ముక్కలు చేసుకునే మనుషులు, నిట్టూర్పులు, బానిసతనం, కన్నీళ్ళు, సమస్యలు ఎప్పుడూ ఎక్కడో ఒక చోట ఆరని వాదాలు... ఏడుపులు చావులు, సంబరాలు ఇలా వుంటుంది వాడి జీవితం. పట్నాల్లో, పల్లెల్లో వీడి జీవితం ఒక్కలాగే ఉండక పోయినా మొత్తానికి కన్నీళ్ళకు ఒకే రూపం, ఒకే రకం వేదన. ఆకలేమి, రేపటిని గురించిన దిగులు, భయం.. దోపిడికి గురవుతూ, రక్తం స్వేదం ఇతరులకు ధారపోస్తూ... సుఖశాంతులు లేని జీవితం... చిన్న చిన్న ఆనందాలు, చిన్న చిన్న అలజడులు వేదనలు, రిక్షా తొక్కిన, రాళ్ళను కొట్టినా, పొలాల్లో, కార్ఖానాలో పనిచేసినా ఒకే రకమైన జీవితం. తమది కాని జీవితం ఇతరులకైన జీవితం.

బానిసత్వము ముసుగు లేని బలాత్కారశ్రమ ఉత్పత్తి. సాధనాలు మాత్రమేకాక, శ్రామికుడూ కూడా దోపిడీ వర్గపు ఆస్తిగా వుండినాడు, బానిసలను పశువులలాగా కొనడమూ, అమ్మడమూ జరిగేవి. యజమాని బానిసను చంపవచ్చు బానిసల శ్రమ సృష్టించిన ప్రతిదీ యజమానికి చెందేవి. యజమానులు బానిసలమీద దోపిడిని తీవ్రతరం చేస్తూ వాళ్ళ అదనపు శ్రమనేకాక, వాళ్ళ అవసర శ్రమలో గణనీయమైన భాగాన్నిగూడా స్వంత పరచుకున్నారు.[7] ఇటువంటి స్థితిలో వున్న దళితుల వెట్టి మాల

మాదిగుల జీవితాన్ని సంఘం మార్చేసింది. సంఘం రాకతో వాళ్ళ జీవితంలో కొత్త ఆశలు చిగురించాయి. చదువుకున్న యువకులు కొందరు, కమ్యూనిస్టు పార్టీకి చెందిన యువకులు, మొ॥ వారందరూ సంఘం యొక్క ఆశయాన్ని ప్రజలలో వ్యాపింప చేయడం దాదాపు అన్ని నవలల్లోనూ కనిపిస్తుంది.

ప్రజలను ఒక్కచోట కూర్చడం వారికి సమస్య! వాళ్ళ మాటలతోనే వాళ్ళ కళ్ళు తెరిపిస్తారు ఈ యువకులు; ప్రతిరోజూ రాత్రి సమయంలో చిన్న చిన్న సభలకు జరిపి వాళ్ళను మనస్సు మళ్ళించే ప్రయత్నాలు చేస్తుంటారు. ఎలా దోచుకోబడుతున్నారో ఉదాహరణపూర్వకంగా చూపిస్తుంటారు. '' మీ నెత్తిన ఒక మోయలేని బరువు పెట్టబోతున్నాడు. మీ దేశముఖ్! నజరానాలకింద మీరు నిలువుదోపిడీ యివ్వాలె. నాలుగు రోజులు, బళ్ళమీద మేతగూడా వేసుకొని దొరసానిని దిగబెట్టిరావలట! ఎందుకు కట్టాలె బండ్లు! ఎవరికి యివ్వాలె నజరానాలు. బాడుగేసే బండ్లుకట్టండి, కూలీపైసలు, గొడ్లకు మేతయిస్తేనే వస్తామనండి. మీరంతా సంఘంలో చేరండి... వెట్టిగా అరకలు గట్టడం, సుంత చెలకలకు లేకుండా, వెట్టిగా ఎరువు మోట్లు తోలటం, పండకున్న లెవీ లివ్వటం, పైసలిమ్మీ తఖాలు రాయింపడం, రశీదు లేకుండా రకంగట్టడం 'దొరో' పేరనగానే దండం పెట్టి జాబితాలు కట్టడం, సావుకార్లు, సరుకులు, కుమ్మర్ల కుండలు, సాకళ్ళ సలుదుప్పట్లు, మంగళ్ళ, వారి దున్నపోతులకు క్షౌరాలుచేయటం, గొల్లలు దొర్లకు జీవాలివ్వటం. పూర్తిగా బందు చేయండి... అడ్డమైన బరువులు, ఆఫీసర్ల గుర్రాలవెంట నడిచి విరిగేలా ఎందుకు మోయాలే? దానికి మెరుకింతని కూలీ కూడా ఇవ్వమని ఖానూన్ వుంది. ఆ వెట్టి చాకిరీని బందుచేయండి... అంటూ ప్రజలల్లో చైతన్యాన్ని కల్గించారు సంగం యువకులు.

వీరిలో మార్పులను పటేళ్ళు, పట్వారీలు పసిగట్టారు ఎట్టోళ్ళు, కట్టెల మోపు బందుచేశారు. గుర్రాలకు మాలీష్ చేసేందుకు మంగలినారాయణ రావటంలేదని 'సంగం' నవలో కనిపిస్తుంది. అట్లాగే దాశరథి రంగాచార్య 'మోదుగుపూలు' నవలలో తాసిల్దారింటికి మంగళ్ళు, వారంరోజులు రాకుండా సమ్మెచేస్తారు సంగం వాళ్ళు సమ్మెను చేయిస్తారు. అక్కడినుంచే మొదలవుతుంది ప్రజల చైతన్యం ఆ నవలో ? గ్రామంలో మంగళ్ళు అప్పం క్షౌరాలు చేసేవారు మాత్రమే కారు పల్లెల్లో వాళ్ళు వైద్యుల్లాగా పనిచేస్తారు. బెణుకులుసర్దేసి గాయాలకు శస్త్రచికిత్సలు చేస్తారు, వాయిద్యాలు వాయించేదికూడా వాళ్ళే. కావటంమూలాన గ్రామమంతటికీ వారు ప్రధానంగా వుంటారు. గ్రామాల్లో మంగళ్ళతోపాటు అతిముఖ్యమైన వారు, చాకళ్ళు, కమ్మర్లు, కుమ్మర్లు, వీరు గ్రామానికి స్తంభాలాంటి వాళ్ళు, అందుకే ఏ గ్రామ నిర్మాతలయినా వీరికి భూములిచ్చి వీళ్ళను ఊళ్ళలో తెచ్చి ఉంచుకుంటారు. చాకలి వాళ్ళు మంగలివాళ్ళు స్థిరంగా వుంటారు వారు గ్రామంలోని ఇండ్లను పంచుకుంటారు. ఒకరు చేసే ఇంటికి వేరొకరు చేయ వెళ్ళరు. అది అనాదిగా వస్తున్న కులపు కట్టుబాటు.

అటువంటి మంగళ్ళు వారంరోజులు సమ్మెచేసారు. తాసిల్దారు అధికారము గిర్దావరూ ప్రయత్నం వారి ముందు ఫలించలేక పోయాయి. ఆరకంగా మురగళ్ళు ప్రభుత్వానికి వారంరోజులు స్తంభింపచేసారు. చివరకు విధిలేక వారు పెట్టిన షరతుల ప్రకారం వాళ్ళనుఊళ్ళోనికి పిలిపించారు. లాక్కున్న భూమిని ఇవ్వాలని, తాముచేసే ప్రతిపనికి డబ్బుముట్ట చెప్పాలన్న షరతులతో తాసిల్దారు గడిలోకి ప్రవేశించారు. మొట్టమొదటిసారిగా తాసిల్దారు వారికి 5 రూ॥ ఇచ్చాడు, వారిచూపుల్లో విజయ గర్వం తొణికిసలాడింది. ఆనాడు ఆరకంగా వెట్టిచాకిరి సాగింది. చరిత్ర దానికి తగిన గుణపాఠం చెప్పింది

"దున్నేవానికే భూమి కావాలన్నదొక సైద్ధాంతిక భావన, దాన్ని సాధించుకోవడానికి ఒక సంఘటిత శక్తిగా ఆచరణ రూపమైన కార్యక్రమంలో దున్నేవాళ్ళు ముందుకు వచ్చినపుడు, వాళ్ళ కార్యక్రమాలకు భూస్వాములెటూ అడ్డు పడతారు. ఆ విధంగా మొదలయిన ఘర్షణ బలపడే క్రమంలో అది అనేక ముఖాల పోరాట రూపాన్ని సంతరించుకొంటుంది. విజయందాకా ఎగురుతూనే ఉంటుంది."[8] అన్న డా॥ కాత్యాయని విద్మహేగారి మాటలు అక్షర సత్యాలనిపిస్తాయి. ఈ నవలలో, రైతు పోరాటాలని పరిశీలించినపుడు, గులాపువాళ్ళనుకుంటూ బతికే బానిస వర్గంలాగా ఒక్క సారి తిరగబడి, వారి ఆశయాలని సాధించుకోవడానికి చేసిన పోరాటాలే ఈ రైతుపోరాటాలు!

తెలంగాణలో పోరాటసాహిత్యం అటుపోరాటాన్ని ఇటు ప్రజా జీవితాన్ని అనివార్యంగా ఏర్పడగలిగే తాత్త్విక సంబంధాన్ని ప్రతిఫలిస్తూ ప్రజా జీవితంలో నూతన ప్రజాస్వామిక చైతన్యాన్ని మేల్కొల్పడంతో తన ప్రభావముద్రను, గాఢంగా వేయగల్గింది. తెలంగాణలో రైతాంగ పోరాటం మొదటినుండే ప్రజావిప్లవ జీవన సాంస్కృతిక అవసరాలను తీర్చడంకోసం ప్రజలను రచయితలను చేసింది. చాలామంది వాళ్ళ వాళ్ళ అనుభవాల ద్వారా సాహిత్యాన్ని సృష్టించారు.

ఆనాటి తెలంగాణరైతాంగానికి 'నీబాంచనుకాల్మొక్త' అన్న ఊత పదంనుంచి గ్రామ చిల్లరదేవుళ్ళకు గోరీలు కడతామనే శక్తి వచ్చిందంటే దానికి కారణం సంఘం. జమీందార్లకు దేశ్‌ముఖ్‌లకు తరతరాలుగా వెట్టి చేస్తూ తలరాతలో అంతే భగవంతుడు రాసిపెట్టాడని వేదాంతం వల్లిస్తున్న జీవితాలకు సంఘం ఒక ఆశాజ్యోతి. అంధకారంలో ఉన్నప్పుడు చిరు దీపమైనా చీకటిని పోగొడుతుంది. అజ్ఞానంగా ఉంటూ, బానిస బతుకులను

ఈడుస్తున్న వాళ్ళ జీవితాలని సరైన మార్గంలో పెట్టే రైతాంగానికి ఒక దారి ఏర్పరిచింది ' సంఘం.'

రైతులు జమీందార్లకు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా వెట్టి చాకిరీకి, అక్రమ నిబంధన వసూళ్ళకు వ్యతిరేకంగా రైతు పోరాటాన్ని సాధించారు. గ్రామాలలో మెల్ల మెల్లగా సంఘం ప్రవేశించి వారి జీవితంలో లోటుపాట్లను చూపిస్తూ, వారికి కనువిప్పు కలిగించే ప్రయత్నం చేసింది. ఎదురులేకుండా గ్రామ ప్రజలని దోచుకుంటున్న దేశ్‌ముఖ్‌లు, దొరలు, పెత్తందార్లు ' మేం సంఘంలో చేరినాం' అన్న మాటలు వినంగానే వెనక్కుతగ్గేవాళ్ళు.

ప్రజల్లో చైతన్యం క్రమ క్రమంగా ఎట్లా పెరిగిందో చెప్పే నవల ' ప్రజలమనిషి' ఈ నవలలో భూమి సమస్య వల్లనే ప్రజలలో చైతన్యం ఆరంభమవుతుంది. రాంభూపాల్ రావుదొర ఒక నాడు కొమరయ్యను పిలిచి అతనప్పటివరకూ కౌలుకు చేస్తున్న భూమిని ఇక మీదట చేయటానికి వీలు లేదని చెప్పాడు. ఆ భూమి దొరది కూడా కాదు. ఎప్పుడో ఊరు వదిలి వెళ్ళిన బ్రాహ్మణ కుటుంబానిది, మొట్టమొదటి సారిగా ఆ మాటే కొమరయ్య దొరను అడుగుతాడు, దొరను ప్రశ్నించే ధైర్యాన్ని, చైతన్యాన్ని ఇతనిలో చూస్తాం. ఆ ఊళ్ళో తన వంటి రైతే కనకయ్య తగిన శిస్తు కట్టలేక తనభూమిలో తనే జీతగానిగా మారి పోతాడు. ఆ ఊళ్ళో పెత్తందార్లు తప్ప మిగిలిన కష్టం చేసుకునే వాళ్ళంతా కష్టాలపాలై పోయే రోజులొచ్చాయని తెలుసుకుంటారు ప్రజలు రాంభూపాల్‌రావు దొంగ వాజ్మూలంతో తప్పుడు సాక్ష్యాలతో కొమరయ్య భూమిని తన పేర రాయించుకొని రెండేళ్ళవుతుంది. ఒకనాడు కొమరయ్య పొలానికి వచ్చేసరికి దొర మనుష్యులు తన పొలాన్ని దున్నుతూ కనిపిస్తారు. ఆ సంగతి అమ్మకు తెలుస్తుంది.

అన్నమ్మ పొలానికి వెళ్ళి, అరకలకడ్డంగా నిలిచి [illegible]యిన తర్వాతే ఆ భూమిని దున్నమంటుంది. ఆ రకంగా దొర మనుషులను పొలం దున్నకుండా ఆపగల్గింది. తొలిసారిగా దొరకు ఎదురు తిరగడం జరిగింది. అన్నమ్మధైర్యం సాహసం, ఒంటరివి కాబట్టి ఓడిపోయాయి. ఆ సంగతి తెలిసి దొర కొమరయ్యను కట్టేసి కొట్టడంతో కాపు కులస్తులందరిలో ఐక్యత నెలకొంది. పెద్దరికే కూడా న్యాయం చేయదని కొమరయ్య అనుభవం ద్వారా తెలుసుకొంటాడు, కొమరయ్య భూమి సమస్య పరిష్కరించమని విజయదేవుని కోరుతాడు. విజయదేవు చాలా అమాయకంగా మతవిషయంలో తాను చెప్పినట్లల్లా వింటున్నదొర, భూమి సమస్య విషయంలో కూడా అట్లాగే వింటాడనే అపోహతో చెప్పి అపజయం పొందుతాడు.

అధికారులు ఊర్లోకి వచ్చినపుడు కొమరయ్య, చంద్రయ్యలు దొర పెత్తందారీ దురాక్రమణ స్వభావాన్ని గురించి ప్రశ్నిస్తారు. వీళ్ళ మాటల్లో వర్గచైతన్యం ధ్వనిస్తుంది. ప్రజలకిప్పుడు సంఘటిత చైతన్యం ఉంది. ప్రభుత్వం తమ కర్తవ్యం మరిచిపోతే ప్రజలే తమ కర్తవ్యాన్ని తెలుసుకుంటారని హెచ్చరిస్తారు( 156-157 పేజీలు) తర్వాత రాంభూపాల్‌రావు చెరువు దున్నడం ఆగిపోవడం వారికి సంతోషాన్నిస్తుంది. ఈ నవలలో ఒక ముఖ్య చెరువు హరాజును ఆపటం. 25 ఏళ్ళక్రింద ఊరు వదిలిపోయిన బ్రాహ్మణ కుటుంబపు వాడే వెంకటేశ్వర్లు అని, కొమరయ్య తండ్రి కోటయ్య కౌలుకు చేసిన భూమి, కొమరయ్య నుంచి దొరలాక్కున్న భూమి ఆ 20 ఎకరాల భూమేనని ఆరాలు తీస్తే తెలుస్తుంది. అయితే వెంకటేశ్వర్లు ఆ భూమిని 20 ఏళ్ళుగా కౌలుచేసి అనుభవిస్తున్న కొమరయ్యకు ఇచ్చేస్తాడు.

ఈ విధంగా ప్రజాచైతన్యంతో దిమ్మగూడెంలోని భూమి సమస్య ఇరుసుగా తెలంగాణ వాతావరణంతో చిత్రింపబడింది. ఈ నవలో దొర సాధీనంలోని ఒక కొమరయ్య భూమి మాత్రమే తిరిగి సాధియకోవడం జరిగింది. రైతు పోరాటం వల్ల ఒక్కరికే లాభం జరిగింది తప్ప, తక్కిన వన్ని దొరల పెత్తందార్ల అనుభవంలోనే ఉన్నాయి. ఈ ఒక్క పోరాటంతోనే తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదు. కాని ఈ చిన్న విజయమే దారి ఏర్పడటానికి దోహద పడొచ్చు అని నవల తెలియజేసింది. 'ప్రజల మనిషి'లో వలెనే గంగు లో కూడా భూ సమస్య ప్రధానమైంది. భూమి కొరకు, భుక్తి కొరకు పోరాటం సాగియటమే తెలంగాణ విమోచనోద్యమ మని చెప్పొచ్చు. ప్రజలు స్వేచ్ఛ పొందడమంటే భూమి చెరను విడిపియవడమన్న మాట!

ఈ నవలలో ఇద్దరు భూస్వాముల పెత్తంగార్ విధానం కన్పిస్తుంది. జగ్గయ్య దొర నాగభూషణం భార్య అయిన అంతమ్మ తన మాట తప్పియకున్న దన్న కోపంతో అతని భూమిని, తక్కాంరాయింప లేదన్న నెపంతో కాజేయాలని చూశాడు, అప్పు ఉన్నాడని దానికిందకి వచ్చు తీసుకుందామనుకున్నాడు. ఇవన్నీ చాలా చిన్న విషయాలు. ఆ ఊరికి ఆంధ్రమహాసభ అధ్యక్షుడు వస్తున్నాడని తెలియగానే లంబాడి వాళ్ళ కౌలుకు చేసుకుంటున్న భూమి వారికే చెందుతుందన్న భయంతో వాళ్ళని బేదఖల్ చేయించాలని చూశాడు. దేవాలయ నిర్మాణాన్ని దీనికి సాకు పెట్టుకున్నాడు. అయితే లంబాడీవాళ్ళు దాన్ని ప్రతిఘటించారు. కొందరు భయపడి మెత్తగా మాట్లాడినకొందరు దురుసుగా మాట్లాడినా మొత్తానికి అందరూ కలిసి భూమిని వదిలేది లేదని స్పష్టంచేశారు. ఆ భూమిని లంబాడీ వాళ్ళు 'సంగం' ద్వారా నిలబెట్టుకోవడానికి సిద్ధమయ్యారు. సర్కారు దాకా కూడా పోదామనుకున్నారు.

పెట్టుబడి దారి గర్భంనుండే పెట్టుబడిదారీ వ్యవస్థను గోరీకట్టే కార్మిక వర్గం పుట్టుకొస్తుందని మార్క్సు అంటాడు[9].

లంబాడీల తరఫున నాగభూషణం ఉంటాడు. లంబాడీలు ప్రాణాలు పోయినా తుమ్మల కుంట పొలాలు వదలమని నిశ్చయించుకుంటారు. ఈ సమస్య ఇప్పుడు ఒక్కరి సమస్యకాకుండా పెద్దందార్ల, అందరిసమస్యగా మారిపోయింది. పోలీసులు కాల్పులు జరపడం మొ॥ జరిగాయి. ఆంధ్రమహాసభ కృషివల్ల, తుమ్మల పొలం భూమి లంబాడీ వాళ్ళను సేద్యానికి వదిలిపెట్టాలని ప్రభుత్వం తీర్మానించింది. ఈ రకంగా వీరు విజయంసాధించారు. సరిపల్లి కృష్ణారెడ్డి రచియించిన 'ఉప్పెన' నవలలో ముఖ్యంగా పల్లె జీవితం, రైతుల పోరాటం కన్పిస్తుంది. ఆ గ్రామంలో దొర చేస్తున్న అత్యాచారాలు, శిస్తులు కట్టలేదని, సంఘంలో చేరుతున్నారని కోపంతో ఏదో ఒక సాకుతో వాళ్ళను చిత్రవధలు చేయడం వంటి సంఘటనలు చాలా వున్నాయి. దొర కండ్లు ఏ మంచివస్తువు పైన పడినా అవి తన ఆధీనంలోకి రావల్సిందే, వెంకటరెడ్డి అనే అతని ఎద్దు జతను బలవంతంగా తన బంజరులోకి తోలాడు, అతనితో మాటకు మాట సమాధానం ఇచ్చినందుకు పంచాయితీ పెట్టించి జరిమానా కూడా విధిస్తాడు. అతను పెట్టే బాధలు భరించలేక అతను ఆత్మ హత్య చేసుకొంటాడు. ఈ దొర జులుంను చూస్తూ అదే ఊర్లో ఉంటున్న ఓబుల్‌రెడ్డి రక్తం ఉడుకుతుంది. ఇతడు కొంత భూమి ఉన్నవాడు, వెంకటరెడ్డి చనిపోవడంతో వారి కుటుంబాన్ని ఆదుకుంటాడు. ఓబుల్‌రెడ్డి తన ధాన్యాన్ని పట్నంలో అమ్ముదామని వెళుతున్నప్పుడు 'సంగం' వాళ్ళు ఉపన్యాసాన్నిస్తుంటారు, ఆ ఉపన్యాసం వింటున్నంతలోనే పోలీసులువచ్చి వారిని బాదుతారు. ఏ పాపము తెలియని ఓబుల్‌రెడ్డి వడ్ల సంచులను అమీన్ ఇంటికి తరలించి లాకప్‌లో వేసి

గోనె సంచుల్లో కట్టేసి బాదుతుంటారు. అక్కడే ప్రతాప్‌తో పరిచయం అవుతుంది ప్రతాప్ ద్వారా సంగం ఏమిటో తెలుసుకున్నాడు. సమాజంలో కొరుక్కుతినే మనుషుల్ని సమూలంగా నాశనం చేయాలని తెలుస్తుంది. నిజాం ప్రభుత్వం ప్రజల్ని ఎట్లా దోచుకు తింటుందో వివరిస్తాడు. దొరల అన్యాయాలని ఇకపై సాగనివ్వద్దని అందరికీ సంగం అండ వుంటుందని చెప్తాడు. వెంకటరెడ్డి చావుకు కారణం దొర కొట్టిన దెబ్బలు. ఆ దెబ్బలతో చచ్చిపోయాడు కాబట్టి అతనిదిహత్య! ఆత్మహత్యా! అతని మరణంతో ఊరంతా మండిపోతుంది, ప్రతాప్‌మాటలు ఓబుల్‌రెడ్డి మనస్సులో మెదులుతాయి శవయాత్రలో '' సంఘం వర్ధిల్లాలి '' అన్న నినాదాలు చేస్తారు. ఊళ్ళోయువకులంతా ఏకమై దొరని ఎదిరించటానికి సిద్ధపడతారు, ప్రతాప్ ఊర్లోకి వచ్చినప్పుడు అందరూ దొర దౌర్జన్యాలు చెప్పుకొని కన్నీరు కారుస్తారు చీకట్లో పుణ్యమూర్తి తన ఊర్లోనే కాకుండా ఇతర గ్రామాల ఊళ్ళలోకూడా దోచుకొచ్చింది పేసికోవడం చూసి అతని తత్వాన్ని అర్థంచేసుకుంటారు. ఊర్లో ఓబుల్‌రెడ్డి సంగం కార్య కలాపాల్లో పాల్గొంటున్నాడని తెలిసి దొర అతని తండ్రిని తీసుకెళ్ళి కట్టేసి తలమీద పెద్దబండ బరువు కింద పడకుండా కట్టిస్తాడు. ప్రతాప్‌తో కలిసి ఓబుల్‌రెడ్డి తుపాకీ గురిపెట్టటం నేర్చుకుంటాడు. ఊర్లో రాత్రిపూట సంగం సమావేశాలు జరుగుతుంటాయి. విషయం తెలిసి ఓబుల్‌రెడ్డి దొరతో వాదనకు దిగి అతని పీకగోళ్ళను కర్రలతో బాది 'ఇకనైనా జులుం ఆపకపోతే నీకుగోరీకడతాను', అంటూ తండ్రిని విడిపించుకుపోతాడు.

ఊర్లో సంఘం ఏర్పడి దానికి దళ నాయకుడుగా ఓబుల్‌రెడ్డి నియమింపబడతాడు, వీరిలో స్త్రీలు కూడా పాల్గొంటున్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడటానికి గెరిల్లా దళాలను నిర్మిస్తున్నారు. వెంకటరెడ్డి కూతురు కళావ

ఓబుల్‌రెడ్డికి పేరువస్తుంది. కళావతి కూడా దళంలో చేరుతుంది. పుణ్యమూర్తి ఓబుల్‌రెడ్డిపై పగసాధించాలని ప్రతిజ్ఞ చేసాడు, పుణ్యమూర్తి రజాకర్ల సహాయంతో ఊర్లో వారందర్ని శిస్తుల లెక్కకు రమ్మని పిలిపించాడు. బడేమియా, అహ్మద్‌హుస్సేన్‌లు తమ ముఠాని ఊరవతల ఉంచి గంటతర్వాత ఊరి మీద దాడిచేయమని ఆజ్ఞాపించాడు. వారంతా ఒక దిక్కు నిప్పుపెట్టారు, కాలిపోతున్న ఇండ్లు! ప్రజలందర్ని దేవిడిలోకి లాక్కొచ్చారు. దాంట్లో, కళావతి, ఓబుల్‌రెడ్డి తండ్రి కూడా ఉంటారు. వారు చేసిన పైశాచిక కృత్యాలను రచయిత హృదయ విదారకంగా వర్ణించారు (107, 108, 109) స్త్రీలందర్ని వివస్త్రలని చేసి చెరిచారు, కళావతి వారి బారి పడకుండా తప్పించుకొంటుంది. ఓబుల్‌రెడ్డికి విషయం తెలుస్తుంది. గడీలోకి వెళ్ళి ఖైదీలందర్ని విడిపిస్తాడు, తిరిగి మూడు నెలల తర్వాత బడేమియా మళ్ళీ రజాకర్లతో ఊర్పై బడాడు. ఈసారి కళావతి, ఓబుల్‌రెడ్డి తండ్రి చనిపోతారు.

ఓబుల్‌రెడ్డి తన దళంతో ఊరికి వస్తాడు. హోరా హోరిగా వారితో పోరాటం జరుగుతుంది. హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారత యూనియన్‌లో కలిసి పోతుందని, రజ్వీని అరెస్టు చేసారనే వార్త వస్తుంది. భారత సైన్యాలు వచ్చి గెరిల్లాలని చుట్టుముట్టి ఆయుధాలని అప్పజెప్పమని చెప్పటంతో నవల ముగుస్తుంది.

ఈ నవలలో సామాన్యరైతుగా ఉన్న ఓబుల్‌రెడ్డి, సంగం ద్వారా చైతన్యాన్ని, లోకాన్ని తెలుసుకొని పార్టీకి అంకితం కావడం. ఏ తెలంగాణ నవలను తీసుకున్నా దానిలోని కథావస్తువు భూమి, భూమి అంతర్భాగంగా ఉండని నవల ఏదీలేదు. అట్లాగే ఈ ఓనమాలు నవల్లో దీన్ని బోళ్ళ పొలం చరిత్ర వుంది. ఈ బోళ్ళ పొలం, రంగయ్యది, ఈ భూమి చుట్టే నవల నడుస్తుంది. రంగయ్య తాతలనాటినుండి ఆ భూమిని సాగుచేసుకుంటూ బ్రతుకుతున్నారు, వారితాత నుండి తన తరం వరకు ఒక 60 ఏళ్ళపాటు

తండ్రీ కొడుకులు కడుపు కట్టుకుంటేనేగాని అది భూమిగా మారలేదు. రంగయ్య అక్క సాలెమ్మ, రంగయ్య తండ్రి చనిపోయిన నాటినుండి భూమిని తన చేతుల్లోకి తీసుకుంది సాలెమ్మ, తోడుగా వెంకటయ్యను పెట్టుకుంది. సాలెమ్మ చెప్పే తనంతోనే భరణం పోగొట్టుకొని పుట్టింటికి వచ్చి తన జీవితానికి కొత్త ఆలంబనంగా చేసుకుంది ఈ భూమిని. 150 రూ॥ పెట్టి కొన్న ఈ 50 ఎకరాల అడవిని భూమిగా మార్చిన తర్వాత ఆ భూమిని తిరిగి ఇవ్వమంటాడు దొర. ఆ ఇంట్లో అందరికీ ఆ భూమితో సన్నిహితం ఉంది వారికి ఆ భూమే సర్వస్వం, ఆ భూమిని ఖాళీ చేయడమే కాదు, దానిలో విశ్వాసము ఉంది. దాని విలువ కట్టడానికి ఏ వ్యవసాయలెక్కలు సాయపడవు.
" దున్నేవానికి భూమి" అన్న నినాదం దొర పాలిట వరమైంది, అదే నినాదంతో టాకవ్వద్వారా ఆ భూమిని స్వాధీనంలోకి తెచ్చుకొనే ప్రయత్నంలో ఉంటాడు, కాని సాలెమ్మకు ఆ భూమికి విడదీయరాని సంబంధముంది, ఆ భూమిలోనే సాలెమ్మకు ప్రేమమొగ్గలు తొడిగింది వెంకటయ్యతో, సాలెమ్మ వెంకటయ్యను పెళ్ళిచేసుకుంటానని అనటంతో, ఆ విషయంలో దొర అల్లుడు రాజిరెడ్డితో తమ్ముడు దురుసుగా మాట్లాడినందుకు ప్రతీకార చర్యగా శివరామిరెడ్డి భూమిని తీసుకుంటున్నాడని తెలుస్తుంది. ఆ భూమిని కాపాడుకోవటానికి తల్లి, రంగయ్య, సాలెమ్మ ముగ్గురూ ప్రయత్నాలు చేశారు. తల్లి సారె దొరకిష్టయ్యకు ౫రూ॥ ముడుపు చెల్లించి అపరాధం మన్నించమని వేడుకుంది. రంగయ్య కోర్టుకు వెళ్ళటానికి సిద్ధమవుతాడు తన దగ్గర కావల్సిన దాఖలాలు లేకపోయినా! వీరిద్దరూ ఈ రకంగా దొరతో కలియబడడానికి సిద్ధం అవుతుండగానే సాలెమ్మ దొరగడీలోకి వెళ్ళింది. తాను వివాహం చేసుకోవాలన్న నిర్ణయానికి, భూమి పోవడానికి కారణం ఏమిటని పెద్దరెడ్డితోటే అడిగి తెలుసుకోవాలని గడీలోకి అడుగు పెట్టింది. అక్కడ కారణం అది కాదని తేలిపోయింది.

దాంతో తనపాక్కు గుర్తుకువచ్చింది సాయెమ్మకు, తన జీవితంలో భాగమైన ఆ
భూమిని అడిగే హక్కు దొరకెవరిచ్చారు? అన్న ప్రశ్న వింటాడు దొర? తన
తనకు పిలుపేమిటి? అని ప్రశ్నించంగానే శివరామిరెడ్డి బలప్రయోగంద్వార భూమిని
లాక్కునే ప్రయత్నం చేయాలని నిర్ణయించుకుంటాడు, దొర మనుషులు పొలాన్ని
ఆక్రమించుకుంటారు. ఆ వార్త సాయెమ్మను కదిలించింది, దృఢంగా అడుగులేస్తూ
వెళ్ళి, కయ్యెలోకి చేటికిన పెలుగాళ్ళు బారెడు పొడవు బుడ్డి కర్రలాగింది,

భూమి మళ్ళీ ఆమెను ఆవహించి, దాని పొదకు వచ్చిన వాళ్ళను ఎదుర్కొవటా
నికి బయలు దేరింది. ఆ సమయంలో సాయెమ్మ నడచిన నడకలో తరతరాలుగా
అణచివేతకు గురైన బానిసలు తిరుగుబాటుచేసే ఎటువంటిదో
గమనించవచ్చు. ఆ దూరంనుంచే ఆమె బలం కొద్దీ బాది కొట్టిన బుడ్డికర్రదెబ్బకు
వీపు పొడవునా చర్మంలేచి వచ్చింది. పాలేర్లు క్షమాపణచెప్పుకున్నారు సాయెమ్మను!
తమ బలాన్ని గుర్తించిన జనం ఉత్సాహంతో పొలమంతా తిరుగుతారు.

ఒక్క సాయెమ్మ పొలమేకాక ఒక్కవారం రోజుల్లోనే మంగలి వెంకన్న పొలంకూడా
విడిపించారు. ఆ విషయంలో దొర ప్రమేయం లేకుండానే చాలా సులువుగా
జరిగిపోతుంది.

ఈ రెండు పొలాలు విడిపించడంలో సాయెమ్మ సహజసిద్ధమైన చొరవతో
జరిగిపోయింది. దాంట్లో ఒకరి నాయకత్వం లేదు. నిర్మాణంలేదు. అయితే సంగంతో
ఆమెకు పరిచయం ఉంది. వెంకటయ్య ద్వారా ఆమెపై సంగం ప్రభావం ఉంది. తాను
ఒంటరిగా సాహసించి తన భూమిని కాపాడుకున్నా, దానితరువాత రాగల పరిణామాలను
ఊహించుకొని ' సంగం'తో సంబంధాలు పెట్టుకుంది.

కోళ్ళపాలెం సంఘటనతో దొర భయపడ్డాడు, దానికి కారణం తెలంగాణ అంతటా అటువంటి పరిస్థితులే నెలకొని ఉండటం, అయితే అంతకొందరో, తన ఊళ్ళోకూడా అటువంటి సంఘటన వస్తుందని ఊహించలేదు. కోళ్ళ పాలెము ఆక్రమించుకోవడంలో సాలెమ్మ ఒంటరిసాహసమే చూపింది కాని జనసహాయం కోరలేదు. తల్లి కోటమ్మ మొదలుకొని ప్రజలవరకు పోరాటంలో సాలెమ్మకి సాయంగా వచ్చారు. జన సహాయం తాను కోరలేదు. కాని జనం వెనుక ఉంటేనే ఆ పని సానుకూలమయ్యింది. రైతులు చేసుకుంటున్న భూమిని దొర దురాక్రమణ చేసిన పద్ధతిని ప్రశ్నించడానికి ఒక్కరు పూనుకున్నా సరే సహకరించడానికి ప్రజలంతా కదలి వచ్చారు.

ఇలాంటి భూమి సమస్యే ఈ నవలలో అనసూయమ్మది.400 ఎకరాలకి తనే యజమాని, ఈ భూమిని కాపాడుకోవటానికి ఆమె పట్వారి లక్ష్మీనారాయణతో సంబంధం పెట్టుకుంది. ఇతని ఆసరా చూసుకుని ఆమె ఎంతో మంది పేద రైతుల భూమిని తన భూమిలో కలిపేసుకుంది. అల్లుడికి, వియ్యంకుడికి తనతో సంబంధం తెలిసికూడా ఆ భూమిని కాపాడే ఉద్దేశంతో లక్ష్మీనారాయణని వియ్యంకుడుగా భావించారు. ఆమె పేదరైతుల భూమిని కలిపేసుకున్న భూమిలో పూరయ్య భూమికూడ ఉంది. వాళ్ళు రెండుతరాలనుంచి సాగుచేసుకుంటున్న భూమిని తన పట్టా అంటూ ఆ భూమిని సాధీనయేసుకుంది. కోళ్ళపాలాన్ని ఆనుకొని వున్న భూమిని తన భూమిలో కలుపుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసినా లాభంలేకపోయింది. ఆ భూమికోసం ఆమె నైతికంగా ఎంత దిగజారినా చివరకు దాన్ని అనుభవించటానికి వారి కుటుంబ సభ్యులే లేరు. అయినా ఆ భూమిని రైతులకు దానంగా కాక హక్కుగా ఇవ్వడానికి కూడా ఆమె ఇష్టపడదు.

భూమి సమస్యను పరిష్కరించుకోవడం అంటే రైతాంగం భూమిని కాపాడుకోవడమే కాదు. దాన్ని కాపాడుకొనే క్రమంలో ఆ భూమిపై దాడిచేయడానికి వచ్చే దొరలను, వారు తెచ్చే చట్టాలను, పోలీసులను, రాజ్యాంగ యంత్రాంగాన్ని ఎదుర్కొని తమ ప్రాణాల్ని కాపాడుకోవల్సిన అవసరం ఉంది. ఆత్మ రక్షణ చేసుకోవాలి, ఆ భూమిలోనే బలం, ప్రాణం ఉన్నాయి, దానికోసం అవసరమైతే ప్రాణాలు ఇవ్వటానికి కూడా సిద్ధపడాలి. కోర్టుపై విశ్వాసంతో వెళ్ళిన రంగయ్య కూడా ఈ విషయాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకొన్నాడు! 1946లో ప్రారంభమైన సాయుధపోరాటం, 1967లో మొదలైన నక్సల్బరీ ఉద్యమం, ఆ మధ్యకాలంలో వచ్చిన భూదానోద్యమం, ప్రధానంగా రెండు దశాబ్దాల తెలంగాణా ప్రజా జీవితానికి అద్దంపట్టిన నవల 'జనపదం'

తెలంగాణా సమస్యలో భూసమస్య అతికీలక సమస్య. 'దున్నేవానిదే భూమి' అనే నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ప్రజలను ఉత్తేజపరుస్తుంటే ఈ నవలలో బలరామయ్య పట్నంనుంచి తిరిగివచ్చి 'దున్నినవాని దుంపతెగాలని' అనుకుంటాడు; ప్రజలు ఒక ఉప్పెనలా వచ్చి గడీమీద పడినపుడు గత్యంతరంలేక బస్తీలో తలదాచుకొన్నాడు. అల్లర్లు అణగారిన తర్వాత పోలీసుచర్య జరిగిన తర్వాత ప్రభుత్వరక్షణతో తిరిగి గ్రామంలోకి ప్రవేశిస్తాడు, అతడు పట్నానికి పారిపోయినపుడు పార్టీ సహాయంతో బలరామయ్య భూముల్ని గ్రామంలోని పేద ప్రజలు పంచుకొని సాగుచేస్తున్నారు. అది తెలిసి భరించలేక అక్కసుతో వాళ్ళ దుంపతెగాలనుకుంటాడు. అందువల్లనే ప్రజలు పండించుకొన్న పంటను కుప్పలుగా పోసి కాల్చేస్తాడు, అమాయకుడైన హరిజనుడైన జంగయ్యను ఆ విషయంలో అనుమానిస్తున్నాననే నేరమోపి కొట్టి 'కాన్సెంట్రేషన్ క్యాంపు'కు పంపించి అక్కడ చంపిస్తాడు.[10] ఆ సంఘటనని అమృతవాహిచేత చెప్పిస్తాడు రచయిత

"ఉప్పునొచ్చేందనుకోరి. మాలోడు, మాదిగోడు, మంగలోడు, చాకలోడు కూడా
తుపాకులు పట్టిన్రు, ఇరువకపద్నారనుకోరి. వేలకు వేల జనం, ఆల్లకాల్ల మీదపడ్డ,
బతిమిలాడిన ఎవడన్న ఇన్నాడా? అన్నివసువులు దోచుకు పోయిన్రు" అని గడీ
విషయాలు చెబ్తూ. అక్కడ వెల్లువలా వచ్చిన ప్రజానీకాన్ని, ఆ వెల్లువలో కొట్టుకు
పోయిన అహంకారం, అధికారం, పతనంగురించి వివరంగా చెబుతుంది.

బలరామయ్య రాక్షసత్వానికి అన్యాయంగా
జంగయ్య, జగ్గయ్యలు బలై పోతారు. ఇటువంటి చావులు ఆనాటి తెలంగాణలో కోకొల్లలు.
తెలంగాణా ప్రజల జీవన పోరాటాల కన్నింటికీ ప్రధానకారణం భూమి. అన్ని ఉద్యమాల
భూమిసమస్య చుట్టుతిరిగి నవే. భూమికోసం తెలంగాణాలో ఒక గొప్ప ఉద్యమం జరిగింది.
వినోభా భావే స్థాపించిన భూదానోద్యమానికి మొదటిరంగం తెలంగాణాయే.
భూదానోద్యమం వల్ల భూ సమస్య పరిష్కారం కాగలదని పెద్దలు భావించడం జరిగింది.
ఈ ఉద్యమ ముఖ్యోద్దేశం భూస్వాముల వద్దనుంచి భూమిని దానంగా గ్రహించి పేదలకు
పంచిపెట్టడం, ఉద్దేశ్యం సరియైన దైనా ఆచరణలో మాత్రం ఈ ఉద్యమం ఘోరంగా
విఫలమైంది. భూసమస్య అంచులను కూడా అందుకోలేకపోయింది.

ఈ నవలలోకూడా ఒక ముఖ్య సంఘటనగా భూదానోద్యమాన్ని వివరించారు.
భూస్వాముల నుంచి భూమిదానమేసి పేదలకు పంచిపెట్టడం కాకుండా ఈ నవలో
పేదల భూమినే పేదలకు దానమేసారు. చాలా ఆశ్చర్యకరమైన సంగతి' మల్లయ్యభూమి
నారయ్యపేర, మంగమ్మభూమి యాలమంద పేర అయిందని'' చాటింపు డప్పులవాళ్ళు
వేసారు. అక్రమంగా అందరి భూముల్నీ గుంజుకున్న రామయ్య భూముల్ని ఎవరూ
దానమేయరు కాని పేదల భూముల్ని దానమేస్తుంటే మల్లయ్య భార్య సిమ్మమ్మలాంటి స్త్రీలకు

ఈ విషయం ఆశ్చర్యాన్ని,కోపాన్ని తెప్పిస్తుంది. అందుకే '' కరణంగారి భూములన్నీ రామయ్య దున్నుకుంటాడు, అవే ఎందుకు గుంజరు? '' అని పిడుగుల వర్షం కురిపిస్తుంది. ఉన్నవాళ్ళ భూమి జోలికి ఎవరూపోకుండా పేదవాళ్ళ భూములు లేని వాళ్ళకి పంచారు. ఒక వేళ ఉన్నవాళ్ళు భూదానం చేసినా ఆ భూమి ఎందుకూ కొరగాదు. పిచ్చిగడ్డి కూడా మొలవని బీడు, ఈ రకమైన అన్యాయాలతో భూముల పంపకం జరుగుతుంది. అన్యాయం జరిగిందని తెలిసికూని బలరామయ్య భార్య సరస్వతి మల్లయ్యకు డబ్బు సహాయం చేద్దామనుకుంటుంది. కానిదానికి మల్లయ్య ఒప్పుకోక పోవటం అతని ఉదాత్తతను తెలియజేస్తుంది. ఈ భూదానోద్యమంవల్ల దరిద్రులు మరింత దరిద్రులై ధనవంతులు మరింత కుబేరులయ్యారు ఈ భూదానోద్యమం, ధర్మ కర్తృత్వ సిద్ధాంతాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఇది స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పరిస్థితి, భూదానోద్యమం పేర జరిగిన అన్యాయం .

పల్లెల్లో నివసించే నిరుపేదలు తమకు మోసం జరుగుతుందని తెలిసినా నోరు మెదపని స్థితిలో జీవిస్తుంటారు. ఆ నాటి ప్రజల్లో దొరలంటే మాటకు, వారికి ఎదురువేసే శక్తి లేదు. ఇక స్త్రీలవిషయానికొస్తే తమకే అపాయం జరిగినా నోరు మూసుకుని కర్మ సిద్ధాంతాన్ని వల్లిస్తారే తప్ప నోరువిప్పి అడిగే శక్తి ఎంతమందికుంది. ?

ఈ నవలలో రజాకార్లచే చంపబడిన వరవరరావు భార్య విమలమ్మను మోసగించి, ఆవిడభూమిని రామయ్య తీసుకుంటాడు. విషయం తెలిసి విమలమ్మ ప్రతిఘటించకుండా తన పూర్వజన్మ కర్మ అనుకుంటుంది. ఈ కర్మ సిద్ధాంతం వల్ల తామెంత నష్టపోతున్నామో ఆలోచించరు. ఈ కర్మసిద్ధాంతం అన్యాయాన్ని న్యాయంగా అధర్మాన్ని ధర్మంగా చూపటానికి, సమర్థించటానికి ఎంతగానో ఉపకరిస్తుంది. అందుకే వీరభద్రంలాంటి యువకులు విమలమ్మ వంటి వాళ్ళను చూసి బాధపడి తర్కించుకొంటాడు. బలరామయ్య విదిలేసే మెతుకులకు ఆశపడే యాదగిరి చాలా తొందరగా సారాదుకాణాలు, భూములు దొంగతనంగా ఆక్రమించుకోవడం కుబేర పరిశ్రమపేర డబ్బు తీసుకొని ప్రజలకు అందనీయకుండా అంతా తానే మింగడం, ఊర్లో స్త్రీలను భయపెట్టి శీలం అపహరించటం మొ॥ వాటిలో ఆరితేరుతాడు.

యిలమంద భూమిని యాదగిరి లాక్కుంటాడు, అతని కూతుర్ని చెరుస్తాడు నారయ్య పంట భూమిని రామయ్య తగుల బెట్టిస్తాడు, కూలి పెంచమంటే వినిపించుకోకుండా మరనాగళ్ళచే పంటను కోయిస్తాడు.

కామునిపండుగ సందర్భంగా మల్లయ్య కొడుకు కోటయ్యను యాదగిరి కిరసనాయిలు పోసి చంపిస్తాడు, కోటయ్య వీధిలో ఉరుకుతున్నాడు, మంటలు ఉరుకు

తుళ్ళుతున్నట్టుంది. కాలాలు ఉరుకుతున్నట్టుంది. ఆ నినాదాలు ఉరుకుతున్నాయి"

ఈ కిరాతకం యాదగిరి రాక్షస కుల్యానికి తార్కాణం. మానవుడు తోటి మానవుణ్ణి యింత కంటే రాక్షసంగా చంపగలడా ? యాదగిరి దుర్మార్గానికి ఇది చివరిఘట్టం. అంతరిస్తున్న దేశ్‌ముఖ్ వ్యవస్థకు ప్రతీకగా బలరామయ్య, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రబలిన కలుషిత రాజకీయాలకు ప్రతీకగా రామయ్య పాత్రను చెప్పుకోవచ్చు. రామయ్యకు వ్యతిరేకంగా నీతికి, న్యాయానికి, ధర్మానికి, పోరాటం సాగించాలనుకున్న తుపాకుల వాళ్ళలాగా వీరభద్రం మన ముందుంటాడు. ప్రకాశం, గాంధీ పాత్రలు నేటి యువతరానికి దృష్టాంతాలు. ఈ పాత్రలు సమాజాన్ని ఎలా ప్రభావితం చేసాయో చూపిస్తూ దేశంలో రాజకీయాల పేరిట జరిగే కుట్రలు, కుతంత్రాలు, బలరామయ్య, రామయ్య, శేషయ్య, యాదగిరి పాత్రల రూపంలో రచయిత ప్రదర్శించగల్గారు. మానవత్వం లేని నరరూప రాక్షసుడనే యాదగిరిని అరెస్టు చేసారు. వెంటనే శేషయ్య జామీను మీద విడిపించుకుంటాడు, ప్రకాశం వేళ్ళను అవాలె' అన్నప్పుడు '' వీరభద్రం సరిగ్గా ఇట్లానే చెప్పేటోడు, తుపాకులు పట్నం దొరల పెళ్ళగొట్టినం. భూములు పంచినం, ఏమైంది? మళ్ళ యూనియన్ మిలటరీ వచ్చింది. పంచిన భూములు గుంజుకున్నారు. నాకున్న వేలు చెక్క గుంజుకునిరి. వీరన్ని చంపిరి'' అంటాడు మల్లయ్య.

ఈ నవలలో ప్రకాశం పాత్ర ద్వారా చిగురిస్తున్న సాయుధపోరాటాన్ని తెలిపారు రచయిత, ఈ సాయుధ పోరాటం 1967లో పశ్చిమ బెంగాల్‌లో, నక్సల్బరీ ప్రాంతంలో ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో జరిగిన రైతాంగ గిరిజన పోరాటంగా రూపుదిద్దుకుంది. దేశంలో భూసమస్య పరిష్కారం

కానంతవరకు ' దున్నేవానికి భూమి దక్కనంతవరకు ఉద్యమాలు తప్పవు, నిర్బంధాలు తప్పవు, అందుకే రేగాబార్యగారు '' మార్గం సుదీర్ఘం, భూమి గుండ్రం '' అని అన్నారు. సామాన్య ప్రజల జీవన పోరాటమంతే ఉద్యమించే సజీవసాహిత్యాన్ని శోధించి ప్రజలకు అందిస్తున్న రచయితలలో అల్లంరాజయ్య ఒకరు. వీరు రచియిన నవల ''కొలిమంటుకున్నది'' ఈ నవల ఆనాటి ఆదిలాబాద్, కరీంనగర్ రైతాంగపోరాటానికి ముందున్న పరిస్థితులు అని రచయితే చెప్పుకున్నారు. (పేజీ - 188) ఈ నవలో, రైతు పోరాటాన్ని చర్చించేముందు దాని కథా సంవిధానాన్ని క్లుప్తంగా వివరిస్తాము.

ప్రతి పల్లెలో లాగే ఆ గ్రామంలో కూడా దొర దౌర్జన్యాలు, పటేల్ పట్వారీల మోసం కోమటోడి కుటిలత్వం కనిపిస్తుంటాయి. నర్సింహం ఒక రెండెడ్లకు, రెండెకరాల భూమికి మాలిక్‌దార్, ఎప్పటికైనా తన జీవితంలో ఒక పదెకరాలు సంపాదించాలనే ఆలోచనలతో ఉంటాడు. కాని అందరి రైతుల జీవితం ఎలాగ ఉంటుందో అలాంటిదే ఇతని జీవితం కూడా! పొలంపై చేను ఉండగానే కోమటోడు మందులబస్తాలకు ఇచ్చిన పైసలకు బదులుగా ఒకడు బుట్లలెక్కే అయితే ఇంకొకడు వచ్చినవాళ్ళు వచ్చినట్లు అందుకుపోతారు. నర్సింహకు మళ్ళీ మన్ను యదాస్థితే. వానదేవునికి మొక్కడం ఎన్ని ఏండ్లు చేసినా అతనికి మిగిలింది, ఆ రెండుబక్కలు, రెండురెక్కలు!

నరసింహ మోటలాగుదామని బావి దగ్గరకు రాగా తన భూమిలో ఉండే కరెంటు స్తంభాలు మాయమైపోయాయి. అతని పొలానికి కొంచెం దూరంలో దొర షేకదార్ అయిన బాలముల్లు, మనుషులతో స్తంభాలు పాతిసాడు. నరసింహం వొచ్చి తన భూమిలో నుండి అడిలాక్కపోయినందులకు గొడవచేసాడు. బాలముల్లు, అతన్ని తిట్టి, కొట్టి, తనదారికి అడ్డం లేకుండా చేసుకుంటాడు. తనగోడు వినటానికి ఎవరూ లేరని తన

తల్లిదొరల పడగదిలికే బాధ్యుల దుంటిందని, తండ్రి ఆ కోరలకింద నలిగిపోయాడని ఇప్పుడు తనవంతువచ్చిందని తరువాత తనపిల్లలవంతు ఇట్లా తరతరాలుగ వంశపారంగా దొరకోరలకింద కొడిగొట్టి తేనలగాల్సిందేనా అని దుఃఖిస్తాడు. చివరికి తనకువర్మినా న్యాయం చెప్పక పోతారా అని ముకుందరెడ్డి అనే దొరదగ్గరికి వెళ్తాడు. సంగతంతా విన్నముకుందరెడ్డి రెండెకరాల చెక్కకే ఇంత ఎగురుతున్నావని 100 ఎకరాలు ఉన్న ఆ దొరకు సంఘాలు అవసరం వుందని చెప్తూ న్యాయం- అన్యాయం అని మాట్లాడుతాడు. ఆ సమాధానం విని దొరలంతా ఒక్కటేనని. వేరేఊరివారని దొరలసంగతి తెలుసుకొని పటేలుగొరయ్య దగ్గరకు వెళ్తాడు. అప్పటికే భూమి దగ్గర జరిగిన కొట్లాటను విని దొరది తప్పు పప్పు నీరుయిచ్చే వాళ్ళం మనం కాదంటూ అతడేదయతలచి ఇస్తే తీసుకోవాలి తప్ప అతనికి ఎదురుతిరుగకూడదని ఎదురుతిరిగినవాడి జీవితం కుక్కలు చింపిన విస్తరిలాగా అవుతుందని అంటూ రెండెకరాలోడివే ఇంతగనం ఎగురితే వేల ఎకరాల ఉన్నోండాయున్నోళ్ళని వేలు పెట్టి చూపుతున్నావా! అంటూ తప్పైందని దొరతో పేడుకో మంటాడు. అందరి సమాధానాలు విన్న నరసింహ్మకు ఆశ అడుగారిపోతుంది. చివరికి గడీలోకి వెళ్ళి దొరతో మాట్లాడాలని నిశ్చయించుకుంటాడు. గడీనిచూడగానే 25 ఏండ్లకి జరిగిన సంఘటనలుగుర్తుకు వస్తాయి. తాను చిన్నగా ఉన్నప్పుడు తనను బజార్ల మట్టిలో వేసి తన తల్లిని గడీలోకి తీసుకుపోతున్న దృశ్యంతనకళ్ళముందు అప్పుడప్పుడే జరిగినట్లు కనిపిస్తుంది. గడీలో మార్పేమిరాలేదు. 25 ఏండ్లకింద అదే కుర్చీ,అదే పులితోలు, అవేమాపులు; అప్పుడిపులిపేరు లక్ష్మారెడ్డి. ఇప్పుడి పులిపేరు ప్రతాపరెడ్డి. నరసింహ్మను చూడంగానే నేకు భూమి మీద బతకబుద్ధికాలేదు అంటూ వర్కిస్తాడు దొర గొప్పెగుడ్డంత భూమికి పంచ్ ఎందుకంటూ తనకర్మెంటుగా కరెంటు కావలెవొచ్చిందని

చెప్పాడు. దొరతోట్ల సుంధాలు తనే పీకొస్తే నాటుకుంటే మళ్ళీ దొరనేమన్న తన్నితను
తీసుకుపోతున్నట్లు మాట్లాడుకుంటే ఏమనాలో తోచదు. తాను ఏదిక్కులేనివాణ్ణని
వాటికోసం తానెంతో శ్రమపడ్డానని ఉన్నవాళ్ళకు ఏమైనా తొందరగానే వస్తుందని
సుంధాలను వదిలి పెట్టమంటాడు నరసింహ్మం, గడిల కేమన్న న్యాయం చెప్పమని
అడుగుతున్న నరసింహ్మంనుచూసి ప్రతాపరెడ్డికి పెర్రికోపంవచ్చింది. నరసింహ్మను మస్త్
ఎక్కిందని తిట్టుతూ ఏమి చేసుకుంటావో చేసుకుపో అని అతన్నిపైన అరిచాడు. దొర
ఆవేశానికి నరసింహ్మంకు కోపంవస్తుంది. వెనుకాముందు చూసుకోకుండా
'' 5000 ఎకరాలు జమీందార్లు ఏదంటే అది అవుతుందని దొరలకు అన్నీ అవసరమేనని
మేంపెయ్యకున్న గడ్డివాడినుంచి చేసుకున్న పెండ్లాలదనుకా అన్నీ అవసరమే అవుతాయని''
రోషంతో జవాబిచ్చాడు, అతనిమాటలు పూర్తి కాకుండానే సుంకరోళ్ళు ఇద్దరు
అతని జబ్బలుపట్టి బైటికీడ్చి తంతారు. ఆ రోజునుంచి ప్రతాపరెడ్డి నరసింహ్మంపై
దేషంపెయ్యకొంటాడు. ఆ రెండెకరాల భూమిని చూసుకొనేవాడు ఎగిరిపడుతున్నాడని
దాన్ని స్వాధీనపరచుకోవాలని ఎత్తులు వేస్తుంటాడు. కొద్దిరోజులకే తనపథకాన్ని
అమలుపెడతాడు. ఎంకి అని స్కూనిపిల్ల ఆమెను పొలంగట్టు దగ్గర కొంగు
బట్టిగుంజాడని నలుగురిలో చెప్పమంటాడు. ఆ మాటవిని ఎంకి వణికిపోతది. తన తండ్రి
లాంటివానికి ఈపాపంయిలా అంటగట్టాలనో దేవునసంటోని దయ్యం ఎలాఅనాలని''
ఆలోచనతో వుంటది. అంతకుముందే తన చిన్నతనంలోనె దొర ఆకలికి తానుబలి
అయింది. పెళ్ళైఅత్తగారింటికి వెళ్ళినా తనమొగున్ని మంచం కలిపేవరకు వూరుకోలేదు.
దొర తిరిగి పుట్టిన వూరే చేరుకున్న ఎంకికి ఈ అబద్ధము చెప్పకపోతే ఏమి చేస్తాడో
అన్నభయంతో పంచాయితీలో అబద్ధంచెప్పింది. పంచాయితిలో నరసింహ్మాని చెప్పుతోసుకు
కొట్టి 500 రూపాయల జరిమాన వేసారు. పంచాయితే అంతా విన్నతరువాత
తానుసుంధాలు ఎందుకు పీకిందని అడిగిన దానికి బదులుగా తనను చెప్పుతో కొట్టి

పైగా లంజతనం మోపుతున్నాడని అంటూ ఎంకితో గంగిరెద్దులా తలవూపటం ఎంకి తప్పుకాదని మనలోమనిషిదొంగలని లంజలని చేసి ఈ పెద్దలు ఆడిస్తున్నారని అంటాడు. '' ఈ ఊరికి దొర పైనా పేల ఎకరాలకు అధికారైనా నేముందర నేనెప్పుడు అడుక్కు నేందుకు రాలేదు. చెప్పుతో కొట్టడం దొరతనంకాదు'' తాను ఒక్కపైసా కూడ జరిమానా కట్టనంటూ వెళ్ళిపోతాడు. నరసింహం అట్లా వెళ్ళిన నరసింహమెనుముద్దులారి పోయి పొలందగ్గర మంచె మీద పడుకొని తన చిన్ననాటి సంగతులన్నీ కళ్ళల్లో మెదులుతుండగా పరిపరివిధాలుగా ఆలోచిస్తుంటాడు. అట్లా ఆలోచిస్తున్న సమయంలోనే ఎంకమ్మ వచ్చి నరసింహ్మంకాళ్ళమీద పడిపోతుంది. తన వల్లనే నరసింహానికి నలుగుర్లో నామర్దా జరిగిందని బాధపడ్తా. అటువంటి వాడ్నైన అభాండం వేసి నందుకు తనను గొంతుపిసికి చంపేయమంటుంది. దానికి సమాధానంగా ఈ దొరల నాశనం అయ్యేరోజు దగ్గర్లనే ఉందని, పూరిపాపం పండినరోజు వస్తుందనిచెప్పి ఎంకమ్మను సమాధానం పరిచిపంపి స్తాడు.

అతనికి ఇంకాన్యాయం జరుగుతుందనే ఆశూపలేదు. అందుకే పోలీసువాళ్ళ దగ్గరికెళ్ళి అమీన్‌సాబ్‌తో తన గోడును విన్నవించుకుంటాడు. అంతావిని '' ఏనుగుతోని పరాచికమాడినట్లున్నది వ్యవహారం'' ఎక్కువమాట్లాడితే దొడ్డోళ్ళలు తానంటూ బెదిరిస్తాడు అమీన్, ఆ మాటలు విన్న నరసింహ్మం ఖిన్నుడైపోతాడు '' ఎవడుదొరను ఎనకేసుకొచ్చే వాడెకని, గిదిదొరది తప్పని ఎవడంటలేడు, సర్కారు... సాపురాజ్యం, కొందలు మందేరాజ్యం, ఎవనికడుపుకిందికి ఆడే ఇగ్గుకుంటడు, దొంగలుదొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు ఇదివరకు తురుకోడో దొరకులోడో రాజు ఉన్నప్పుడు గిదే జరిగింది. ఆ దుబ్బాయివంక మళ్ళగదే జరిగింది '' సురాజ్యం వచ్చినా తమ బతుకులు బాగుపడలేదని

నిజాం ప్రభుపురాజ్యంలో జబర్దస్తీ ఎలాగుండో ఇప్పుడు అలాగే వుండనిపేదవారి బ్రతుకులో మార్పులేదని తిట్టుకుంటు ఇంటిముఖంపడతాడు. తోవలో అతని తోడల్లుడు కనిపించి అతని కష్టాలు చెప్పుకొంటాడు. అయిలయ్య కొడుకుల్లో పెద్దకొడుకు భూమిని అమ్మితే బొగ్గుబాయిలోపని దొరకుతుందని తండ్రిని ఒప్పిస్తాడు. బొగ్గుబాయిలో సుఖంఉందని ఆశ భూమిని అమ్ముకోడానికి సిద్ధపడు అయిలయ్య కుటుంబాన్ని గురించి విని అందరి బ్రతుకులు ఒకే తీరు ఉన్నాయని తెలుసుకొని సమాధానపడతాడు. డివిజనల్ ఇంజనీరుతో కలిసిమాట్లాడిన కూడ ఏమీలాభంలేదని తెలుసుపోతుంది. ఎక్కడ చెప్పుకున్నా అందరూపదురుకొన్నట్టు దొరతోటి కయ్యామెందుకు పెట్టుకున్నావని దొరను వెనుకేసుకొస్తున్నారుకాని గరీబోడిని నరసింహ్మానికి ఎవరు సహాయపడరు.

ఇంతలో మల్లెనాంబి అక్కకొడుకు చంద్రయ్య వాళ్ళదగ్గరికివస్తాడు చంద్రయ్య బొగ్గు బాయిలలోబతుకుతున్న కార్మికుల జీవితాలగురించి చెప్తాడు. అక్కడకూడా జులుం పెత్తనకు ఏమాత్రం తేడలేదు. ప్రతి ఫర్లాంగుకు ఒకసారాయిదుకాణంపెట్టి కార్మికులను పరోక్షంగా తాగుబోతులను తయారుచేస్తున్నారు. గరీబోళ్ళ జీవితంలో కొండంత ఆకలి ఉన్నది. అందుకే వాళ్ళు తిండిన తర్వాత పడిఉంటామని చెంద్రయ్య నరసింహ్మతో అంటాడు. మనఖర్మమనసుదురాత అని అనుకోకుండా వెయ్యిచేతులు కలిసినప్పుడు ఈ కర్మసిద్ధాంతమేమిపనిచేయకుండాపే దొర గద్దెమీదినుంచి దిగిపోతాడు. ఆ రోజు కోసం మనం పోరాడాలని నరసింహ్మతో చంద్రయ్య చెప్తాడు. చెంద్రయ్యమాటలు విన్న నరసింహ్మం దంపతులు మెల్లమెల్లగా ఆలోచించడం నేర్చుకున్నారు. చంద్రయ్య మాటలో దొరలు రైతులను ఏడ్పించే విధానం కన్పడుతుంది.

ప్రతాప్‌రెడ్డి దొరపాలెంకోతలకి ఆడా, మగ అన్న భేదంలేకుండా పనిలోకి వెళ్ళారు. దొరబాలను నరసింహ విషయం అడుగుతాడు. బాలమ్మల్తో దొరకు ఉన్నది లేనిది చెప్పి ఊళ్ళో, కొత కొత ముఖాలు వస్తూపోతున్నారని ఏదోగొడవపుట్టాలి జరుగుతున్నదని చెప్పాడు. ఆ మాటలు విన్నదొర కాలం మంచిగ లేదని కమ్యూనిస్టుల భయం అక్కడక్కడ ఉందని జాగ్రత్తగా ఉండమని చెప్తూమనసులో నరసింహ ను మెల్లమెల్లగా చంపే కుట్రకు ఆయత్తమౌతాడు.

కుట్రల మొదటిభాగంగా మొక్కజొన్నబూడిదచేసాడు. కరెంటుమోటారు జాగాఖాళీగా కన్పించింది. ఒక్కసారి కుప్పకూలిపోయిండు నరసింహ. తనపంటను నాశనమేసి కరెంటు మోటారును ఎత్తుకుపోయిన వాళ్ళెవరో తెలిసింది. నరసింహ పరిస్థితి ఉన్న ఒక చిన్న పగిలినకుండే బిక్కుగాని పని అయ్యింది. తాను బ్రతకడమే దండగ అనుకుంటూనూతిలోకి దూకబోతాడు, సమయానికి కొమరయ్య అతన్ని ఆదుకొని ఇంటికి తీసుకెళ్ళాడు. విషయంవిన్న పల్లె అంతా గుమిగూడుతారు. గుడ్డి గట్టయ్య దొరమీద కోపంతో గుమికూడిన ప్రజలతో జరిగిన అన్యాయాలను ఏకరువు పెడుతుంటాడు. తన జీవితంలోనూఅది చవిచూచినవాడే. 'బ్రతికుంటే ఊడిగమన్నా చేయాలి. లేకుంటే చావన్నా చావాలి. నేను చావనుపో అన్నా చంపుతారు. దొరవిషపురుగు వంటివాడని అతనిని విడిచిపెడితే కనిపించినవాళ్ళందర్ని కరిచిచంపుతాడని, పిడుగుమన మీద పడనంత వరకు క్షేమకరే కాని ఆ పిడుగు ఇవాళ్ళ కాకుంటేరేపైనా మనమీదపడుతుందని' ప్రజలను ఉసిగొల్పే ప్రయత్నం చేసాడు. అతని మాటలువిని కొందరు వినుక్కుంటారు. దాంతో రెచ్చిపోయి 'ఈ కన్ను పొడిచేసిందెవరో ఎరికేనా? ఇప్పుడే దొర తండ్రి లక్ష్మారెడ్డి ఈ కడుపు ఉడుకుడు అంతా తన జీవితం పాడైనందుకే' అని చెప్పాడు, కన్నుపోయిన

[redacted] నర్సింహ బాధ తట్టుకోలేక పొలకని వెళ్ళి తాగి వేపచెట్టుకెక్కి ఉపన్యాసమిస్తాడు. ఊరందరు విచిత్రంగా చూస్తూ తలో మాట అనుకుంటూ ఉంటారు. అతడి మాటల్లో దొర కిరాతకృత్యాలు పెత్తనపుటిమయి తనను ఎన్నెన్ని విధాలుగా కష్టపెట్టాడో అన్నీ బుర్రకథలాగా చెప్తాడు. అతడి తాగిన మాటల్లో కూడా అసలు సిసలైన రైతు జీవితం తొంగిచూస్తుంటుంది. ఏ ఊళ్ళోనైనా కూలోడు తన భూమి ఉన్నోడు బతకొద్దు. ఎవరికి భూమి ఉందని తెలిసినా వాడి తోలు ఒలిచే తోరణాలు కడతాడు దొర. ఊళ్ళో ఉంటే ఒక పూట తింటాడు, తింటే బతుకుతాడు, బతికితే ఎదురు తిరుగుతాడు. దొర మనసులో ఉండే ఈ మాటలు నర్సింహం నోటి ద్వారా పలికించాడు రచయిత. దొరతనాన్ని పాతర పెడతానని గడి దర్వాజను పగలగొట్టి దొర గొంతు పిసుకుదామని అంటుండగానే షెడ్డార్ నర్సింహం గూబ గుయ్యిమనిపించాడు. అటువైపు నుంచే వస్తున్న చంద్రయ్య అతని స్నేహితుడు ఆనందం పడిపోయిన నర్సింహాన్ని ఇంటికి తీసుకొస్తారు. ఇక్కడ ఇతని గతి ఈ రకంగా ఉంటే ఫ్యాక్టరీలో నెలకు ఆరువందలు సంపాదిస్తున్నా ఒక్క పైసా మిగలడంలేదని సమ్మె చేసినందుకు ఉన్న నౌకరి కూడా పోయిందని, అందరి బతుకులు ఒకే లాగా ఉన్నాయని అందుకే పోరాటానికి సిద్ధం కావాలని ఆనందం చెప్పుకొచ్చాడు. దొర పొలములో పనిచేస్తున్న కొత్తయ్య తాగి ఇంటికొచ్చి తినడానికి ఏమీ లేదని పెళ్ళాన్ని నాలుగుతన్ని పాటలు పాడుకుంటూ పొలందగ్గరి కుప్ప దగ్గరకు వస్తాడు. కడుపులో ఆకలిమంటలు గుర్తుకు రాగానే నెత్తికి చుట్టుకున్న పాత గుడ్డను విప్పి పొలంలోని వడ్లు తోడుకుంటాడు. ఒడ్డు మీద గట్టెక్కి నిలబడదామనే సరికి వేపుస్తున్న తుపాకీతో ఒకదెబ్బ తగిలింది. ఎదురుగా దొర! ఆ రాత్రి గడవంగానే అందరూ పంచాయితి పెట్టారు. 600 రూ॥ దండుగ వేశారు

పైసలకు బదులుగా గుడిసెకింద పెరడు భీమయ్య తీసుకుంటాడు. పెద్దకొడుకు వడ్డీ కింద బర్రెను కాసేటందుకు కుదురాడు. అప్పుతీరే వరకు అతనికి జీతమేదు రూపాయలకు వడ్డీలేదు. ఈ రకంగా బొర్రయ్యకి ఉన్న ఆ పాటి ఆస్తీ పెద్దలు దోచుకున్నారు. ఇవన్నీ జరిగినా బొర్రయ్య మాత్రం తన గొంతుకు ఉరేసుకోకుండా సేవలు చేస్తూనే ఉన్నాడు.

ఒక రోజు షావుకారు నర్సింహాను పిలిచి కరెంటు మోటర్ కోసంతెచ్చిన అప్పు వడ్డీతో సహా మూడు వేల చిల్లర అయిందని చెప్పాడు. దానికి బదులు పొలాన్ని రాసియ్యమంటాడు. కోమటోడి కుటిలత్వం అర్థమవుతుంది నర్సింహాకి! బాకీ పోగా ఇంకా ఎనిమిది రూపాయలు వస్తాయని చెప్పి రెండున్నర ఎకరాలు దోచుకొని కాయితం ఖర్చుకు సయితం పైసలేయమంటాడు. నర్సింహం ముఖం రోషంతో ఎర్రబడి తనకూ, పెళ్ళానికి తిండికూ కలిపి ధర కట్టి ఆ డబ్బు కాయితం ఖర్చుకొస్తుందని చెప్పాడు. ఆ రోజుతో తనకు, భూమికి రుణం తీరిపోయింది. అన్నీ పోయినా చివరికి కన్నతల్లి లాంటి భూమిని కూడా అమ్ముకోవల్సివచ్చింది. తాను అమ్ముకోలేదు వాళ్ళు గుంజుకున్నారు. ఆరకంగా దొర తన అంతాన్ని కళ్ళజూసాడు. ఇన్ని రోజులకు చంద్రయ్య చెప్పిన మాటలకు అర్థం తెలిసొచ్చింది.

అంతవరకు పొలంపోయిందని బాధపడుతున్న నర్సింహాకు దెబ్బతీసే అవకాశం వచ్చింది. ఆ దెబ్బ పరశురాముని గొడ్డలి దెబ్బ. రాత్రిళ్ళు వచ్చి సంఘపోళ్ళు, పాటలతో చెప్తుంటారు. ఏ యే ఊళ్ళలో దొరల్ని ఎట్లా ఎదిరించాలో చెప్తుంటారు. పొలాల్లో, పనులకు పోకూడదని వాళ్ళందరూ నిశ్చయించుకుంటారు. పనిలోకి ఎవరూ రాకపోయే సరికి పటాపెండ్ల దారిలోకి వస్తాడు. వాళ్ళు అడిగినంత వడ్లు కొలుస్తానని

చెప్పి పనిలోకి రమ్మంటాడు. పదిరోజుల్నుంచి పనిలోకి వెళ్ళకుండా తమ షరతుని సాధించుకున్నామను ఉత్సాహంతో పనిలోకి వెళ్ళారు. దాంట్లో నర్సింహ కూడా ఒకడు, పదిరోజుల జీతం తీసుకుంటున్నప్పుడు దొర వచ్చి నర్సింహాకి పైసలు ఇచ్చేది లేదంటాడు. 'లేదారే పనిచేసా. కూళ్ళు ఇయ్యమని అందరిని కుమ్మపి వాళ్ళ పుర్రెలు తొలిచేసున్నావని, ఎవడ్నడిగి నాచేన్లోకి వచ్చినావని!' అంటాడు. 'కూలిని చేసిన కష్టాన్ని మాత్రమే అడుక్కుంటున్నానని, బిచ్చానికి రాలేదని' నర్సింహ ఆవేశంగా మాట్లాడంగానే దొర చెప్పుతీసుకొని ఎడాపెడా కొట్టి వెళ్ళిపోతాడు.

మొక్కజొన్న పెరడుదగ్గర మంచెలోకూచున్న రాంపోచాలు ఆకలిని ఓర్చుకో లేకుండా ఉన్నాడు. మూడురోజుల్నుంచి కడుపులో ముద్ద పడక ఒంట్లో నీరసంగా ఉంటుంది. మక్క కంకులవైపు చూసాడు, ఈరాత్రినన్ను ఎవడు చూడొస్తాడనుకొని నాలుగు మక్క కంకులు తెంపుకొని పదిగింజలు నోట్లోవేసుకున్నాడో లేదో ఎదురుగా నిలబడ్డాడు దొర! పొన్నుగర్రతో ఒక్కసారి డొక్కలో పొడుస్తాడు. కసిపట్టలేక ఎక్కడ పడితే అక్కడ తంతాడు. దాంతో రాయపోచాలు చచ్చిపోతాడు. అతని రెండు జబ్బలు పట్టుకొని ఈడ్చుకపోయి నూతిలోకి జారవిడుస్తాడు. రాయపోచాలు చావు తర్వాత ధర్నాలు జరుగుతాయి. నూతిలపడి చచ్చిండన్న వారును ఎవరూ నమ్మలేదు. అందరికీ సగం కాలిన సిగరెట్ పీకలు, చెప్పుల అచ్చులు, మనిషిని ఈడ్చుకపోయిన జాడలు కనిపిస్తుంటాయి. దాంతో దొరే చంపిండని తెలిసిపోతుంది. అందరూ ఒక నిశ్చయానికి వచ్చి, అతని చేనంతా విరుచుకతిని దొరతో పోట్లాడటానికి సిద్ధపడుతారు. రాయపోచాలు శవాన్ని తీసుకెళుతున్నప్పుడు దొర మనుషులు వచ్చి అందర్నీ తన్ని నర్సింహాతో సహా కొందరిని మాయం చేస్తాడు.

ప్రతాపరెడ్డి దొర గుండాలసహాయంతో అందర్నీ కొట్టిస్తాడని, కొందర్ని గడిలో బంధిస్తాడనే వార్త పల్లె పల్లెనా వ్యాపించింది. అందరి చేతుల్లో గొడ్డళ్ళు, ముల్లు, గొడ్డలు, గునపాలతో ప్రవాహంలాగా వస్తుంటారు. గడిలో కట్టేసిన రైతులని హింస పెడుతున్న దొరకు ప్రజలందరూ ఉక్కుమ్మడిగా వస్తున్నారని తెలిసింది. ఎంతమంది వచ్చినా భయపడేది లేదని, తుపాకీతో పిట్టలను కాల్చినట్టు కాల్చేస్తానంటాడు దొర. గడీ బయట దొర దౌర్జన్యాలని ఒక్కొక్కటే ఏకరువుపెడ్తూ గడీ తలుపులు పగుల గొడ్తారు. దొర తుపాకీ పేలుతూనే ఉంది. గడిలో వున్న మనుష్యుల్ని విడిపించి భీభత్సాన్ని సృష్టించిన సమయంలో పోలీసువాళ్ళు వస్తారు. ప్రతాపరెడ్డితో మాట్లాడి చచ్చిన వాళ్ళను, బతికిన వాళ్ళను అందర్నీ వ్యాన్లోకి పడేసి తీసికెళ్తుంటారు. వారి మధ్యలో గుడ్డి గట్టయ్య పోలీసులు దొరకు సాయంగా వచ్చారని వాళ్ళను తిడ్తూ ఈ రాజ్యంలో పేదవాళ్ళు ఉండకూడదని చంపుతున్నారని మీరంతా మొగోళ్ళైతే దున్నేటోళ్ళకి భూమి ఇప్పియ్యండని, అట్లా చేతగానప్పుడు నా చేతికి తుపాకి ఇమ్మండని అరుస్తుంటాడు . పోలీసోళ్ళు వెంటనే '' నక్సలైట్ నాకొడుకా, నోరుముయ్యి '' మంటారు, నిజమున్నోడు నక్సలైటే...' అని ఇంకా ఏదో మాట్లాడబోతున్న గుడ్డి గట్టయ్యను ఒక్క పోటు పొడుస్తారు. నోట్లోంచి రక్తం రావటంతో ముడ్డి పేగును చింపి నెత్తురు అంతా దానికి అంటించి 'ఎర్ర జెండాను ఎగురవేస్తాం''అని గొంతు తెగేట్టు అరుస్తాడు. నెత్తురు అంటిన గుడ్డపేగు లేత ఎండలో రెపరెపలాడుతుండగా వ్యాను, జీపులు ఊరు దాటడంతో నవల ముగుస్తుంది.

"వైయక్తిక పోరాటాలు సమిష్టి పోరాటాలుగా, ఒక్కొక్క బొగ్గుముక్క అంటుకుని కొలిమంతా నిప్పుకావడం ఈ నవల, ప్రజలు మరింత ఉన్నతంగా ఎదిగి చైతన్య వంతమైన వర్గపోరాటాలు చేసారు."[11]

భూములను దొరలు పుట్టుకతోటే భుజానేసుకురాలేదు. తమ మనుగడ కోసం రైతులు ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని సాగు యోగ్యంకాని భూములు సాగులోనికి తెచ్చారు. దొరలు వాటిని ఆక్రమించుకుంటారు, కాలానుగుణంగా దొరల ఆక్రమణ, పరిస్థితులు మారుతూ ఉంటాయి కాని ఆక్రమించుకోవడం మాత్రం తప్పనిసరి, ఎంతవరకు, కొలిమంటుకోనంతవరకే.[12]

బానిసలు ప్రశ్నించడం నేర్చుకోవడంతో దొరల బ్రతుకులు అడకత్తెరలో పోకలాగా నలిగి పోయాయి. జన జీవితంలో మార్పు వేగాన్నందుకుంటుంది. ఉత్పత్తి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండటం ప్రజలు గమనిస్తున్నారు. అందుకే పోరాటాలు వివిధ రూపాలుగా పదునెక్కి గ్రామీణ ప్రాంతాల్లో భూపోరాటంగా పరిణమించింది.

ఈ నవల్లో నర్సింహా తన బతుకు తానుబతుకుతున్నా తనను బతుక నివ్వకుండా చేసిన దౌర్జన్యానికి తొత్తులుగా ఉన్న వ్యక్తులపై ద్వేషం పెంచుకుంటాడు దొరలంతా, ఉన్నోళ్ళంతా ఒక్కటేనని తెలుసుకున్న నర్సింహా ఇదివరకు దొరంటే ఉన్న భయాన్ని అంతటిని వదలిపెట్టి దొరముందు ఆయన చేసిన అన్యాయాన్ని గురించి ధైర్యంగా మాట్లాడుతాడు. ఈ సంఘర్షణలోనే నర్సింహాకు అంతవరకున్న దైవభక్తి సడలిపోతుంది. ఆరోజు దండంపెట్టకుండానే ఆంజనేయుని గుడిముందుగా పోయాడు. నర్సింహస్వామిని దొరలు కొలిచే నర్సింహారెడ్డిగా అర్థంచేసుకున్నాడు. తగిన అండలేక నిత్యపీడనకి గురి కాబడ్డాడు. ఇన్నేళ్ళుగా ప్రజలు దొరలకు ఎదురు తిరగలేదు.

చంద్రయ్య మొట్టమొదటి సారిగా పేదవాళ్ళంతా ఒక్కటవాలని అన్నప్పుడు ఒక కొత్త మాటవింటున్నట్లు ముఖం పెడతాడు. (పే-78) ఆ మాటలో నిజం ఉన్నా అప్పుడు నర్సింహానికి పూర్తిగా అర్థం కాలేదు. చంద్రయ్య ఊళ్ళోకి వచ్చిపోవడంతో మొదటిసారిగా కూలి అడిగారు పని వాళ్ళు (పే - 125)

తన భూమి పోయినంతరాతనే నర్సింహా. కి ధైర్యం వచ్చింది. ఇంక తనను దొర ఏం చెయ్యలేడని తెలుసుకుంటాడు. అందరి తరఫున న్యాయం మాట్లాడటానికి సిద్ధమవుతాడు. తన కరెంటు స్తంభాలు పోయినప్పుడు, పొలం బీడుపడినప్పుడు, భూమిని తీసుకున్నప్పుడు తాను ఒంటరివాడే! కాని దొర భూమిలో మక్క కంకులు దొంగతనం చేసినందుకు దొరచేతిలో కుక్కచావు చచ్చిన రాయపోశాలు మరణంతో ప్రజలందరూ సంఘటితమయ్యారు. నర్సింహా తన భూమినిపోగొట్టుకోవడంతో అందరి బాధలగురించి ఆలోచించడం ప్రారంభిస్తాడు. ఇతనిలో వర్గచైతన్యం కనిపిస్తుంది. తన పంటకు నీళ్ళందించే కరెంటు మోటరు ఎత్తుకు పోయి భూమిని లాక్కోవడంతో నర్సింహా దొరను ఎదిరించటానికి నిర్ణయించుకుంటాడు. క్రమ క్రమంగా గ్రామంలో జరుగుతున్న మీటింగులు ప్రజల్లో చైతన్యం కలిగిస్తాయి. ఆ చైతన్యం ఎక్కడినుంచో కాక వాళ్ళ జీవితాల్లోనుంచే ప్రారంభమయ్యింది. కూలి సమ్మె సందర్భంగా ప్రజలమధ్య జరిగిన చర్చను చూస్తే ఈ విషయంతెలుస్తుంది. ఇప్పటివరకు ప్రజలుసంఘటిత మయి దొర అన్యాయాల్ని గూర్చి మాట్లాడుకుంటున్నారే తప్ప పోరాట దీక్ష వాళ్ళల్లో లేదు అని చెప్పటానికి నిదర్శనం నర్సింహా ను దొర చెప్పుతో కొట్టడం చూసిన ప్రజల్లో తిరుగుబాటు కనిపించలేదు. తరువాత రాయి పోశాన్ని దొర చంపగానే ఆ ప్రజలు తమ జడత్వాన్ని వదిలించుకున్నారు. సంవత్సరాలనుండి దొర జులుమును చూస్తున్నతమతోటివాడి మరణం చూసి ఇప్పటిలా

చేతులు ముడుచుకుకూర్చో లేకపోయాడు. దొర దౌర్జన్యాన్ని సహించలేకపోయారు. అందుకే ప్రజలు బాలమల్లును " తమ్ముడేనా " అనడంలో ఈ పోరాటచైతన్యం మొదటి దశను గమనిస్తాం. ఈ పోరాటం మొదలైన తరువాత రహస్యంగా కాక బహిరంగంగా సభలు చేసుకోవడం ఆరంభించారు. అయితే దొరసేమి చెయ్యాలో తెలియక దాన్ని తర్జన భర్జనలు చేసుకొని చివరికి మనపోయిన భూముల్ని మనమే దక్కించుకోవాలనే నిర్ణయానికొస్తారు. భూముల్ని తమసొంతం చేసుకోవాలను కున్నారు. " భూమికోసం మనంద్రు ఎందరం సచ్చిపోయినా ఫరాలేదు " (పేజి 137) అని చెప్తాడు ఈ నిర్ణయాన్ని ముందుకు నడిపే టందుకు చంద్రయ్య ఆనందంలు తమ సహకారాన్ని అందిస్తారు. దొర ఆగడాలు ఎన్నెన్నో తెలుస్తాయి. ప్రజల్ని కొట్టించాడని, గుండాలను ఉసిగొల్పిండని అయిదారుగురిని గడిలో బంధించాడని తెలుస్తుంది (144 పేజి) ఇటువంటి సంఘటనే కొద్దిరోజుల్లో మన ఊర్లో కూడా జరుగుతుంది అని ఆలోచించి పల్లె పల్లె కదిలి వస్తారు. "పాండ్రి పాండ్రి" అని పసయ్య మంత ప్రజలు పోరాటంకోసం ఏకమైనారు. గడీముందు "దొరజులుం నశించాలె, పట్టుకున్న రైతుల విడిపించాలె. రైతుకూలిసంఘం వర్ధిల్లాలె" అన్న నినాదాలతో గడీ అంతా మారుమ్రోగిపోతుంది. పోలీసుల సాయంతో దొర అందర్నీ అణచివేస్తాడు. పోలీసుల హాజమలో తనకు కావలసిన వాళ్ళు కన్పించక పోవటంతో కిమ్ముడైతాడు. ఎంత పోలీసులబలగమున్నా తనిక బతకడం కష్టం అని దొర తెల్సుకున్నాడు. గుడ్డిగట్టయ్య చివరికి ప్రజల అండదండలతో ప్రభుత్వాన్ని ఎదిరించే శక్తిని సంపాదించాడు. 'నివద్దని అన్నాడు నవ్వలేటు హొదుమ్మిలో' అని, స్వరాజ్యం వచ్చినా తమ బతుకులు బాగుపడలేదని వాపోతాడు. పోలీసులు తంతున్నా "ఎర్ర జెండా నెగరేస్తాం" అని గొంతు చించుక పోయేటట్లు అరుస్తాడు.

ఈ నవలలో తాత్కాలిక ఆర్థిక పోరాటాలు, సమిష్టి కార్యాచరణలో ఆర్థిక ఒత్తిడులవల్ల ఏర్పడే సర్దుబాట్లు, పీడిత వర్గంలో పోరాట బీజాలు మొలకెత్తి క్రమంగా సమిష్టి కార్యాచరణకు దారితీయడం వ్యక్తి చైతన్యం వర్గచైతన్యంగా రూపొందిన తీరు అందుకు పురికొల్పిన అనివార్య వర్గ సంఘర్షణ రచయిత పోరాట దక్షతతో చిత్రీకరించాడు.

భూమి ఎంత అవసరమో చెప్తూ నర్సింహ '' పగదీర్చుకోవటానికి మున్నగ్గయే భూములు, మనలను సంపకుంట, తన్నుకుంట దొర బుద్ధి గలిగున్న మనకట్లం తీరది. మన బిడ్డ తప్పది. మన కొట్లాట తీరలంటే మనకు భూమిగావాలె దానికోసం మనందరం చెడిపోయినా పరావేదని '' పోరాట లక్ష్యాన్ని నూరిపోసాడు చివరికి గుడ్డి గట్టయ్య లాంటి వారు చైతన్యంపొందుతారు. .

ఈ నవల్లో అనాటి ఆదిలాబాద్ , కరీంనగర్ రైతాంగపోరాటానికిముందు పరిస్థితులు కన్పిస్తాయి. ఈ నవల్లో మనకన్పించిన నర్సింహం, గుడ్డి గట్టయ్య, చత్తయ్యలు సజీవంగా ఉన్నారని తెలియజేసారు (168 పేజీ) ఈ నవల చివర ఇది చివరిమాట కాదు అని వ్రాసిన రచయిత తనజీవితానుభవాలు నవల వ్రాయటానికి ఏ రకంగా ప్రేరణ నిచ్చాయో తెలిపాయి. ఈ నవల్లో వచ్చిన సమస్యలన్నీ భూమి భూమిని నాగువేయడం ఫలితంలేని భాకీరి ఏదో ఒక విధంగా భూమికి సంబంధియై ఉన్నది. నర్సింహ తెగింపుకు, తిరుగుబాటుకు ఆదేకారణం. పల్లె ప్రజల జీవితాలు భూమితోనే ఎట్లా ముడిపడి వున్నాయో ఈ నవల తెలుపుతుంది. సంఘాలు పెట్టుకోవడం, నర్సింహాను ఆర్థికంగా దెబ్బతీసిన దొర పరాయి స్త్రీతో లేని అక్రమ సంబంధాన్ని మోపి సాంఘికంగా దెబ్బతీయడం కాక, అందరితో చెప్పుతో కొట్టి, తనకసినంతా తీర్చుకున్నాడు.
ఈ అన్యాయాన్ని, అవమానాన్ని చవిచూసిన తరువాత నర్సింహ అనే దొగ్గముక్క అయ్యకోపడం

ప్రారంభించింది. ఆ బొగ్గుముక్కే కొలిమంటుకునేందుకు సహాయపడింది.

అగ్నికణం నవల్లో ప్రధానంగా స్త్రీ సమస్య కన్పించినా ఆ సమస్యకు కీలకం భూమి. ఐలక్క, నర్సయ్య అనే వెట్టివాళ్ళు. నర్సమ్మకి దొరలంటే తగనికోపం, ఆ కోపం పెదవికి చేటని తెలుసు, తనకుటుంబం కులంలేంది. ఆ కులాన్ని తెచ్చుకోవాలంటే 2000 రూ।। కావాలి, వాళ్ళనెప్పుడో చెడిపోయింది. అప్పుడునే కులంలోకి వేసేసారు. ఓ వెయ్యిరూపాయలతో ఇంతనేల చెక్క కొనుక్కున్నారు. 200రూ।। అప్పుతోరెండుకు ఇద్దరికి నాలుగు ఏండ్ల జొన్నలు పడేకింద ఇస్తూనే ఉన్నారు. ఐలక్కపై అందరి ఆశ. చెడిపోయిందని అందరికీ లోకువ, సమయం వచ్చినప్పుడల్లా ఆమెతో లైంగికవాంఛకు సిద్ధమవుతూనే ఉంటారు. నర్సయ్య మధ్య మధ్యన చావుదెబ్బలు కొడుతూనే ఉంటాడు. ఓ రోజు ఐలక్క కోమటివాడితో రాలేదని నేల చెక్కను గుంజుకున్నారు, పంట అంతావారి వశమైంది. పిచ్చిచూపులతో తనపొలం గట్టు చుట్టూ తిరుగుతాడు. తాను పండించిన పంటనంతా తనముందరే తీసుకుపోతుంటే చూడలేకపోతాడు. బండ్లలో పండిన పంట గౌరయ్య తరలించుకుపోతుంటే దారికడ్డంగా పడుకుంటాడు. నెత్తికొట్టుకుంటూ '' నా బొందిల పానముండగ నేను గీ బండ్లు కదులనియ్య, గౌరయ్య నన్ను సంపు, నా మీనుకెల్లి బండ్లు గొట్టుకొని నా నెత్తురు, సెమట నాపంట గొంటబో అనంగానే పాలేరోళ్ళు నర్సయ్యను పట్టుకున్నారు. గౌరయ్య చేతిలోనున్న ఛత్రీతో నర్సయ్యడొక్కల పొడుస్తాడు. నర్సయ్యకు అమాంతంగా బలం కట్టలు తెంచుకుంది. గౌరయ్య గొంతు పిసుకుతాడు. గౌరయ్య ఒక్క క్షణంలో కళ్ళు తేలేస్తాడు. మరోనిమిషంలో చనిపోయేవాడే. వెనకనుంచి కొడుకు మొగిలయ్య ముల్లుగర్రతో నర్సయ్య తలపైన దెబ్బ వేస్తాడు. 'పుర్రె పగిలి సొద సొద నెత్తురు కారింది.' ఆ రోజే పెద్ద దొర మనుషులు వచ్చి

నర్సయ్య దండసేతులకు తాళ్ళుగట్టి తీసుకపోయి, నుగ్గునుగ్గుగా చేసి ఇంటికి పంపిస్తారు. ఆ రకంగా భూమిరుణం తీరిపోయింది ఆ కుటుంబానికి, సేల చెక్క లేకపోయిం తర్వాత నర్సయ్య ఎక్కువ రోజులు ఊళ్ళో ఉండలేక వెళ్ళిపోతాడు. ఈ రకంగానే మరొకకుటుంబం కూడా దొర దౌర్జన్యానికి బలైంది. బయ్యక్కకు అండగా వున్న పికిలి కుటుంబానికి 'పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్టు' అవుతుంది. పికిలితండ్రి ఎంకటితో బయ్యక్క అక్రమసంబంధం అంటగట్టి జుర్మానా వేస్తారు. ఆ పంచాయితి జరిగిన నాటినుండి ఎంకటి పిల్లి కొరికిన కోడిపిల్ల తీర్గ ముడుసుకు పడుకుంటాడు. ఒకరోజు తాగి వస్తే మనసులో ఉన్నదంతా కక్కుతాడు. ఈ ఊళ్ళో పతిరిగద్దలున్నాయన్ని, అవి చావకముందే చంపుకుతింటాయని, జరిమాన పేరుతో తన చేనుకు ఉరేస్తారంటాడు.

" బయ్యి బాయిల పడ్డదంటె అయ్యో పాపమని అంగిసూసిన, ఎనుకనుంచొచ్చినోళ్ళు [illegible] కాపెట్టిలే, ముడ్డి మీద రుద్దిస్తే తన్నిమాటలపడేసి, ఓరి నువ్వు బాయిలనే ఉన్నవన్నారు కాదంటవనే దండసేతులకు పగ్గాలు, నోరెత్తుతవనే నెత్తిమీన పాపరాజుగాని అరి పాదం, బోనంటివా నే సేనుటుప్పా... బయ్యి బతుకు అడివిగాసిన ఎన్నెలయ్యిందని రంధి పడితె ఏమయ్యింది? ఎంకటిగాని బతుకు తుమ్మల్ల పొద్దు గూకినట్లయ్యింది." అని వాపోతాడు. కులతప్పు తీర్చటానికి చేనును అమ్మేసి రుణం తీర్చుకుంటాడు; బయ్యినిప్పులల్లనుండి నడిచెల్లిపోతే ఎంకటి మాత్ర వాటిలో కాలిపోయాడు, ఉన్న వాళ్ళంతా ఒకటే. లేని వాళ్ళు మాత్రం ఒక్కటిగారు. వాళ్ళ చాట్ల వాక్కుంట వాళ్ళ చుట్టు తిర్గే గుంటకుక్కలు చాలామంది. ఊర్లో ఒక్కరికి ధైర్యంలేదు. అందరూ పుట్టు బానిసలు అందరితోపాటు ఈ ఎంకటి,

ఆ రోజునుంచి ఎంకటి కట్టెలమోపులమ్ముకుంటు నాడు దొర అడవిలోవున్న 100 ఎకరాల్ని కొట్టి సాగు చేసుకున్నని చెప్పాడు. దాంతో ఎంకటికి ఎక్కడలేని ఉత్సాహమొస్తుంది. అడవిలో కొట్టిన కట్టె దొరకు, సాగుచేసుకున్న భూమి పేదవాళ్ళక్కు, భూమి లేని ఎంకటికి భూమి వస్తుందని ఆశతో అందర్నీ కూడా దీసుకుని వారం రోజుల్లో అడివిని నరుకుతారు. ఆ సమయంలోనే నాకేదార్లు, వచ్చి అందర్నీ తంతారు. దొరే మాకేపని చెప్పిండని ఎంత మొత్తుకున్నా ఆ మాట ఎవరూ వినలేదు. దొర గడీలోకి కట్టె మాత్రం ఏ కష్టం లేకుండా వెళ్ళింది. అడవినికొట్టినందుకు అందర్నీ వ్యానులో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్లో పడేసారు. వాళ్ళని విడిపియటానికి తల ప్రాణంతోకకు వస్తుంది. ఒక్కొక్క కుటుంబం 100రూ॥ వసూలు చేసి విడిపిస్తారు. భరుకోసం మెళ్ళోని పుస్తె అమ్మింది ఎంకటి భార్య, పల్లెలో జరుగుతున్న దౌర్జన్యాలు రైతాంగ జీవితం పడుతున్న కష్టాలు, భూమికొరకు పడేపాట్లు, ఈ సంఘటనల వల్ల తెలుస్తాయి.

బయక్క దళంలోచేరింతరాత ఆ ఊర్లోకి మళ్ళీ వచ్చింది. అయితే ఊర్లో పెద్దమార్పులేమీ జరగలేదు. గొర్రెగాడు చచ్చి కోమటోడు ఊరు విడిచి వెళ్ళినంత మాత్రాన ఊరు మారలేదు. దొర పోలీసుల అండ చూసుకుంటూ టక్కు టమారాలు చేస్తూనే ఉన్నాడు. ఒక్క దొరను వెలివేసినంత మార్పురాదు. వీళ్ళు ఉన్నంతకాలం ఏదో ఒక ఉపాయంతో ప్రజలను తొగడేయాలనే చూస్తుంటారు. అందుకే సంగం నీడగా అంటిపెట్టుకున్నారు ప్రజలు. సంగం అండతో ప్రజలు తమ రెక్కలే దొరల బలగానికెదురు నిల్చి పోరాడటానికి సిద్ధపడ్డారు. వాళ్ళ కష్టాలన్నీ పోవాలంటే దొరల భూములుపోయి దున్నేవానికి భూమికావాలి. కష్టమైనా ఈ పోరాటం చెయ్యాలని ఎంకటయ్య సహాయంతో ప్రజలకి బోధిస్తుంది బయక్క.

ఎంకటయ్య, బియ్యక్కను ఆదుకున్నందుకు కష్టపడ్డాడు. అయితే ఆరు నెలల్లోనే తన బాధను మర్చిపోయాడు. పేదోళ్ళందరూ సంఘటితమై తమను దోచుకున్న దొరను అంతపేయాలని నిర్ణయించుకుంటారు. సంగం వల్ల ఎన్నో విషయాలు అర్థం చేసుకుంటాడు. అందుకే పిచిలి చనిపోయినాడని వార్త విన గానే ఆ తల్లిదండ్రులకు ఈ విషయం ఎట్లా చెప్పాలా అని బియ్యక్క మథన పడుతుంది. కాని విషయం ముందే తెలుస్తుంది. అందుకే ఏడ్వకుండా '' మనం బతుకబ్బినమా? నాకొడుకు సేను తేర్గ దొమ తేర్గసావలేదు. మందిని మంచి పాపను పావుసావలే, ఊరుని తేర్గ బతికిండు, ఊరుని తేర్గనే పోయిండు,. బిడ్డా బియ్యమ్మ! నాకొడుకును మీ సేతుల పెట్టిన...ఎందుకోసమోంట;... గీ బుద్ధిమాసి బతుకులు బాయె బతుకులు; లంగ రాజ్యం, లఫంగరాజ్యం ఉండద్దని నేను బతికుండంగా మీరెట్లైతే తెలుస్తరో గది నాకండ్లజూపాలె '' అంటాడు. బియ్యక్క గంగలేరుగ పారే ఆ బతుకు పోరాటంలో పిచిలి తరపున, అటువంటి ఎందరో తమ్ముల తరపున పోరాడానికి నిశ్చయించుకుంటుంది. '' విప్లవం వర్ధిల్లాలి '' అనే రాతలుగేసుంటుంది.

ఈ నవల్లో పోరాటానికి ముందున్న పరిస్థితులు, పోరాట పరిస్థితులు కూడా మనంచూడొచ్చు. రాజరాం మాటల్లో కార్మికులంతా ఏకమై పోరాడాలనే కాంక్ష వ్యక్తమౌతుంది. కార్మికుల పరిస్థితి వరిస్తూ '' ఇవ్వాళ మనం మనుషులుగా బతకడంకోసం ఏకమైతున్నం.. మనంమట్టి తొలిసి బొగ్గుదీసి మన యజమానులకు బంగారం ఇస్తున్నం.. కాని మనకు ముడుతున్న దేమిటి పిడికెడు బూడిద.. '' అన్న మాటల్లో యథార్థమైన జీవితం కన్పిస్తుంది. పోరాటంలో పోలీసులను పెడుగా ఊహించుకుంటాం సామాన్యంగా! అయితే రచయిత ఒక పాత్రచేత '' దురదృష్టవశాత్తు ఈ పోలీసులంతామనోళ్ళే.

ఏముఖ్యమంత్రి కొడుకూ పోలీసుకాడు, మన వేలుతీసి మనకనుగుడ్డు పొడవడమే
ఆడు చేసేపని" అని అన్పిస్తాడు, ఈ వాక్యం చదవంగానే చెరబండరాజు 'మాపల్లె'
నవలలో పోలీసు రంగనాయకులు గుర్తొస్తాడు. ఊరంటే ప్రజలు, ఊరంటే భూమి, ఆ
భూమికోసం ఊర్లు, భూమి దేశం వేటి మీద ఏ అధికారం లేని వాళ్ళుకూడా వాటిని
సాధించ పరుచుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఊళ్ళలో భూమికొరకు వచ్చే కొట్లాటలు
భూమి పుట్టినప్పటినుండీ, మనిషిపుట్టినప్పటినుండి భూమిమీద మనుష్యుడు సమాజంగా
బతుకుతున్నప్పటినుండీ లేవు. ఊళ్ళు పుట్టినప్పటినుండి, భూమిని మనిషి మచ్చిక చేసుకున్నప్పటి
నుండి ఉన్నవి. సూదిమొనంత భూమికోసమే కురుక్షేత్ర యుద్ధం చేయవలసి
వచ్చినప్పుడు, దున్నేవానిదే భూమి కావాలనుకున్నవాడు అటువంటి కురుక్షేత్రాలెన్నో
చేయవలసి ఉంటుంది. నగ్జల్బరీ పోరాటంలో దున్నేవానికేరాజ్యం మీద అధికారం
రావాలని చెప్తూనే ఉన్నారు. తెలంగాణారైతాంగపోరాటం వలన వచ్చిన భూమి పోయింది.
తెచ్చిన పోరాటంలో మార్పు వచ్చి ఊళ్ళోకి పంచాయితీలను పెట్టి కొత్త దళారీలను,
కొత్త దొరలను తెచ్చింది. ఆ రకంగా ఊళ్ళు మారాయి ఈ మార్పులో భూమిముఖం
చూడని వాళ్ళు కూడా తమపేర్న పట్టాలున్న వేల ఎకరాలున్న దొరల స్థానాల్లో ఊరి
మీద భూమి మీద అజమాయిషీచేసే కొత్త దొరలు దిగారు. వీళ్ళు భూమి ఒక్కటే
కొల్లగొట్టడానికే సాధనంగా ఉండని తలవక భూమి మీద పెట్టుబడులు, వ్యాపారాలు
నేర్చుకున్నారు. వీళ్ళ పుణ్యమా అని చిన్న చిన్న పట్టాదారైతులందరూ తమ భూములమ్ముకొని
ఆ భూముల్లోనే జీతగాళ్ళయ్యారు. మరికొందరు వ్యవసాయకూలీలుగా తమ ఉపాధులు
కోల్పోయిన పని వాళ్ళుగా కన్పిస్తారు. ఇటువంటి ప్రజలకు భూస్వాములతో,
వడ్డీవ్యాపారస్థులతో వ్యతిరేకంగా పోరాటం ఎలాచేయాలోనేర్పింది నగ్జల్ బరీ![13]

ఆ పోరాటం ఉప్పెనలాగా లేచి రైతు కూలిసంఘం జెండా అయి ఎగిరింది. ఎర్ర జెండా పెట్టుకొని భూమిని దున్నుకొని ప్రజాకోర్టును నిర్వహిస్తూ దొరలు తప్పుకు పోయినారు. కొంతమంది దొరల్ని సాంఘికంగా బహిష్కరించారు. ఊరంటే అర్థమేమిటో ఇన్నాళ్ళకి ఊరందరికీ తెలిసొచ్చింది. అందుకే '' ఊరు మనది వాడ మనది దొర ఏందిరా, దొర పెత్తనమేందిరా '' అని ప్రశ్నించ గలిగారు రైతుకూలీ సంఘం నిర్వహించిన పోరాటాల తర్వాత కూడా వెట్టి చేయక తప్పని పీరిగాడు '' నీ బాంచెను దొరా '' అనలేదని దొరకసిపెట్టాడు. బానిసత్వం తెంచుకోవాలన్న స్పృహ ప్రజల్లో కల్గింది. వచ్చిన భూమి పోయింది, తెచ్చిన పోరాటం పోయింది. మనుషులు మారకున్న సమాజంలో కొత్త దోపిడీలు, కొత్త మోసాలు, కొత్త బానిసత్వాలకు ప్రజలు గురిఅవుతూనే ఉన్నారు. భూమిమీద దొరల పెత్తనం అత్యాచారాలతో తప్ప నిలవని స్థితికి వచ్చింది. కనుక తామూ సాయుధంగానే దున్నేవానిదే భూమి చేయగలమని రైతాంగం గ్రహించింది. కరీంనగర్ రైతాంగం ఆ రైతాంగ పోరాట ఆచరణను ఊళ్ళల్లో ఎట్లా నిర్వహిస్తున్నారో, ఇంటిసంగతి గోడలుచెప్పినట్లుగా, అల్లం రాజయ్య 'ఊరు' నవలచెప్తుంది.' ఈ నవల్లో దొర మళ్ళీ ఊర్లోకి ప్రవేశించడంతో ప్రజలంతా అయోమయంలో పడ్డారు. దొర రాజీకొచ్చాడని అనోటా, ఈనోట విని ఎన్నో దౌర్జన్యాలు చేసి ఇప్పుడు రాజీకి వస్తానంటే ఎట్లా కుదురుతుందని అనుకుంటారు. దొరపట్ల ప్రజల్లో విముఖత కన్పిస్తుంది. చేసిన కష్టం, తీసుకున్న దండుగలు, గుంజుకున్న భూములు ఇవన్నీ లెక్కలోకి తీసుకోకపోయినా ఇండ్లు కాలబెట్టించినాడు. అడ్డం వచ్చిన వారిని గుండాగాళ్ళతోని పెడబొబ్బలు పెట్టించి, పోలీసుల సహాయంతో విర్రవీగి ఇప్పుడు రాజీ అంటే కుదరదని స్పష్టంగా తమలో తామే చెప్పుకుంటారు. నవల ప్రారంభంలోనే సంగం ప్రసక్తి వస్తుంది.

దొరకిసహాయం గా లక్ష్మీనర్సయ్య మురారి వాళ్ళకి నచ్చచెప్పే ప్రయత్నం చేసారు. కానీ వారి పాచికలు సాగవు. మన కళ్ళముందే ఎంత దుర్మార్గాలమ్మో. పూటకు గతిలేని లంజకొడుకులకు నవాబుసాబు పిరమ్మంది అని తిట్టుకుంటూ వెళ్ళిపోతారు.

తాటికమ్మల గుడిసెలో సమావేశం జరుగుతుంది. దాంట్లో కొందరు రాజీకి మొగ్గు చూపుతారు. మళ్ళీ అంతలోనే దొర దౌర్జన్యాలు గుర్తుకు వస్తాయి. రాజీకి తొందరగా లొంగుతారని దొరలు భ్రమపడుతున్నారు. ఈ రోజు అందరంకూడి మాట్లాడుతున్నామంటే దీనివెనక ఎంత చరిత్ర జరిగి ఉండాలి, ఎందు దొక్కలోళ్ళు, గోపాల్పల్లోళ్ళు, బావె గాళ్ళు, ఎప్పుడన్న ఒకని హృదయంలోని మాట ఇంకొకనికి చెప్పుకోవటాన్ని నోచుకున్నాడా ఎప్పుడైనా? ఎన్నోకష్టాలకోర్చి సంఘటితిసి తిట్లు, కట్లు పోయినవి కాని భూమి జాగల మాత్రం భూమి ఉంది. ఈ సమస్య ఇప్పుడప్పుడే తెగేదికాదు. అందుకే మనమేం చెయ్యాలను కున్నమో ఆ దొరకి తెలియనియ్యకుండా చెయ్యాలె, అన్న నిర్ణయానికి వస్తారు, ఆ దొరతో రాజీ పడాలనుకుంటూ కొన్నిషరతులు పెట్టాలను కుంటారు. దాంట్లో పోలీసులు ఊళ్ళోంచి వెళ్ళిపోవాలి. ఏ కేసులూ అడ్డంకులు లేకుండా ఎత్తి వేయాలి జంజరు, పరంబోకు భూములు వాళ్ళకి విడిచిపెట్టాలి. వాళ్ళకివ్వాల్సిన పైకం పదివేలు వాపసివ్వాలి అని అడుగుదామని నిర్ణయించుకుంటారు. ఈ షరతులు విన్న నారాయణరావు నింపాదిగా అన్నీ విని తనకు అప్పు ఉన్న వాళ్ళందర్ని ఆ నిమిషంలో తీర్చుమంటాడు, దాంతో అందరూ మూగవాళ్ళైపోతారు. దొర మారేదేమో? పులిచారలు మాసి గడ్డితినదని అర్థంచేసుకున్నారు. విషయం ఎటూ తేలక పోయేసరికి ఓదెలు అనే మోతుబర్రి ఏ సంధి కుదర్చటానికి సిద్ధపడ్డాడు, ఓదెలు అంతకుముందు

రాత్రి దొరతో మంతనాలాడాడు. ఓదెలు చెప్పిన మాటలు అందరికీ నచ్చుతాయి. అంతలోనే వీరయ్య వచ్చి తన బర్రెను దొర తీసుకున్నాడని దాన్ని తిరిగి ఇమ్మని ప్రాధేయపడాడు. ఇది 10 ఏండ్ల కిందట జరిగిన సంఘటన, ఆ రోజు ధైర్యం చేసి వీరిగాడు దొర ఎటువంటివాడో చెప్పాడు. అదంతా విన్న నారాయణరావుకు వచ్చి ఆవేశంవచ్చి తుపాకితో చంపుతానని బెదిరిస్తుంటాడు. మధ్యలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కలగజేసుకొని అతన్ని శాంతింపజేసి వీరిగాని బర్రెతోనే సంధికుదుర్చుకుంటాడు. దొరతో "మీ పునాదులు కదులుతున్నాయి... అరుసూ. చేతులన్నం పెటకుండారా కాలే బంగళా నాపెము కూలగొట్టే గడపారునాళ్ళ" అంటూ దొరకు తన అండదండలు న్నాయని చెప్పి వెళ్ళాడు. ఊర్లో జరిగిన విషయాలు, పెట్టిన షరతులు కొండ్రలు, వడ్ల శంభయ్య కలిసి కొండయ్యకు చెప్పారు. అన్నీ విన్న కొండయ్య ఇదివరకటి కాలమని, ఆ షరతులు తప్పితే మళ్ళ పులులు కదిలియగలరాని చెప్పాడు. అంతలోనే పోలీసులు వస్తారు, శంభయ్య పారిపోతాడుకాని కొండాలు పోలీసులకి పట్టుబడతాడు. ఊర్లో జనానికి విషయం తెలుస్తుంది. నారాయణరావు ముఖంలో వెలుగొస్తుంది. తన సంతోషంలోకి కన్నియవేయకుండా చంద్రయ్య పారిపోయి ఓదెలు దగ్గరికి వచ్చి జనానికి తమ విషయం తెల్సి పోయిందని చెప్పాడు. దాంతో ఓదెలుకు కోపంవస్తుంది. ఒక రోజంతా చంద్రయ్యను ఇంట్లోదాచాడు. పోలీసులు రాగానే భయం లేదని ఇంటికి పంపిస్తాడు. చంద్రయ్యకు భయం. ఓదెలు పైనమ్మకం పోయింది. నిలువునా మునిగానని తెలిసి ఓదెలును తన్ని తన తప్పు సంగం ముందు ఒప్పుకుంటాడు. అందరూ ఒక నిర్ణయానికి వచ్చి చంద్రయ్యను క్షమిస్తారు. కాని సంగంలోంచి వెలేస్తారు. అతని నడవడి

బాగుందని అనిపించినపుడే తిరిగి సంగంలో తీసుకుంటామంటారు.

బెండాలు, కొడుకుతో దొరకున్న బాకీ గురించి చెప్తున్నపుడే కొండయ్య వస్తాడు. ఇద్దరూ దొరల్ని ఎదిరించే పథకాలు వేసుకుంటారు. " కూలీ పెరిగి నంతమాత్రాన, ఒకటి అరా పరంపోగులు మనం దున్నుకున్నంత మాత్రాన మన దరిద్రంపోదు. ఈ దేశంలో ఉన్నభూమంత దున్నేటోనికి సెందాలె. కార్ఖానాలు మాలుకదార్ల సేతులనుంచి కార్మికుల పరంగావాలె. ఒక్క మాటలోచెప్పాలంటె కష్టపడేటోనిది రాజ్యంగావాలె. అందుకోసం మనం ఎంతకష్టమైనా లడాయి జెయ్యాలె... అని చెప్తుకొస్తాడు. మరురోజే అందర్ని సమావేశపెడ్తారు. పాండవుల తీరు భూమికోసం లడాయి చెయ్యాలని చెప్తూ, ఆనాడు ఆ పోరాటాన్ని శ్రీకృష్ణుడు అండగా ఎట్లా వున్నాడో అట్లాగే ఈ రైతులకు పార్టీ అండగా నిలుస్తుందని, ఆ పార్టీలోచేరి అందరూ తుపాకి బట్టి దొరల్ని ఎదిరిస్తామని ప్రతిజ్ఞలు చేసి పార్టీలో చేరారు. కొన్నిదినాలకే ఊర్లోని కొందరు మాయమయ్యారని తెలుస్తుంది. వాళ్ళందరూ పార్టీలోచేరిన వాళ్ళే. దొరలకు భయంపుట్టుకొస్తుంది. ఊర్లో ఉన్న పటారి భూమిని దున్నుకుంటారు సగంవాళ్ళు, ఎడ్లోడు, బెండాలు కొడుకు చంటోడు, పుల్లిగాడు అందరూ తుపాకులు నేరుస్తున్నారని విని సర్పంచ్ భోశరథరెడ్డి వణుకుతున్నాడు.

భూస్వామ్య దొరల పెత్తనం ఆయుధాలతో తప్పనిలువని స్థితికి వచ్చింది. కాబట్టి తామకూడా సాయుధంగానే దున్నేవానిదే భూమి చేయగలమని రైతాంగం గ్రహించింది. భూమి మీద అధికారమంటే రాజ్యంమీద అధికారం అని తెల్సుకుంది. దాన్ని శాస్త్రీయంగా ఆచరించి చూపించింది కరీంనగర్ రైతాంగం పోరాటం. ఆపోరాటం

ఊళ్లో ఎట్లా నిరూపించారో చూపించే ' ఊరు ' నవల। కొండాలు ఇంటికి పరామర్శించటానికి వెళ్తాడు. అతన్ని చూడంగానే అందరూ మొఖాలు మాడ్చుకుంటారు. నారాయణరావు వాళ్లతో ఎప్పుడూ వినని మాటలు అయోమయంలో పడేసేమాటలు చెప్తాడు. దొరవాడినుండి అంత మంచి మాటలు వింటున్న జనం కలో నిజమో తేల్చుకోలేకపోతారు. ఎవరో ఊరిగానివాడు, పల్లెగానివాడొచ్చి తియ్యమాటలు చెప్పి మిమ్మల్ని ముంచేస్తారంటాడు. అన్యాయాన్ని ఎదిరించటానికి మనకు చట్టాలు ఉన్నాయంటాడు. దొర మాటల్ని కొందరు నమ్ముతారు. కొందరు ఎటూ తేల్చుకో లేకపోతారు. శంభయ్య తిరిగి ఒక చిన్న సమావేశం ఏర్పాటు చేసి కొండయ్యను, కొండాలును విడిపించే ప్రయత్నంలో ఉంటారు. నారాయణరావు ఓదెలు సహాయంతో చంద్రయ్యకు భూమి ఆశ చూపించి తనవైపు లాక్కుంటాడు. సంఘంలో ముఖ్యమైన ఇద్దరూ లేక పోవటంతో ప్రజలందరికీ తోచని పరిస్థితి ఏర్పడింది. చివరకు ఒకరోజు దొరను పైకం అడగటానికి నిర్ణయించుకుంటారు. ఆ సంగతి చంద్రయ్య ఓదెలుకు చెప్తాడు. ఓదెలు జనం రాకముందే గడీలోకి వెళ్ళినారు అందిస్తాడు. జనం గడీదగ్గరికొచ్చే సమయానికి ' జ్వరంతో ఉన్నానని ' చెప్పి ఆ రోజు పైకం ఇచ్చేదిలేదని వెళ్తా. శంభయ్యను తన వాళ్లతో కొట్టిస్తాడు. శంభయ్య గాయాలు నయం అయ్యేసరికి కొండాలు జైల్లోంచి వస్తాడు. నారాయణరావు వెనకటి దొరకాదు. అప్పుడు దొర నెత్తురంటిన కత్తి, ఇప్పటిదొర విషంపూసిన కత్తి. శంభయ్యను పరామర్శిస్తూనే అతనికి వచ్చిన పని చేతకాదని వేరొకర్ని పెట్టుకున్నాడు. ఇది అన్యాయమనంగానే పనులు అయిపోయేవరకే అన్నాడు. పాతపనోళ్ళు, దొర ఇయ్యమంటే ఈ ఏడు కూడా సరిగా పండలేదు. ఎట్లనన్న నాకు బాకీ తప్పియండి, అని అడుగుతాడు గంగులు. దొరకు వసూలు ఇవ్వకుండా

గంగులు పొలంనుంచి పంట ఇంటికి తెద్దాం అన్నారు అందరూ! ఇంతలోనే చంద్రయ్య భార్య రాజమ్మకు చంద్రయ్య సంగంకు నమ్మకద్రోహం చేసి, దొరతో చాటుమాటుగా ఉంటున్నాడని తెలుస్తుంది. ఆ విషయమంతా కొండాలుతో చెప్పింది. గంగులు పంట ఆ రాత్రికే కాలిబూడిదయింది. ఆ విషయం వినంగానే జనం రెచ్చిపోయారు. దొర మేకతోలు కప్పుకున్న వ్యవహారం అందరికీ కళ్ళముందే ప్రత్యక్షమైంది. అయితే రాత్రికి మాట్లాడుకున్న విషయం దొరకు ఎవరు చెప్పినారో తెల్చింది. చంద్రయ్య వాళ్ళు మాట్లాడుతుంగనే వెనక్కి జరిగి పరుగులెత్తాడు. అందరూ కొంతదూరం వెంబడించి అతన్నితిడూ, '' రైతుకూలి సంఘానికి జై '' అని నినాదాలిస్తూ, దొర గడీలోకి ప్రవేశించారు. నారాయణరావు పిస్టల్‌తో నర్సింహులు కాల్చాడు. కాల్పులాగవు. జనం వెనక్కి పరిగెత్తారు.

ఈ నవలలో, రాజకీయాలు, కుట్రలు, మోసాలు అడుగడుగునా కన్పించినా ప్రజల జీవితాలలో, పెనవేసుకుపోయిన సాంప్రదాయాలు, అలవాట్లు, అడుగడుగునా దోతక మవుతుంటాయి. పల్లె సౌందర్యాలతో పాటు వాళ్ళు భుజించే ఆహారంకూడా ప్రాధాన్యంగా ఉంటుంది. పంచ భక్ష్య పరమాన్నాలు లేకపోయినా ఉన్నదాంట్లోనే మొక్క జొన్న కంకులను కాల్చి వెన్న పిడగడ, మిరియంలో కలిపి తిని క్షుద్బాధను తీర్చుకుంటారు.

ఈ నవలలో, పండుగ ప్రస్తావన వచ్చినప్పుడు చాలామంది రచయితలు బతుకమ్మ పండుగని పేర్కొన్నారు. తెలంగాణాలో ' బతుకమ్మ ' పండుగ అతిముఖ్యమైనది. దీన్ని అన్ని వర్గాల వారు ఉత్సాహంగా చేసుకుంటారు. దసరా నవరాత్రులలో, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి దశమిదాకా తొమ్మిది రోజులు ఈ పండుగను చేస్తారు.

ఇది స్త్రీల పండుగ. గౌరమ్మను రకరకాల పూలతో అలంకరించి ఆ దేవిని కొలుస్తారు తొమ్మిదవ రోజున బతుకమ్మలన్నింటినీ ఒక చోట పెట్టి చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలుపాడుతూ బతుకమ్మను కొలిచి ఊరి చెరువులో వదిలేస్తారు.

ఈ తెలంగాణా నవలల్లో కొందరి రచనల్లో బతుకమ్మ పండుగ గురించి, ఇతర పండుగల గురించి వర్ణించబడింది. ముఖ్యంగా దాశరథి రంగాచార్యగారు రచించిన పాతనవలలో తెలంగాణా ప్రజలు జరుపుకునే పండుగల్ని చక్కగా అభివర్ణించారు. పోరంకి దక్షిణా మూర్తి రచించిన ' ముత్యాల పందిరి ' నవలలో కూడా బతుకమ్మ పండుగ ప్రస్తావన వుంది ( పే. 112 ).

చిల్లర దేవుళ్ళు నవలలో ఇద్దరు పనివాళ్ళు గంపలనిండా తామరపూలు, ఆలిపూలు, చేమంతిపూలు, తంగేడు, పైడితంగేడు, గునుగు, నువ్వు, రుద్రాక్ష, కట్ల, గుమ్మ, కోరిమిడి, కాకర, బీర, గన్నేరు, పొట్ల, కట్లాయి, గుమ్మడిపూలు ఇలా వివిధ రకాల పూలను తెచ్చి గుమ్మరిస్తారు. వనజమ్మ ఆ పూలను చూసి సారంగపాణితో పూలు ఏ వరుసక్రమంలో పేర్చితే బాగుంటుందని అడుగుతూ 'ఈ ఏడాది దొరోరి బతుకమ్మను చూసి ఊళ్ళోళ్ళందరి కండ్లు మండాలె' అంటుంది సారంగపాణి పూలవరుసను సూచిస్తా. ' మంజరి ' అన్న పేరును బతుకమ్మలో పేర్చమని అక్షరాలు రాసిస్తాడు. పేర్చిన బతుకమ్మలకు పసుపు కుంకుమలతో గౌరమ్మను అర్చించి, పెసర, గోధుమ, బియ్యం, కొబ్బరి, నువ్వులతో చేయబడిన చద్దులు గౌరమ్మకు నైవేద్యం పెడతారు.

బతుకమ్మల్ని ఒక్కొక్క ఇంటినుంచి తీసుకవస్తూ, వెంట బాజా వాళ్ళతో కరణం ఇంటికి, మళ్ళీ తరువాత గడీ ముందర ఆగాయి. అదొక ఆనవాయితీ. ఆ అందరి బతుకమ్మల్ని గడీముందర పెట్టి అక్కడ కొంచెం సేపు పాటలుపాడి గడీలో ఉన్న దొర బతుకమ్మను తీసుకొని ఏటికి వెళ్ళాలి. ఈ నవలలో అదే తంతు జరుగుతుంది.

దసరా పండుగను కూడ వర్ణించారు రచయిత చావడిలో కత్తులు, తుపాకులుపెట్టి వాటికి కంకణాలు కడతారు. వాటికి 'ఆయుధపూజ' చేస్తారు, ఆ ఊరిపెద్ద 'ముత్తాస' మేకను ఒక దాన్నితెచ్చి ఒక గంపలో పడుకోబెట్టి కాళ్ళు చేతులు కట్టేస్తారు. ఆ ఊరిపెద్ద చేతిలో కత్తితో "జై మహాకాళికి జై" అని ఒక వేటుతో దాన్ని నరకడమూ, గాలిలో తుపాకులు పేల్చడం ఒక్కసారి జరుగుతుంది. అదే రోజు సాయంత్రం డప్పుల వాళ్ళు ఊరంతతిరిగి వాయిస్తూ గడీముందరకొస్తారు. పెద్ద ఊరే గ షకో దొర శమీ వృక్షందగ్గరికి గుర్రం ఎక్కి వెళ్తారు. వెంటజనం బాజాలతో, డప్పులతో, కొమ్ములతో అనుసరిస్తుంటారు. దొర వృక్షానికి పూజచేసి కాగితాలలో "శమీ శమీయతే పాపం రామస్య ప్రియదర్శినీ" అని రాసి ఆ కాగితంలో రామున్ని సంవత్సరంలో శుభ లాభాలు రాసి జమ్మి కొమ్మలకు గుచ్చుతారు. తుపాకి మోతలతో "సీమోల్లంఘనం" ముగుస్తుంది. అందరికీ డబ్బు, వస్త్రాలు బహూకరిస్తారు అంతస్తును బట్టి.

రంగాచార్యగారి 'మాయ జలతారు' నవలలో మహాంకాళి జాతరను వర్ణించారు రచయిత. ఇది జంటనగరానికి సంబంధించిన పండగైనా ప్రజలందరూ భక్తితో కొలిచే పండగ. జంట నగరాల ప్రజలకు మహాంకాళి అధిష్ఠాన దేవత.

సికింద్రాబాదులో మహంకాళి పూర్వం రక్త బలినే కోరేది. ఆ రోజు రక్తం ఏరులుగా ప్రవహియేది. ఆర్యసమాజ ప్రభావం వల్ల క్రమంగా రక్తపుటేరుల స్థానంలో కొబ్బరి కాయలు గుట్టలుగా పడ్డాయి. జంటనగరాలకు అదే ప్రధాన పర్వదినం.

ప్రతిఇల్లూ శుభ్రపరచి అలికి ముగ్గులు పెడ్తారు. గడపలను పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. వేపమండలతోరణాలు కడ్తారు. అందరూ మాంసం వండుకొని తింటారు. సాయంత్రం వేళ అందరూ అలంకరించుకొంటారు. బిందెలను తళతళాతోమి వాటికి పసుపు కుంకుమలు పెట్టి అలంకరిస్తారు. వేపాకు మండలు కట్టి ఆ బిందెలో నీళ్ళు నింపుతారు. అలా బిందెమీద బిందె పెట్టి, చెంబుమీద చెంబుపెడ్తారు. అదే బోనం. ఆడవాళ్ళంతా బోనాలు ఎత్తుకొని వెళుతుండగా మొగవాళ్ళు డప్పులు వాయిస్తుంటారు. పోతరాజు కొరడాతో ఊరేగింపు మధ్యలోవుంటాడు, వేపాకు మొలకు కట్టుకొని ఆడుతుంటే శివం వస్తుంది. ఊరేగింపులోనే కర్రసాము సాగిస్తారు. మహంకాళి జాతరలో శక్తి బొమ్మను నెత్తినపెట్టుకొని ఆటలాడే బైండ్లోళ్ళు, బొమ్మరివాండ్లు, బొంగుపేలాలు, బతాసాలు, వెలకలు అమ్ముకునే వాళ్ళు కూడా బాటకు ఇరువైపులా దర్శన మిస్తుంటారు. గుడిదగ్గరకు రాగానే స్త్రీలు బిందెల్లోని నీరు గుడిముందు పోస్తారు. వేపమండలు తీసుకొని కొబ్బరికాయలు కొడ్తారు. తల్లి దర్శనం చేసుకుంటారు. పూజారి ఇచ్చిన కుంకుమ తీసుకొని తిరుగుముఖం పడ్తారు. కల్లు కుండలు, సారాయితో ఆ రోజు ముగుస్తుంది.

ఒక్కొక్కసారి ఈ పండుగనాడు తల్లి రంగం ఎక్కుతుంది. అంటే పచ్చి కుండ నెత్తి బోర్లిస్తాడు కుమ్మరివాడు. ఒకస్త్రీకి పూనకం వస్తుంది. ఆమె జుట్టు విరియపోసుకుంటుంది. పసుపు పచ్చనిరవిక తొడుగుతుంది. ముఖమెండా కుంకుమ

ఉంటుంది. మెడలో గవ్వలదండలూ, బంతిపూలదండలు వేసుకుంటుంది. ఒకే కాలి గజ్జె గల్లు మనేట్లు నడుస్తుంది. జనం అందరూ మొక్కుతుండగా పచ్చికుండపై కుడికాలు పెట్టి నిల్చుంటుంది. అంటే దాన్లో మహంకాళి ఆవేశించిందని! అందుకే కుండ పగలదు. ప్రజలందరూ పూనకంలో వున్న స్త్రీని ఆ సంవత్సరంలో రానున్నవి వినిపించమంటారు. ఆమెకు ఆగ్రహం రానీయకుండా ఐదు గుమ్మడికాయలు, నూరు కొబ్బరికాయలతో తృప్తిగా పిస్తారు. (పే. - 114) 'మోదుగుపూలు' నవలలో పీర్ల పండుగని వర్ణిస్తారు రచయిత. మహ్మదీయులకు ముఖ్యంగా షియాలకు పవిత్రమైన మాసం మొహర్రం నెల. ఈ పీర్ల పండుగకు హిందూ ముస్లింలు కలుస్తారు మత ప్రమేయం వుండదు. హసన్ సోదరులు మొహర్రం నెలలో యాజీద్ దౌర్జన్యానికి బలైనారు. వారి పతాకాలన్నీ అందరూ వలయు కారంగా తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, అగ్ని గుండం చుట్టూ తిరుగుతూ కథచెప్పుకుంటారు. (పే. - 111 - 112) పది దినాలు శోకదినాలుగా ప్రకటిస్తారు. నల్ల బట్టలు వేసుకుంటారు, ప్రతిరోజు ఖురాన్ వింటూ దానధర్మాలు చేస్తుంటారు. చేసిన పాపాలు కడిగేసుకోవాల్సిన రోజులు. పరలోకానికి పుణ్యం సంపాదించుకునే రోజులు. మొహర్రం, ఆరవ రోజు షియాలకు పవిత్రదినం. ఈ రకంగ పదిరోజులుగాడిచిన తరువాత పీర్లను ఏటిదగ్గర వదిలి వస్తారు.

ఈ నవల్లో పీర్ల పండుగను మాదిగ వాడైన పేరయ్యతో పోలుస్తూ రచయిత కథకు నిండు దనాన్ని చేకూర్చారు. పల్లె జీవితంలోని సొగసును, అందాన్ని రచయితలు వర్ణిస్తూ, పేద ప్రజల జీవనాన్ని ఈ నవలల్లో పొందుపర్చారు.

## 2వ అధ్యాయం


1. వటికోట ఆళ్వారుస్వామి - ప్రజలమనిషి - పేజీ -
2. పోరంకిదక్షిణామూర్తి - అభ్యుదయ, జనవరి, 1980 - పేజీ, 11
3. జయధీర్ తిరుమలరావు - తెలంగాణ రైతాంగపోరాటం - ప్రజాసాహిత్యం
4. దాశరథిరంగాచార్య - జనపదం - పేజీ -
5. ప్రజాసాహితి - సాహిత్యోద్యమ మాస పత్రిక జులై, ఆగస్టు, 1987 - పేజీ - 53.
6. ముళ్ళ పొదలు - ముళ్ళబాట - పేజీ - 1
7. ఎల్. లియోన్‌తెవ్ - అర్థశాస్త్రం సంక్షిప్త పాఠం - పేజీ - 28.
8. తెలంగాణ పోరాటం - తెలుగు కథ, నవల
9. వర వరరావు - తెలంగాణ విమోచనోద్యమం - పేజీ - 164
10. ఆర్. రామచంద్రారెడ్డి - తెలంగాణ పోరాట స్మృతులు - పేజీ - 108
11. వర వరరావు - కొలిమంటుకున్నది - పాఠకులుతగ్గిశ్రోతలు పెరిగినా
12. అల్లం రాజయ్య - ఇది చివరిమాటకాదు - పేజీ - 156
13. వర వర రావు - ఊరు (నవల) ముందుమాట
14. వర వరరావు - ఊరు (నవల) ముందుమాట.

# తెలుగు నవలల్లో తెలంగాణ నగర జీవితం - రాజకీయ సంబంధాలు

ఎ) కార్మిక జీవితం - పోరాటాలు.

## :నగర జీవితం - రాజకీయ సంబంధాలు:

ఆనాటి హైదరాబాదు నగర జీవితాన్ని నగరంలో జరిగిన రాజకీయ సంబంధాలను దాదాపుగా అన్ని నవలల్లోను చిత్రించటం జరిగింది. మొదట 'చిల్లరదేవుళ్ళు' నవలని తీసుకుంటే ఈ నవల 1930-40 ప్రాంతానికి సంబంధించిన కథావస్తువుతో మలచబడింది. దీన్లో ఆంధ్రమహాసభలకి ముందున్న నగర పరిస్థితులు వివరించబడ్డాయి. ఇత్తెహాదుల్ ముసల్మీన్ శాఖకు చెందిన అధికారులు తెలుగు వాళ్ళను తురకలుగా చేసిన సందర్భాలతోపాటు సారంగపాణి హైదరాబాద్ నగరంలోకి అడుగు పెట్టగానే అక్కడి వాతావరణాన్ని చూసి ఆశ్చర్యపోతాడు. తెలుగు అక్షరం ముక్క ఎక్కడ వెతికినా దొరకదు. భాషలోనే కాక వేషంలో కూడా మార్పు! అందరూ షేర్వానీలు, రూమీ టోపీలు ధరించే ఉంటారు. తెలుగు దేశానికి తల మానికం లాంటి మహానగరంలో తెలుగువాడుగాని, తెలుగుదనంగాని, తెలుగు అక్షరం కాని కన్పించట్లేదు. '' తెలుగు తల్లిని సగానికి చీల్చి, బొట్టు, తాళి తీసివేసి, ముసుగువేసి, ఉర్దూ మాట్లాడమని హింసిస్తున్నట్లనిపించింది పాణికి '' తెలుగు వాళ్ళు కూడా తెలుగు మాట్లాడక పోవడం ఆశ్చర్యమన్పించి కారణం అడుగుతే 'తురకవేషంలో వుంటేనే కొంత గౌరవం ఇస్తారన్న' సమాధానం విని 'ఎంత దౌర్భాగ్యం' అనుకుంటాడు.

సారంగపాణి హైదరాబాద్లో మాడపాటి హనుమంతరావుని కలుసుకుంటాడు. వీరిద్దరి సంభాషణలో ఆనాటి హైదరాబాద్ పరిస్థితి, తెలుగుభాషకు పట్టిన అధోగతి, పోలీసులదౌర్జన్యాలు, జనాభా, ఆంధ్రమహాసభలు ఉద్భవించటం అవి ఏరకంగా ప్రజా

జాగృతం చేయటానికి పాటుపడుతున్నట్లు తెలుపుతూ చాలా సుదీర్ఘమైన సంభాషణలద్వారా ఆనాటి నగర జీవితాన్ని అందియారు రచయిత, హైదరాబాద్ స్థితిని తెలియజెప్పటానికే, మాడపాటిహనుమంతరావుగారి పాత్రను ప్రవేశ పెట్టారు రచయిత.[1]

ప్రజలమనిషి నవలలో కంఠీరవం పాత్రద్వారా 40 నయి నగరంలో కన్పిస్తున్న ప్రజా జీవనాన్ని, ప్రజల్లోని మార్పును ప్రవేశ పెట్టారు రచయిత "స్టేట్ కాంగ్రెస్ పుట్టుకకు పూర్వం తెలంగాణ వాతావరణాన్ని ఆధారంచేసుకొని దాని ప్రభావం నుండి బయలు దేరిన ఒకరిని కథానాయకుడుగా తీసుకొని రాసిన నవల!"[2] ఈ నవల్లో కంఠీరవం మొదట కాంగ్రెస్ పార్టీపై ఆకర్షింపబడ్డాడు. ఈ నవల్లో మతపరివర్తన సమస్య ఒక ముఖ్యసమస్య. హైదరాబాద్, వరంగల్‌లాంటి పట్టణాల్లో, అంజుమన్ మతపరివర్తన బలవంతంగా జరిగిన అన్నిచోట్ల ఆర్యసమాజ్ ప్రభావం కూడా ప్రబలంగానే కన్పిస్తుంది. 'ప్రజలమనిషి'లో తన ఆధిక్యంకోసము హైదరలీ ఆర్థిక ప్రలోభాలుచూపి మాలమదిగల్ని తురకల్లో చేర్చాడు. 'చిల్లరదేవుళ్ళు' నవలలోకూడా మత మార్పిడి ఉంది. బహద్దూర్ యార్‌జంగ్ ఆ ఊరిప్రజలకు హిందువులు, హరిజనుల్ని వెలివేస్తున్నారని, ఇస్లాంలో అందరూ సమానమే అని చెప్పి మత మార్పిడి ప్రయత్నాలు చేసాడు. హైదరలీ ప్రజల్ని తురకల్లో కలిపితే తిరిగి తన ప్రాబల్యం కోసం వాళ్ళను అన్ని రకాల ఆర్థిక దిగ్బంధాలు కల్పించి, అవస్థలపాలు చేసి, ఆర్యసమాజ్ స్థాపకుడు విజయదేవ్‌ద్వారా హిందువులుగా మారుస్తాడు రామభూపాల్‌రావు..

'గంగు' నవలలోకూడా ఎక్కువగా ప్రజలమధ్య వైరుధ్యాలను సృష్టించడానికి ప్రభుత్వంవాడుకున్న బలమైన హనిముట్టు మతం. హిందూ ముస్లిం ప్రజల్లో ఆయా మత దురభిమానాలను రెచ్చగొట్టి ప్రజలను చీల్చే ప్రయత్నం చేశారు. హైదరాబాద్‌లో కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పడడానికి పూర్వం మఖ్దూంమొహియొద్దీన్, రాజబహదూర్‌గౌడ్, వి.డి.దేశ్‌పాండేల నాయకత్వంలో కామ్రేడ్స్ అసోసియేషన్' పనిచేసుండేది.[3] ఈ సంఘంలో రహీం ఒకడు. ఈ రహీమే స్వయంగా ముస్లిం బీద ప్రజలకు హిందూ బీద ప్రజలతో మతభేధాలు మరచి పనిచేయవలసిందిగా విజ్ఞప్తి చేసాడు. ఆంధ్రమహాసభ అధ్యక్షుడు రమణారెడ్డి అదే చెబుతాడు ఈ అవగాహనతో ఈనవల్లో ఒక చోట,హిందువులకు ముస్లింలకు మధ్యన వచ్చిన తగాదాను నవనీతం పరిష్కరించాడు.

'గంగు' నవలలో దాదాపు నవల అంతా వ్యాపించి జగ్గయ్య, వెంకట్రావు, ఇతర భూస్వాములు ఆంధ్ర మహాసభలోని కాంగ్రెస్ వర్గం ఒక వైపున, ఆంధ్రమహా సభలోని రమణారెడ్డి,నవనీతం, నాగభూషణం, లంబాడీలు, ప్రజలు మరొకవైపున కన్పిస్తారు. ఆంధ్రమహాసభలు, కమ్యూనిస్టు పార్టీల మధ్య ఈ పొత్తులునడుస్తాయి తెలంగాణ ప్రజాజీవిత చైతన్యస్థాయికి, ఉద్యమగతిశీలానికి సమంగా ఈ నవలలోని కథానాయకుని చైతన్యం ఉద్యమనిమగ్నతలో అభివృద్ధి చెందుతూ ఉంటుంది. 'ప్రజలమనిషి' లో సేఠ్ కాంగ్రెస్ సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయిన కంఠీరవం స్థానంలో 'గంగు' నవలలో నవనీతం కమ్యూనిస్టుగా ఆంధ్రమహాసభ నాయకత్వస్థాయికి ఎదిగి గ్రామాల్లో భూమిసమస్య పరిష్కారానికి కృషిచేస్తూ నిజాం ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో రాటు దేలాడు.[4]

ఈ నవలలో ఫ్యూడల్ వర్గాల ప్రయోజనాలు కాపాడడానికి రాజ్యాంగయంత్రం ఎట్లా జోక్యం కల్పించుకుందో మనం చూడొచ్చు. భూ సంబంధాలు, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ జీవితంపై ఏ రకమైన ప్రభావాన్ని వేసాయో దీన్లో చూడొచ్చు. 'నే బాయెను అన్న వారు,' పొలాలు మేల్కొన్న' చైతన్యాన్ని రూపొందియుకొని భావజాలం ద్వారా, భౌతిక వాస్తవికతద్వారా గొప్ప సంచలనాత్మకమైన మార్పును 'గంగు' లో చూసాం.

తెలంగాణ విమోచనోద్యమంపై వచ్చిన నవలల్లో 'మృత్యుంజయులు' తొలి నవల. ఈ నవలపట్టాల్లో కార్మికుల సమస్యలను, కార్మికులపోరాటాన్ని చిత్రించింది. 'మృత్యుంజయులు' నవల తెలంగాణ గత చరిత్రను ఆకళింపు చేసుకొని నడుస్తున్న వర్తమాన పోరాటంలో భాగంగా భవిష్యత్తు ఉద్యమానికి సందేశాన్ని ఇవ్వడానికి తెలుగు వాళ్ళ జీవితాన్ని పోరాటాన్ని సజీవంగా చిత్రించిన నవల.[9]

ఈ నవలలో కూడా ' సంగం ' ప్రస్తావన ఉంది. తెలంగాణాలోని తెలుగు ప్రజలు ఆంధ్రమహాసభనే సంగంగా పిలుచుకున్నారు. కోస్తా జిల్లాల్లో తెలంగాణసహాయక సంఘాలు'' ఏర్పడిన ప్రస్తావన ఈ నవలలో ఉంది. నర్సిరెడ్డిలో కార్మిక వర్గ చైతన్యాన్ని కల్పించిన రాంబాబులాంటి రాయల సీమవాడు. ఈ నవల్లోని ప్రముఖ పాత్రలు, సంఘటనలు వారి సంభాషణలద్వారా తెలుగు ప్రజలు విశాలాంధ్రకు ప్రాతినిధ్యం ఇస్తున్నట్లు రచయిత సూచిసాడు. ముఖ్యంగా నవల చివర్లో దళాలకు శిక్షణ ఇచ్చే సంఘటనలో ఈ విశాలాంధ్ర భావాన్ని చాలా స్పష్టంగా ఎల్లారెడ్డి తన సందేశంలో ధ్వనింపచేసాడు

పట్టణంలో పట్టణ కార్మిక సంఘం నాయకుడు రాంబాబు తాత, మొదట పోలీసు ఉద్యోగం చేసేవాడు. కొడుకు కమ్యూనిస్టు రాజకీయాల్లో పాల్గొంటున్నాడనే నేరంపై ఉద్యోగాన్ని తొలగిస్తే మళ్ళీ హైదరాబాద్‌లో కార్మికుడిగా చేరాడు. కార్మిక సంఘం అధ్యక్షుడుగా పనిచేశాడు. అతడు నిర్వహించిన సమ్మెలు, ఆందోళనలు, పోరాటాలు ఇందులో వాని ప్రభావం గురించి అర్థం చేసుకోవడానికి ఉపయోగపడ్డాయి. ఈ నవల్లో పేర్కొనబడ్డ ఒక ప్రత్యేకమైన సమ్మె కూడా హిందూ ముస్లిం సామరస్యానికి సంబంధించిందే. శ్రీరామనవమికి సెలవు కావాలని హిందూ కార్మికులు కోరారు. ప్రభుత్వం ఇవ్వలేదు. కార్మిక సంఘం సమ్మె పిలుపునిచ్చింది. ముస్లిం కార్మికులు కూడా అందులో పాల్గొన్నారు. పరస్పర మత విశ్వాసాలను గౌరవించుకోవడానికి నిదర్శనం ఇది.

ఈ నవలలో ముఖ్యంగా కన్పించే విషయం ఏమిటంటే, నిజాం వ్యతిరేక పోరాటం ఫ్యూడల్ నిరంకుశత్వానికి వ్యతిరేక పోరాటమేగాని పరమత వ్యతిరేక పోరాటం కాదు. తెలంగాణలో చాలా మంది ముస్లింలు వ్యవసాయకూలీలుగా, వృత్తిపనులు చేసుకునే వారుగా జీవించారు. ఆకలి బాధ, అవమానం గాయం పేదముస్లింకైనా, హిందువుకైనా ఒకటే. పాలక వర్గాలు పని గట్టుకొని రెచ్చగొట్టేదాక. అందుకు కారకు ప్రత్యేకించి. రజాకార్లవంటి సమ్మందరోడ్ సంస్థలను ప్రోత్సహించే దాక, హిందూ ముస్లింలు చాలా సామరస్యంతో జీవించారు. రాజు ముస్లిం కనుక ముస్లింలంతా ప్రభువులనే భావాన్ని పనిగట్టుకొని పాలకవర్గాలు ప్రచారం చేసినంత మాత్రాన ముస్లింల ఆర్థిక పరిస్థితి మెరుగు కాలేదు. దేశ్‌ముఖ్ కామదృష్టి ఫాతిమాబీ మీద పడినప్పుడుగాని దోపిడీ వర్గస్వభావానికి, దోపిడీ

కామక్రోధాలకు, మతం సరిహద్దు కాదనే విషయం స్పష్టమవుతుంది. ఫాతిమాబీని తప్పించింది ఎల్లారెడ్డి, హిందువైన రాములమ్మను హిందువైన పటేలు సిగపట్టి ఈడ్చే కాపాడింది ముస్లిం సుభాన్. దీని వల్ల పేదవాళ్ళ మానాలకూ, ప్రాణాలకూ మతం ప్రతి బంధకం కాదన్నది ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిన అంశం.

ఇటువంటి వాతావరణంలో రచయిత ఒక రైతును సృష్టించాడు. ఆ రైతే నర్సిరెడ్డి. మొదట రిక్షాతొక్కి బతికేవాడు, తర్వాత తాత ఇలస్సి మంచి నాయకుడిగా మలుస్తాడు. కార్మికుడిగా చేరి, కార్మిక సంఘాల్లో చురుగ్గా పని చేసాడు.[4] సమ్మెలో పాల్గొన్నాడు. అతడు కార్మిక వర్గ చైతన్యం పొందిన నాయకుడే కాకుండా పల్లెదిక్కు చూచి పల్లెల్లో రగుల్తున్న విప్లవాగ్నిని సరియైన పద్ధతిలో నడిపించడానికి తనగ్రామానికి తిరిగి వచ్చిన వాడు. సుభాన్ పై జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా ప్రజలను ఎదురుతిరగడానికి పురికొల్పి తానుకూడా ఆ ప్రతిఘటనలోనే ప్రాణాలర్పించాడు. కార్మికోద్యమంలో పాల్గొనడంద్వారా ఒకటికి ఒకటి కలిసి రెండై ఆ రెండు మరొక్కటై ఒక సంఘటిత శక్తి ఏర్పడుతుందని ఆ శక్తి ఒక వ్యవస్థలో, నిర్మాణంలో పనిచేసినపుడు ఒక క్రమంలో సాగుతుందని అర్థంచేసుకున్నాడు. నర్సిరెడ్డి పాత్రద్వారా రచయిత కార్మిక కర్షక ఐక్యత రైతాంగపోరాటానికి ఎటువంటి అవసరమో చెప్పదల్చుకున్నాడు.

'ఓనమాలు' నవలలోకూడా, ఆర్యసమాజం ప్రస్తావన కొద్దిగా కనిపిస్తుంది. మొదట వెంకటయ్య సత్తెమ్మతో వివాహం గురించి మాట్లాడుతూ వితంతు వివాహాలు తప్పు కావని ఈ రోజుల్లో వాటికి ప్రోత్సాహం లభిస్తుందని చెప్పాడు. ఇటువంటిపరిస్థితును

పేయించటంలో ఆర్యసమాజంవారు శ్రద్ధతీసుకుంటున్నారని, తాను సంగంతో సంబంధం పెట్టుకోగానే తెల్సింది. ఈ సందర్భంలో తప్ప మరెక్కడా ఆర్యసమాజ్ ప్రస్తావన కన్పించదు. తెలంగాణ గ్రామాల్లోని రైతాంగానికి, ఆర్యసమాజ్ అర్థంకాని విషయమని రచయిత చెప్పదల్చుకున్నాడు. ఈ నవల్లో ఇత్తెహాదుల్ ముసల్మీన్ ప్రస్తావన చాలా సార్లు వస్తుంది. ఖాదర్ కు ఈ సంస్థతో సంబంధముంటుంది. ఒక హత్య చేసి అది తన మీదకి రాకుండా చూసుకోవడానికి ఆ సంస్థ నాయకుడు రసూల్ పంచన చేరాడు.

హైదరాబాద్ సంస్థానంలో ముస్లింలు, హిందువులు సామరస్యంతో ఉంటారని రచయిత తెలియచేసాడు. పట్నాల్లో డబ్బుగల వారు, రౌడీలుమాత్రమే తాము ప్రభువులమనే భావంతో ఉంటారు కాని గ్రామాల్లో ముస్లింలు రైతులతో, పేదవారితో కలిసిమెలిసి జీవిస్తారు. వీళ్ళు చాలా అన్యోన్యంగా కలిసి ఉంటారనే విషయం చెప్పడానికే శిలార్, ముంతాజ్ పాత్రల్ని రచయితా చిత్రించాడు.

రజాకార్లను '' ఆజాద్ హైదరాబాద్ '' రక్షణ కొరకు ఒకవైపు సాయుధం చేస్తూనే హైదరాబాద్ సంస్థానానికి ఉన్న ' ప్రత్యేక సంస్కృతిని ప్రచారంచేయడానికి కూడా నిజాం చాలా డబ్బు ఖర్చు పెట్టాడు. ఈ విషయాన్ని గోపాల్‌రావు, రంగయ్యలు హైదరాబాద్‌కు బస్సులో వచ్చే సందర్భంలోను, హైదరాబాద్‌లో ఒక ముషాయిరాలో పాల్గొన్న సందర్భంలోను రచయిత ప్రస్తావించాడు. ఈ నవల్లో కూడా మతమార్పిడి కన్పిస్తుంది. మతం మార్చుకున్న వాళ్ళమీద పెద్దకులాల వాళ్ళు ఆర్థిక ఆంక్షలు ఉపయోగించి

లొంగదీసుకునే ప్రయత్నాలు చేశారు. మతానికి విరుగుడుగా మతాన్నే వాడాలని ఆర్య సమాజంద్వారా '' శుద్ధి '' కార్యక్రమాలు చేపట్టారు.

దొర మిలిటరీపోలీసుల్ని తెస్తాడనుకుంటే లారీనిండా రజాకార్లు వస్తారు. కర్రలు, బాంబియాలు, బర్శెలు, పట్టుకొని దిగారు, బుడస్ చేతిలో ముసలివాడు వస్తాడు. నిజాం రాజు బాహాటంగా రజాకార్ల సైన్యాన్ని ఎలా పెంచి పోషించాడో, రజాకార్లు పట్టపగలే సాయుధులై విచ్చలవిడిగా తిరిగి అరాచకం, స్వేచ్ఛ ఎలా ఇచ్చాడో ఈ సంఘటన వల్ల తెలుస్తుంది. ఇక్కడ ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌లు తెలంగాణ వ్యాప్తంగా జరుపుతున్న దురంతాలను రచయిత ప్రస్తావించాడు. రజాకార్లు చేస్తున్న దురంతాలను నిజామే ప్రోత్సహిస్తున్నాడు కనుక ఈ విషయంలో పోలీసులనుంచి, ప్రభుత్వంనుంచి న్యాయం ఆశించి ప్రయోజనంలేదని, ప్రతి పేటలోను వాలంటీర్ దళాలను కూర్చుకొని దౌర్జన్యంచేస్తున్న వాళ్లను ఆదుపులో పెట్టాలని ' సంగం' నాయకత్వంలో జనంగ్రహించారు.

'' ఆజాద్ హైదరాబాద్ '' నినాదంలోని కుట్రను భగ్నంచేసి '' నిజాం భారత యూనియన్‌లో - చేరాలి '' అనే ఆకాంక్ష వెనుక ప్రజలను సమీకరించి ఉద్యమించాలనికూడా ' సంగం' ప్రజలకు రాజకీయచైతన్యాన్ని రాజకీయ కార్యక్రమాన్ని కూడా ఇచ్చింది. నిజాం విషయంలో ఉన్న వైఖరిలో అతివాద కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు తేడాలేదు.

స్టేట్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాలకు కూడా నిజాం ప్రభుత్వంలో ఉద్యోగులల్లో పలుకుబడి ఉంది. ఈ విషయం ఈ నవలలో రంగయ్యకు మామ గోపాల్‌రావు నిజాం ప్రభుత్వంలో ప్రచార శాఖలో పబ్లిసిటీ ఆఫీసర్ ఉద్యోగమిప్పించాలని ప్రయత్నించిన సందర్భంలో ప్రస్తావనకు వస్తుంది. ఈ నవల్లో స్టేట్ కాంగ్రెస్‌లోని అతివాద, మిత వాద రాజకీయాలను ఆ ధోరణులకు ప్రాతినిధ్యం వహించే సంగారెడ్డి, గోపాల్‌రావు వంటి పాత్రల ద్వారా ప్రవేశ పెట్టి, రానున్న రాజకీయ స్వభావం ఎలా ఉంటుందో రచయిత విశ్లేషణాత్మకంగా సూచించాడు. ఈ నవలల్లోని ప్రజా ఉద్యమం పై ప్రపంచయుద్ధ ప్రభావం జాతీయోద్యమ ప్రభావం ఉంది. ఆంధ్రమహాసభ సంఘ సంస్కరణ స్వభావాన్నుంచి మొదలుకొని, ప్రజా సమీకరణ, ఆర్థిక, రాజకీయస్థాయి పోరాటాలవరకు దాని చలన రూపాన్ని ఈ నవలలు ప్రతి ఫలించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే '' బానిసలుగా బతుకుతున్న ప్రజలు తమ బతుకులకు తామే నిర్దేశకులు నిర్మాతలు కాదల్చుకున్న దశవరకు,. అందుకొరకు వాళ్ళు సాగించిన విప్లవ పోరాటస్థాయి వరకు ప్రతిఫలించిన నవలలివి ''![6]

గ్రామాల్లో, పెత్తందార్ల సాంఘిక దురాచారాలకు, ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడారు. ఈ పెత్తందార్ల ప్రతినిధిగా ఉన్న నిజాం నిరంకుశ ప్రభుత్వానికి, అతని పోలీసులకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రజల విజయం నిశ్చయంగాకన్పించే దశలో ఆంధ్రమహాసభలో చేరి కొత్త ముసుగుల్లో తమ వర్గ ప్రయోజనాలు కాపాడు కోవాలని చూసిన పెత్తందార్ల రంగు బయట పెట్టడానికి కూడా పోరాడారు.

స్టేట్ కాంగ్రెస్ ఏర్పాటుకు ముందు తెలంగాణాలో గ్రంథాలయోద్యమం, ఆంధ్ర మహాసభ కల్పించిన సంఘీభావం, ఆర్యసమాజ్, ఇతెహాదుల్ ముస్లిమీన్ మత పరివర్తన విషయంలో పోటీపడి తప్పుదోవలు పట్టినప్పటి గ్రామ జీవిత విశేషాలు, వీటన్నిటి వెనుకదాగి తల నిక్కిస్తున్న భూమి సమస్య ఆళ్వారుస్వామి తొలినవల 'ప్రజల మనిషి' లో అద్దంలో లాగా కన్పిస్తాయి.[7] రామ్‌భూపాల్‌రావు వంటి గ్రామ సింహమేలా ఆంధ్రమహాసభనూ, ఆర్య సమాజ్‌ను మాత్రమేగాక, అంజుమన్ ఇతెహాదుల్ ముస్లిమీన్‌ను సైతం స్వప్రయోజనాలకు తెలివిగా వాడుకుంటూ ఎలా వచ్చాడో, ఎత్తులు పారనప్పుడు తన పెత్తనం నిలుపుకోవాలని ఎలా బల ప్రయోగానికి పూనుకున్నాడో వర్ణించింది. ఈ నవల, అలాగే ఆంధ్రుల మహాసభద్వారా కమ్యూనిస్టు ఉద్యమం నగరంలోనే కాక గ్రామ జీవితంలోనూ చొరబడి భూస్వామ్య కుటుంబాలకు చెందిన విద్యావంతులైన యువతీయువకులను ఎలా ఆకర్షిస్తూ వచ్చిందో వట్టికోట వారి రెండవ నవల ' గంగు ' చెప్తుంది. సాయుధ పోరాటానికి ప్రజా ఉద్యమం సన్నిద్ధమౌతూ ఉండిన దశ మహీధర రామ్మోహనరావుగారి ' ఓనమాలు ' లో కన్పిస్తుంది. అప్పటికింకా గ్రామ రక్షణ దళాలే. సాయుధ పోరాటం పిలుపు వచ్చాక ఆయుధ సేకరణ శిక్షణ, మిలిటరీ దళాల నిర్మాణం వగైరా కొత్త అంశాలన్నీ '' మృత్యువునీడల్లో '' 'ఉన్నాయి.' యుగసంధి '' నవలకూడా హైదరాబాద్‌లో జరిగిన రజాకార్ల దుర్మార్గాన్ని, నిజాం రాజ్యంలోని పరిస్థితుల్ని వివరించింది. హైదరాబాద్ సంస్థానంలోని యూనియన్ పోలీసు మిలటరీ ప్రవేశించటంతో పారిపోయిన జాగీర్దార్లు, తదితరులు కాంగ్రెసుజెండా నీడకింద తమస్థానాల్లోకి వచ్చి తమ అధికారాన్ని తిరిగి ఎలా సంపాదియ

కున్నారో రంగాచార్యులుగారి 'జనపదం' నవల చెప్తుంది. ఈ నవల నగరంలో మతసమస్యల్ని సాకుగా తీసుకొని నాయకుల రాజకీయపుటెత్తుల్ని చూపిస్తుంది. 'తిరుపతయ్య బతుకు' నవల నగరంలో బడుగువర్గాల బతుకును, ఆ బతుక్కి, రాజకీయ పరమైన ఆశల్ని ఏ రకంగా విధియారో చెప్తుంది. రంగాచార్యులుగారి 'మాయజలతారు' నవల నగరంలో జరుగుతున్న మోసాలు, కుట్రలు కళ్ళకు కట్టినట్టు చూపిస్తూ, కార్మికుల జీవితాల్లో, పెట్టుబడి దారులు ఏ రకంగా ఆడుకుంటున్నారో, పొట్టకూటికి వచ్చిన వేళ్ళను అక్రమాల్లో, తమ చాకచక్యంతో ఇరికించి, వాళ్ళ జీవితాల్ని పావులుగా చేసి ఆడుకోవటం చూస్తాం. కంటాక్టుల్లో, జరుగుతున్న మోసాలు కూడా ఈ నవల్లో చోటు చేసుకున్నాయి.

ఆ నాటి నగర జీవితాన్ని చూపియిన నవలల్లో నవీన్‌గారి 'ముళ్ళపొదలు' (1969 - 79) ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని చిత్రించిన నవల. నగరంలో యువకుల సమస్యలు, సమ్మెలు, నిరుద్యోగ సమస్య నుంచి ఉత్పన్నమయినా నిరాశా, నిస్పృహలు ఈ నవల్లో చోటు చేసుకుంటాయి. // ఇటువంటి నగరజీవితాన్ని గడుపుతున్న ప్రజల్లో, ముఖ్యంగా కార్మికుల్లో, చైతన్యం కల్గింది. ఈ నగరాలలో కార్మికులు పల్లెలనుండి వచ్చినా, పెడితే తిని కొడితే ఊర్కొనే వారుకాదు. వీళ్ళలో తిరుగుబాటు తత్వం వచ్చింది. కార్మిక పోరాటానికి ఆయత్తమైనారు. వారి జీవితాన్ని, పోరాటాన్ని గురించి ముందు అధ్యాయంలో వివరిస్తాను. భాస్కర భట్ల కృష్ణారావు రచించిన 'యుగసంధి' నవలలో హైదరాబాద్ సంస్థానంలోని నగరజీవితాన్ని మన కళ్ళముందు ఉంచుతారు. సంస్థానంలో అప్పటి రాజభాష ఉర్దూ. రాజభాషను నేర్చుకున్న వాళ్ళ ప్రభుత్వ ఉద్యోగాల్లోచేరి సంస్థానంలో

మంచి పలుకుబడి సంపాదించేవారు. రమణ తండ్రి నారాయణరావుకూడ ఉర్దూ, ఫార్సీ భాషలు నేర్చుకొని డిప్యూటీ తహసీల్దారుగా పని చేస్తుంటాడు. నిజాంప్రభుత్వం నిజాం కళాశాలనుని స్థాపించి ఇంగ్లీషులో ఉన్నత విద్యను ప్రారంభించింది. అప్పటి విద్యావిధానంలో ఫోర్త్‌స్టాండర్డ్ తరవాత ఒక పబ్లిక్ ఎగ్జామినేషన్ ఉండేది. దాన్ని స్పెషల్ అనేవాళ్ళు. స్పెషల్ పాస్ అయినవాళ్ళు గొప్ప నిధి దొరికినట్లు భావించేవాళ్ళు. థర్డ్‌ఫారమ్ పరీక్షని మిడిల్ అనేవారు. మిడిల్ పాసయినవారికి పట్టపగ్గాలు ఉండేవికావు. మెట్రికులేషన్ కర్మకాలి ఎవరైన పాసయితే అతన్ని మించిన విద్వాంసుడు చుట్టుపక్కల తుపాకివేసినా కనిపించేవాడుకాడు.

ఏడోనిజాం హయాంలో ఉస్మానియావిశ్వవిద్యాలయంస్థాపించారు. ఇంగ్లీషు బోధనాభాషగా ఉంటే విద్యార్థులు విషయాలను గ్రహించడం కష్టమవుతుందని అందువల్ల ప్రాంతీయ భాషల్లో విశ్వవిద్యాలయాల్ని స్థాపించాలని బ్రిటిష్ ఇండియాలోఒక ఉద్యమం బయలుదేరింది. దానికితోడు ఉర్దూ, హిందుస్తానీ జాతీయభాషగా ఆమోదించాలని గాంధీజీ గొప్ప ఆందోళనని లేవదీసాడు. అదినాకుగా తీసుకొని నిజాం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూబోధనాభాషగా ప్రవేశపెట్టాడు. సంస్థానంలో నూటికి తొంభైమంది తెలుగు, మహారాష్ట్ర, కన్నడులు, ఉండటంవల్ల, ఉర్దూ, బోధనాభాషగా ప్రవేశపెట్టడంవల్ల ఈ మూడు ప్రాంతీయ భాషలు చాలాదెబ్బతిన్నాయి. చివరికి విద్యార్థినులు కూడ ఉర్దూ బోధనా భాషగావిద్యను అభ్యసించే వారు. ఈ నవల్లో రమణకూడ ఇలాగే ఉర్దూ భాషను అభ్యసిస్తుంది.

భాస్కరభట్ల కృష్ణారావుగారు సంస్థానవిశేషాలేకాకుండా బ్రిటిష్ ఇండియా ఉద్యమాన్ని కూడ చర్చిస్తారు. గాంధీజీ నాయకత్వం క్రింద ప్రజలు ఉత్సాహంతో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొంటున్నారని, విదేశీ వస్తువులని బహిష్కరిస్తున్నారని, ఖద్దరు వస్త్రాలు మాత్రమే ధరిస్తున్నారని పేర్కొన్నారు న్యాయవాదులు తమ వృత్తిని వదిలి దేశస్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటున్నారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్ని బహిష్కరిస్తున్నారు. బ్రిటిష్ ఇండియాలో స్వాతంత్ర్యం కోసం ఇంత గొప్ప ఉద్యమాన్ని జరుపుతుంటే హైదరాబాద్ సంస్థానంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. స్వాతంత్ర్యోద్యమం, వ్యక్తి సత్యాగ్రహం. దేశం నలుమూలల దావానంలా వ్యాపిస్తుంటే హైదరాబాద్ సంస్థానంలో ఈ స్వాతంత్ర్యసమరం నిరాక్షిణ్యంగా అణిచివేయబడింది.

రచయిత బహద్దూర్ యార్జంగ్ స్థాపించిన ' ఇత్తెహాదుల్‌ముసల్మీన్ ' అనే సంస్థను కూడ పరిచయంచేసాడు. ఈ సంస్థ ముస్లింలలో మతావేశాన్ని, మత విద్వేషాన్ని పురికొల్పుతుంది. ఈ నాయకులు హిందూ ముస్లింలు రెండు విభిన్న జాతులని చెప్తూ ఇవి ఒక చోట మనలేవని దేశాన్ని విభజించి ముస్లింలకోసం ప్రత్యేకంగా పాకిస్తాన్ ఏర్పరుస్తేతప్ప ముస్లింలు దేశంలో సురక్షితంగా ఉండలేరని ఉద్బోధిస్తారు. ఈ సంస్థకి ఎటువంటి నిర్బంధాలు ఉండేవికావు. అదే ఆంధ్రమహాసభలు జరుపుకోవడానికి మాత్రం ప్రభుత్వ అనుమతిని పొందాలి. ఆ సభల్లో రాజకీయాలు మాట్లాడకూడదు.

కృష్ణారావుగారు ఈ విషయాన్ని వివరిస్తూ ఆంధ్రమహాసభకు సంబంధించిన సంఘటనలను, 'గస్తీనిషాన్ 53' గురించి, ఆర్య సమాజం గురించి చెప్పారు. రఘుపాత్రద్వారా ఆంధ్రమహాసభ వివరాలను చెప్పుకొచ్చారు. ఇతనికి సత్యాగ్రహం చేయాలనే ఉంటుందిగాని ఆంధ్రమహాసభలో చేరడం ఉత్సాహవంతంగా కనిపించదు. ఆంధ్రమహాసభకు, స్టేట్‌కాంగ్రెస్ సత్యాగ్రహానికి ఎటువంటి సంబంధం లేదని తెలుసుకుంటాడు. కొన్ని కరపత్రాల్ని, నివేదికల్ని చదువుతాడు. దాంట్లో వెట్టిచాకిరి అనే కరపత్రాన్ని చదివిన తరువాత ఆ దురాచారానికి వ్యతిరేకంగా మహాసభ ఆందోళనను జరుపడం ఎంతో సమంజసంగా తోస్తుంది. రఘుకు వర్తక స్వాతంత్ర్యం అనే కరపత్రంలో వర్తకులు ఎంతో నష్టపోవటం చూసి, సభ గొప్ప ఆందోళన జరిపి వర్తకులకు మేలు చేకూర్చిందన్న వార్త చాలా ఆనందాన్ని ఇస్తుంది. ఈ రకంగానే మగ్గం పన్ను మొదలైన కరపత్రాల్ని చదివి సంస్థానంలో ఉన్న పరిస్థితుల్ని తెలుసుకుంటాడు.

రచయిత ఆంధ్రమహాసభలని పేర్కొంటు వాటివల్ల, ప్రజలు మాతృభాష పట్ల భక్తిభావాన్ని ఎలా పెంపొందించుకున్నారో చెప్పారు. మహాసభలద్వారా మేము ఆంధ్రులం, మా భాష తెలుగు అన్న విషయం ప్రజలు తెలుసుకోగల్గారు. సాంస్కృతికంగా విజయాన్ని సాధించాయి ఈ మహాసభలు, రాజకీయంగా సాధించిన మహత్కార్యమేది లేక పోవచ్చుకాని పెడదారులు పట్టిన జాతిని సక్రమ మార్గంలోకి తెచ్చింది. సాధించింది చాలా తక్కువ. సాధించవలసింది ఇంకా ఎంతో ఉంది. జాతి పురోగమనానికి ఒక దారి ఏర్పడింది. ఇక జాతి తనగమ్య స్థానానికి చేరుకోకతప్పదు.

రఘు విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు వందేమాతరం ఉద్యమం ప్రారంభమవుతుంది. అప్పటివరకు నిజాం ఒక ఉర్దూ ప్రార్థనాగీతాన్ని పాడమని ఆదేశించాడు. దానికి వ్యతిరేకంగా విద్యార్థులు వందేమాతరంగీతాన్ని ఆలపించారు. అది ఒక్క హైదరాబాద్‌లోనే కాకుండా జిల్లా, జిల్లాలకువ్యాపించింది. విద్యార్థులు శాశ్వతంగా చదువులుమానడానికి నిర్ణయించుకుంటారు. దానివల్ల ఒక సంవత్సరం నష్టమవుతుందని, కొందరు నాగపూర్ యూనివర్శిటీకి వెళ్ళి, మరికొందరు ఇతర యూనివర్శిటీస్‌కి వెళ్ళారు. హాస్టల్లో, జాతీయగీతాన్ని పాడితే హాస్టల్‌నుంచి విద్యార్థుల్ని తీసివేస్తామని నోటీస్ ఇవ్వబడుతుంది. విద్యార్థుల స్వాతంత్ర్యాన్ని అరికడితే అది దౌర్జన్యం అని పించుకుంటుందని, తాముదానికి తలొగ్గేది లేదని రఘు తన ఉపన్యాసంలో చెప్పాడు. అధ్యక్షుడుగా ఉన్న రఘుని తదితర సంఘ సభ్యుల్ని అరెస్టుచెయ్యమని ప్రభుత్వంనుండి ఉత్తర్వులు వచ్చాయి. కాని వేరెవ్వ ఎటువంటి చర్యలు తీసుకొన బడవు. వేరొక సంవత్సరం వృధాచేసుకొని తిరిగి. ఎం.ఏ.లో చేరడానికి నిర్ణయించుకుంటాడు. ఉవ్వెత్తున ప్రారంభమైన వందేమాతరం ఉద్యమం చివరికి చప్పగా చల్లారిపోయింది.

రచయిత ఆనాటి స్వాతంత్ర్యపోరాటాన్ని పూర్తిగా నముందుంచారు. ఒక్క తెలంగాణాపరిస్థితులే కాకుండా యావద్భారతంలో జరుగుతున్న ఆందోళన్ని వివరిస్తూ ఆ ఉద్యమాన్ని చూసి తెలంగాణా ప్రజలు ఉత్తేజితులైన సన్నివేశాల్ని మనముందుంచారు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని గురించి చాలావిపులంగా వ్రాశారు. రెండో ప్రపంచయుద్ధాన్ని తెలుపుతూ స్వాతంత్ర్యానికై తెచ్చిన ఒత్తిడి వల్ల 15 ఆగస్టు 1947న భారతదేశంమయి

పాకిస్తాన్ విడివడి ప్రత్యేకదేశంగా ఏర్పడింది. అదేరోజు ఆ రెండు దేశాలకు స్వాతంత్ర్యం సిద్ధించింది. యావద్భారతం అంతా ఇంతటి మహోత్తర సంఘటనలతో ఉడికెత్తిపోతుంటే హైదరాబాద్ సంస్థానంకు మాత్రం చీమకుట్టినట్టయినాలేదు. ఆ సమయంలో ఖాసీం రజ్వీ ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థకు అధ్యక్షుడైనాడు. ఇతడు హిట్లర్ ముసోలినీలను గుర్తుకు తెచ్చేంతగా ప్రజల్ని హింసించాడు. ఇతడు రజాకార్ల పేరిట చేయించిన ఘోరాల్ని రక్తాక్షరాలతో రాయవచ్చు.

రజాకార్లంటే సాయుధ సేవకులు! ప్రజలను లూటీచేయడం, దోపిడి చేయడం, గృహాలకు నిప్పంటించడం, మత విద్వేషాన్ని పురికొల్పుతూ ముస్లింల ఆధిక్యతను వేనోళ్ల చాటడం, మొదలైన పనులు ఈ సాయుధ సేవకులు కడు సమర్థవంతంగా నిర్వహించారు. ఎందరో అమాయకుల్ని ఈ రజాకార్లు చిత్రవధచేసారు. ఎంతో మంది స్త్రీలమానాన్ని దోచుకున్నారు. ఈ రజాకార్ల దురాగతాలను నిజాంకు తెలిసి పెడచెవిన పెట్టాడు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందరూ జరుపుతుండగా హైదరాబాదులో మాత్రం పోలీస్ ఆ పతాకాన్ని ఎగురవేయవద్దని ఆజ్ఞలు జారీచేసారు. ఎగుర వేసినవారిని అరెస్టు చేసారు. జాతీయపతాకాన్ని ఎగురవేయాలనుకుంటే దాంతోపాటు అసఫ్జాహి జెండానుకూడ ఎగురవేయాలని ఉత్తర్వులిచ్చారు. ఆ జెండాను ఎగురవేయడం ఇష్టంలేక ప్రజలు జాతీయపతాకాన్ని కూడా ఎగురవేయడం మానుకున్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి మిగతా అన్ని స్వదేశ సంస్థానాలు భారత భూమిలో కలిసిపోయిన మూడు సంస్థానాలు మటుకు ప్రతిఘటించి స్వయంపాలన కావాలని సవాలు చేశాయి. కాశ్మీర్, జునాగడులు

తెలిపోయిన హైదరాబాద్ నవాబ్‌ముఠకు ఖాసిం రజ్వీని నమ్ముకొని, ఢిల్లీలోని ఎర్రకోటపై నవాబుల జెండా ఎగురవేస్తానని ప్రగల్భాలుపలికి, చివరికి ఖాసింరజ్వీ యే తాను హైదరాబాద్ సుల్తాన్‌నని ప్రకటించేటప్పటికి గజ, గజలాడి సంధిధోరణికి దిగాడు. చివరికి భారత సైన్యం ఆక్రమించుకోవడం అవన్నీ వేరే విషయాలు.

ఈ నవలో, ఖాసిం రజ్వీ దురాగత చర్యల్ని, ఘాతుకాల్ని మాత్రమే వర్ణించటం జరిగింది. అతని దురాగత చర్యలలో, సాంప్రదాయకుటుంబంలో నుంచి వచ్చిన, పల్లెనుంచి పట్నానికి వచ్చిన ఇద్దరు స్త్రీల జీవితం నగరంలో ఏ రకంగా జీవించారు వాళ్ళ పరిస్థితుల్ని నగరజీవితం ఎట్లా వాడుకుందో చూపించారు రచయిత.

పల్లెల్లో, దొరల దౌర్జన్యాలకు బలైపోతున్నా కూడా నోరు మెదపకుండా వాళ్ళకు ఊడిగం చేస్తూ 'నీ గులాపోణ్ని దొరా' అంటూ బానిస బ్రతుకును గడిపారు ఆనాటి ప్రజలు ఎంతో కొంత నేల చెక్కను ఆధారం చేసుకొని తమ క్షుద్బాధను తీర్చుకుంటున్న సమయంలో కూడా పన్నులనే, వడ్డీలనే, తాకట్టుకింద భూములనే ఆ ఉన్న నేల ముక్కను కూడా దౌర్జన్యాలతో మోసాలతో చెల్లనదీవుళ్ళ'నే గ్రామాధికారులు గుంజుకున్నప్పుడు ఆ ఊర్లో, కూడు గుడ్డ కరువై, ఆశ్రయమిచ్చేవారు లేక తమ దగ్గరున్న రెక్కల్నే, ఆధారంగా చేసుకొని 'మాయ జలతారు' అనే నగర జీవితంలోకి ప్రవేశిస్తారు.

తమ ఊళ్ళోనే దొరలు, దౌర్జన్యాలు ఉంటాయనుకొనే అమాయక ప్రజలు పట్నాల్లో, జరుగుతున్న మోసాలను, మాయలను దౌర్జన్యాలను చేస్తున్న చీడపురుగులను చూసి, ప్రపంచంలో ఎక్కడైనా పెట్టుబడి వర్గాలు పీడిత ప్రజలని దోచుకుంటున్నారనే

విషయాన్ని తమ జీవితానుభవాల ద్వారా, తెలుసుకుంటారు. పల్లెల్లోని ప్రజలు తమకు అన్యాయం జరిగితే ' మా ఖర్మ ' అనే పాపాత్ములం కాబట్టే కష్టాలు న్యాయన్ని మా మొఖాన దేవుడింతే రాసాడని, దేవుడి పేరుతో వేదాంతాన్ని జీర్ణించుకుంటారు. అదే గ్రామాల్లో, మంచి మన్సు, పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలే ఈ దురాగతాల్ని చూస్తూ ఊరోళ్లకి ప్రశ్నించడం నేర్చుకుంటారు.

ఇటువంటి సన్నివేశాలు, పాత్రలు ' మాయ జలతారు ' నవలలో చూడొచ్చు. బాలయ్య, పిచ్చయ్య, పోచయ్య పల్లెలను వదిలిపెట్టి నగరానికి వచ్చి రిక్షాలు లాగుతూ, వాళ్ల సంసారాన్ని ఈదుకొస్తుంటారు. ఇటువంటి శ్రామిక వర్గమంతా ఒక ఖాళీస్థలంలో గుడిసెలు వేసుకొని ఉంటారు. వీటినే ధనికులు నగరాలకు పీడలనే మురికి పేటలుగా వ్యవహరిస్తారు. పల్లెల్లో జమీందార్ల దౌర్జన్యాలు పెరగడం చేత చిన్న నేల చెక్కల వాళ్ళు వ్యవసాయం చేసుకోలేక పోవడం చేత పరిశ్రమలు మూలపడడం, ఊళ్ళల్లో కక్షలు పెరగడం మూలాన జనం పల్లెలు వదిలి పట్టణాలకు దారి పట్టారు. అలా పట్టిన పేదలు వెంట రెక్కలు తప్ప మరేమీ తెచ్చుకోలేదు.

ఉండటానికి స్థలం చూసుకుంటూ విడిగా ఉన్న స్థలాల్లో గుడిసెలు వేసుకున్నారు. ఇవే మనం నగరాలకు పీడలనే మురికి పేటలు. అక్కడ లైట్లుగానీ పంపులుగానీ ఉండవు. మరుగుదొడ్లకు మైళ్ళు నడవాలి. డ్రైనేజీ ఉండదు. ఏ ఇంటికి ఆ ఇంటి ముందే ఒక మురికికాలువ దోమల ఉత్పత్తి పంచవర్ష ప్రణాళిక ఆశయాలను అధిగమిస్తుంది. పిల్లల శౌచాన్ని శుభ్రం చేయడానికి మాత్రం వస్తుండే పందులు మనుషులతో సహజీవనం చేస్తుంటాయి, అని నగర జీవితాన్ని మనకళ్ళముందుంచారు రచయిత.

ఒక రోజు ఉస్మాన్ అనే అతడు మస్తు భూమి సొంతదారులు గుడిసెలు పీకేయాలని చూస్తున్నారని తెలిసి తాను గరీబోళ్ళకు సాయం చేయాలని వున్నానని, గరీబోళ్ళకోసం ఒక సంఘంపెట్టానని చెప్పాడు. ఆ సంఘానికి మినిస్టరు మద్దతుందని ఎవరన్నా గుడిసెలు ఖాళీచేయమన్నప్పుడు తనకు కబురుచేయమని చెప్పాడు. ఆ సమయంలో తాను వాళ్ళను ఆదుకుంటానని చెప్పి ప్రతి గుడిసెకు 5 రూ॥ల చొప్పున ఇమ్మని అడుగులాడు. ఇయ్యని వాళ్ళ గుడిసెలు తెల్లారే సరికి మాయమవుతాయని బెదిరించాడు. ఆ మాటలేవీ అర్థం కాకపోయినా వాళ్ళకు తెలిసిందొక్కటే ! 5 రూ॥లు ఇవ్వకుంటే గుడిసెలు పీకేస్తారని; '' దొరా నీకాలొక్కం, మస్తు మస్తుగుండే అయిదు రూపాయిలాంటింకోసంయియిండ్లే. జర సబర్ చేయుండ్రి. మెల్లేకి వసూలు చేసి ఇస్తం, జర మెహర్బానీ ఉయ్యండి గరీబోల్ల మీద. ఎట్లనన్న చేసి ఇస్తం గాని గుడిసెలు పీకియకుండి. నీ కాల్మొక్తం, మీ మొఖం నప్పుడు ఈడ ఒక్క బంగ్లనన్న లేకుండె, అసలు ఇల్లున్నాదుండి. మేమే గుడిసెలేసుకున్నం. సరేనండి మెల్లెకి మెల్లెకి తెచ్చిస్తం కావాల్నంటే పేర్లు రాసుకపోండి'' అని గుంపులో నుండి బాలయ్య సమాధానం ఇచ్చాడు.

నిజానికి ఆ భూమి ఎవరిదో ఎవరికీ తెలియదు. ఆ ప్రాంతాల్లో ఉన్న పెద్దమనుష్యులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు, వారి తాబేదార్లు, అమాయకులైన రిక్షా వాళ్ళను మోసంచేసి భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తారు.

బాలయ్యకు పరిస్థితి అంతా అగమ్యగోచరంగా కన్పిస్తుంది. నిజాం పరిపాలన పోయినా కూడా తమ బతుకుల్లో మార్పేమీ రాలేదని అనుకొంటాడు. బాలయ్యకు తన పల్లె జీవితం గుర్తుకు వస్తుంది. తండ్రి వెట్టి మాదిగ, దొరలకు, అధికార్లకు వెట్టి చేసుకొని ప్రాణాలు వదిలాడు. బాలయ్య, అతని అన్న కొమరయ్య కూడా తండ్రినే అనుసరించారు. అదే సమయంలో ఊళ్లోకి సంఘం వచ్చి వెట్టిచేయొద్దని దొరల దౌర్జన్యాన్ని అరికట్టాలని ప్రబోధించారు. అన్నదమ్ములిద్దరూ సంఘంలో కలిసి వెట్టిని మానుకున్నారు. కూలీ పని చేసి పొట్టపోసుకుంటున్నారు. భూములు పంచుతామని కొందరు వచ్చి దొరల పొలాలను పంచారు అట్లా బాలయ్యకు కూడా నేల చెక్క వచ్చింది. పోలీసులు వచ్చి కొమరయ్యను కాల్చి చంపి బాలయ్య పొలాన్ని తీసుకున్నారు. పోలీసుల సాయంతో దొరలు పల్లెల్లోకి వచ్చి తిరిగి దౌర్జన్యాన్ని సాగించారు. బాలయ్యను జైల్లో వేసారు. జైలునుంచి వచ్చి తల్లిని, పెళ్ళాన్ని తీసుకొని పట్నానికి వస్తాడు. పల్లెల్లోని ప్రజలు పట్నాలకు ఏ రకంగా తరలింపబడతారో బాలయ్యకథ ద్వారా తెలుస్తుంది. అటువంటి కథే పుల్లయ్యది కూడా! అతనికీ కొంత భూమి ఉండేది, ఒక సన్యాసాయన వచ్చి ఉన్నోళ్ళ దగ్గరున్న భూములను తీసుకొని లేని వారికి దానం చేసి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిన తర్వాత సర్కారోళ్ళు వచ్చి మళ్ళీ ఆ భూమిని లాక్కున్నారు. దొర పుల్లయ్యను చావగొట్టిండు. ఆ రకంగా బతుకుతెరువు కోసం పట్నంలోకి వచ్చి పడ్డాడు పుల్లయ్య. నగరంలో కూడా గరీబోళ్ళు బతుకలేరని, తమ వంటి వాళ్ళకోసం ప్రభుత్వం ఏ మాత్రం సహాయం చేయదని వాపోతాడు.

గరీబోల్లు బతకాలని ఎవరనుకుంటారో నే చెప్పుగాని. గిదంత ఉన్నోల్ల దునియా, ఉన్నోల్ల దునియా, మోటర్‌గాడిలోల్లకోసం గడకు లేసిన్రు, బిల్డింగులాలు పెట్టిన్రు, నల్లాలు, మోరీ లేసిన్రు, మరి గరీబోల్లకేం పెడతారో చెప్పు. గుడిసె లేసుకున్నందు రంగుపూసి, లంబర్లేసి పాయె. మున్సిపాలిటోడు టెస్సులు గుంజుతుండు. ఒక నల్ల పెట్టిండా? ఒక బిల్డింగు లెపెట్టిండా? టెస్సులేమో ఈడగుంజే! బిల్డింగులలాడనె. అనుకుంటూ ఈ బతుకు కంటె నిజాం సర్కారు బతుకె బాగుండేది అన్న నిర్ణయానికి వస్తారు. ఎంత సంపాదించినా అప్పుల వాళ్ళు గద్దల్లాగా తన్నుకుపోతారు. గొడ్డుకన్నా పేదకింత తిండి దొరుకుతుందికాని గరీబోనికి కూడు దొరకడం కష్టమైపోయిందని జీవితసత్యాన్ని బాలయ్య తెలియ చేసాడు. పంటలు గరీబోల్లు పండించినా, బంగ్లాలు గరీబోల్లు కట్టినా, కార్ఖానాల్లో గరీబులు పనిచేసినా వాళ్ళకు తిండి దొరకదు.

పోచయ్య భార్యలక్ష్మి అపస్మారక స్థితిలో పడి ఉండటంతో పోచయ్యకు దిక్కుతోచని స్థితిలో ఉన్నపుడు ఒక బైరాగి అతనికి గంజాయిచ్చి, మాయమాటలు చెప్పి అతన్ని బొంబాయి తీసికెళ్ళాడు. పోచయ్య గుడిసె ఖాళీగా ఉండటంతో ఆ గుడిసెలోకి ఎవరువచ్చినా ఉస్మాన్ దానికి నూరు రూపాయలు అడ్వాన్సుగా ఇమ్మంటాడు. ఆ మాట వినంగానే రిక్షా వాళ్ళందరూ ఉద్రేకంతో వణికిపోతారు. వాడికి అసలు పైకమే ఇచ్చేది లేదంటూ '' గరీబోల్లు మర్ల పడ్డరంటే; నేతల్లి.. యాడపోతడోగా ఉస్మాన్‌గాడు.. వాడి పాడె నరమ్ చేసి పాకిస్తాన్‌సదాలె '' అని అందరూకల్సి అతన్ని ఎదుర్కోనేందుకు నిర్ణయించు కుంటారు.

ఇంతలో బాలయ్యకొడుకు రాములు, పక్కింటి శాంత ఇంట్లోంచి పారిపోయి బొంబాయి రైలెక్కుతాడు. అక్కడ ఒక బట్టలమిల్లులో పనిచేస్తుంటాడు. తనలో ఉన్న బలహీనతల్ని జయించుకొనే, అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. మిల్లుకార్మికులు అతణ్ణి నాయకునిగా గుర్తిస్తారు. ఒకసారి పని కొరత సాకు మీద యాజమాన్యం కొందరి కార్మికుల్ని పన్లోంచి తీసివేసినపుడు సమ్మె చేయిస్తాడు. సమ్మె విజయవంతంగా ముగిసి, యాజమాన్యం కాళ్ళ బేరానికి రాక తప్పలేదు. ఈ సంగతులన్నీ ఉత్తరంద్వారా తెలియజేస్తాడు రాములు.

గుడిసెల ఉన్నోళ్ళు పైకం ఇవ్వటం మానేయగానే, ఉస్మాన్ రౌడీలను పంపిస్తాడు. రౌడీలకు, రిక్షా వాళ్ళకు పోట్లాట జరుగుతుంది. దాంట్ల కొందరి వయసుమళ్ళిన వాళ్ళు పైసనోని తోని లడాయి మంచిది కాదని చెప్తారు. పైసనోడైతే పల్లకి ఎక్కి ఊరేగమను. పేదోళ్ళమీద జులుం చేస్తడా? ఊర్కోయిసుడు. ఊర్కోయిసుడంటె గుడిసెల్లే కాదు నిన్నుకూడా ఊర్కోయిసుడు. జాగెవనిదో ఎరికె లేదాయె నేను పుట్టక ముందునుంచే ఉంటాన్నరాయె. అది జాగైతే ఇన్నాళ్ళ సంది ఎందుకురాలేదాయె. దొంగలు యాడికి చాలదు. బంగ్ల మీద బంగ్ల కడ్తడు. గుడిసెలనోళ్ళు ఎల్ల గోసెందుకు చూస్తరు. ఏమున్నాకాని గుడిసెల్నుంచి పోయేది లేదని తీర్మానించుకుంటారు.

ఉస్మాన్ గుండాలు ఒకరాత్రి గుడిసెలముందరకొచ్చి గలాటచేస్తుంటారు కర్రలతో. గుడిసెల్ని విధ్వంసం చేస్తూ '' రండిరా మందిజాగల్ల ఉంటార్రా, ఎళ్ళండి మొగోళ్ళైతే తడాఖా తెలుస్తది ఉస్మాన్‌సాబ్‌ది ! '' అంటూ వారిగుడిసె తలుపుల్ని బాదేస్తుంటారు.

వారిని ఎదుర్కొన్నారు ఒక్కసారిగా గుడిసె ప్రజ! కారపు నీళ్ళు ఆడవాళ్ళు కొట్టడం-కర్రలో, మగాళ్ళు బయటికి రావడం ఒక్కసారే జరుగుతుంది. వస్తాదుల కళ్ళల్లో కారం పడి కళ్ళు మండుతాయి. చీకటిలో అయోమయంగా ఎటుపోవాలో తోచక వాళ్ళల్లో వాళ్ళే గుద్దుకుంటారు. వాళ్ళను చావబాది పంపిస్తారు రిక్షా వాళ్ళు ఈ సంఘటన తర్వాత కొందరు భయపడి ఐదు రూపాయలివ్వటానికి నిశ్చయించుకుంటారు. ఆ రకంగా గుడిసెల వాళ్ళు రెండువర్గాలుగా చీలిపోతారు. సబ్ ఇన్స్పెక్టరుకి విషయం తెలిసింది. ఈ ఇన్స్పెక్టరు శ్రీనివాసరావు నగరంలో మూడు బంగ్లాలు కట్టిన వాడు. జవానుతో రాళ్ళు మోయిస్తాడు. వెట్టి చెయిస్తాడు. చీరలు కూడా ఉతికిస్తాడని జనం చెప్పుకుంటారు. అతడు పిచ్చయ్యను పిలిచి లీడరీ చేస్తున్నావని మందలిస్తాడు '' ఆ జాగ ఉస్మాన్‌దా '' అని పిచ్చయ్య అడిగిన ప్రశ్నకు కాగితాలున్నాయంటూ, దాన్ని అనుభవించేందుకు మీకు హక్కు లేదంటూ, 'మీ తల్లులు ఉస్మాన్ దగ్గర పడుకుంటే పుట్టారా మీరు' అంటాడు. ఆ మాటవినంగానే పిచ్చయ్య పిచ్చివాడైపోతాడు. ఏ తిట్టైనా భరించవచ్చుగాని తల్లికి సంబంధించిన తిట్టును విని తట్టుకోలేకపోయాడు. 'మీ అమ్మ అటువంటిదేమో' మా అమ్మనే అంటవులే' అని చొక్కాపట్టుకులాగుతాడు. శ్రీనివాసరావు అతన్ని గొడ్డును బాదినట్లు బాదాడు. ఛాయివేసుకుంటాడు. లాకప్‌లో పడేస్తారు పిచ్చయ్యని.

బాలయ్యకి దుర్మార్గులు తలమీద దెబ్బలు వేస్తారు. అతనికి ఆపరేషన్ అవసరమౌతుంది. గూడెంలో ఈ వార్త గుప్పుమంటుంది. అందరూ 'బాలయ్యజిందాబాద్' అంటూ కేకలు వేస్తారు. గూడెంలో పైకం సంగతి, భూమిసంగతి పేపర్లోపడుతుంది.

విషయం తెలుసుకున్న రాములు యస్.ఐ.తో వివరంగా మాట్లాడుతాడు. ఆపరేషన్ చేసినదాకస్ రిక్షావాళ్ళకు మద్దతునిస్తూ నగరం యావత్తు ఉడికిపోతుందని, ఈ విషయంలో ఏమైనా తలకిందులుగా జరుగుతే కమీషనర్ వరకు వెళుతుందని చెప్తాడు. చివరకు పిమ్మయ్యను, బాలయ్యను జైలునుంచి వదిలేస్తారు శ్రామిక వర్గ సమస్యలు ఈరకమైనవైతే. కలిసిపోసి కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, డబ్బు ఎలా కూడబెట్టుకుంటున్నారో రాజారావు పాత్ర ద్వారా వెల్లడి అవుతుంది. ఈ రకమైన కార్మిక సమస్యలతో కూడిన జీవితం రావూరి భారద్వాజగారు రచించిన ' వేకువ ' 'చదరంగం ' అన్న నవలల్లో కూడా కన్పిస్తుంది.

బొంబాయి నగరంలో జరుగుతున్న మోసాలు, దొంగవ్యాపారాలు, స్మగ్లింగ్ మొదలైన వన్నీ బైరాగిద్వారా, పోచయ్య ద్వారా రచయిత వివరిస్తాడు. నగరాలలో ఎక్కడైన ఇటువంటి మోసాలు, అఘాయిత్యాలు సర్వసాధారణమైనవని ఈ నవలద్వారా రచయిత చూపాడు.

మంచితనం, మానవత్వంతప్పు జీవితంలో మరేవీ గెలుపును సాధించవని రచయిత ఉద్దేశం. కిరాతకులు ఎంత ధనవంతులైనా జీవితంలో చివరకు ఓడిపోక తప్పదని నిరూపించారు. ప్రస్తుత వ్యవస్థలోని లోపాల వల్ల యిన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వ్యక్తిలోపంకాదని రచయిత ఉద్దేశం అని డా. యం. హేమావతి తన సిద్ధాంత గ్రంథంలో పేర్కొన్నారు. అయితే ఈ నవల చదువుతున్నంత సేపు ఒక సినిమా చూసినట్లుగా వుంది. లక్ష్మి చివరకు వరకుపవిత్రంగా వుండాలని వాస్తవికతకు దగ్గరగా లేదు. దీన్నొకాంత చారిత్రక కథలతోపాటు తెలంగాణాపండుగలు, కూడా చోటుచేసుకున్నాయి. కొంత కాల్పనికత నవలలో చోటు చేసుకున్నా ఆనాటి నగర జీవితాన్ని, సామాజికతను రచయిత చూపడం మాత్రం తిరుగులేని నిజం.

దొరలు పల్లెల్లో ప్రజలను మోసగిస్తూ, తమ పబ్బాన్ని గడుపుకుంటూ ఆ అవసరమైతే నగరాల్లో కూడా తమ కుయుక్తులతో రాజకీయపుటెత్తులతో ప్రజల్ని ఎలా లొంగదీసుకోవాలని చూస్తారో ఈ నవలలో రచయితలు వివరించారు. 1948 సెప్టెంబర్ లో హైదరాబాద్ సంస్థానంలోకి యూనియన్ పోలీసు, మిలటరీ ప్రవేశించాయి, గ్రామాలు వదిలిపెట్టి పారిపోయిన జాగిర్దార్లు, దేశముఖులు, పటేళ్ళు, పట్వారీలు మొదలైన వాళ్ళంతా కాంగ్రెసు జెండా నీడకింద తిరిగి తమ తమ స్థానాల్లోకి వచ్చారు.

దోపిడీ, అరాచకత్వం ఎక్కువైంది. ఫ్యూడల్ దోపిడీ కొత్తముసుగు వేసుకు ప్రత్యక్షమైంది. అందుకే ప్రజలు 'గొర్రెల తినేవాండ్లు పోతే బర్రెల దినే వాండ్లు వచ్చిన్రు' అని మండి పడ్డారు.

అటువంటి సంఘటనల సన్నివేశాలను 1948 - 62 వరకు చిత్రింపబడిన నవల 'జనపదం'.

కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తున్న వీరభద్రం పరిస్థితులను గమనిస్తూ ఆయుధాలను విసర్జిస్తాడు, ఆ సమయంలోనే ప్రభుత్వం 1951లో ఎన్నికలు ప్రకటిస్తుంది. 1952లో జరిగిన మొదటి సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో బలరామయ్య కుతంత్రాలు, మోసాలు, కుట్రలతో ప్రజల్ని మోసయేసి మభ్యపెట్టి తను గెలవాలనుకుంటాడు. అయినా అతని పథకం విఫలమై వీరభద్రంచేతిలో ధరావతుకోల్పోయి చిత్తుగా ఓడిపోతాడు.

ఎన్నికల్లో గెలిచానని వీరభద్రానికి పెద్ద సంతోషం ఏమీ వుండదు. శాసన సభలో జరుగుతున్న శుష్క చర్చలూ, మోసాలు, మారుతున్న, మలిన పరిస్థితుల్ని చూసి అతనికి నిరుత్సాహమేస్తుంది. దానికి కారణం ఒకప్పటి దొరలే మరో రూపంలో శాసన సభకు వస్తున్నారని బాధపడ్డాడు. దానికి తోడు ప్రజల్లో పేరుకొని పోతున్న స్వార్థబుద్ధికి వీరభద్రం వ్యథ చెందుతాడు. ప్రజలు మళ్ళీ మత్తులోకి వెళ్ళిపోతున్నారని, తమ కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారని వాపోతాడు. జనపదం నవలలో చిత్రించబడిన ప్రజల జీవన్మరణపోరాటాన్ని గమనిస్తే, పాతరోజులు ఎంతోనుయివిగా తోస్తాయి. ఎందుకంటే ఒకనాడు నిజాం ఫర్మానాలే వర్తమానాలు. రాజకీయోద్యమాలు నిష్ఠురమైన కాలం. బాధలబరువు మోసి మోసి విసిగి వేసారిన దిక్కుమొక్కులేని జనం ఒక్కొక్కరు ఒక అగ్ని కణంగా మారి నైజాం పాలనని కూలదోసిన శుభ ఘడియలవి. ఈ చారిత్రక సన్నివేశం తలుచుకుంటే గుండె చెరువుగా భయంకరమైన ఆలోచనలు మనసును గడ గడలాడిస్తాయి. ఆ వికృత రూపమే మళ్ళీ మరోరూపంలో స్వాతంత్ర్యానంతరంకూడా నాట్యమేస్తుందంటే కారణం ఎవరు? ఏమిటి? దీనికి జవాబు "జనపదం" నవల. 'తెలంగాణా విముక్తి తరాత పాత సారని క్రొత్త సీసాల్లో అందిస్తున్న మన దేశ వాళ రాజకీయాల ప్రభావాన్ని వివరిస్తున్నగాథ'[9] అని జనపదం నవలగురించి వేమూరి వెంకట్రామయ్య అంటారు.

ఈ నవలలో అధికారమార్పిడి వచ్చింది. బొమ్మకు బొరుసుకు తేడా లేని పరిస్థితి ఏర్పడి ప్రజల్లో అశాంతి అవినీతి దౌర్జన్యం మళ్ళీ ప్రారంభమయ్యాయి. ప్రతి ఊర్లో కొత్త దొరలు, వారికి అండగా గుండాలు, పాతరోజులకు, ఇప్పటికి ఏమీ తేడాలేదనిపిస్తుంది

వీర భద్రానికి. అందుకే సహితుడు హుసేన్‌తో 'మనం దొరలమీద దండెత్తాం. వారిని ఓడియాం. భూములు పంచాం అది సులభంగానే చేశాం.. కాని వీళ్ళు అలాకాదు మేక తోలు కప్పుకున్న పులులు. వీరు ఒక్క సారే చంపరు. ఎందుకంటే వారికి వీరితో పనుంది. ఓట్లు కావాలి అందుకోసం మెల్ల మెల్లగా చంపుతారు. తాము చంపుతున్నామని తెలియనీరు. ప్రజలను మత్తులో ఉంచటం వారి ధ్యేయం. దాన ధర్మాలు, మహోత్సవాలు, మఠాలు, బైరాగులు వారికి ఆయుధాలు, అవి ఆయుధాలని ఎవరికీ తెలియనీరు' అన్న మాటల్లో చారిత్రక సత్యం ఇమిడి వుంది.

ఈ నవల్లో ఆంధ్రప్రదేశ్ అవతరణ, కార్మికుల సమ్మెవంటి విషయాలు కూడా రచయిత ప్రస్తావించారు. కార్మికుల సమ్మెలో వీరభద్రం గాయపడ్డాడు. స్వాతంత్ర్యం వచ్చినా అది భూస్వాములకే కాని సామాన్యమానవులకు మాత్రంకాదు.

తిరిగి రెండవసాధారణ ఎన్నికలు జరిగినపుడు వీరభద్రం స్థానాన్ని రామయ్య ఆక్రమించుకుంటాడు. ప్రజలను పూర్తిగా మత్తులోకి దింపి ఓట్లు కొనడం, పరిపాటైపోయింది దేశంలో! ఈ ఎన్నికల గొడవల్లో ఎందరో అమాయక ప్రజలు ప్రాణాలు విడుస్తారు.

రామయ్య విమలమ్మ భూములు కాజేస్తాడు, తన బండారం ఎప్పుడైనా బయట పడుతుందన్న భయంతో తనకు ప్రమాదం ముంచుకొస్తుందని ఆలోచించి ఆ రహస్యం తెలిసిన పరాంకుశరావును హుసేన్ చేత హత్య చేయిస్తాడు. ఈ పరాంకుశరావు హత్య మత కలహాల్లో అని వెల్లడి అవుతుంది. మతం పేరిట భాగ్యనగరంలో హిందూ ముస్లిం

ప్రజలకు కలహాలు ఆనాటి నుండి ఈనాటి వరకూ జరుగుతూనే ఉన్నాయి. పరాంకుశరావును ఒక ముస్లిం చేత చంపించడం విశేషం. ఒక మతంవాడు మరొక మతం వాణ్ణి చంపాడు. ఆ మతం వారు రెచ్చిపోయారు. కాదు రెచ్చగొట్టారు. హైదరాబాద్ మత కలహాలకు అగ్నిపర్వతంలాంటిది. అది ఎప్పుడూ రాజుకుంటూనే వుంటుంది. ఇప్పుడు బద్దలైంది. అంటారు రచయిత ఈ సన్నివేశంలో! తెలంగాణాలో మత సమస్య కూడా ఒక పెద్ద సమస్య నిజానికి అది పాలకులకు ఆయుధంగా సాయపడుంది. ఇప్పటికీ ఆ సమస్యపోలేదు. అవకాశవాదుల కది తోడ్పడుతూనే వుంది. రాజకీయాలకు మతం అవసరంలేదు. అయినా అదొక సాకుగా ఎన్నో హత్యలు, ఘోరాలు ప్రపంచ చరిత్రలో జరిగాయి. ఈ నవల్లో కూడా ముసావ్, పరాంకుశరావు హత్యలు అలాంటివే. ప్రతి ఏడు జరిగితీరాల్సిన దుర్ఘటనల్లో హైదరాబాద్ మత కలహాలు కూడా ఒకటిగా వుంది.

భాగ్యనగరంలో జరుగుతున్న ఈ దురంతాలే కాక విద్యా సంస్థల్లో నేడున్న అశాంతి, అల్లర్లు, లోపించిన క్రమశిక్షణ, రకరకాల రాజకీయాలు, లక్ష్యశుద్ధి లేకపోవడం మొదలైన అంశాలుకూడా ఈ నవలల్లో చోటుచేసుకున్నాయి. ఈ నవలలో గ్రామ జీవితం, నగర జీవితం రెండూ కన్పిస్తాయి. గ్రామ దొరగా ఉన్నప్పుడు జరిపిన దౌర్జన్యాల వల్ల గ్రామాలనుండి పారిపోయి భారత ప్రభుత్వ రక్షణతో ఖద్దరు బట్టలు ధరించి ప్రభుత్వ యంత్రాంగంలో భాగంగామారిపోయి గ్రామాలకు మళ్ళీ తిరిగి అదే దౌర్జన్యాన్నికొనసాగిస్తుంటారు.

డబ్బుకేగాని జీవితంలో మరిదేనికీ విలువలేని సమాజానికి దర్పణమే యం.వి. తిరుపతయ్య 'బతుకు' నవల సమాజంలో ఒక వర్గం వాళ్ళు బతుకుతున్న బతుకును బతుకులో చేస్తున్న పోరును ఈ నవలలో చూడవచ్చు.

పూర్వీకులలాగే రామలింగడు కూడా ఒక పెద్దబాళ్ళో, పది గుంటల భూమితో తన సంసారాన్ని సాఫీగా సాగిస్తుంటాడు. భార్య గౌరమ్మ భర్తకు అన్ని పనుల్లో సహాయ పడుతూ వేడి నీళ్ళకు చన్నీళ్ళుగా, భర్తకు చేదోడు వాదోడుగా ఉంటుంది. వారిద్దరికి ఇద్దరు ముగ్గురు పిల్లలు పోయింతరువాత పుట్టిన భిక్షపతయే పంచప్రాణాలు. అయిదవ తరగతివరకు చదివిన భిక్షపతి పెద్ద జీతగాడై తల్లి తండ్రుల్ని ఆదుకుంటున్న సమయంలో వారి జీవితమంతా, తారుమారైంది. వాళ్ళ ఊరికి ఒక పార్టీవాళ్ళు యువ జన సంఘాన్ని పెట్టి ప్రజల్లో చైతన్యాన్ని కల్గించారు. ఆ ఊరియువకులతో సభలూ సమావేశాలూ ఏర్పాటు చేసి వారికెన్నో కొత్తవిషయాలు తెలియజేసారు. ' దున్నేవాడిదే భూమి అని, పనిచేసే వాళ్ళే దేవుళ్ళని, కులం మతం లేవని ఇలా ఎన్నెన్నో విషయాలను వివరించారు. సంఘం వాళ్ళంతా కలిసి భూస్వాముల్ని, షావుకార్లని బెదిరించి అవసరమైనపుడు దెబ్బలు వేయడానికి కూడా వెనుకాడలేదు. అదే సమయంలో పోలీస్వాన్ వచ్చి యువకుల్ని పట్టుకొని వాన్లో ఎక్కించుకున్నారు. దాంట్లో భిక్షపతికూడా ఉన్నాడు. సంఘం పెట్టినోళ్ళు మాత్రం పారిపోయినారు. పార్టీవాళ్ళ ఆచూకీ చెప్పమని వసూలు డబ్బు ఏంచేసారని ప్రశ్నిస్తూ హింసించారు. వారం రోజులుగా ఆ హింసలను భరించిన భిక్షపతి ఇంటికివచ్చేరాకముందే మళ్ళ లాకప్లోకి తోయబడ్డాడు. సంఘంలో తనకేమాత్రం సంబంధంలేకున్నా పోలీసులు

తనను పెంచడనూనే ఉంటారన్న నిజాన్ని అతడి కుటుంబం తెలుసుకుంటుంది. అందుకే రాయలింగు తనకొడుకు భిక్షపతి జీవితమే ముఖ్యమని, అతను బతికుంటే అదేపది వేలని తను ప్రాణంగా చూసుకుంటున్న భూమిస్వంతం వదిలి నగరానికి వచ్చి స్థిరపడాడు. నగరంలో దేవయ్య సహాయంతో కూరగాయల బండిని ఇళ్ళిళ్ళా తిప్పుతూ కుటుంబాన్ని పోషిస్తాడు. ఆ రోజునుండే వారి నగర జీవితం ప్రారంభమౌతుంది. రాయలింగనికి నగరంలో కూడా జీవితంలో మార్పేమీ కన్పించలేదు. దోపిడీ తన కళ్ళముందే జరుగుతున్నా నిస్సహాయుడై చూస్తున్నాడు. 'మనీ రోలింగ్' బ్యాంక్ ద్వారా సర్కారు చేస్తున్న మోసాన్ని చూస్తూ. తమ జీవనాధారానికి అతడే దిక్కుకాబట్టి అతన్ని ఎదిరించే శక్తి ఎవరికీ లేదు. ఈ సర్కార్ పేదవాళ్ళకే కాక పెద్దలకు కూడా సన్నిహితుడే. మున్సిపల్ ఛైర్మెన్కు, తదితర నాయకులకు కూడా మిత్రుడు. రాయలింగడు ఎంతకష్టం చేసినా, సర్కార్ బాకీ తీరే మార్గం కన్పించదు. అప్పు వసూలు విషయంలో సర్కార్ చాలా నిక్కచ్చి మనిషి. పైసలు ఇయ్యని వాడిని ఇంటికి పంపించకుండా తన ఇంట్లోనే వెట్టి చేయించుకుంటాడు. మల్లి గాడనే ఒకట్టి ఇట్లానే హింసిస్తున్నప్పుడు, అతని భార్య తన మెళ్ళో ఉన్న తాడును పుటుక్కున తెంపి పుస్తెను సర్కార్ చేతిలో ఉంచుతుంది. అది తీసుకునే మల్లిగాణ్ణి వదిలి పెడాడు. ఆ దృశ్యాన్ని చూసిన రాయలింగనికి నరనరాల్లోను భయం చేరుకుంటుంది. తన ఒక్కడి సంపాదనకు అప్పు తీరేది కష్టమని చెట్టంత కొడుకు తనకు సాయంగా లేడని విచారిస్తాడు. విషయం తెలుసుకున్న దేవయ్య భిక్షపతికి రిక్షాను కుదిర్చాడు. తన గారాబుపట్టి రిక్షా లాగడం ఇష్టంలేక పోయినా కుటుంబ పరిస్థితి దృష్ట్యా రాక పడక తప్పలేదు. భిక్షపతి

సంపాదనతో తిరిగి తమ జీవితాన్ని నిలబెట్టుకుంటున్న సమయంలో విధి వక్రించి వారి జీవితాన్ని ఛిన్నా భిన్నం చేసింది. నగరంలో బంద్ కారణంగా రిక్షాలన్నీ బంద్ పెట్టాలని చెప్తున్న ఒక యువకుని మాటలను వింటున్నంతలోనే పోలీసులు వచ్చి తమ లాఠీలతో వీపు చిట్లేట్టు కొట్టి, విడిచిపెట్టారు. పుట్టిన ఊరు వదులుకొని కడుపు చేతో పట్టుకొని ఒక్కగానొక్క కొడుకు కోసం పోలీసు వాళ్ళ బారి తప్పించుకోడాన్ని ఇంతదూరం వచ్చినా, ఇక్కడా అటువంటి పరిస్థితే ఎదురౌతుంది. తను తప్పుచేయకున్నా, తనకు ఏ పార్టీతో సంబంధం లేకున్నా, నిష్కారణంగా తనను హింస పెడుతున్న పోలీసుల అన్యాయాన్ని సహించలేక పోతాడు భిక్షపతి.

భిక్షపతి కోలుకోవడానికి వారం రోజులు పట్టింది. పరిస్థితి మళ్ళీ మొదటికి వచ్చి దాచుకున్న డబ్బంతా మందులకు ఖర్చై సర్వారు కిస్తుకి పైసా మిగలదు. ఆ విషయంలోనే సర్వార్ మనిషికి, భిక్షపతికి మాటా మాటా పెరిగి కొట్టుకునే వరకు వెళ్ళారు. ఆ రకంగా సర్వార్ ద్వేషాన్ని పెయ్యకున్నాడు. ఒక్క భిక్షపతి సంపాదనతోనే ఇల్లు గడుస్తున్న సమయంలో పదిహేనురోజుల్లోనే భిక్షపతికి పార్టీతో సంబంధం ఉన్నదంటూ తిరిగి జైల్లోకి తోసారు. ఇది సర్వార్ పనే అని తెలిసి కొంత పైకం ఇచ్చి తిరిగి సర్వార్‌వాళ్ళని పట్టుకొని భిక్షపతిని విడిపించే ప్రయత్నం చేస్తారు దేవయ్య, భిక్షపతి తల్లి దండ్రులు మళ్ళీ తమ వెన్నకు పోయే ప్రయత్నంలో ఉంటారు. ఈ మధ్య కాలంలో వీళ్ళ సుఖ దుఃఖాలని, వీళ్ళ జీవితాన్ని దగ్గరగా చూస్తున్న దేవయ్య రాయలింగని కూతురు మల్లి మనస్సు పెయ్యకుంటుంది. భిక్షపతి విడుదలై తిరిగి రిక్షా తొక్కడం ప్రారంభిస్తాడు. జైలునుంచి

విడిపించిన భిక్షపతితో దేవయ్య రెక్కాడితే డొక్కాడని పేద వాళ్ళకు కోపం ఉండకూడదని, దాని వల్ల జీవితాలే నాశనం అవుతాయని హితబోధ చేసాడు తన కుటుంబం కోసం అన్నింటిని వదులుకోవటానికి సిద్ధపడాడు భిక్షపతి మామూలుగా రోజులాగే రిక్షా లాగుతూ తన కంతగా పరిచయంలేని ఒక వాడలో ఒకదాదా దౌర్జన్యానికి ఎదురు తిరిగి అతన్ని చితుగ్గా తంతాడు. అతడు ఆ ఏరియాలో చాలా పేరు మోసిన దాదా. 'అతన్ని ఈ రకంగా నడి బజార్లో తన్నడం వేరే దాదాకి చాలా సంతోషం కల్గుతుందని' ఒక రిక్షా వాడు చెప్పి, భిక్షపతిని తమ గ్రూప్‌లో కలువ మంటాడు. ఈ దాదాలు, గ్రూప్‌లు ఏవీ భిక్షపతికి తెలియదు. కష్టం చేసుకునే వాడికి వీళ్ళతో పనేమిటో అర్థంకాదు. కొందరు ఈ గ్రూప్‌లో కలువమని మరికొందరు సర్పాచ్ వైపు పొమ్మని తోచిన సలహాలను ఇస్తుంటారు. ఎంత ఆలోచించినా ఎవరికో ఒకరికి తలవంచాల్సి రావడంతో, అది తన వ్యక్తిత్వానికే విరుద్ధంగా తోస్తుంది. ఏ తప్పుచేయకుండా గులాంగిరీ చేయడం తనకిష్టంలేదు. అందుకే తను ఒంటరిగా పోరాడడానికి నిశ్చయించుకుంటాడు. భిక్షపతి ఇట్లా ఆలోచించు కుంటుండగనే విషయం చైర్మెన్ వరకు వెళ్తుంది. భిక్షపతి గుడిసె పీకేయమని ఆర్డర్ జారీచేసాడు. వాటన్నిటిని మాఫీ చేయడానికి భిక్షపతి సర్దాదా కాళ్ళమీదపడితే తప్ప వీళ్ళ కష్టం తీరదని స్నేహితులు చెప్పారు. ఆ మాటలు విన్న భిక్షపతి ఎవరికీ చెప్పకుండా ఇంట్లోనుండి వెళ్ళిపోతాడు. భిక్షపతి పారిపోయాడని తెలిసి సర్పాచ్ మరీ ఉగ్రుడవుతాడు. ఒక్కరోజులోగా అతన్ని అప్పగించకపోతే గుడిసె పీకేసానని భిక్షపతిని తిరిగి మళ్ళీ జైల్లో పెట్టిస్తానని బెదిరిస్తాడు. ఒకరోజంతా భిక్షపతి ఎవరికీ దొరకకుండా

తిరుగుతాడు. ఇరువైపుల వాళ్ళు తమ గ్రూపులో కలవమని అతనికి నచ్చచెప్తూనే ఉంటారు. రాయలింగు గుడిసె పీకి వేయకుండా అడ్డుపడేందుకు పేటలోని ప్రజలందరూ ఏకమౌతారు. సర్పాచ్ మునిసిపాలిటీ జవాన్లతో రాయలింగు గుడిసె పీకేసినట్లు, ఆ గుడిసె ప్రాంతమంతా అల్లర్లతో నిండిందని స్నేహితుడొచ్చి చెప్పేసరికి భిక్షపతి తన తల్లి దండ్రుల దగ్గరికి వెళ్ళాడు దారిమధ్యలోనే నలుగురు యువకులు అతన్ని చుట్టుముట్టి ఇనుపరాడ్లతో అతన్ని బాదతారు. వాళ్ళ చేతిలోనుంచే ఒక రాడ్ తీసుకొని నలుగురిలో ఒకణ్ణి చంపేస్తాడు భిక్షపతి. కాని మరుక్షణంలోనే ముగ్గురు అతన్ని రాడ్లతో బాది చంపేస్తారు. ఇక్కడ భిక్షపతి చనిపోవడం, అక్కడ గుడిసె పీకేయడం ఒకేసారి జరుగుతుంది. భిక్షపతి మరణాన్ని వీర మరణం అని పేర్కొంటూ, గుడిసెవాళ్ళందరూ అతని మరణంతో ఏకమయ్యారు మొట్ట మొదటి సారిగా అన్యాయాన్ని ఎదుర్కొని రౌడీయిజం నశించాలని వడ్డీ వ్యాపారం నశించాలని, రౌడీలను, బద్మాష్‌లను పోషించే వాళ్ళ అంతం దగ్గరోనే ఉందని నినాదాలు చేస్తూ 'భిక్షపతి అమర్‌హై' అని అతన్ని కీర్తిస్తూ శవయాత్రకు బయల్దేరతారు. ఆ రకంగా భిక్షపతి జీవితం ముగిసింది.

రాయలింగు, గౌరమ్మ కొడుకుపోయిన దుఃఖంతో బతుకుపై విరక్తిని పెంచుకుంటున్న సమయంలో దేవయ్య వారిని ఆదుకుంటాడు. తాము పెళ్ళినుండి మొన్నటి నుండి ఇప్పటి వరకు తమ బాగోగుల్ని చూస్తున్న దేవయ్యకు తన కూతురునిచ్చి పెళ్ళిచేసి అతని రుణాన్ని తీర్చుకుంటారు. కూతురి అన్యోన్య దాంపత్యంలో వారి బాధను మరిచిపోయి తిరిగి తన ' బతుకు ' ను సాగిస్తాడు రాయలింగు.

ఈ నవల్లో నగర జీవితానికి సంబంధించిన రిక్షా కార్మికుడి జీవితం వివరించబడింది. నగరంలో బతకటానికి కూడా ఒక్క శరీరకష్టమే చాలదని, భిక్షపతిపాత్ర తెలుపుతుంది. నగరంలో జీవించే ప్రతివ్యక్తి జీవితం నగర రాజకీయంతో ముడిపడి వుంటుందని దోపిడీ వాళ్ళకు సైతం రాజకీయ మద్దతు ఉంటుందని ఈ నవల్లోని పాత్రలు తెలియచేస్తాయి. ఎంత నిజాయితీగా ఉన్నా ఎంత కాయకష్టం చేసినా ఎవరికో ఒకరికి లొంగి ఉండక పోయినట్లైతే బతుకు ఉండదు. ఈ నవల్లో ఒకే వాడలో ఉంటున్నా ఎవరికివారు తమ స్వార్థంతో, తమ బలహీనతతో సర్వార్‌ను ఎదిరించడానికి ప్రయత్నించరు. మొట్టమొదటిసారిగా భిక్షపతి ఆ ప్రయత్నం చేసాడు. భిక్షపతి గుడిసె విషయం వచ్చేసరికి అది అందరి సమస్య అయింది సర్కారు భూమిని అధికారంతో తన చేజిక్కించుకోవాలనుకున్న సర్వార్‌ను ప్రతిఘటించడానికి ఏకమయ్యారు ఇక్కడ వ్యక్తి చైతన్యం నుంచి సమిష్టి చైతన్యం ఏర్పడింది. ఆ చైతన్యం సముద్రంలా ఉప్పొంగినప్పుడు సర్వార్ లాంటి వాళ్ళు, సత్తెదాదా లాంటి వాళ్ళు, చైర్మన్‌లాంటి వాళ్ళు పూచికపుల్లలా తీసిపారవేస్తారు నగరంలోని బడుగు వర్గాల బతుకును. వారి బతుకు పోరును ఈ నవల తెలియ చేస్తుంది. ఈ నవల్లో రిక్షా వాళ్ళంతా ఏకం కావడం సర్వార్‌ని ఎదిరించటం వంటి సంఘటనలు రంగా చార్యగారి 'మాయజలతారు' నవల్లో కూడా చూస్తాం. ఈ రెండునవలల్లో రిక్షా వాళ్ళ జీవితం కళ్ళకు కట్టినట్టు చిత్రించారు రచయితలు. తెలంగాణ నగరజీవితాన్ని పరిశీలిస్తే హైదరాబాద్ సంస్థానంలో జరిగిన ఫ్యూడల్ వ్యవస్థ విధానంలో నాయకులు అరాచకాల్ని రాజకీయ కుయుక్తులతో, తమదాక చక్రంలో ప్రజల్ని తమవైపు తిప్పుకునే కుతంత్రాలన్నీ ఈ నగరాల్లో చూస్తుంటాం.

పార్టీలు పోరుతో, తమ ప్రతిష్ఠలకు భంగం కలుగకుండా తమ పదవిని నిలబెట్టడం అమాయక ప్రజల్ని పావులుగా చేసుకుని చదరంగంఎత్తుల్ని వేస్తూ ఈ నాయకులు ప్రజాస్వామ్య రాజ్యాన్ని ఏలుతున్నారు.

తెలంగాణా నవలలని చెప్పుకున్న యుగసంధి, మోదుగపూలు, జనపదం మొదలైన వాటిలో నగరంలో వున్న కాంగ్రెస్‌పార్టీ ఆంధ్రమహాసభలు, వాటిలో చీలికలు, కమ్యూనిస్టు పార్టీ ఏర్పడటం తెలంగాణా సాయుధపోరాటంగా మారడం, పోలీసుచర్య జరగటం, చివరికి ఆంధ్రప్రదేశ్ అవతరించటం, ఇదంతా ఒక క్రమమైన పద్ధతిలో ఈ నవలల్లో ఒక భాగంగా మనకు దర్శనమిస్తాయి. స్వాతంత్ర్యంకు అనంతరం పల్లెల్లో, పట్నాల్లో ఎంతో మార్పువస్తుందనుకున్న ప్రజల ఆశ నిరాశే అయ్యింది. గాంధీ టోపీపేరుతో పటేళ్ళు, పట్వారీలు రాజకీయ నాయకులై మళ్ళీ పల్లెల్లో అవతరించటం జరిగింది. నగరంలో కమ్యూనిస్టుపార్టీ సన్నగిల్లి బడటంతో నక్సలైటు ఉద్యమం ప్రబలసాగింది. ప్రజలు మళ్ళీ డబ్బుకు ప్రలోభ పడుతున్నారు. తిరిగి అదే బానిసత్వంలోకి నెట్టబడుతున్నారు. డబ్బు మత్తుమందులా పనిచేసి, సమాజాన్ని నిద్రపుచ్చే స్థితికి తీసుకవస్తున్నారు. రాజకీయ నాయకులు స్వలాభంమాత్రమే చూసుకోవడంతో పేదలు మరీ నిరుపేదలుగా, ధనవంతులు మరీధనవంతులుగా అయ్యే అవకాశాలు ఎక్కువైయ్యాయి. ముఖ్యంగా పల్లెల్లో బ్రతుకుతున్న ప్రజలల్లో ఏ మార్పు రాలేదు, ఏ రాజకీయ నాయకుడు వాళ్ళనాదుకోలేదు. వాళ్ళ పరిస్థితులు నిజాంకాలంలో కంటే దారుణంగా ఉన్నాయి. అందుకే వాళ్ళు ' గొర్రెతినేవాడు పోతే బర్రె తినేవాడొచ్చిండ '' ని వాపోయారు.

గ్రామాల్లో ఇటువంటి పరిస్థితులు నెలకొంటే, నగరాల్లో వాటికేమి తీసి పోనట్టుగా కుట్రలు, మోసాలు, అన్యాయాలు జరగడం రెండింతలు ఎక్కువగానే కనిపిస్తాయి. పల్లెల్లో వున్న దొరలు పట్నానికి పారొచ్చి కాంగ్రెస్ నాయకత్వంతో సురక్షితులై తిరిగి గ్రామాల్లోకి వెళ్ళడం, ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీపై నమ్మకం సన్నగిల్లడంతో కొందరు యువకులు నక్సలైటు ఉద్యమంవైపు ఆకర్షితులవడం, మొదలైన విషయాలని చిత్రించిన నవల రంగాచార్యగారి 'జనపదం' ఈ నవల 1960 నుండి 70 వరకు హైదరాబాద్ నగరంలో నెలకొన్న పరిస్థితుల్ని తెలియజేసింది. నక్సలైటు ఉద్యమం వొకవైపు కొనసాగుతుండగా మరొకవైపు తెలంగాణ వేర్పాటు ఉద్యమం ప్రారంభమైంది. ( క్రీ.శ. 69 - 72 ) వరకు జరిగిన ఈ వేర్పాటు ఉద్యమంవల్ల ఆనాటి తెలుగుదేశంలో కనిపించిన వాతావరణాన్ని 'నవీన్' రచించిన 'ముళ్ళపొదలు' నవల మనకళ్ళముందుంచుతుంది. ఈ నవలలో వేర్పాటు ఉద్యమానికి ముఖ్య కారణమైన నిరుద్యోగ సమస్య ఈ నవల్లో చోటు చేసుకుంది. తాత్కాలికంగానైనా సరే ఈ ఉద్యమం ఎందరో యువకుల్ని ప్రభావితంచేసింది. కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులు డిగ్రీలు సంపాదించుకుని బైటిప్రపంచంలోకి అడుగు పెట్టారు. డిగ్రీలు బువ్వ పెట్టలేదన్న నిజాన్ని తెలుసుకొని తమ బ్రతుకు తెరువుకోసం సమాజాన్ని ప్రశ్నిస్తారు. బ్రతుకు తెరువు సమకూర్చలేని సమాజం ఏరకంగా వుందో 'ముళ్ళపొదలు' నవలలో చూడవచ్చు.

ఈ నవలకూడా 'అంపశయ్య'లాగే పదహారు గంటలలో కథ నడుస్తుంది. అంపశయ్య కూడా నగర పరిస్థితుల్ని ముఖ్యంగా యూనివర్శిటీలలో జరుగుతున్న గందరగోళాన్ని ఆ నాటి రాజకీయ ప్రభావాలు యువకులపైన ఎలా ప్రసరించాయో తెల్పింది. అది

ఆ ఉపన్యాసము ' చైతన్య స్రవంతి 'గా పేర్కొన్నా అందులోని పాత్రలు, సంఘటనలు దేశకాల పరిస్థితుల్ని తెలుపుతాయి. ఆ ఉపన్యాస కొనసాగింపే ముళ్ళ పొదలు అని చెప్పవచ్చు. యూనివర్సిటీ హాస్టల్లో ఏ బరువు బాధ్యతలు లేకుండా తల్లి, దండ్రులు తమ కష్టార్జితాన్ని పంపిస్తే జల్సాగా ఖుషీగా కాలంగడుపుతూ ఆనాటి రాజకీయాల్లో జరుగుతున్న మార్పులను ఆకళింపుచేసుకుంటున్న ' ఎం.ఏ.' చదువుతున్న యువకులు ' అంపశయ్య 'లో కనిపిస్తే, ఆ యువకుల్లో ఐదుగురు ముఖ్య పాత్రలుగ, నిరుద్యోగ అన్వేషకులుగా ' ముళ్ళపొదలు 'లో దర్శనమిస్తారు.

దీంట్లో ప్రముఖ పాత్రలు రవి, రమేష్, వేణు, సాగర్, నిధి, ఈ ఐదుగురు సమాజాన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క దృష్టితో ఆలోకిస్తారు. రవి ఉద్యోగాన్వేషణలో వున్నపుడు సిఫార్సుకని ఒక రాజకీయ నాయకుని ఇంట్లోకి వెళ్తాడు. అక్కడ జరుగుతున్న రాజకీయ రహస్యాలు తెలుసుకుంటాడు. ఎన్నో వాస్తవాలను గ్రహించి తనలో వున్న రచయితద్వారా ఆ వాస్తవాల్ని బైటి ప్రపంచంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తాడు. చివరికి రచయితగా మారుతాడు....

విప్లవం జయించి తీరుతుంది. నక్సల్బరీలోను, శ్రీకాకుళంలోను పొడసూపిన అరుణోదయం భారతదేశమంతా విస్తరిస్తుంది అని పలికే వేణు క్రాంతి సంస్థలో ముఖ్యుడుగా వుంటాడు. వేర్పాటు ఉద్యమంలో పాల్గొన్న యువకులందరిని తమ విప్లవంవైపు మళ్ళింప చేయవచ్చుననుకొన్నాడితడు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఆకాంక్షిస్తున్నవాడు. అతనికి తెలంగాణా ఉద్యమంలో ఒక విప్లవం కనిపిస్తుంది. క్రాంతి సంస్థలో అధ్యక్షుడు, మరికొందరు వేర్పాటు ఉద్యమం గుర్తైనది కాదని, మన విప్లవంలో సమైక్యత అవసరమని వివరించడంతో వేణు,

అతని అనుచరులు దాన్ని సాగనివ్వకుండా చేసారు. వి.వి కాలేజీ గ్రౌండ్సులో ఉపన్యసిస్తున్న వేణును పోలీసులు అరెస్టు చేసారు. విప్లవాన్ని పీల్చి, విప్లవాన్ని తాగి, విప్లవాన్ని తిని, బతుకుతున్న పట్నవం దైలకుపోతుంది. జనం ఇళ్ళకు చేరుకుంటారు. అందుకే '' విప్లవం రాగానే ఈ సమాజం అంతా క్షణంలో మారిపోతుందనుకోవడం భ్రమ.. విప్లవం వచ్చిన తర్వాత కూడా ఈ సమాజాన్ని నిజమైన సోషలిస్టు సమాజంగా మార్చడానికి కొంత టైమ్ పడుతుంది'' అని వేణుని చూసినప్పుడల్లా అనుకునే వాడురవి.......

యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు చేసే దుర్మార్గాలు వారి అవసరాలకోసం ఆశలు చూపించి యువతరాన్ని ఎలా పక్కదారి పట్టిస్తున్నారో రమేష్ పాత్రద్వారా బట్టబయలు చేసారు నవీన్. సెలక్షన్‌కి వెళ్ళడమే తన భావియైన రమేష్ తన ప్రొఫెసర్ చేస్తున్నది అన్యాయమని తెలిసినా నిజాయితీ పరుడైన ఒక లెక్చరర్‌పై అభాండం సృష్టించినపుడు సాక్షి అవుతాడు.

సాగర్ ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో పని చేస్తూ ఒక మహానాయకుడితో వాగ్వివాదం చేసి అతన్ని అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వమని డిమాండు చేసాడు. తనకు ఉద్యోగం రాకపోవడానికి కారణం ఆంధ్రావాళ్ళే కారణమని వాళ్ళు లేకుంటే ఏ లెక్చరరో, ఏ తహసీలుదారో, ఏ పోలీస్ సబిన్స్పెక్టరో అయ్యి ఉండేవాడినని అనుకుంటూ ప్రత్యేక తెలంగాణోద్యమంలో ఉన్న సాగర్‌కు నాయకులు మినిస్టరు పదవి ఆశ చూపించారు. ఆ రకంగా సాగర్ ఉద్యోగం సాగరంలో కలిసిపోయింది....

జీవితంలో ఎప్పుడు థ్రిల్ కోసం వెదుకుతూ, థ్రిల్ లేని జీవితం చాలా డల్ అని ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ క్యూలో నిలబడ్డ నిఖిల్కి నిధి దొరకకున్నా కనీసం డొక్కలో ఇంత తిండి లేదు. కాల్చడానికి ఒక సిగరెట్టు ముక్క లేదు. ఐనా థ్రిల్ కోసం పార్టీచేసుకుంటున్న ఒక ఫ్రెండ్ దగ్గరకు వెళ్ళి, కిక్ కోసం తాగి దాంట్లోనే మునిగి ఉస్మానియా హాస్పిటల్లో తేలాడు.

ఈ ఐదు పాత్రలే కాక ఎన్నో ఉపపాత్రలు కథను నడపడానికి దోహదమేసాయి. ఈ ఐదుగురి ద్వారా సమాజ స్వరూపం గోచరిస్తుంది. నిరుద్యోగ సమస్యనుండి ఉత్పన్నమైన వేర్పాటు ఉద్యమాన్ని ఆధారంగా తీసుకొని రచించిన ఈ నవలలో అతివాద వామ పక్ష ఉద్యమంకూడ చోటు చేసుకుంది. ఈ నాటి యువతరాన్ని వేధిస్తున్న అనేక రాజకీయ ఆర్థిక, సాంఘిక సమస్యలతో బాటు అడుగడుగున ముళ్ళ పొదలో నిండిన నేటి సమాజం దీంట్లో కనిపిస్తుంది. యువత ఒక లక్ష్యం లేకుండా ఎందుకుంటారా? అని ఆలోచింప చేసే నవల ముళ్ళ పొదలు.....

" ఈ ప్రత్యేక తెలంగాణోద్యమం ఒక పాలపొంగులాంటిది. సెలయేరు పరుగు లాంటిది. దీని వెనుక ఒక సిద్ధాంతం లేదు. ఒక నిర్దుష్టమైన లక్ష్యంలేదు. పాలక వర్గాల పంపకాలు సరిగ్గా కుదిరితే, ఈ ఉద్యమం వెంటనే అడుగంటుతుంది. ఇది ప్రజా ఉద్యమంకాదు, ప్రజల్ని తప్పుదారి పట్టించే ఉద్యమం, ప్రజల్ని చీల్చే ఉద్యమం. తెలంగాణావాడు, రాయలసీమ వాడు అన్న సంకుచిత మనస్తత్వంతో ఆలోచిస్తున్నవారి మెదడు ఇంకా బాల్యావస్థలోనే ఉందని తెలియజేస్తుంది. దేశంలో వున్న వాళ్ళంతా మనుషులే. వాళ్ళందరు ఇంకా స్థిరంగా

వున్న ఫ్యూడల్ వ్యవస్థ చేతిలో నలిగి పోతున్న వారే ఈ విషయాన్ని ప్రభంజనం అనే పాత్రద్వారా యువకులకు తెలియజేస్తూ పాఠకులకు ఉద్యమ వైఫల్యాన్ని సూచిస్తాడు రచయిత" [10] ఈ విషయం చరిత్ర రుజువుచేసింది కూడా....

...

## కార్మిక జీవితం - పోరాటాలు

తెలంగాణలో ఉవ్వెత్తున లేచిన రైతాంగ పోరాటాలనే పథంలో మన సాహిత్యం ముమ్మరంగా వెలరేగింది. మౌఖిక, మాండలికసాహిత్యాలల్లో రచయితలు చెప్పుకోదగ్గ విజయాలు సాధించారు. మనసాహిత్యం, పేదరైతాంగంనుండి,అసంఘటిత రైతాంగ పక్షానికినుండి, గనికార్మికుల సంఘటిత శక్తిని చిత్రీకరించే పరిణామంలోకి ఎదిగింది.

ఆ నాటినైజాం తెలంగాణ పోరాటంలో కేవలం భూమి పోరాటం మాత్రమే ఉంది. కాని ఈ నాటి తెలంగాణ పోరాటం పారిశ్రామిక రంగాలకు కూడా విస్తరించింది. ఆనాడు లేని పరిశ్రమలు ఈ నాడు ఎంతో అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా తెలంగాణలో బొగ్గు పరిశ్రమ అభివృద్ధి చెందింది. సింగరేణి, గోదావరిఖని, బెల్లంపల్లి మొదలైన చోట్ల ఈ బొగ్గు తవ్వక పరిశ్రమలు ఉన్నాయి.

ఈ బొగ్గు బావికార్మికుల్లో, అధికశాతం తెలంగాణ భూస్వాముల 'భూదాహం' వల్ల భూములనుకోల్పోయి విధిలేక కార్మికులుగా మారిన వాళ్ళు. దున్నుకుంటూ బతుకు దామనుకున్న ఆ కాస్త భూమిని కూడా పోగొట్టుకొని ఊరు తరుముతుండగా బతుకు తెరువు కోసం ఈ బొగ్గుబావిలోకి వచ్చి పడినవాళ్ళు. అయితే ఈ బొగ్గుగనుల్లో పరిస్థితులు ఊహల్లో వున్న వాటికంటె దుర్భరంగా, దారుణంగా, భయంకరంగా కన్పిస్తాయి. కార్మికులకి;

'భూమికడుపులోగాలి, వెలుతురులేని వర్కింగుఫేసుల్లో, భరియరాని వేడితో రక్తమాంసాలు కుతకుత ఉడికిపోతున్నా... కాల్చిన యినుప ముక్కలపైనుండి 'సుర సుర' జారే నీటి చుక్కల్లా, కార్మికుల శరీరాల పైనుండి చెమట బిందువులురాలి పడుతుంటే, కడుపుల పేగులు నొప్పికురాగా రెక్కలు ముక్కలు చేసుకొని, మృత్యువుకోరల్లో లక్షల టన్నుల బండకింద చచ్చిన సావెరుగక, బతికిన బతుకెరుగక బొగ్గుతిని బొగ్గు విసర్జిస్తూ వాళ్ళ రక్త మాంసాల్ని టన్నులకొద్దీ బొగ్గురూపేన టబ్బుల్లో నింపడం తప్ప వారికి దోపిడి స్వరూప స్వభావాలు తెలియవు. అర్ధపూట లీవుకోసం ఒదిగి ఒదిగి అడగడం తప్ప హక్కులు తెలియవు... కార్లలో వచ్చే దొరలు బూతులు తిడుతుంటే పిడికిళ్ళు బిగించి కుత కుత లాడడం తప్ప సంఘటితంగా అదేమిటని అడగడం తెలియదు. బండ కూలి తనవాళ్ళు చనిపోతే కుమిలి కుమిలి ఏడ్వడం తప్ప కుష్ఠుకాడి సేఫ్టీ గురించి డిమాండ్ చేయడం తెలియదు' అని అల్లం రాజయ్యగారు వారిని పరిచయం చేసారు.[11]

పల్లెల్లో ఏ దొరల దౌర్జన్యాలకి బలై పోయినారో, వాటిని తప్పించుకునేందుకు పట్నం వచ్చారో అదే జులుం ఈ బొగ్గు గనుల్లో వారికి వేరొక రూపంలో కన్పించింది. ఈ పరిస్థితిని మార్చుకునేందుకు వారు సిద్ధపడ్డారు. పోరాడడం నేర్చుకున్నారు. ఈ పోరాటాన్ని కార్మికులు పల్లెల నుండే నేర్చుకున్నారు. ఆ రకంగా బొగ్గు గనుల్లో నిప్పు రవ్వలు పడ్డాయి. మెల్ల మెల్లగా నిప్పురాజుకోవడం ప్రారంభమైంది. కార్మికుల పరిస్థితుల గురించి, గాలి, వెలుతురు అనే కనీస అవసరాలగురించి, పిల్లలకు బళ్ళు, నీళ్ళు, నివాస

స్థలాల గురించి, ఖాళీ టబ్బుల సప్లయి గురించి, అధికార్లు జులుంకు వ్యతిరేకంగా, అక్రమ పద్ధతులకు వ్యతిరేకంగా సమ్మెలు చేయటం ప్రారంభించారు. ట్రేడ్‌యూనియన్ దొంగ రాజకీయాలను బట్టబయలు చేశారు. అటువంటి సమయంలోనే కార్మికులకు సంచలనం కలుగ చేసే కార్మిక పాటలు ప్రచారంలోకి వచ్చాయి.

'' పచ్చ పచ్చని పోరు బాటలు! ఎర్రని శ్రీకాకుళము!
నాడు అచ్చట రగిలిరగిలి! నేడు యిచ్చట మండుతుంది!
పోరుబాటల పోదామా! బావయో బంగారయో!
మరి ఎర్రతోవల పోదామా! ధీరుడో గనికార్మికా''

అన్న పాటతో ప్రతి కార్మికుడు తన అనుభవాన్ని జోడించుకుంటూ పాటలను రూపాంతరం చేసారు.

'' సింగరేణి కంపెనీలో సితుకబడ్డ బతుకులోడ,
ఒక్కటయ్యి నడువరో బరిగీసి నిలువరో ,

అన్న పాట ప్రతి కార్మికుని నోటిలో నానింది.

వీరు బొగ్గు బాయిలో పనిచేస్తూ తమశక్తినంతా ధారవోసి ఇవతలికి తీసే బొగ్గు సమయానికి అవసరమైనప్పుడు వారిది కాకుండా పోతుంది. బొగ్గుబావుల్లో పనిచేసే వాళ్ళ ఇళ్ళల్లో కుంపట్లోకి బొగ్గువుండదు. చుట్టూ పక్కల ఎక్కడ పడితే అక్కడ బొగ్గు కుప్పలు కనిపిస్తున్నా తమ అవసరానికి దాన్ని తీసుకునే అధికారం వారికిలేదు. తమ సృష్టించిన వస్తువే తనకు కాకుండా పోతున్న దుర్భరస్థితిలో ఈ కార్మిక వర్గం జీవించటంకన్పిస్తుంది

'' కార్మికుడు సామాజికమైన కార్యక్రమం ద్వారా ఉత్పత్తి చేసిన వస్తువు ఉత్పత్తి పూర్తి కాగానే తనదికాకుండా పోతుంది యజమానికి చెంది లాభాలు తెచ్చి పెడుతుంది. తాను తయారు చేసిన వస్తువుని కార్మికుడు తానే కొనవలసి వస్తుంది. అంటే వాడకం దారుగా, అంటే తన దానికి తాను దూరమై, తనదే తనకు పరాయిదై పోతుంది. పైగా అలా అయ్యేకదాని అధికారానికి తానే బలి అవుతున్నాడు. లేదా లోబడక తప్పటంలేదు. అది తన చెయ్యిదాటి తనదని చెప్పుకోదగిన స్వతంత్రతను కోల్పోతుంది. శ్రమ ఫలితం యజమానికి లాభాన్ని, ఉత్పత్తిదారునికి నష్టాన్ని కల్గిస్తుంది.[12]

ఈ దారుణాల్లోనుంచి పుట్టినవే కార్మికపోరాటాలు; తమ సమస్యల పరిష్కారానికి అక్కడి బొగ్గు బావి కార్మికులు సమ్మెలు కడుతున్నారు. కార్మిక గనుల్లో యజమానుల, కార్మిక వ్యతిరేక ధోరణిని, ట్రేడ్‌యూనియన్ల యాజమాన్య అనుకూల విధానాన్ని నిరసిస్తూ, వ్యతిరేకిస్తూ సమ్మెలు చేస్తూ పురోగమిస్తున్నారు. ఈ పోరాటాలు పోలీసులనిర్బంధం మధ్య సమ్మెలను కొనసాగించడాన్ని, విజయాలను సాధించడాన్ని బలపరిచాయి. అయితే ఈ విజయాలు శాశ్వతమైనవి కావని యాజమాన్యం, ప్రభుత్వం, పోలీసులు వాటిని భగ్నంచేసే ప్రయత్నాలు జరుగుతాయని కార్మికులకు తెలుసు. అందువల్ల తమపోరాటం చివరగా కార్మిక రాజ్యం వచ్చేవరకు కొనసాగుతుందన్న అవగాహనతో దీర్ఘకాలిక పోరాటానికి కార్మికులు సన్నద్ధమై ఉండాలనే అంశంతో అనేక కథలు, నవలలు వెలువడ్డాయి. కథలు వచ్చినా 1985 వరకు బొగ్గుగనుల కార్మిక జీవితం నవలా సాహిత్యంలో ప్రవేశించలేదు'' సింగరేణి కార్మికుల

ఈ అన్నిరకాల పోరాటాన్ని అందులోని ఆటుపోట్లను బయటి ప్రపంచానికి తెలియచేయాలని..
పోరాటంలో తలెత్తుతున్న అన్ని రకాల సమస్యల స్వరూపాన్ని అర్థంచేసుకోవడానికి, తమ సోదరులకు అర్థంచేయించాలనే లక్ష్యంతో చాలాసాహిత్యం వచ్చింది. అందులో నవలకూడా! ఈ నవలలు కార్మికుల గుండె చప్పుళ్ళు, కార్మికుడు ఒక్కడూకాదు, ఇద్దరూ కాదు, వేలాది కార్మికుల ప్రతిరూపం, జీవితం వాళ్ళకు పోరాటం నేర్పింది. పోరాటం వాళ్ళను రచయితలను చేసింది.'' [13] ( అల్లం రాజయ్య, సింగరేణి కథలు- పే. )

శ్రమబ్రతుకులో ఒక భాగం ఎలా అయిందో, మనజీవితాల్లో ఎలా ఇంకి పోయిందో శ్రమదోపిడి కోరలా విస్తరించిందో తెలిపే నవలలు ఆర్. యస్. ప్రసన్నకుమార్‌గారి 'నల్లవజ్రం' జాతశ్రీగారి 'సింగరేణిపండుతోంది' ఈ నవలల్లోని ఇతివృత్తమంతా కార్మిక సమస్య ప్రధానంగా గైకొని చిత్రించిన నవలలు. ఈ నవలల్లో అనారోగ్య వాతావరణమైన బొగ్గుబావుల్లో పనిచేసి శారీరకంగా మానసికంగా ఓపికలను కోల్పోతూ రక్షణలేని పని విభాగాల్లో పనిచేస్తూ, ప్రమాదాలకు గురౌతూ ప్రాణాలను కూడా కోల్పోతుంటారు. చివరకు తమ భద్రత కోసం బ్రతుకు కోసం విముక్తికోసం పోరాటమార్గాలను పట్టిన కార్మికుల స్వభావాన్ని చూసాము.

నల్లవజ్రం రచయిత బొగ్గు గనుల్లో సగటు కార్మికుడు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఇతివృత్తంగా తీసుకున్నారు. ఈ నవలలో ముఖ్యంగా జీవితంలోని పెనుగులాట కనిపిస్తుంది. వారి జీవితం కన్నీళ్ళతో తడిసి ఉంది. నెత్తురు, చెమట కలిసికనిపిస్తుంది. వారి ' బ్రతుకు అనేక కష్టాలమధ్య దుమ్ముధూళి బొగ్గుపెళ్ళలమధ్య గొంతుదాకా కూరుకు

పోయిన గని కార్మికుని లాగా ఉంది. అందులోనే పెనుగులాట వెతుకులాట ఉన్నాయి ఈ రచయిత వారి జీవితాన్ని బ్రతుకు చేన్ల నుండి నల్లరేగళ్ళనుంచి, అడవినుంచి, గాలి నుంచి, వెన్నెలనుంచి పందుల గుడిసెల మురికి కూపంలోకి మందువాసన, రాకాసి బొగ్గు పొక్కలోకి తోయబడింది. వారి బ్రతుకు ఊపిరాడని యంత్రాల మధ్య నలిగి చెమటలోకి రక్తంమరిగే బొగ్గు పొరల్లోకి వలసవచ్చింది. అని వారినిపరిచయం చేసారు.

సాదాసీదా పల్లె జీవితంనుండి వచ్చిన శంకరయ్య తన కాళ్ళు గుంజడానికి తన ఇంటికి బొగ్గుభావి దూరంగా ఉండటమేకారణ మనుకున్నాడు. శంకరయ్య కాళ్ళ రెక్కలు గుంజుతున్నందుకు కంపెనీ ఏరియా హాస్పటల్కి వెడతాడు.

ఈ గని కార్మికులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు కూడా సరిగా ఉండవు. ఉదాహరణకి ఆసుపత్రిలో వివిధ రోగాలతో, బాధలతో లైనులో నుంచున్న సామాన్య కార్మికుణ్ణి కాదని ఆఫీసరు, వారి పరివారాన్ని చూసి, వారితో గంటలకొద్దీ బాతఖాని పెట్టే డాక్టర్లు, తమకనీసమానవతా ధర్మాన్ని, వృత్తి ధర్మాన్ని మరిచిపోవడం జరుగుతుంది. (పేజీ 12, 13) వారి దృష్టిలో కార్మికుల జీవితాలకు అసలు విలువే లేకుండా పోయింది. శంకరయ్య దగ్గర బావికి బదిలీ కావడానికి అసిరకాల లీడర్లనూ చెప్పుకున్నాడు. లీడర్లు 'కర్రవిరుగదూ పాముచావదు' అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. ఆ విషయాన్ని కదిపినప్పుడు '' ఎద్దు ఎగురంగనే గంటెగురాదివయ్యా!' (పేజీ- 40) అంటూ నానుస్తుంటారు. మొదట బావిపనికి సైకిల్ తొక్కడమే గగనమౌతున్న శంకరయ్యకు యూనియన్ ఆఫీసు చుట్టూతిరగడం వల్ల మరింత శ్రమ పడవలసివచ్చింది. ఐనా ఫలితం శూన్యమయింది.

చివరకు మేనేజరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు శంకరయ్య నెత్తురు ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. ఇతర కార్మికులు ఇవ్వకూడదు అనిచెప్పినప్పుడు "ఇస్తే ట్రాన్స్‌ఫర్‌వేయించవత నన్నాడే'' అని వెల్ఫేర్ ఆఫీసర్ చెప్పిన విషయాన్ని వాళ్ళకు తెలిపాడు. కార్మికులందరూ ఆలోచించి ఒప్పుకుంటారు. చివరకు తన రక్తమిచ్చినా ట్రాన్స్‌ఫర్‌ను సాధించుకోలేక పోయాడు నెత్తురిచ్చిన ఆరు నెలలకు కూడా తన సంగతి ఏమీ తేలక పోయే సరికి కార్మికులందరు అతనికి అండగా నిలబడి తమలో ఒకనిగా కలుపుకున్నారు. శంకరయ్యగుర్తైన మార్గమెంచు కొని పిడికిలెత్తే సరికి బావి బంద్యైంది. వాదనకుదిగిన పోశయ్య, శంకరయ్యను పోలీసులు కట కటాలలోకి తోసారు. అన్యాయంగా వాళ్ళని జైల్లో వేసారని వారిని బావి మీదికి తీసుకు వచ్చి విడిపెడితేనే తప్ప, బావులకు దిగేది లేదని తెగేసి చెప్పేసారు.'' చిలికి చిలికి గాలివానైంది. గాలివానపెద్దదయింది. సమ్మె మొదలైంది.

ప్రతిరోజూ మూడు బదిలీలు, వేలమంది కార్మికులతో కల కలలాడే ఈ బావులు వెల వెల బోయాయి. అధికారుల యూనియన్ లీడర్ల మాటలు ఎవరూ లక్ష్యపెట్టలేదు. వాల్‌పోస్టర్లతోటి, కరపత్రాలతో వెంట వెంట సమాచారము బావులపైకి చేరుస్తూ ఎప్పుడూ లేనంతగా ఉద్రిక్తతను కార్మికులు కలిగియారు. ఆశ చూపించిన యూనియన్ డెలిగేట్‌ని పట్టుకొని కార్మికులు బాట్ల దండ మెడలో వేశారు. ఇట్లా ఏడు రోజులు సాగిన ఈ సమ్మె వల్ల అధికారులు నష్టపోయారు. అయిష్టంతో కార్మికులను వదిలేయాలని నిర్ణయించారు. ఈ రకంగా సాదాసీదా పల్లె జీవితం నుండి వచ్చిన శంకరయ్య ఆ తరువాత కార్మికులతో కూడి సంఘటిత శక్తిగా మారాడు. జైలోనికివెళ్ళిన శంకరయ్యలో చాలా మార్పు వచ్చింది.

మనందరం ఏ పల్లెలనుయో పుట్టెడు బండకిందికి బతకనీకొచ్చినం. గాబాయే మనందరికి బువ్వపెట్టి నట్టింగనే బుద్దినేర్పింది. పోలీస్‌స్టేషన్‌లో పదిమందిని చూసిన శంకరయ్యకి లోకం తెలిసొచ్చింది. అతని పరిస్థితి కొండనాలుకకు మందుకావాలని పోతే ఉన్ననాలుక ఊడింద న్నటయింది. పిల్లి పట్టిన కోడిపిల్ల తీరుగ ఉన్న శంకరయ్య తరువాత భయాన్ని మరిచిపోయాడు. అతనికి చదువుకోవాలన్న తపన కూడా కలిగింది. అతనికిప్పుడు తనకాళ్ళు గుంటుడు ఒక సమస్య కాదు " శంకరయ్య ఇప్పుడు ఒక్కడుకాదు. కాళ్ళు గుంటడానికి, ట్రాన్స్‌ఫర్‌కు ఉన్న సంబంధంఠాక అసలు కిటుకేదో అతడు తెలుసుకున్నాడు. తనమూలుగుల్ని పిప్పిచేసున్న రాకాసి బొగ్గు యజమానులకు ఎనలేని లాభాలు తెచ్చి పెడుతుదని గ్రహించాడు. చుక్క చెమట పడనకుండా సర్వసం వదలనూ హస్తగతం చేసుకొంటున్న శక్తులపై అతడు పిడికిలి బిగించాడు. అతడొక సంఘటిత కార్మిక శక్తిగా మారాడు " కార్మికులందరికీ శంకరయ్య కళ్ళు బొగ్గు పెళ్ళల మధ్య అగ్గిలాగా కనిపిస్తున్నాయి. శంకరయ్యకు ఇప్పుడు కార్మికుల నిజమైన సమస్య ఏంటో తెలిసి వస్తుంది. సంపదను పుట్టించే వర్గం తామైతే, ఆ సంపదను అనుభవించే వర్గం వేరొకరని తెలుసుకున్నప్పుడు, తామందరూ ఒక సంఘటిత శక్తిగా మారాలనుకున్నప్పుడు అతని మనస్సు కడిగేసినట్లని పించినవ్వుతాడు. ఆ నవ్వు సవత్సరాల తరబడి పేరుకుపోయిన మురికి చెత్త పెద్ద వరదలో కడిగివేసినట్టుగా, స్వచ్ఛంగా, హాయిగా కనిపించింది శంకరయ్య స్నేహితులకు!

పవన్‌కుమార్‌గారు వర్గాల పరస్పర సంఘర్షణ పరిస్థితులను, ప్రజల చైతన్యాన్ని అది ఏ విధంగా మారుతుందో తెలియచేసారు ఈ నవలలో. ఈ నవలని పరిచయంచేస్తూ 'అభ్యుదయ'లో ఒక విమర్శకుడు గని కార్మికుల సమస్యలను విదితయేస్తూ ట్రాన్స్‌ఫర్ సమస్య అంత బలమైంది కాదనిచెబుతూ, ఒక్క శంకరయ్య ట్రాన్స్‌ఫర్ విషయంలో గొడవ జరిగి సమ్మె చేసేంత పరిస్థితి రాదని, ఇది చాలా అవాస్తవికంగా ఉందని రాశారు.[14] నాయకత్వం లేకుండా సమ్మె జరగడం నవల్లోనే జరుగుతుందన్నాడు. అయినా యూనియన్‌లో ఉన్న కార్మికుల సమస్యలలో శంకరయ్యది చిన్న సమస్యే కావచ్చు అయితే అన్ని సమస్యలకూ పరిష్కారాలు ఒకే విధంగా ఉండవు.

సమస్య చిన్నదా, పెద్దదా, అన్నది సమస్య కాదిక్కడ, ప్రతీ విషయాన్ని సమస్యగా చేస్తున్న యాజమాన్యాన్ని ఎదుర్కొంటున్నారు. 'వేల్పులు' గారు ట్రాన్స్‌ఫర్ విషయమే చాలా చిన్నదని, దానికి సమ్మెచేయడం అవాస్తవికంగా వుందని రాసిన దానికి ప్రతి స్పందించారు ప్రభాకర్‌గారు. వీరు తన వ్యాసంలో సమ్మె చేయటం సమస్య ఉత్పన్న మవుతున్నప్పుడే జరుగుతుందని ఒక చిన్న యదార్థ సంఘటనని పేర్కొన్నారు. సింగరేణి బొగ్గుగనుల్లో ఒక కార్మికుడు అపాన వాయువు వదిలిన నేరానికి యాజమాన్యం అతన్ని ఎంత హింస పెట్టారో చెబుతారు. దానికి నిరసనగా కార్మికులందరూ యాజమాన్యం బాసిజాన్ని ఎదుర్కొనేందుకు సమ్మె చేసారు. ఇది చాలా చిన్న సమస్య. శంకరయ్య ట్రాన్స్‌ఫర్ 'పెద్దదే'. అందుకే ఏ ఒక్కరి నాయకత్వము లేకుండానే చైతన్యయుతంగా సమిష్టి నాయకత్వంతో అప్పటి కప్పుడు వివిధ విషయాలపై జరిగిన సమ్మెలు

సింగరేణి చరిత్రలో చాలా వున్నాయి. అయినా నాయకత్వం లేకుండా సమ్మె జరగుతుందనే సూత్రీకరణ నవలలో చిత్రీకరించడం అసహజంగా వుంది.

'' శంకరయ్య ట్రాన్స్ఫర్ సమస్య సమిష్టి సమస్యకాదు '' అన్నారు పెద్దలు! ప్రతివ్యక్తిగత సమస్య కూడా సామాజిక సమస్యలో భాగం అనీ, ప్రతి సామాజిక సమస్య కూడా వ్యక్తిగత రూపంలోనే వ్యక్తీకరణ వుంటుందని మార్క్సిజం చెప్తుంది. దానికి ఉదా॥గా ప్రభాకర్ గారు పత్తిరైతుల ఆత్మహత్యల ఉదంతాన్ని పేర్కొన్నారు. ఈ వ్యక్తి పోరాటాలే సామాజిక సమస్యలై కూర్చున్నాయి.

ప్రపంచం అంతా సమిష్టి సామాజిక సమస్యలను తీసుకొని పోరాడినందుకే మనదేశంలో కూడా ప్రసూతి సెలవులు, పిల్లల పెంపక కేంద్రాలు, ఏర్పాటు చేసారు. భార్యా భర్తలిద్దరూ సాధ్యమైనంత వరకు ఒకే ఊరికి ట్రాన్స్ఫర్ చేయాలని, సెలవులు మొదలైన విషయాల్ని పరిశీలించారు. కార్మికులు, ఉద్యోగులు కల్పి ఈ విజయంసాధించారు.

ఏది ఏమైనా బొగ్గుగని కార్మికులు బొగ్గుగనుల్లో ఏరకంగా సంఘటిత శక్తిగా మారాలో ' నల్లసూర్యం ' నవలలో చూపించారు రచయిత. యం.వి. సుబ్బారావు ఈ నవలను ' ఒక్కరినుంచి మందిలోకి ' అనేపేరుతో పరిచయం చేసారు. '' కార్మికుల శరీరం రాకాసిబొగ్గుతో ఇడిచారిపోయింది. నెత్తురులో కలిగలిసి పోయింది. అంటే శ్రమ బతుకులో ఒక భాగం ఎలా అయిందో మన జీవితాల్లో ఎలా ఇంకిపోయిందో ఈ నవల తెల్పుతుంది.'' అంటూ బొగ్గుగని కార్మికుని జీవన క్రమానికి, శ్రమదోపిడికి ఒక క్రమం యంత్రాంగం, పద్ధతి, రాజకీయంతో కల గలిసి పోయిందని వివరించారు. ఈ బొగ్గుగని

కూడలి గనిలోని బొగ్గు పుట్టేప్పుడు కడుపుచించుకు పుట్టిన శిశువులా డొక్క చీల్చుకుని మరేపుడుతుంది. ఆ సమయంలో కార్మికులు ఎంతో అలజడి, ఒత్తిడిని సృష్టిస్తారు. ఆ సృష్టి కార్యంలో బలవంతపు కాన్పులో పాల్గొనే వెత్తేరు యాజమాన్యం, ఆఫీసర్లు మేనేజర్లు, ఇంజనీర్లు మొదలైనవారంతా ఒక వర్గమైతే ఓవర్‌మెన్‌లు, సమస్త వృత్తులవాళ్ళు, ఫిల్లర్లు వేరొక వర్గం. ఈ రెండు వర్గాల పరస్పరం సంఘర్షించుకునే శక్తులు. ఇది ప్రధానరంగం, దీనికి అనుబంధంగా ఆస్పత్రులూ, బ్రాందీషాపులూ, సారాదుకాణాలు, గుడిసెలు, నాళ్ళు, కర్వార్లు, పిల్లల చదువులు, బదులు ఇలా ఈ సమస్యల హారం కళ్ళ ముందుండి చూసే వాళ్ళకి 'ఓ సత్యజిత్‌రే' సినిమాలా ఉంటుందని పేర్కొన్నారుసుబ్బారాజు గారూ.[15]

బొగ్గు పెళ్ళ ఇంధనంగా మారి దానికి విద్యుత్ కార్ఖానాలు, మరలు, సేలు, యంత్రాలు, ఎలా అవసరమో అలాగే కార్మిక శక్తి సంఘటిత పడి ప్రశ్నించడం, ఎదిరించడం నేర్చుకోవాలి. దానికి వారికి సరియైన ప్రాపంచిక దృక్పథం రావాలి. ఇటువంటి ఉద్దేశంతో రాసిన నవల భాష, సామెతలు 'నల్ల వజ్రం' దానిలో తెలంగాణా సంభాషణల్లో చోటుకుని నవలని రక్తి కట్టించారు.

<u>సింగరేణి మండుతోంది:</u>

ఈ నవలలో ఆస్తి అందరిది, బాధ అందరిది. ప్రతి కార్మికునికి బొగ్గు గనుల్లో పనిచేయడం వల్ల తమ బతుకులు ఏరకం కల్లగొట్టబడుతున్నాయో తెలుసు. నవలలో ఒక పాత్ర అంటూ లేదు పరిచయం చేయడానికి! ఎందరెందరో మనకళ్ళముందు

కన్నీయి వారి విషాధ గాథలను వినిపిస్తారు. అందరూ పేదలే. ఆ పేదలే నిజాంరాజులో, దేశ్‌ముఖ్, జమిందారుల దోపిడిలో నలిగిపోయిన పేదలు, తెలంగాణ పేరభూముల్లో, కూటికోసం కూలి పేరుతో వెట్టి బతుకులు వెళ్ళదీసిన పేదలు, అధికారుల అహంభావాల్లో, కట్టు బానిసలుగా హాహాకారాలు చేసిన పేదలు. ' వారే తెలంగాణా అడవుల్లో, అరుణ పతాకపు సారధ్యంలో నిజాం నిరంకుశత్వానికి నీళ్ళు దొరక్కుండా చేసిన పేదలు, రైతాంగ సాయుధ పోరాటంతో కోటల గోడల్ని గజ గజలాడియిన పేదలు, ఆ పేదలే బొగ్గు గనుల్లో, కూలీలైతుకు కూడుస్తున్నారు. వారు తమకి జరిగిన, జరుగుతున్న అన్యాయాల్ని చూస్తూనే వున్నారు. వారి జీవితాలపై పాటలు కట్టుకుంటున్నారు. పన్ను చేసుకుంటూ పాటలు పాడుకుంటున్నారు. ఈ కార్మికుల పాటల్లో, బొగ్గు గనుల్లో, పని చేసే కార్మిక జీవితం తొంగిచూస్తుంటుంది. ఉదాహరణకు:-

కోలే కోలోయన్న కోలో
కోలే కోలోయన్న కోలో
సింగరేణి కొలువు చూడరో - కోలో

బదిలీ మజ్దూరు బతుకు వద్దురో '' అన్న పాట మజ్దూరు బతుకును భావంలో ప్రకటిస్తాడు. తనకు విశ్రాంతి లేదూ తన శ్రమకు విలువలేదని చెప్తూ.

'' ఆరుష్ఫర సేదిని - అన్నమున్న తినకుండ
గుసకొడూ, - బదిలీకి నుస్టొతే
డ్రైమయిపోయిందని - మజ్దూరన్నో, మజ్దూరన్నా
నీకు చార్జిటూ, సస్పెండూ -'' అని తన బతుకును, తన గుండెల్లో,

మండుతున్న ఆవేదనను, ఉడుకుగాన్ని, జీవిత సారాన్ని పాటలో దింపి నింపాడు. వెట్టికి ఎలా బలై పోతున్నారో చెప్తూ వెట్టి పనని వాడి గతిని '' బాయెనుదొరవకుండ ' సారని పిలిచావో కిందమీద జూడ బట్టి - ఎట్టి పనులు చెప్పబట్టి టిఫిన్నసే కడుగమంటడూ కొట్ట దుమ్ము దులిపిసుడూ సెయ్యా నసే నువ్వంటె - ముచ్చారన్నా,- ముచ్చారన్నా ముచ్చటిప్పులునేకు'' అనే వ్యంగ్యంతో పాటు, ఏడుపు, కసి, ఆరాటం, పోరాటం కలగలిసిన పాటలో వివరిస్తారు.

అయితే ఎప్పటికీ కాలం ఒకటిగా వుండదు కార్మికులకు అధికార్ల జులుం తెలిసొచ్చింది. దీన్ని అదుపు చేయకపోతే బతుకు వుండదన్న ఆలోచన వచ్చింది. వేళ్ళలో పిరికి తనం పోయి ఐక్యత పోరాటాన్ని సాగించేందుకు అడుగు వేసారు. ఎక్కడ చిన్న నిప్పు పడ్డా బాధలు రగులుకుంటూనే వున్నాయి. అధికార్లు ఎక్కడ కన్నెర్ర చేసినా పిడికిళ్ళు బిగిస్తూనే వున్నారు. ఏ చిన్న కార్మికుని కంట నీటిచుక్కనా కార్మికులందరూ సంఘటిత మవుతునే వున్నారు.

'' పోరాటం చెయ్యనిదే
పనిదొరకని దేశంలో
దగాకోరు, దోపిడోళ్ళు
దాగున్నరు దేశంలో
మన రాజ్యం రానిదే మనకష్టం దక్కదురో '' అని పాడుకుంటూనేవున్నారు.

శ్రామిక కార్మికుల సంఘటిత శక్తిని చూస్తూ యాజమాన్యం బెంబెలెత్తి పోదు. కాగా మరింత మండుకొస్తుంది. కొత్త ఎత్తుగడలతో, ఉత్తుత్తి సంక్షేమ పథకాలతో, విభజించి, పాలించు అనే వైఖరితో, పొగడ్తలతో, చిల్లర సదుపాయాలతో కార్మికుల్ని అదుపులో

వుండడానికి ప్రయత్నిస్తూనే వుంది, కార్మికులు న్యాయం హక్కులని ప్రశ్నించినప్పుడల్లా యాజమాన్యం దాన్ని అంగీకరిస్తున్నట్లు నటిస్తుంది. కాని మరో విధమైన ఎత్తుగడలతో నాయకత్వంలో వున్న కార్మికుల్ని చిక్కుల్లో పడేస్తుంది. వారిని లొంగదీసుకునే ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. అది సాధ్యం కాకపోతే ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడదు.

ఇటువంటి పరిస్థితుల్లో, తమ జీవితాల్తో ఆడుకుంటున్న యాజమాన్యాన్ని, కార్మికుల్ని నవలలో పరిచయం చేసారు జాతశ్రీగారు. 'ఏజాతి చూసినా ఏమున్నది గర్వకారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణత్వం' అని శ్రీ శ్రీ అన్నట్లుగా కార్మిక జీవితాల్లో ఏ పరిస్థితులుంటాయో నవలల్లో కూడా అవే పరిస్థితులు నెలకొన్నాయి.

రాజయ్య, రాంబాబు, సీతయ్య వీరందరూ బొగ్గు తిని బొగ్గు పీల్చి, బొగ్గు విసర్జిస్తూ బతుకుతున్న వాళ్ళే. వాళ్ళు స్పార్టకస్‌లా, ఓమర్ ము క్తార్‌లా, భగత్‌సింగ్‌లా, తెలంగాణా గెరిల్లాల్లా, బతకకుండా తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలుగా నిజాం నిరంకుశపాదాల క్రింద, నలిగిపోయిన 'తెలంగాణ'లో భోపాల్, ఢిల్లీలో 'సిక్కులా' చిక్కి చిక్కి మంటూ బతకాలి. ఇదే యాజమాన్యం కోరిక, ఈ వర్గం కార్మికులు చస్తూ, తాను బతకాలని కోరుకుంటుంది. దానికి వ్యతిరేకంగా కార్మికుడు ఒక శక్తిలా ఆవేశంలా, ప్రచండ ప్రవాహంలా, విద్యుత్ శక్తిలా, జయంకోసం పరుగులు పెడ్తూ వస్తున్నాడు. ప్రశ్నిస్తూ, పిడికిలి బిగిస్తూ నడుస్తున్నారు. అందుకే 1981 ఏప్రిల్‌లో మొదలై జూన్ నెలదాకా సాగిన56రోజులు దీర్ఘకాలిక సమ్మె ఒకెత్తు, తాము తటాపెమ్ముసుకింద పడేస్తే దేశంలోని రైళ్ళు, విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు ఆగిపోతాయని ఈ సమ్మెనుండి కార్మికులు తెలుసుకున్నారు. అంతే కాదు తమ సమస్యలు విడిగా లేవని భారత దేశ పీడిత ప్రజానీకం

అందరితో ముడిపడి వున్నాయని తెలుసుకున్నారు.[17] (అల్లంరాజయ్య ముందుమాట బొగ్గుపొరల్లో, పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టిందని, పుడుతుందనే గ్రహించారు.)

మొదట్లో చెప్పినట్లు, ఈ నవలలో ముఖ్యమైన పాత్రలు, సన్నివేశాలు, లేవు అసలు నవలకుండాల్సిన ఇతివృత్తం లేదు. అందుకే నవలను పరిచయంచేస్తూ ఎన్' "మంచి రచనకు మంచి వస్తువొక్కటే సరిపోదని, ఆ వస్తువును కళగా మార్చటానికి కావలసిన శిల్పం రచయితకుండాలని, ప్రక్రియకు అనువైన శిల్పాన్ని పోషించలేకపోయినప్పుడు ఆ రచన ఎంత ఘోరంగా విఫలమైపోతుందో ఈ 'సింగరేణి మండుటెండ' మరోసారి రుజువుచేసింది" అన్నారు.[18] (అభ్యుదయ, పేజి )

ఈ నవలలో పాత్రల ద్వారా, సంఘటనలద్వారా, విషయాన్ని చెప్పటం జరగలేదు. పాత్రలు, సంఘటనలుచాలా తక్కువగా కన్పించి రచయితే విషయాలన్నీ వాచ్యంగా చెప్పటంవల్ల ఈ నవల ఒక సుదీర్ఘమైన కరపత్రంలాగా, ఉపన్యాసంలాగా కన్పిస్తుంది. కార్మికులపైన అపారమైన సానుభూతితో, వాళ్ళతో తిరిగి, వాళ్ళతోపాటు పనిచేసి, వారి జీవితాన్ని కూలంకషంగా చర్చించానని తను ఎంతో వ్యథనంతో ముందుమాటలో చెప్పుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఈ నవల్లో, ఏ ఒక్క పాత్ర మన మనసుల్లో నిలిచి పోదు. అసలు పాత్రంటూ వుంటేగా నిలిచిపోవటానికి!

ఈ నవలను మొట్టమొదటి బొగ్గుగని కార్మిక నవలగా చెప్పుకున్నారు. అయితే పవన్‌కుమార్ రచించిన 'నల్లవజ్రం' కూడా మొట్టమొదటి నవలగా, పేర్కొన్నారు, ప్రచురణ సంవత్సరాన్ని బట్టి 'నల్లవజ్రం' మొట్టమొదటి అని చెప్పుకోవచ్చు.

అది 1987 కాగా ఈ నవల 88 ఈ రెండింటికీ నాలుగు నెలల తేడా వుంది.

'నల్ల వజ్రం' లో కథ వుంది, ఒక సమస్య వుండటం, ఆ సమస్య కీలకమైన పాత్ర వహించటం, తద్వారా వ్యక్తి చైతన్యం కాకుండా సమిష్టి చైతన్యంపొందడం చూస్తాం. ఈ నవలో రచయితకి వర్గపోరాటంగురించి, సామ్య వాద సిద్ధాంతంగురించి, వర్గదృక్పథ గురించి స్పష్టమైన అభిప్రాయాలున్నా అవి నవలలో చూపించలేక పోయారు. ఒక నవలగా మలిచే నేర్పులేదని ఈ నవల రుజువుచేసిందని పేర్కొంటూ దానికి ఉదా॥ వాచ్యంగా తన అభిప్రాయాల్ని ఈ నవలలో ఎలా వివరించారో తెల్పారు 'ఎన్'గారు

బొగ్గుపొరల్లోంచి వెలువడే వేడి, దుమ్ము, దుర్గంధ వాయువులు, కార్మికుని రక్తాన్ని ఉడుకెత్తిస్తాయి, కలుషిత మౌతుంది. ఊపిరి తిత్తులు చెడిపోతాయి క్షయ, ఉబ్బసం తదితర దీర్ఘ రోగాల్లోకి దిగజారి ఒక్కసారే చావకుండా రోజూ కొయ్యెం కొయ్యెం చనిపోతుంటారు..."[19] ఈ వాక్యాలు బొగ్గు వల్ల జరిగే అపాయాలు ఏంటి? అన్న ప్రశ్నకు జవాబుగా వుంది, ఇవే మాటల్ని ఒక సంఘటనను కూర్చి ఒక పాత్ర చేత మాట్లాడియినట్లు రాస్తే సన్నివేశం రక్తి కట్టేది. సహజత్వయొట్టుపేసుకునేది. ఎన్నిసార్లు తిరగ రాసినా వేరిన నవల తీరికే సంతృప్తి కరంగా లేదని రాస్తూ' "గుర్రాల మీద కుక్కలమీద, జన్ములమీద, మయూఖండలమీద, చేరలమీద, మంత్రతంత్రాలమీద, ఘోరంగా పరిశోధన చేస్తూ గిమిక్కులుచేస్తూ, తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేస్తున్నామనే భాద్యతారహితమైన ప్రకటనలతో ప్రజల అమాయకత్వాన్ని ఉబ్బిగా మార్చుకుంటూ తెలుగు సామాజిక జీవితాన్ని శక్తికొలది కలుషితం చేస్తున్న కిరాయి రచయితలు పుట్టుకొచ్చిన ఈ తరుణంలో" ఈ నవల పుట్టిందని చెప్పారు.[20] అయితే ఆ నవలలోనూ ఎంత

అసభ్యం వున్నా కథ, ఇతివృత్తం, పాత్రలు, సంభాషణల్లో - దేంట్లో ఏదో ఒకటి మన మనస్సుకు హత్తుకు పోతాయి. ఈ నవల్లో అటువంటి ఏవీ లేనందువల్లనే ఒక నవలగా మాచే పేరు గానీ, సంయమనంగాని ఆయనలో లేదని ఈ 'సింగరేణి మండుతోంది' రుజువు చేసిందనే విమర్శకు గురికాబడ్డారు రచయిత.

తెలంగాణ కార్మిక జీవితంలో మరొక ముఖ్యంగా బీడీల పరిశ్రమని చెప్పుకోవచ్చు. తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాదు, ఆదిలాబాదు, మెదక్, కరీంనగర్ జిల్లాలలో బీడీల పరిశ్రమలు నెలకొని వున్నాయి. ఈ జిల్లాల్లో నాలుగు లక్షలకుప్పైగా బీడీ కార్మికులున్నారు. ఈ కార్మికుల్లో చాలా మంది స్త్రీలే.

అన్ని పరిశ్రమల్లో వున్నట్లే ఈ పరిశ్రమల్లోనూ కుట్రలు, మోసాలు జరుగుతున్నాయి. వీరికోసం ప్రభుత్వం కనీస జీతాలను నిర్ణయించింది. సెలవు, బోనసు, వైద్య సదుపాయాలు మొదలైనవి ఇచ్చింది. కానీ ఆచరణలో కార్మికులకు ఇవి అందుబాటులో లేకుండా చేసారు. యాజమాన్యం, యూనియన్లు కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యానికి అనుకూలంగా వుండటంతో బీడీ కార్మికుల ప్రయోజనాలు ఏవి నెరవేరటంలేదు. వారందరూ కలిసి ఒక సంఘటిత శక్తిగా రూపొంది తమ ప్రయోజనాలకోసం సమ్మెలు కట్టడానికి నిర్ణయించుకున్నారు. పోరాటాలు చేయడానికి నిశ్చయించుకున్నారు. ఈ కార్మికుల్లో అధికశాతం స్త్రీలే కాబట్టి వారి సమస్యలకోసం పోరాడారు. ఇటువంటి దశలో ఉన్న కథలు వచ్చాయి. బీడికార్మికులు పోరాట మార్గంలోకి అడుగుపెట్టే ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకొని 'ఆకలితీర్మానం' రచింపబడింది. ఈ కథలో సగటంగా తమకష్టాన్ని,

ఆకలిని వాళ్ళమీద జరుగుతున్నదోపిడిని, పీడనని చిత్రిస్తుంది. ఇది కథ కాదు. నిజం అనిపిస్తుంది వాళ్ళ జీవితాల్ని లోతుగా పరిశీలించినపుడు, వీరిని కదిపితే '' మాకింకో బతుకులేదు. నిద్రపోతున్నా, తిండి తింటున్నా, ఏ పనిచేస్తున్నా మాకొకటేయావ. బారబపేలోపల ఆకంతపోతంగ కత్తిరియుకొని, ఇంట్ల పనంత చేసుకొని ఖార్ఖానాకు పోవాలె. యాలన్కు పోకుంటే లైన్ల ఎనకబడ్తం. లైన్ల ఎనకబడ్తె ఎండల అట్లగనే గంటలు గంటలు నిలబడాలె. మున్షీ ఏమంటడో, బీడీలు సరిగ రాలేదంటడో, ఇసిరి కొడ్తడో? ఇదేగుబులు, ఇదేయావ! ఇంకోధ్యాసలేదు, మా బతుకే బీడి అసుంటుదయింది. ఎంతచేసిన బీడీలు, గుల్లకట్టలు, కత్తిరింపులుపోంగ మిగిలింది చేతికొచ్చేది నోటికిసాలదు. నోరుదెరిచి అడిగితె మమ్ముల కచ్చ బెట్టుకొంటరు. ఇంకమాట్లాడితె ఇగో సూస్తుండ్రుగద పోలీసులు కొడ్తరు, చెరుస్తమని బెదిరిస్తరు''. ఇది గంగమ్మ చెప్పిన జీవితం.[21]

21. ఘుణాసాపుంలో బీడీ కార్మికుల బతుకుపోరాటం, నూతన జులై 81, రత్నమాల.

కథలే కాక నవలకూడ బీడీ కార్మిక పోరాటాన్ని కళ్ళముందుంచింది. బీడీ కార్మికులు మిగతాకార్మికులకన్నా భిన్నమైనవారు కాదు ఈ పరిశ్రమ దేశంలో పెద్దదిగా పేరుతెచ్చుకుంది. ఈ పరిశ్రమ వల్ల కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చేరుతాయి. లక్షలాది ప్రజల పరిశ్రమ వల్ల యాజమాన్యానికి లాభాలు వస్తున్నాయి. ఒక ఫ్యాక్టరీలో నూరుమంది కార్మికులు ఉంటేవారు ఒక రోజు లక్ష బీడీలను ఉత్పత్తి చేస్తారు. మార్కెట్లో ఈ లక్ష బీడీల విలువ మూడువేల రూపాయలు. దీంట్లో కార్మికులకు కూలీ కింద ఏడు వందల రూపాయలు అందుతాయి. కొన్ని కొన్ని చోట్ల అంతకన్నా తక్కువ, బీడీ కట్ల

తమ కళ్ళ ముందరే అరువైసలకు దొరికేది అరువైపైసలు తీసుకుంటున్నారు. తంబాకు ధర రెండున్నర నుంచి పది రూపాయలవరకు పెరిగింది మార్కెట్లో అన్ని ధరలు పెరిగాయి. ఉప్పుధర పెరిగి, నూనెధరా పెరిగి, అన్నీ పెరిగిన తమ కూలీ ఎందుకు పెంచడంలేదని కార్మికుల ప్రశ్న, కార్మిక చట్టాలున్నా వాటిని సేట్లు లెక్కచేయరు. సమ్మెచెయ్యంగానే పోలీసులు వారిపై దమన కాండ జరుపుతారు.

సాధారణంగా ఇతరప్రాంతాలలో అట్టడుగు వర్గానికి చెందినస్త్రీలే తప్ప మధ్య తరగతి, ఉన్నత మధ్య తరగతి స్త్రీలు శారీరకశ్రమ చేయాల్సినఉద్యోగాలకుముందుకురారు. కాని ఇక్కడ ముతక అతుకుల గుడ్డలు కట్టుకొని రెక్కాడితే తప్ప డొక్కాడని స్త్రీలతోపాటు చెవులకు చిన్న మెరుపుబంగారం? మెడలనల్లపూసలగుండ్లు, పుస్తెలతాళ్లు ఉండి సమ్మెచీరలు కట్టి, పెన్షన్లను చన్నీళ్లతోడు కోసం పనిచేసున్న మధ్యతరగతి, ఉన్నత మధ్య తరగతి, అధ్యాపక వర్గం, గుమాస్తావర్గం, ఇంకా కార్యాలయసిబ్బంది, మధ్య తరగతి రైతాంగ కుటుంబాల స్త్రీలు పక్కపక్కనే కూర్చొని బీడీలు చేస్తుంటారు.

ఈ కార్మిక జీవితాల బతుకు పోరుని బి. ఎస్. రాములు నవలగా చిత్రించాడు. ఈ నవలలో బీడీ మహిళా కార్మికులంతా ఒకటై కూలీ రేట్ల పెంపుదల కోసం, బోనస్ల కోసం, సెలవులకోసం, సమస్త పనిహక్కులకోసం, సమ్మెకు దిగటం, సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నించిన ఏజెంట్లను సమర్థించవచ్చిన యూనియన్ లీడర్లను ఎదుర్కొని సమ్మెను కొనసాగించటాన్ని చిత్రించిందని కాత్యాయని విద్మహేగారు పేర్కొన్నారు.[22]

కార్మికుల ఇంటినిండా, బతుకు నిండా బీడీలు చుట్టగా మిగిలిన బీడీ ఆకు తంబాకు, చెత్తా చెదారం, చింది పిల్లకు పాలిస్తూనో, ఉడుకుతున్న అన్నంకుండకింద పొయ్యికింద మంట ఎగదోస్తూనో మధ్య మధ్య వాళ్ళ చేతుల్లో కత్తెర యాంత్రికంగా అలవాటు ప్రకారం ఆకు కత్తిరిస్తూనే ఉంటుంది. ఇంకో ఆలోచనలేదు. మరో ధ్యాసలేదు. ఈ నవలలో ముఖ్యంగా, స్త్రీలే కనిపిస్తారు. బీడీ పరిశ్రమలో ఎక్కువ మంది స్త్రీలే పనిచేసేది కాబట్టి ఈ నవలలో మహిళలు వంటకత్తెగా, పనిమనిషిగా, భార్యగా, తల్లిగా ఎన్నెన్నో రూపాల్లో మారుస్తూ చివరికి కార్మికురాలిగా కూడా తమ బాధ్యతను నెరవేర్చడానికి ప్రయత్నిస్తారు. ఈ ప్రయత్నంలో వాళ్ళు సమ్మెలు కట్టడమేకాక లైంగిక దోపిడికి గురికావడం కూడా ఒక్కోసారి జరుగుతుంటుంది.

<u>కథాంశం</u>:-

లక్ష్మి రాజయ్య దంపతులు, వారికి ముగ్గురు పిల్లలు శీను, సరస్వతి, వాని, లక్ష్మి బీడిల పరిశ్రమలో పని చేస్తుంటుంది. రాజయ్య ఒక దుకాణంలో గుమాస్తా, బాకీ వసూళ్ళ కోసం తెల్లవారకముందే లేచి పరుగెడుతుంటాడు. పిల్లలకి అన్నీ అమరుస్తూ ఇంట్లో అన్ని పనులుచేస్తూ బీడీలు చేస్తుంటుంది లక్ష్మి. సుగుణ పక్కింట్లో వుంటుంది. లక్ష్మితో కబుర్లు చెప్తూ తనూ బీడి కట్టలు కడుతుంది. సుగుణ పెళ్ళికాని అమ్మాయి. తనకొచ్చే జీతంలోయి కొంతడబ్బు తన అవసరాలకి వాడుకొని మిగతాది తల్లిదండ్రులకిస్తుంది. పెళ్ళి సంబంధాలు చూస్తుంటారు ఆమెకు! అదే విషయం లక్ష్మి అడగ్గా వరకట్నం విషయంలో కుదరలేదని చెప్తుంది. దానికి లక్ష్మి దేనికి పనికి రాని వాడు కూడా వేలకు వేలు అడుగుతున్నాడు, ఇల్లు, వాకిలి లేనివాళ్ళు కూడా కట్నాలు అడుగుతున్నారు. వాళ్ళు, అంత సంపాదియైనా

మనని మాత్రం కూపోపెట్టే పేపరు' అన్న అర్థంలో దెప్పిపొడుస్తుంది. అతడూ బీడీ కార్మికుడే. ఇద్దరూ అంతే సంపాదిస్తున్నప్పుడు కష్టం ఎందుకివ్వుకోవాలి అంటూ మళ్ళీ వాళ్ళకు చాకిరీ చేయడంకూడా ఒకటి దండగ అంటుంది. ఈ బీడీల కార్మికులకి విశ్రాంతి లేదని పొద్దున్నుంచీ రాత్రి వరకు పని తీరదని రికాంలేని బతుకని, పనిచేసి చేసి వొక్కులు తెల్లవడ్డాయని దుఃఖిస్తుంది అన్నీ మౌనంగా విని భరిస్తుంది సుగుణ. ఆకు కట్టలు కత్తిరిస్తూ కూర్చున్న సమయంలో భర్త రాజయ్య వసూళ్ళ నుండి ఇంటికి వస్తాడు. అతడు అ[illegible] వుండటం చూసి కారణం అడుగుతుంది. అతని పెద్దన్న బిడ్డకొడుకును పోలీసోళ్ళు చంపారని చెప్పాడు. రైతుకూలీ సంగాలు పెట్టి కూలీ ఉబ్బిపెంచాలని, దున్నేవానికి భూమి కావాలని పోరాటం చేయిస్తాడని దొరల చెప్పటంతో పోలీసులు కాల్చిచంపారని చెప్పాడు. ఈ మాటలు విన్న లక్ష్మి 'తీదరంటే అట్లుండాలె' అని, 'దేవుడు తినడానికి మాకు ఉన్నాడు యూనియనోడు' అంటుంది.

దాదా బీడీ కంపెనీ ముఖ్య కార్యాలయంలో మేనేజర్, పాకింగ్‌దగ్గర, చాటన్ దగ్గర, లేబుల్సుదగ్గర అందరూ పన్లు సరిగ్గా చేస్తున్నారా లేదా చూస్తూ వార్నింగ్ అజమాయిషీ చేస్తూ ఇంటికి పోయేప్పుడు జీతాలిస్తాడు. మొదట రాజలింగం అనే అతన్ని పిలుస్తాడు. జీతంలో నాలుగు రోజుల జీతం కోసి ఇస్తాడు అతనికి. తంబాకుపని తన్నె పడి గోడకు తగిలి దెబ్బనడుంకు తగలటంతో రాలేకపోయానని, తన పనికి సెలవు పెట్టుకోలేదని చెప్తాడు రాజలింగం. దాదా అందుకే నిన్ను ఉద్యోగంలోంచి తీసివేయకుండా పాతవాడివని జీతమాత్రమే కోసానని చెప్పాడు. ఎదురు మాట్లాడలేక

వెళ్ళిపోతాడు. తర్వాత నారాయణ వంతువస్తుంది. అతనికి కూడా తక్కువ ఇస్తాడు రెండురోజులజీతం, ఒక్క రెండుగంటలు కోసం పర్మిషన్ అడిగి వెళ్ళినా, రెండుగంటలు ఆలస్యంగా వచ్చినా రెండురోజుల జీతం కోయటం బాగా లేదని తీక్షణంగా మాట్లాడుతాడు. ఆదివారాలు పనిచేస్తూ, పండుగలనాడు కమీషన్ దార్లకు, తంబాకు జోకి, చెక్కలు మోస్తే ఆ పనికి జీతాన్ని వేస్తున్నావా' అని అడుగుతాడు. లేబర్ ఆఫీసరును తీసుకవస్తే `నీ దొంగలెక్కలన్నీ, ఓవర్టైం ముందు పడేస్తా' అని ఆవేశంతో అరుస్తాడు. ఇద్దరూ కాలర్లు పట్టుకుంటారు. అట్లా నారాయణ ఉద్యోగం ఊడిపోతుంది. లక్ష్మీత్రోవలో ఎదురుపడి నారాయణ తల్లి పడుకష్టాలు చెప్తుంది. నారాయణ బి.ఏ. ఫేల్, బీడీల పనిలో చేరుతాడు, ఇతడే సుగుణను కట్నం తక్కువ అని చేసుకోనంటాడు. లక్ష్మికి ఈ విషయం తెలిసి రాయబారం జరుపుతుంది. నారాయణతో విషయం చెప్పి ఒప్పించటానికి ప్రయత్నిస్తుంది.

బీడి కంపెనీ అంటే ఫ్యాక్టరీలాగా విశాలంగా ఏమీ వుండదు. తొమ్మిది గజాల కుమ్మరి గూనయిల్లు, అది చిన్న చిన్న రెండు, మూడు గదులున్న ఇల్లు, దాంట్లోనే స్త్రీలందరూ కూర్చొని బీడీలు చేస్తుంటారు. వాళ్ళు కూర్చోడానికే స్థలముండదు. వారితో పాటు చంటిపిల్లల్ని కూడా అక్కడే పడుకో బెడుతుంటారు. బాగా సరిపోవటంలేదని యజమానికి ఎంతచెప్పినా వాళ్ళు వినిపించుకోరు, కాళ్ళు కూడా జాపుకోకుండా, గాలి వెలుతురూ రాక, చెమటకంపుగ శరీరం అంతా చిమ చిమ అయినప్పుడు ఆ తంబాకు వాసనతో ఉడుకపోతలో పనిచేస్తుంటారు. ఆ ఘాటుకు జబ్బులొచ్చే ప్రమాదంకూడా వుంది. దగ్గులొచ్చి

టి.బి.తోటి చనిపోతారని అనుకుంటుంటారు. ఆ మాటలు సత్తెమ్మ వింటుంది. ఈ పెద యజమాని రాజేశంభార్య. తనుకూడా బీడి కట్టలు కడుతుంది వాళ్ళతోపాటు, తంబాకు తక్కువ ఇచ్చి ఎక్కువ కట్టలను కట్టమంటారు యజమానులు. ఆకు సగం కత్తిరింపులో పోతుంది. తక్కువ వస్తే ఆ ఖర్చు కార్మికుల పైన వేస్తారు. అందుకే ఖాదీపి అందరూకల్సి కార్మికులను ముంచుతున్నారు అంటుంది. ఆకు తుట్టి అయినా, తంబాకు తుట్టి పోయినా దారం తుటిపోయినా అన్నీ మా పైసల్లనే కోస్తారని కమీషన్ తీసుకునే వాళ్ళకి లాభమేగాని, కార్మికులేకమగుతున్నారని అంటుంది. దానికి సత్తెమ్మ కమీషన్ వాళ్ళ కష్టాలు చెప్తు కొస్తుంది. నారాయణ దాదా తనని మోసం చేసాడనుకుని ఎలాగైనా చెడ్డపేరు వస్తుంది, వాడ్ని తన్నాలనుంది అనుకొంటాడు, లక్ష్మి నారాయణ తల్లితో సుగుణ పెళ్ళి విషయమై అడగటానికి వస్తుంది. నారాయణ తల్లి ఈ బీడీ బాటల్లో తన జీవితం ఎలా తెల్లవారిందో చెప్తుకొస్తుంది అన్నీ వింటూ లక్ష్మి గుండెలో భయం చోటుచేసుకుంటుంది. ఒక్కకొడుక్కే అంత కష్టపడుతుందే తాము ముగ్గురు పిల్లలతో జీవితాన్ని ఎలా గడపాలి, పట్నంలో పురిటి దాక్టరు కోర్సు చదువుతుంటాడు, అడపా దడపా అతనికి పంపిస్తూ తను జీవితాల్లో కష్టాల్ని మాత్రమే చూస్తున్న లక్ష్మికి కండ్లలో నీళ్ళు తిరుగుతాయి. అదిచూసిన నారాయణ తల్లి మనబతుకులు ఇలాంటివే. కష్టం చేసినవాడు పైకిరాడని, దందా చేసిన వాళ్ళే బంగ్లాలు కడ్తారని చెప్తుంది. అదే సమయంలో పెళ్ళి ని కుదురుస్తుంది లక్ష్మి.

తిరిగి వెళుతున్న లక్ష్మికి శేఖర్ కనపడతాడు. అతడు లక్ష్మికి వరుసకు కొడుకవుతాడు. దాదా సైకిల్పై వెళ్ళటం చూస్తుంది. ఎక్కడికి వెళుతున్నాడని శేఖర్ని అడుగుతుంది. రాజారాం అనేవాడు ఆ రోజు కంపెనీలో పనిచేస్తున్నప్పుడు ఈశ్వరి అనే అమ్మాయిని చీకట్లో, ఎవరూ లేరని ధైర్యంతో కాంటాని ఆమె వక్షస్థలాన్ని తాకించాడని, ఈశ్వరి కోపంతో తనచెయ్యి విసరడంతో కాంటా తెగిముల్లు నొసట్లోకి కుచ్చుకుందని, ఆస్పత్రికి వెళుతున్నాడని చెప్పాడు. దాంతో వాడికి తగిన శాస్తి జరిగిందంటుంది.

కంపెనీలో ఆ కు తుప్పిపగొట్టినారని పైసలు తక్కువిచ్చే ఉద్యోగం వుంటాడు రాజేశం అదిగ్రహిస్తారు అక్కడున్న స్త్రీలు; పైసలు తక్కువిస్తే తీసుకోనేదిలేదని, మరురోజు పనికి రాకుండా బంద్చేయాలని నిర్ణయించుకుంటారు; అందరూ కల్పి మాట్లాడే సరికి దాదాను తీసుకవస్తాడు రాజేశం. దాదా కూడా వీరి మాటలతో పరాభవింపబడతాడు. అందరూ ఒప్పుకొన్నారని చెప్పి ఒకరికి తెలియకుండా ఒకరికి సగం పైసలు కోసి అందరి ఇళ్ళకూ వెళ్ళి ఇస్తాడు రాజేశం. విషయం అందరికీతెలిసి పైసలు తెచ్చి అతనిముందు పడేస్తారు. దాంతో రాజేశం రెచ్చిపోయి కావరం పట్టిందా, అని అడుగుతాడు, అక్కడున్న స్త్రీలంతా అతనితో పోట్లాటకు సిద్ధమవుతారు. ఆ సమయంలో కార్మిక లీడర్ సుధాకర్ వచ్చి నచ్చ చెప్పటానికి ప్రయత్నిస్తాడు. అందరూ అంతకు ముందు ఎట్లా దోచి తిన్నాడో చెప్తూ అతన్ని హేళన చేస్తుంటారు. అంతలో శంకరయ్య వస్తాడు. ఇతడు నిజమైన యూనియన్ లీడర్. దాంతో అందరూ తలోమాటా అనుకుంటూ కార్ఖానాలోంచి బయటికి అడుగేస్తుంటారు అట్లా సమ్మె ప్రారంభమవుతుంది. ఈ సమ్మెకు

కొందరు వ్యతిరేకంగా ఉంటారు తమకునష్టం కలుగుతుందటారు. దాంతో లక్ష్మి వాళ్ళకు విడమరిచి చెప్పాల్సివస్తుంది. ఇంతకుముందు సమ్మెలు యూనియన్ వాళ్ళు చేస్తే చేసినం మానెయమంటేమానేసినమని చెప్తుంది. మనతో సమ్మెచేయించి అధికార్ల దగ్గర లక్షలకు లక్షలు లంచాలు తిన్నారని ఈ సమ్మె అలాంటిది కాదని, మనకై మనం పోరాడుతున్నామని చెపుంది. ఆకు తుటిపోయిందని పైసలు కోయొద్దు. యూనియన్ను పోయి సేట్ల చంకల పేరిస్తు కాబట్టి మనకష్టం స్వయంగానే చూసుకోవాలనే నిర్ణయంతో సమ్మె చేస్తున్నామని చెప్తుంది.

అదే సమయంలో దాదాకు యజమాని నుంచి ఫోన్ వస్తుంది. సమ్మె సంగతి తెల్పి ఆ సమ్మె విరమించకపోయినట్లైతే దాదాను బదిలీ చేస్తా నంటాడుఫోన్లో యజమాని.

ఆ క్షణంలో దాదా ఆ కార్మికులకు, తనకూ భేదంలేదని తెలుసుకుంటాడు. ఇతర కంపెనీల్లో పున కమీషన్పైన బీడీ కమీషన్దార్లతో విషయం అంతా మాట్లాడుకుంటారు. ఆ కార్మికులపై సానుభూతి ఏర్పడి లోలోపల సమ్మెను సమర్థించే స్థితికి మనస్సు ఎదుగుతోంది.

అక్కడున్న పరిస్థితి సమ్మెలో తన ధర్మాన్ని నిర్వహిస్తు, సమ్మె విజయ వంతమౌవుంతుందని ఆశిస్తా. చీకటి కడుపులో చిమ్ము రగిల్చే వెలుతురు బాణాల్లా ముందుకు సాగిపోవడంతో నవల ముగుస్తుంది. బీడికార్మికులు బీడీ ఆకును కత్తిరించటానికి ఏకత్తెర్లు పట్టాలో ఆ కత్తెర్ల చేతులనే ఏకంచేసి ఒకట్టైనిలిచి పోరు దారి నడవాలన్న సందేశాన్ని

ఈ నవల చెప్తుంది. బీడి కార్మికుల భారమయిన జీవన జీవిత గాథలు, సమరాలు చెప్పబడిన నవల ' బతుకుపోరు '.

ఈ స్త్రీలు ఇంట్లో ఉదయం పదకొండుగంటలదాకా కూర్చొని ఆకు కత్తిరించి బారాబత్తకు కార్ఖానకుపోయి చీకటి పడ్డదాకా చేసి ఆదరాబాదరాగా ఉడికేసుకొని వీధిదీపాలకింద, అరుగులమీద గుంపులు గుంపులుగా కూర్చొని కత్తిరించినంత ఆకు కత్తిరించి, మళ్ళీ చీకటిపడే వేళ ఓ పక్క ఇంట్లోపని, ఆకు కత్తిరింపు, మళ్ళీ బారాబత్తే జీవితం. క్షణం తీరిక లేకుండా, కనీసం పిల్లల ఆలనా, పాలన చూసుకోకుండా తన తిండి, తిప్పలు, శుచి, శుభ్రతకూడా గమనించే తీరికలేకుండ శ్రమిస్తున్న ఈ బీడీ కార్మికులకు గిట్టేది ఎంత?

కార్ల్‌మార్క్స్ మానిఫెస్టోలో" ప్రొలిటేరియట్ క్రమంగా పరిణామం చెందుతుంటుంది. పుట్టినపుడే బూర్జువా జాతి వ్యతిరేకంగా పుడుతుంది. మొదట కొందరు శ్రామిక వర్గకులు పోరాటం సాగిస్తారు. తదుపరి ఒక కర్మాగారంలో కూలీలు ఆ పోరాటాన్ని ముందుకు తీసుకుపోతారు. ఆ తర్వాత ఒక చోట వ్యాపారానికి సంబంధించిన కూలీ లందరూ ఏకమౌతారు. తమ్ము పీడించే బూర్జువాజీని ఎదిరిస్తారు." అన్న ఫంక్తుల్లోని సారాంశమే బి. ఎస్. రాములుగారి బతుకుపోరునవల.[23]

ఈ బీడీ కార్మికుల బతుకు బాధలు వివరిస్తూ బి. ఎస్. బి. " అమ్మా నీ కెన్నిబాధలే ". అన్నపాటను రాసాడు. దాంట్లో " పొద్దు పొద్దున లేచిం " దగ్గరనుంచి తల్లి కష్టాన్ని వివరిస్తూ చివరికి పేదోళ్ళరాజ్యంకై

పోరాటం చేయాలి'' అని తెలియ చేసాడు రచయిత.[24]

ఈ నవలను సమీక్షిస్తూ నవలలో కథనం కాక వర్ణన ఉండటం బాగుంటుందని నాటకంలో లాగా కథను సంభాషణలమీద కాక సంఘటనలను వర్ణించటంగా నడిపితే బాగుండేదని, పాత్రల క్రమపరిణామం నిరూపించ బడక పోవటాన్ని పోరు చిత్రణ బలంగా లేక పోవటాన్ని విమర్శించారు.[25] (సృజన ఫిబ్రవరి 1983) అయితే ఈ విమర్శ సరియైనది కాదేమో అనిపిస్తుంది. మొదట శ్రామికులు కదిలితే, వాళ్ళే నేత లౌతారు. దాంట్లో నుంచే పోరాటం పుట్టుకొస్తుంది. అందుకే దాశరథి రంగాచార్యులుగారు రచయితను అభినందిస్తూ '' బతుకుపోరు చలిమంట సెగలా చల్లని వెన్నెలా, గ్రీష్మ తాపంలా, సహజంగా ఉంది. ఇందులో అసహజం అవాస్తవం, లేదు వాళ్ళు కదిలితే మనం వాళ్ళను అనుసరించాల్సిందే అన్నాను 'జనపదం'లో ఇక్కట రామక్క కదిలింది. లక్ష్మి కదిలింది. కావాల్సింది కదలడమే ఆ తర్వాత వాళ్ళే నేతలు, శ్రామికులు నేతలు కావాలనేదే మనవిశ్వాసం. ఆ తర్వాత అంతా సంగ్రామమే. మబ్బుడి చీకటి కడుపులో చిచ్చురగిల్చే వెలుతురే'' అని బతుకు పోరును వర్ణించారు.

నవల జీవితం అంత సహజంగా వాస్తవంగా ఉంది. తెలంగాణ పల్లెమొత్తం అర్వై పేజీల్లో కాపురం పెట్టింది. పల్లె పట్టుల జీవితం దిశమొలతో దిగంబరంగా కనిపించింది. ఆ బతుకుపోరులో మట్టి, పెండ, చెమట, తంబాకు,

వాసనలు గుబాళిస్తున్నాయి. ఈ నవల్లో, వేతనాలకోసం, పని పరిస్థితుల మెరుగుదల కోసం బీడీ కార్మికులు చేస్తున్న పోరు నవల చిత్రించడంతో, పాటు ఇంటా బయటా చాకిరీ తప్పని పరిస్థితి గురించి పురుషుల శ్రమ కంటే స్త్రీల చాకిరీ ఎంత కష్టమో లక్ష్మి, రాజయ్య సంభాషణల్లో, లక్ష్మి, రాజమ్మ వేదనలో వెల్లడియారు రచయిత.

ఈ విధంగా కార్మిక పోరాటాల్లో, బొగ్గుగని కార్మికులు తమ బాగు కోసం పోరాట పథంలో పయనిస్తే బీడీ కార్మికులు తమ బతుకుపోరు కోసం సాగిపోతున్నారు. యజమానుల దౌర్జన్యాలకు, చరమాంకం పలికిన సైనాని పవన్‌కుమార్ నల్లవజ్రం' 'జాతశ్రీ' 'సింగరేణి మండుతోంది" రాములు 'బతుకుపోరు' నవలలు శక్తిమంతంగా చిత్రీకరించాయి. కార్మికులలోనే విభేదాలు కల్పించి యాజమాన్యం లాభాలు గడిస్తున్నారు. కార్మికులందరూ ఒక్క మార్గంలో పయనించినపుడే వాళ్ల సమస్యలన్నీ తీరాయి. మంచికి సమాజంలో గుర్తింపులేదని, మంచి పనులకోసం ఆరాటపడే వాళ్లకు అనేక సమస్యలు ఎదురౌతాయని ఈ నవలలు తెలియజేస్తాయి.

...

## 3వ అధ్యాయం

1. దాశరథిరంగాచార్య - చిల్లరదేవుళ్ళు, పేజి - 69,79
2. వర వరరావు - ప్రజలమనిషి ఒక పరిచయం - పేజి-8
3. వర వరరావు - తెలంగాణవిమోచనోద్యమం - పేజి - 193
4. ,, ,, పేజి - 189
5. ,, ,, పేజి - 393
6. ,, ,, పేజి -
7. కె.పి.ఆర్- తెలంగాణపోరాట సాహిత్యం, అరుణతార - ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్.
8. డి. హేమావతి - దాశరథిరంగాచార్యనవలల్లో జనపదం - సవిమర్శకపరిశీలన - పేజి - 83
9. ముందుమాట
10. వసీస్ - ముళ్ళపొదలు - పేజి - 88
11. బొగ్గుపొరల్లో - సింగరేణికార్మిక కథలు - పేజి- 6
12. అరుణతార, ఫిబ్రవరి 1981 - పేజి - 34
13. అల్లంరాజయ్య, సింగరేణికథలు - పేజి - 8
14. పేల్పుల - అభ్యుదయ, మార్చి 1988 - పేజి - 46
15. నల్ల వజ్రం - పరిచయం - పేజి - 3
16. జాతశ్రీ - సింగరేణి మండుతోంది - పేజి - 3
17. అల్లం రాజయ్య - ముందుమాట - బొగ్గుపొరల్లో
18. అభ్యుదయ - పేజి-
19. జాతశ్రీ - సింగరేణిమండుతోంది - పేజి - 82
20. జాతశ్రీ - ముందుమాట
21. రత్నమాల - ప్రజాసాహిత్యంలో బీడీకార్మికుల బతుకుపోరాటం, నూతన జూలై-1981

22. తెలంగాణపోరాటం - తెలుగు కథ, నవల

23. కె. రామ్మోహన్‌రాజు - ఎండుటాకులు పచ్చనోట్లుగా మారుతున్నవేళ - పే. - 3

24. నూతన, జూలై - 1981 - పే- 60

25. సృజన, ఫిబ్రవరి - 1983

26. బి. ఎస్. రాములుగారికి రంగాచార్యగారు వ్రాసిన లేఖ.

...

# తెలుగు నవలల్లో తెలంగాణ గిరిజన జీవితం

## ఎ) గిరిజన పోరాటాలు

## గిరిజన జీవితం

భారతదేశ నైసర్గిక చారిత్రక సామాజిక ప్రత్యేకతలలో గిరిజనులుకూడా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొన్నారు. వీరు జనాభాలో ఏడునుంచి ఎనిమిది శాతం వరకు కనిపిస్తున్నా దేశంలోని అన్ని రాష్ట్రాలలో వీళ్ళు నివసిస్తున్నారు. బ్రిటిష్ వారి కాలంనుంచి ఈ రోజువరకు తిరుగుబాట్లు చేస్తూ అత్యధికంగా నష్టపోయింది గిరిజనులే.

గిరిజనులు అనగానే ప్రతి నాగరికుడు ఈకలతో మొలలో గొడ్డలితో ఉండే ఒక విచిత్ర జీవిని స్మృతిలోకి తెచ్చుకొంటాడు, వీళ్ళు తెల్లబట్టలవాళ్ళు కనిపించగానే పారిపోతారని, చాలా భయస్తులని మరికొందరు చదువుకొన్నవాళ్ళు భావిస్తారు. గిరిజనులని, ఆటవికులని అనే పేర్లు వాళ్ళచైతన్యం యొక్క సంస్కృతీకరణే. మనము వీరిని ఏ పేరుతో పిలిచినా వాళ్ళు మాత్రము తమని తాము కొండమనుష్యులుగా అడవి మనుష్యులుగా వర్ణించుకొంటారు. ఉత్తర భారత దేశంలో వీళ్ళని 'ఆదివాసులని' అనే పేరుతో పిలుస్తారు నిజానికి ఈ దేశంలో గిరిజనులే ఆదివాసులని మనమంతా ఒకప్పుడు బయటి నుండి వచ్చి ఆదివాసుల్ని అడవిలోకి తరిమేసినవాళ్ళమని ఒక సిద్ధాంతం చెపుతుంది.[1]

మనదేశమంతా ఒకప్పుడు దట్టమైన అడవులతో నిండి ఉండేది. అలాగే ఒకప్పుడు మనముకూడా ఆటవికులమే. వేట, పశుపోషణ, పోడు వ్యవసాయము, జీవనాధారంగా ఉండేవి. సామూహికశ్రమ సమిష్టిజీవనం, సమానత్వము, ఆస్థాయికి తగిన సామాజిక సంబంధాలుండేవి. ఆ సంబంధాలు క్రమంగా విచ్ఛిన్నమవుతూ స్థిరవ్యవసాయం.

ప్రారంభమై ఆదిమ అటవిక సమాజం నశించి అడవులు క్రమంగా మైదానాలయ్యాయి. అటవిక సమాజం ఒకరినొకరు దోచుకొనే వ్యవసాయిక వర్గ సమాజంగా మారింది. ఈ రకంగా ఏర్పడ్డ వర్గసమాజంలో సముద్ర తీరంలోని భూములు, ఉత్తరభారతదేశపునదులు ఒక్కొక్కటి ఒక్కొక్క కేంద్రంగా ఏర్పడి ఒక కొత్త జాతికి బీజమయ్యాయి. ఈ జాతులు ఆ కేంద్రాలనుండి విస్తరిస్తూ అడవులను మైదానాలను అక్కడ అటవికులను తమలో బలవంతంగా కలుపు కొన్నాయి. దీని వల్ల ఒక్కొక్క ఆధునిక జాతి ఏర్పడింది. ఈ జాతులకు మధ్య లొంగని అడవులు, పీఠభూములు మిగిలిపోయి, వాటిలో నివసిస్తున్న అటవికులు మాత్రము సాంస్కృతికంగా ఏజాతికి చెందని వారిగా మిగిలిపోతారు అందువల్లనే ఏ పరిసర రాష్ట్రాలను తీసుకొన్న వాటి సరిహద్దుల్లో కొండలు, పీఠభూములు, అడవులు, గిరిజనులు కన్పిస్తారేతప్ప రాష్ట్ర గర్భంలో పేరు కనబడరు మన ఆంధ్ర రాష్ట్రంలో శ్రీకాకుళం నుండి పడమటి నిజామాబాద్, ఆదిలాబాద్ దాక దట్టమైన అడవులు కన్పిస్తాయి. ఈ అడవులలో సవర, జాతాపు, కోయ, కొండరెడ్డి, నాయికప్పు, గోండు, కోలామ్ మొదలైన గిరిజనులు కనబడతారు. అట్లాగే దక్షిణాన చెంచు, యానాది. ఎరుకల గిరిజనులు, కన్పిస్తారు. ఇట్లా ఏ రాష్ట్ర సరిహద్దుల్లో చూసిన గిరిజనులు నివసిస్తుంటారు వీరందరు ఇప్పటి వరకు ఆయా ప్రాంతాల వర్గసమాజ విస్తరణకు లొంగని వాళ్ళు. ఒక అంతరించని క్రమంగా నాలుగు వేల సంవత్సరాల నుండి మైదానాలు అడవుల్ని ఆక్రమించుకొంటునే ఉన్నాయి. కాంట్రాక్టర్ల ద్వారా ప్లాంటేషన్ ద్వారా వడ్డీ వ్యాపారస్తుల ద్వారా, భూస్వాములు ఈ రోజుల్లో భూమిని ఎలా ఆక్రమించుకొంటున్నారో అలాగే గతంలో కూడా భూదోపిడి విషయంలో అంతే

దౌర్జన్యం జరిగింది. గతంలో అశోకుడు అడవులను వ్యవసాయం కిందికి తేసుకు రావడానికి చేసిన ప్రయత్నం మనకు చరిత్రలో కనిపిస్తుంది. అడవుల్ని నరికి వ్యవసాయ యోగ్యం చేసి కొత్త గ్రామాల్ని ఏర్పరచే వాళ్ళకి రాజుగారి ప్రోత్సాహం ఉండేది. ఆ గ్రామాలకు కొంతకాలం రెవెన్యూ మాఫీ చేసేవాళ్ళు. ఈ రకంగా నాగరికులు దట్టమైన అడవులన్నిటిని వ్యవసాయ యోగ్యం చేసారు. అప్పటి ఆటవికులు ఈ క్రమానికి లొంగిపోయి తమ స్వతంత్ర జీవితాన్ని వదిలిపెట్టి కూలీలుగా మారిపోక తప్పలేదు. చాలా మంది మాల, మాదిగ కులాలలో కలిసిపోయారు. ఇటువంటి చరిత్రకు మనకు ప్రత్యక్ష సాక్ష్యాలు , ఆధారాలు దొరకవు, కాని ఈ గిరిజనుల క్రమం యొక్క ప్రతిబింబం పౌరాణిక సాహిత్యంలోను, గిరిజనుల పురాణగాథలలోను కనిపిస్తుంటాయి. ఈ గిరిజనులు హిందూ దేవతల సేవకులుగా భక్తులుగా రెండవ భార్యలుగా మనకు దర్శనమిస్తారు. వర్గ సమాజంలో అల్పస్థాయిలో ప్రవేశించిన వీళ్ళు చివరికి సాహిత్యంలో కూడా అల్పస్థాయిలో ప్రవేశించక తప్పలేదు.

రాముడి దర్శనం కోసం పడిగాపులు కాచి తాను ఎంగిలి చేసిన ఫలాలను తిన్నందుకు తన జన్మ సాఫల్యం అయిందని భావించిన శబరి సవర జాతికి చెందినస్త్రీ. గురువుకు గురుదక్షిణగా తన బొటనవేలునిచ్చిన ఏకలవ్యుడు భిల్లు తెగకు చెందినవాడు. పాండవులు అడవిలో తలదాచుకొంటున్నప్పుడు భీముడు, హిడింబి అనే ఆటవిక స్త్రీని పెళ్ళాడతాడు. ఆవిడకు పుట్టిన కొడుకు ద్వారానే గోండు జాతి ఆవిర్భవించిందని వీరి నమ్మకం. మన దేశంలోని చాలామంది గిరిజనులు తమని తాము ఆ హిడింబి సంతానంగా భావించుకొంటారు. రామాయణం వ్రాసిన వాల్మీకి కూడా భిల్లు తెగకు చెందినవాడే. గోండులకు భీం ముఖ్యమైన దేవుళ్ళలో ఒకడు. గోండులు ప్రతి సంవత్సరం భీమ, హిడింబిల వివాహోత్సవాన్ని ఉత్సాహంతో

వేడుకలో జరుపుకొంటారు, గిరిజనుల్లో ప్రతివారు తప్పనిసరిగా ఇప్పసారా తాగుతారు. ఇప్ప పువ్వును కాచి కల్లు చేసుకొని తాగుతారు. ఈ ఆదివాసీలందరు ఆహార సేకరణ మీద ఆధారపడి జీవిస్తుంటారు, అంటే కన్పించిన ఆహారాన్ని ఏరుకోవడం, జంతువుల్ని పట్టుకొని భుజియడం వరి అలికింతర్వాత చెయ్యి ఖాళీగా ఉండటంతో ఆ సమయంలోనే శుభ కార్యాలు ఇతరపనులు చేసుకుంటారు. పురుషులు వే పలపేటకు బయలుదేరితే స్త్రీలు రోజుగడవటాన్ని కావల్సిన దుంపలు,ఆకు కూరలకోసం అడవిలోకి వెళ్తారు. అయితే ఇటువంటి ఆహార సేకరణను స్వంత ఆస్తి మీద ఆధారపడే వర్గ సమాజం దొంగతనంగా భావిస్తుంది. ఈ సమాజం ప్రతి వస్తువును ఎవరో ఒకరి ఆస్తిగా ప్రకటించి వాళ్ళను బలవంతంగా దొంగలుగా మారుస్తుంది. అందుకే బ్రిటీష్ వారు వీరికి క్రిమినల్ ట్రైబ్స్ అని పేరు పెట్టారు.[2] (పేజి - 4 అడవిలో వెన్నెల)

<u>గిరిజన సంస్కృతి:-</u>

గిరిజనులలో సాధారణంగా మూడు రకాల తెగలు కన్పిస్తాయి 1. వేటమీద జీవించేవారు 2. ఆహారసేకరణ మీద, ఆధారపడి జీవించే వాళ్ళు 3. పశుపోషకులుగా జీవించేవాళ్ళు. మొదటిరెండు తెగల్లో, గిరిజనుల సంఖ్య చాలా తక్కువ, అన్నా అతి కొద్ది మంది బ్రిటీష్ వారితాకిడికి తట్టుకోలేక పూర్తిగాదొంగలుగాను, లేక అతి చౌకగా పనిచేసేకూలీలుగాను మారిపోయారు. ప్రస్తుతం ఆహారాన్ని ఉత్పత్తిచేసే వ్యవసాయదారులైన తెగలు మాత్రమే మనకు కన్పిస్తుంటారు. ఈ గిరిజనులు పేదరికంలో కొట్టుమిట్టాడుతూ జీవిస్తుంటారు. వీరిది పోడు వ్యవసాయం కాకటంవల్ల, దీని నుండి వచ్చే ఫలసాయం చాలక అడవిలో దొరికే నానా రకాలైన పండ్లు, కాయలు, ఆకులు పోగుచేసుకొని వాటిని తిని జీవిస్తూ ఉంటారు. స్త్రీలు,పురుషులు

కూడా నామ మాత్రంగానే బట్టలు ధరించ గల్గేవారు. గిరిజన ప్రాంతాలలో ఆహారధాన్యాలు అతి స్వల్పంగా మాత్రమే పండుతాయి. దానికి కారణం అడవి ప్రాంతాల్లో జీవిస్తున్న పశుపక్ష్యాదులు ఎప్పుడోవచ్చి చేనులో పడటం, చేనంతా పాడైపోవటం వల్ల వాళ్ళకు ముట్టేది చాలా తక్కువ. దీన్ని షావుకార్లు మామూళ్ళతో మొత్తం దోచుకోబడ్డారు. తిరిగి అదే పరిస్థితి నెలకొంటుంది. గిరిజన ప్రజలు ఏడాదిలో అత్యధిక భాగం గడ్డిగింజలు, అడవుల్లో లభ్యమయ్యే కాయలు, పండ్లు, అడవిదుంపలు, ఇప్ప పువ్వు తింటూ కాలం గడుపుతారు. వీరి అడవి కోళ్ళను, యెనుము అనే అడవి దున్నలను వేటాడుతారు. సామలు, అరికెలు, జొన్నలు లభ్యమయినప్పుడు వాటితో రొట్టెలు చేసుకొని గంజికాచుకొని తాగి కాలం వెళ్ళ బుచ్చుతారు.

నాయకపోళ్ళు, కొలాములు గోండులకన్నా వెనకబడినవారు, గోండులు ఒకప్పుడు రాజ్యాలు పరిపాలించినారు. అందుకే వారిలో కొందరికైనా పట్టాభూములుంటాయి. పశువులు, ఇండ్లు, నాగలి, భూమి, పుట్రా ఉంటాయి. నాయక పోళ్ళు అలాకాదు. వీరు మామూలు వ్యవసాయం చేయరు, వీరిది పోడు వ్యవసాయం వీరు పంట పండించటానికి ఎద్దులు, నాగలి ఏమీ ఉపయోగించరు కర్ర, పార, కొడవలి, గొడ్డలి ఇవే వారి పనిముట్లు. వీటితోనే పంటలు పండిస్తారు. ఇరవయ్యవ శతాబ్దంలో గిరిజనులు వ్యవసాయాన్ని రెండు విధాలుగా విభజించి చేస్తున్నారు. 1. పోడు, 2. కుకి.!

పోడువ్యవసాయంలో అడవులను నరికి దున్ని వ్యవసాయం చేసేవారు. ఆ విధంగా పంటలు పండించాక ఆ ప్రదేశాన్ని వదిలి గిరిజనులు వేరేచోటికి వలస వెళ్ళి తిరిగి మళ్ళీ అదే విధంగా భూమిని సాగులోకి తెచ్చేవారు. వీరు స్థలాన్ని మారుస్తూ రెండు, మూడేళ్ళకొకసారి

సాగుచేసి నేలమారుస్తుంటారు. పంట మార్పిడిలేదు. ఈ వ్యవసాయంవల్ల అడవికోత ఉండదు. స్థలాన్ని మార్చడంవల్ల ప్రకృతికి నష్టం జరగదు. అడవి సహజంగానే అభివృద్ధి చెందడం జరుగుతుంది. ఎరువులేకుండా ప్రాచీన సంప్రదాయాన్ని అనుసరిస్తారు కాబట్టి నేలమారుస్తారు. ఒకచోట వ్యవసాయంచేస్తే భూమిసారం తగ్గిపోయి పంటలు పండవని వీరినమ్మకం. వీరు అడవంతా తిరుగుతూ గుట్టలపై వ్యవసాయం చేస్తారు. గిరిజనేతరులు అడవుల్లో ప్రవేశించి అక్కడి పంటల్ని ఇతర ప్రదేశాలకు తరలింపచేయుటంవల్ల ఈ 'పోడు' వ్యవసాయపద్ధతి అడవులవినాశనానికి దారి తీసింది.

'కనకి' వ్యవసాయంలో గిరిజనులు ఏటవాలు భూములలో, లోతట్టు ప్రాంతాల్లో నేలను పెళ్లగించి, భూమిలో కన్నాలు తవ్వి వాటిలో విత్తనాలు నాటి వ్యవసాయంచేస్తారు. ఈ రకం వ్యవసాయంవల్ల రైతులకు చాలీ చాలని ఆదాయం లభించేది. అందువల్ల ఈ గిరిజనులు అడవులలో లభ్యమయ్యే ఇతర ఉత్పత్తులైన కుంకుమపువ్వు, పండ్లు మొదలైన వాటిపైన ఆధారపడేవారు. కొన్ని సందర్భాలలో కరువు కాటకాలు సంభవించి ఎంతో నష్టం జరిగేది. ఒక్కొక్కప్పుడు ప్రకృతి బీభత్సాలతో వాళ్ళ పునాదులు లేని పూరిళ్ళకి నష్టం వాటిల్లుతుంది. అయినప్పటికీ ఈ గిరిజనులు కష్టనష్టాలను సహిస్తూ, అడవుల్లో నివసిస్తుంటారు. భూమి గిరిజనునిప్రాణం, వ్యవసాయం అతని వృత్తి, అడవితల్లి తనకూ తల్లి! ప్రతిరోజూ పేళ్ళని భూమి, పొలయమటూతే ఉంటుంది. చుట్టూ అడవి, నీటివసతి, స్వచ్ఛమైన గాలీ, వెలుతురూ, పశుసంపద ఇన్ని ఉన్నా సరిపోయే తిండి ఉండదు. జావతాగి కడుపు నింపుకునే కుటుంబాలే ఎక్కువ. మరికొంతమందికి ఎంతో కొంత అన్నం దొరికినా జావకూడా

తప్పనిసరిగా లాగాల్సిన ఆర్థిక దుస్థితిలోనే ఉంటారు.

కొలాములు నాయకపోళ్ళకంటె ఇంకా వెనక బడినవారు; వీళ్ళు వ్యవసాయం కూడా చేయరు. అడవిలోంచి వెదురుకొట్టి తీసుకొచ్చి బద్దలుగా చేసి తడికెలు, బుట్టలు, గుల్లలు, గంపలు, గుమ్ములు, గాదెలు, జల్లెళ్ళు, చేటలు అల్లుతారు ఈ వెదుళ్ళు ఉనుచోట ఈత కమ్మలతో చాపలు, చీపురుకట్ట అమ్ముకుంటారు అదే వాళ్ళ బతుకుతెరువు, చేసిన వస్తువులతో ఊరూరా తిరిగి అంగళ్ళు చేసి అమ్ముకుంటారు. వీళ్ళనుండి కూడా అధికారులు తమ బలంతో పైసలు వసూలు చేసుకుంటారు. వీరు అల్లె తడకలకు, కావాల్సిన వెదురు, బొంగు అడవిలోంచి నరుకుతున్నారంటూ వారిని శిక్షిస్తారు.

గిరిజనుల మొత్తం జీవితం వ్యవసాయంతో ముడిపడి ఉంటుంది. అన్నిపనులు వ్యవసాయపు అవసరాల చుట్టూరానే రూపొందిస్తారు. వీరికి వరి, జొన్న, మొక్కజొన్న, రాగులు, కోల ముఖ్య పంటకాగా వ్యాపార పంటలైన పత్తి, పొగాకు, మిరప అతితక్కువ ప్రాంతంలో పండిస్తారు. నువ్వులు కూడా పండిస్తారు వరిసాగు ప్రధానం అయిన చోట జులై మాసం నుండి దున్నడు, విత్తడం, నారుపోయడం ప్రారంభిస్తారు. నీటి సౌకర్యం తక్కువ ఉన్న భూములు కనుక ఎంత ముసురు ఉంటే వాళ్ళకి అంతలాభం, వీళ్ళు పెద్ద వర్షాలు కోరుకోరు. ఆ వర్షాల ఉపయోగంకూడా తక్కువే. ఈ మధ్య కొందరు గిరిజనులు నాగలిని ఉపయోగిస్తున్నారు. కొందరు గిరిజనులు నాటు వేసే పద్ధతికంటె అలకడానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. వీరిలో కొందరికి పశువులుంటాయి. అవి వీరిలాగే బక్క చిక్కి ఉంటాయి. ఆవులకు మేకలకు పాలు పితికడం చేయరు. అది వీరి సాంప్రదాయం, తమలాగే

ఆ పశువులు కూడా అడవిలో తినడం, ఊర్లో ఉండటం అనే పద్ధతిగా వాటిని పెంచుతారు తప్ప ప్రత్యేకంగా వాటిపై ధ్యాస పెట్టరు.

వీరు తమ అజ్ఞానం, దారిద్ర్యంవల్ల వ్యవసాయంలో మెలుకువలు తెలియక నిరంతర శ్రమతో వ్యవసాయంలో తగిన ఫలితాన్ని ఎలా పొందలేరో అలాగే పశువుల పెంపకంలో కూడా వాటి ఆలనా పాలనా సరిగా చూడక, వాటి విలువలు తెలియక సరియైన పద్ధతులు అర్థంగాక పురాతన పద్ధతుల్ని, అ శాస్త్రీయ పద్ధతుల్ని అవలంబిస్తున్నారు.

వీరందరి ఆర్థిక జీవనం ఏరకంగా ఉన్నా సామాజిక సంబంధాలను పరిశీలిస్తే మాత్రం గిరిజనులలో సమైక్యత కనిపిస్తుంది. దీనికి కారణం గిరిజనులలో భూమి, తదితర ఉత్పత్తి సాధనాలు స్వంత ఆస్తి అనేది లేకపోవడం, గిరిజనులు ఇప్పటికీ సమిష్టి ఆస్తి సంబంధాల ఛాయలను వదులుకోలేదు. ఎవరి వ్యవసాయం వాళ్ళు చేసుకుంటున్నా ఒక సమిష్టి పద్ధతిలో చేస్తారు. అందరూ ఒకేసారి మొదలు పెట్టడం, సమిష్టిగా పూజ, తదితర కార్యక్రమాలను నిర్వహించటం, పంట ఒకేసారి కోయడం, గ్రామమంతా ఒకేసారి అంగడికి వెళ్ళటం. ఇలా ప్రతి పనీ పెండ్లి అయినా, చావు అయినా సమిష్టిగా జరుపుకుంటారు. గ్రామమంతా కలిసి పండుగలు, వేడుకలూ, ప్రముఖ సందర్భాలలో ఉమ్మడిగా తమ ఆనందాన్ని పంచుకొంటారు. పంట వేసేటప్పుడు, కోతలు కోసేటప్పుడు, విప్పచెట్టు పూత పూసినపుడు, మొట్ట మొదటి వర్షం కురిసినపుడు పండుగలు జరుపు కోవడమే కాక కొన్ని సమయాలలో భీమదేవర పెళ్ళి, పురాణ పురుషుని పుట్టుకను ఆధారంగా చేసుకొని పండుగలు చేసుకుంటారు, 'మోదుగుపూలు' నవలలో వీరి పుట్టుకని కథగా చెప్పుకోవడం రచయిత వివరించారు.[3]

నాగరిక సమాజాన్ని ముక్కలు ముక్కలుగా చేసి చివరకు మన పక్కనున్న వాళ్ళ మనకళ్ళ ముందే మరణించినా పట్టించుకోనంతగా మన బూర్జువా సంస్కృతి ఎదిగింది. దీనికి విరుద్ధంగా గిరిజన సంస్కృతిలో కట్టడి ఉంటుంది. వీరు ప్రకృతిలో విచిత్రమైన భ్రమలను ఏర్పరుచుకొంటారు ప్రతి వస్తువులోనూ ప్రాణం ఉందని, భావిస్తూ, గాలి, చెట్లు, నదులు, భూమి, పైరులో ఉన్న ఆ ప్రాణంతో మంచిగా ఉండటం అవసరమనుకొంటారు అందువల్లనే ఏ తిండిని ఇష్టమనుకుంటారో ఆ తిండిని తెచ్చిపెట్టే ప్రయత్నాలు చేస్తారు. ఇదే క్రమంగా నరబలులకు కూడా దారి తీసింది. ఆ జీవిని ప్రసన్నం చేసుకోవడానికి వీరు నృత్యాలు చేసి పాటలు పాడతారు. వీరు ఈ నృత్యాలను ఎప్పుడు పడితే అప్పుడు చేయరు. ఒక నిర్ణీత పద్ధతిలో, నిర్ణీత సమయంలోనే చేస్తారు ఈ నృత్యాలు చాలా వరకు ఈ దేవుళ్ళను ప్రసన్నంచేసుకోవడం కోసమే చేస్తారు. వీరి జీవిత విధానమంతా అర్థంకాని విశ్వాసాలతో నిండి పోయి వుంటుంది. పుట్టుక, పెళ్ళి, చావు, ఆట, పాట, వ్యవసాయం అన్నీ ఖచ్చితమైన పద్ధతిలో జరగాలి. దీంట్లో ఏది తప్పినా ఉపద్రవం ముంచుకొస్తుంది.

చనిపోయినతరువాత వారి దేవతలుగా మారి పోతారని వీళ్ళ ప్రగాఢ నమ్మకం. అక్కడే జీవిస్తూ నిత్య జీవితంలో కలగ చేసుకుంటూ ఉంటారనే దృష్టి పైన కూడా నమ్మకం. తమకు మంచి జరిగినపుడు ఈ అదృశ్య శక్తుల 'దృష్టి' తగలకుండా చూసుకొంటారు. కొన్ని తెగలలో బాగా పండిన పంటకు దృష్టి తగులుతుందనే భయంతో పంటనాశనమయిపోయిందని పాటపాడుతారు ఆ రోజంతా నృత్యం చేస్తారు. సవరతెగ గిరిజనులు పెళ్ళిలో ముందు అమ్మాయికి విల్లంబుతో పెళ్ళిచేసి ఆ విల్లంబును నదిలో పారేస్తే ఆ అమ్మాయి విధవ అవుతుంది. తర్వాత మళ్ళీ పెళ్ళి చేస్తారు.

గిరిజనుల జీవితం చాలా కళాత్మకంగా వుంటుంది, వీరి జీవితంలో పాట, నృత్యం, అలంకరాలు, పెనవేసుకుని వుంటాయి. వీళ్ళ శ్రమ , కళకూ మధ్యవుండే సంబంధాన్ని మేధావులు గుర్తించారు. వీళ్ళ నృత్యం,పాట,చిత్రలేఖనం, అలంకరణ మొ॥ కళలకు సంబంధించిన శ్రమ సంబంధమయిన ఆనందంతోను, అలసటతోను, ఉత్సాహంతోను వుండే సంబంధం అవశ్యం, గిరిజనులలో కళకు చాలా ప్రాముఖ్యం కూ వుంది. వేటాడే గిరిజనులు తమ ఇళ్ళ గోడలపైన జంతువులను వేటాడి చంపుతున్న భంగిమల్లో చిత్రాలు వేస్తారు. వ్యవసాయం చేసే రైతులు పంటకోసుకుంటున్నట్టు అభినయంవేస్తున్న భంగిమల్లో చిత్రాలు గోడలపై వేస్తారు. అంటే వారి శ్రమకు కళాత్మక రూపం ఇచ్చుకోవడం అన్నమాట, దీనివల్ల వాళ్ళు పొందే ఉత్సాహం అవశ్యమైన మానవీయ ప్రక్రియ. వీళ్ళలో మూఢనమ్మకాలు ప్రబలంగా వుంటాయి వీరిజీవితం వీటితో ముడిపడి వుంటుంది. వేట జంతువులను చంపడం, పంట పొలాలను కోయడం మొ॥ చిత్రాలు వేస్తే నిజంగా అటువంటి ఫలితాన్నే కల్గుతుందని ఆశిస్తారు.

గిరిజనుల కళా జీవితంలో ముగ్గులు పెట్టడాన్ని తీసుకుంటే ఈ ముగ్గులు పెట్టడంలో సౌందర్య దృష్టి అవశ్యమయింది. నిజానికి వాటి ఉద్దేశం దుష్ట శక్తులను దూరంగా ఉంచడం శరీరానికి పచ్చ పొడుచుకుంటే చనిపోయిన తర్వాత శరీరాన్ని దయ్యాలు తినకుండా కాపాడటాన్ని అనే మూఢ విశ్వాసం వుంది. అయితే ఈ పచ్చ బొట్టుల్లో కళ, సృజనాత్మకమైన ఆనందం వున్నా అది వీళ్ళ విశ్వాసాల పరిభాషలోనే రూపంగా మలచబడతాయి. గిరిజనుల ఆలోచనల్లో, వాళ్ళ విశ్వాసాలు ఎంతో బలంగా పెనవేసుకుపోయి వుంటాయంటే వారి శ్రమ నుండి కళా కాంక్షను, సృజనాత్మకతను, విశ్వాసాలను వేరు చేయడం అసాధ్యం, ఒక

గిరిజనుడు తన శ్రమను ప్రత్యక్ష వ్యవస్థీకరణంగా సృష్టించదల్చుకున్నప్పుడు అది అతని విశ్వాసాల నుడికారంలోనే రూపం తీసుకొని అర్థవంతమవుతుందే తప్ప దాన్ని వేరు చేయడం సాధ్యంకాదు.

గిరిజనుల జీవితం అంతా వ్యవసాయంతోనే ముడిపడి ఉంటుంది. ఈ వ్యవసాయంలో ఎంత కష్టించినా అభివృద్ధి పాలు తక్కువే. అయినా జీవితంలో నిత్యం సంతృప్తి అనుభవించడం గిరిజనుల ప్రత్యేకత, జీవితంలో ప్రతిక్షణం వ్యాపారంతో సంబంధం కల్గి ఉండదు కాబట్టి ఉన్నదాంట్లో తృప్తిగా బ్రతకడం, లేనిదానికోసం అర్రులు చాచడం ఉండదు.

గిరిజనులలో ఉన్న ఈ భౌతిక జీవితాన్ని కంట్రాక్టర్లు, కలపవ్యాపారస్తులు, దళారీ పెట్టుబడిదారులు, గిరిజనేతరులు మొదలైనవారు భూ ఆక్రమణలద్వారా, ఇతర దౌర్జన్యాలద్వారా మార్చటానికి ప్రయత్నిస్తున్నారు. వీరిని అమాయకులుగా చేసుకొని ఈ ప్రజలపై జరుగుతున్న దోపిడీ దారుణం. మైదాన ప్రాంతాలకు చెందిన భూస్వాములే కాక గ్రామ పటేళ్ళు, పట్వారీలు కూడా ఈ గిరిజనులపై అధికారం చెలాయిస్తారు. వీరు ప్రజలనుండి ప్రభుత్వానికి చెల్లించవలసిన భూమి శిస్తును పదిరెట్లనుండి వందరెట్ల వరకు వసూలు చేసేవారు. గిరిజనులను తాత్కాలిక ఆక్రమణ దారులుగానే ఉంచుతూ, ఆ భూములపై పట్టా హక్కును ఈ అధికారులే పొందేవారు. ఆ భూములు గిరిజనుల పేర పట్టా అయి ఉన్నాయని ప్రభుత్వానికి తెల్పేవారు. కాని అది చాలా స్వల్ప భాగమే, నిర్బంధచాకిరి, వెట్టి చాకిరి అమలులో ఉండేది. వారెంతో కష్టంచేసి సంపాదించుకున్నదాంట్లో కాస్తయినా వారికి దక్కనియ్యరు ఈ భూస్వాములు.

వీరేగాక గిరిజనులకు ఫారెస్టు అధికారులు కూడా వారి పాలిటి రాక్షసులుగా ఉండేవారు. ఈ అధికారులు ప్రజల శ్రమను నానా విధాలుగా దోచుకునేవారు. గిరిజనులు నిత్యావసరాలైన కలపనుగాని, వంట చెరకుగా ఉపయోగించుకునే కట్టెలుగాని తీసుకు పోవాలంటే లంచాలు ఇవ్వక తప్పలేదు. గిరిజనుల దగ్గర లంచాలు గుంజనిదే తోచదు వారికి! లంచం ఇవ్వనిదే బుక్కి గడవదు వీరికి! చేతిలో గొడ్డలి పట్టుకోవడమే పాపం! వారికి పట్టుకు పోయి కోర్టువాళ్ళు, ఫారెస్టు అధికారులకు ఎంతో కొంత ముట్టచెప్పడమే వారి మనుగడకు ఏకైక మార్గం. వీరి బారినుండి తప్పించుకొని కొత్త ప్రాంతాలకు వెళ్ళినా అక్కడా ఇదే పరిస్థితి ఎదురౌతుండేది. అడవులలో లభ్యమయ్యే అన్నింటి మీద ప్రభుత్వం వేలంవేసేది. ఆ నాటి గిరిజనుల దుస్థితి ఎలా ఉండేదంటే ఆ అడవిలో పుట్టి పెరిగినా, అక్కడ ఉన్న కాంట్రాక్టరుకో, ఫారెస్టుగార్డుకో, అధికారికో మూల్యం చెల్లించకుండా ఒక్క ఆకును కూడా అనుభవించే వీలు లేని పరిస్థితి.

గిరిజన కార్మికులకు అతి తక్కువ జీతాలు చెల్లించే కాంట్రాక్టర్లు, షావుకార్లు విపరీతంగా డబ్బు సంపాదించుకునేవారు గిరిజన ప్రజలకు చింతపండుకు, తేనెకు, తదితర వ్యవసాయోత్పత్తులకు అతితక్కువ డబ్బులభించేది. షావుకార్లు వాళ్ళకు ఉప్పు, మిరపకాయలు, నూనె, బట్ట, పొగాకు తమ ఇష్టం వచ్చినంత ఎక్కువ ధరలకు అమ్మేవారు. వీరికి పండిన పంటను అమ్ముకోవడానికి తగిన సౌకర్యాలు లేవు, గ్రామాల్లో, తాలుగా కేంద్రాల్లో, షావుకార్లు తిష్టవేసుకు కూర్చోవడంతో వాళ్ళు ఆ షావుకార్లకే అమ్మవలసి వస్తుంది. ఈ షావుకార్లు అడవిలో ఉత్పత్తి అవుతున్నదంతా తరలించుకుపోవడంలో అందెవేసినచేయి.

ఈ గిరిజన ప్రజల మార్కెట్ ఈ షావుకార్లతో, సంతలకు వచ్చి పోయే షావుకార్లతో ముడిపడి ఉంటుంది. ఈ షావుకార్లందరూ గిరిజనుల్ని సులభంగా నిలువు దోపిడి చేసి తమ పబ్బంగడుపు కుంటారు.

ఈ పరిస్థితి వల్ల గిరిజన సంస్కృతి అంతరించిపోతుందేతప్ప వారి భౌతిక జీవితం అభివృద్ధికాదు. వారి మూఢ విశ్వాసాలు నాశనంకావు. విప్లవం ఒక్క పారిశ్రామిక రంగాలకే పరిమితం కాకుండా అడవుల్లో కూడా జరగాలి, ఆ విప్లవంద్వారా దేశ సంపదను శ్రామికుల పరంచేయాలి, వీరు విప్లవంలో భాగమై వారి సమిష్టి జీవనాన్ని కళను, సంస్కృతిని శ్రామికులకు అందించినపుడే మానవీయ లక్షణాలను కాపాడుకోగల్గుతారు. గిరిజన సంస్కృతిలోని ఉన్నతమైన లక్షణాలు కాపాడాలంటే అది మొత్తం సమాజంలో నెలకొల్పే ప్రయత్నం జరగాలి. వీరు ప్రకృతిని చూసి భయపడే అవసరంపోవాలి. విజ్ఞాన సంపద అందరిదీ అవ్వాలి. సుమారు నాటాయాభై సంవత్సరాలనుంచీ గిరిజనుల జీవితం మారుతూనే ఉంది. ఈ మార్పులో గిరిజనులు కూలీలుగా, రైతులుగా మారి వర్గ సమాజపు చట్రంలో ఇరుక్కున్నారు. వీరు గడిచిన ఈ పోరాటాలలో జీవితాల్ని ఛిన్నా భిన్నం చేసుకున్నారు. వీరి పోరాటాలే గిరిజన పోరాటాలుగా ప్రసిద్ధిగాంచినాయి. అడవిలో బ్రతుకుతున్న ఆటవికులకు నాగరికత అంటే ఏమిటో తెలియదు. వాళ్ళు రాతియుగంలో జీవిస్తున్నవారు. అసలురాతియుగం అంటే తెలియని వీరికి తెలిసింది, జీవితంమాత్రమే, ఇటువంటి కోయుల జీవితపరమైన మోదుగపూలు నవలలో కనిపిస్తుంది. రచయిత అడవుల్లో ఉన్నకోయగూడెంలో వున్న పాలిక గుడిసెలల్లో నివసిస్తున్న కోయజనజీవితాన్ని కళ్ళకు కట్టినట్లు, సుస్పష్టంచేశారు. అడవిలో ఉన్నదంతా కోయవాడిదే.

ఉక్కులాంటి తనశరీరముతో అడవిని కొడుతూ భూమిని సాగుచేస్తూ, తన చెమటోడ్చి పంటలు పండిస్తాడు, ఆ పంటరాసులను చూసుకొని మురిసిపోతాడు. అతని ఆనందం అంతవరకే పరిమితమౌతుంది. షావుకారు వచ్చి పంటలన్నీతుడుచుకపోతాడు, చివరికి తనరెక్కలు మాత్రమే మిగులుతాయి. ఎప్పటిలాగే ఆడ,మగ అడవి మీదపడ్డారు కాయగసరులతో, దుంపలతో తన జీవనంగడుపుతారు.అలా కాలచక్రం తిరుగుతూ ఉంటుంది. విప్పసారా తాగుతూఉంటారు. వీరెప్పుడు వర్షంకోసం ఎదురుచూస్తుంటారు వర్షంవారికి ప్రాణం, నెమళ్ళు అడవి అంతా కూస్తున్నప్పుడు వర్షంరాబోతుందన్న సంగతి కోయదొరలకు తెలుస్తుంది. బుట్టలో నవధాన్యాలు తెచ్చి విత్తనాల పండుగ జరుపుకుంటారు. వీరికిదొక్కటే ముఖ్యమైనపండుగ. వేరే పండగలు ఉండవు.

'మోదుగపూలు' నవలలో ఇటువంటి పండుగను ఆడ, మగ అందరూ జట్లు జట్లుగ కలిసి చేటాపటాలేసుకొని పాటలుపాడుకుంటూ తమ పూర్వీకులు ఎట్లాఉన్నారో పురాణ కథలద్వారా నెమరు వేసుకుంటున్న సమయంలో గూడెంలో తలారి శివుడు గొల్లు ఘల్లుమంటుంది. వాడి గొల్లు ఘల్లుమనగానే గూడెంలో వున్న ప్రతి ఒక్కరి గుండె ఝల్లు మంటుంది. ప్రతిగిరిజనుడు కొండలను పిండిచేసే శక్తి, పులితో పోరాడే శౌర్యం ఉన్నా అధికారులను చూస్తే హడలిపోతారు. అదికోయల బలహీనత అని తెలుసుకుంది దొరలబలం!

తలారి శివుడు గూడెంలో పెద్దగా పిలువబడుతున్న సమ్మయ్య దగ్గరికి వచ్చి గూడానికి గిర్దావర్ ఆఫీస్ వస్తున్నారని చెప్పాడు తాసిల్దార్ బంగ్లా కట్టడానికి కోయోలంతా కట్టె కొట్టి పెట్టాలని చెప్పి అందర్ని తరలివచ్చపోయిందుకు సన్నాహాలు చేస్తుంటారు.

ఈ కోయవాళ్ళలో ఒకగూడెం ప్రజలు ఇంకొక గూడానికి తరలివస్తుంటే ఒకరినొకరు సాదరంగా ఆహ్వానించుకొని అందరూ కలిసి సంబరంగా పండుగలాగా ఆ దినాన్ని జరుపుకుంటారు. ఈ నవలలో కోయ దొరల జీవితంతో పాటు వారి ప్రణయం, కోయల ఆచార వ్యవహారాలు, వారు ఔషధులుగా వాడుకుంటున్న సంజీవనిచెట్లు, తమ ప్రాణాలు పులి వాత పడకుండా దాన్ని దెబ్బతీయుటంలో చూపిన బాక చక్రం మొదలగు వాటిని చాలా వివరంగా కోయ దొరల ద్వారా అడవి జీవితాన్ని చూడవచ్చు.

సుఖాలతో, మధ్య మధ్యన వస్తున్న దుఃఖాలతో ఎవరి ప్రమేయం లేకుండా తమ బ్రతుకును తాము బ్రతుకుతున్న ఆ అడవిలో కూడా దొరలు, అమీన్లు, సరిగా బతక నివ్వరు; తాసిల్దారు ఇంటి కట్టడంకోసం కోయవాళ్ళందర్నీ కూలీకి తీసుకు రమ్మంటాడు.

కోయలలో ప్రముఖ పాత్రగా కన్పిస్తాడు సింగడు, ఇతడు చాలా పరాక్రమ వంతుడు. అడవిలోని పెద్ద సమ్మయ్య కొడుకు, కోయలందరు కూలీలుగా ఊర్లోకి వచ్చినప్పుడు ఈ నాగేశ్ వీళ్ళకు అడవిలో జరుగుతున్న అన్యాయాలన్నీ ఒక్కొక్క సంఘటన ద్వారా విడమర్చి చెప్తున్నాడు. వాళ్ళలో మెల్ల మెల్లగా ఆలోచనలు రేకెత్తిస్తున్నాడు. వాళ్ళను అన్యాయంగా ధ దోచుకుంటున్నారని బోధపడసాగింది. రఘు మాటలను సింగడు శ్రద్ధగా విన్నాడు. తాను చదువుకోక పోయినందుకు విచార పడ్డాడు. తనలో వస్తున్న మార్పును అందరికీ చెప్పాలంటే తహ తహ ఎక్కువకాసాగింది. స్తంభాలు పాతి వేసే కార్యక్రమం అయిపోయేలోపున కోయలు నాగేశ్ రఘులు చెప్పిందాన్ని చర్చించుకున్నారు. దౌర్జన్యం దోపిడి, అధికారం, పోలీసులు; అన్న పదాలు వారికి అర్థం కాసాగాయి.

తలారిశిపుడు ఎప్పటిలాగే మప్పి జులుం చేయబోతే ' ఇంతెజాములు వాళ్ళే చేసుకున్నాను కోయలెందుకు. చెప్పారు? ' అని ప్రశ్నిస్తాడు. ఆ జవాబు గిర్దావరు గుండెల్లో భయం పుట్టించింది. అతడు ప్రాణాలు చేతబట్టుకొని పారిపోయాడు. ఆ కోయగూడెం ప్రజలు మొదటిసారిగా విజయంసాధించారు.

నాగేశ్ కోయల దొరకు అండగా అడవిలో వుంటాడు. నాగేశ్ ద్వారా తుపాకీ కొట్టడంనేర్చుకొంటాడు సింగడు.

కోయగూడెం భూములను పక్క ఊరి దొర కొంటాడు. ఖబ్జా ఇప్పించడానికి అడవిలోకి మాత్రం రావటానికి ఎవరూ ఒప్పుకోరు. ఆ రకంగా రెడ్డిగారు మోసపోయి, తిరిగి వెనక్కుపోవడం ఇష్టంలేక తన మనుష్యులతో కోయగూడెంలోకి ప్రవేశిస్తాడు. అక్కడ అతన్ని ఎదుర్కోటానికి కోయలే వుండరు. ఖాళీగుడిసెలు అక్కడ బంగాళా నిర్మాణానికి ముగ్గుపోస్తారు అందరూ ఆనందంతో మత్తులో వున్నప్పుడు అర్ధ రాత్రి తుపాకీ పేలింది. రెండువైపులా తుపాకీలు తమపనిని నిర్వర్తిస్తున్నాయి. మీరంటే మాకు పగలేదు. తుపాకులు విడిచి పోండి, ప్రాణాలు దక్కవు ; అన్న కేక ప్రతిధ్వనిస్తుంది. భయంతో అందరూ కోరుగూడెం నుంచి జారుకున్నారు.

ఈ రకంగా నాగేశ్ అడవిలో కోయగూడెంలో విప్లవాన్ని తెచ్చాడు. దొరల దౌర్జన్యాలను ప్రతిఘటించే శక్తిని సంపాదించుకున్నారు. ఈ పోరాటంలో పేరు విజయం సాధించారని చెప్పలేం, వారి పోరాటం అనంతం. సాగుతూనే వుంది. ఈ పోరాటం ఇంకా సాగుతుందనడానికి నిదర్శనం'అడవి, అడవిలో అన్నలు,' అన్న నవలలద్వారా తెలుసుకోవచ్చు .

'' గిరిజన రైతాంగపోరాటానికి తెలంగాణలో మైదాన ప్రాంతరైతాంగపోరాట చరిత్ర కంటె ప్రాచీన చరిత్ర ఉంది... తెలంగాణ పోరాటం ఒక దారి పట్టాక కూడా గిరిజన రైతాంగ పోరాటం గురించి ఎవరూ పట్టించుకున్నట్టు లేదు. తెలంగాణపోరాటపు వివిధ దశలను కథలుగా నవలలుగా ప్రతిఫలించిన తెలుగు సాహిత్యంలో కొమరం భీం- నాయకత్వాన జరిగిన సాయుధ తిరుగుబాటును చిత్రించిన రచన ఏదీ రాకపోవటాన్ని బట్టి అట్లా అనుకోవలసివస్తుంది.'' అని గిరిజన పోరాటాన్ని తమ వ్యాసంలో వివరించారు.[1]

1858వ సంవత్సర ప్రారంభంనుంచే తెలంగాణ జిల్లాల్లో ఉద్యమాలు తలెత్తాయి. అప్పటి రాయచూర్ తెలంగాణ ప్రాంతంలో ఉండేది. మొదట రాయచూర్‌లో భీమరావు దేశాయ్ అనే ఒక వీరుడు కొంత సైన్యం సమకూర్చుకొని బ్రిటిష్‌వారితో యుద్ధంచేసి మరణించాడు. అదే సమయంలో ఆదిలాబాద్ జిల్లాలోని గోండులు కూడా బ్రిటిష్ వారికి ఎదురు తిరగడం నేర్చుకున్నారు. వారి నాయకుడు రాంజీగోండు బ్రిటిష్ వ్యతిరేకి, చివరికి ఉట్నూరు తాలుకాలో రాంజీ నాయకత్వంలో గోండులకు, ఇంగ్లీషు వారికి మధ్య యుద్ధం జరిగింది. గోండులు పరాజితులయ్యారు. రాంజీ గోండును నిర్బంధించి నిర్మల్‌కు తీసుకువచ్చి అతన్ని ఒక చెట్టుకు ఉరి తీసి చంపారు. ఆ చెట్టును ' రాంజీ గోండు చెట్టు' అని వ్యవహరిస్తారు . 1867లో జంగ్ బహదూర్ అను బిరుదుగల రాంరావు అనే యోధుడు కొన్ని వందల సైన్యంతో బ్రిటిష్ వారినుండి సతారానా అనే జిల్లాను స్వాధీనం చేసుకోవడమే తన ఉద్దేశమని ప్రకటించాడు. కాని 1867లో బ్రిటిష్ సైన్యం రాంరావును నిర్బంధించి అండమాన్ దీవులకు పంపించి యావజ్జీవ శిక్ష విధించింది.[2]

అప్పటినుండి ఆదివాసి పోరాటాలు జరుగుతునే ఉన్నా నిజాం సామంత రాజుకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటం చెప్పుకో తగ్గది. జోడేఘాట్ కేంద్రంగా ఉండి, తమ ప్రాంతంలోని సరుహక్కులు తమకే చెందాలని కొమరం భీం నాయకత్వాన సాయుధ తిరుగుబాటు జరిగింది. 1925 - 26 సంవత్సరాలలో ఆదిలా బాద్ గిరిజన ప్రాంతాల్లో అమలుకు వచ్చిన అడవి సంరక్షణ చట్టాలు మైదాన ప్రాంతాలనుండి వచ్చే గిరిజనేతర భూస్వాముల షావుకార్ల, వడ్డీ వ్యాపారస్థుల క్రూరమైన దోపిడీ, ఇవన్నీ కలిసి అడవుల్లో పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులను వాళ్ళ భూముల్నుండి వెళ్ళగొట్టించి, అడవి లోతట్టు ప్రాంతాలకు తరుముతూ వచ్చాయి. ఈ పరిస్థితులు కొమరం భీం నాయకత్వంలో భూమి మీద హక్కుకోసం సాయుధులై తిరగ బడటానికి గోండులను ప్రేరేపించాయి. ఈ తిరుగుబాటు ఉద్యమం దాదాపు ఏడు నెలలు నైజాం పోలీసులదాడిని ఎదుర్కొంటూ సాగి చివరికి 1940 సెప్టెంబరు 1వ తేదీ నాటికి అణచివేయబడింది.

గిరిజనులు అడవినే నమ్ముకోవడం వల్ల, తమను భూమి నుండి బే దఖల్ చేయడానికి, ఇతర సంపదలను తరలియుకు పోవడానికి సిద్ధం అయిన ప్రతివారిన్, ప్రతి చోటా ఏదో ఒక రూపంలో ఎదిరించి పోరాటానికి సిద్ధ పడ్డారు. దండకారణ్యంలోనూ, చుట్టు పక్కలగల అటవీ ప్రాంతమంతా ఒకప్పుడు గోండు రాజులకు నిలయం. బ్రిటిష్ వారి ఆక్రమణలనుండి ఇప్పటివరకు ఎక్కడి కక్కడ అనేక రకాలైన పోరాటాలు ప్రతిఘటనలో జరుగుతూనే ఉన్నాయి. మెజారిటా ఆదివాసి క్షేత్రాలలోని ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలలో రాజ్యం యొక్క అణచివేతను, దోపిడీని ఎదిరిస్తూ ఉద్యమాలు నిర్మిస్తున్న చరిత్ర ఈ నాటికీ ఉంది.

సామ్రాజ్య వాదంతో పోరాడి ఓడి పోతున్న అడవుల్లోకి తరుముగా తలవంచి బ్రతకకుండా జీవించిన వారి చరిత్రగానే, స్వేచ్ఛా కాంక్షకు ప్రతీకగానే గిరిజనుల చరిత్ర నిలిచి ఉంది."[3] ఆ చరిత్ర చారిత్రక సత్యాలతో నిండి ఉన్న నవలలుగా రూపొందించబడ్డాయి. ఆ చారిత్రక అంశాలను తీసుకునే అల్లంరాజయ్య సాహు" కొమరం భీం'' నవల వెలువడింది.

కొమరం భీం నవల నిజానికి కల్పనలతో, ఊహలతో కూడుకున్న పుస్తకం కాదు. కొమరం భీం పేరుతో ఉన్నతని జీవిత చరిత్ర, ఈ నవలలో 1915 నుండి 1940 దాకా జరిగిన సంఘటనలను పొందు పర్చారు, ఆదిలాబాద్ గిరిజన్రైతాంగ పోరాటం కొమరం భీం నడిపిన పోరాటాన్ని చారిత్రక నవలగా పునర్నిర్మించుకుంది. సాహు, అల్లం రాజయ్య కలిసి అనేక ప్రభుత్వ నివేదికలు, సామాజిక శాస్త్ర వేత్తల పరిశోధనలు అధ్యయనచేసి, కొమరం భీం సమకాలికులను సన్నిహితులను కలిసి మాట్లాడి కొమర భీం చరిత్రను వర్త మాన గిరిజన రైతాంగ పోరాటాలకు నిర్మాణాత్మకమైన స్ఫూర్తి నివ్వటంకోసం నవలగా రచించారు.[4]

1975లో గిరిజన ఉద్యమాలకు సి. పి. ఐ. (ఎమ్. ఎల్) పీపుల్ వార్ గ్రూప్ తమ నాయకత్వాన్నందించింది. మొట్ట మొదట ఈ దళాన్ని గిరిజనులు గుర్తించలేదు. అడవులల్లో ఉన్న గిరిజనులు మొదట దళాలను దగ్గరికి రానియ్యలేదు. దళసభ్యులు వారితో భయంకరమైనవారి జీవితాల్లో నిండిన దోపిడీని వివరించారు. వెంటనే వారి జీవితాన్ని బాగుచేసే ప్రయత్నాలు ప్రారంభించారు. వారు చేస్తున్న రైతాంగ పోరాట లక్ష్యాలను వివరించి వారి మద్దతును సంపాదించుకున్నారు. మొట్ట మొదటిసారిగా గిరిజనులపై సాగుతున్న దోపిడీ పద్ధతులను తెలియ జేసారు. గిరిజనులను దోచుకు తింటున్న వార్నే అందరూ సంఘటితమై

ఏ రకంగా పోరాడాలో నేర్పారు. ఆ రకంగా గిరిజనులకు పార్టీపైన, దళ సభ్యులపైన విశ్వాసం కుదిరేట్లు చేసుకున్నారు. వాళ్ళలో చైతన్యం కల్గించటానికి పాటలను పేయూతగా తీసుకున్నారు.[5]

గిరిజనులకు వారి జీవితం అడవిలోన జంతువుకన్నా హీనమైందని భావించుకున్నారు. పొద్దున సద్దికూడా, మధ్యాహ్నం నీళ్ళకూడు, జీతంకొద్ది, పొద్దంతాపని, అందువల్లనే పెద్దోరికి భాగ్యం పోగయ్యిందని తెలుసుకున్నారు. పేదవాడికి తిట్లు, తన్నులూ, కష్టాలు, పేదరికం తప్పలేదు. వారి జీవితాల అనుభవాలతో పాటలను పేర్చుకున్నారు.

'' యిన్నేటి కొర్పి యిన్ని ఏరోజు తిట్లలన్నా
ఎట్లాగా మాటలాడ కటేపి తన్నలారు
ఈ బతుకు వద్దు పదరా పోరాడు జీతగాడ '' అని

పాడుకున్నారు.

ఫలితంగా 40 ఏళ్ళ కింద కొమరంభీం పోరాటవారసత్వాన్ని గుర్తుచేసుకొని తెలంగాణా గిరిజనరైతాంగం, గిరిజన రైతుకూలీ సంఘాలుగా చేరి తమపై జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలను, అణచివేతను ప్రతిఘటించాలని నిర్ణయించుకుంది. అందులో భాగమే ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్ 20 వ తేదీన జరిగిన సభ. ఆ సభను జరపడానికి ప్రభుత్వ పోలీసులు అడ్డుపడి కాల్పులు సాగించారు. నిరాధాయుల్నైన గోండులు సుమారు 60 మంది ఆ కాల్పుల్లో మరణించారు. ప్రభుత్వ రికార్డుల్లో మృతుల సంఖ్య 13 అని తేల్చిచెప్పారు.[6] (మా మాట - కొమరం భీం -) ఆ ఆదివాసుల మరణం గిరిజన రైతాంగపోరాటం మరింత

ఉధృతపడటానికి దోహదం చేసింది. దొడ్డి కొమరయ్య మరణంతో ఆ నాటి తెలంగాణ పోరాటం పోటెత్తినట్లుగా ఇంద్రవెల్లి కాల్పులు ఈ పోరాటాన్ని విజృంభింపచేశాయి. ఈ సంఘటన జరిగిన తక్షణమే ఆందోళనకు గురిచేసిన కొండలను, వారి జీవితాలను, పోరాటాలను చిత్రిస్తూ 1981 నుంచి సృజనలో ఎన్నో కథలు వచ్చాయి. 'అడవిలో వెన్నెల' అన్న కథ ఉత్తమ కథగా నిర్ణయించి కడవటిగంటికుటుంబరావు స్మారక బహుమతి అందుకొంది. కథలు చాలా వస్తున్నా వచ్చినా మొట్ట మొదటి నవల కొమరం భీం, ఇది 1918 నుంచి 40 వరకు వున్న పరిస్థితుల్ని ఆధారంగా చేసుకొని చిత్రించిన చారిత్రక నవల. దీని తరాత వసంతరావు దేశపాండే రచించిన "అడవి" చతురలో 1988లో ప్రచురించారు. మూడవ నవలగా 'అడవిలో అన్నలు' అరుణతారలో ప్రచురించారు. దీని తరువాత నవల పులి ఆనందమోహన్ రచించిన 'వసంతగీతం' పేర్కొనవచ్చు.

కొమరం భీం నవల కాల్పనికతతో కూడుకున్నది కాదని రచయితలు మొదలే చెప్పుకున్నారు. ఇది అతని జీవిత చరిత్ర, భీం పదిహేనేళ్ళ వయస్సున్నప్పటినుంచి 1940లో అతడు మరణించేవరకు జరిగిన సంఘటనలను యథాతథంగా ఈ నవల్లో పొందుపరచడం జరిగింది.

పదిహేనేళ్ళ వయస్సున్న కొమరం భీం తలలో ఎప్పుడు ఏవేవో ఆలోచనలు. తన జాతివాళ్ళలో ఏ గోండువాణ్ణి కదిలించినా రోగాలు, నొప్పులు, చావులు, షావుకార్ల బెదిరింపులు, వాళ్ళను పీడించుకతినడం ఈ విషయాలనే ఎప్పుడూ చెప్తూ ఉంటారు. తనకు ఊహ తెలిసినప్పటినుంచి వాళ్ళమాటల్లో, వాళ్ళరాతల్లో మార్పురాలేదు. తనకి అంతా దిక్కులేని

బతుకులే అని చేసినకష్టం చేతికి రాకుండా, చేతికివచ్చిందినోటికి రాకుండా తమ బతుకులు గడుస్తున్నాయని, అడవిలో ఇప్ప పూలు ఏరుకుంటున్న, పూలకు, గడ్డికి జీవితం అంతా పన్నులు కడుతూ చీమ కాలంత సుఖం లేకపోయిన ఇంకా జీవిస్తున్నామన్న వదినమాటలు భీంని ఆలోచింపజేసాయి. అతన్ని ఎప్పుడు ఒక ప్రశ్న వేధిస్తూనే ఉంటుంది. ఎంతో కష్టానికి వోర్చి అడవిని నరికి, దాన్ని పంటవేసే భూమిగా తయారుచేస్తారు. పంటపెరిగినప్పటినుంచి దాన్ని పశువులనుండి, క్రూర మృగాల బారినుండి రక్షించుకోవడంకోసం ప్రాణాలకు కూడ తెగిస్తారు. అంతధైర్యసాహసాలు ఉన్న గోండులు షావుకార్లను చూడంగానే కిక్కురుమనకురడ గింజలు కొలుస్తారు. భూమి, నీళ్ళు, అడివి అన్నీ దేవుడిచ్చినవన్న వదినమాటల్లో నిజం ఎంత వుందో ఎంత ఆలోచించిన అర్థంకాదు. షావుకార్లు కల్లంలోకివచ్చి గింజలు బలవంతంగా కొలుచుకుంటావుంటే నిస్సహాయులైపోయినారు. తండ్రి, అన్నలు రాత్రిళ్ళు జంతువులతో పోరా పోరి పోరాడి కూడబెట్టుకున్న జొన్నలు, షావుకారువడ్డీపేరుతో గద్దలా తన్నుకుపోతే మొట్టమొదటిసారిగా తనకు అన్యాయం జరిగిందనిపించింది. ఏడాది కష్టపడిసాగుచేసి పండించిన పంటను షావుకార్లు ఎగరేసుకుపోతుంటే గోండుజాతి అంతా కాలేకడుపులతో, కాలేడొక్కలతో మంచిరోజులకొరకు ఎదురుచూస్తుంటారు. రాత్రిళ్ళు భీం తండ్రి చిన్న నెగడు ముందర కూర్చొని మొట్టమొదట గిరిజన పరిస్థితుల్ని చెప్పుకొస్తాడు.

గిరిజనులు మొదట అడవికి రాజులు, వాళ్ళు ఎంత పండించుకున్నా వాళ్ళ నడిగేవారు లేరు. ఎక్కడ వున్నా పట్టించుకునేవారు లేరు. మొట్ట మొదటిసారి నిర్మల్‌కు ఆంగ్లేయులు రావడంతో అడవి ప్రాంతాల్లో అలజడి చెలరేగింది. బ్రిటీష్‌వాళ్ళకి, ఈ అడవిరాజుకి

మధ్య పోట్లాటజరిగింది. ఆ రాజునుపట్టుకొని నిర్మల్‌లో చెట్టుకు ఉరివేసి చంపారు దాంతో తలా ఒక దిక్కుపారిపోయారు. ఆ పారిపోయిన వాళ్ళలో 'చిన్ను' కుటుంబంకూడ ఒకటి. వీళ్ళు అడవుల్లో, బాగా బతుకుతున్న సమయంలో తురకలువచ్చి ఆక్రమించుకున్నారు. ఈ గోండోళ్ళు చేస్తున్న భూములన్నీ మా పట్టాలన్నారు. గూడెంలో వాళ్ళంతా ఈ పట్టాలేందో తెలియక ఎర్రి మొఖం వేసారు. వీళ్ళ వెనుక బాపన్లు, కోలవి, తహసీల్ అని గోండులపై అధికారం ప్రారంభించారు. నిజాం మెల్లగా రంగంలోకి ప్రవేశించి అడవుల్లోకి జంగ్లాతోళ్ళని ప్రవేశపెట్టాడు. షావుకార్లతో రంగు గుడ్డలు బెల్లం ముక్కలు, పొగాకు గిరిజనులకు పంపించి అడవిలోనున్న సంపదనంతా తరలించుకుపోవడం మొదలు పెట్టారు.

జరిగిపోయిన విషయాన్ని తండ్రిమాటలద్వారా విన్నా. భీం మొదట్లో నాటుకు పోయాయి. ఒక రోజు భీం స్నేహితునితో కలిసి మేకలకు చిన్న,చిన్న కొమ్మలు నరికేస్తుండగా చౌకీదార్ వచ్చి ఇద్దర్ని చావతన్నిపోతాడు. అడవి నరుకుతున్నాడని వాళ్ళ అధికారితో చెప్తే భీం ని కట్టేసి స్నేహితుడైన 'పైకు' చేతివేళ్ళను నరికేస్తాడు. అది చూస్తున్న భీం వణికిపోయాడు. అతని మనస్సులో 'రాంజీ' గోండు మెదిలాడు, అట్లాగే రోజులు గడుస్తున్న సమయంలో 'చిన్ను' చనిపోతాడు 'మొటీరాం' రాంజీ కథను చెప్తే 'భీం' ఏడుస్తాడు.

'' పదిహేనేండ్ల గోండు బాలుడు దాదాపు అరవైసంవత్సరాలకిత్రం తన ప్రజల కోసం, తన రాజ్యం కాపాడుకోవటం కోసం ఉరి తీయబడిన గోండురాజ్యం కోసం ఏడుస్తున్నాడు'' (పేజీ-37)

చిన్ను చనిపోయిన తర్వాత ఆ గూడాన్ని వదిలిమరోచోట అడవి నరుకుందామని బయలుదేరుతారు. అక్కడ ఆరునెల్లు అడవి నరికి పొలం సాగుచేసుకుంటున్న సమయంలో పట్వారి వచ్చి ఈ

భూములు సిద్దిక్‌సాబ్‌వి అని చెప్పి పంటలో కౌలు చెల్లించమంటారు. అలా చెల్లించని పక్షంలో భూమినుండి బే దఖల్ చేస్తామని బెదిరిస్తారు ఇది అన్యాయం అంటున్న వాళ్ళ మాటల్ని వినిపించుకోకుండా సిద్దిక్ తుపాకితో ఒకటి గుద్దుతాడు. ఇరువైపుల మనుషులు కొట్టుకుంటుంటే భీం ఆ వేశంతో చేతులో ఉన్న లట్టుకర్రతో సిద్దిక్ తలపై బలంగా కొడుతాడు. ఆ దెబ్బతో సిద్దిక్ గిల గిల తన్నుకొని ప్రాణం విడుస్తాడు. ఆ దృశ్యంచూసిన కొందరు పారిపోతే మరికొందరు స్థాణువుల్లా నిలబడతారు. భీం భయంతో పరుగెడుతాడు. అట్ల పరుగెత్తి తాను ముందున్న ఊరికి వస్తాడు. స్నేహితుడు కొండల్‌తో జరిగిన విషయం చెప్పి ఇద్దరు అక్కడినుంచి పారిపోతుంటారు. భీం, సిద్దిక్‌ని చంపిన విషయం పల్లె, పల్లెలో పాకుతుంది.

ఆ రకంగా ఇంటినుండి వెళ్ళిపోయిన భీం బల్లార్షాలో ఉంటాడు; అక్కడ విఠోబా అనే అతని దగ్గర ప్రెస్‌లో పనిచేస్తాడు. విఠోబా, భీంకు ఆంగ్లేయులగురించి, తురకులగురించి, వాళ్ళు చేస్తున్న అన్యాయాలను గురించి చెప్తాడు. విఠోబా సహచర్యంతో చదువడం, రాయడం నేర్చుకున్నాడు. దేశంలో జరుగుతున్న రాజకీయాల్నికూడ మెల్ల, మెల్లగా అర్థంచేసుకుంటున్నాడు. ఒకరాత్రి విఠోబాను పోలీసులు వచ్చి పట్టుకుపోవడంతో 'భీం' చాయపత్తాదేశమైన అస్సాంకు వెళ్తాడు. ఆ తేయాకు తోటల్లో అయిదేండ్లు గడిపాడు. అక్కడరక రకాల మనుషులవల్ల చరిత్ర, ప్రజలస్థితిగతులు తెలిసినవి. అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన మన్యం తిరుగుబాటు గురించి తెలుసుకుంటాడు. రామరాజు ఆంగ్లేయులతో యుద్ధంచేసిన సమయంలో అడవుల్లో చేసిన యుద్ధాల గురించి ఆసక్తితో వింటాడు. తనగోండు

జాతితోపాటు సంతాలులు, జాతావులు, భిల్లులు సవరల, పోరాటాలు, వాటి విఫలాలు బేరీజువేసుకుంటూ పోరాటంసాగియటానికి మెల్ల మెల్లగా అతని ఆసక్తిని పెంపొందియు కుంటాడు. తేయాకు తోటల్లో దెబ్బకు దెబ్బకు తీసి అక్కడినుంచి పరారీ అయ్యాడు. చాలా ఏండ్ల తరాత తిరిగి అమ్మల దగ్గరికి వస్తాడు. అన్ని ఏండ్లనుంచి అమ్మల పరిస్థితిలో మార్పేమీ లేదని తెలుసుకుంటాడు. భూస్వామి లచ్చు పటేల్ దగ్గర పాలేరుగా కుదురుతాడు. లచ్చుపటేల్ ఒక కేసు తన తెలివి తేటల వల్ల పరిష్కరిస్తాడు. భీం విజయం అంతా పల్లె పల్లెకంతా పాకిపోతుంది. భీం మాత్రం పరాయి చేతికింద ఇట్లా ఎంతకాలం పడుండాలో తెలియక మళ్ళీ అందరూ కలిసి అడవి కూడా నరకడానికే నిర్ణయించుకుంటారు. గోండ్లు కొలాంలు అందరూ ఒక్కటై పన్నెండు గూడాలను రూపొందియుకొని అడవి మీదకి దండెత్తారు. అప్పటినుంచి వాళ్ళు అడవులు నరకడం జంగ్లాత్ వాళ్ళు కేసులు పెట్టడం మామూలైపోయింది. వాళ్ళతో లడాయి చేయడానికి సిద్ధమవుతారు. దీనికి పరిష్కారం రెండే మార్గాలు, అదాలత్, పేషీల చుట్టూ తిరగడం ఒకటైతే నైజాం సర్కారును ఎదిరించి మీ అధికారాన్ని మేం ఒప్పుకోవడం లేదని ధైర్యంగా చెప్పేది రెండో మార్గం. రెండుమూడు సార్లు అధికార్లు వచ్చినపుడు గోండులు తిరుగుబాటు జరిపారు. చివరికి నిజాం రాజును కలిసి వాళ్ళ పరిస్థితిని తెల్పుకోవాలను కుంటారు. పన్నెండుగ్రామాల భూములను గిరిజనుల పేర్ల పై పట్టా చేయించాలని కోరుతూ లేఖను వ్రాసి హైదరాబాద్‌కి వస్తాడు భీం అక్కడ నిజాం వీరితో కలవడు. మంత్రి గోండు వాళ్ళను అసభ్యమైన మాటలని వెళ్ళి పొమ్మంటాడు. దాంతో పోరాటానికి సిద్ధమౌతాడు భీం. జోడేన్ ఘాట్‌లో ఒక సభ ఏర్పరిచి పన్నెండు గ్రామాల ఆధిపత్యం

వహియే పది నియమాల్ని ఏర్పరుచుకుంటారు. వాళ్ళధ్యేయం గోండు రాజ్యస్థాపన. వాళ్ళ జెండా రగల్ జెండా, రగల్ జెండా భీం నాయకత్వంలో బర్మార్లు, తయారు చేయడం, వడిసెలు తయారు చేయడం, ఈ టెలు విసరడం నేర్చుకుంటున్నారు. సైన్యంకావాలని ఊరూరా చాటింపు చేయిస్తాడు భీం ఆ రకంగానే సన్నాహాలు చేసుకుంటుండగానే నిజాం సైనికులు పన్నెండు గ్రామాల మీదకి దండెత్తి వస్తారు. మొట్ట మొదట భీం సైన్యంతో తలపడి నిజాం సైన్యం ఓడిపోయింది. తర్వాత నిజాం సైన్యాలు కింది గూడాలని దోచుకోవటం మొదలు పెట్టాయి. దాంతో ప్రజలు అందరూ జోడేన్ ఘాట్‌కు భీం దగ్గరకు వస్తారు భీం వాళ్ళలో ధైర్యాన్ని నూరిపోసి తిరిగి పంపించి వేస్తాడు. నిజాంకి పన్నెండు గ్రామాల మీద అధికారం కావాలని మళ్ళ ఒక ఉత్తరం రాసి పంపిస్తాడు. దానికి బదులుగా సబ్ కలెక్టరును పంపిస్తాడు. నిజాం సర్కారు పన్నెండు ఊర్లకు పట్టాలు మాత్రమే ఇస్తానని అధికారం ఇయ్యనని అంటాడు. భీం కు, నిజాంకు రాజీకుదరదు. ఏడు నెలల తర్వాత మూడు వందల మంది సైన్యంలో నిజాం సైన్యం జోడెన్ ఘాట్‌కు వచ్చింది. వాళ్ళు తుపాకులతో వస్తున్నారని వాళ్ళ ముందు గోండుల వడిసెలు, బర్మార్లు పనిచేయవని భీం కు తెలుసు, అయినా పోరాటం సాగియార్లు, ఆ పోరాటంలో 1940లో భీం చనిపోతాడు.

1940లో కొమరం భీం చనిపోయాడు, కాని గోండు జాతి వాళ్ళకు భీం ఎప్పుడూ బతికే ఉన్నాడు. గోండు జాతి దృష్టిలో భీం అంటే గోండిస్తాన్, భీమ్ అంటే నాగలి దున్నే ప్రతిరైతు. భీం అంటే అడవి, భీం అంటే బడాయి. భీం అంటే తుడుం మోత, భీం అంటే రగల్ జెండా, ఇటువంటి యథార్థ చరిత్రను కొమరం భీం నవలద్వారా పాఠకులకు

అందియారు, అల్లం రాజయ్య, సాహూలు. ఈ నవల్లో కాల్పనికత కన్పించదు. గిరిజనుల జీవన విధానం గురించి, అధ్యయనం చేసి, ప్రభుత్వ రికార్డులను పరిశీలించి హేమన్ డార్ఫ్ వ్యాసాలను చూసి నవలను రాయటం జరిగింది. అందుకే ఈ నవలను గురించి ప్రస్తావిస్తా.''

అని డా॥ జి. హర గోపాల్‌గారు పేర్కొన్నారు.[7]

ఈ నవలను 'తన చరిత్రనే పఠించి ఘర్షణ నడిపిందిరాత్రి' అన్న శీర్షికతో వర వర రావు పరిచయం చేశా.'' ఆ నవలను రాజయ్య, సాహూలను రచయితలను చెయ్యటం కోసం;'చారిత్రక నవలా కారులుగా నమోదు చేయటం కోసంకాదు. అది ప్రజల జీవన సాంస్కృతిక అవసరాన్ని తీర్చటంకోసం'' అన్న మాట తెలంగాణ పోరాట సాహిత్య సృజన కారులందరికే వర్తిస్తాయని కాత్యాయని విద్మహేగారు పేర్కొన్నారు. వీరు నవల్ని, కథల్ని ఆషా మాషీగా గాకుండా, రచయితగా ఒక ప్రత్యేక స్థానాన్ని పొందాలనే కాంక్షతో కాక ప్రజల్లో ఉంటూ, ప్రజలుగా ఉంటూ అన్ని పనులతో పాటు ఈ రచనను కూడా ఒక పనిగా పెట్టుకొని రాస్తున్న వాళ్ళు. ఇలాంటి దశ కమ్యూనిస్టు సమాజంలోగాని రాదని మార్క్స్, ఎంగెల్స్ రాసారు.[8]

1940లో అణగారిన ఈ పోరాటం తిరిగి 76లో ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులలో సంచలనం కలిగించింది. గోండులలో ఉద్యమస్ఫూర్తి కలుగుతుందనే విషయం పత్రికలలో, వ్యాసాలద్వారా బైటికి వచ్చాయి. ఆ నాడు బ్రిటిష్ సామ్రాజ్యం ఏ ఏ పద్ధతులలో ఆ పోరాటాన్ని అణిచారో అదే పద్ధతిలో కొనసాగిస్తున్నాయి ఈ ప్రభుత్వాలు దానికి ఉదాహరణంగా 1981లో ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసుకాల్పులు. ఆదివాసుల మౌలిక సమస్యలు అలాగే ఉన్నవి. భూమికోసం, భుక్తి కోసం, జనం పోరాటాలు చేస్తూనే ఉన్నారు. వివిధ రకాలైన దోపిడీలనుండి ప్రజలు విముక్తి కావాలని, దానికి ఈ పోరాటాలు సరైన దిశలో జరుపుకుంటున్నారు.

కొమరం భీం నవల 1940లో జరిగిన పరిస్థితుల్ని చూపిస్తే, ఆ తర్వాత జరిగిన పోరాటాన్ని మనం 'అడవి' నవలలో చూస్తాం; ఈ నవల 40 ఏళ్ళలో ఆదిలాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చూపిస్తుంది.

వసంతరావు దేశ్‌పాండే రాసిన నవల 'అడవి' 1981లో ఇంద్రవెల్లిలో జరిగిన పోరాటానికి అద్దం పట్టిన నవల. నవల సగభాగం అడవిలో వున్న గోండుల జీవిత పరిస్థితులు, వాళ్ళు ఆబ్కారీ, సేరేదార్ల మొ॥ వారిచేతుల్లో వారి జీవితం ఎలా తెల్లారి పోయిందో చూపిస్తారు. నవల సగభాగం తర్వాత కొమరం భీం ప్రస్తావన వస్తుంది. భీం ను తెలుసుకునేంత ఎదుకు '' ప్రజల్ని '' ఎదగనిస్తాడు తునికాకు అన్న వాళ్ళల్లో మార్పు వచ్చిందనడానికి ఉదాహరణగా మాధు, ఎస్.ఐ.తో, పోలీసు వాళ్ళతో ఎదిరించి మాట్లాడటం, వాళ్ళపై గొడ్డళ్ళను ఎత్తటం నవల్లో కనిపిస్తుంది.

గిరిజనేతరులు ' అడవి లోకి వెళ్ళే అవకాశం ఈ నవల ద్వారా కలిగింది. చారిత్రక సత్యాన్ని హృదయాన్ని హత్తుకొనేలా చెప్పడంలో రచయిత కృతార్థుడయ్యారు పరాయి పాలన పోయింది. అన్యాయపు రాచరికం అంతమైపోయింది. తమకు మంచి రోజులు వస్తాయనే ఆశతో ఎదురుచూసిన గోండుల ఆశ నిరాశే అయింది. ఎదురు చూపుల్లో ఏళ్ళు గడిచిపోయాయి. దశాబ్దాలే అంతరించాయి. అయినా ఈ నేల, నింగిమారనట్లే ఆ అడవి మారలేదు అడవిలో వున్న గోండుల జీవితాలు మారలేదు. భూమికోసం, భుక్తికోసం గోండులు చేస్తున్న పోరాటాన్ని వివరిస్తూ ఈ అడవిలోని అమాయక ప్రజల్ని వ్యాపారులు, జంగ్లాత్ వాళ్ళు, అబ్కారీ వాళ్ళు, పటేల్ పట్వారీలు అందరూ కలిసి దోచుకున్న వైనం కనిపిస్తుంది.

ఈ నవల్లో అడవి జాతులవారిని ఎంత సులభంగా దోచుకోవచ్చో, అడవిలో వున్న సంపదను వారి ద్వారా కారు చవకగా ఏ రకంగా పోగుచేసుకోవచ్చో నవలా ప్రారంభంలో ' రాఘవులు ' పాత్రద్వారా చూపించాడు రచయిత, రాఘవులు మొట్ట మొదటిసారి అడవిలోకి సామాను తీసుకుని వ్యాపారాన్ని మూడు పూవులు, ఆరు కాయలుగా చేసుకుందామని వస్తే ఆ షావుకారు తమ కష్టం చూడలేక తమ అందుబాటుకొరకు వచ్చాడని నమ్ముతారు అమాయక అడవి ప్రజలు "బంగారం పండిస్తరు ముండకొడుకులు దాన్ని మనం పైసకేసుకోవాలె. అల్లకు ఏం గావాల్నో తెలుసుకొని అవి దుకాణం నిండు కొకుండ సూడాలె , అట్లనే నాలుగేండ్లల్లో 40 ఎకరాల ఆసామిగా వస్తు. ఇట్లు మీద ఇల్లు గట్టొచ్చు" ఆ రహస్యం తెలుసుకున్న రాఘవులికి పట్టిందల్లా బంగారమైంది, అందుకే మొదలు వ్యాపారం చేసేటప్పుడు అతని బంధువు రాఘవులుకు కిటుకులు చెప్పాడు ఈ నవలలో రోడ్లు, లారీ ట్రాన్స్‌పోర్టులే కాక ఎక్కువ

దబాయిస్తుకునే గొండుజన్ని ఈ నవల్లో మనం చూడొచ్చు. దీనివల్ల మనకు తెలియ వస్తుందే మంటే జరుగుతుందో తెలుసుకోవచ్చు. ఈ నవల్లో అంగడికి వెళ్ళి సామాన్లు కొనుక్కోవడం మనకు కన్పిస్తుంది. అదే కొమరం భీం నవల్లో మనకు ఈ అంగడి ప్రసక్తేరాదు. ఇదేగాక కొలాము చేతులు మారడం కూడా.

నైజాం అనంగానే గుర్తుకొచ్చేది పోలీసుచర్య, ఖాసిం రజ్వీ, తెలంగాణ సాయుధ పోరాటం హైదరాబాద్ సంస్థానంలో ఉన్న నిజాం అటు నగరాల్లో నివసిస్తున్న ప్రజలనే కాక అడవుల్లో వున్న ప్రజలపైకూడా తన తడాఖాను చూపించినాడు. అడవిలో వున్న గిరిజనుల కష్టాలు అంత వెలుగులోకి రాలేదు. దోపిడీ వున్న చోట చైతన్యం రాక తప్పదని, విప్లవం అనివార్యం అని ఈ నవలలు తెలియచేస్తాయి. నవలలో ముఖ్య పాత్రలు దేవుబాయి, జంగు, సోములు. ఈ నవల్లో ముఖ్య పాత్రలు వీళ్ళు అని చెప్పటానికి కూడా లేదు. ప్రతిపాత్రలో ప్రతి గోండు మనిషిలో వారి జీవితం కన్పడుతుంది అడవిని, అడవి పోరాటమును వాస్తవికంగానే కాక సమర్థవంతంగా చూపించారు రచయిత.

ఈ నవల్లో వస్తువు ఇంద్రవెల్లి సభ లోని హత్యాకాండ, దాని పూర్వాపరాలను, క్రమానుగతంగా అడవి తిరుగబడుతోందన్న తీరును ఈ పాత్రలద్వారా చెప్పారు రచయిత అయితే ఈ నవల్లో మొదట చెప్పినట్టు నవల సగభాగం కొమరం భీం కథ ఆక్రమించింది కొమరం భీం ను పరిచయంచేయాల్సిన పనేదేమో! కొమరం భీంకు ముందు ప్రతి సన్ని వేశాన్ని ఎంత విపులీకరించారో, తర్వాత అంత గెంతులు వేస్తూ. ఇంద్రవెల్లిసభకు వచ్చారు. 1940 తర్వాత 81 వరకు అంటే ఈ 40 ఏళ్ళలో గోండుల క్రమానుగతచైతన్యం ఆ వాతా

వరణం ఆశకుల పుస్తకం 'అడవి' లో చూస్తాం కొమరం భీం నవలలో గిరిజనులు ప్రభుత్వాధికారులకు పన్ను డబ్బు రూపేణ ఇవ్వడం అసాధ్యంగా కన్పిస్తుంది. కాని ఈ నవలలో డబ్బు రూపంలో పన్ను వసూలును చూస్తాం.

తిరుగబడ్డ తీరు ఎక్కడా ఈ నవలలో కన్పించలేదు ఈ నలభై ఏళ్ళలో గిరిజనులు భూమి కోసం ఎంతగా పోరాటం సల్పుతున్నారో అంతగా ప్రభుత్వాధికారుల విధానాలు అమానుష చర్యలుగా బ్యూరోక్రసీ, అధికం కావడం చూడొచ్చు వీరిని హింసించడంలో కూడా వీరు కొత్త పద్ధతుల్ని ప్రవేశపెట్టారు. గిరిజనుల్ని చంపడం వీరి అధికారంలో భాగమైతే, మరీ హింసించి చంపడం వారి పైశాచిక ఆనందానికి ' గుర్తు ' గిరిజనుల్ని తాళ్ళతో బంధించి గుర్రానికి కట్టి వాళ్ళను ఈడ్చుకుపోవడం, మనిషిని వెల్లకిలా పడుకోబెట్టి వాడి చేతులమధ్య కాళ్ళపైన గులకరాళ్ళు పెట్టి, ఆ రాళ్ళపై నులక పయ్యంలో జవాన్లు ఎగురుతుంటారు. ఇదేగాక మనిషిని పడుకోబెట్టి కడుపుపై కుండను బోర్లించి, ఆ బోర్లించిన కుండలో ఎలుకను వేసి అది కడుపును కొరికినప్పుడూ బాధతో మెలికలు తిరిగి అరుస్తుంటే వాళ్ళ ఆనందం చెప్పడానికి లేదు, ఈనవల్లో రక్తం పొంగే దృశ్యాలు సాక్షాత్కరిస్తాయి, ముఖ్యంగా దేవు బాయి తమ్ముడు సోమును హింసించే విధానం (పేజి- 95 - 97) మరొక సంఘటనలో మోతిని ఎంత రాక్షసంగా చెరచాలో అంతగా చెరచి ప్రాణం పోయేట్లు చేయడం, మొట్టమొదట మోతిని చూసిన సర్దార్ కళ్ళకి మోతీ దిరిసెనపువ్వులా, ముత్యంలా, తేనెలోముంచిన ఇప్ప పువ్వులా కనబడింది. ఆ ముత్యాన్ని తన పక్కలోకి చేర్చుకొని తన లైంగిక దాహం తీర్చుకొంటాడు '' తెల్లారిపోయింది అట్టు, ఈ ముత్యం నల్లబడి పోయింది ఇట్టు '' అన్న మాటలు చదివినప్పుడు గురజాడ పూర్ణమ్మలోని విషాదం మన కళ్ళ ముందు కదులుతుంది. ఇటువంటి

అమానుష చర్యలు కొమరం భీం నవల్లో కన్పించవు.

ఈ నవల్లో గోండులనే కాక వాళ్ళకంటె ఆర్థికంగా చితికిపోయిన జాతులను కూడా రచయిత చూపించాడు. అడవిలో పుట్టి పెరిగి అడవులను నమ్ముకొని జీవించే వారికి అధికారాలు లేవు కూతురి పెళ్ళికి పందిరి వేసుకున్నందుకు పందిరి మామూలుకింద వెండి మొలతాడును స్వాధీనపరుచుకుంటాడు సేరిదారు; ఈ అధికారులు వారికి, ఉపాధి కల్గించకపోగా వారిని ఇంకా బానిసత్వపు అంచులలో బతకమని శాసిస్తున్నారు. వాళ్ళు రక్తంధారపోసి పండించే పంటలు, ప్రాణాలకు తెగించి క్రూర మృగాలను ఎదిరించి తెచ్చుకున్న స్థలాలు అన్నీ నిముషంలో దళారీల పరమౌతున్నాయనే విషయాన్నే కాక ప్రతి సంఘటనలోనూ వారు విధిలేక గడుపుతున్న జీవితం ఈ నవలలో చూస్తాం. అందుకే హరగోపాల్ గారు '

అన్న అభిప్రాయానికి వచ్చారు వారి జీవితాన్ని చదివిన ప్రొఫెసర్ హరగోపాల్‌గారు, 'అడవి' నవలలో అధికార్లు దోచుకు తింటున్న గోండుల జీవితాన్ని సూక్ష్మంగా చిత్రీకరించినా నవలలో

కొన్ని లోపాలు కన్పిస్తాయి. నవల పూర్తిగానే రచయిత ప్రారంభంలో కన్పించిన సిద్ధార్థ పాత్ర దేనికోసం రాసారు ' అన్న ప్రశ్న !

కొమరం భీం ప్రసక్తి అనవసరం, ఇతివృత్తం ' ఇంద్రవెల్లి సభ ' అయినప్పుడు నవలలో సగభాగం భీం ఆక్రమించుకోవడం బాగలేదు. చరిత్రను చెప్పదల్చుకున్నప్పుడు ఒక పాత్రద్వారా దాని ప్రభావం ఈ పోరాటంపై ఎలా పడిందో చెప్పవచ్చు; ఉదాహరణకు కొమరం భీం నవలలో రాంజీ గోండు కథను చిన్న చెప్పుతున్నప్పుడు భీంలో కల్గిన మానసిక చైతన్యాన్ని రచయిత ఎలా ప్రవేశ పెట్టారో అలా!

ఈ నవలలో వాళ్ళ ఆచారాల వ్యవహారాలు, వస్త్రధారణ, ఆ హారపు అలవాట్లు కూడా చోటుచేసుకొని నవలను రక్తి కట్టించారు. ఈ నవల్లో సంక్షిప్తతతో పాటు సింబాలిజం కూడా కనిపిస్తుంది.

'' పటేల్ పాస్‌లోకి సున్నం, కాసు సరిగ్గా సరిపోయింది, పటేలునోరు ఎర్రగా పండింది. ''సత్యమేవ జయతే దుమ్ముకొట్టుకొని పోయింది '' '' పటేల్ దివాన్ ఖానాను భూమి పోగొట్టుకున్న వాళ్ళ కన్నీళ్ళతోనే కడిగేస్తారు '' లాంటివి.

కొన్ని జీవిత సత్యాలుగావున్న వాక్యాలు ఈ దేశంలో ఆడపిల్లలకు అత్తవారింట్లో, మగవాడికి, పోలీసు స్టేషన్లో ఎంత మర్యాద వుంటుందో తెలుసుకోవచ్చు. అడగ లేదు.

ఇంకోచోట రచయిత ఒక కొత్త విషయాన్ని చెప్పారు. భూమిలో వున్న ఖనిజాలు కొండప్రాంతాల్లో కొట్టుకపోవడంతో ఖనిజాల శాతం తగ్గిపోయి కొండ నీటి వల్ల వీరికి కొరవాపువ్యాధి వస్తుందని అందుకే వారు ఉప్పువాడాలని! రచయిత గిరిజనుల్లో గోండుల ఇష్టమైన పండుగ ఘుసాడిపండగని వర్ణించారు. గోండులకు ఈ పండుగయే ఇష్టం.

వెదురుతో చేసిన టోపీని నెమలి ఈకలతో అలంకరించి తలపై పెట్టుకొని, మసితో కనుబొమ్మలు దిద్దుకోవడం, నల్లటి ఘుగవేసుకోవడం మొ॥ వర్ణనలతో గోండుల పండుగ వస్త్రధారణను తెలియజేసారు.

ఈ రకంగా 'అడవి' అడవిలో అన్నలద్వారా రాజ్యాధికార రహస్యం తెలుసుకుంది. అడవి ఒంటరిగా లేదని అన్నలతో లాంగ్ మార్చ్ చేస్తుందని సాధన నవల '' అడవిలో అన్నలు '' తెలియజేస్తుంది. '' నడుస్తున్న చరిత్రలో ఆదివాసీ ప్రజల పోరాట ఆరాటాలే గతంకన్న అధికంగా ముందుకు వస్తున్నాయి. ఇందులో మార్క్సిస్టు - లెనినిస్టు అవగాహనతో నడుస్తున్న వర్గపోరాట చరిత్ర దండకారణ్య ఆదివాసీ పోరాటాలలోనే అధికం... దండకారణ్యంలో నివసిస్తున్న గోండు మాడియా, మురియా, దొర్ల, కొండరెడ్డి, కోందులు లాంటి ప్రధానతెగల జీవిత విధానంలో వారి ఉత్పత్తి పద్ధతులు అధ్యయనం చెయ్యడం తప్పనిసరి అవసరంగా ముందుకు వస్తున్నది! [7]

దీనికి సంబంధించిన సాహిత్యం లోని భాగమైన ఆదివాసీ నవలల్లో, అడవిలో అన్నలు ఒకటి. ఈ నవల దండకారణ్య ప్రాంతంలో సుమారు దశాబ్దాలంగా జీవన్మరణ పోరాటం చేస్తున్న దళాల జీవన నేపథ్యంలో వచ్చింది. అడవిలో దళ కమాండర్ సాయి పార్టీ అవగాహన వున్నవాడు. అడవిలోకి వచ్చి ఎనిమిదేళ్ళ పైనే అయింది. అనుభవించిన కష్టాలు ఎప్పుడూ అతని మస్తిష్కంలో కదులుతూ వుంటాయి. నాటి సాయుధ పోరాట కాలంలో పట్టిన గతి ఈ అడవి ఉద్యమానికి ఏనాడు రాకూడదని అతని పార్టీ అవగాహన. దాన్ని అడవి జీవితంలో ఆదివాసీలతో పెనవేసుకు పోతున్న సంబంధాల ద్వారా అర్థం చేసుకుంటాడు సాయి.

ఆనాడు అతనితోపాటు పనిచేసిన వాళ్ళు కొందరు ఈ రోజు దిగజారిపోయారు పోరాటం తీసుకునే తనదైన మలుపుల్లో వాళ్ళు సరిగా ఆకళింపు చేసి కోలేక పోయారన్నదే సాయిని బాగా బాధిస్తుంది.

ఈ నవల్లో పార్టీలో పనిచేసే పురుషులే కాక అనేక సందర్భాల్లో స్త్రీలు, స్త్రీల సమస్యలు చర్చకు వస్తాయి. కావేరి, జైని, సమ్మక్క, పూలక్క, సుగుణక్క, రామక్క, పార్వతి, సీతలతో పాటు సాయి భార్య జయ, శారదలు దీంట్లో స్త్రీ పాత్రలు శారద, జయలుగా పేర్లు మార్చబడ్డ గిరిజన స్త్రీలు, శారద ఊర్లో సంగం పెట్టినప్పటి నుంచే పరిచయం వాళ్ళ ఊళ్ళో వచ్చిన ప్రతి అభివృద్ధిలో శారద పాత్ర ముడిపడి ఉంది. మహిళా సంఘంలో ఎంతో చురుకుగా పనిచేసింది. సంఘంలో, మిలిటెంట్ల యూనిట్లో అలాగే పార్టీలోకి వచ్చేముందు అగ్గిలర్ సెల్ లో కూడా శారదకు అనుభవం ఉంది.

జయ, శారద ప్రోత్సాహంతో వచ్చింది, దళ జీవితం అడ్జెస్ట్ కావటంలో ఎంతో అవస్థపడుతుంది. ఈ జీవితం చాలా కష్టంగా ఉన్నదని శారదతో ఒకటి రెండుసార్లు వెళ్ళబోసుకుంది. దళం ఠేకేదారులనుండి పార్టీ అవసరాలకొరకు, డబ్బు తీసుకోవటం జరుగుతుంది. అదేగాక గ్రామ ప్రజలు మేము తిన్నది నా అన్నలకు పెడాము. నాకు పండింది, నా అన్నలకు ఇస్తాము అనే పద్ధతిలో వసూళ్ళు చేసి దళానికి ఇస్తున్నారు. గూడెంలోని ప్రజలందరికీ అన్నలంటే అభిమానం ముఖ్యంగా 'కొర్మి' కుటుంబానికి సన్నిహితమెక్కువ. మూడేళ్ళ క్రితం నిర్బంధంలో ఉన్నప్పుడు పోలీసులు ఇల్లిల్లు తిరిగారు. కళ్ళకు కనిపించిన దంతా దోచుకు పోయారు. అన్నలకు అన్నాలు పెడితే ఈ సమస్యలన్నీ వస్తున్నాయని జనం

వెనుకాముందాడుతున్న సమయంలో 'కొర్రె' అందరినీ కూడ దీస్తుని పార్టీలోకి రాక ముందు కష్టాలను, అవమానాలను ఎంత భరించారో వాళ్ళకు గుర్తుచేస్తాడు, తమ ప్రాణాలు కాపాడటానికి వచ్చిన పార్టీ కోసం చిన్న చిన్న కష్టాలు ఎదుర్కోక తప్పదని ఒక్కొక్కరికి చెప్పి ధైర్యంకూడ గలిస్తాడు కొర్రె '' మాకోసం పురుగనక పూచనక అయ్య అవ్వవిడిసి ప్రాణాలు సిద్ధపడి వచ్చేసే మీకు ఒక్కరోజు పని చెయ్యడం మాకు కష్టమాదాగా'' అంటూ అందరినీ ఒప్పిస్తాడు. పండిన పంటల్లో తోచినంత సాయం చేయమని పార్టీకోసం నిధిని అడిగినపుడు, వాళ్ళకు ఇవ్వడం ప్రజలకేమీ ఇబ్బంది కాదని, సంఘంవాళ్ళు వచ్చింతర్వాతనే నాలుగు కుంచల పిత్తన పోడన్న దొరికాయని, జంగాల తోళ్ళను, పటేళ్ళను, షావుకార్లను ఎదిరించడం నేర్పిన పార్టీకి తిండో, మానెడో పోసేది కష్టమేమి కాదని ప్రజల్ని ఒప్పిస్తాడు. దళం ఈ రకంగా ప్రతి గూడెంలోని ప్రజల ఆదరాభిమానాల్ని చూరగొంటూ, తమ లక్ష్యంవైపు పురోగమిస్తుంటారు.

దళ సభ్యుల్లో 'రైను' ఒకడు, తనుపుట్టిపెరిగిన గ్రామంలోకి వెళుతున్నపుడు రైను కి గతం కళ్ళముందు కదిలింది. దళంలోకిరాకముందు రైను జీవితం దుర్భరం. ఇంట్లో తిండి లేక ఉపవాసం నడుస్తుంది. కనీసం గుగ్గిళ్ళు కూడా పుట్టలేదు. అంతకు ముందు రాత్రి జీలుగ చెట్టు బిడ్డని తెచ్చి దంచిన పిండితో అంబలి కాచుకుని తాగాడు; ఉదయం ఊళ్ళోకి పంబుపటేల్ వస్తున్నాడని తెల్సి అతన్ని చూడటాన్కి వెళ్ళాడు రైను.

గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న పంబుపటేల్ దృష్టి రైను పైపడింది. రైనును తనదగ్గరనే పనికి కుదుర్చుకుంటాడు. తన డొక్క నిండని బ్రతుక్కు ఓ తోవదొరికినట్టైంది.

దొర దగ్గర జీతం ఉన్నప్పటి నుంచి తిట్టికొట్టి బేగారి పనులు చేయించుకునేవాడు. రైను అప్పుడే సంఘంలో చేరి దళంలో సభ్యుడైనాడు. తన గ్రామంలోకి అడుగిడుతున్న రైనుకి ఇదంతా జ్ఞాపకమొస్తుంది. అటువంటిపంజ పటేళ్ళు, షాకేదార్లు, రేంజర్లు ఈనాడు తనకులాల్ సలామ్ చేసి చేయి కలుపుతున్నారు. ఈ గొప్పదనానికి కారణం దళం అని ఉప్పొంగిపోతాడు.

దళ సభ్యులు గ్రామాల్లో తిరుగుతూ వాళ్ళ మంచి చెడ్డలు అడుగుతుంటారు. ప్రజలు న్యాయ చెప్పమని అన్నలదగ్గరికి వస్తుంటారు.

ఈ గిరిజనుల్లో సాంప్రదాయాలు చాలా విచిత్రంగా ఉంటాయి. వాళ్ళ రివాజు ప్రకారం ఒంటిమీద ఆడవాళ్ళకు రవిక ఉండకూడదు. ఎవరైనా వేసుకుంటే అది విడిచే దాకా హింసిస్తారు, ఇటువంటి సంఘటనే దళానికి ఎదురౌతుంది. జైని అనే స్త్రీ రవికె వేసుకున్నందుకు ఇంట్లో అందరూ కల్సి ఆమెకు వాతలు పెడుతుంటారు. శారద, జయ ఆ ఇంటికి వెళ్ళే సరికి జైనీ అత్తగారు వాళ్ళ వారి మూర్ఖత్వాన్ని జోడించి జైనిని సాంప్రదాయపు ముసుగులో ఎలా బంధించదలిచారో స్పష్టంగా చిత్రించారు రచయిత్రి. వాళ్ళ సాంప్రదాయం ప్రకార రవికె వేసుకోవద్దు, జైని రవికను బలవంతంగా తీసే ప్రయత్నంలో వీపుకి వాతలు తొడలకు వాతలు! ఇంతచేసినా ఆ రవికముక్కను వదలకుండా '' దాదా! మాకాళ్ళు మొక్కుత! నాకు ఈ మొగుడు వద్దు, ఈ సంసారంవద్దు, గీ పెయిమీద జాకెడురయిక పేగు ఉంచుకుంటానంటె నన్ను ఎట్ల జేస్తున్నరో చూడు దాదా! మొగుడు కూడ ఇనుప సలాకతోటి నాతొడలు ఎట్లకాల్చిండో నువ్వేసూడు దాదా '' అని దళంలో మొరపెట్టుకుంటుంది. ఇదే రయిక విషయమై సుశీల లేవ

స్త్రీ ఉరిపోసుకు చస్తుంది అయినా వాళ్ళరివాజును మాత్రం ఎదురుకోలేదు అయితే దళంవాళ్ళు సాహసానికి పూనుకొన్నారు. ఒక్క కేసులో సాహసిస్తే ఇలాంటి కేసులు చాలా వస్తాయని, అది విప్లవకరమైన మార్పుకు దారితీస్తాయని జైనితో కలిసి ముందడుగు వేసారు. ఆ రోజునుంచి జైని దళంలో చేరింది. ఆరోజునుంచి అందరికీ కనబడే రొమ్ములను చేతులతో దాచుకోవాలనెడి తంటాలు ఇక లేవు జైనికి.

దళాలు ఊరూరికి వెళ్ళి వాళ్ళ బాధలకు పరిష్కారాలు చెప్పటం వారిలో స్నేహంగా ఉంటూ దళంలో చేరిక కొత్తసభ్యులకు పేలుడు పదార్థాల టెస్టింగ్ కూడా చూపిస్తారు. అదే సమయంలో అనుకోకుండా జోగన్న, అనే దళ సభ్యుడికి బాగా గాయాలు తగుల్తాయి. అతని ప్రాణ హాయం లేదని తెలుసుకుంటారు. వీరి సంభాషణల్లో దళంవైపు ఒక్కొక్కరూ ఏరకంగా ఆకర్షింపబడ్డారో, ఏ పరిస్థితుల ప్రాబల్యం వల్ల దళంలో చేరాలో తెలుస్తుంది. వారికీ ట్రెయినింగ్ ఇవ్వాలని, కొన్ని నిబంధనలకి కట్టుబడి ఉండాలని, ఆ జీవితం ఇష్టం లేకపోయినా వాడు దళం నుంచి నిష్క్రమించి పోలీసులకు ఏజెంట్లుగా తయారైన వారిని కూడా పేర్కొంటారు.

నవల చివర్లో పోలీసులదాడిలో సాయి చనిపోవటంతో కథ ముగుస్తుంది.

ఈ నవలలోని కథనం మహారాష్ట్ర ప్రాంతంలోని గడ్ చిరోలి జిల్లా ఆదివాసుల పనిచేస్తున్న దళం యొక్క రెండు నెల్ల జీవితాన్ని తీసుకున్నారు.

గెరిల్లా దలాలు దండకారణ్య ప్రాంతంలో కాక మా విస్తీర్ణప్రాంతంలో మొదట అయిదుగురు గా వుండి పదకొండు పందికి పెరిగారు కథా కాలంనాటికి అడవిలో

వున్న దళంలో సీనియర్‌గా సాయి ఈ తొమ్మిదేళ్ళలో అడవి భౌతిక జీవితాన్ని అధ్యయనం చేస్తూ గిరిజనులతో మమేకమయ్యాడు. గిరిజన జీవితంలో వైరుధ్యాలను పసిగట్టి వారిని విప్లవకారులుగా తీర్చిదిద్దడం, వారిలో చైతన్యాన్ని తేవడం, దోపిడీ శక్తులను ఎదిరించటానికి ఒక క్రమపద్ధతిలో పోరాట క్రమాన్ని సూచించడం, ప్రజాసంఘాలలో కూడా గిరిజనులను ప్రభావితుల్ని చేసి సమీకరించడం దానిద్వారా సాయుధ దళాలను నిర్మించడం దీర్ఘ కాలిక సాయుధ పోరాటంద్వారా దేశంలోని ప్రజలతో కలిసి రాజ్యాధికారాన్ని చేపట్టడం ఈ నవలలోని కథ.

ఈ నవలలో సాంప్రదాయక ఉత్పత్తి విధానం కన్పిస్తుంది. వ్యవసాయం చాలా పురాతన పద్ధతులలో చేస్తారు. ఎరువులు వాడటం అటుంచి కనీసం వరిమండి ధాన్యాన్ని పశువులతో బంతికొట్టించకుండా మనుషులు కాళ్ళతో తొక్కి తీస్తుంటారు. ఇంతకష్టపడ్తే మిగిలిన ధాన్యం విత్తనాల అప్పుకు ఎడ్ల పాలుకు! ఈ వ్యవసాయం పేరికడుపునిండదు. ఈ ప్రాంతంలో విస్తరించిన కలపను పేపరు మిల్లులకు పంపడం వని సాంప్రదాయక ఉత్పత్తి విధానం ద్వారా రూపొందిన '' ఫ్యూడల్ వ్యవస్థ పేపర్ మిల్ పనిద్వారా వచ్చే ఫ్యూడల్ సామ్రాజ్య వ్యవస్థ''ల మధ్య గిరిజనులు ఉక్కిరి బిక్కిరి అవుతారు. గిరిజన గూడెంలో వ్యాపారంలో వస్తు మార్పిడి డబ్బు చెలామణి రెండూ వుంటాయి. శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులున్నారు. సవర, జాతాపు మొ॥ తెగలవారున్నారు వారు అడవిని నమ్ముకున్నారు పోడు వ్యవసాయాన్ని నమ్ముకుంటారు. 1960 ప్రాంతాలనుంచి వార్పి మైదానపు ప్రాంతపు వర్తకులు పట్టు సాధించే ప్రయత్నంచేశారు. గిరిజనులకు దొరకని ఉప్పు, కిరసనాయులు, అగ్గిపెట్టెలు మాత్రమేకాక, వ్యవసాయాలకి మదుపు నిచ్చారు. గిరిజనుల్ని ఆ అప్పులుతీర్చలేని

స్థితికి నెట్టారు. వారినేలలోనే పాలేర్లుగా మార్చారు.[10]

బయట నుండి వచ్చి నిత్యావసరవస్తువులు అమ్మే చిన్న వ్యాపారులు, కలప కల్తీలతో పాటు సంస్కృతి మూలంగా విచ్చలవిడిగా తిరిగే సమ్మక్క, అడవి అధికారులు, అడవి సంపదలు, బాబా అష్టై వైద్యం-దళాలు ప్రవేశించిన తర్వాత ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు, సూర్యరశ్మి వీధి దీపాలు చిత్రించబడ్డాయి.

గిరిజనసాంప్రదాయాలు మూర్ఖంగా కనిపిస్తాయి జైని విషయంలో! జైని అనే యువతికి రవికెలు తీసివేయడం గురించి మహిళా సభ్యుల చొరవతో తప్పించి దళంలో చేర్చుకుంటారు. జైనిది కుటుంబ సమస్య. అయినా ప్రజల మధ్య వైరుధ్యాల పరిష్కారంలో దళం ఎంతో ఓపికతో వ్యవహరించడం ఈ నవల్లో కనిపిస్తుంది. కాని ' కోర్టి ' విషయంలో మాత్రం దళం వైఖరి అర్థంకాదు. ఈ నవల 31 అధ్యాయాలుగా, 3 భాగాలుగా అరుణతారలో సీరియల్‌గా వచ్చింది. అయితే మొదటి భాగం అంతా పునరుక్తులు కల్గి కాలకృత్యాలతోనే నిండి వుంది.

అడవి అంతా అక్రమంగా కొట్టి మోసంతో లారీలకు లారీలు తరలిస్తూ. చిన్న కట్టె పుల్లకోసం వచ్చిన వాళ్ళ 'గ్రైబానాని' అంటూ అమానుషంగా శిక్షించటం ఈ నవల్లో కనిపిస్తుంది. ఈ నవలలో అనేక సందర్భాల్లో స్త్రీ సమస్య చర్చకు వస్తుంది. కావేరి, జైని, సమ్మక్క, పూలక్క, సుగుణక్క, రామక్క, పార్వతి, సీత లాంటి పాత్రలద్వారా వీరి జీవితాలద్వారా చాలా వివరంగా చర్చించబడింది. గిరిజన సాంప్రదాయాలు స్త్రీల పట్ల వ్యవహరించిన మొరటు పద్ధతి పేపరు మిల్లు. కాలే తెచ్చిన సమస్యల వలన తలెత్తిన సంక్షోభం,

వీరికి అండగా నిలిచిన దళాలు తెచ్చిన కొత్త సంస్కృతి, వీటి పూర్వాపరాలు, సమస్యలపుట్టుక అభివృద్ధి, పరిష్కారం దాక వివరంగానే వర్ణించ బడింది.

ఆంధ్రప్రదేశ్‌లో నైజాం కాలంలో కొమురం భీం సాగించిన గిరిజన పోరాటం సాంప్రదాయికమైన సాయుధ పోరాటమైతే, తెలంగాణ సాయుధపోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగింది. సాహు అల్లం రాజయ్యలు రాసిన కొమరం భీం, దాశరథి రంగాచార్య రాసిన మోదుగపూలు' లాంటి నవలలు ఆ యా పోరాటాలు జరిగి పోయిన తరువాత రావడమువల్ల రచయితలకు ఆ యా పోరాటాల చలనంతో పూర్తి మమేకత్వం లేకపోవడం కన్పిస్తుంది. ఈ నవల, పోరాటంలో నిలబడి పోరాట కారులే రచించుకున్న సమకాలీన సాహిత్యం.[11]

బతుకు తరుముకస్తుంది. గాలి దుమారం పెద్దదైతంది. ఊళ్ళకుదుర్లు కదిలి పోయినయి. అడవి అడవంతా ఊగుతోంది. గాలి దుమారం దండకారణ్యంలా సుళ్ళు తిరుగుతుంది. కామ్రేడ్స్, నాగలి పట్టినొళ్ళైతుల సేతుల్లకు రైఫిలొచ్చింది. అంతిమ విజయమునదే, భీమన్న తన సహచరులతో చెప్పినమాటల్లో, కష్టనష్టాలలో నిండిన తమ బతుకుల్లో, భూమి లేక దిన దిన గండంగా చస్తూ, బతుకుతూ వున్న గిరిజన పేదరైతాంగం అనుభవిస్తున్న పేదరికం కనబడుతుంది. భూమి భుక్తి లేక ప్రతిరోజు ఒక గండంగా బతుకుతూ చస్తూ వున్న గిరిజన, గిరిజనేతర పేదరైతాంగం అనుభవిస్తున్న పేదరికంలోంచి ఒక పెనుమంట గాలితో కలిసి వెలువడుతున్నదిశలో కథ వుంటుంది. ఆ పేదరికాన్ని చవిచూసిన ప్రజలు తమ నెత్తురును ధారపోసి తమ విలువైన ప్రాణాలను త్యాగంచేస్తూ, ఉత్సాహాన్ని వెన్నంటి పెట్టుకుంటూ దళాన్ని విస్తరింప చేసుకుంటూ, ఆత్మ రక్షణ చేసుకుంటూ అంతిమ విజయం మనదేనన్న చారిత్రక

ఆశావహదృష్టితో రచింపబడ్డ నవల పులి ఆనందమోహన్‌గారి ' వసంతగీతం''

వసంతగీతం నవలా నాయకుడు గట్టయ్యగా మార్పు చెందిన లింగయ్య. ఇంట్లో నుంచి పారిపోయి దళంలోకి చేరాడు అతడు ఎక్కడున్నాడో తెలియక తల్లి, అన్న బాధపడుంటారు. ఎప్పుడూ అమ్మ తిట్టినప్పుడల్లా ఇంట్లోంచిపోయి రెండు, మూడురోజులుండి వచ్చేవాడు. ఈ సారి కూడా అట్లాగే అనుకొని ఊరుకుంటారు కుటుంబ సభ్యులు.

లింగయ్యకి మొదటినుంచి దొరోరి మేకల్ని కాయడమూ, ఇతరులచేతికింద పనిచేయడం ఇష్టముండదు. అందుకే ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వచ్చి దళంలో చేరాడు. దళం కమాండర్ రామయ్య, లచ్చయ్య, భీమన్న, రాధక్క మొదలైన వారి జీవితాల్ని తెలుసుకుంటాడు. వాళ్ళు ఎన్నో ఏండ్లుగా పరిచయమున్న వాళ్ళలాగా అనిపిస్తుంది. వాళ్ళ చూపే ఆప్యాయతా ఆదరణా గట్టయ్య జీవితంలో ఎప్పుడూ పొందలేదు దళంలో ఉన్నవాళ్ళందరూ తమ వాళ్ళందర్నీ విడిచి వచ్చినవాళ్ళే. వాళ్ళు ఒక తమకుటుంబంకోసం కాక దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకొని పోరాటం సాగిస్తున్న వాళ్ళు గట్టయ్య దళం లో చేరి చాలా మారిపోయాడు. వారి దగ్గరనుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నాడు, దేశంలో జరుగుతున్నవి, విదేశాల్లో జరిగిన సంఘటనల్ని వింటుంటే శరీరంలో ఒక కొత్త శక్తి పుట్టుకొస్తుంది.

అటువంటి సమయంలోనే తమ ఊర్లో పోలీసులువచ్చి గ్రామాన్ని చిందర వందర చేస్తారు. ఆ సంఘటనలో వదిన గంగమ్మ గర్భస్రావం అవుతుంది. అన్న పోలీసుల చేతిలో మరణిస్తాడు, ఈ విషయం దళంకి తెలుస్తుంది. గట్టయ్యను గుండెను నిబ్బరంగా ఉంచుకొమ్మని చెప్తూ జరిగిన విషయం చెప్తారు. వదినను తల్లిగారు వాళ్ళొచ్చి పుట్టింటికి

తీసికెళ్ళారు. తల్లి ఒక్కటే ఒంటరిదైయింది. దిక్కులేని కోడిపిల్ల లాగా ఉంది ఆమె పరిస్థితి, చెట్టంత ఇద్దరు కొడుకుల్లో ఒకడు తనకళ్ళముందే ప్రాణాలు వదిలే, మరొకడు ఎక్కడున్నాడో, ఏంచేస్తున్నాడో తెలియదు. తన గుడిసెలో కాటికి కాళ్ళు జాపి రోజులు లెక్కపెడుతుంది.

గట్టయ్యకు ఇంటి గురించి ఆలోచనలు ముసురుకొన్నాయి ఒక పక్క ఇంటిమీదకి, రెండోపక్క పోరాటానికి మధ్య మనసు కొట్టుకుంటుంది. అయితే తాను ఊరికి వెళ్ళి బతుక గలడా, ఆ తల్లిని బతికియగలడా అన్నది ఆలోచించుకో లేక పోతున్నాడు. ఒక్కరి వల్ల కుటుంబం బాగుపడుతుందా? నిజం.' అట్ల బాగుపడే రాధక్క అంతమంది మొగోళ్ళమధ్య తుపాకి పట్టాల్సిన పనిలేదు. తన కడుపుకే తిండిలేని స్థితిలో తల్లిని ఎట్ల పోషిస్తానని ఇలా రక రకాలుగా ఆలోచిస్తాడు. ఎంత దళంలో తిరిగి చైతన్య వంతుడు అయిన గట్టయ్య కడుపులో దుఃఖం పేరుకుపోయింది. అటువంటి సమయంలో తుపాకి పట్టలేనని చెప్పి తన ఊరికి తల్లి దగ్గరికి వెళ్ళడానికి నిశ్చయించుకుంటాడు. ఊర్లోకి వెళ్ళంగానే తల్లి అతన్ని చూడంగానే ఈ దిక్కుమాలిన ఊళ్ళో ఏమున్నదని వచ్చినావు, అన్నను చంపినట్టు నిన్ను చంపుతారు అంటుంది. ప్రతి ఒక్కరూ అదేమాట ఊర్లో మార్పు లేకున్నా ప్రజల మనసుల్లో మార్పు వచ్చింది. మాటల్లో తేడా వచ్చింది. ఆ తేడా ఏమిటో స్పష్టంగా బోధ పడదు లింగయ్యకి! ఊర్లో అందరికి [illegible] వేరే దేశం పోయి కూలీ చేస్తానని అబద్ధం చెప్తాడు. దొర సుగుణాకర్‌రావు ఇంట్లో పాలేరుగా కుదురుతాడు వదిన ఊరికి వెళ్ళి ఆమె క్షేమం కనుక్కుంటాడు. ఆమె చెల్లెల్ని పెళ్ళి చేసుకుంటానని తిరుగుముఖంపడతాడు. ఒక రోజు

చేసేన్. కాపలా ఉన్నప్పుడు పోలీసులు వచ్చి గ్రామంలో బీభత్సం సృష్టించి కొందర్ని పట్టుక పోతారు. దాంట్లో లింగయ్య ఒకడు. పార్టీ వాళ్ళు గ్రామంలో తిరుగుతున్నారని తెలిసి పోలీసులు వీళ్ళను పట్టుకుంటారు. అందర్ని వదిలిపెట్టినా లింగయ్యపై అనుమానంతో పోలీస్ స్టేషన్లో వేసి రోజూ తన్నులు, గుద్దులు అతన్ని ఆ ఊరి దొర కూడా విడిపించలేక పోతాడు. ప్రతి పోలీస్‌స్టేషనికి తీసికెళ్ళడం, దళం ఎక్కడుందో చెప్పమని వత్తిడి తేవటం, తన్నటం రోజువారి కార్యక్రమంలా జరుగుతుంటుంది. శరీరం తన్నులతో, దెబ్బలతో వాచి పుండైనా లింగయ్య నోట్లోంచి ఒక్కమాట బయటికి రాదు. పోలీసులు లింగయ్యను అడవిలోకి తీసికెళ్ళి దళం ఉన్న స్థలాన్ని చూపించమంటారు. నిజం చెప్తే పోలీసు ఉద్యోగం ఇస్తామని దళనాయకులు బస్తీలో విలాస జీవితాన్ని గడుపుతూ, మిమ్మల్ని మాత్రం అడవుల్లో తిప్పుతున్నారని ఇలాంటిమాటలెన్నో చెప్పారు పోలీసులు. దేనికీ సమాధానం ఉండదు. ఒకరోజు స్థలాన్ని చూపించమని లింగయ్యని గుట్టలమీదకి తీసికెళ్ళినపుడు పోలీసుల కళ్ళుగప్పి పరిగెత్తాడు. పోలీసుల తూటాలనుండి తప్పించుకొని ఆ బండలల్లో పరిగెత్తాడు, పరివారినుండి తప్పించుకొని ఆ రాత్రంతా ఆ బండలల్లో గడిపి ఒకచోట పడిపోతాడు నీళ్ళకోసం వచ్చిన దళం సభ్యులు గట్టయ్యను గుర్తించి తెగిన సపర్యలుచేస్తారు. గట్టయ్య తన ఊర్లో అనుభవాలు పోలీస్ స్టేషన్లో జరిగిన ఘాతుకాలు అన్నీ విడమరిచి చెప్తుంటాడు. అతన్ని చూసిన నిర్మల ఏడుస్తుంది. ఇప్పుడు దళ కమాండర్ భీమన్న, నిర్మలను చూసి భీమన్న మనకి వన్నీమామూలే అని అంటాడు. దానికి సమాధానంగా ఆయన నాతో మరిది' అనుకుంటూ వెళ్ళిపోతుంది నిర్మలగా పేరు మారిన గంగమ్మ. రాధక్క గోండు యువతి. బలాయిమనిషి అయిన అంజిరావును పెళ్ళాడింది.

పుట్టినబిడ్డ దక్కలేదు, అంబటిరావు కొన్నాళ్ళు అన్నలవెంట తిరిగాడు, బాగా పాడగలిగిన రాధక్క ఇంద్రవెల్లి సభలకంటె ముందు తాను ఊరూరా తిరిగి పాడుతాననే భరు వద్దన్నాడు. పోట్లాడుకున్నారు, అంబటిరావు తాగుడు ఎక్కువైంది, ఇంద్రవెల్లి కాల్పుల తర్వాత పోలీసుల దాడిలో పట్టుబడి బాగా దెబ్బలు తిన్నాడు. బయటపడి వచ్చాక భార్యను హింసించడం మొదలెట్టాడు. అలసి విడిచిపుట్టిల్లు చేరింది. అంబటిరావు మరోకస్త్రీతో ఆసిఫా పెళ్ళి హోమ్ గార్డునౌకరీ సంపాదించుకున్నాడు. క్రమంగా రాధక్క అన్నలకు సన్నిహితమై దళంలోకి వచ్చి చేరింది.

ఒకసారి విధవరాలైన కన్నతల్లి శోకాన్ని చూసి కూడా ఉద్యమంలోకి తిరిగివచ్చాడని '' నీకు రవ్వంత వెనరులేదు'' అంటూ లచ్చన్నను రాధక్క తప్పు పడుతుంది. అప్పుడు లచ్చన్న ఇలా బదులంటాడు '' రాధక్క నాకామ్రేడ్'' మన గుండెలు బండబారిపోతే నువ్వన్నట్టు మనకు వెనరేలేకపోతే, ఈ బండలమధ్య సాయుధులమై ఉండేవాళ్ళమంటావా? లోకంలోని దుర్మార్గాలన్నీ చూస్తూ, వీళ్ళైతే అందినకాడికి మనం దోచుకుంటూ బతికేవాళ్ళం. మానవులపట్ల ప్రేమ, వెనరుగలవాడే కమ్యూనిస్టు, రాధక్క, ఈ దేశంలోని కోట్లానుకోట్ల పేద తల్లులలో నీ తల్లి, నా తల్లి ఉన్నది. వాళ్ళ దుఃఖం ఉన్నాయి. వాళ్ళ కన్నీళ్ళ తుడవడంకన్నా, ఈ లోకంనుండి దుఃఖాన్నంతా పారదోలడానికి మనం సర్వస్వాన్ని త్యాగంచేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాదా'' అలా మానవతావాద దృష్టితో ఉయ్యకుంటూ దీక్షతో దళానికి అంకితమయ్యారు. ఈ నవలలో దొర్భాషి దగానీ దోపిడీని సహాయక ఉద్యమాల లోకి వస్తున్న వాళ్ళు పాత్రలుగా నిలబడుతున్నారు. వీళ్ళ ఆశయం సమున్నతం. రాధక్కతో దళం కమాండర్ లచ్చన్న చెప్పిన మాటల్లో;

'' రాధక్కా! నా కామ్రేడ్! ఈ అడవిలో మనం ఎవరం మిగులుతామో తెలియదు. కాని మన ఆశయాలను మోయడానికి మానవులు మిగులుతారు. మనంతోడేయిన, నడచిన ఈ అడవిదారులు రేపటి విముక్తికి దారులౌతాయి. ఎవరం మిగిలినా ఈ ఆత్మీయతన, ఈ సత్యమైన ప్రేమను పంచుతారు. ఉద్యమ నాయకత్వం పట్టణవాసాలలో విలాసవంతమై జీవితం గడుపుతూ వుందనే, దళ కమాండర్ లన్నన్న '' డెన్ '' లో లక్ష రూపాయలు దొరికాయనే, ఇలాంటి మాటలేవొ్ోలీసులు ప్రచారం చేశారని నవలలో ఒకటి రెండు ప్రస్తావనలు వచ్చాయి తప్పితే దళ సభ్యుల పరస్పర సంబంధాలుగానే, జనంతోటి దళం సంబంధాలుగాని, దళ సభ్యుల వ్యక్తిగత ప్రవర్తనా విశేషాలుగానే, లోపరహితంగానే చిత్రించబడ్డాయి.

'' మనం మన వ్యక్తిగత జీవితమనే చిన్న గుడిసెనుండి బయట కొచ్చాం, బయటకోటాను కోట్ల ప్రజలలో లీనమయ్యాము '' సోదరభావం వాళ్ళను ఒకటిగా చేసింది. కష్టసుఖాలుపంచుకుంటూ ఈ నాడు ఉన్న సభ్యుడు పాటికి మిగులుతాడోలేదో అన్నంతగా శత్రు చరలమధ్య పనిచేస్తున్నారు.

ఈ నవలలో '' దేవెరుల '' విషయంలో గిరిజనులకు గల మూఢ విశ్వాసాల గురించే, పెళ్ళి వంటి విషయాలలో దుబారా ఖర్చు గురించి, ఒకటి రెండు చోట్ల ప్రస్తావనలున్నా, వాటిని పాత్రల పరంగా చిత్రించివుంటే ఆ ప్రస్తావనకు శక్తి వచ్చేది. సాంఘిక చైతన్యం విషయంలో వెనక బడివున్న గోండు స్త్రీలను దళం సభలకు తరలించడంలో రాధక్క చూపిన చొరవ దీనికి ఉదాహరణ. ఈ నవలలో వివిధ రకాల పాత్రలున్నా ముఖ్యంగా

చెప్పుకోదగింది దళం గురించే.

దళానికి ఒక వ్యక్తిత్వం ఉంది. అది సమిష్టి వ్యక్తిత్వం. అందులోని వ్యక్తుల ప్రత్యేక వ్యక్తిత్వాలను మించింది. సహభాగిత్వం దీని విశిష్టత, వ్యక్తులు మారుతూ ఉండవచ్చు వచ్చి చేరుతూ విడిపోతూ వుండవచ్చు. కలిసి ఉన్నంత కాలం ఇది ఒక యూనిట్ దళం పరిస్థితుల ప్రాబల్యం కారణంగానూ ఎత్తుగడల కారణంగానూ ఇది నిలిచిన చోట నిలవదు. కొత్త ప్రాంతాలను సర్వేచేస్తుంది. పాతవాటితో నిలదొక్కుకుంటుంది. జనాన్ని పేరు పేరునా పలకరిస్తుంది. వాళ్ళు పెట్టిన అన్నం తింటుంది వాళ్ళకు వైద్య సహాయం చేస్తుంది. దురాచారాలనుంచి తప్పిస్తుంది. ఆడుతూ, పాడుతూ, ఉపన్యాసాలుకూడా చెబుతుంది. ఉత్సాహం నిలబెట్టుతుంది. పోరాటాలు నడుపుతుంది. విజయాలు చేకూరుస్తుంది. వివిధ రూపాలలో వున్న శత్రువుల పని పడుతుంది. ప్రభుత్వాన్ని ఎదుర్కొంటుంది. దళం జనంతో పెనవేసుకుపోతుంది." అది జనం కళ్ళ వెలుగు, జనం కంఠ స్వరం, జనం గుండెకాయ, జనం జీవగర్ర!'' [12]

సాధారణంగా సామాజిక ఆందోళనలకు ఆర్థిక పరమైన కారణాలేమనకు గోచరిస్తాయి. ఈ గిరిజన ఆందోళనలు, అల్లర్లు ఆర్థిక అసమానతలనుండి ఉద్భవించినవే. కనుక వీటి సాంఘిక వ్యవస్థ అధ్యయనంలో ఆర్థిక పరమైన దృక్కోణం ఎంతైనా అవసరం

సాహు, అల్లంరాజయ్యగార్లు వ్రాసిన కొమురం భీం వసంతరావుదేశ్‌పాండేగారు వ్రాసిన అడవి' సాధన '' అడవిలో అన్నలు'' ఆనంద మోహన్‌గారు వ్రాసిన 'వసంతగీతం' అనే నవలలు ఈ కోవలోకి చెందుతాయి ఈ నవలల్లో మూడు నవలలు ఆదిలాబాద్ జిల్లాలోని

గిరిజన పోరాటాలకు సంబంధించినవి. వందలసంవత్సరాల రాజకీయ ఆందోళనలు ఈ నవలల్లో వర్ణింపబడ్డాయి. అప్పుడు జరిగిన సంఘటనలు వీటిల్లో కళ్ళకు కట్టినట్లుగా చాలా మటుకు వివరించడంజరిగిందే తప్ప కాల్పనికత వాటిలో ప్రవేశించలేదు. కొమరం భీం నవలా రచయితలు ఆదిలాబాదు జిల్లాలోని గ్రామ గ్రామాని వెళ్ళి ఎందరినో కలిసి వారి అనుభవాలను ఏర్చికూర్చి, ఆ గిరిజనపోరాట మూల కారణాలను క్షుణ్ణంగా అర్థంచేసుకొని ఆ నవల వ్రాయడం జరిగింది. అంతే కాకుండా చారిత్రక సత్యాలను తెలుసుకోవడానికి వారు పురావస్తుశాఖ సహాయంకూడా తీసుకున్నారు.

'అడవి' నవల రచయిత అదే జిల్లాలో పుట్టి పెరిగి అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నవలలో తన స్వీయపరిశీలనల, స్వానుభవాలను క్రోడీకరించి జోడించి రచించారు. 'వసంతగీతం' నేటి గిరిజనపోరాటాలగురించి అతి సూక్ష్మంగా పరిశీలించి వ్రాయడంజరిగింది. ఈ నవలల్లో కథాంశం యదార్థగాథలను ప్రతిబింబిస్తున్నాయి.

ఈ నవలల్లో నవలా పరమైనటువంటి కట్టుబాట్లు ఇతివృత్తంలోగాని, ప్రక్రియలోగాని పాటించడంజరుగలేదు, రచయితలు వీటిలోని ఇతివృత్తం సాహిత్యపరంగా గ్రహించడంజరిగింది కాని శాస్త్రీయ దృక్పథంతో దర్శించడం జరుగలేదు. వీరు నవలల్లోని పాత్రలు, సంఘటనలు పరిస్థితులను యదార్థగాథలకు తమ కల్పనలను జోడించి ఆనాటి సామాజిక రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేట్లుగా మలచారు. మరోవిధంగా చెప్పాలంటే ఈ నవలలు సామాజిక పరిశోధనల సారమని చెప్పవచ్చు. అయితే ఈ నవలల్లో ఆనాటి రాజకీయ ఆర్థిక విధానాలు, గిరిజనుల ఆర్థిక పరిస్థితి, వారి ఉత్సవులు, వారిలో జాగృత

మౌతున్న రాజకీయ ఆందోళనలను మనం చూడొచ్చు. ఈ నవలలు సామాజిక పరిశోధకులకే కాకుండా ఆర్థిక శాస్త్రవేత్తలకు ఒక సోపానంగా చెప్పుకోవచ్చు.

'కొమరం భీం' నవల ఆదిలాబాదు జిల్లాలో కొమరం భీం నాయకత్వం 1940వ సంవత్సరంలో జరిగిన గిరిజనపోరాటాన్ని వివరిస్తుంది. ఈ నవల 1915 నుండి 1940 వరకు ఆదిలాబాదు జిల్లా ప్రజల జీవితాన్ని తెలుపుతుంది. కొమరం భీం నిజాం పోలీసులకు, గిరిజనులకు జరిగిన సంఘర్షణలో మరణిస్తాడు. ఈ నవలలో అప్పటి జనజీవనం, వారి జీవన పరిస్థితులు, వారి ఉత్పాదన విధానాలగురించి చెప్పడంజరిగింది. 1920 తర్వాత ప్రభుత్వం అడవులను ఆక్రమించినట్లు ఈ నవలలో చెప్ప బడింది. బయటి శక్తులు తమ అటవీసంపద కొల్లగొట్టి, అడవిలో తమ స్వతంత్రాన్ని తమ చేతుల్లోనుండి బలవంతంగా ఎందుకు గుంజుకుంటున్నారో గిరిజనులకు అర్థంకాని సమస్యగా పరిణమించింది. కొత్త చట్టాలవల్ల ఈ అడవి భూములన్నీ గోండ్లనుండి జాగిర్దార్ల పరమైనాయి. తాము ఎన్నో తరాలుగా సాగుచేసున్న భూములలో గోండులు కౌలుదార్లుగా, వ్యవసాయ కూలీలుగామారారు.

ఈ నవలలో అడవులనుండి సంపదను వివిధరూపాల్లో కొల్లగొట్టడం చూస్తాం. జాగిర్దారులే కాకుండా కొందరు వర్తకులు కూడా అటవీ సంపదను ఇతర వస్తువుల ఇచ్చి తమ వాసుగతయేసుకునేవారు. అటవీ అధికారులు ప్రభుత్వ పరమైన వివిధ పన్నులు వసూలుచేయుటమేకాకుండా వాళ్ళలో చెలరేగిన అవినీతి వల్ల గిరిజనులు ఇంకాపేదవారయ్యారు. ప్రభుత్వం తమ పోలీసు వ్యవస్థద్వార దమన నీతినిసాగించి అటవీసంపద తమ పరంచేసుకుంది. పోలీసులముఖ్య కర్తవ్యం గిరిజనులను అణచడం. ఈ విధంగా పోలీసులు అడవులలో ప్రవేశించడంవల్ల

అనేక దుష్ఫలితాలకు దారితీసింది. అందువల్ల అవినీతికి సాంఘిక ప్రతిఘటనకు ఈ పోలీసులు నిలయమయ్యారు.

ఈ వివిధ శక్తులు అడవులలో ప్రవేశించడం వల్ల గిరిజనుల కొద్దిపాటి ఆదాయం దెబ్బతినడమే కాకుండా హింసా, ద్వేషాలు ప్రబలినవి. దీనివల్ల గిరిజనులు తమ తమ భూములనుండి వెళ్ళగొట్టబడ్డారు. ప్రభుత్వ కొత్తవిధానాలవలన గిరిజనులు అడవులను నరకడం తగ్గిపోయింది. గిరిజన స్త్రీలపైన కూడా అత్యాచారాలు పెరిగాయి. ఈ రకమైన పైశాచిక దోపిడీలకు గిరిజనులు గురయ్యారు. వారిలో అసంతృప్తి ప్రబలింది. పై అధికారులకు ఫిర్యాదులు, చిన్న చిన్న ప్రతిఘటనలు ఈ అసంతృప్తిని చాటి చెప్పుతుంది. ఎప్పుడైన ఏ చిన్న ప్రతిఘటన జరిగినా పోలీసులు గిరిజనుల ఇళ్ళను తగలబెట్టి దారుణంగా వారిని చిత్రహింసలకు గురిచేసేవారు. ఈ కఠిన చర్యలవల్ల వారిలో ప్రతిఘటన మరింత బలపడి 'కొమరం భీం' లో ప్రభుత్వాధికారిని చంపే వరకు రావడాన్ని చూసాం.

ఈ సంఘటనతరువాత కొమరం భీం ఆదిలాబాదు వదలి దేశదిమ్మరిగామారాడు. భీం ఆధునిక పద్ధతులతో వ్యవసాయంచేసే రైతులవద్ద, అస్సాం తేయాకు తోటలో పనిచేసి కొత్తఅనుభవాలతో స్వస్థలానికి తిరిగివచ్చాడు. గిరిజనులను సంఘటిత పరచి కొత్త గ్రామాలను ఏర్పాటుచేసాడు. ఈ విధంగా 12 గూడాలను నిర్మించాడు. వీరి వ్యవసాయ పద్ధతులలో కూడా ఎంతోమార్పు వచ్చినట్లుగా నిదర్శనం ఉంది. ఈ మార్పులతోపాటు గిరిజనులపై జరిగే అత్యాచారాలు కూడా పెరిగాయి. నిజాం ప్రభుత్వానికి ఖజానా ఖాళీ కావడంతో ఈ అటవీ సంపద ను మరింత తీవ్రంగా దోచుకోవడం వలన గిరిజనుల జీవితం దుర్భరమైపోయింది.

నానాటికీ ఈ దోపిడీ తీవ్రతరమవడం వల్ల, గిరిజనులు కొమరం భీం నాయకత్వాన తమ కోర్కెలను నిజాంకు నివేదించారు. ఈ కోరికలలో ముఖ్యమైనవి. అడవులను నరకడానికి పర్మిట్లు, అటవీ సంపదపై గిరిజనులకు ప్రత్యేక హక్కులు, భూమిపట్టాలు, గిరిజనులపై ముఖ్యంగా స్త్రీల పై అత్యాచారాల నిలుపుదల. కొమరం భీం స్వయంగా హైదరాబాదుకు వచ్చి తమకోర్కెలను నిజాంనవాబుకు స్వయంగా నివేదించే ప్రయత్నాన్నిబట్టి వారిలో కలిగిన చైతన్యాన్ని అంచనా వేయవచ్చు. కాని కొమరం భీం నిజాం నవాబును కలుసుకోలేకపోయాడు. గిరిజనులు వివిధ అధికారులకు తమ నివేదనలను, విన్నపాలను వెల్లడించుకోవడం ఈ నవలలో చిత్రీకరించడం జరిగింది. వీరి నివేదనలు సాధారణంగా చట్టపరంగా, వారిని బతిమిలాడే ధోరణిలో ఉండటం గమనార్హం. కాని ఈ ప్రయత్నాలన్నీ విఫలంకావడంతో వారిలో తమ ఆస్తులను, భూములను రక్షించుకునేందుకు తమ పోరాటాన్ని తీవ్రతరం చేయడం తప్ప వేరే మార్గాంతరంలేదనే భావన బలపడింది. వారు తాము జరిపే పోరాటం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరపాలని నిర్ణయించారు. ఈ రకమైన జాగృతివలన కొమరం భీం గోండు, కొలాములు, ఇతర గిరిజన జాతులను సంఘటితపరచి ఈ దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా సాయుధపోరాటాన్ని సాగించాడు. ఈ సాయుధపోరాటం దాదాపు ఎనిమిది నెలలు కొనసాగింది. ఈ పోరాటాన్ని తమ బలంతో అణచడం, కొమరం భీం అమరుడవడం జరిగాయి. ఈ తిరుగుబాటు ఆదిలాబాద్ జిల్లాలో సాయుధపోరాటానికి నాంది పలికింది. దీనివల్ల, ఈ సాయుధపోరాటం తమ బలంతో అణచబడేదికాదని దీని వెనుక అనేక అనేక కారణాలున్నాయని నిజాం గ్రహించగలిగాడు. నిజాం తన అంతరంగిక సలహాదార్లతో

హైమన్‌డార్ఫ్ అనే అతడు (మానవపరిణామశాస్త్రజ్ఞుడు) చేరుకోవడం జరిగింది. 1920తర్వాత కాలంలో కొత్తగా అమలు చేయబడిన అడవి చట్టాల గురించి ప్రభుత్వ అధికార్ల ప్రవర్తన గురించి డార్ఫ్ వివరంగా అధ్యయనంచేసాడు. భీం చంపబడిన తర్వాత ఒక సంవత్సరానికే ఈ ప్రాంతానికి వచ్చాడు. కనుక భీం నాయకత్వంలో జరిగిన జోడెన్‌ఘాట్ తిరుగుబాటుగురించి కొంత సమాచారం సేకరించాడు.

ఆదివాసుల్లో ఉన్న తీవ్రమైన అలజడికి కారణం మైదాన ప్రాంతపు వ్యాపార్లు, షావుకార్లు, అధికార్లేనని గుర్తించాడు. అంతిమంగా ఆదివాసుల సమస్య భూమి సమస్యగా గుర్తించాడు. కాని ఆది వాసుల అసంతృప్తికి, తిరుగుబాటుకు కారణం గోండుల్లోని విద్యా హీనత చట్టాలు తెలియక పోవడం భావించి చట్ట పరిధిలో సంస్కరణలు ఆశించాడు. పట్టాలుకాదు, అప్పుల మాఫీకాదు, పన్నెండు గ్రామాల మీద రాజ్యాధికారం కావాలని డిమాండు చేసిన కొమురం భీం పోరాటాన్ని డార్ఫ్ తన సంస్కరణ వాద దృష్టితో సరిగా అంచనా వేయలేకపోయారు. పైగా అతను నడిపిన పోరాటంపట్ల చిరాకు ప్రదర్శించాడు.[13]

డార్ఫ్ నలభై సంవత్సరాల తర్వాత కూడా గోండులకు భూమి మీద అధికారాన్ని ఇప్పించలేకపోయాడు. '' అంతిమంగా డార్ఫ్ ఆదివాసులపట్ల చూపించిన దయా సానుభూతితో పరిశోధనా దృక్పథంతో సేకరించబడిన సమాచారం, మానవ పరిణామం గురించిన జిజ్ఞాస.. కొమురం భీం ఆరంభించిన భూ పోరాటాన్ని నీల్లు గార్చడానికే ఉపయోగపడిందని మేము నిర్ధారణకు వచ్చాం'' అని రచయితలు చెప్పా. కొమురం భీం దగ్గర రహస్య వార్తాహరుడిగా పనిచేసిన కొమురం సూరు చెప్పిన సమాచారాన్ని సేకరించి కొమురం భీం జీవిత చరిత్రను నవలగా రాసారు.

ఇక రెండవ నవల' అడవి 'లో కొమరంభీం ని బలపరచడమేకాకుండా ఏప్రిల్ 20 1981 నాటి ఇంద్రవెల్లి కాల్పులవరకు జరిగిన చరిత్రను వివరించారు ఈ కాల్పులలో అరవై (60) మంది గిరిజనులు మరణించారు. మొదటినవల 1940 సంవత్సరంతో అంతం కాగా రెండవనవల ' అడవి ' ఆదిలాబాదు జిల్లాలో మరి 40 సంవత్సరాల చరిత్రను వివరిస్తుంది. ఈ నవలలో రోడ్లు, లారీ రవాణాలు మరియు వ్యాపారస్తులు వృద్ధికావడం మనం చూడవచ్చు. అడవుల్లో, ఉత్పాదకతను అభివృద్ధి చేయకుండా బయటివారు అడవిని కొల్లగొట్టడాన్ని ఈ నవలలో చూపించారు, కొద్దిపాటి ఉప్పు, కిరోసిను, వంటనూనె, బెల్లం, బీడీలు మరియు బియ్యం ఇచ్చి అటవీ సంపదను ఏవిధంగా తరలించుకపోయారో అర్థంచేసుకోవచ్చు. ఈ వస్తువులే కాక కుంకుంపువ్వు, దుస్తులు, సబ్బులు , చెప్పులు, ఆభరణాలు, ఆధ్యాత్మిక సాహిత్యంకూడా ఈ గిరిజనులకు సరఫరా అయ్యేవి. ఈ వస్తువులన్నీ అంగడిలో అమ్మేవారు, ఎంతో విలువైన అటవీసంపదను ఈ వస్తువులకు మారుగా మార్పిడి చేసుకోవడం జరిగేది. అంతేకాకుండా ఈ మార్పిడికి ' డబ్బు ' కూడా చోటుచేసుకుంది. ఈ అటవీ సంపదను పిండి మామూలు వ్యాపారులుకూడా అతి స్వల్పకాలంలో ఎంతో ధనవంతులయ్యారు.

ప్రభుత్వంతోపాటు స్థానిక శక్తుల ఏకమై గిరిజనులు వారి పోడు సాగు చేసుకోనీయకుండా వారిభూములను వదలి వెళ్ళిపోవలసి వచ్చేది. గిరిజనులు తమ చెమటోడ్చి కొంత భూమిని సాగులోకి తేవడమే ఆలస్యం ఎవరో ఒకరు ఆ భూమి తమ ' పట్టా ' అని గ్రహించేవారు, అతడు ప్రభుత్వసహాయంతో రికార్డులను మార్చి గిరిజనులను వారి భూముల

నుండి వెళ్ళగొట్టబడంలో సాధారణంగా సఫలీకృతుడయ్యేవాడు. ఈ నవలలో ఈ అక్రమపద్ధతుల ద్వారా భూమి సంపాదించడాన్ని విపులంగా వివరించారు అటవీ సంపద దోపిడితోపాటు ప్రభుత్వ, పోలీసుల దౌర్జన్యకాండ కూడా మితిమీరిపోయేది. ఒక మనిషిని గుర్రానికి కట్టి ఈడ్పించడం ఈ హింసాకాండలో ఒక భాగం. కాళ్ళపై చెక్క బల్లలు పెట్టి దానిపై ఇద్దరు పోలీసులు గంతులేయడం ఈ హింసాకాండకి మరొక రూపం. ఎలుకలతో మనిషి శరీర భాగాలను తినిపించడం, దారుణమైన భంగాల వల్ల మరణాలుకూడా సంభవించేవి. ఈ రకమైన చిత్రహింసలు కొమురం భీం లో వివరింపబడకపోవడం గమనార్హం.

స్వాతంత్ర్యంవచ్చాక తమ బ్రతుకు బాగుపడుతుందనుకున్న గిరిజన ప్రజలు, కొత్తప్రభుత్వ విధానాలమారకపోవడం వలన వారి ఆశలు అడియాసలయ్యాయి. తమ భూములపై నుండి వెళ్ళగొట్టబడటమే కాకుండా కామకేళులు శారీరక హింసలతో గిరిజనులు అధికారుల చేతుల్లో ప్రాణాలు వదిలేందుకు గురి కాబడ్డారు. అడవిలోని కలప మరింత శీఘ్రంగా పట్నాలను చేరడంప్రారంభియించి. '' పాత ప్రభుత్వం పతనమై కొత్తప్రభుత్వం వచ్చింది. కాని ఆ నాటి పటేళ్ళు, పట్వారీలు, గిర్దావర్లు, అటవీ అధికారులు, పోలీసులు మాత్రం మారలేదు. '' గోండ్లకు ఇది ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. వారు తమ స్థితిగతులుమారక పోవడానికి నిజాం'హేమండార్ఫ్' పద్ధతులు, మారినప్రభుత్వం తమకేమీ జరగబెట్టలేదని గ్రహించారు.

ఇటువంటి పరిస్థితులలో ఒక రాజకీయ శక్తి'నక్సలైట్లు' లేక'అన్నలు', ఆదిలాబాదు జిల్లాలో ప్రవేశించడం గిరిజనులకు మేలు కలుగుతుందనే ఆశపొడచూపింది. వీరు

గిరిజనులతో పాటు తిరుగుతూ వారికి పొగాకు అమ్మే వారు. వీరికి స్థిర నివాసం ఉండేది కాదు. వీరు గిరిజన ప్రజలకు వారి దీన స్థితిని వివరించేవారు. 'కొమురం భీం' వారసులుగా ఈ కొల్లగొట్టడానికి వ్యతిరేకంగా పోరాటం సాగింది. జీవితంలో అన్నీ పోగొట్టుకొని ఈ అత్యాచారాలకు, శారీరక బాధలకు గురైన ఈ గిరిజనులు ఈ నూతన నాయకత్వాన్ని సులభంగా అంగీకరించారు. '' అడవిలో అన్నలు '' ఇంద్రవెల్లి సంఘటన తరువాతి పరిస్థితులను ' వసంతగీతం ' నవలలు వివరిస్తాయి. ఆదిలాబాదు జిల్లాలో 80వ దశాబ్దంలో జరిగిన సంఘటనలు ఇందులో పొందుపరిచారు. పట్టణ వాసులు వలసవచ్చి గిరిజనులుగా చెలామణి కావడం జరిగింది. బీడీ, మద్యం మరియు ఇతర వస్తువులకాంట్రాక్టర్లు అటవీ సంపదను దోచుకోవడం మితిమీరిపోయింది. వ్యవసాయదారులుగాని, పారిశ్రామికవేత్తలుగాని అభివృద్ధిచెందకుండా ఈ కాంట్రాక్టర్లు ధనికులవడం. అటవీ సంపద కొన్ని చేతులలోనే సమీకృతమవడాన్ని సూచిస్తుంది. ఈ నవలలో, గిరిజనుల అగచాట్లు, వారు తమకనీసావసరాలైన ఆహారం, బట్ట, ఇళ్ళు, ఆరోగ్యం, విద్య వంటివి కూడా గగనకుసుమాలుగా మిగిలాయి. అడవులు క్రమంగా అంతరించిపోతుండటం వల్ల కరువు కాటకాలతో గిరిజనుల జీవితాలు దుర్భర మయ్యాయి. ఈ అటవీ సంపద తరుగ్గదల ప్రజలలో ఈ పరిస్థితి అవగాహన లేకపోవడంతో ప్రజలు చిక్కుకుపోయారు.

తమభూములు పోగొట్టుకున్న గిరిజనులు ఈ సమాజంలో వారిస్థానం దిగజారడమే కాక తమకు రక్షణ లేదని గ్రహించారు. ఈ తిరుగుబాట్లు సాధారణంగా వారి భూములు గిరిజనులకు ఇప్పించడానికి జరిగినవి. ఇవేకాకుండా అటవీ సంపద పై వారికి గలహక్కుల

పునరుద్ధరణ, బీడీ కార్మికులకు తగిన వేతనాలు, మధ్యతరగతి రైతులకు తమ ఉత్పత్తులకు తగిన ధర పొందటం, సంఘంలో తోటిమానవులుగా వారికి లభించే కనీస గౌరవం ఈ పోరాటాలకు ఇతర కారణాలు. ఈ నవలలో నక్సలైట్లు, వారి దళాలు, వారు గిరిజనులను సమీకృతంచేసే ప్రయత్నాలు, ఈ సమస్యల పరిష్కరించడానికి వారి ప్రయత్నాలు వివరించారు.

' కొమురం భీం' తిరుగుబాటు వల్ల 'హేమండార్ఫ్' సంస్కరణలు అమలు కాగా, ఇంద్రవెల్లి సంఘటన ప్రభుత్వ విధానంలో చెప్పుకోదగ్గ మార్పు రాకపోవడం గమనార్హం. కాని ప్రభుత్వం ఇళ్ళు కట్టించడం, గృహాలకు పెంకలు ఇవ్వడం, గొర్రెలను పంచడం, బావులు తవ్వించడం తప్ప చెప్పుకోదగ్గ మార్పు రాలేదు. వారు కోల్పోయిన భూములు వారికిప్పించే ప్రయత్నం చేయబడలేదు. కాగా ప్రభుత్వం భూమి విషయం వచ్చేసరికి అణచివేత చర్యలకు దిగుతుంది. ఈ అణచివేత చర్యల వల్ల అదిలాబాద్ గిరిజనుల దృష్టిలో ప్రభుత్వం ' కల్నెసర్కార్' అని ఖ్యాతిగాయించింది. నేడు అదిలాబాద్‌లో నక్సలైట్ల నాయకత్వంలో గిరిజనులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచారు. ఇరు పక్షాల వారుకూడా ఆ యుద్ధాలు చేశారు. ప్రభుత్వం తమ సాయుధ దళాల ద్వారా ఈ తిరుగుబాటును అణచడానికి ప్రయత్నిస్తుంది.' ఎన్‌కౌంటర్‌చావులు ' అతిమామూలయ్యాయి. మునుపటివలె విన్నపాలు, ఎదురు తిరగడం కాకుండా ఇప్పటి పరిస్థితి సాయుధ పోరాటానికి దారితీస్తుంది.

పోలీసువ్యవస్థని ప్రమోషన్ను, డబ్బు ఆశ చూపి వివిధ బహుమతులను ఇస్తూ రాజకీయ శక్తులు తమ కోరికలను అనుకూలంగా మలచుకుంటున్నాయి. ఈ ప్రయత్నంలో మన రాజ్యాంగాన్ని, న్యాయ వ్యవస్థని ఉల్లంఘించడంకూడా జరుగుతుంది. ఈ విధానంతో

పోలీసువ్యవస్థ ఎంతప్పైశాచికం ప్రవృత్తిని సంతరించుకుంటుందో తెలుస్తుంది. ఈ విధంగా ఆదిలా బాద్ గిరిజనులు ప్రభుత్వంతో పోరాటానికి సంసిద్ధులయ్యారు. ఈ సమస్యకి పరిష్కారం కనుచూపుమేరలో లేదు.

ప్రభుత్వం కలిగిన అణచివేత చర్యలకు సాయుధ తిరుగుబాటు దారులే గాక సాధారణంగా నిరాయుధులైన ప్రజలు కూడా గురి కావలసివస్తుంది. నక్సలైట్లకు ఆశ్రయం ఇస్తున్నారనే నెపంతో గిరిజనులను హింసియడమే కాకుండా వారి ఇళ్ళు, ఆస్తులు ధ్వంసం చేయడం జరుగుతుంది. ఈ అణచివేత చర్యల వల్ల గిరిజనయువకులు నిరాశతో విధిలేక ఈ రాజకీయ ఆందోళనలకు దగ్గరవుతున్నారని ఈ నవలల్లో చెప్పారు. అతిసామాన్య ప్రజలు కూడా స్త్రీపురుషులు తిరుగు బాటు దార్లుగా మారటం వారిలో జరిగే జాగృతి ఈ తిరుగుబాటు కారణాలు ఈ మార్పుకు మూలకారణాల గుర్తింపుకు ఒక సూచిక.

ఈ నవలల్లో ఆదిలాబాదు జిల్లాలోని రాజకీయ ఆర్థిక స్థితి గతులను విశదంగా వివరించారు. మొదటి నవల ' కొమురం భీం ' లో అటవీ సంపదలో తక్కువ ఉత్పాదకత, దానిని తమ స్వార్థానికి కొల్లగొట్టడాలవల్ల గిరిజనులలో అసంతృప్తి, ప్రతిఘటన పొడచూపింది. ' అడవి ' నవలలో ఈ కొల్లగొట్టడం ఇంకా తీవ్రంగాగా ప్రభుత్వ దారుణ అణచివేత చర్యలు వివరించారు. అక్రమ వ్యాపారము, భూ ఆక్రమణలు హింసలకు ఒక సువిశిష్టమైన సంబంధం ఏర్పడింది. ' వసంత గీతం ' నవలలోబీడీ కాంట్రాక్టర్లు, [illegible] అటవీసంపదను అక్రమంగా తరలించడం ఉధృతమైంది. ఈ విధమైన సంపద కొందరి చేతుల్లో సమీకరించబడటంవల్ల గిరిజనుల జీవితాలు మరింత దుర్భరమయ్యాయి. ఈ నవలల్లో

ఏవిధంగాసాధారణ ప్రజలుకూడా అతిక్లిష్ట పరిస్థితులలో మారుతు, మార్పును కోరేశక్తులుగా మారడం వివరంగా కన్పిస్తుంది. ఈ నవలలు ఏవిధంగా ప్రభుత్వవిధానాన్ని మార్చుతవో, గిరిజనుల జీవితాల్లో వెలుగు ప్రసాదించవచ్చో వివరిస్తాయి. మానవత్వం, పాశవికత, వ్యాపారీకరణ మరియు ప్రజాసామ్యం, భూముల్ని దొంగిలించి వారికి తిరిగి ఇప్పించడం, హింస మరియు ప్రతిహింస తత్వాలను ఈ నవలలు వివరిస్తున్నాయి. ఈ రాజకీయ ఆర్థిక వ్యవస్థ ఆదిలాబాదు జిల్లాలోని వివిధ సంక్లిష్టపరిస్థితులను ఎత్తిచూపడమేగాక ఈ సమస్యల పరిష్కారానికి జరిగే ప్రయత్నాలనుకూడా వివరంగా తెలుపుతుంది.

# 4వ అధ్యాయం


1. బాలగోపాల్ - అడవిలో వెన్నెల - పేజి - 1
2. ,, ,, ,, పేజి - 3
3. ,, ,, ,, పేజి - 4
4. దాశరథిరంగాచార్య - మోదుగపూలు - పేజి - 240
5. కాత్యాయని విద్మహే - తెలంగాణాపోరాటం - కథ, నవల - పేజి - 5
6. దేవులపల్లిరామానుజరావు - ఆదివాసులు - పేజి - 7
7. కాత్యాయని విద్మహే - తెలంగాణాపోరాటం - తెలుగుకథ - నవల
8. కాత్యాయని విద్మహే - తెలంగాణాపోరాటం - తెలు, కథ, నవల
9. కొమరం భీం - మామాట
10. పొలిటికల్ ఎకానమీ ఆఫ్ ట్రైబల్ మూవ్‌మెంట్స్ ఆస్ రిఫ్లెక్టెడ్ ఇన్ ద్ తెలుగునావల్స్ - ఎ నోట్
11. ఆన్ లిటరేచర్ ఎండ్ ఆర్. పేజి - 179
12. పొలిటికల్ ఎకానమీ ఆఫ్ ట్రైబల్ మూవ్‌మెంట్స్ ఆఫ్ రిఫ్లెక్టెడ్ ఇన్ ద్ తెలుగు నావల్స్ - ఎ నో
13. బాబు - దండకారణ్య ఆదివాసీ ప్రజల వ్యవసాయం - ఒక సమీక్ష వ్యాసం, అరుణతార
పేజి - 39 - 1990;
14. మానేపల్లి - పగిలిన అద్దంలో పాక్షిక చిత్రం - అరుణతార - 1990
15. డి. మోహన్‌రావు - అరుణతార, పేజి - 11 - 1990
16. కె.వి.ఆర్. వసంతవదనం సమీక్ష - అరుణతార, అక్టోబర్ - 1990 - పేజి - 43
17. కొమరంభీం - మా మాట.


...

తెలుగు నవల్లో తెలంగాణ
స్త్రీల స్థితిగతులు

## స్త్రీల స్థితిగతులు

నవల జన జీవితంలో ఒక భాగంగా రూపొంది సమాజాన్ని తనలో ప్రతిబింబించగల అపార సామర్థ్యాన్ని కలిగిన ఆధునిక సాహిత్యాయుధం అయింది. నవలల్లో స్త్రీ, పురుషుల కలయికతో బాటు వారి సహజీవనము, సంతానము వివాహానికి పరమార్థాలయ్యాయి. అప్పుడే వివాహం కుటుంబ వ్యవస్థకు నాంది అయింది. కుటుంబ వ్యవస్థ వల్లనే మానవ సమాజం ఒక రూపు దిద్దుకుంది. ఈ రకంగా వివాహవ్యవస్థ వ్యక్తిగతాను బంధాలను అధిగమించి సామాజిక వ్యవస్థగా రూపొందించే సాధనమైంది.

'' స్త్రీకి కూడా శరీరం ఉంది - దానికి వ్యాయామం ఇవ్వాలి, ఆమెకి మెదడు ఉంది - దానికి జ్ఞానం ఇవ్వాలి; ఆమెకి హృదయం ఉంది - దానికి అనుభవం ఇవ్వాలి''[1] అన్న చలం మాటలు ఈ నవలల్లో స్త్రీపాత్రలకేగాక అన్ని వర్గాల స్త్రీలకు, అన్ని దేశాలస్త్రీలకు కూడా వర్తిస్తాయి. ఈ నవలలు స్త్రీని సంఘం ఎంత వెనక్కి తోసేసిందో చూపిస్తూ, అది ఎంత దుర్మార్గమో, దానివల్ల స్త్రీ, పురుష జీవితాలెంతశాంతి లేకుండా సంక్షుభితమయ్యాయో వివరించాయి.'' స్త్రీల సమస్యల్ని అవగాహనచేసుకోవాలంటే మార్క్సిస్టు సాహిత్య పరిచయంకూడా ఉండాలి''[2] అంటారు డా॥ పి. సంజీవమ్మ.

యుగయుగాల నుంచి స్త్రీవేదనకు పీడనకూ గురి అవుతూనే ఉంది. ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా చట్టపరంగా, మతపరంగా, రాజకీయపరంగా ఉన్న అసమానత ఇంకా ఆమెను సమస్యల వలయంలో చిక్కుకునేట్లు చేసింది. ఆర్థిక

స్వాతంత్ర్యం లేకపోవడం భార్యను వేశ్యకన్నా హీనం చేస్తుందని చెబుతూ సమస్త జీవరాసులూ తమ జీవనం తామే చేకూర్చుకుంటుండగా లోకంలో ఉన్న ఒక్క స్త్రీ మాత్రం తన జీవనంకోసం పురుషుని కాళ్ళు పట్టుకోవడమే చేస్తుందని చలంగారు అభిప్రాయ పడ్డారు. స్త్రీ విద్యకూ విజ్ఞానానికి ఆర్థిక రంగానికి దూరం చేయబడటం వల్ల ఆమె తన స్థితిని అవగాహన చేసుకునేందుకు తన పరిస్థితులని చక్కదిద్దుకునేందుకు అవకాశంలేకుండా పోయింది.

ప్రారంభంలో తెలుగు నవల ఆచారవ్యవహారాలను తెలుపుతూ మూఢ విశ్వాసాలను, దురాచారాలను హేతువాద దృష్టితో ఖండిస్తూ, సంఘ సంస్కరణ ధ్యేయంతో వెలువడింది. తరువాత నవలలు ఉద్యమాలను ప్రతిబింబింపచేస్తూ, ఆ ఉద్యమాలను నడిపించడానికి దోహదంచేసాయి. వీటిలో పెట్టుబడిదారీ వ్యవస్థ గట్టి పడడమేగాక మధ్య తరగతి కూడా స్పష్టంగా రూపం ధరించింది. ముఖ్యంగా నేటి సమాజంలో మధ్యతరగతి స్త్రీల జీవితాన్ని వారి ప్రత్యేక సమస్యల్ని వస్తువులుగా స్వీకరించి ఎంతోమంది రచయితలు రచయిత్రులు నవలలు రచించారు. ఈ నవలల్లో మనకు ముఖ్యంగా దేవదాసీత్వం, వ్యభిచారం కన్పిస్తాయి. వీటివల్ల కూడా స్త్రీ శారీరకంగా దోచుకోబడింది. దేవదాసీత్వం, వ్యభిచారం స్త్రీని నైతికంగా దిగజార్చే నిరక్షరాస్యత, ఆర్థిక అసమానత్వం ఆ పతనాన్నుంచి ఇక లేవకుండా చేసాయి. స్త్రీ వ్యక్తిత్వానికి మనోగత భావాలకూ పూర్తిగా విలువపోయి కన్యాదానం పేర ఒక పురుషుడు మరోపురుషునికి దానమిచ్చే ఒక వస్తువుగా రూపొందింప బడింది. భర్త అడుగుజాడల్లోనడిచే విధేయురాలిగా అతనికి సంతానాన్నిచ్చే యంత్రంగా భార్య తయారయింది. వివాహవ్యవస్థలోని పవిత్రతను ఆర్థిక కారణాలు కొంతవరకు దిగజార్చే

మతపరమైన సంస్కృతి దాన్ని పూర్తిగా నాశనం చేసింది. హిందూమతం వివాహాన్ని ఇహపరసాధనంగా మాత్రమే పరిగణించడం వల్ల, శారీరక సుఖాన్ని తృప్తిగా భావించడంవల్ల స్త్రీ పురుషులమధ్య ప్రేమకు, పరస్పర అనుభూతులకు ప్రాధాన్యం నశించింది. వారిలో ఒక రకమైన యాంత్రికతచోటుచేసుకుంది.

ఫ్యూడల్ వ్యవస్థ బహు భార్యాత్వాన్ని సాంఘిక నీతిగా అంగీకరించి ఇతర స్త్రీలను ఉంపుడుగత్తెలుగా ' ఉంచుకోవడం ' కూడా దొరలల్లో ఒక ఆచారంగా ఉండేది. దాన్ని ఒక ప్రతిష్ఠగా వ్యవస్థ అనుమతించింది. అయితే ఈ దొరలు వారిపై మోహంతో, ప్రేమతో ఉంటారనుకోవడం పొరపాటు. ఈ దొరలు నిరంకుశులు , దోపిడీ వర్గాల ప్రతినిధులుగా ఉంటూ అందమైన స్త్రీలను వారి ఇష్టా ఇష్టాలతో ప్రమేయంలేకుండా చెర బట్టడం వీరికి విలాసం. ఉంపుడుగత్తెలనే పేరుతో స్త్రీలను తెచ్చి, గడీలలో బంధించి బానిసలుగా ఉంచుతారు. ఇది వీరి నిరంకుశత్వానికి నిదర్శనం' ' మాదొక బానిస కుటుంబం, మా తల్లి కట్టుబానిసగా కొంతమంది దొరల ఇండ్లల్లో చేసింది. వెనకట ఎప్పుడో వాళ్ళకి తిండి కరువొచ్చి మా అమ్మమ్మ తల్లిని అమ్ముకొని పోయిన్రు. ఒక మానెడు సోలెడు బియ్యం, ఒక రూపాయికి ఒక బ్రాహ్మనుని ఇంట్ల అమ్ముకుని పోతే ఇగ ఆ దొరలకే బానిసలుగ వుంటె, వాళ్ళింట్లనే పనిచేసుకుంటు వచ్చిన మన్నమాట'' ... ఇది కమలమ్మ తన జీవితం గురించి చెప్పిన మాటలు.[4]

ఈ నవలలో స్త్రీలు వివిధ రూపాల్లో సాక్షాత్కరిస్తారు. కొందరు పల్లెపడుచులు ముగ్ధలుగా దర్శనమిస్తే, మరికొందరు వారి జీవితాల్ని భూస్వాములకు అంకితమిచ్చే దాసీలుగా ఆడబానిసలుగా పనిమనుషులుగా చెలామణి అవుతారు. అయితే ఈ వర్గంలోనే కొందరు ఆలోచింపజేసే సబలలుగా అవతరిస్తారు.

స్త్రీ అసహాయత, మనోవేదన మొదలైన అంశాలు వీటిలో మనకు ప్రధానంగా కన్పిస్తాయి. ఇటువంటి స్త్రీలే గాక ఆదర్శవంతమైన స్త్రీలను కూడా కొన్ని నవలల్లో మనము చూస్తాము. మొదట ఈ నవలల్లో ఉన్న ఆదర్శవంతమైన స్త్రీ పాత్రలగురించి చర్చిస్తాను. ఆదర్శ పాత్రలు అంటే నాదృష్టిలో సాంప్రదాయిక ఆదర్శంగాదు. పతివ్రతలుగా భావించే వారికి నేను ఆదర్శం అని పేరు పెట్టలేదు, సమాజంలో నివసిస్తూ, దాన్ని అర్థం చేసుకుంటూ,సామాజిక పరిస్థితులను విశ్లేషిస్తూ. సమాజంను ఒక సవాలుగా ఎదుర్కొంటూ సమాజంను ఎదిరించే వాళ్ళు నా దృష్టిలో ఆదర్శ స్త్రీలు, వీరి చూపిన మార్గం ముందు తరాలకి బాటగా నిలవాలి. వీరి జీవితం భవిష్యత్తుకి ఆదర్శప్రాయమై నిలవాలి.

**సుజాత:-**

వట్టికోట ఆళ్వారుస్వామి రచించిన 'గంగు' నవలలో సుజాత ఒక ఆదర్శవంతమైనపాత్ర. 'భూస్వామ్య కుటుంబంలో పుట్టి భూస్వామ్యవ్యవస్థకు చిచ్చుపెట్టిన స్త్రీ, సుజాత'[6] అని వరవర రావుగారు తన సిద్ధాంతగ్రంథంలో సుజాతను పరిచయంచేసారు. సుజాత తండ్రి వెంకట్రావు మడిమెట్లలో పెద్ద భూస్వామి. అతడు చేస్తున్న అన్యాయాలను చిన్నప్పటి నుండి చూస్తూనే ఉన్నా పట్నంలో చదువు ప్రభావం వల్ల అవి అన్యాయాలని కొత్తగా తెలుసుకుంటుంది. ఆమె చదువుకోసం పట్నంవెళ్ళినప్పుడు చదువుతోబాటు హిందీ, ఖద్దరు బట్టలు కట్టడం, చరఖా తిప్పటం అలవాటు చేసుకుంది. సుజాత మీద జాతీయోద్యమ ప్రభావంకూడా పడింది. దాంతో ఆమె చదువు మానేసి స్వగ్రామంవచ్చేసింది. ఊర్లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని అనుకొని అందుకు తానేంచెయ్యాలో కూడా నిశ్చయించుకుంటుంది. పట్నంలో చదువుతున్నప్పుడు టెర్రరిస్టు ఉద్యమం గురించి, కమ్యూనిస్టు పార్టీ గురించి తెలుసుకోవడమే గాక ఆ పార్టీతో పరిచయాన్నికూడా పెంపొందించుకుంది. ఒకసారి ఆ ఊర్లో ఉన్నహరిజనుడు వెట్టిచెయ్యడానికి నిరాకరించి అమీనుచేతుల్లో దెబ్బలుతిని మరణించినప్పుడు తండ్రి తన వ్యతిరేకుల్ని అరెస్టుచేయిస్తాడు. వారు ఖద్దరు ఉత్పత్తికేంద్రాన్ని నడిపిస్తుంటారు. వారు జైల్లోఉన్నప్పుడు తన తండ్రిమూయించిన ఆ కేంద్రాన్ని సుజాత రహస్యంగా నడిపిస్తుంది. తండ్రినిమంచిమార్గంలో పెట్టాలనే ఉద్దేశంతో చాలా అమాయకంగా అతనిదౌర్జన్యాలగురించి చెప్తూతూ ఆ దౌర్జన్యాలు సహించలేని ప్రజలు కొన్నిదేశాలలో తెచ్చిన తిరుగుబాటు గురించి, రష్యావిప్లవంగురించి తండ్రికి చెప్పేది. తన తండ్రి మారి ప్రజలకు

న్యాయం కల్గిస్తాడని ఉత్సాహపడుతుంది. కాని, తన అంచనాలనువెంకటావు తారుమారు చేయడంతో సుజాతకు ఉపాజనితమ్మైన ఆదర్శవాదం నుంచి ఆచరణాత్మక ఆదర్శవాదంవైపు ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడింది. తన తండ్రి వెంకటావు నిరంకుశత్వం వల్ల నవనీతం నాగభూషణంలు నిర్బంధంలో ఉన్నారని తెలుసుకుంది. సుజాతలోని మార్పును వెంకటావు పసిగడతాడు. వర్గవైరుధ్యాలు తండ్రీకూతుళ్ళమధ్య ఒక అగాధాన్ని సృష్టించాయి. నవనీతం, నాగభూషణం విడుదలైనవార్త 'పీపుల్స్‌వార్' పత్రికలో చూసి సంతోషంతో తల్లికి చదివి వినిపిస్తుంది. ఆమె ఉత్సాహాయాసి తల్లి చీదరించుకుంటుంది, దానికి సుజాత

'' ఇందులో అబద్ధమేముందే? అంతా నిజమేగా! వాండ్లను పోలీసులకు పట్టించింది నాయనేనని నువ్వుకూడా అన్నేదే! ఊళ్ళో వాళ్ళను తిప్పలుపెడుతున్నది నిజమేనాయె,'' అని సమాధానమిస్తుంది. తల్లి జానకమ్మకు కూతురి వ్యవహారం రాను రాను అంతుబట్టకుండాపోతుంది. సుజాత తండ్రికి తెలియకుండ పత్రికలూ, పుస్తకాలు ఉత్తరాలు తోటరామయ్యద్వార తెప్పిస్తూ అతనితో ఆలోచనలు చేస్తుందని తెలిసి ఒకవైపు కుటుంబ సభ్యులు భయపడుతుంటే మరొకవైపు నవనీతం నాగభూషణంలు తమచైతన్యాన్ని గుర్తించిన వారులు వింటూ ఆనందిస్తుంటారు. నవనీతం, నాగభూషణం తదితరనాయకులందరూ కొత్తగూడెంలో సభ జరపడానికి వచ్చినప్పుడు మొదటిసారిగా సుజాతకు నవనీతంపై ప్రేమ భావం అంకురిస్తుంది. సుజాత ఉత్సాహం పార్టీకి సంబంధమైనదే కాని తను ప్రతిరోజూ జడలో అలంకరించుకునే గులాబీ పువ్వు నవనీతయేతిలో ఉండటంద్వారా వారికిమానసిక అనుబంధం ఏర్పడిందని తెలుస్తుంది.[7] సుజాత తల్లిదండ్రులు ఆమెకు పెండ్లి తలపెట్టినప్పుడు అది తనకొకపరీక్షా సమయంగా

అనిపించి ఆమె పార్టీ జీవితానికి అంకితం కావాలని నిర్ణయించుకుంటుంది. నవనీతాన్ని కలుసుకొని ఇద్దరూ కల్సి తమ సమస్యలనే సమాజసమస్యల్ని అర్థంచేసుకుంటారు. నవనీతం ఆమెను వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకుంటాడు, ఆనిర్ణయం తన ఊరినే కన్నతల్లిని శాశ్వతంగా దూరం చేస్తుందని తెలుసుకున్న సుజాత స్త్రీ సహజమైన మానసిక ఘర్షణకులోనై ఏడుస్తుంది. ఆ ఏడ్పుయొక్క అంతరార్థం గ్రహించలేని సుజాత తల్లి 'ఏంటి అమ్మడూ నిన్నుపొమ్మని బలవంతం చేసిందెవరు? సంతోషంగా పోతానని ఈ ఏడుపేమిటి?' అని అంటుంది. ఆరోజంతా తాను చదివిన విప్లవ గాథలను, అందులోని స్త్రీలసాహసాలను నెమరువేసుకుంటుంది. వివిధ దేశాల్లో, ముఖ్యంగా ఫాసిస్టు వ్యతిరేక పోరాటాల్లో, చైనా రష్యా తూర్పుయూరోపు దేశాల్లోనూ, స్పెయిన్ అంతర్యుద్ధంలో లాపాషనారా, రష్యాలోటాన్యా, జోయా స్త్రీల వీరగాథలు స్ఫురణకు తెచ్చుకుంటూ తనజీవితం అంకితం చేయడానికి సమయమాసన్నమయిందని ఉప్పొంగి పోతుంది. చివరిసారిగా ఊరినుండి వెళ్ళిపోతూ, ఊరిస్థితిని చూస్తూ '' ఈ స్థితిపోవాలె. తప్పకపోతుంది. ''అని తనలో తాను గొణుక్కుంటూ ఊరిని దాటుతుంది. ఊరిబయట చిన్న చిన్న డొంకలు, గుట్టుపోయి విశాలమైన వ్యవసాయక్షేత్రాలు వెలుస్తాయి. ఈ నాగళ్ళ బక్కెద్దులకు బదులుగా ట్రాక్టర్లు బుల్డోజర్లు వస్తాయని ఊహిస్తూ, ఆ ఊహలకు రూపాన్ని ఇచ్చేందుకు బయలుదేరింది. సుజాత తన స్నేహితురాలైన కమల ఇంట్లోదిగింది. వీరిద్దరూ ఒకప్పుడు కలిసి చదువుకున్నవారే. మూడేళ్ళక్రితం ఒకరిగురించి మరొకరికి ఏమీ తెలియక పోవడంవల్ల, పార్టీ ఆఫీసులో నవనీతం రమణారెడ్డిగార్లు సుజాతను ' కామ్రేడ్' అనడం విని కమల ఆశ్చర్యపోతుంది. పల్లెటూళ్ళ ఏమైపోయిందో అనుకున్న సుజాత పాత సంకెళ్ళను

తెంచుకొని తల్లిదండ్రులకు దూరమై జీవితాన్ని పార్టీకి అంకితంచేసిందని తెలిసిన కమల సుజాతని అభినందిస్తుంది. ఆ వాతావరణంలో కలిగిన ఆనందానికి సుజాత కళ్ళల్లో నీళ్ళు తిరుగుతాయి. స్నేహితులిద్దరు మనసువిప్పిమాట్లాడుకున్నారు. మాటలసందర్భంలో గ్రామీణ జీవితంలోని ఘోరాలను కమలా! ఈ పట్నంలో బజార్లల్లో, బిచ్చగాండ్లను, బీదవాండ్లను, కూలివాండ్లను చూస్తూనే వుంటావు. వారెవరనుకున్నావు? వారంతా పల్లెల నుంచి తరలివచ్చినవాండ్లే. పల్లెల్లో మానాన్న వంటి పెత్తందార్లు, తప్ప మిగతావారంతా వాండ్లకెంత భూమి వుందనీ, తెలివివుందనీ, చదువువుందనీ, ఆస్తివుందనీ, వెగలలేరు అందరూ, తప్పువున్నా లేకున్నా, అధికారికింద అన్యాయమైనాసరే, అలావుండాల్సిందే, నెలల కొద్దీ నెత్తికి నూనెకు నోచుకోని స్త్రీలు, ఒంటిమీద బట్ట సరిగా లేక తినడానికి,ఆడుకోడానికి అవకాశంలేనిపిల్లలు అడుగడుగునా కనిపిస్తారు. చాకలి, మంగలి మొదలైన పనిపాటలవాండ్లు పొట్ట తిప్పలు మానుకొని ప్రతిఫలంలేని పాడుచాకిరి చేస్తుంటారు, ఈ విధంగా కష్టాలు, దారిద్ర్యం, రోగాల, అప్పుల, అన్యాయాలు, ఆజన్మాంతం అనుభవిస్తూ, ఆదుకునే దిక్కులేక అన్యాయాలు, అంతరించిపోతాయనే ఆశలేక, అనువంశికంగా అయోమయమైపోయారు...' అంటూ 'రాజకీయవాసనగలనేను, ఒక విప్లవ పార్టీకి చెందిన నేను, అన్యాయాలకు ఆయుధాగారామైన మా ఇంట్లో ఇన్నియేండ్లు ఏ విధంగా జీవించానో ఊహించుకో కమలా! పైగా నన్ను ఒకనికి అంటగట్టి నాకు వ్యక్తిత్వమూ, అస్తిత్వమూ లేకుండా పోయే ప్రమాదం రాకుండా ఈ నిర్ణయానికి వచ్చాను, మా అమ్మకు, నాన్నకు సొమ్ములు, వరదక్షిణ విషయం తగాదాయేకాని ఒక్క సారైనా నా గురించి ఆలోచించలేదు. ఇదీ స్థితి '''అని కమలకు వివరిస్తుంది.[8]

నవనీతంతో తన ఆదర్శాన్ని ద్విగుణీకృతం చేసుకుంది. ముఖ్యంగా ఈ నవలలో ఒక క్రమపద్ధతిలో సాగే సుజాత మానసిక సంఘర్షణనూ, చైతన్యాన్నీ మనం గమనిస్తాము. పట్నంలో పార్టీ వల్ల కలిగిన చైతన్యం భూస్వామ్య దౌర్జన్య పరిస్థితులవల్ల బంగారం పుటం పెట్టినట్లయింది. '' భూస్వామి కుటుంబంలో చిచ్చు? విద్యావంతురాలైన యువతి ఆస్తిని వదులుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరిక ''

'' ఇంటర్ విద్యార్థిని సుజాత ప్రకటనా ''...... .....'' నల్లగొండ జిల్లా మద్దిమెట్లగ్రామంలో ప్రముఖ పటేల్దారు, దేశ్‌ముఖ్ వెంకట్రావుగారి కూతురు శ్రీమతి సుజాత నేటితో కామ్రేడ్ సుజాతగా మారిపోయింది. ఇల్లు, సంసారం, తల్లిదండ్రులతో, భూస్వామ్య కుటుంబంతో సంబంధాలు తెగ తెంపులు చేసుకొని, తన జీవితం కమ్యూనిస్టు పార్టీకి అంకితంచేసి, పీడిత, బాధిత లోకాన్ని ఉద్ధరించడానికి దీక్ష పూనింది.'' [9] అన్న వాక్యాలు చదివి వెంకట్రావు దిమ్మెరపోతాడు.

సుజాత తనిచ్చిన ప్రకటనలో తనుతినే ఆహారము, పీల్చేగాలి ఉక్కిరి బిక్కిరి చేసి తాను ఆ ఇంట్లో ఉండలేకపోయానని తెలుపుతుంది. తన పరిజ్ఞానం తనపై తిరుగుబాటు చేస్తూ చైతన్యం రెక్కలు కట్టిందని చెపుతుంది '' భూస్వామ్య నిరంకుశ విధానంలో భాగస్వామురాలుగా ఉన్న నన్ను రక్షించినందుకు కమ్యూనిస్టుపార్టీకి వే వేలు అర్పించుకుంటున్నాను.'' అన్న ప్రకటనచదివి వెంకటరావు ' ఆడదానికేమి భాగముంటుందని ' గొణుక్కుంటాడు.[10] ప్రకటన చూసిన తరువాత స్టేట్‌కాంగ్రెస్పై నిషేధం తొలగి ఇక తెలంగాణాను ఆవరించిన కమ్యూనిజం నాశనమౌతుందన్న ఉత్సాహంతో ఉంటాడు. వెంకట్రావు తన కొత్త ఎత్తుగడలతో కూతుర్ని

రాజకీయాలలోకి దింపి ఎప్పుడూ తాను నాయకత్వస్థానంలో ఉండాలని కోరుకుంటాడు. ఐతే తండ్రీకూతుళ్ళిద్దరి పేర్లు పేరవడంతో అతని ఫ్యూడల్ అహంకారం విపరీతంగా దెబ్బతిని వెంకట్రావుకి మతి చలిస్తుంది. అతడు కూతురి మార్పుప్రయత్నంలో కమల తండ్రి తనమిత్రుడైన రామేశ్వర్ సహాయాన్ని కోరతాడు. ఐతే రామేశ్వర్ వెంకట్రావుకు అతని వాదనలో బలంలేదని చెబుతూ " మీ గ్రామ పరిస్థితులు, మీవంటి వాళ్ళ నిత్యజీవితంలో చేసేపనులు, జరిపేవ్యవహారాలు మీ అమ్మాయిచెబుతుంటేనే మాకండ్లల్లో నీళ్ళు తిరిగాయి. పట్నంలో జట్కాగుర్రాలకున్న గౌరవం, జీవిత రక్షణ మీ గ్రామ ప్రజలకు లేదని తేలింది. మీ అమ్మాయి విషయమే మీకు అపూర్వమనిపించింది గాని, గ్రామ ప్రజలు ఎందుకు బానిస జీవితం గడుపుతున్నారో ఆలోచించారా?..... నగలూ, చీరలూ విలాస వ్యవహారిక జీవితాలతో కాలంగడిపే ఆడవాళ్ళు కూడా ఈ విధంగా సిద్ధపడుతున్నారంటే మనం కొంచెం శాంతంగా, లోతుగా ఆలోచించాలి " అంటాడు. గ్రామ ప్రజలందరికీ సుజాత ప్రకటన తెలిసి ' దొరను పిచ్చివాణ్ణిచేసిన సుజాతమ్మగారికి జై' అన్నారు. దాంట్లో కసితో కూడిన ఆనందం కనిపిస్తుంది. సుజాత చైతన్యం మద్దిమెట్ల గ్రామంలో భూస్వామ్య సంబంధాలను తలక్రిందులుచేసింది. ఇది సుజాత ఒంటరిగా సాధించిన విజయంకాదు. ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సమిష్టిచైతన్యంవల్ల సాధించిన విజయం. అందుకే సభలో సుజాతని పరిచయంచేస్తూ కమల " ఈ కామ్రేడ్ అపరమహిరావణుడుగా తెలంగాణాలో పేరుమోసిన ఒక భూస్వామి మద్దిమెట్ల వెంకట్రావు కూతురు. అన్యాయార్జితమైన అతని ఆస్తిని, ఉనికిని అసహ్యించుకొని ఈ కామ్రేడ్ మహిరావణునికి దూరమై ఎర్రజెండా

వేదని ఆశ్రయం పొందింది'' అంటూంది.

పీడింపబడేవాళ్ళు, కష్టజీవులు కమ్యూనిస్టులైతే దాంట్లో ఆశ్చర్యపడవలసిందిలేదు. అది వాళ్ళ భౌతికవసరం. ఏతే దాంట్లో వాళ్ళ బాధల కొనసాగింపే తప్ప వాళ్ళకి ఒరిగే దేముండదు. పోరాటంలో బానిస సంకెళ్ళుతప్ప వాళ్ళకి పోయేవి ఏవీ ఉండవు. కాని, భూస్వామ్యకుటుంబంలో పుట్టి, తన చదువువల్ల, పరిస్థితుల వల్ల, పరిసరాల వల్ల కలిగిన చైతన్యంతో సుజాత కమ్యూనిస్టుగామారడం గొప్ప ఆశ్చర్యమైన, సంచలనం కలిగించే విషయం. పెత్తందారీ కుటుంబంలో పుట్టిన వ్యక్తి కమ్యూనిస్టుకావడమంటే తన పుట్టుక వేర్లను తాను నరుక్కొని ప్రజలపక్షం చేరడం. ఇది అరుదైన విషయమేగాక చారిత్రకంగా కూడా అనివార్యమైంది. మొదట సుజాత భూస్వామి హృదయ పరివర్తన వరకు మాత్రమే ఆలోచిస్తుంది. కొద్దికాలంలోనే అది తన భ్రమ అని తెలుసుకొని ప్రజాచైతన్యాన్ని ఆకళింపు చేసుకొంటూ ఎదురుతిరుగుతూ ఆ పునాదుల్ని కదిలించడానికి తన జన్మ సంకెళ్ళని తెంచుకుంటుంది. ''బానిస సంకెళ్ళు తెగాలంటే కన్నపేగు అనుబంధాలనుకూడా నిర్దాక్షిణ్యంగా తెంచుకోవలసిన వర్గపోరాట చైతన్యం అవసరమని సుజాత ఋజువుచేసింది.''"

సుజాత కరపత్రం చదివిన ప్రయాణీకులు ఆమె చేసిన పనిని మెచ్చుకొంటూ రావణుని ఇంట్లో విభీషణుని వలె ఈ అమ్మాయి భలేపనిచేసింది.'' ''ఆడవాళ్ళు ఈ విధంగా తెగిస్తే ఎవని కొంపలు ఆగుతాయి'' ''మగవాళ్ళే అంతంత మాత్రముంటుంటే ఆడదానికింత సాహసం కలగడం ఆశ్చర్యమే'' ''ఆశ్చర్యమెందుకు చదువుకున్న అమ్మాయి. తండ్రి ఎంత దుర్మార్గుడో ఎవరికెరుక బండలెత్తడం, బరిగెదెబ్బలు చూడలేకపోయిందేమో మనసు మారి

ఎంతకావాలి. ఆడది తలచుకుంటే ఆపేదెవరు?....'' ఈ రకంగా తర్జన భర్జనలు చేసిన ఆ ప్రయాణీకుల్లో కూడా పెత్తందారీ వ్యవస్థపై నిరసన సుజాత చేసినపనికి ప్రోత్సాహం తెలిపారు. ఈ రకంగా సుజాత నూతన చైతన్యంతో కలిగిఉండి. తన సంకెళ్ళను తెంచుకోవడమేగాక తన ఇంట్లో ఆడబాపగా వున్న నీలవేణికి, రాజుకు కూడా తన చైతన్యంతో విముక్తి కల్గిస్తుంది.

<u>కమల:-</u>

ఈ నవలలో రెండవ ఆదర్శమైనపాత్రగా మనకు కమల దర్శనమిస్తుంది. కమల సుజాతలా భూస్వామ్య కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టుగా మారిన స్త్రీగా కాకుండా మొదటి నుండి సామ్యవాద దృక్పథం కలిగిఉన్న స్త్రీ. కమల తండ్రి మెజిస్ట్రేట్‌గా పనిచేశాడు. ఇతడే కమలలో ప్రజాస్వామిక భావాలు, సామ్యవాద దృక్పథాన్ని కలిగించాడు. తనకు నచ్చినా, నచ్చకపోయినా ఎదిగిన పిల్లల మనోభావాలను గౌరవించాలన్న వివేకం లోకజ్ఞానాన్ని ప్రదర్శించడం ఇతని వ్యక్తిత్వానికి నిదర్శనాలు. అందుకే కమల కరుణాకర్‌ని వివాహం చేసుకున్నప్పుడు తల్లి ఈ పెళ్ళికి వ్యతిరేకియైనా అతడు నిండు మనసుతో ఆశీర్వదించాడు. కమల, సుజాత ఒకప్పుడు కలిసి చదువుకున్నారు. సుజాత చదువు వదిలి స్వగ్రామంవెళ్ళిపోగా కమల డాక్టరు కోర్సులోచేరుతుంది. ఈ మూడు సంవత్సరాలలో కమలలో ఎంతో మార్పు, వికాసం వచ్చి పార్టీ పనులు చేస్తుంది. మూడు సంవత్సరాల తరువాత సుజాతను కలుసుకున్నప్పుడు తనతో వచ్చినమార్పు సుజాతలో కూడా ఉండటం చూసి ఆనందిస్తుంది. సుజాత స్నేహితురాలితో గ్రామాలలో జరుగుతున్న దౌర్జన్యాలనూ దుర్భర పరిస్థితులను వివరించినప్పుడు ఒక దీర్ఘమైన

నిట్టూర్పు విడుస్తుంది. పట్టణ వాతావరణంలో సంస్కారంగల కుటుంబంలో పుట్టడంవల్ల, దానికి తోడుగా విద్య ఉండటం వల్ల తాను బహిరంగంగా పార్టీ పనులల్లో పాల్గొనేందుకు తనకు అవకాశాలున్నాయని గ్రామీణవాతావరణంలో ప్రతికూల పరిస్థితులలో తనవంటి భావాలే ఉన్న సుజాతకు అటువంటి అవకాశాలులేకపోయినా సుజాత ఎంతో ధైర్యంతో త్యాగానికి సిద్ధపడిందని అర్థంచేసుకుంటుంది. కమల వివాహవిషయంలో తన నిర్ణయంతానే తీసుకుని అమలుచేస్తుంది.

స్త్రీ కోరుకునే స్వాతంత్ర్యం పురుషులచేత స్నేహగౌరవాలతో చూడబడాలని, తమ ఆలోచనలను తాము నిర్ణయించుకోవాలని, విధిలేకనో అలవాటుగానోగాక హృదయంతో ప్రేమించగలిగే స్వాతంత్ర్యం కావాలని ఆకాంక్షిస్తారు. తమ అభిరుచులను తాము అభివృద్ధి పరచుకోగలగాలని కోరుకుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మరొకరి నీడగా కాక, తానొకవ్యక్తిగా నిలవగలిగితేనే వారికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు లెక్క. సామ్యవాద భావాలుగల స్త్రీపురుషులు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ స్నేహితులుగా ఉంటారే తప్ప భరించేవాడు భర్త, భరింపబడే వస్తువు భార్య అన్న భావంతో ఒకరు యజమాని, మరొకరు బానిస అనే దృష్టితో తమదాంపత్య జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకోరు. చూసే వారికి కూడా వాళ్ళలో అనవసరమైన సిగ్గు బిడియాలు ఆధిక్యతాభావాలు భేషజాలు కన్పించవు. ఈ విషయాలన్నీ కమలలో, కమల భర్తలో రచయిత చూపిస్తాడు. అందుకే వారిద్దరి ప్రవర్తనను, వారి సంభాషణను విన్న సుజాత హృదయంలోనే అభినందిస్తుంది.

ఈ నవలలో కమల అతిథిపాత్రగా దర్శనమిచ్చినా ఆమెకమ్యూనిస్టు భావాలూ, ఉపన్యాసాలు చాలాతీవ్రంగా ఉంటూ సామ్యవాద దృష్టితో ఉన్నతంగా వర్ణింపబడింది. కరపత్రం వ్రాయటం చేతగాదు కాని గుక్కతిప్పుకోకుండా ఉపన్యాసం ఇచ్చే కమల ఉన్నతసంకల్పాలతో, నవనీత హృదయంతో తయారైన సామ్యవాద స్త్రీ. [12] అంటారు వరవరరావుగారు.

సత్తెమ్మ:-

ఓనమాలు నవలలో సత్తెమ్మ పెళ్ళైన మరుసంవత్సరమే భర్తపోయి తల్లిగారింటికి చేరుతుంది. తండ్రి మరణంతో వ్యవసాయ భారాన్ని తనపై వేసుకుంటుంది. వ్యవసాయానికి సాయంగా వెంకటయ్యను కుదుర్చుకుంటుంది. వారింట్లో కుటుంబ సభ్యులందరూ మరీ చిన్న వాళ్ళు ముసలివాళ్ళు కావడంతో వాళ్ళ పొలాన్నిబాగుచెయ్యడంకోసం వెంకటయ్య సాయంతో తన నగలను అమ్మి పగలనకా రేయనక రెక్కలు ముక్కలుచేసుకొని ఇద్దరూ కలిసి పొలం పచ్చబడేటట్లు చేసారు. వారితోట గ్రామప్రజలందరినే గాక దొర కూతురు సుమిత్ర అల్లుడు రాజిరెడ్డిలను కూడా ఆకర్షిస్తుంది. ఆ రకంగా పొలాన్ని బాగుచేయడంలో తోడ్పడ్డ వెంకటయ్యపై మనసు పెంచుకుంది.

వారిద్దరి మధ్య ప్రేమకు ఆర్థిక అంతరంలేదు. వెంకటయ్య అదేకులానికి చెందిన వాడు. ఒకప్పుడు స్థితిమంతుడేకాని అదృష్టంబాగాలేకపాలేరుగా మారాడు. వీరిద్దరి ప్రేమ ఊరందరికీ తెలిసినా ఎవరూపైకి అనేవారుకాదు. ఈ రకంగా వాళ్ళిద్దరు కలిసి ఉంటున్నప్పుడు ఆ ఊర్లోకి పద్మాలు అనే అతను సంఘాన్ని తెచ్చాడు సంఘంలోకి చేరిన వెంకటయ్యకి ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి. పెళ్ళిచేసుకోకుండా స్త్రీ సంబంధం పెట్టుకోవడం

మంచిది కాదని తెలుసుకుంటాడు. అదేమాట సత్తెమ్మతో చెప్పి ఆమెను బహిరంగంగా పెళ్ళి చేసుకుంటానంటాడు కాని సత్తెమ్మతోపాటు ఆమె తల్లి, తమ్ముడు కూడా పెళ్ళికి ఒప్పుకోరు. వాళ్ళకులంలో మారుమనువు నిషిద్ధం. పెళ్ళిచేసుకోకుండా చాటుగా స్త్రీ పురుషసంబంధాలు పెట్టుకున్నా ఫరవాలేదు. ఈ విషయంకుటుంబంలో తల్లికి, తమ్మునికి, మరదలికీ తెలిసినా అంతగా పట్టించుకోరు. రంగయ్య పట్నంలో చదువుకుంటున్నాడు కాబట్టి ఆధునిక భావాలు కలిగి ఉంటాడు, వీరేశలింగంప్రభావంతో సంఘసంస్కరణను కోరుతూ విధవ వివాహాలూ, పునర్వివాహాలు చేసుకోమ్మంటుంటాడు. కొద్దిరోజులువరకు తన అక్కకు మళ్ళీపెళ్ళి కోసం ప్రయత్నాలుచేసాడు. కాని ఏ సంబంధమూ కుదరకపోవడంతో తన ప్రయత్నాన్నిమానుకుంటాడు. ఇంతలోనే సత్తెమ్మ తాను వెంకటయ్యను వివాహమాడ బోతున్నట్లు చెప్తుంది. వెంటనే రంగయ్యలో మార్పువస్తుంది దానికి కారణం వెంకటయ్య ఒక పాలేరు కావడమే. అంతస్తుల్లో భేదాలురావడం ఒక కారణమైతే తన అక్క పెళ్ళి చేసుకొని పోతే సంసారాన్ని చూసే వారెవరూ ఉండరని అతనికి భయం. తల్లికి కూడా సత్తెమ్మ పెళ్ళి వలన సంఘంలో ప్రతిష్ఠ చెడుతుందని తెలుస్తుంది. వీరందరూ వెంకటయ్యతో కలిసి ఉన్నా ఫర్వాలేదంటూ ఆమెకు ఏ కడుపు వచ్చినా మందుపెట్టి తీసేయొచ్చు. దానితో ప్రాణాపాయం జరిగినా నష్టంలేదనుకుంటారు. కాని పెళ్ళికిమాత్రం ఒప్పుకోరు. పెద్దమనుషులతో కూడ మారుమనువు కూడదని చెప్పి స్తుంది. ఆ రకంగా సత్తెమ్మ తనపెళ్ళి ప్రయత్నాన్ని విరమించుకుంటుంది. ఆ నాడు సంఘంలో కొన్ని రహస్యాలు బహిరంగమైనా కొన్ని కట్టుబాట్లకు లొంగి వుండేవి. పసిప్రాయంలోనే పెళ్ళిచేసి, మగడు చనిపోతే ఆ జన్మాంతం విధవగా ఉండిపోమ్మని మతం ఆడదాన్ని శాసించింది. మగాడు

కాటికి కాళ్ళు చాచుకున్న ముసలి వాడయినా, ఎన్ని పెళ్ళిళ్ళయినా చేసుకోవచ్చునని లై సెన్సు ఇచ్చి స్త్రీల గొంతునుకోసింది. ఈ మతం వయస్సులో ఉన్న వితంతుయువతి రహస్యంగా తప్పుచేసినా కప్పిపుచ్చుకొని బిడ్డలను కనిపారేసినా కళ్ళు మూసుకుంటుంది. కాని మళ్ళీ పెళ్ళి చేసుకోవటానికి మాత్రం అంగీకరించదు. పెద్దింటివారుచేసిన తప్పులు బైటకు పొక్కకుండా జాగ్రత్త పడేవారు. అదే అట్టడుగువర్గాలైతే వారిని తప్పు పట్టి జుర్మానా వేసే వారు. చిన్న కులాలల్లో మారు మనువుకు తప్పులేదు. పెద్దకులంలోపుట్టడంవల్ల సత్తెమ్మ వెంకటయ్యకు దూరం అయింది. వెంకటయ్యను పనిలోనుండి తొలిగించారు, ఆరోజునుంచి సత్తెమ్మ బావిదగ్గరకు వెళ్ళకుండా సేద్యం గురించి ఆలోచించకుండా నిస్తేజంగా పడి ఉంటుంది. వెంకటయ్యతో మాట్లాడటానికి ఇష్టపడేదు. స్నేహితురాలు ముంతాజ్ వీరిద్దరిని కలపడానికి ప్రయత్నించినపుడు ఆమె దౌత్యం నడుపుతుందని కోపంతో "తార్పుడుప్రారంభించావా?" అని తీక్షణంగా అడుగుతుంది, అలాంటి పనులెప్పుడూచేయవద్దని చెప్పి ఆ విధంగా రాయబారాల నడిపి, సంకేతాలు ఏర్పాటు చేసుకొని పరాయి ఇండ్లల్లో కలుసుకోవడం సత్తెమ్మకు చిన్నతనంగా అనిపించింది. తమ ప్రణయం అందరికి తెలిసినా వ్యతిరేకం చెప్పనివారు, పెళ్ళి ప్రస్తావన వల్ల బెడిసి కొట్టి చివరకు స్నేహితురాలు తాము కలుసుకొనే అవకాశం కల్పించటం సత్తెమ్మ భరించలేకపోయింది.

సత్తెమ్మ పొలం శివరాంరెడ్డి ఆక్రమించుకుంటాడు. విషయంతెలియంగానే వూరులోంచి బారెడు పొడుగు జమీకర్రను తీసుకొని ఆవేశంతో బయలుదేరింది. ఆమెతోపాటు తల్లికోటమ్మ, జానకిరామయ్య వెంటవెళ్ళారు. సత్తెమ్మ రౌద్రాకారాన్ని చూసి సేరిదారు కిష్టయ్య

పారిపోతారు. దొరపాలేర్లను క్షమించి వదిలేస్తుంది. ఈ సంఘటన తర్వాత ఊళ్ళో చాలా మార్పులు వస్తాయి. ఆ ఊర్లో వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి వెంకటయ్యను హింసిస్తుంటాడు. సంగతి తెలుసుకున్న సత్తెమ్మ గడీకి బయలుదేరుతుంది. గొడ్డలితో గడీ తలుపులు పెకలగొట్టి అతన్ని విడుదల చేస్తుంది. కాని ప్రేమతో మాట కూడా అతనితో మాట్లాడదు. లోకం దృష్టిలో వెంకటయ్యతో విడిపోయినా, శారీరకంగా అతనికి దూరమైనా మానసికంగా సత్తెమ్మ ఎప్పుడో అతనికి దగ్గరైంది.

ఆ నాటి సమాజంలో మగవాడికున్నస్వేచ్ఛ స్త్రీకి లేదు ఒక ఆదర్శం స్త్రీ పురుషులిద్దరికీ ఒకేలాగా వర్తిస్తుంది నిజానికి! కాని సంఘంలో అవి ఆదర్శాలుగానే ఉండిపోతాయి. కట్టుబాట్లు ముందుకువస్తాయి. మగవాడు ఎంతమందినైనా చేసుకోవచ్చు. ఎంతమంది భార్యలువుంటే అంతగొప్పగా భావించబడుతుండే వాళ్ళు. నిజాంనవాబుకి మూడు వందలకుపైగా భార్యలు ఉన్నట్లు చెప్పుకునేవారు. అదే స్త్రీ విషయానికొస్తే ఒక్క పురుషుని అంటి పెట్టుకుని ఉండాలి మానసికంగా అతనికి దగ్గరయ్యానన్న తృప్తితో, తన ప్రేమను త్యాగంచేసి అతనికి దూరమైనా చేతులు ముడుచుకొని కూర్చోక, తనమనస్సును మళ్ళించు కోవటంలో 'ఓనమాలు' లోని సత్తెమ్మ పాత్ర ముగుస్తుంది.

<u>మృత్యువునీడలో – స్త్రీపాత్ర సత్తెమ్మ:-</u>

'ఓనమాలు' నవల కొనసాగింపే అయిన 'మృత్యువు నీడలో' నవల నాయిక శశిరేఖ. ఓనమాలు నవలలో ఆదర్శపాత్రగా మలచబడిన సత్తెమ్మ ఈ నవలలో సగానికి పైగా కన్పించదు. తన వివాహమే ముఖ్యోద్దేశమనుకున్న సత్తెమ్మ దళంలో చేరిపోయి వెంకటయ్యను

మనసులోకి రానీయకుండా నిగ్రహాన్ని పాటిస్తూంది. సత్యమ్మ వెంకటయ్య దృష్టి పెళ్ళాం, పిల్లలు, కుటుంబం మీదకి మళ్ళకుండా దళాల నిర్మాణం కోరకు ఏకాగ్రతలో దృష్టి నిలిపేవ్యక్తిగా చేయాలని సంకల్పించుకుంటుంది. అందుకే వెంకటయ్య ఎదురు పడకుండా తప్పించుకు తిరుగుతుంది. పెళ్ళి ఇప్పుడు వద్దన్న నిర్ణయంతో వుందికనుక ఆ నిర్ణయాన్ని పుల్ల విరుపుగా చెప్తే అతని మనస్సు అల్లల్లాడి పోతుందని భావించింది. తన నిర్ణయానికీ, మనస్సుకు మధ్య ద్వైత భావానికి కాసేపు గురయింది. సత్యమ్మ చాలా కొద్ది సమయంలోనే నూరేళ్ళ అనుభవాన్ని చూసింది. ఆ చూడటం ప్రతి మనిషి చూస్తున్నట్లు కాకుండా ప్రాపంచిక దృక్పథంతో చూసింది.

" ప్రపంచాన్ని అందరూ చూస్తున్నారు, చూస్తున్నా అందరికీ ఒక దృక్పథం ఏర్పడుతుందని అనుకోవడానికి వీలులేదు. ఏర్పడినా, అది ఒకే దృక్పథంకూడా కాక పోవచ్చు.. ఆ చూసిన వాటిలో ఉన్న అనేకానేక అనుభవాలను, సంఘటనలను క్రోడీకరించి సాధారణీకరించి వాటి ఆధారంగా ఎక్కువ కాలాలకు, దేశాలకూ, ఎక్కువమంది ప్రజలకు అన్వయించగల సూత్రాలు తయారుచేయాలి, ఆ సూత్రాలు ఆచరణలో ఊహించిన ఫలితాలనివ్వాలి. అవి భవిష్యత్తు ఆచరణకు మార్గంకూడా వేయాలి, అప్పుడే అది శాస్త్రీయ దృక్పథం అవుతుంది." (పేజి. 307)

వెంకటయ్య తన మనసును నిగ్రహించుకోలేక బెజవాడకు పారిపోదాం రమ్మంటాడు, ఆ మాటలకు తనను లేచి రమ్మన్న అర్థం స్ఫురించి ఆ ప్రతిపాదనకు చర్రుమంది. ఇల్లువిడిచి పారిపోవడం ఆమెకు అసహ్యకరంగా తోచింది. ఊళ్ళోనే వుండి నిగ్రహంతో పెళ్ళిచేసుకోవడం మంచిదనే అభిప్రాయం ఆమెది! సంఘంతో సంబంధంపెట్టుకున్నతర్వాత తనలాంటి అసహాయులైన

స్త్రీలకు అవసరమైన జ్ఞానం ఆమెకుంది. అప్పటి తెలంగాణా పరిస్థితుల్లో ఆ జ్ఞానం లేకుండా సమాజ జీవితమేకాక వ్యక్తి జీవితంకూడా ప్రశాంతంగా వుండదన్న సత్యాన్నిగ్రహిస్తుంది. తనకి పెళ్ళి పరమార్థంకాదని, పొలం, ఇల్లుకన్నా విశాలమైన నేల, ప్రపంచం ఉన్నాయని, తన సుఖమయజీవితం కోసం తెలంగాణ అంతా సుఖమయజీవితం రావలసిన అవసరం ఉందని గ్రహించి, తన జీవితాన్ని త్యాగంచేయడానికి సిద్ధపడింది. ఒక సమగ్రమైన దృష్టిని ఏర్పరుచుకుంది. వెంకటయ్య ప్రతిపాదన వినంగానే పిరికిగామారిన వెంకటయ్యలాగా తోసాడు, అందుకే అతనితో స్నేహాన్ని చేయలేనని చరా చరా వెళ్ళిపోయింది. ఆమె నిశ్చయం వినంగానే వెంకటయ్యకు తన స్వార్థాన్ని ఎత్తిచూపినట్లయి సిగ్గుపడ్డాడు. కాని వెంటనే తన కర్తవ్యాన్ని గుర్తించుకొని క్రమ శిక్షణతో దళంలో చాలా నమ్మకమైన సభ్యుడిగా చివరికంటా పనిచేశాడు, ఆమె ప్రాపంచిక దృక్పథం కొండమీంచే చూస్తే ఊరంతా చిన్నగా అనిపించినట్లు, ఆనాటి సమస్య ముందు తమ పెళ్ళి సమస్య చాలా చిన్నదిగా అనిపించింది. అయినా అది విడదీయరాని బంధం అని ఇద్దరూ గుర్తించారు. సత్తెమ్మ వెంకటయ్యల ప్రేమ బోళ్ళ పొలాన్ని ఎడారిలో నీడపట్టులాగా మార్చడంతో మొగ్గతొడిగి తెలంగాణ నేలతల్లి చెరను విడిపించే క్రమంలో వికసించిందనే వర వర రావుగారి మాటలు ఈ నవలలో రుజువు అవుతాయి. ఈ రకంగా సత్తెమ్మ 'ఓనమాలు' నవలలో తన ప్రేమను త్యాగంచేసి '' మృత్యువునీడల్లో'' అన్న నవలలో ప్రజాక్షేమానికి పాటుపడ్డ వనితగా దర్శనమిచ్చింది.

<u>రాములమ్మ:-</u>

'' చరిత్రపుటలలోకెక్కిన స్త్రీలు అటుగొప్ప పురుషులప్రేమకు పాత్రులైన వారైనా కావాలి, లేదా ఎదురైన సమస్యలమూలంగా తప్పనిసరై మగవాళ్ళ రంగాలలో ప్రవేశించిన వాళ్ళైనా కావాలి.'' అని స్త్రీ శక్తి సంఘటన వర్కింగ్ గ్రూప్ పేర్కొంది.[13]

బొల్లిముంత శివరామకృష్ణగారు రచించిన 'మృత్యుంజయులు' అనే నవలలో తనకెదురైన సమస్యల మూలంగా వాటిని ఎదుర్కోడానికి మగవాళ్ళ రంగాలలో ప్రవేశించిన స్త్రీగా రాములమ్మను చిత్రీకరించారు రచయిత. ఈ నవలలో రాములమ్మ పాత్రను మలచిన తీరు మాక్సిమ్‌గోర్కీ నవల 'అమ్మ' ప్రభావం ఉందంటారు వరవరరావుగారు తమసిద్ధాంత గ్రంథంలో.[14] మొదట అందరి స్త్రీలలాగే రాములమ్మ పొలానికి వెళ్తూ,వాయకష్టంచేసుకుంటూ మల్లారెడ్డి రెండవ భార్యగా ముగ్గురుపిల్లల తల్లిగాజీవనంసాగిస్తుండేది.

ఒకరోజు దేశ్‌ముఖ్ పొలంలోనాటువేయడానికి దొర ఏజంటు అప్పన్నమ్మ రమ్మని పిలిచినప్పుడు తన పొలంలో నాటువేసుకోవడానికి వెళ్తుంది. అదితెలిసిన దొర ఏజంటురాములమ్మ కూతురు రాజమ్మని గడీకి ఈడ్చుకుపోతాడు రాజమ్మ నెత్తుటిముద్దగా గడీనుండి తిరిగి వస్తుంది. ఆ నాటి వ్యవస్థలో దొరలు తమ పొలంలో పనికాకుండా వారి పొలాల్లో వారు పనులు చేసుకోనివ్వరు. నాట్లకైనా, కోతలకైనా ఊళ్ళోవున్న స్త్రీలందరూ మొదట దొర పొలానికే వెళ్ళి అతనికి ఊడిగం చేసిన తర్వాతనే సమయం మిగిలితే అప్పుడు తమ సొంతపొలాల్లో పనిచేసుకోవాలి. అందుకు భిన్నంగా ఎవరైనా ఎదురుచెప్తే వారికి జుర్మానా పడుతుంది పనిలో విశ్రాంతి అంటూ వుండదు. దొర ఏజంటు ఎప్పుడూ వేయి

కళ్ళతో చూస్తూ వాళ్ళని అజమాయిషీచేస్తుంటాడు.(పే. 16)

విసునూర్ దొర పిల్లలకు పాలిచ్చే వస్తానంటే కూడా వినకుండా బొడ్డు గొస్తుల్ని తెప్పించి వారి చనుబాలను పిండించి పొలాలలో చల్లాడట.[15]
ఈ నవలలో రాములమ్మ తన పొలంకి వెళ్ళిందని తెల్సి ఆ దొర బంటు రాములమ్మ కూతుర్ని ఇద్దరురౌడీలు గడిలో చెరుపుతారు.

గడిలో చెరుపబడ్డ రాజమ్మని రచయిత ఈ రకంగా వర్ణించాడు,
అప్పుడుకొట్టిన దెబ్బలకు ఒళ్ళంతా పోటుపొడుస్తుంది. కొరికిన బుగ్గల సలుపుపెడుతున్నాయి ఎర్రగాకమిలిపోయిన నెత్తురు బయటికి రావడానికి ప్రయత్నిస్తున్న ఆ బుగ్గలు, అక్కడక్కడా గాట్లు, కర్రదెబ్బలతో కండెలు గట్టిన ఒళ్ళు, వెనక్కి విరిచి కట్టినప్పుడు వొరుసుకు పోయిన చేతులు, ఒదా ఓదల్చిపోయిన రవికా దుమ్ముతో.. బురదతో... నెత్తుటి మరకలో, అసహ్యంగా వున్న ఆ కోకా.... సవితి కొడుకు భాగ్యరెడ్డి ఇంటినుండి వెళ్ళిపోతాడు. ఇటువంటి కష్టాలలో రాములమ్మ ఉన్నప్పుడు చిన్నకొడుకు ఎల్లారెడ్డి '' సంగం '' తో సంబంధాలు పెట్టుకుంటాడు, ఆ సంగతితెలిసి కొయెం భయాందోళనలకులొన్నైనా దొరలపట్ల వాళ్ళ ఏజంట్ల పట్ల విపరీతమ్మైన కసి ఉండటంతో పేదవాళ్ళ కూతుళ్ళ, పెళ్ళాలను చెరిచే వీరు తొందరలో నాశనం అవుతారనే భరోసాతో మెల్లిగా చైతన్యాన్ని పొందుతుంది.

రాములమ్మ భర్త మల్లారెడ్డి సతపోగా భయస్తుడు. దొర రాంనారాయణరెడ్డి తండ్రి చనిపోతే బాడిద పట్టే ఇవ్వడానికి పిలిచిన వెంటనే రాలేదని అహంకారంగా మాట్లాడని

అప్పుడు మల్లారెడ్డిని దెబ్బ మీద దెబ్బకొడుతుంటాడు . ఆ దెబ్బలతో మల్లారెడ్డి చనిపోతాడు. కాని దీనికి అసలు కారణం ఎల్లారెడ్డి సంగంతో సంబంధాలుపెట్టుకోవడం. దొరకు వ్యతిరేకంగా సంగం ఏర్పడుతుందని! తండ్రి చనిపోవడం ఒక భారంగా అనిపించకపోగా పనుల్లోమునిగిపోతాడు. ఇతని మనస్తత్వం అర్థంగాక రాములమ్మ అతనికోసం రెండుసార్లు గింజలుపోసి సోది చెప్పించుకుంటుంది. ఇది గ్రామాల్లో వుండే ప్రజల అమాయకత్వానికి చిహ్నం, కొడుకు చేసే పనులు ఆమెకు అర్థంకాక, ఎక్కడెక్కడో తిరుగుతున్నాడని తెలిసీ అడిగే ధైర్యంలేక సోది ద్వారా నైనా అతనేం చేస్తున్నాడో తెలుసుకుందామనే ఆతృత! ఆ విషయం తెలిసి అతడు తల్లిని మందలిస్తాడు. మెల్ల మెల్లగా తల్లిలో మార్పు తేవడానికి ప్రయత్నిస్తాడు. సంగంవాళ్ళు ఇంటికి రావడం మొదలుపెడుతుంటారు. వాళ్ళ కలుపుగోరుతనం చూసి రాములమ్మకి ఆశ్చర్యమయింది. తనజీవితంలో అంతకు ముందు అలాంటి మనుష్యుల్ని చూడలేదు. తనకు బుద్ధి తెలిసినప్పటినుంచి ఉసురోమంటూ మరూ దేవత దగ్గరికి కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళేమనుష్యుల్ని మాత్రమేచూసింది. దేశ్‌ముఖ్‌గారి మనుష్యులే నవ్వుముఖాలతో ఉంటారుగాని తమలాంటి దౌర్భాగ్యుల ఇళ్ళల్లోకూడా ఇలా ఆనందంతో కాలం గడిపేవాళ్ళుంటారని ఆమెకి తెలియదు . రాములమ్మ కొత్తగా ఈ సంగంవాళ్ళకి కులభేదాలు లేవనే విషయంతెలుసుకుంటుంది. ఈ విషయాలన్నీ రాములమ్మ మనసులో మార్పును తెస్తుంది. చైతన్యాన్ని పొందిన ఎల్లారెడ్డిపుట్టుకతోటే అందరూ సమానులని, ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు, పెద్దకులాలవాళ్ళు, పురుషులకన్నా స్త్రీలు తక్కువనే ఈ భావనలన్నీ ఈ వ్యవస్థ కల్పించిందని అజ్ఞానంలో ఉన్న తల్లికి చెప్పడానికి కొంతసమయం పట్టింది.

తనతల్లికీ తాను నివసిస్తున్న లోకానికీ మధ్యన చిక్కని చీకటి ఉంది. ఆ చీకటిని తొలగించుకోవడానికి సంగం సహాయంతో తనతోపాటు ఆమెను నడిపిస్తాడు. ఆమెమనసులో ఉన్న అరమరికలు, కులమత భేదాలను పోగొట్టడానికి ఒక సారి తల్లికి చిన్న పరీక్షపెడతాడు. ఒక కార్యకర్త రాములమ్మ ఇంటికి వచ్చినప్పుడు మాటలలో అతడి కులమేదో తెలుసుకొని అతనికి భోజనం వరండాలోపెడుతుంది. ఆ కార్యకర్తకీ సంఘటన ఏమాత్రం కష్టం కలిగించలేదు కాని విషయం తెలిసిన ఎల్లారెడ్డి ఆమెలో మార్పు తీసుకరావడానికి నిశ్చయించుకుంటాడు. తల్లిని ఏమీ మాట్లాడనీయకుండా కంచం, గ్లాసు తెచ్చుకొని వీధి అరుగుపైన కూర్చొని భోజనం వడ్డించమంటాడు. విషయంవెంటనే అర్థంచేసుకున్న రాములమ్మ ఏడుస్తూ ఇంట్లోకి రమ్మంటుంది. “ మేంకులంలేని వాళ్ళం. ఇంతకు ముందు భోజనంచేసి పోయినమనిషీ, నేను అన్నదమ్ములం, పాపం ఎంతో గౌరవకులానికి చెందిన నీ ఇంటిని ఎందుకు అపవిత్రంచేయాలి ” అంటూ జవాబిస్తాడు (పే- 53, 54) ఆ మాటలు విన్న రాములమ్మ తననుకొడుకు ఏవిధంగా అవమాన పరచాడో తెలుసుకొని అతనిమీద మమకారంతో మార్పుని స్వీకరిస్తుంది. ఎల్లారెడ్డి మీద సంగంకార్యకర్తలమీద పోలీసుల నిఘా ఉంటుందని ప్రజలు అనుకుంటున్నప్పుడు రాములమ్మ నిర్మలంగా ఉన్న నీటిలో రాయివేస్తే చలించినట్లుగా చలించింది. దొర ఒక ముస్లిం స్త్రీని చెరచాలని ప్రయత్నించినప్పుడు కార్యకర్తలందరూ ఒక్కటైఆమెను హైదరాబాదుకి పంపించి వేస్తారు. ఆమెపై దొంగతనం నేరం మోపి పోలీసులను ఇంటింటినీ సోదా చెయ్యమంటాడు. కాని, ప్రజలందరికీ నాయకుడిగా ఉండి ఎల్లారెడ్డి దొరకు మాటకు మాట జవాబిస్తాడు. ఆ సమయంలో రాములమ్మ హృదయం ఒకవైపు

మమకారంతో, న్యాయంకోరకు నిలిచిన కొడుకుని చూసి మరోకవైపు గర్వంతో పొంగిపోతుంది. ఇన్నేళ్ళనుంచి జరుగుతున్న దౌర్జన్యాలకి, అసహాయులైన యువతుల మాన రక్షణ కోసం తన కొడుకు ముందుకు వచ్చాడని ప్రజల్లోవున్న ఒక తల్లి అభినందిస్తూ ఆనందంతో ఉప్పొంగిపోతుంది. అయితే ఆ క్షణంలోనే ఎల్లారెడ్డిని అరెస్టు చేయంగానే రాములమ్మలో మాతృత్వం బయటకి తన్నుకొచ్చింది. తన కొడుకు ఒంటరిగా లేడనీ, గ్రామం అంతా తన బిడ్డ పక్షమే వుందని తెలిసినా ఆపుకోరాని దుఃఖంతో ఏడుస్తుంది. విచక్షణ, ఆలోచన తక్కువున్న ఆ కడుపు తీపికి తెలిసింది మమకారమే! అయితే ఆక్షణంలోనే రాములమ్మకు కారణాలు చెప్పిన, విన్న సంఘటనల కన్నా ఈ సంఘటన ఆమె జీవితానికి ఒక పాఠంగా అయింది. దొర దౌర్జన్యాలకు పోలీసులు సహాయ పడటం, ప్రజలు ఎదురుతిరగడం రాములమ్మలో న్యాయన్యాయలను గ్రహించే స్పృహ వస్తుంది. అన్యాయాలని చూస్తూ ఊరుకోక ఆగ్రహించే చైతన్యం కూడా రాములమ్మలో కల్గుతుంది. పోలీసులు ప్రతి ఇంటినీ సోదా చేస్తూ భీభత్సం సృష్టిస్తుంటే చూసి '' అమ్ముడొసిన ఆంబోతులాగా దేశ్‌ముఖును ఊరు మీదకి వదిలి, కాదంటే యిలా గల్లంతు చెయ్యండి ''. అటుంది ఉక్రోషం పట్టలేక! అది విన్న పటేల్ రాములమ్మని జుట్టుపట్టుకొని ఈడ్చుకొస్తాడు. అయినా తనకు ఆ సంఘటన అవమానంగా భావించదు ఆమె బాధల్లా ఎల్లారెడ్డి పోలీసులచేతుల్లో పడ్డాడనే!

ఇటువంటి సంఘటననే 'గోర్కీ' 'అమ్మ' నవలలో మనం చూడొచ్చు.

పావెల్ తనకి దూరంగా వున్నప్పుడు పావెల్ గురించి తన సహచరులు

చెప్పుకుంటున్నప్పుడు తన మాతృహృదయం పొంగి పోతుంది. అతని క్షేమాన్ని గురించి ఎప్పుడూ ఆలోచిస్తుండేది. పాపెల్ 'అమ్మ', 'రాములమ్మ' ఇద్దరిలో ఒకే మమకారాన్ని, ధడ విశ్వాసాలని చూస్తాం! రాములమ్మకు పుట్టిన మొదటి బిడ్డ ఎల్లారెడ్డి, తలలు పండిన వాళ్ళు సైతం ఎల్లారెడ్డి దగ్గరకు సలహాలకు వచ్చినపుడు 'నా కొడుకింతటి ప్రయోజకుడైనాడుగదా' అని మురిసిపోయేది. ఆ తన్మయత్వంలో ఒక్క క్షణం కష్టాలు మరిచిపోయేది. కాని జైలుపాలనలో వున్న కొడుకుల తల్లిదండ్రుల దుఃఖాన్ని ఊహించుకొని '' నాకు మాత్రం అలాంటి అవస్థతేబోకు భగవంతుడా '' అని ప్రార్థించేది.

రాములమ్మను బట్టలు పట్టి ఈడ్చుకొస్తున్న పాపిరెడ్డి తప్ప ఎల్లారెడ్డి సహచరుడు సుభాన్ ఖాన్ చేతిలోని కర్ర యుగయుగాల హింసాకాండకు ప్రతీకారం తీర్చుకుంది. దేశ్‌ముఖ్‌తరువాత ప్రజలు ద్వేషించేది పటేల్‌నే, ఐతే అదేపటేల్ మరణించకూడదని కోరుకుంటారు. దానికి కారణం పటేల్‌ని కొట్టిన సుభాన్‌ఖాన్ తప్పించుకోవడం వల్ల పటేల్ హత్యానేరంపై ఎల్లారెడ్డికి మరణశిక్ష విధించాలని దొర ప్రయత్నం, కాని పటేల్ చనిపోవడంతో రాములమ్మ హృదయంలోని దీపాన్ని ఆర్పేసినట్లయింది. ఎల్లారెడ్డి కోసం ఏడ్చి ఏడ్చి ఆమె సొమ్మసిల్లింది. పటేల్ శవాన్ని బయటికి తియ్యడానికి ఎవరూ ముందుకురాకపోయేసరికి పటేల్ తమ్ముడు మురహరి ఆమెను క్షమాభిక్ష అడగడానికి వచ్చాడు. మురహరి అన్నలాకాకుండా బుద్ధిమంతుడు. రాములమ్మను చూసిన క్షణంలో అతని మనసుగాయపడింది. ఆ ముసలిహృదయంలో చిచ్చుపెట్టినవాళ్ళలో తన అన్న ఒకడు, నిస్సహాయంతోపే తన అన్న ఆ మానవతిని బట్టలూడ్చి బజారులోకీడ్చాడు, అని తనమనసులో అనుకుంటున్నమురహరి క్షమించమని అడగలేకపోయాడు.

అతన్నిచూసిన రాములమ్మ ముఖం వింతగామారిపోయింది. అప్పటివరకు పేరుకున్న దుఃఖం రౌద్రంగామారిపోయింది. 'తన సర్వస్వాన్ని నాశనంచేసిన క్రూరమృగం పటేల్. వాడి రక్తంలో పాలుపంచుకు పుట్టిన వాడేవీడు.' అన్న ఆలోచనను మురహరి పసిగట్టాడు. ఆ క్షణంలో రాములమ్మ రక్తదాహంతో నాలుక చాచిన మహిషాసురమర్దనిలా కనిపిస్తుందిమురహరికి. అంతలో పసిపిల్లాడిలా ఆమెపాదాలముందు పడి ఏడుస్తున్న మురహరి తలపై తనవణికుతున్న చేతులతో తనకు తెలియకుండానే నిమురుతుంది."శగజాపిన వెన్నలా ఆ యమ్మ హృదయం కరిగి ఫూరుకుంది. ఈ పాతికేళ్ళనుంచే ఆమెకు మాతృత్వమే తెలుసు. ఆ హృదయం అందుకే అలవడింది'' అంటూ రాములమ్మ హృదయంలో పున మాతృత్వపు అనురాగాన్ని చూపించారు రచయిత. అయితే క్షమించేది తనుకాదని, పటేలేనని వారికే క్షమాపణ చెప్పుకోమని అంటూ...'' మా ఇంట్లో వచ్చేందుకెవరున్నారు, దేశ్‌ముఖ్‌వాళ్ళ బడకుండా మిగిలిందల్లా ఈ నాలుగేళ్ళకూన, నరసిరెడ్డి కొడుకు. మరివాడి వంతెప్పుడో!' అని ఏడుస్తుంది. పొరపాటున ఆ మంగళం పలికి నందుకు వెంటనే నొచ్చుకొని చిరంజీవి చిరంజీవి అనుకున్నా కొద్దిరోజుల్లోనే ఆ మాటలు సత్యాలవుతాయి.

అర్ధరాత్రి సమయంలో సంగంపెద్ది రాములమ్మ ఇంటికి వచ్చినప్పుడు అతన్ని చూడంగానే పెద్దగాఏడవాలనిపించింది. ఆమెదుఃఖంబయటికి వచ్చేలోపే అతడుచేతితో సంజ్ఞచేసాడు. వెంటనే అర్ధంచేసుకుని తన దుఃఖాన్నంతా దిగమ్రింగుకుంటుంది.

సామాన్యంగా స్త్రీలకు సంతోషమొచ్చినా దుఃఖమొచ్చినా పట్టలేరంటారని ఓ అభిప్రాయం. మరి ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు వాళ్ళను ఓదార్చడం అసాధ్యం. తన

పూర్వ జీవితంలో అటువంటి మానసికస్థితిలో ఉన్న రాములమ్మ ఎల్లారెడ్డి నుంచి అతని సహచరులనుంచి నిగ్రహాన్ని పార్టీ రహస్యాలనుకాపాడే పద్ధతిని, జాగ్రత్తను నేర్చుకుంది. పార్టీకి ఏ నష్టమూ కలుగనివ్వని అవసరాన్ని, అభిమానాన్ని, క్రమశిక్షణను నేర్చుకోవడంవల్లనే రాములమ్మ అంతదుఃఖాన్ని దిగమింగింది. తనబిడ్డను గురించి " నే ఒక్క దానికే బిడ్డేమిటి? దేశానికే బిడ్డ... పెంచమన్నట్లు ఎక్కడా అనకూడదు... ఈ సమయంలో నేను దేశానికి చేయదగ్గసేవ ఎంతైనా ఉందిగదా!" అన్న కార్యకర్తలమాటలతో ధైర్యంతెచ్చుకుంటుంది.

ఎల్లారెడ్డి జైలునుండి పారిపోయాడన్నవార్త ఊరంతా వ్యాపించగానే రౌడీలు సాయుధపోలీసులు ఆ గ్రామాన్ని ఆక్రమించుకుంటారు. ప్రత్యేకంగావారిలో అరబ్ గుండాలు కూడా ఉన్నారు. ఆ గుండాల అత్యాచారాలకు రాములమ్మ కూతురు రాజవ్వ, నరసిరెడ్డి నాలుగేళ్ళ కొడుకు చనిపోతారు. నర్సిరెడ్డి ఊర్లోకి ప్రవేశించి వాళ్ళచేతిలో తన్నులుతిని కొన ఊపిరితో ఉంటాడు. అడవినుండి వచ్చిన రాములమ్మకు ఇంట్లో ఈ దారుణ దృశ్యాలు కనిపిస్తాయి. ఒకవైపుకూతురు, మరొకవైపు మనవడు, ఎదురుగా ఎన్నో ఏళ్ళక్రితం ఇంట్లోనుంచి పారిపోయి తిరిగివచ్చి కొనఊపిరితో ఉన్నకొడుకు. ఎన్నోఏళ్ళనుండి ఏడ్చి ఏడ్చి ఆమెగుండెల్లో తడిలేకుండాపోయింది. ఏ తల్లికైనా ఏడ్వడానికి ఎంతని దుఃఖం ఉంటుంది? అందుకే నర్సిరెడ్డిని చూసి ఆమె సంతోషించకుండా తటస్థంగా ఊరుకుంటుంది. నర్సిరెడ్డి 'అమ్మా" అమ్మా! అన్న పిలుపు రాములమ్మగుండెలోకి సూటిగా తగులుతుంది. తనలో మిగిలింది శూన్యమే తన గుండెలో మమతే లేదనుకున్న రాములమ్మ భోరున ఏడ్చింది. 'నేను అమ్మను. ఒకసారి చూడవూ'! అంటూ అతన్ని చుట్టుకుపోయి కౌగిలపెట్టి ఏడుస్తుంది.

నర్సిరెడ్డి అమ్మ అను పిలుపు రాములమ్మ తడి ఆరిపోయిన పేగుల్లోని దుఃఖాన్ని దైన్యాన్ని కడిగివేసినట్లయింది. ఆ తల్లి ఒడిలో నర్సిరెడ్డి మరణిస్తాడు. ఆ క్షణంనుండి రాములమ్మ దుఃఖించడానికి నిరాకరించింది. తన కళ్ళెదురుగానే భర్త, కూతురు, పెద్దకొడుకు ఏమైపోయాడో? తెలియని ఎల్లారెడ్డి వీరందరి చావులకు కారణమైన ఈ వ్యవస్థని తనదుఃఖంతో ఏ మాత్రం మార్చలేదని అర్థమైంది. ఈ వ్యవస్థను తుదముట్టించందే కొడుకులూ, కూతుళ్ళు బతుకలేరని కూడా ఆమెకు స్పష్టమౌతుంది.

రాములమ్మ జీవితాన్ని ఈ నవలలో చదివినప్పుడు ధర్మాపురం పక్కనున్న లంబాడి తాండాలోనివసించే సోమ్లా మంగ్లీ దంపతుల కష్టాలు గుర్తుకువస్తాయి. విస్నూర్ దేశ్‌ముఖ్ కొడుకు బాబుదుండగులు ఈ తాండాపై దాడిచేసి అందర్నీ చిత్రహింసలుపెట్టి ఈ ఇద్దరు దంపతులను పట్టుకున్నారు, ముఖ్యంగా మంగ్లీని, అంత బాధలోను ఆమె ఆ దేశ్‌ముఖ్‌ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతూ ప్రజలందరితో దేశ్‌ముఖ్‌పై తిరుగబడి ప్రతీకారం తీర్చుకోమని ఉసికొలుపుతుంది. సోమ్లా,మంగ్లీలకళ్ళముందే కొడుకు సోమ్లానుచంపేసాడు ఆ దేశ్‌ముఖ్. రెండునెలల తరువాత మళ్ళీ దాడి జరిపి మంగ్లీని ప్రత్యేకంగా హింసిస్తారు. వారి నలుగురు కొడుకుల్నీ జైల్లో పెట్టి కోడళ్ళనూ, మనుమలనూకూడా హింసిస్తారు. ఈ రకమైన ఎన్నో బాధలకు, చిత్రహింసలకు గురైన మంగ్లీ దిగజారిపోకుండా ఎర్రజెండాను విడువదు. భారతసైన్యాల ప్రవేశంజరిగిన తరువాత దళాలు విస్నూర్ బాబును చంపివారి ప్రతీకారం తీర్చుకున్నారు. ఈ రకంగా మంగ్లీ ఆప్రాంత ప్రజలందరికీ ఉత్సాహం కలిగించే స్ఫూర్తిగా నిలిచిపోయింది.[17] ఈ మంగ్లీ మనుమడే కొమరయ్య, తల్లిగా తనపిల్లలపట్ల ఎంత

మమకారం, అనురాగం చూపుతుంది. అవసరమైతే ఎంతటి త్యాగాలనైనా చేస్తుంది అనడానికి నిదర్శనమే ఈ రాములమ్మ పాత్ర. నవలలో రాములమ్మ దళాలలో చేరుతుంది. గర్భిణీ స్త్రీలు, ముసలివారు, పదిసంవత్సరాల కుర్రవాళ్ళ దగ్గరనుండీ అందరూ దళాలలో చేరతామని అంటున్నపుడు మురహరి నిరాకరిస్తాడు.'' బుద్ధితక్కువంతా మనసంగం వాళ్ళది. ఇలాంటి దాని కెవర్ని నియమించాలో తెలీకుండా పటేల్ తమ్ముడినా నియమించేది... ఎలాగైనా జనాన్ని ఇందులో చేరకుండా చేసి పోరాటంకాస్తా పాడుచేస్తున్నాడని '' మురహరిని నిష్ఠూర మాడింది. ఎంతో మెత్తని హృదయంగల రాములమ్మ శత్రువుపట్ల కసితో మాటల్లో కాఠిన్యాన్ని ప్రకటించడం మురహరికి కష్టమేసింది.' అన్నీపోయిన్నై. జాలి, భయము భక్తి అన్నీపోయిన్నై. ఎవరికోసమేడ్వుది. నన్నుకూడా పోరాటంలోకి రానీ నాయనా, నావాళ్ళంతా అందులోనే పోయారు. నన్నెందుకు వేరుచేస్తావు? అదుగో రాజమ్మ నర్సిరెడ్డి, మనుమడు అంతా – వాళ్ళకోరికతీరుస్తాను. వాళ్ళను హింసించిన వారిమీద కసితీర్చుకుంటాను. ' అని ఒక పిచ్చి చూపుచూసింది. 'సంగం చచ్చిన వాళ్ళకు ప్రాణంపోసింది.' అంటూ జనాన్నితోసుకుంటూ వెళ్ళిపోతుంది.

తెలంగాణా రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిన రాములమ్మ ఉన్నది. ఈమెది నల్లగొండ తాలూకా చెరకుపల్లి గ్రామం. భర్తతోపాటు 1946లో పార్టీలోకి వచ్చింది. నిజాంవ్యతిరేక పోరాట కాలంలో ఆమెగెరిల్లా దళాలతో పాటు తిరుగుతూపార్టీకి ఎర్ర జెండాలు కుట్టి ఇచ్చేది. ఆమె మిలిటరీ శిక్షణ కూడా పొందింది. కొందరు ధనికరైతులు ఆమెను పట్టిపెట్టి పోలీసుల కప్పగించారు. ఈ సంఘటనలవల్లనే రచయిత ఉత్తేజితుడై

ఈ పేరును స్వీకరించాడనిపిస్తుంది.

ఎల్లారెడ్డి రాకతో రాములమ్మ మాతృత్వం చిగురిస్తుంది. ఆ ఆనందం రాములమ్మదే కాదు, ప్రజలందరిది, కొడుకు సంగంలోచేరడం, ఆ సంగాన్ని ఇంటికి తేవడం వల్ల తను సంగాన్ని తెలుసుకుంది. దాన్ని అర్థంచేసుకోవడానికి తన జీవితానుభవం కూడా తోడయ్యింది. తనుకూడా రహస్య జీవితంలోకి వచ్చి దళంలోచేరింది. ఇప్పుడు రాములమ్మ సంగం తల్లి, ఎల్లారెడ్డి సంగంకొడుకు. ఆ పేరునికి పేరమూతను నేను అన్నట్లు ధీమాగా నిల్చుంది. ఈ నవలలో రాములమ్మ ఎక్కడా పిరికితనం చూపించ లేదు. మామూలు మట్టిమనిషి నుంచి నూతన తరంకోసం అన్వేషిస్తూ, అనుసరిస్తూ, ఆ తరం పోరాటాల్లో పాలుపంచుకుంది. మాతృత్వపు మమకారంతో ఎల్లారెడ్డిని పోరాట మార్గాన్నుండి తప్పించాలని తల్లిగా ఎక్కడా ప్రయత్నంచేయ్యదు. ప్రతి తల్లి తన బిడ్డ క్షేమం కోసం ఆదుర్దాపడినట్లు తను ఆదుర్దాపడిందే తప్ప ఎక్కడా అల్లాటాన్ని ప్రదర్శించలేదు. తనకుటుంబ సభ్యులంతా భూస్వామ్య ఆర్థికదోపిడీని సాంఘిక దోపిడీని ఎదిరించిన వారే వీళ్లకు రాములమ్మ ఎల్లారెడ్డిమాత్రమే మృత్యుంజయులుగా కన్పిస్తారు కాని నిజానికి ఆ కుటుంబం అంతా "మృత్యుంజయులే"!

రాములమ్మ పాత్రకు పోలికలున్న మరొకస్త్రీ లచ్చుమ్మ. 'నామొగుడు భయపడు తుండె. నేనైతె లెక్కచెయ్యకుండా సంగంలో చేరిన, ఒక్కళ్లం ఏంజేస్తం.గడ్డం అహినంటే అందరికి బయం. జనాన్ని మోకాళ్ల మీద నిలబెట్టి ఉరికియ్యేది. ఒక కోమటామెను పాడు జేసిండు.. మేమెప్పుడు సంగపోళ్ళు ఎక్కడున్నది పోలీసులకు, రజాకార్లకు చెప్పలేదు.''[18] మాన భంగాలు, లైంగిక హింసలు స్త్రీలను బయపెట్టలేదు. పుచ్చలపల్లి సుందరయ్యగారు తన

గ్రంథంలో రాములమ్మ పాత్రకు అనుగుణంగా ఉన్న మరొక యథార్థ సంఘటనను మనముందుయారు. 'కామ్రేడ్ పద్మ' మొదట విధవరాలు, కమ్యూనిస్టు సభ్యులందరూ కల్పి వారికి తమ సహచరులలో ఒకడైన కార్యకర్తతో పెళ్ళి జరిపిస్తారు. అప్పటికే పద్మకి మొదటి భర్త వల్ల కల్గిన ఒక కుమారుడు వుంటాడు. కొన్నినెలల్లో, శత్రువులదాడి, అధికం కావటంతో కార్య కర్తలను అడవుల్లో ఉన్న స్థావరానికి పంపియటం జరుగుతుంది. ఆ సమయంలో పద్మ నిండు గర్భవతి, తన భర్త అడవులకు వెళ్ళే అవసరం ఆమె గుర్తిస్తుంది. ఆ సమయం తను పుట్టింటికి వెళ్ళాలంటే తనకు పుట్టిన బిడ్డను ఎవరికో ఇచ్చేసి తన అమ్మల దగ్గరికి వెళ్ళాల న్నప్పుడు దానికి ఒప్పుకుంటుంది. ఆస్పత్రిలో బిడ్డని వదిలేసి అమ్మల దగ్గరికి వెళ్ళి పోతుంది.

తెలంగాణా పోరాటం తర్వాత వారిద్దరు దంపతులు సామాన్యమైన జీవితాన్ని గడిపారు. అయితే ఆమె దురదృష్టం ఏమిటంటే ఇద్దరి కొడుకులు వుండి వారిని తాను చూడలేక పోవటం, వారితో తాము జీవితాన్ని పయుకోలేక పోవడం, మొదటి కొడుకు ఆమెతో వుండాలంటే అప్పుడు పెయతున్నవాళ్ళు ఆస్తిలో భాగం ఇవ్వరు. రెండవ కొడుకు కు తను పుట్టినప్పుడే ఇతరులకప్పగించిందని తెలిసి తనపై వైముఖ్యాన్ని పెయకొంటాడు. అది పద్మకు ఇష్టంలేక ఇద్దర్నీ వదులుకుంది.[19] తెలంగాణా ఉద్యమంలో ఇలాంటి మహత్తర త్యాగాలను చేసిన స్త్రీలు ఎందరో వున్నారు .

శశిరేఖ:-

తెలంగాణ రైతాంగ పోరాట కాలంలో ఉద్యమంలోకి వచ్చిన వందలాది తెలంగాణ రైతాంగ యువతీ యువకులకు ఆదర్శమైన జంట శశిరేఖ, భాగ్యరెడ్డి. వారు మట్టిలో పుట్టి మట్టిలో పెరిగినవారు. చదువుకున్నవారు కాకపోయినా తమ చుట్టూ వున్న గ్రామానికి పరిస్థితులను ఆకళింపు చేసుకుంటూ ఆచరణకు ఉద్యుక్తులవుతూ కాలానుగుణంగా మార్పు చెందుతూ ఉద్యమంవైపు ఆకర్షింపబడతారు. తేగసాగిన మట్టిలోంచి వెలికి తీసిన మేడి బంగారం లాంటివాళ్ళువీళ్ళు. ఉద్యమం వీరిని మలిచింది. వీరు పుస్తక చైతన్యం అవగాహనలో కమ్యూనిస్టులైన వారిగా కాకుండా నిర్మాణ రీత్యా కమ్యూనిస్టులుగా కన్పిస్తారు. ముఖ్యంగా ఇందులోని స్త్రీ పాత్ర శశిరేఖ. ఈమె భర్త భాగ్యరెడ్డి. 'ఓనమాలు' నవల్లో సత్తెమ్మ ఇంటి పక్కనున్న నర్సిరెడ్డి సత్తెమ్మకు నీతులు చెప్పబోతే '' నీకూతురు పియ్యమ్మకు -ఫ దేవవాచ్కు ఉన్న సంబంధం మొదట తెలుసుకో అని నర్సిరెడ్డి నోరుమూయిస్తుంది సత్తెమ్మ. 'సంగం'లోకి వెళ్ళడం భాగ్యరెడ్డికి ఇష్టమున్నా ప్రతి ఇంట్లో సంగంమీద ఉన్న అభిప్రాయాలే వీరింట్లో కూడా ఉండటంవల్ల తన సంబంధాలు చాలా రోజులు ఇంట్లో దాచాడు. తన సంగతి భార్య శశిరేఖకు తెలుసు, భాగ్యరెడ్డికి వార్తలు చాటుగా అందిస్తుంది. చాకలిమంగమ్మ, అయితే చాకలిమంగమ్మతో చనువుగా ఉండటంచూసి తల్లి అక్రమ సంబంధంగా అనుమానిస్తుంది. దాంతో 'సంగం' సంగతి ఇంట్లో తెలియచేస్తాడు. ఇంట్లో వాళ్ళందరూ సంగంతో సంబంధాలున్నాయని తెలిసి, వారి జాగ్రత్తకోసం ఇంటినుంచి వేరుచేస్తారు. అందరి కోడళ్ళలాగే వేరింటి కాపురానికి

ముచ్చటపడుంది శశిరేఖ. భవిష్యత్‌లో తన పథకాలు నెరవేర్తాయని సంతోషంతో వేరింటి కాపురానికి ఒప్పుకుంటుంది. తన పథకాలను భవిష్యత్‌ను భర్తకు చెప్తున్నప్పుడు భాగ్యరెడ్డి ఆశ్చర్యపోతాడు. గది బయట తన ఉత్సాహాన్ని ఇసుమంతైనా చూపించని ఇల్లాలు గది గోడల మధ్య ఉన్నప్పుడు చెప్తున్న వ్యవహారజ్ఞానానికి విస్మయంచెందుతాడు.

వేరింటి కాపురంలో తనకు కావలసిన స్వేచ్ఛ తనకు లభిస్తుందనే ఆశతో భాగ్యరెడ్డి ఉంటే తనకలలకు, ఊహలకు ఒకరూపం రాబోతుందని భర్తతో ఏకాంతం లభిస్తుందని, సంసారం తీర్చి దిద్దుకోవచ్చని శశిరేఖ ఆలోచిస్తుంటుంది. కాని కళ్ళముందు పరిస్థితులు తారుమారయ్యే సరికి కలవరపడుతుంది. భాగ్యరెడ్డి ఇంట్లో తక్కువగా వుండడం అతనికోసం పోలీసులు గాలిస్తుండటంతో ఆమెకు భయం పట్టుకుంది. అతను వెళ్తే, అతనితోపాటు తానూ బయలుదేరుతానంటుంది. తాను ఉద్యమంలో పని చేయడానికో, సహాయకోరకో వస్తాననదు. భర్తను వదిలి వుండలేక వస్తానంటుంది. భర్తతో పరుషంగా మాట్లాడ వలసి వచ్చినందుకు బాధపడుతుంది. గొడవలురాకుండా సర్దుకుపోయే మనస్తత్వం కాదు శశిరేఖది. దానికితోడు పెళ్ళి మాలిన ప్రేమ వల్ల ఆలోచించి ఒక మార్గాన్ని ఎన్నుకునే వయస్సుగానీ, అనుభవంగానీ లేవు, పార్టీ పనిమీదపంపియినపుడు భార్యను తీసుకొని వెళ్ళటానికి పార్టీ అనుమతియివదు, ఆసమయంలో వెంకటయ్య అన్న పెద్ద మనిషి శశిరేఖకు ఆంధ్రమహాసభల గురించి వారి మహత్తర త్యాగాలగురించి, ప్రజల కష్టాల గురించి, ఉద్యమం గురించి వివరంగా చెప్తాడు. ఆ మాటల ప్రభావం ఆ నాడు కాకున్నా ఏదో ఒక నాడైనా పనిచేసి తీరుతాయని అనుకుంటారు. ఇప్పుడున్న రోజుల్లో ఆడవాళ్ళుకూడా గట్టిపడి

వాళ్ళకు వచ్చే కష్టాలు వాళ్ళే ఎదుర్కోవడం నేర్చుకోవాలి. ఇటువంటి పరిస్థితులను చూసి శశిరేఖ తలవంచక తప్పలేదు, ఫ్యూడల్ వ్యవస్థలో పుట్టి పెరిగిన శశిరేఖకు పార్టీలో పనిచేస్తూ, ప్రజల సేవలో తిరిగే వాళ్ళు, మగాడి మగాళ్ళు అని, ధైర్యంగల వాళ్ళంతా దండు ముండలు అంటుంది. శశిరేఖ దృష్టిలో తమకు వచ్చిన ఇబ్బందుల్ని ఎదుర్కో కుండా వుండే వాళ్ళని ఇల్లాళ్ళుగా వ్యవహరిస్తుంది. నిజంగా ఆలోచిస్తే మగాడి స్వార్థం కనిపిస్తుంది. స్త్రీలను తమ సమస్యలను తాము పరిష్కరించుకొనే ధైర్యస్తులుగా వారిని తయారు చేయకుండా, తమపై ఆధారపడే అబలలుగా తయారు చేయడంలో మగవాని స్వార్థం వుంటుంది ప్రజల్లో సగం మందికి పైగా ఉన్న స్త్రీలు కూడా పురుషులతో పాటు చేయి కలిపి కదిలందే విప్లవ కర్తవ్యాలు పరిపూర్తి కావాలనే లెనిన్ మాటలు గుర్తుంచుకోదగ్గవి. ''If we do not draw women into public activitity, into the militia, into political life, if we do not tear women away from the deadening atmosphere of household and kitchen: Then it is impossible to secure real freedom, "it is impossible even to build democracy, leave alone socialism."[20]

శశిరేఖ లాంటి స్త్రీలు ఇప్పటికీ సమాజంలో చాలా మంది కన్పిస్తుంటారు. వీరు ఇతరులకు ఇన్ని వంకలు పెట్టినా దండుముండలని మగాడి మగాళ్ళు అని హేళన చేసినా ఇటువంటి వాళ్ళు వేరింటి కాపురాలు పెట్టడంతో తమకు రావలసిన వాటా రాబట్టడంలో, భర్తను సాధించడంలో భవిష్యత్తు గురించిన ఆలోచనలో, వాళ్ళకున్న అపారమైన తెలివి తేటలు, ధైర్యసాహసాలు

ప్రదర్శిస్తారు ఈ సంసార పక్షం స్త్రీలు. ఈ ఇళ్ళల్లో చూపించే జాగ్రత్త ఎలాంటిదంటే ఒక కోడి పెట్ట తన పిల్లల గురించి తీసుకునే అనివార్య అసహాయ జాగ్రత్తలాంటిది.

పై విషయాలన్నీ శశిరేఖలో మనకి కనిపిస్తాయి. దానికి కారణం శశిరేఖ అందరి ఆడపిల్లల్లాగే తండ్రిచాటున, మామ చాటున, భర్తచాటున పెరిగిన ఎదుగలేని వ్యక్తిత్వం. ఆమెది ఇతరులపై ఆధారపడే స్వభావం, దానికి ఆమె తప్పు పట్టడానికి వీలు లేదు. ఈ వ్యవస్థ ఆమెను అలా తయారుచేసింది. ఇటువంటి పరిస్థితుల్లో వున్న శశిరేఖలో మెల్ల మెల్లగా మార్పురావడం గమనిస్తాం. వేరుకాపురం పెట్టినప్పటినుంచీ పుట్టింటివారు అత్తింటివారు రావటం మానేసారు. ఎవరైతే 'అలగాజనం' అనుకుంటో వారు, సంగరి మీద అభిమానం వున్న వాళ్ళు శశిరేఖ ఇంటికి వస్తూ పోతున్నారు. మెల్లగా శశిరేఖ వారితో సాన్నిహిత్యం పెంచుకుంటుంది. తర్వాత పట్టుదల, త్యాగము భర్త సహచర్యంలో అలవాటు చేసుకుంది. ఆయుధాలకోసం నగలు ఇచ్చేందుకు సిద్ధపడింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆమె మంచిమార్గానికి పయనించడానికి కారణం భర్త ఉద్యమంలో ఉండటమే!

శశిరేఖ పాత్రను చదివే ముందు గుర్తుపెట్టుకొన వలసిన ముఖ్య విషయాల్లో అవి నిజాంకాలం నాటి తెలంగాణా పరిస్థితులు అని గుర్తించుకోవాలి. వీరికి జీవితంపై, తమ ఒంటరి తనంపై భయం. వెలితిని పూరించుకోడానికి పుస్తకాలని చదువుదామంటే చదువురాదు. అది పట్టణమూ కాదు. ప్రతినిమిషం భర్తకొరకు ఆలోచించి శతృవు వేసే నిఘా వల్ల భర్త ఎప్పుడు పట్టుబడతాడో అన్న వ్యగ్రతతో, అతని క్షేమాన్ని కోరుకొంటారు. భర్త పార్టీపనిలో ఉంటే అతన్ని బెదిరించి అదిరించి, రాచిరంపాన బెట్టి అటు చావ నీయక,

ఇటు ఉద్యమంలో బిగుసుకనేయకుండా, అతనికి మానసిక చిత్రవధ కలుగజేసి ముందే ఆలోచించి శత్రువుకు పట్టిచ్చే భార్యలున్నారు. ఉద్యమంలో ఉన్న భర్తను ఎప్పుడైనా ఇంటికి వస్తే ఆ నందంగా గడుపుదామనుకున్న ఆ కొద్ది సమయంలోనే ఇల్లు నరకంలా చేసి ఎప్పుడు పారిపోదామా అనేట్లు చేసే భార్యలూ లేకపోలేదు. అటువంటి స్త్రీలలో పోలిస్తే శశిరేఖ నిజంగా ఆనాడు తెలంగాణా ప్రజా జీవితం మీద పరుచుకున్న కారు మబ్బులోని శశిరేఖే.[21]

ఖానుడి పేటలో రజాకార్ల కాల్పుల్లో, ఒక దళసభ్యుడు మరణించాడని తెల్సి నప్పుడు తన భర్తే అన్న అనుమానంతో అక్కడికి సత్తెమ్మ, కోటమ్మల సహాయంతో వెళ్తుంది దండు ముండలుగా మగాడి మొగుడులుగా ఖాపియిన సత్తెమ్మ, కోటమ్ములు దారిపొడుగునా శశిరేఖకు ధైర్యం చెప్తూ తమ అభిమానాన్ని ఆత్మీయతను పంచడంతో తన అభిప్రాయాన్ని మార్చుకొని కోటమ్మక్క ''సత్తెమ్మ పిన్ని' అని పిలువ వలసి వస్తుంది. ఆ రోజునుంచి తను వాళ్ళ ఇద్దరితోపాటు ప్రజల జీవితాన్ని అంకితమ్మైంది. షావుకారు నందయ్య మోసం కోటమ్మ ధాష్టీకం ఆమె అర్థం చేసుకోలేక పోయింది. ఇది శశిరేఖ జీవితంలోని రెండవ దశ అని చెప్పవచ్చు. శశిరేఖ ఖానుడిపేటలో సత్యాగ్రహ సభ ఏర్పాటుచేసినపుడు రంగయ్యతో ధాన్యం పంపేట్లు చేయమని అడగాలని వెళ్ళింది, మునుపటి వలె బిడియపడకుండా! సాధారణ పల్లెటూరి స్త్రీ, ఒక 'లా' చదువుకొన్న రంగయ్యకు సలహాలు చెప్పే ఎత్తుకు ఎదిగింది. బిడియపడే పనులు కావని తెల్సుకుంది. చిన్నవయసులోనే ఎన్నో అనుభవాలను ఆకళింపు చేసుకుంది. ఈ బిడియం ఫ్యూడల్ సంస్కృతి అలవాటు చేసిందే తప్ప సాటి మగవాని దగ్గర నిజానికి బిడియపడే కారణం ఏముంది.?

గ్రామ పరిస్థితులను ఆకళింపు చేసుకుంటూ తన పుట్టిన్నైన మంగళం పల్లెలో రాఘవరెడ్డి జరుపుతున్న దౌర్జన్యాన్ని వింటుంది. ఈ రాఘవరెడ్డి తండ్రి భార్య శశిరేఖకు వరుసకు చెల్లెలు అవుతుంది. ఈ రాఘవరెడ్డి మొదట సరళను ప్రేమిస్తాడు, సరళ రాఘవరెడ్డి తండ్రిని పెళ్ళాడుతుంది. ఊరి వాళ్ళందరు కొడుకుతో సంబంధంపెట్టుకుందని తప్పుపడ్తారు. విషయమంతావిని సలహాఇవ్వడానికి సరళదగ్గరకు వస్తుంది. సరళ రాఘవరెడ్డి పైనే తనమనస్సు ఉందని అతని తండ్రి కట్టినతాళికి తను ఏమాత్రము విలువ ఇవ్వడంలేదని చెప్పినపుడు లోకాపవాదానికి భయపడకుండా రాఘవరెడ్డితో పెళ్ళి హమ్మని చెప్తుంది. రాఘవరెడ్డి ఇంతకాలం మానసిక క్షోభతో రగులుతున్నాడని తనమధ్య శారీరక సంబంధము లేదని చెప్పినపుడు శశిరేఖ నమ్మలేకపోతుంది. వ్యవస్థ అలా తయారు చేసింది ఎవరుతాళి కడితే అతని భార్యలాగానే వ్యవహరించాలన్నది. ఈ వ్యవస్థలో ఒక నియమం ఆ నియమాన్ని ప్రేమించిన వ్యక్తి పాటిస్తున్నాడంటే మాత్రం ఈ వ్యవస్థ నమ్మదు. ప్రేమను అర్థంచేసుకోనే విలువలలో ఈ వ్యవస్థలేదు ఈ నియమాలు ఉల్లంఘించే వార్నిమాత్రమే ఈ వ్యవస్థసాఫ్ చేసుకుంటుందికాని అసహాయులు కానపుడు మాత్రం కళ్ళుమూసుకొని ఉదాసీనతవహిస్తుంది. శశిరేఖ తన వాక చక్రంతో ప్రతివారి మన్ననపొందుతూ తెలంగాణా విమోచనోద్యమకాలంనాటి ఎందరో రైతాంగ యువకులకు ఆదర్శప్రాయమైన స్త్రీ అందుకే ఒకమాటలో చెప్పాలంటే, మంచి మనసుతో, తన మంచితనంతో నవల ఆరంభంలో శశిరేఖాప్రాయంగా ఉన్న శశిరేఖ చైతన్యం దృష్ట్యా చూసినపుడు ఆ నవల ఆఖరుకు శశిబింబంలా ఎదిగిందనే, వరవరరావుగారి మాటల్లో ఆ పాత్ర ప్రాణం పోసుకుంది.[22]

## జనపదం నవలలో ఆదర్శపాత్ర మంగమ్మ:-

ఈ మంగమ్మ కూడా మృత్యుంజయులో రాములమ్మ పాత్రగానే వుంటుంది. మంగమ్మ భర్త జగ్గయ్య తుపాకుల వాళ్ళతో కొరియర్‌గా పనిచేసి తన ప్రాణాలను త్యాగంచేసిన వ్యక్తి. బలరామయ్య కిరాతకానికి తన భర్త బలైపోయినప్పుడు కూడా తన దురదృష్టానికి కుమిలిపోతుందే తప్ప దొరను ప్రశ్నించేసాహసం లేదు. అదే దొరకొడుకు రామయ్య తనని పశుత్వంతో అనుభవించినప్పుడు స్త్రీ సహజ స్వభావంతో ఆత్మ హత్యకు పాల్పడుతుంది. ఆ సమయంలో వీరభద్రం ఆమెను ఆదుకుంటాడు. అప్పటివరకు మంగమ్మ జీవితం అందరి స్త్రీలలాంటిదే. దొరల డేగకాళ్ళలో చిక్కుకున్న కోడిపిల్లలాంటిదే. వీరభద్రం చేయూత మంగమ్మకు పునర్జన్మ, పరిస్థితులే మనిషిని తొంగదీస్తాయని మంగమ్మ పాత్రద్వారా అర్థం అవుతుంది. వీరభద్రం సహవాసంతో మంగమ్మలో చైతన్య దశ ప్రారంభమయింది. రామయ్య తనను చెరచడం ఆమె జీవితంలో ఒక మలుపు. అప్పటినుంచే ఆమె వ్యక్తిత్వం ఎదుగుతుంది. మెల్ల మెల్లగా ఆమెలో విప్లవ భావాలు చోటుచేసుకుంటాయి. రామయ్య తనను అనుభవించడం వల్ల పుట్టిన బిడ్డ ప్రకాశం. గ్రామాల్లో జరుగుతున్న కుట్రలను మోసాలను కళ్ళతో చూస్తూ ఊరుకోక నాయకుల ముందు విమర్శించి ఒకటి రెండు సార్లు జైలుకు వెళ్ళుతుంది. జైళ్లోపల వున్న అనుభవాలను కూడా చవిచూస్తుంది. పోలీసు వ్యవస్థను విమర్శిస్తూ న్యాయస్థానాల్లో న్యాయమే లేదంటుంది. మంగమ్మకు ఉద్వేగం, ఉద్రేకపోలు ఎక్కువ. సమాజంలో ఉన్న పరిస్థితులను మార్చాలంటూ పోరాటం వల్లనే ఈ వ్యవస్థ మారుతుందని పెద్ద పెద్ద ఉపన్యాసాలిచ్చి, జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు చెప్తుంది. ఈ విడ ' ప్రజలమనిషి '' నవల చదివి తెలంగాణా పరిస్థితులు అర్థంచేసుకుంటుంది. వీర భద్రంతో కలిసి జీవించినా

ఆఖరికి అతని సిద్ధాంతాలతో ఏకీభవించడు. "రామయ్య బలవంతుడు, వీళ్ళు బలవంతులయింది ఎప్పుడు? స్వాతంత్ర్యం వచ్చింతరాత, తాము బలహీనులయిందెప్పుడు? స్వరాజ్యం వచ్చిం తరాత... స్వరాజ్యము పోలీసు చర్య ఎవరికోసం? జనం కోసంగాదు" అన్న మాటల్లో, మనకళ్ళముందు జరుగుతున్న సత్యం నిల్చుని ఉన్నట్లనిపిస్తుంది.

ఈ మంగమ్మను చదివినపుడు తెలంగాణా పోరాట కాలంలో ఎందరో స్త్రీలు కష్ట నష్టాలకు ఓర్చి, తమ బిడ్డలతోపాటు పోరాట రంగంలో దుమికి, వీరోచితంగా పోరాడిన స్త్రీలు మన కళ్ళముందు మెదులుతారు.

మంగమ్మను రామయ్య అధికార ధనగర్వంతో చెరుస్తాడు. ఈ సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందో లేక రామయ్య మద గర్వంతో ప్రవర్తించిన తీరో తెలియదు. భూస్వామ్య సంస్కృతిలో స్త్రీలని చెరపడం ఒక ముఖ్యాంశం' లొంగిన ఆడది మగవానికి లోకువ'' అందుకే మంగమ్మపై ఎంతో యిష్టాన్ని చూపి, తరాత తనతో ఎటువంటి సంబంధం పెట్టుకోవద్దంటాడు. ఇది పాత దొరల అలవాటు. దొరల వ్యవస్థలోపుట్టి పెరగడం వల్ల రామయ్య కూడా అటువంటి తత్వాన్నే కల్గివుంటాడు.

మంగమ్మ కడుపులో పెరుగుతున్న బిడ్డకు తాను కారణం కాదంటాడు ఇతని కన్నా పాత ఫ్యూడల్ దొరే నయం-అందుకే వీరబధ్రం మంగమ్మతో '' అమృతవాటి వుంటే ' విషప్పుచ్చుకునేది ఎంత ఉత్తమురాలు ఆ తల్లి ! ఎలాంటి బిడ్డను కన్నది'' అంటాడు. తన భర్తను చంపిన శివరావు కుమార్తె గీత అని తెలిసినా తన సహృదయంతో గీతను చేరదీస్తుంది. శివరావుపై ఆమెకు కక్ష వున్నా, కొడుకు ప్రకాశం, గీత ఇద్దరూ

తన ఆలోచనలకు రూపాన్నిచ్చే వారిని అర్థంచేసుకుంటుంది. గీత మయితనాన్ని ప్రకాశం ద్వారా వింటుంది.

మంగమ్మ చదువులేని ఒక మామూలు స్త్రీగా నవలలో కన్పించే తన అనుభవాలతో కొన్ని పరిస్థితులలో, రాజకీయాల్ని అర్థంచేసుకుని అనేక విషయాలను సిద్ధాంత పరంగా ప్రశ్నించి చర్చించేంతవరకు ఎదిగింది. తన ఉద్యోగాన్ని వీరభద్రం సమర్థించటం లేదని తెలుసుకుంటుంది. కొడుకు ప్రకాశం ఉద్యోగాన్ని సమర్థిస్తూ, కొడుకు ప్రారంభించాలను ఉద్యమంలోకి తాను వస్తానని తన సంసిద్ధతను తెలియజేస్తుంది. వీరభద్రాన్ని చూసి వీరభద్రం బలహీనుడయ్యాడు, జనబలం లేకుండా వుంది. ఒక సామాన్య స్త్రీగా జీవితాన్ని ప్రారంభించిన మంగమ్మ, గ్రామాలలో వస్తున్న మార్పులను పుస్తకాల సహాయంతో గమనిస్తూ, తాను రామయ్య చేతిలో వంచింపబడి, చురుగ్గా గ్రామ రాజకీయాల్లో, పాల్గొంటూ, పరిస్థితుల వాకళింపు చేసుకుంటూ ఉద్యమాల్లో, రాటుదేలి, ఒకటి రెండు సార్లు జైలుకి వెళ్ళి నిశ్చిత మైన రాజకీయ అభిప్రాయాలకు అంకితమైపోతుంది. విప్లవకర భావాలవైపు మొగ్గుచూపు తుంది. వీరభద్రంతో చర్చిస్తూ, వారి సిద్ధాంతాలు, నమ్మకాలు వేర్వేరు నాయని బాధపడుతుంది. ప్రకాశాన్ని బడిలో చేర్పించాలని అనుకున్నప్పుడు తండ్రిపేరు ఎలా రాయించాలా అని మథన పడుతుంది." కట్టుకున్నవాడు పోయాడు. కాలారాచినవాడ్ని గురించి చెప్పుకోరాదు, ప్రకాశానికి తండ్రి ఎవరు? ఏ తప్పుచేయని పాపమెరుగని వీరభద్రాన్ని తలుచుకొని కళ్ళు చెమ్మగిల్లాయి" ఈ వాక్యాలలో, ఆమె ఎంత క్షోభను, మానసికసంఘర్షణను అనుభవించిందో రచయిత వ్యక్తం చేశారు. నిజమైన జీవితాన్ని మనముందుంచుతూ పుస్తకాలు అవగాహన కలిగిస్తాయో కాని

ఇటువంటి ప్రశ్నలకు జవాబులు చెప్పమని రచయిత ఉదాత్తంగా చెప్పారు.[23]

కొన్ని సమయాల్లో మంగమ్మ ధైర్యం సాహసాల్లో పురుషుల్ని మించి పోతుంది. రామయ్య చేస్తున్న అన్యాయాల్ని ప్రజలకు తెలుపుతూ ఊరేగింపులు జరిపి జైలు శిక్షను అనుభవించటానికి సిద్ధపడిన వీరనారిగా మంగమ్మను పేర్కొనవచ్చు. '' సంగం '' నవలలో ముఖ్యమైన స్త్రీ పాత్రలుగా శాంతమ్మ, సామ్రాజ్యం అనే తల్లీ కూతుళ్ళని మనం చెప్పుకోవచ్చు. వీళ్ళిద్దరు నాలుగు గోడలమధ్య తన జీవితాన్ని వెళ్ళదీస్తున్నవాళ్ళు. కొడుకు రామారావు రాకతో వీళ్ళ జీవితంలో మార్పువస్తుంది. చెల్లెలికి పుస్తకాలు చదవించడంలో ఆసక్తిని పెంపొందిస్తూ, తల్లికి ప్రతి విషయము విడమరచి చెప్తుండేవాడు. ఊర్లో మెల్ల మెల్లగా పుస్తకాలు చదవడం, రాత్రి వేళలో రైతులందరిని ఒకచోటికి చేర్చి వారికి జరుగుతున్న దోపిడీల గురించి మెల్ల మెల్లగా బోధిస్తుంటాడు. వాళ్ళతో పాటు తల్లీకూతుళ్ళు కూడ వాటిలో పాలు పంచుకొంటారు. ఊర్లోకి సంఘం వచ్చిందని ఆ సంఘం కోసం తన కొడుకు అనవసరంగా తిరిగి ఒళ్ళు పాడు చేసుకుంటాడని మందలిస్తూ, ఈ అలగావాళ్ళకోసం ఎందుకు కష్టపడటం అంటుంది. దానికి సామ్రాజ్యం, రామారావు ఇంటగెలిచి రచ్చగెలవాలని నిశ్చయించుకొని మొదట తల్లిని మార్చే ప్రయత్నం చేస్తారు. సంఘం పెట్టినాక రైతులంతా పట్వారీలకు మామూళ్ళు ఇయ్యటం లేదని వారి నోటిముందు కూడు ఈ సంఘంవలన పోతుందని అమాయకంగా అంటున్న శాంతమ్మ మాటలకు రామారావుకు జాలేసింది. మాక్సిమ్ గోర్కీ రచించిన 'అమ్మ' పుస్తకంలోని పాత్రలాగే తన తల్లికూడ ఉందనిపిస్తుంది. శాంతమ్మ మెల్ల మెల్లగా విషయాలు అర్థాలు చేసుకుంటూ సంఘ కార్యక్రమాలలో పాల్గొంటూ గ్రామాలలో మహిళా సంఘాలు కూడా ఆరంభిస్తుంది. దానికి సామ్రాజ్యం అధ్యక్షత వహించి రజాకార్ క్యాంపులు

పెట్టి స్త్రీల మీద అత్యాచారాలు సాగుతున్నవని దాన్ని ఎదుర్కోడానికి సంసిద్ధులై వుండాలని దెబ్బకు దెబ్బ వేసే స్థితిలో ఎదగాలని, స్త్రీలకు బోధిస్తుంది. రామారావు జాడ తెలియనప్పుడు శాంతమ్మను ఈడ్చుకు వచ్చి జుట్టు పట్టి లాగుతూ, కొడుకు ఎక్కడున్నాడు చెప్పమని కొడుతుంటారు పోలీసులు. మౌనంగా ఉన్న శాంతమ్మను కత్తిమొనతో రొమ్ముపైన గీస్తు రవికను తొలగిస్తారు. శాంతమ్మ తోపాటు సీతమ్మ అనే ఆవిడనుకూడ ఈ రకంగా బాధిస్తు వాళ్ళిద్దరిని '' గీ ఇద్దరు లంజలను చెట్టుకొమ్మలకు వేలాడదీయండి, జనం గీ లంజల జూచి బుద్ధి తెచ్చుకొంటారు.'' అని ఆదేశిస్తారు, శాంతమ్మను సీతమ్మను వివస్త్రలుగా చేసి వాళ్ళనడుములకు తాళ్ళుగట్టి చెట్టుకొమ్మలకు వేలాడ తీస్తారు. కింద మంటపెట్టి వాళ్ళ శరీరాన్ని ఉయ్యాలలుగా ఊపుతు కసితో వారి శరీరాలను గాయపరుస్తుంటారు. వాళ్ళగాయాల నుంచి రక్తం చుక్కలు మంటలో పడి ' చుయ్,' చుయ్,' మంటుంటే జనానికి చూపిస్తు' మిగతలు కూడ గింతకే వస్తాయంటు' అ నందిస్తారు, అప్పటికి వాళ్ళరాక్షస వృత్తికి తృప్తికలుగలేదు. వెళ్ళేముందు పిట్టల్లాగ వాళ్ళను తుపాకులతో కాల్చేసి వెళ్ళిపోతారు, తమకొడుకులకోసం తమ జీవితాన్నే కాక మానాన్ని కూడ దోచుకుంటున్నాకూడ వాళ్ళు భరియారే తప్ప సంఘంకు స్త్రీ సహజమైన అబలత్వంలో దుఃఖంతో వ్యతిరేకి యైన పనులెప్పుడు తలపెట్టలేదు. తనకెన్ని తలంపులు వచ్చిన సహించి కొన ఊపిరి వరకు సంఘంకొరకు పోరాడి వీరవనితగా పేర్కొన బడింది శాంతమ్మ. సామ్రాజ్యం కమ్యూనిస్టులో చేరి ఊరూర తిరిగి ప్రజాచైతన్య వంతయేసింది. అడవుల్లో తిరుగుతూ తన ఆరోగ్యం సహితం లెక్కచేయకుండా దళాలతో తిరిగి సంఘంలో ఒక ముఖ్య పాత్ర వహిస్తుంది. చివరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు

ప్రతాప్‌ను పెళ్ళి చేసుకోవడానికి అంగీకరిస్తుంది.

ఈ నవలకు బొల్లిముంత శివరామ కృష్ణ రచించిన ' మృత్యుంజయులు' నవలకు చాలా పోలికలు కన్పిస్తాయి. ఈ రెండు నవలల తల్లుల్లో మార్పురావడం, తల్లులు కొడుకులు చాలా ఎదిగి పోతున్నాడని గ్రహించడం, తల్లులు సంఘంలో చేరడం. ఈ నవలలో శాంతమ్మ మృత్యువుకు బలికాగా, సత్తెమ్మ మృత్యుంజయురాలైంది. ఈ రెండునవలలకు ఇదొక్కటే భేదం. ( 1986)లో ప్రచురింపబడిన ఈ నవల తెలంగాణా పోరాట కథే అయినప్పటికి కథాంశంలో కొత్త దనంలేదు. అంతకు ముందే తెలంగాణా పోరాట నవలలు వెలువడటం మూలాన ఈ నవలలోని సన్నివేశాలు, సంఘటనలు చర్విత చరణమే అనిపిస్తాయి తప్ప ఉత్కంఠతను రేకెత్తించవు. '' బతుకుపోరు'' నవల స్త్రీలకి సంబంధించినదని ముందే చెప్పుకున్నాం ఈ నవలోని స్త్రీ జీవితం ఒక్కో క్కరిది ఒక్కొక్కవిధంగా వుంటుంది.

నారాయణ తల్లి లచ్చిరాజమ్మ, భర్త బొంబాయిలో సాంచాల నడిపినపుడు, ఊరికే కూర్చుని ఏంచేయాలని బీడీలు, కట్టడంనేర్చు కుంటుంది. మొదట ఇంట్ల నీడ పట్టున వుండి చేయటమే కదా అనుకుంటుంది." కూసుండి కూసుండి నడుమువాయె, దారం సూసి సూసి కండ్లు వాయె, తంబాకు ఘాటు వశపడక పాన్ అలవాటు జేసుకుంటె పండ్లు పాడైపోయె. పుప్పిపండ్లయిపాయె - పండ్లు ఊసిపోయె సరికె ముసలానితరక్కైతి - ఈ బీడీలు జేసి సంపాదించింది లేదాయె - బంగార్లు కట్టిందిలేదాయె - ఊకెగ పానం తెర్లయిపాయె '' అంటూ వాపోతుంది. (పేజి - 37)

వ్యవసాయం పనిచేసినే శరీరం హాయిగా వుంటుందంటుంది. కోతలకు, కలుపులకు పోయినప్పుడన్నా ఇంత చల్లటి శుభ్రమైన గాలి తగులుతుందని అంటుంది. కంపెనీలో అంతా వాసనతో నిండి వుంటుంది. ఈ వాసనకు ఎక్కడ లేని రోగాలొస్తాయి అంటుంది.

ఈ స్త్రీలు ఎప్పుడూ పొగాకులో మునిగి తేలుతూవుండటంవల్ల, వారి ఆరోగ్యం తొందరగా పాడవుతుంది. వాళ్ళందరికి క్షయ వ్యాధి అందరికీ వస్తే, ఎప్పుడు పొగాకు దగ్గరే వుండటంవల్ల, నాటుపొగాకును నమలడం అలవాటు చేసుకుంటారు, ఇది కాన్సర్‌కి దారితీస్తుంది. ప్రభుత్వం వీళ్ళకు వైద్య సదుపాయాలు అందజేసినా ఆచరణలో మాత్రం శూన్యం.

ఇటువంటి జీవితంలో తన తల పండిపోయిన వృత్తాంతాన్ని లక్ష్మీరాజమ్మ చెప్తే రామక్క కథ ఇంకొక తీరుగా వుంటుంది, నవ్వుతూ, తుళ్ళుతూ బతుకును సాగదీస్తున్న తన జీవితం. భర్త అర్థాంతరంగా చనిపోవడంతో రామక్కకు వీధిల బతుకు మొదలైంది. ఒక్క కొడుకును చూసుకుంటూ, బీడీలు కట్టడం, పొగాకు ఘాటు, ఇమ్మంది తీసుకోవడం ఇవనుకుంటే గొణుక్కుంటూ ఇంటికి రావడం, ఆ కసి, ద్వేషం ఒక్కోసారి పిల్లవాళ్ళమైన చూపటం ఎప్పుడూ ఈ సమస్యలతో సతమవుతున్న రామక్క కొడుకు స్కూలుకు పోయిండో, చదివిండో లేదో కూడా గమనియకోలేదు. కొడుకుని షావుకారు దుకాణంలో జీతానికి వుంచింది. దొంగతనం అంటగట్టారు. ఆ కోపంతో ఎన్నో ఏళ్ళనుంచి పేరుకు ఉన్న కసి ఆ రూపంలో ప్రత్యక్షమై పిల్ల వాణ్ణి చావ బాదుతుంది, ఆ రోజునుంచి పిల్ల వాడు మాయమయ్యాడు, ఆ రోజునుంచి కొడుకు కోసం ఎదురుచూస్తూనే వుంది. తనకు మొగుడూ దక్కకుండా,

రెక్కలొచ్చిన కొడుకు నీ ఏడుపు నీవు ఏడువంటూ ఇద్దరూ తనకు దూరమౌతారు. ఆ రోజునుంచి ఈ బీడీల కార్ఖానాకే తన బతుకు అంకితమైంది. అన్ని రోజులనుంచి మా రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించి కూడబెట్టె. రెండొందలు, ఆడబ్బు కడుపునిండా తినకుండా దాచిన డబ్బు, ఎప్పుడో, కొడుకు, కోడలు, మనుమళ్ళు అన్న ఆశతో బతికేదు స్తుంది. మధ్య మధ్యన ఎవరో పన్నీ పట్నంల కనిపిస్తుండని, లాము చూసామని చెప్తుంటారు. ఆ జ్ఞాపకాల్నే సమాధిచేసుకుంది. ఇటువంటి కష్టాలనుభవిస్తున్న స్త్రీలు ఆ కార్ఖానాలో ఎందరో!

వారందరూ తమ బతుకు బాగుచేసుకోవాలని సిరుయించుకుంటారు. వారి 'బతుకుపోరును' వారి సమ్మె ఉద్యమాన్ని తెలియజేస్తారు రాములు ఈ నవలలో;

లక్ష్మినితన భర్త ఇంట్లో కూడుని పనిచేయడమే పెద్ద పని చేస్తున్నట్లామని అడిగినపుడు ఇచ్చిన సమాధానం ఎంతోసహజంగా వుంటుంది." మా ఆడోళ్ళ కష్టాలు మా కేమెరుక, ఊడ్చు కునుడు, అల్కుకు అల్కుకునుడు, తొమ్మిదినెల్లు కడుపుల మోసి అయిదేండ్ల దాక కంటిపాప తీర్గ కాపాడుడు- వంట జేసుడు - యివన్నీ గాక ఇంక మాదికెల్లి బీడీలు జేసుడు, మేం ఆడోల్లం జేసే పనిల మీరు ఏ పాటి పని జేస్తరు? మేం ఒక్క పోరగాన్నను సగబెట్టినంత పనిగాదు మీరు పొద్దుందాక రాజ్జాలేలొచ్చేది. పనులు చేసేది - అంతగలిపి! ఏదో ఆడిపుటుక పుట్టినామని వచ్చిన తలవంచుకుంట మాటకు ఎదురు జవాబివ్వకుంట, మాట్లాడకుంట, పని జేసుకుంట జేస్తే మాకు ఏమేర్పడలేది మేం జేసే పని - ఆడోల్లందరం ఓ సారి పదిహేను రోజులు పిలగాన్ననుసు మొగనికి అప్పజెప్పి

తల్లిగారింటికోతే తెలుస్తది" అంటుంది.

"ఇన్నిపనులు చేసుకుని కార్ఖానాలకు పోతే అదొక నరకం," కాల్లు జాపుకుందామన్నా జాగలేదాయె, పోరగాన్నను పండేద్దామంటె సతాం ముతెమంత జాగ లేదాయె, ఇట్ల ముడుసుకొని కూసుండి కూసుండి మోకాలు గుంజుతవి - ముడ్డికాయ గాయమైతవి.'' ఈ ఘాటు ఉతే పిల్సే టీబీ అసొంటిరోగాలత్తయంట - గా గాండ్ల బుముక్కు గిట్లనే తంబాకు గాటు పడక బీడీలు చేసి చేసి చేదగ్గుతోటి గాడె దావుకాన్న వడ్డది'' అని ఒక స్త్రీ బీడీలు జేసెటోల్లకు వయుసుతోటి ఏంపని గాని పోయింది తీయి. పదేండ్లు జేసెటొల్లకు పానం ఏమ్మిగులుతంది? ఫే దగ్గు, పెయి మీది బొక్కలు దప్పు ఈ పరిస్థితి మారాలె, మనంగూడ అందరి తీర్గ బల్కాలె మనగ్గూడ కూలీలు పెరుగాలె, నౌకరాలు పెరుగాలె. గందుకనే సమ్మె చేయాలె'' అని సమ్మెను సమర్థిస్తారు.

ఆధునిక సాహిత్యంలో స్త్రీ సమస్య వస్తువుగా సాహిత్య సృష్టి జరుగుతుంది. సామాజిక సమస్యలు వాటి పరిష్కారాన్ని ఉత్పత్తి సంబంధాల రీత్యా విశ్లేషిస్తూ సామాజిక సమస్య పరిష్కారంలోనే స్త్రీ సమస్య పరిష్కారం ఉందని ఈ నవల నిరూపించింది.

**జాతర:**

బోయజంగయ్య తన 'జాతర' నవలలో పల్లెల్లో గాఢంగా నాటుకుపోయిన మూఢవిశ్వాసాలను జనం నానుడితో వెలుగులోకి తెచ్చి వారిని చైతన్యవంతం చెయ్యాలని ఈ నవలను రచించానని చెప్పారు. ఈ నవలకు ప్రేరణ తన చిన్ననాటి అనుభవాలేనని ఆయన తెలిపారు.

ఈ నవలలో ముఖ్యపాత్ర రాధ, పిల్లలు లేని రాధ హుషారుగా ఉండదు. దానివెనుక నమ్మకాలే 'జాతర' నవలకు మూలం బాధపడేవాళ్ళల్లో పీడితులతోబాటు స్త్రీలు కూడా వస్తారు. ఈ నవలలో రాధకూడా భర్తచేత నిరాదరింపబడిన బాధితురాలైన స్త్రీయే. రాధకడుపున కాయకాస్తే చూడాలని మామగారికోరిక, గుడికి వెళ్ళి దీపారాధనచేయించి ఒక రోజు అక్కడ నిద్రచేస్తే పిల్లలు పుడతారని ఆ ఊర్లో నమ్మకం. భర్త రాధకు పిల్లలు పుడతారనే నమ్మకం తనకు లేదంటూ రాధ నొక్కడినే జీతగాని సాయంతో వెళ్ళమంటాడు, ఈ నవలలో పిల్లలుపుట్టకపోవడానికి కారణం తప్పంతా రాధదే అయినట్లు ఆమెపైనే తోసేస్తారు.

రాజారామమోహనరాయ్‌వంటి గొప్పహేతువాది సంఘ సంస్కరణోద్యమం ప్రవేశపెట్టి విగ్రహారాధనను రూపుమాపి నిరసించి మూఢనమ్మకాలను ఖండించాడు. మంత్రాలనూ, నమ్మకాలనూ దుయ్యబట్టాడు, ఇతనిని అనుసరించే గురజాడ,గిడుగు వారు వీటిని తెలుగు సాహిత్యంద్వారా ప్రచారంచేస్తూ ఈ నమ్మకాలను వదలించే ప్రయత్నాలు చేసారు, వీరేశలింగంగారి జీవించిన కాలంలో సంస్కరణోద్యమాలను నడిపే సమయానికి తెలుగుదేశంలో విద్యా విజ్ఞానాలు అంత ప్రచారం పొందలేదు. తెలంగాణాలో ఇవి మచ్చుకి అక్కడొక్కటీ, ఇక్కడొకటి కన్పిస్తాయి.

బాల్య వివాహాలు, కన్యా శుల్కం, నిర్బంధ వైధవ్యం, దేవదాసి, ఆడబాపల పేరిట భోగం మేళాలు విపరీతంగా వుండేవి. మశూచి, కలరా వ్యాధులు వస్తే అమ్మవార్లకు ఆగ్రహం వచ్చిందని జాతర జంతు బలులు ఇచ్చే వారు ప్రజల అజ్ఞానాన్ని ఆసరగా తీసుకొని మతం, మఠాధిపతులు వారిని జాగృతపేయకుండా వారి అజ్ఞానాన్ని వినియోగించుకున్నారు. మతం స్త్రీ చదువుకుంటే మగవాడి ఆయుష్షు తగ్గిపోతుంటే చెడిపోతుందని ఆంక్షలు పెట్టింది. మతం కట్టు బొట్టు అమలు జరిపి ఆడదాన్ని అజ్ఞానాంధ కారంలో ఉంచింది. అయినా ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలు ఈ మూఢవిశ్వాసాలను, మంత్రాలనే నమ్ముతుంటారు. వీరి అమాయకత్వాన్ని ఆసరాగాచేసుకుని గ్రామాధికారులు, పూజారులు ఉన్నత వర్గాలవారందరూ కలిసి వారి పబ్బంగడుపుకుంటుంటారు. గుళ్ళ కోనేటిలో మునిగి ఒంటిపొర చీరకట్టుకొని ఆడవాళ్ళు ధ్వజస్తంభంచుట్టూ పొర్లుదండాలు పెట్టుకుంటే పిల్లలు కలుగుతారని ఒక మూఢ విశ్వాసం. తరువాత శివునిగుడిలో కెళ్ళి లింగపూజ చేసి పూజారిచేత నే కడుపున ఒక కాయకాస్తుంది అన్నమాటపై విశ్వాసముంచుతారే తప్ప మగవారు తమని డాక్టరు పరీక్షించడానికి మాత్రం ఒప్పుకోరు.

మామగారి ఆజ్ఞప్రకారం జీతగానితోకలిసి జాతరకు బయలుదేరుతుందిరాధ. జీతగాడు రంగడు రాధలసంభాషణలో కలలప్రస్తావన వస్తుంది. రాధ దృష్టిరంగడి దండె రెక్కకున్న తాయెత్తుపై పడుతుంది. తాయెత్తు ఎందుకు కట్టుకున్నావన్నదానికి సమాధానంగా కలలు పడకుండా ఉండటానికని సమాధానమిస్తాడు,. కలలుపడితే మనిషి ఒకడై పోతాడట` అన్న రంగడి అజ్ఞానానికి జాలేస్తుంది.

ఫ్రాయిడ్ సిద్ధాంత ప్రకారం కలలకీ మనుషుల అంతరంగాలకీ సంబంధం ఉంది. కలలద్వారా మానవ మనస్తత్వాన్ని విశ్లేషించవచ్చు ఈ కలలనుగురించి " కొంతమంది మనస్తత్వ శాస్త్రవేత్తలు వ్యక్తులబాహ్య ప్రవర్తనను పరిశీలిస్తారు. మరికొంతమంది మన అంతరంగంలో ఎలాంటి అంతః సంఘర్షణలు జరుగుతున్నాయో బాహ్య లోకంలోని వాస్తవికతలను తమలోని బలహీనతలను వ్యక్తులు ఏవిధంగా గుర్తించలేక పోతున్నారో చెబుతారు."[24] (పేజీ - 19) కలలు ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతూ "తీరని కోరికలు అన్నీ కలల్లో కనిపిస్తవి" అన్న రాధ మాటలు ఫ్రాయిడ్ సిద్ధాంతానికి చాలా సమీపంలో ఉన్నాయి. ఫ్రాయిడ్ వంటి మనో విశ్లేషణ శాస్త్రజ్ఞులు స్వప్నములు వ్యక్తియొక్క వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయని, అవి అర్థవంతాలని భావించారు.

"At all events dreams highly individualized products of the entire personality"[25].

హిందు తత్వంలో కూడా స్వప్నమునకు ప్రాముఖ్యం ఇయ్యబడింది. వ్యక్తియొక్క చేతనమువలె మనసు స్వప్నావస్థలో చలించటం గమనించాల్సిన విషయం. "ఆ తాయెత్తును కట్టుకొని ఆడోళ్ళను ముట్టుకుంటే ఆ తాయెత్తు మహిమ ఉండదని చెప్పిన రంగడి మాటలకీ, వాడి అమాయకత్వానికి రాధ నవ్వుకుంటుంది." విప్పుకునే మొగ్గల్లో ఏవేవో అందాలు దాగున్నట్టు, మూసుకున్న కళ్ళల్లో 'ఏవేవో తీరని కోరికలు" అన్న రచయిత రాధ పాత్ర పరిస్థితిని బట్టి ఆమెయొక్క మనో విశ్లేషణ మనకు అర్థమౌతుంది. శివుని గుడిలో కూర్చున్న పూజారి ఒక్కొక్క స్తుకి నూనె దీపంవెలుతురులో ఆమెనుదుట అడ్డంగా విభూతి రుద్ది,

శివలింగందగ్గరి మల్లెపూలు తీసుకుని ఒకటి నోటోపెట్టి, ఓ చేతో నోరుమూసి మరో చేతో బొడ్డుదగ్గరి చీరను క్రిందికి పెట్టి బొడ్డు ఓ పువ్వునిచి ' తప్పక నీ కడుపున ఈ పువ్వు కాయకాస్తుంది ' అంటూ తలనుండి మొలవరకు నిమురుతాడు.

'' మేలిమి బంగారమ్మైనా రమ్మంతైనా రాగి కలిస్తేనే ఒక అందం '' అన్న మాటను ఒక శాసనంలాగా చెప్తుతూ ఇతరులకు వినిపించకుండా ఇంకా ఏదో అంటూ కను సైగ చేసాడు. తర తరాలనుండి వస్తున్న ఈ తంతుని ఆ ఊరిపెద్దలు అక్కడి పూజార్లు కాపాడుతూ వస్తున్నారు. ఈ తంతంతా రాధకు అశ్చర్యాన్ని కలిగిస్తుంది. తడిసిన ఒంటి పొరచీరల తాను నగ్నంగా ఉన్నట్టు పూజార్ల చూపులద్వారా తెలుసుకొని వళ్ళు జలద రిస్తుంది. ఈ రకంగా జాతరను పూర్తి చేసుకొని ఇంటికి వస్తుంది రాధ, చాకలి మంగమ్మ ఉతికిన చీరలు రాధకిస్తూ చీర పోగులు లేచినాయని చెప్తుంది. జాతరకు పోయినప్పుడు పట్టు చీరతో స్నానం చేయ్యడం మూలాన్న చీరపోగులు లేచినాయోమోనన్న రాధ సమాధానం విని మంగమ్మ నవ్వుతుంది. మంగమ్మ నవ్వుకు రాధ కారణం అడిగి నప్పుడు మనిషికి పిల్లలయ్యేపాలు ఉండాలెగాని మొగోనిలోపల ఇతనం ఉండాలెగాని దేవునిదగ్గరికి పోనవసరం లేదని చెప్తుంది. అటువంటప్పుడు మంగి జాతరకు ఎందుకు పెళ్ళిందోనని రాధ అడుగుతుంది. దానికి సమాధానంగా జాతరపేరుతో తనకూ తన బావకు మధ్య సంబంధాన్ని చెప్తుంది మంగమ్మ. వీరిద్దరి సంభాషణలో వర్గవైషమ్యంగాని వర్గ విరోధంగానిలేదు. భూస్వామి కోడలు చాకలి మంగమ్మ అన్న భేదంలేకుండా ఇద్దరూ కష్ట సుఖాలు చెప్పుకునే ఆడవాళ్ళలా కనిపిస్తారు. రాధమ్మకు భూస్వామి భార్య, భూస్వామి

కోడలుగా సేటస్ తప్ప మరింకే సేటస్ లేదు. అందువల్లనే వాళ్ళిద్దరూ పూజార్ని చేసే మాయను చాలా ఓపెన్‌గా చెప్పుకుంటారు. వెంటనే రాధకు జాతరలో జరిగిన దృశ్యాలు గుర్తుకు వస్తుంటాయి. ఆ రోజు పూజారి తనతో మాట్లాడుతూ మాట్లాడుతూ ఆలయ గోడలపై శృంగార దృశ్యాలను చూపిస్తూ, హరికథలో చెప్పిన శ్రీకృష్ణుని చేష్టలను గుర్తు చేసాడు. 'ఏ కార్యంవెనుక ఏ పరమార్థం దాగుందో'నంటూ గుడిలోంచి ఒక కొబ్బరి కాయ తెచ్చి ఆమె చేతిలోపెడుతూ మన్మథపూజ చేయిస్తానంటాడు. మన్మథపూజపేరుతో ఆమెను సాధీనపరచుకుంటాడు. పిల్లలుకావాలన్న రాధ అవసరం మీదపూజారివల విసిరాడు. ఇతరుల అవసరాన్ని గుర్తించి మనిషి భయాన్ని సృష్టిస్తాడు. ఆ భయాన్నే దేవునిపేరుచెప్పి అడ్డుపెడ్తూ తన అవసరాలను తీర్చుకుంటాడు.

రాధకు కడుపు పండిందని అందరూ సంతోషిస్తుంటారు. పిలగాడు రంగడు కూడా తన సంతోషాన్ని వ్యక్తంచేస్తూ, మంత్రాల్లో ఎంత మాయ ఉంది అంటూ తాను జాతరలో ఒక ఆడదానితో కలిసి ఉండగానే తాయిత్తు మాయమయిందని చెప్పాడు. రంగడిమాటలకు రాధకు జాలీ, నవ్వు రెండూ కలుగుతాయి. ఆ తాయిత్తు ఆడదాన్ని తగలంగానే పోలేదని రంగడు నిద్రలో ఉండగానే తానే రెక్కనుండి తీసానని చెప్తూ, కప్పుడం కప్పుపైనున్న తాయితను తీసి చూపిస్తుంది. రంగనికి కూడా మోసం తెలిసి కోయదొరవాని పూట గడపుకోవడానికి అబద్ధం చెప్పిందని గ్రహిస్తాడు.

మూఢనమ్మకాలు మనిషిని గుడ్డివాణ్ణి చేస్తున్నందుకు వాటిని ప్రచారంచేసే వాళ్ళమీద కోపంతెచ్చుకుంటూ మంగిమాటలు మననంచేసుకుంది. అంతామాయ,

బతుకేమాయె, సంసారంమాయె, పిల్లలుమాయె, అను బట్టలుశికే మంగి మాటలే జీవిత సత్యాలు.

ఆడబాపలు:-

ఈ తెలంగాణా నవలలు ఆ ప్రాంతపు దురాచారాన్నే గాక వెట్టి, బేగారి మొదలైన కట్టుబాట్లతో పాటు ఆడబాపలనుదురాచారాన్నికూడా చక్కగా చిత్రిస్తాయి. ఇది ఒక గౌరవమైన దాస్యం రెడ్డిగారి భవంతిని, అంతఃపురాన్ని 'గడీ' అని పిలుస్తుండేవారు. ఆ అంతఃపురానికి వచ్చే అతిథులకు ఆడబాప అనుభవించగలిగేవిలాస వస్తువుగా ఉంటుంది. అందరికీ అణిగిమణిగి ఉంటూ ఆట బొమ్మలా తయారౌతుంది. ఆమె ఇష్టాయిష్టాలతో పని లేకుండా రసంతాగి తొక్కను పడేసినట్లు వేస్తుంటారు. దొరల జల్సా ఖుషీలకుద్దేశింపబడిన ఆడబాప బతుకు నీచంగా ఉండేది. వ్యభిచారం, బానిసత్వం, ఈ రెండూ ఆ ప్రాంతంలో స్వైరవిహారం చేసాయని ఈ నవలల వల్ల వ్యక్తమౌతుంది. ఈ ఫ్యూడల్ వ్యవస్థలో ఇతరస్త్రీలను ఉంపుడుకత్తెలుగా ఉంచుకోవడం ఒక రీతి. ఆ నాటి సమాజంలో ఈ నీతి వివాహితులైన స్త్రీలకు కూడా వర్తించింది. 'గంగు' నవలాప్రారంభంలోనే జగ్గయ్యదొర అంతమ్మను చూసిన విధానం రచయిత చిత్రీకరించాడు. నవలప్రారంభంలో జగ్గయ్యదొరను చూసి బెదిరిపోయిన అంతమ్మ తోవలో వదిలేసిన బొక్కెనను దొర పిల్లవానితో ఇంటికి పంపిస్తే ఆ పిల్లవాడు ఆ సంగతి ఊరంతా చెప్పి నప్పుడు జనమంతా ఆ ఇంటిని వింతగా చూస్తూ పోయారు. దాంతో అంతమ్మ తనకవమానం జరిగిందని బాధపడింది. రచయిత అంతమ్మను ఒక ఆలోచింపచేసే వ్యక్తిగా మనముందుంచాడు. అవమానం జరిగినప్పుడు

ఏడుస్తూ కూర్చునే సాధారణ స్త్రీగా కాక ఆ కన్నీళ్ళలో నిప్పులను మెరిపించిన స్త్రీ అంతమ్మ. తనకు ఎదురైన క్లిష్ట పరిస్థితులలో ఆమె భర్త తాత్కాలికంగానైనా దొరప్రభావానికి లొంగి పోయే సమయంలో అతనికి వివేకాన్ని కలిగించి అతనిలో వ్యక్తిత్వాన్ని నిలబెట్టిన స్త్రీగా ఈ నవలలో కన్పిస్తుంది. భర్త నాగభూషణంతో ' ఈ ఊళ్ళో అందమైన ఆడది ఆడదిగా బ్రతకడం కష్టం అంటుంది. (పే - 19) జగ్గయ్య దొర అంతమ్మ కూతురిని గంగమ్మ నెత్తుకొని ముద్దుపెట్టుకుంటూ అంతమ్మను ముద్దుపెట్టుకోవాలనే కాంక్షను వ్యక్తం చేస్తాడు. ఆ ఘాతుకాన్ని ఇంటికి తెచ్చుకున్నప్పుడల్లా అంతమ్మ ఆవేశంతో వణికి పోతుంది.' జగ్గయ్యదొర కంటబడిన స్త్రీ ఎవరూ నేటివరకూ అతని చెరనుండి విడిపోలేదు. కాని అలా విడిపోయి ఆ దంపతులు గ్రామాంతరంపోయి కష్టాలను కొని తెచ్చుకున్నారు. తనను తాను కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నంలో వారు జీవితంలో ఆర్థికంగా నష్టపోయారు. అంతమ్మపట్టు వల్ల దొరసాని సాయంవల్ల నాగభూషణం షావుకారినుండి పట్నం వచ్చి ప్రామిసరీ నోటు వ్రాసి ఇవ్వడం తప్పించుకున్నాడు. దొర అక్రమంగా తనధాన్యాన్ని కుప్పగొట్టించుకొంటే ఏమీ చేయలేక పోయాడు.

తన ఇంట్లో దొర తనయేయిస్తూ కూడా మారు మాట్లాడలేదు. అంతమ్మ ఊళ్ళో ఉండి ఇదంతా చూస్తూ బతుకమ్మ పాటలూ, దంపుడుపాటలు పాడుతూ ఇతరులకునేర్పి పాడియడంలో శ్రద్ధతీసుకుంటుంది. జగ్గయ్యదొర కన్నుపడ్డ నాగభూషణం భార్య అంతమ్మ అతని చేజిక్కకుండా ఆమె భర్తతో గాయపడిన తనమనసును విప్పిచెబుతుంది. ఆర్థికంగా చాలా నష్టపోయినా ఎంతో ధైర్యంతో ఆ గ్రామంనుంచే మకాంమార్చేపరిణామం జరిగింది.

లేకుంటే ఆమె కూడా మరొక ఆడబాపగా జగ్గయ్య ఇంట జీవనం గడపవలసి వచ్చేది. ఇదే నవలలో రచయిత పరస్త్రీల విషయంలో దొరల నీతి ప్రభావం వాళ్ళ స్త్రీలపైన కూడా ఉంటుందని చెబుతాడు. ఈ దొరల పెళ్ళాల జీవితాలు పంజరాలో చిలకలాంటివి. వీళ్ళకాక ప్రత్యేకత లేకుండా తమకున్న హోదాను ఆర్థికమైన దర్పాన్ని చూసుకొని మాత్రమే తృప్తిపడతారు. వ్యక్తిగతంగా ఆలోచనలూ, కోర్కెలూ కల మానవులుగా బ్రతకరు. వ్యక్తిత్వం అసలే ఉండదు. దీనికి ఉదాహరణగా జగ్గయ్య దొరభార్య రత్నమ్మదొరసానిని చెప్పుకోవచ్చు. వీరు భర్తలపట్ల విముఖత కలిగి ఉండటంతో పాటు పంజరంలాంటి జీవితం వల్ల ఇతర పురుషులను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తారు. ఈ భూస్వాముల ఇళ్ళల్లో ఘోషాను పాటించడం వల్ల పురుషులు చాలా తక్కువగా ఇండ్లలోకి రావడం జరుగుతుంది. తప్పని పరిస్థితులలో పాలేర్లు, ఇతరులు వస్తుంటారు. అటువంటి వాళ్ళల్లో ఒకడైన నాగభూషణంతో రత్నమ్మ అక్రమసంబంధాన్ని ఏర్పరుచుకుంటుంది. అతడు తన భర్తకు శత్రువైపోయాక కూడా అతనిపైన వ్యామోహాన్ని ఆకర్షణని తొలగించుకోలేదు. నాగభూషణంపైన అనవసరంగా కోపం ప్రదర్శించే జగ్గయ్యమీద రత్నమ్మకు జాలి, సానుభూతి కలుగవు. తన భర్తముందు నాగభూషణం గెలుపు రత్నమ్మకు ఒక అవ్యక్తమైన ఆనందాన్నిస్తుంది. అతడు ఆంధ్రమహాసభలో చేరి దొరకు పూర్తి శత్రువైపోయాక కూడా అతనిపై వ్యామోహాన్ని, ఆకర్షణని తొలగించుకోలేకపోయింది. ఊళ్ళోకి కొత్త కోడలు ఎవరైనా వచ్చిందంటే ఆమెను పక్కలోకి తెచ్చుకునే మార్గాల కోసం దొరలెంతో శ్రమపడతారు. ఆ సంఘంలో ఆడదాని విలువ పక్కవరకే. కనుకనే అంతమ్మ వంటి స్త్రీలు కుమిలిపోయే వారు. తాముగా

పొందే సుఖాలను పొందకుండా తమకళ్ళ ముందో చెవులముందో ఇతర స్త్రీల పట్ల తమ భర్తలు మోజు పడటం చూసి, తమ సంతానం కూడా అలాగే ప్రవర్తించడం చూసి వారి మనసులపై ఒక రకమైన గాఢ ప్రభావాన్ని చూపుతుంది. అందుకే వారు ఇతర పురుషులతో సంపర్కం పెట్టుకొనేందుకు ఉబలాట పడుతుంటారు. అందుకే రత్నమ్మ తన కొడుకు దగ్గర నాగభూషణాన్ని ప్రశంసిస్తూ, గుమస్తా లక్ష్మయ్య ఎడల వెకలిగా ప్రవర్తించిన తీరులో స్త్రీ సహజమైన వాంఛలను ఆకాంక్షలను నిర్లక్ష్యంచేసిన తమ భర్తల అహంకారం పట్ల నిరసనని తెలియజేస్తారు. రచయిత ఈ పాత్రలో! ఈ గొలుసు దొరసానికే తగింది. వారికి తగ్గదే. వెతికి వెతికి తెచ్చాను, అంటాడు నాగభూషణం. కాని జగ్గయ్యకి ఆ గొలుసునుచూడగానే నాగభూషణం భార్య అంతమ్మ గుర్తుకు వచ్చి మనసులో అంతమ్మకు తగ్గట్టు అనుకుంటాడు పైకి అనలేక. కాని నాగభూషణం మాత్రం రత్నమ్మ కు తగ్గట్టుందని అనేశాడు. దాంతో అంతమ్మ సౌందర్యం తనని ఆకర్షించినట్ట తన భార్య సౌందర్యం నాగభూషణాన్ని ఆకర్షించ లేదుకదా అని మనస్సు చివుక్కుమనేలా బాధ పడతాడు. వెంబడే అంతటి గుండెలా మామూలు కంసాలి వాడికి ' అని ధైర్యం తెచ్చుకుంటాడు. వీరిద్దరి అభిమానాన్ని రచయిత కొన్నిచోట్ల భావగర్భితంగా చెబుతాడు. "దొరతోటకు పోయిన సమయంలో రత్నమ్మ కొంటెగా నాగభూషణాన్ని చూస్తూ మేడ మెట్లెక్క సాగింది. నాగభూషణం కూడా వెంట వెళ్ళాడు'' ( పేజి - 26 ) పూలమాలతో నిండి ఉన్న అతని వీపుపొన్ని చూడటంతోనే రత్నమ్మ ఉలిక్కిపడినట్టు బెదిరిపెంటనే తేరుకుంది. నాగభూషణం ఇంటి వైపు ఆమె దృష్టిమళ్ళింది.

దొరప్రవర్తన వల్ల తనలో కలిగిన మానసిక బాధను అంతమ్మ నాగభూషణంతో
చెప్తుంటే నాగభూషణం నగలపని తనాన్ని బంగారం నాణ్యంచేసే శక్తిని గురించి మెచ్చుకుంటూ
రత్తమ్మ జగ్గయ్యతో సంతోషంగా చెప్తుంది. ఈ నలుగురి విలోమ అనులోమ సంబంధాలను
రచయిత మర్మగర్భమైన భావాలతో వెల్లడించారు. జగ్గయ్యదొర బంగారు గొలుసును
అంతమ్మకిచ్చి తన పథకాన్ని నెరవేర్చుకోవాలనుకున్నాడు. కాని ఫలితం దక్కలేదు. జగ్గయ్య
దొరకు అంతమ్మ మీద కన్నుపడితే రత్తమ్మకు నాగభూషణం మీద మనసు పడింది. అందుకే
తృణప్రాయంగా రత్తమ్మ నాగభూషణానికి ఆ గొలుసును ధారాదత్తంచేసింది. ఇటువంటి
సంఘటనలు దొరల ఇళ్ళల్లో ' పతి ' గతిలేక పడే అవస్థలో దొరసానుల తప్పనిసరి ఇక్కట్లు.
ఈ నవలలో రత్తమ్మ తన మాటలచేత ఆనాటి ఫ్యూడల్ విధానాన్ని నిరసించేతీరు దొరసానుల
దయనీయమైన అసహాయమైన జీవితం ఈ పాత్రలో కనిపిస్తుంది.

ప్రతి దొర ఇంట్లోను ఆడ బాపలుగా ఉంపుడుగత్తెలుగా జీవితాన్ని గడుపుతున్న
స్త్రీలు తప్పనిసరిగా దర్శనమిస్తారు. వీళ్ళ జీవితాలు విచిత్రమైన కథాసంఘటనలతో నిండి
ఉంటాయి. ఏ ఇంటికి కోడళ్ళై అందరిలా సంసార జీవితం గడపాలనుకుంటూకమ్మని
కలలుకన్న స్త్రీలు వీరు. కాని పుట్టింటి దారిద్ర్యానికి దొరల అహంకారానికి వారి
శారీరక అవసరాలకు బలియై పెండ్లిండ్లులేక దాసీ భార్యలవలె దొరల ఇండ్లల్లో తమ
జీవితాన్ని గడుపుతుంటారు. ఈ దొరలు సంతానంకలుగకుండా తగిన మందులు ఇస్తూ
శాశ్వతంగా గొడ్రాళ్ళుగావడానికి బలవంతంగామందులు తినిపిస్తుంటారు. ఈ ఆడ బాపల
జీవితాలే రహస్య నిలయాలు. దొరల ఇళ్ళల్లో వీరికి తెలియని రహస్యాలంటూ ఉండవు.

ఏ విధమైన ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోగా దొరలకు తమ భార్యలేమైనా శారీరక సుఖాల నిస్తూ, దాసీలకంటే నికృష్టంగా జీవనం గడుపుతున్న ఈ ఆడబాప దాసీలుచేసే చాకిరి జీవితాంతం వెట్టిచాకిరేయే. దొరలకెంతకీ ఇంపుసొంపులుగా కనబడిన స్త్రీలంతా వారి వశగతాలే. శీలమెడగొట్టబడిన స్త్రీలుగా కుక్కలుతాకిన విస్తర్లుగా వీరు జీవితాలు గడుపుతుంటారు. ఏ ఇంట్లో ఎంత మంది ఆడబాపలూ మగబాపలుంటే ఆ దొరల వైశాచిక కృత్యాలు అంతహెచ్చుగా పరిశీలించుకోవాలి. ఇటువంటి వారి సంఖ్య ఆనాటి వారి హోదా, స్థాయికి గుర్తింపుగా భావించిన కాలమది.

దాశరథి రంగాచార్యగారు రచించిన 'చిల్లరదేవుళ్ళు'లో వనజ దొర గడీలో జీవితాన్నీడుస్తున్న ఒక ఆడబాప. వనజ పుట్టిందీ పెరిగిందీ దొర గడీలోనే. ఆ గడీనివదిలి ఎన్నోసార్లు పారిపోదామనుకుంది. వనజ తల్లిని దొర ఉంచుకుంటాడు. వారిద్దరికే పుట్టిన బిడ్డ వనజ. మొట్టమొదటిసారితనను దొరలగదిలోకి దొర్సాని పంపించినప్పుడు తన తల్లి కళ్ళల్లో నీళ్ళు నిండటం చూసింది. ఆమె కూడా తనవలెనే నిస్సహాయురాలని తలచి ఆ జీవితాన్ని అలవాటు చేసుకుంటుంది. అటువంటి జీవితం గడుపుతున్న సమయంలో సారంగపాణి మాటలు శరీరానికి కాకుండా గుండెకు గిలిగింతలు పెట్టినట్లనిపిస్తుంది. యంత్రంలా, ఆట బొమ్మలా అందరికీ లొంగిన తనకు సిగ్గెప్పుడో పోయింది మొదటి రాత్రితో. ఇన్ని రోజులూ ఆడదాన్ని పళ్ళరసంలాగా పాయసంలాగా సారాయిలాగా తాగేవాళ్ళు మగవాళ్ళు అన్న అభిప్రాయంలో ఉన్నవనజకి సారంగపాణి క్రొత్త అనుభూతిని కలిగిస్తాడు. కాని తాను దాసి, ఆడబాప! జంతువును అమ్మినట్టు, తనను, తనతల్లిని ఈ ఆచారాలు అమ్మివేసాయి. వేశ్యకన్నా కడుహీనమైన స్థితిలో దొరకు బానిసగా

వనజ తన బతుకును ఈడుస్తుంది. తనలాగే ఈ గడీలో సరళ, విమల, ప్రమీల, జీవిస్తున్నారు తనలాంటి గుండెలేని జీవితాన్ని కోరి తెచ్చుకునేవాళ్ళు తక్కువ. కాని సారంగపాణి రాకతో తన రాతి గుండెలో జీవం వచ్చింది. దొరతో చెప్పివెళ్ళాలనుకుందామని అనుకుంది. అతని వక్షంలో తలదాచుకోవాలన్న ఆనందంతో తబ్బిబ్బైంది. తనకొక భర్త ఉంటాడని అతనితో జంటగా అందరికీ కనిపించొచ్చుని ఉబ్బిపోయింది. తన జరిగిపోయిన జీవితాన్నంత సారంగపాణికి చెప్తుంది.

"ఆ వ్యవస్థలో అధికారుల పెత్తందారుల క్రూరత్వానికి, కీచకత్వానికి అతి సులభంగా బలి కాగలిగింది స్త్రీలు. నవలలో ఈ విషయంతో పాటు అధ్యాత్మిక మానభంగం అనతగిన బలవంతపు మతంమార్పిడి ప్రధానంగా చిత్రించబడ్డాయి."[26]

స్త్రీల విషయంలో ఆ దొరలు ఎంత నీచత్వానికైన పాల్పడేవారు. ప్రేమ, పెళ్ళి వంటి స్త్రీ, పురుష సంబంధాలు - మానవీయ సంబంధాలు కలుషితం చేయబడ్డాయి. 'చిల్లరదేవుళ్ళు' నవలలో వనజ తల్లి దొర దాహానికి ఎర అయ్యింది. పెళ్ళై కొత్తగా అత్తగారింటికి వెళ్ళుతున్న కొత్త పెళ్ళి కూతుర్ని భర్త చూస్తుండగనే గడిలోపలికి లాక్కుపోయాడు దొర. ఆ భర్త దొర కాళ్ళ మీద పడి ఏడ్చిన లాభం లేకపోయింది. దొర ఆ రకంగ భార్య, భర్తలను దూరం చేశాడు. మొగడు ఏడ్చి ఏడ్చి పెళ్ళిపోయాడు. భార్య గడిలో ఆడబాప అయ్యింది. ఆ ఆడబాప కూతురు వనజ. దొరకు పుట్టి మరో ఆడబాప అయ్యింది. గుండెలేని జీవితాన్ని గడుపుతూ తమ శరీరాన్ని యంత్రాలాగా అర్పిస్తూ ఉంటారు. మనసుకు అన్నీ గాయాలే. నాశనం చేయబడ్డ వాళ్ళ మనస్సులో ఎంత

అగ్గి రగులుతూ ఉండేదో వనజ పాత్రద్వారా చెప్పించారు రచయిత. "వనజదేశ్‌ముఖ్‌గారి గడిలో ఆడబాప. తల్లి యవ్వనం దేశ్‌ముఖ్‌గారిపౌరుషానికి అంకితమైతే, తన యవ్వనం ఆ గడికి వచ్చిపోయే దొరబాబులకంతా పడక కావాల్సివచ్చింది. దేశ్‌ముఖ్ పుత్రిక మంజరికీ, వనజకూ ఆకారంలో ముఖ్యంగా కళ్ళలో ఒకే పోలికలున్నాయి. ఉండవా మరి? అలాంటి వనజ లెందరో ఉన్నారు. ఒకే రక్తాన్ని పంచుకున్న ఇద్దరు వ్యక్తులలో ఒకతి చిన్న దొరసాని అయింది. మరో వ్యక్తి ఆడబాప అయ్యింది. ఇలాంటి సత్యాలను చాటిచెప్పడానికి వచ్చిన రచయిత నేటి సమాజంలో రావల్సిన మార్పును తీసుకురాగలడు. ఆస్తి, అధికారం వారసత్వంగా సంక్రమించె పరిసరాలలో నీతి కొలెత్తు వెక్కిరించే వెకిలి చేష్టలను స్పష్టంగా చూపగలిగాడు రచయిత'' అని ముకురాల రామారెడ్డిగారు వనజ పాత్రను ఆ పాత్రను మలిచిన రచయితను విశ్లేషించారు.[27]

కరణాలు కూడా వేరకేమీ తీసిపోరు. కరణం వెంకటాప్ ప్రాణాలు తీసి దానాలు చేసే దాతృత్వం కలవాడు. ఇతడు" Personification of deceit and wickedness."[28]

గౌండ్ల వీరిగాడు పెండ్లి చేసుకొని భార్యతో దండంపెట్టడానికి వచ్చాడు. పుల్లి అందం చూసి కరణానికి కన్ను కుట్టింది. అది కూడా కరణానికి లొంగిపోతుంది. వీరిగాడు ఎప్పటికైనా తనకు అటంకమే అని ఆలోచించి కరణం వాణ్ణి చంపి పాతిపెట్టించాడు. అది చూసిన కరణం భార్యకు మతి చలించింది. సంగతి ఊర్లో అందరికి తెలిసినా నోరెత్తే

ధైర్యం ఎవరికి లేదు. ఆడది అంటే ఆటవస్తువు అని అతని అనుభవం. ఆడదానికి హృదయం ఉంటుందని అతనికి తెలియదు. అసలు ఆడది జంగమం అని కూడా తెలిదేమో! (పేజీ-172) అలాగే ఇంకో కుమ్మరి మల్లి, ఇలా ఎందరెందరి జీవితాల్లో! నవల చివరలో దొర కూతురు మంజరి సారంగపాణిని ప్రేమిస్తుందని తెలుసుకొని వత్తిడారం, దాస్యంలో పుట్టిన తన జీవితాన్ని చూసి సారంగపాణి తనను ఒక విలాస వస్తువు భావించక ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఇవ్వడంతో అతనిపై ప్రేమను సోదర ప్రేమగా మార్చుకుంటుంది. (పేజీ-138, 139)

ఇక్కడ కూడ రచయిత వనజ పాత్రకు న్యాయం చేకూర్చు లేకపోయారు. రెడ్డి, సారంగపాణి వనజల పెళ్ళి చేస్తానంటే సరే అని ఊరుకుంటాడే తప్ప వారిద్దరి మధ్య సోదర ప్రేమ ఉన్నట్లు చెప్పలేకపోయింది. దానికి కారణం ఆడబాపగా బతకాల్సివస్తుందని జవాబిస్తుంది. పాణి వనజను ప్రేమిస్తున్నాడని అనుమానంతో మంజరి వనజపై ద్వేషం పెంచుకుంటుంది. దాసీది తన కులుకులతో అతన్ని మరిపిస్తుందని, తాను దేశ్‌ముఖ్ కూతురు కావడం వల్ల ప్రేమించానని చెప్పలేని తన అశక్తతని నిందించుకుంటూ వనజపై అసహ్యం పెంచుకుంటుంది. మంజరి దు:ఖానికి కారణం వనజ అని అనుమానించి రెడ్డి కోపంతో వనజను చావబాదుతాడు. పాణి వనజకు అడ్డం వస్తాడు. సారంగపాణి ఇంట్లోంచి వెళ్ళిపోయినపుడు తన సోదర ప్రేమను మంజరికి చెప్తుంది. "నిన్ను తెలుసుకోలేదు, నేవు పాణిని ప్రేమిస్తున్నావని అనుకున్న నాకు అడ్డం వస్తున్నావనుకున్న. ఆ కోపంతోనే పెంపమీద కొట్టించిన." అన్న మంజరి మాటలు భూస్వామ్య మనస్తత్వాన్ని సూచిస్తాయి. వీళ్ళకెవరిపైనైన కోపం వచ్చిన అకారణంగా తమ ఇంట్లో పనిచేసే వాళ్ళను, దాసీలను శిక్షలకు గురిచేస్తుంటారు.

సంతోషమైనపుడు ఇనాములు తీసుకుంటూ, ఆగ్రహామైనపుడు తన్నులు తింటూ విశ్వాస పాత్రమైన కుక్కల వంటి జీవితాల్ని గడుపుతుంటారు ఈ గడీలోని ఆడబాపలు.

ఇటువంటి జీవితాన్నే గడుపుతున్న మరొస్త్రీ గంగు నవలలో నేలపేది. ఈమె మిడ్డిమెట్ల గ్రామం వెంకటావు దొర అవసరానికి గుర్రెపుడ్డీంటిదారి ద్వారవల్ల పెళ్ళి పిల్లలులేక ఆడబాపగా దాసిజీవితంగడుపుతుంది. దొరకూతురు సుజాతను చూస్తూ అదే వయసులో ఒకప్పుడు తానూ ఒక ఇంటికి కోడలు నౌతానని తోటి వయసు వారిని తలచుకొని ఊహించింది. తాను దాసీగామారినప్పటినుండి కలిగిన అభివాదాలు ఆమె కళ్ళల్లో మెదిలాయి.'' మొదటి సారిగా నెలతప్పినప్పుడు దిగతాగడానికి వెంకటావు చేయించిన ప్రయత్నం అప్పుడు ఆరోగ్యం దెబ్బతిని పడ్డ అవస్థలు తరువాత శాశ్వతంగా గొడ్రాలు కావడానికి తినిపించిన మందులు అన్నీ శూలాలతో పొడిచినట్లు జ్ఞాపకమొచ్చింది. రెండు కన్నీటి చుక్కలు వదిలింది... `` ఆ నాటి నుంచి సుజాతను తల్లిలా అభిమానంతో కాపాడుకుంటుంది. మీనాక్షి అనేపేరుతో ఈమెనే రచయితప్రస్తావించడం జరిగింది.

ఒకసారి సుజాతకి రహస్యంగా ఉత్తరాన్ని ఇస్తున్నప్పుడు తల్లి చూస్తుంది. వెంటనే సంగతేంటో తెలుసుకోకుండా నేలపేదిమీదపడి సిగపట్టిరెండు చెంపల్నీ వాయిస్తుంది. అంతేకాకుండా నేలపేదిని పొరకతో కొట్టుకుంటూ మేడమెక్కి తీసుకుపోతుంది." నా ఇల్లును దాసీకొంపగాచేద్దామనుకుంటున్నావే? ఉండు దొర రానీ నీపని ఏమౌతుందో. నెత్తిం గొరిగించి గాడిద మీద ఎక్కించి నల్లరితో నోట్లో ఉమ్మేయిస్తా లమ్మీ. ముట్టుపీన ముండకు ఇవేంబుద్ధులే? నా ఇంటికి నిప్పుపెట్టాలని చూస్తున్నావే `` అంటూ నేలపేదిని

బడి బలంగా ఒక తన్ను తన్నింది. అంతటితో తృప్తిపడక మూలనున్న పందిరిమంచంకోటి తీసుకొని బలంగా నడుముమీద కొడుతుంది. సుజాతకు పిలబోయేసూ తల్లి "ఈ దొంగ ముండను తోడుపేసుకున్నవు, అది బరితెగినముండ, గౌరవమర్యాదలంటే ఏమిటో ఎరుగని ముండ" అంటూ చీదరించుకుంటుంది. ఈ నీలవేణి సుజాతకు పత్రికల సమాచారాన్ని అందించే బాధ్యత తీసుకుంటుంది. మద్దిమొట్ల గ్రామంలో ఆంధ్రమహాసభ కార్యకలాపాల్ని చూస్తూ ప్రజాశక్తి పత్రిక భూమి, జంగ్, పత్రికలు తెప్పిస్తున్న కోటరామయ్యకు, సుజాతకు మధ్య సమాచారాన్ని అందిస్తూ సుజాతకు ఒక కొరియర్‌గా పనిచేసింది. సుజాత తల్లి జానకమ్మ ఫ్యూడల్ వ్యవస్థలో పుట్టి పెరిగిందే కాబట్టి ఫ్యూడల్ విలువలు, అలవాట్లు ఆమె రక్తంలో జీర్ణించుకుపోయాయి. అందువల్లనే నీలవేణి చేస్తున్న ప్రతిపనిని అనుమానిస్తుంది. భూస్వామ్య వ్యవస్థలో ఆ నాటి స్త్రీలు తమ భర్తలు చేస్తున్నది తప్పని తెలిసినా వాళ్ళముందు నోరు ఎత్తే ధైర్యం లేక ఆ కోపాన్ని, అసూయని ఈ దాసీలపై తీర్చుకుంటారు. ఈ దాసీలను ఏ భోగదృష్టితో చూస్తారో ఆడబాపల్ని ఏకామవాంఛలకోసం ఉన్నారని భావిస్తారో అదే దృష్టితో వారు చేసే ప్రతి పనిని అనుమానిస్తారు. స్త్రీ, పురుషులమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలంటే అవి సెక్సుపరమైనవే అనుకుంటారే తప్ప వేరే రకంగా ఆలోచించరు. దానికి కారణం రాజకీయ ఉత్తరాలు రహస్యంగా ఉంటాయని ఆమెకు అవగాహన లేకపోవడమే. అందుకే నీలవేణి రహస్యంగా ఉత్తరాన్నిచ్చినపుడు మీదపడి తంతుంది. నీలవేణికి తార్చుడు పని తప్ప ఇంకొకటి చేతకాదని వీళ్ళ నమ్మకం. ప్రజలను దోచుకు తింటూ వారి

చెమటను డబ్బుగా చేసికొనే దొరలకు కామవాంఛలు పెరిగేవేకాని, తరిగేవి కావు. ఆ దొరల దాసీలు నలిగి పూలయ్యాక, పిప్పిచేయబడ్డ చెరుకులయ్యాక చేసేది ఈ తార్పుడు పనే వేశ్య దొరలకు, దొరసానులకు ఒకరికి తెలియకుండా ఒకరికి సంబంధ సమావేశాలను ఏర్పరుస్తూనే ఉంటారు.

ఇటువంటి సంఘటనలన్నీ దొరల గడీలల్లో సామాన్యమే కాబట్టి తన కూతురు కూడా నీలవేణి సాంగత్యం వల్ల చెడిపోయిందేమోనని అనుమానించింది. జానకమ్మ నీలవేణిని బరితెగించిన ముండ అని తిట్టింది. నీలవేణిని గర్భవతిని చేసి దిగజారించి శాశ్వతంగా గోడాల్ని చేసి తనకామవాంఛతో ఆడుబానిసగా చేసిన వెంకట్రావ్ గొప్ప మర్యాదకలవాడు. ఆ గడీలోకి వచ్చే ఎందరో దొరల అధికారుల కోరికలకు బలైపోయిన నీలవేణి బరితెగించినముండ! ఈ నీతిలేని వాళ్ళకు ఎదుటి వ్యక్తుల్లో నీతి కనిపించదు. పచ్చకామెర్లకు లోకమంతా పచ్చగా కనిపించినట్లు. గడీలో అవినీతి ప్రపంచాన్ని చూస్తున్న, అనుభవిస్తున్న జానకమ్మ అంతకుమించి ఆలోచించలేకపోయి నూతిలోని కప్పలా బతుకుతుంది. తన ఎదురుగానే నీలవేణి వంటి ఇతర స్త్రీలను భర్త వెంకట్రావ్ అనుభవించటంతో ఎంతో కాలంనుంచి తన గుండెలో అదిమిపెట్టిన అసూయ, కసి ఈ తార్పుడు ఉత్తరంపాకు ద్వారా వెళ్ళగక్కింది. అందుకే పొరకతో గొడ్డును బాదినట్లు బాదుతుంది నీలవేణిని.

సుజాతకు నీలవేణంటే చాలా గౌరవం. 'నావల్ల చావుదెబ్బలు తిన్నా 'వని నీలవేణితో అన్నప్పుడు," ఇదేమున్నేడి, నారాలేగంత, నేచేసిన తప్పు ఆ భగవంతుడు చూస్తునే ఉండు. మాదేంది లేరి, మాది కుక్క బతుకులు కొడుతుపడితిమి ఇంతపడేసుతోకాడిసిమి'' అని

గుడిసెలో నీరు తీసుకుంటూ  సుజాత తో తనదీన గాథనుచెప్పుకొంటుంది· నీలవేణి సుజాత ఔదార్యపు మాటలతో ఉబ్బిపోదు· సుజాత ఎంత ఆప్యాయత కురిపించినా ఈ నరకంనుంచి బయట పడలేనని, దాని వల్ల మరింత కష్టాలేకలుగుతాయని నీలవేణికి తెలుసు·

తమ కామవాంఛలకు ఈ ఆడబాపల్ని వాడుకొని వాళ్ళని దాసీ పుత్రులకే ఇచ్చి వివాహం చేయడం దొరల ఇళ్ళలో రివాజు· ఈ నవలలో మగ, ఆడబాప రాజం, ఈ రాజం నీలవేణి దంపతులని స్పష్టంగా రచయిత చెప్పకపోయిన నవల చివరలో సుజాత మాటలద్వారా ఈ విషయం స్పష్టమౌతుంది· రాజం నీలవేణి  ఇద్దరు సుజాతకు సమాచారం అందిస్తున్న సమయంలో సంఘం వాళ్ళతో పరిచయం ఏర్పరుచుకున్నారు· ఊర్లోకి సంఘం వస్తుందని వాళ్ళు ఎదురు చూసారు· సంఘంతో రహస్య సంబంధం పెట్టుకుంటూ తమ ఊర్లోకి వచ్చిన ఊరేగింపును చూడడానికి ఉత్సాహంగా పరిగెత్తి ఇంటి వాకిట నిలబడుతాడు రాజం· వెంకట్రావ్ జానకమ్మల ముఖాలలో వస్తున్న మార్పును గమనిస్తూ· నీలవేణి నిల్చుంటుంది·

సంఘంతో, లంబాడి రామయ్యతో పరిచయం ఏర్పడిన తర్వాత దొరగడీలో ఆడబాపగా ఉన్న నీలవేణి అదే గడీలో సంఘం ప్రతినిధిగా మారింది· 'నవనీతం' నాగభూషణాలతో సుజాత కలిసి మాట్లాడ్డానికి రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది· సుజాత తల్లి తండ్రులకు కూడా  తెలుపని తన అంతరంగిక విషయాలను కొన్ని పార్టీ రహస్యాలను నీలవేణికి చెప్తుంది· అందుకే నీలవేణి సుజాతను కన్నబిడ్డలా చూసుకుంటుంది· సకల ంపదలను వదిలి వెళ్ళిపోతున్న  ఆమె త్యాగ బుద్ధికి జోహార్లర్పించింది· తనలాంటి

బాధాసర్పద్రష్టుల జీవితాన్ని వెలుగులోకి తేవడానికి సుజాత ప్రయత్నిస్తుందని అర్థం చేసుకుంది. రాజం దొరల సహవాసంలో పుట్టిపెరగడం వల్ల అతను కూడా వ్యసనాలకు లోనయ్యాడు. తాగినప్పుడు భార్యను కొట్టేవాడు మొదట్లో. సంఘంతో పరిచయం ఏర్పడిన తర్వాత రాజం వాటిని మానాడు. ఈ మార్పు పార్టీ వల్ల జరిగింది.

సుజాత పట్నం వెళ్ళిన తర్వాత పార్టీలో చేరిందని, తిరిగి ఇక రాదని చూచాయగా విషయం తెల్సి, జానకమ్మకు నీలవేణిపై అనుమానం పోయింది. పిల్చి గద్దించి అడిగింది. దానితో నీలవేణికి సుజాతకు ఉత్తరం అందియివ్వనప్పటి రోజులు, బావతన్నులు గుర్తుకొచ్చి ఏడిక పోయింది. ఆ రాత్రికి రాత్రే పుట్టింటికి వెళ్ళి గడప కదపటొక్కలేదు. రాజం వెళ్ళి పిలిచినా ఏదో ఒక వంక చెప్పి తోట రామయ్య సహాయంతో ఎక్కడైనా లేచి పోదామంటుంది. అది విన్న రాజంకి మొదట భయమేస్తుంది. నీలవేణి చెప్పింది అర్థంకాక తికమక పడ్డాడు. ఎందుకంటే, తోట రామయ్య సహాయంతో వెళ్ళిపోదామంటే పార్టీ కొరకు పోవడం అని అర్థం. తోట రామయ్య అనుమతితో ఒక రోజు తెల్లవారు జామున నీలవేణి రాజం ఊరు విడిచి వెళ్ళిపోయారు. ఐతే ఒక్క నీలవేణి వల్ల ఈ పని జరిగిందా అంటే కాదు అనే దీనికి జవాబు చెప్పొచ్చు. ఆంధ్రమహాసభ తెచ్చిన సాంఘిక చైతన్యమే తనకు విముక్తి కలిగిస్తుందని తనకు మొదటి నుంచి తెలుసు. నీలవేణి తన జీవితమే కాకుండా సుజాత కూడా పార్టీ జీవితానికి అంకితమైపోవడానికి కూడా సహాయపడింది. నిజానికి సుజాత కొరకు దెబ్బలు కాచి, రహస్యాలు మడుగున పరచి, ఉత్తరాలు, పత్రికలు అందిస్తూ, సుజాతకు తోడు నీడగ వ్యవహరించకపోయినట్లైతే సుజాత పార్టీ జీవితానికి పోయి

ఉండేదికాదు. ఆ రకంగా ఆమెకు పార్టీ జీవితాన్ని ఇచ్చింది నేలవేట. మొట్టమొదట దొరసాని చేతులో తన్నులు తిని తమ బతుకులు కుక్కలవంటివని కొడితే పడివుండే, పెడితే తోకాడించే బతుకులు మావి అని చెప్పుకున్న నేలవేట గడిలోనే ఉండి పార్టీ ప్రతినిధిగా నిలదొక్కుకొని చివరికి హైదరాబాదు పార్టీలో చేరేటంత ఎత్తుకు ఎదిగింది. అందుకే వరవరరావుగారు " ప్రతి చర్యా ఒక నిర్మాణాన్ని చెదరగొడుతుంది. కొత్త నిర్మాణానికి కొత్త చర్యకు దోహదం చేస్తుందని లెనిన్ చెప్పినపుడు దాసీగా, అణకువగా అవసరమైతే దొరాని కాళ్ళమీద పడి సాష్టాంగపడిన నేలవేట గడీలో ఎంతో మెలకువగా వ్యవహరిస్తున్న పార్టీ ప్రతినిధి అని ముందే చెప్పబడింది" అని తన మాటల్లో చెప్పారు.[29] ఈ నవల్లో అంతమ్మ, నేలవేట దొర్జన్యాల నుండి తమను తాము రక్షించుకున్న స్త్రీలుగా రచయిత చిత్రించారు. ఆడ బాపల గురించి ' చిల్లరదేవుళ్ళు ' ' గంగు ' నవలల్లో వివరించటం జరిగింది. అయితే అక్కడ ' ఆడబాప ' లల్లో వారి జీవితాన్ని దొరలు నిరాక్షిణ్యంగా కాలరాచినారన్న అసహాయత, కోపం కన్పిస్తాయి. దొరకు వారిపై ఎలాంటి సానుభూతి వుండదు. ఈ రెండూ పాత్రలకూ విరుద్ధంగా ఒక పాత్ర " జనపదం "లో చెప్పబడింది.

అమృత వాటి ఒక ఆడబాప, అయితే ఈమె ప్రజలతో కూడి దొరను అసహ్యించుకోదు. గ్రామ ప్రజలందరూ దొరపై తిరుగబడినపుడు దొర గడీని వదిలి పట్నం పారిపోతే అమృతవాటి మాత్రం గడీలోనే వుండిపోతుంది. అతనంటే ఆమెకు ప్రాణాలు. ఈమె దొర బలరామయ్య ఎడల నమ్మకాన్ని, కృతజ్ఞతను, తన ఇష్టాన్ని వ్యక్తపరుస్తుంది. నవల మొదట్లోనే అమృత వాటిని పరిచయం చేస్తారు రచయిత, అలర్పు అణగారిపోయి తిరిగి

గ్రామంలో గడీలో కాలుపెట్టిన దొరకు అప్పుడు జరిగిన సంఘటనలన్నీ ఏకరువు పెడుతుంది. పట్నంలో దొరసాని క్షేమాన్ని అడుగుతుంది. తనకు, బలరామయ్యకు పుట్టిన కొడుకు రామయ్యను ఎట్టి పరిస్థితుల్లోను తండ్రికి అడ్డం రాకూడదని కోరుకుంటుంది.

అమృతవాణి ఆడబాపగా తన బతుకును దొర గడీకి అంకితంచేసినా దొరను నిస్వార్థంగా ప్రేమించిన స్త్రీ. అందుకే బలరామయ్యవంటి రాతిగుండెను తన ప్రేమతో కరిగించగల్గింది. చివరి దశలో వున్న అమృతవాణిని చూస్తూ, బలరామయ్య జరిగిపోయిన సంఘటనలన్నీ నెమరు వేసుకుంటూ, ఆమెపై జాలిని, కరుణను ప్రదర్శిస్తాడు, అమృత వాణి ఏడుస్తుంటే తానూ దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు; ఆ క్షణంలో తన తాహతు, అధికారం సంపద అన్నీ మరిచి ఆమెపై బడి విలపిస్తాడు.

ఈ నవల్లో, ఆడబాపల జీవితాల్ని చదువుతున్నప్పుడు ' నిజంగా స్త్రీలు ఈ రకమైన జీవితం గడిపారా ' అన్న ఆశ్చర్యంతో కూడిన సందేహం కల్గుతుంది. రంగాచార్యగారు "తెలంగాణ జన జీవితచిత్రణకు మాండలిక అందాలను కూర్చినవల రాయడానికి పూనుకున్నప్పుడు నా చినగూడూరు మనసు తలపులు తన్నుకొని బయటపడింది. 'చిల్లరదేవుళ్ళు' నవలలో నేను ఊరు పేరు చెప్పలేదు.... చినగూడూరు ఆ నాటి దొర రామారెడ్డి, వారి గడీ నవలలో అచ్చు గుద్దుకుంది. నవలలోని పిచ్చి మంగమ్మ ఇటీవల వరకూ ఆ ఊళ్ళో ఉండింది. నేను శిల్పంలా చెక్కి నామనసునే కదిలించిన వనజకు మాతృక అందమయిన అమృత పాటి. ఆమెయే మరో నా మీద ఆవహించి జనపదం 'నవలలో అమృతవాణి అయింది'"[30] అని ఇటీవల 'ఆంధ్రభూమి' లో పేర్కొన్నారు.

ఇవి కేవలం కల్పిత పాత్రలు కాదు. చిల్లరదేవుళ్ళు లోని 'వనజ' పాత్ర విమర్శలకు గురిఅయింది.[31] అయితే ఆ నవల్లో ప్రధానమైన సమస్య వనజ, సారంగపాణిల పెళ్ళికాదు. వారిద్దరి పెళ్ళి కాకుంటే నష్టం లేదు; రచయిత 1930 ప్రాంతపు రాజకీయ పరిస్థితుల్ని రాస్తున్నాడని గుర్తించాలి. వారిద్దరి పెళ్ళిజరిగినట్టు రాస్తేనే అది అవాస్తవికతగా రూపొందుతుంది.

<u>దేవదాసీలు:-</u>

జాతరనవలలో రచయిత అయినింటి ఆడపడుచుల విషాద జీవన గాథతోపాటు బలంకలిగిన వాళ్ళు బలహీనుల్ని ఏరకంగా పీక్కుతింటున్నారో ఈ నవలద్వారా రచయిత చెప్పాడు. జాతరలో ఒక ఎస్.ఐ, నలుగురు కానిస్టేబుల్స్ వారంరోజుల క్యాంపుకోసం వస్తారు. ఇద్దరు ఆడ వాళ్ళని తెచ్చి పేరేంటని అడిగి మొగనిపేరు చెప్పమంటారు. ఆ మాట వినంగానే వాళ్ళిద్దరు నవ్వుకుంటూ దేవునిపేరు చెప్తారు. దానికి 'మొగనిపేరు చెప్పమంటే దేవుడు అని చెబుతున్నారు. దేవుడు అంటే 'అల్లా' అరె బద్మాష్ లంజెల్ దేవునిపెండ్లాలామీరు! వీళ్ళ పేర్లు పలుగగొట్టు బైయ్యో' అని హెచ్చరిసుక్కుంటాడు. దానికి సమాధానంగా "అంతేగదా! మరి వీళ్ళకు మొగ లెక్కడ ఉంటరు. పెండ్లీడు రాగానె దేవునిపేర వదిలిపెడరు. కత్తికి బాసింగం కట్టి పెండ్లికూడా చేస్తారు. అందుకనే వాళ్ళు సచ్చేంతవరకు ముత్తైదువుగనే ఉంటరు'. అని వీరయ్య జవాబిస్తాడు. వీళ్ళ సంభాషణ కన్యాశుల్కంలో బైరాగి సీనును తలపింపజేస్తుందని పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు పేర్కొన్నారు.[32]

వ్యభిచారంచేసి బతికే స్త్రీలద్వారా మునుపటికీ ఇప్పటికీ మనుషులలో వచ్చిన మార్పులను ఆ పతిత స్త్రీల దృష్ట్యా ఆయా పాత్రల చేతనే చెప్పించాడు రచయిత. పోలీసు వాళ్ళ వసూళ్ళగురించి ఎంతో ఆత్రంగా ఉండి వేళ్ళను అడుగుతారు. దాంట్లో ఒక స్త్రీ ఈ కాలపు మనుషుల్లో మార్పులను" ఈ సారి తిరునాళ్ళు ఒట్టి దండగే. ఏ బాడీకాప్‌దగ్గర పది రూపాయలే లేవు. మళ్ళా అందరూ చూసి పండ్లిగిలిస్తూనే పోతూ పోతూ.. బాగుందే బాయీ అని రొమ్ములనుతాకి కల్లుపోసిమ్మి కారాపుట్టాలు ఇస్తూ ఆడ ఉంటనని తప్పించుకుపోతున్ను. ఓ రూపాయి చేతులబెట్టి గిచ్చిపోతున్నాడే తప్పా పడుకో అంటుండా ఇటువంటిస్థితిలో వాళ్ళకు మామూళ్ళివ్వడం కష్టమౌతుందని చెప్తుంది ఆ స్త్రీ. ఈ నవలలో పూజారులు ప్రజలను అజ్ఞానం మీద వాళ్ళ తెలివిని చూపిస్తూ ఎలా బతుకుతున్నారో అలాగే పోలీసులుకూడా ప్రజల్ని దోపిడీ చేసి వాళ్ళని దోచుకుంటూ జబర్దస్తీగా బతికేస్తున్నారని రచయిత ఆయాపాత్రలచేత రుజువుచేసాడు. పల్లెల్లో జరుగుతున్న వ్యభిచారమే పట్నాలల్లో 'క్యాబరే' పేరుతో జరుగుతున్నది దానికి సమతుల్యమైన వ్యభిచారమే. రాధ భర్త పాండయ్య తనలో ఉన్న కోరికల్ని భార్యతో తీర్చుకోలేక క్యాబరేకి వెళ్తుంటాడు. పత్రికలో సెక్స్ సమస్యలు ఆ బాగా చదువుతూ భార్యనుగురించి తెచ్చుకుంటాడు ఇంటికి వెళ్ళి పెరట్లో స్నానచేసివస్తున్న భార్య తడి పాదాల అడుగుల్లో తన అడుగులు వేసుకుంటూ వస్తున్న పాండయ్యని రచయిత భర్త మార్పుచెంది భార్యను గుర్తిస్తున్నాడనే ఆ సన్నివేశం ద్వారా పాఠకులకు అందియారు.

జాతరను నవలను పాఠకులకు పరిచేయంచేస్తూ, మధురాంతకం రాజారాం, " ప్రశాంత సాగర గర్భంలో తిమింగలాలు వున్నట్టుగా పల్లె సీమల జనజీవనంలో సైతం అర్థంలేని ఆచారాలు అంధవిశ్వాసాలు యింకా వేరూనుకునే వున్నాయి. బలం కలిగిన వాళ్ళు బలహీనుల్ని పీక్కుతినడం అధిక మామూలు విషయంగా చెల్లి పోతుంది. కొందరి అమాయకత్వం మరికొందరికి మహదవకాశంగా ఉపకరిస్తోంది. ఈ సమాజ అంతరంగిక స్వరూపాన్ని ఆవిష్కరించడానికి వీలుగా రచయిత ఒక జాతరను ఆలంబనగా తీసుకున్నారు. సాధరణంగా జాతరకు వచ్చే వాళ్ళలో రామభక్తులశాతం కంటే రమా భక్తుల జేబులు, నగలు కత్తిరించేవాళ్ళు రామా భక్తులు అందమైన ఆడవాళ్ళను వెన్నంటి తిరిగేవాళ్ళు సంఖ్య ఎక్కువ కానీ సద్గుణం కలిగివుండి ఇతరులకు ఆదర్శప్రాయులుకావలసిన పూజారులు న్యాయాన్ని, ధర్మాన్ని పరిరక్షించ వలసివున్న రక్షక భటులు కూడా రమాభక్తులుగా, రామా భక్తులుగా వుంటే ఎలా? కంచే చేను మేయడంలోని ఈ విద్యూరాన్ని 'జాతర' లో రచయిత స్పష్టంగా చిత్రించారు'' వ్రాసిన సమీక్ష నూటికినూరుపాళ్ళు నిజం.33

తెలంగాణ జీవితం నేర్పిన అనుభవాన్ని ఒక నవలగా వ్రాయ సంకల్పించానని చెప్పిన బోయ జంగయ్య 'జాతర' నవలకు 1990లో తెలుగు విశ్వవిద్యాలయంవారు సాహిత్యపురస్కారాన్నిచ్చారు. జాతర నవలద్వారా ముఖతానికి పాఠకులకు 'జాతర జంగయ్య'గా స్థిరపడ్డారు రచయిత, ఉరిమి చూసే కొండలు ఉడిగం కొంపలు ఉన్న ఈ జాతర నవలను మైసూరు విశ్వవిద్యాలయం బి.ఏ.బి.ఇడి.కి ఉపవాచకంగా ఎంపికచేసింది.

**విశిష్టపాత్రలు:-**

ఈ నవలలోని స్త్రీ పాత్రలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, దౌర్జన్యాన్ని నిరసించేవిగా అసహ్యించుకొనేవిగా కనిపిస్తాయి. ఆ దౌర్జన్యాన్ని ఎదిరించడం శక్తికి మించినపన్నైనా పోరాటం సలపటంలో మాత్రం స్త్రీలు వెనుకంజవేయలేదు. ఎందరో స్త్రీలు వారి రాక్షసత్వాలకు బలైపోయినా కొందరు మాత్రం తమపోరాటంలో విజయంసాధించారు.

భాస్కరభట్ల కృష్ణారావు రచించిన యుగసంధి నవల తెలంగాణారాజకీయ సాంఘికవాతావరణం ప్రాతిపదికగా తీసుకొనిరచించిన సామాజిక నవలగా సాహిత్య వేత్తలు చెప్పినా ఈ నవల్లో ముఖ్యంగా స్త్రీల స్థితి గతులకు సంబంధించిన ఇతివృత్తమే చెప్పబడింది. రచయిత నవలతోపాటు నైజాం సంస్థానంలోని అప్పటి పరిస్థితులను, రాజకీయ సాంఘిక పరిణామాలను తీసుకున్నా, ఆయన తీసుకున్న రెండు రకాల స్త్రీలు పాఠకులలో చెరగకుండా నిల్చిపోతారు.

1922 నుంచి 1948 మధ్య హైదరాబాదులో రాజకీయాల సాంఘిక పరివర్తనమధ్య జరిగిన సంఘటనలను ఆధారంగా చేసుకొని ఈ నవలను రచించారు. పాతకాలం దురాచారాల కట్టుబాట్ల మూలగోడలు కూలిపోయి కొత్తపునాదుల మీద గట్టి కట్టడాలు వేస్తున్న తరుణం ఈ యుగసంధి. భావాల పరివర్తనలో, సంకల్పాల సాధనలో, సమాలోచన సిద్ధిలో ఉన్న వాతావరణంలో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు జీవనం అతలా కుతలం అయిపోయింది. దానివల్ల రాజకీయాలు, సాంఘికవ్యవస్థలు, ఆచారాలవ్యవహారాలు అలవాట్లు తారుమారయ్యాయి. అటువంటి పరిస్థితుల్లో నవల్లోని పాత్రలు జీవిస్తాయి.

ఈ నవలలో, స్త్రీ పాత్రలు హైదరాబాద్‌లో జరిగిన సంక్షోభాలకీ భీభత్సాలకీ గురి అయిన మానవ సంకేతాలు. రుక్మిణీ, పద్మ, రమణ ఎవరికివారే విచిత్ర వ్యక్తులు. అయితే ఈ ముగ్గురి జీవితంలో నష్టపోయింది రుక్మిణి మాత్రమే. పద్మ జీవితం చిన్నతనంనుండి వడ్డించిన విస్తరే కాబట్టి కష్టాలంటే ఏమిటో తెలియకుండా కోరుకున్న వారితో కోరుకున్న జీవనం గడిపింది.

ఇకరమణ, రుక్మిణీల విషయానికొస్తే ఇద్దరు సాంప్రదాయమైన బ్రాహ్మణ కులంలో పుట్టిపెరిగి ఒక్కసారిగా ఆ సాంప్రదాయసంకెళ్లను తెంచుకొని బైటి ప్రపంచంలోకి అడుగుపెట్టారు. రుక్మిణిజీవితంలో పూర్తిగా ఓడిపోతే, రమణ తన జీవితాన్ని కొంతమలుపు తిప్పుకొని అనుకున్నది సాధిస్తుంది. ఈ నవలలో రుక్మిణిపాత్రే ముఖ్యంకాబట్టి మొదట ఆమె కథనే ప్రస్తావిస్తాను. రుక్మిణి చిన్న తనంలోనే భర్తను కోల్పోయిన స్త్రీ. తన ఇంట్లోనే అద్దెకుంటున్న వెంకటేశ్వరరావుతో ఊరువదలి వెళ్ళిపోవటంతో నవల ప్రారంభమవుతుంది. రుక్మిణి తండ్రి ఈశ్వర రావు, ఒకప్పుడు బాగా బ్రతికిన వాడే. అతనికున్న వేశ్యాలంపటత్వం వల్ల ఉన్నదంతాపోగా మిగిలింది ఇల్లుమాత్రమే. కాని వయస్సుమీదపడ్డా చంద్రమ్మను వొదులుకోలేకపోతాడు. రుక్మిణికి ఎనిమిది ఏళ్ళ వయస్సున్నప్పుడు వాళ్ళింటిముందర ఒక బ్రాహ్మణుడుండేవాడు. ఆ బ్రాహ్మడు వీళ్ళ ఇంట్లోనే దేవతార్చనచేసి ఇంట్లోకి కావలిసిన నీళ్ళు తెచ్చిపోస్తూవుండేవాడు. అప్పుడప్పుడు అతని కొడుకు రామకిష్టయ్య కూడ ఈ పనులు చేస్తూ వుండేవాడు. ఈశ్వర్రావు రామకిష్టయ్యతో తన కూతుర్నిచ్చి పెళ్ళి చేస్తే తన కూతురు తన కళ్ళముందే వుంటుందంటూ, ఎవ్వరెన్నిచెప్పినా వినకుండా పెళ్ళిచేసాడు.

పెళ్ళైన ఆ ఇంట్లోకి అల్లుడు నేళ్ళు మోస్తుంటే ఊళ్ళో వాళ్ళు గేలిచేస్తారు. రామకిష్టయ్యకు ఒక సారి తీవ్రమైన జ్వరం వచ్చి చనిపోతాడు. ఆరునెలల్లోనే రుక్మిణి విధవగా పుట్టింటికి తిరిగివస్తుంది.

రుక్మిణికి మొదటినుంచి సాంప్రదాయమంటే భయం, భక్తి, అదిపి ఆచారాలలో పెరగడం వల్ల పెద్దలు చెప్పిన ప్రతిమాటను నమ్ముతుంది. వాళ్ళ కులదైవం నాగుపాము. వాళ్ళింట్లోనే వుంటుంది, అది ఎవరికీ హానిచేయదు. కాని ఇంట్లో ఏదో అపాయం జరుగబోయేముందు ఇంట్లోవాళ్ళకు కనిపిస్తుంది. రుక్మిణి తల్లి రేపు మరణిస్తుందనగా కన్పించింది. వాళ్ళ తాతయ్య ఇంట్లో నుంచి వేరుపడేముందు కనిపించింది. మళ్ళీ ఇన్నాళ్ళకు రుక్మిణి ఈశ్వర్ రావుతో లేచిపోయే ముందు కన్పించింది. నమస్కారం చేసి వెళ్ళిపోయే పాము వెళ్ళిపోక తలరెండుసార్లు నేలకేసి బాదుకొంటుంది. ఏదో గొప్ప అపాయం తనకు జరుగుతున్నట్లు ఆమె గ్రహించినా జరుగవలసిన దుష్కృత్యం ఎప్పుడో తనకు పెళ్ళి తెలియకుండానే జరిగిపోయిందని, ఇంకా జరిగే దేముందని మొండి ధైర్యంతో విశ్వేశ్వర్‌రావుతో ఆ ఇంటి గడప దాటుతుంది. రచయిత ప్రారంభంలోనే నాగుపాముద్వారా రుక్మిణి జీవితం కష్టాలపాలవుతుందని తెలియజేసున్నాడు. రుక్మిణి హైదరాబాద్‌లో పాత బస్తీలో కాపురం పెట్టింది. విశాలమైన భవంతిలో ఉండడం అలవాటు పడ్డరుక్మిణి చిన్నగా వున్న రెండుగదులలో ఉండడానికి ఇబ్బందిపడుతుంది. హైదరాబాదుకు రాగానే ఆర్య సమాజంవాళ్ళు చేసే పెళ్ళికోసం ఉబలాటపడుతుంది. విశ్వేశ్వర్‌రావు రోజు కల్లబొల్లికబుర్లు చెప్తూనే సమయాన్ని దాటేస్తుంటాడు. వచ్చిన వారంరోజుల్లోనే విశ్వేశ్వర్‌రావు తాగుతాడని వ్యసనాలపుట్టని అర్థమవుతుంది. గట్టిగా పెళ్ళికోసం ఒకరోజు నిలదీసినపుడు ఇంకా పెళ్ళెందుకంటూ తిడతాడు. ఉంపుడు కత్తెలా ఉండాలా అన్న ప్రశ్నకు

" వాళ్ళు కోపెక్కి వస్తేనేను అలాకాక మరి ఇంకేకావుంటావనే జవాబువస్తుంది. నేను, నా ఇల్లు, అని ఎన్నో కోరికలతో, తనను పెళ్లిచేసుకుంటాడన్న నమ్మకంతో మొదట తన శరీరాన్ని అప్పగించిన రుక్మిణి ఆశాసౌధాలు కూలిపోతాయి. విశ్వేశ్వర్‌రావుకుడబ్బుపిచ్చి. డబ్బుకోసం ఎంత నీచానికైనా దిగజారుతాడు. అప్పుల వాళ్ళ వచ్చే అతడు ఒకసారి వచ్చి విశ్వేశ్వర్‌రావుకు అంతకుముందే పెళ్ళైనట్లు, ఆ తను అప్పుల ఊబిలో ఇరుక్కుపోయాడని చెబుతాడు. ఒక్క తప్పటడుగుతో తన జీవితమంతా తారుమారైనట్లు అర్థంచేసుకుంది-రుక్మిణి!"

ప్రపంచంలో చాలా మటుకు మానవులు ముందుముందు ఏదో జరుగుతుందని ఆశతో జీవిస్తారు. నిస్సారమైన జీవితాన్ని గడుపుతూ భవిష్యత్తులో కమ్మని కలలు కంటుంటారు. ఎవరికో ఒకరికి తప్ప జీవితం సుఖవంతంకాదని గ్రహించరు. జీవితం ఒక సంఘర్షణ అని తెలిసినా దాన్ని తప్పించుకొని తిరుగుతారు. సంఘర్షణ జీవితానికి ప్రాణప్రదమైందని గ్రహిస్తే జీవితాన్ని కొంతవరకు చైతన్యవంతం చేసుకోవచ్చు. లేకుంటే విషతుల్యమైన అలసత్వంలోకి జీవితంలోకినెట్టబడి దుర్భరంగా తయారవుతుంది. సంఘర్షణకు తట్టుకోలేని రుక్మిణి జీవితంకూడా దుర్భరంగా తయారైంది.

విశ్వేశ్వర్‌రావు స్నేహితుడు రామనాథం తన అప్పుకు బదులుగా రుక్మిణిని ఇయ్యమంటాడు. ఎక్కడైన అప్పుకోసం సొంత స్త్రీని తాకట్టు పెట్టుకుంటారా అని రుక్మిణి అడుగుతుంది. నీవే మన్నా పునిస్త్రీకట్టి పెళ్ళి చేసుకున్నదానివా అంటూ, భార్య విషయంలోనే నా కా పట్టింపు లేనప్పుడు ఏదో మదమెక్కి నా వెంట బడిన మనిషి విషయంలో వందుకా లోచిస్తాను అని విశ్వేశ్వర్‌రావు జవాబిస్తాడు. తన శీలం ఎలాగుపోయిందే కాబట్టి అతనికి డబ్బు

సమకూర్చడంలో తన కంటే ఇష్టపహాయపడుతుంది. కంటె తీసుకెళ్ళిన నాటినుండి విశ్వేశ్వర్‌రావు పత్తావుండడు. వెండి, బంగారు వస్తువులను తాకట్టుపెడితే ఒకసారి కాకున్నా ఒకసారి విడిపించుకోవాలనే తాపత్రయం ఉంటుంది. స్త్రీని తాకట్టు పెడితే అది విడిపించుకునే వస్తువుకాదని తాకట్టు పెట్టేవారికి, తీసుకున్నవారికి తెలుసు. వెండి, బంగారాలముందు మానవ జీవితానికి, ముఖ్యంగా స్త్రీకి విలువ లేదని తెలుసు. ఆ రకంగా విశ్వేశ్వర్‌రావు చేతిలోనుంచి, రామనాథం చేతుల్లోకిమారింది రుక్మిణి. విశ్వేశ్వర్‌రావుతో లేచివచ్చినపుడు ఆమె హృదయంలో ఇంద్రధనస్సు వెలిగింది. జీవితమే చాకిరిగా భావించిన ఆమె హృదయపు వెలుగులో ఆశలు, ఆశయాలు చిగురించాయి. పత్నిగా, గృహ యజమానురాలిగా సంఘంలో స్థానం లభిస్తుందని అనుకున్న రుక్మిణికి విశ్వేశ్వర్‌రావు వెళ్ళిపోవడంతో కట్టుకున్న ఆశా, సౌధాలు కూలిపోయాయి. తను పత్నిస్థానంనుంచి ఉంపుడుగత్తెగా మారడంతో ఆమె హృదయం స్పందించడం మానుకుంది. ఆరోజునుంచి నిర్లిప్తత ఆమె జీవితంలో చోటుచేసుకుంది.

ఒకడు రుక్మిణిని గొడ్డును అమ్మినట్లు అమ్మితే, ఇంకొకడు ఆ గొడ్డును కొన్నాడు , గొడ్డు చేతులు మారింది. కొనుగోలుదారు బలవంతంగా శరీరాన్ని మాత్రమే కొన్నాడు కాని ఆత్మను కొనలేకపోయాడు. శరీరం లొంగుతుంది. రోజులు గడుస్తున్నాగాని ఆత్మలొంగలేదు. ఆమెను వశపరచటానికి, సంతోషపెట్టడానికి స్త్రీలు తొందరగా ప్రలోభ పడే వస్తువులను కూడ తెచ్చాడు రామనాథం. వేటికి లొంగని ఆమె మనస్తత్వానికి ఆశ్చర్యపడుతు ఆమెకు చిన్న, చిన్న అడ్డంకులు కల్పిస్తాడు. ఇల్లుమార్చితే కొంతలో కొంత

మార్పువస్తుందని ఆశతో శ్రామిక ప్రజలమధ్య రుక్మిణిని తేసుకువస్తాడు. రామనాథం కావాలని రుక్మిణి ఆచారాలకు అడ్డంకులు కల్పిస్తాడు. ఏ పాత్రలో పోసిన నీరు ఆ పాత్ర ఆకారాన్ని మార్చుతున్నట్లు, రుక్మిణి కూడ పరిస్థితులకనుగుణంగా మారుతుంది. రచయిత ఇక్కడ వీరేశలింగం పంతులుగారిని ప్రస్తావిస్తారు. విధవ వివాహాలను శాస్త్ర సమ్మతమైనవని రుజువుచేస్తూ, కులవివక్షత లేకుండా ఎన్నో విధవ వివాహాలు చేసారని, ఆ ఉద్యమం హైదరాబాదుకు కూడా పాకిందని రచయిత చెప్పారు. గాంధీమహాత్ముడు కూడా విధవ వివాహాలు అంగీకరిస్తాడని, వీరేశలింగంగారి సంస్థ హైదరాబాదులో లేకపోవడం వల్ల, ఆర్య సమాజం వారు కుల వివక్షత తెలియకుండ వివాహాలు జరిపిస్తారని రచయిత చెప్పారు.

రచయిత రుక్మిణి పాత్రలోని మానసిక సంఘర్షణను చక్కగా ప్రతిబింబించారు. రుక్మిణి బ్రాహ్మణీకం వదులు కోవడానికి ఒప్పుకోదుకాని విధవ వివాహానికి ఒప్పుకుంటుంది. విధవ వివాహం తనకు అవసరం కాబట్టి దాన్ని ఆమోదించగల్గింది. అట్లాగే ముందు ముందు కులం మార్పుకు సిద్ధపడుతుందని రచయిత భావార్థకంగా తెలియజేస్తాడు.

చెంబూ, తప్పేలాలాగా, వస్తువులాగా హృదయం ఉన్న అందాల బొమ్మని రామనాథానికి అప్పగించి మాయమైపోతాడు విశ్వేశ్వర రావు. సాంఘికంగా ఎటువంటి భద్రతలేదు, ఆదుకునే బంధువులు లేరు. సంప్రదాయ పరంగా కలిగేటువంటి, పుట్టింటి రక్షణ కూడా లేదు. మనసులేని, దేహమొకటే ఆమెకున్న ఆస్తి, రామనాథపేటిలో కీలు బొమ్మలా ఎటు తిప్పితే, ఎలా చెపితే అలా ప్రవర్తించగల పతనస్థితికి వచ్చింది రుక్మిణి.

తను ఏమైపోతుందో ఎంతలోతుకి కూరుకు పోతుందో కూడా అంచనా వేసుకోలేని అమాయకత్వంలో ఉన్న రుక్మిణి ప్రతిఘటించి ఓడిపోతుంది. ప్రవాహానికి కొట్టుకుపోయె పుల్లలాగ ఆమెజీవితం ఎటు పడితే అటుకొట్టుకుపోయింది. రామనాథం పుణ్యమా అనిబ్రాహ్మణీకాన్ని వదిలేసింది. శ్రామిక వర్గజాతిమధ్య వుండటంవల్ల, కులంపట్టింపులు సన్నగిల్లిపోయి రుక్మిణిజీవితంలో సార్థకంగా, విప్లవాత్మకంగా మార్పువస్తుంది.

రుక్మిణి మొదటినుంచి తన బాధ లేమి టో చెప్పకుండా ఇతరులపైన జాలి చూపించి వారికి కష్టాలువస్తే ఆదుకోవడం తన విధ్యుక్తధర్మంగా భావిస్తుంది. రామనాథంకు రాను, రాను రుక్మిణి ఒక జటిలసమస్యగా తయారౌతుంది. ఏ రకంగా మచ్చిక చేసుకుందామన్నా, దగ్గరకు రానీయని రుక్మిణిని సామ,దాన భేద దండోపాయాలలో ఆఖరి అస్త్రం ప్రయోగించాడు. ఆ దెబ్బలకు భరించలేక మీరంటేనాకు ఇష్టమే అంటూ ఏడ్చింది. అది హృదయంలో నుంచి కాక పైపై అరుపులని తెలుసుకొని నీరుగారిపోయాడు. మొట్టమొదటిసారిగా ఒక స్త్రీ చేతిలో పరాభావాన్ని అనుభవించాడురామనాథం రామనాథం మొదటినుంచి వయ్యారాలు ఒలుకపోసే ఒక వుంపుడుకత్తెను రుక్మిణిలో చూడదలచుకొన్నాడు. గాంభీర్యమే భూషణంగా ఆ వెల లేని రత్నాన్ని అతడు విలువకట్టలేకపోతాడు. దాన్ని బండరాయి అనుకొని దాన్ని వదలిపెట్టి వెళ్ళిపోయాడు. అప్పటినుంచి నిజమైన జీవితం తెలుస్తుంది రుక్మిణికి! చేతిలో దమ్మిడీ లేక ఇంట్లో బియ్యం లేక పక్కనున్న ఎల్లమ్మ సహాయంతో ఇంట్లోనున్న మంచాలు, కుర్చీలు అమ్మేస్తుంది. ఆ సమయంలో ఫ్యాక్టరీలో పనిచేయడానికి నిశ్చయించుకుంటుంది. ఆ ఇంట్లో నుంచి ఇంకా చిన్న ఇంట్లోకి మారింది. ఆమెపనిచేయకపోతే గడవదు. చేస్తుఫ్యాక్టరీ

యజమానికి లొంగక తప్పదు. పనిలో చేరంగానే రషీద్ అనే అతడు తనని కోరుకుంటున్నాడని. అది పోనీకోకుంటే తనతోపాటు ఎల్లమ్మకుటుంబంకూడ వీధిలో పడుతుందని తెలుసుకొని రషీద్‌కు లొంగిపోవడానికి నిర్ణయించుకుంటుంది. ఈ దేహం ఎల్లమ్మ ఉద్యోగం నిలబడడానికి ఉపయోగపడితే దానికి ఇంకా ప్రయోజనం, విలువ ఉందన్నమాట, ఆ కాస్త విలువ వున్నా ఫరవాలేదు. తరతరాలుగా రుక్మిణిలో జీర్ణించుకుపోయిన త్యాగం, పరుచింతనా, రషీద్‌కి లొంగిపోయేట్టు చేసాయి. వీరిద్దరు అవిద్యవల్ల పరిస్థితులకు తలవంచారు. రెక్కలువంచి కాయకష్టం చేసుకొని పొట్టపోసుకోవడానికి తమ మానంపణంగా ఎందుకు పెట్టాలో విద్య చెప్పలేకపోయింది. పొట్టపోసుకోవాలంటే మానాన్ని బలిపెట్టాలనే తలతోక లేని ఆలోచనను ఆచరణలో పెట్టారు. నిప్పులు కడిగే సదాచార బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన రుక్మిణి ఇప్పుడు ఒక ముసల్మాన్ యువకుని ఉంపుడుకత్తె, మతం, జాతి, తిండి, ఆచారం యివేవి దేహాలాలసకి, పురుష అభిజాత్యానికి అడ్డురావు. తాను విశ్వేశ్వర్రావుతో వచ్చినప్పుడు వితంతు వివాహాన్ని మాత్రమే అంగీకరిస్తూ బ్రాహ్మణత్వాన్ని వదలననుకున్న రుక్మిణి ఆఖరికి దాన్నికూడా వదిలేసి పరమతస్థునితో సంబంధంపెట్టుకోడానికి కూడా వెనుకాడలేదు. అప్పుడు తన అవసరం పెళ్ళి, అందుకు వితంతు వివాహాన్ని ఎన్నుకుంది. ఎప్పుడైతే రామనాథంతో తన జీవితం ముడిపడిందో అప్పుడు బ్రాహ్మణ్యాన్ని విడిచిపెట్టింది. అదీ తన అవసరంకొరకే. అంటే జీవిక కొరకే, అదే జీవిక కొరకు తను పరమతస్థునితో వుంటూ, చివరకు మతం మార్చుకోవటానికి కూడా ప్రయత్నిస్తుంది. నిజానికి రుక్మిణి ఎవరిని యాచించనక్కరలేదు. తనపొట్టతనుపోసుకుంటు, ఎవరిసానుభూతిలేకుండా తన జీవితాన్ని సాగిస్తుంది. ఏ విశ్వేశ్వర్రావులు, రామనాథంలు, రషీద్‌లు తనకిప్పుడు అవసరంలే

నిజానికి వీళ్ళంతా తనని అన్యాయం చేసినవాళ్ళే. తన జీవితాన్ని రద్దుకొట్టి, తన బతుకులు బండపాలు జేసి దుఃఖభూయిష్ఠం చేసినవాళ్ళు. అయినా రషీద్‌కోసం నిరీక్షించడంలో తన సంబంధమేమిటో చెప్పలేకపోతుంది. రషీద్ మిత్రులు కొందరు ఒక హిందూస్త్రీతో ఉంటున్నాడని తెలుసుకొని ఆ సంబంధం వదలకపోతే హతమారుస్తామని బెదిరిస్తూ ఆ కాశరామన్న ఉత్తరాలు రాస్తారు. తనవల్ల అతని ప్రాణంపోతుందని తెలుసుకొని ఎన్నోసార్లు అతనిని తనదగ్గరకు రావద్దని బతిమాలుతుంది. రుక్మిణికి ఏమతంగురించీ తెలియకున్నా రషీద్ ప్రాణాలు నిలపటంకోసం తన మతం మార్చుకుంటానంటుంది అతడు దాన్ని పెడచెవిన పెడ్తూ మతం మార్చడం అర్థరహితమని చెప్తాడు. అతనికి అప్పటికే వహీదా అనే అమ్మాయితో పెళ్ళి నిశ్చయమైంది. తనను వదలమని ఎన్నిసార్లు ప్రార్థించినా, నా బొందిలో ప్రాణం ఉండగా నిన్ను వదలను అంటూ వెళ్ళిపోతాడు. చాలారోజులతర్వాత మళ్ళీ రుక్మిణికి గడప దగ్గర నాగుపాము ఉన్నట్టనిపిస్తుంది. మళ్ళీ ఏదో అపాయం ముంచుకు రానున్నదని భయపడుతుంది ఆమె భయపడుతున్నట్లుగానే రషీద్‌ను రజాకార్లు చంపేస్తారు. తను ఏది కాకూడదని కోరుకుందో అదే జరుగుతుంది. ఆమె స్థితిశుద్ధ శ్రోత్రియం నుంచి, మురికి కాలువలోకి దిగజారింది. తనలో మిణుకు మిణుకుమనే స్పందన కల్గించిన వ్యక్తి రషీద్. ఆ రషీద్ తనకోసం ప్రాణాలర్పించాడు.

మొట్టమొదటిసారిగా రుక్మిణికి తన కుటుంబ సభ్యులు గుర్తుకొచ్చారు. వాళ్ళలో తనను ప్రేమ చేసే వాళ్ళ దగ్గరకు వెళ్ళాలని ఉబలాటపడుతుంది. తనపుట్టెడు దుఃఖాన్ని వాళ్ళతో చెప్పుకొని ఒకసారి ఏడవాలని పించింది. రుక్మిణికి తన వాళ్ళ ఇళ్ళలో జరిగిన

మార్గాలు తెలియవు. తెలిసే అవకాశంలేదు. రుక్మిణి జీవితం కాలంతో కదలలేదు. స్తంభించిపోయింది కటిక చీకటిలో ఒక్క కాంతి కిరణం లేని చిమ్మ చీకట్లో, ఒంటరిగా ఏకాకిగా మిగిలిపోయింది. ఆ నిమిషంలో తానేస్థితిలో వుందో మరిచిపోయింది.

ఈ నవలలో రుక్మిణికి జీవితం ఎలా బ్రతకాలో నేర్పించలేదు. ఆమె జీవితంలో వచ్చిన పురుషులందరు ఆమెను మోసగించినవాళ్ళే. తమ అవసరాలకు రుక్మిణిని వాడుకున్నారేతప్ప, సమాజంలో తగిన స్థానాన్ని ఇవ్వలేక పోయారు. రుక్మిణికి చదువు లేక పోవడంవల్ల, అందరినీ గుడ్డిగా నమ్మడం వల్ల, అందరికీ పావులా ఉపయోగపడిందే తప్ప తన జీవితంలో సార్థకతను సంపాదించలేక పోయింది. అయితే ఈ పాత్రవల్ల రచయిత ఏం చెప్పదలచుకున్నాడో స్పష్టంగా తెలియదు.

ఈ నవలలో విశిష్టమైన పాత్ర రమణి. రమణి, రుక్మిణి వరుసకు అక్కా చెల్లెండ్లు అవుతారు. రమణి చిన్నప్పుడు బావరఘుతో పెళ్ళికలలు కంటుంది. పెళ్ళికి తల్లి ఇష్టపడకపోవడంతో వేరే సంబంధం చేసుకోవటానికి ఇష్టంలేక తల్లి, తండ్రిని వదిలేసి స్నేహితురాలి సహాయంతో పట్నానికి వస్తుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో తనకు రఘు మీద ప్రేమలేదని తన జీవితానికి చదువేముఖ్యమని తెలుసుకుంటుంది. తనకు రఘుతో జీవితం పొసగదని నిర్ణయించుకుంది. ఆమె మనసులో ప్రేమ భావంకంటే, విద్య, సేవాధర్మం, ఈ రెండే ఎక్కువ ఆకట్టుకున్నాయి. అందరి విద్యార్థుల్లా కాకుండా జీవితంలో కొన్ని ఆశయాలు ఏర్పర్చుకుంది. మంచిమార్కులతో పాసయి డాక్టరుకోర్సులో చేరటానికి, తండ్రికి శక్తికి మించినపని, పెళ్ళి కంటే డబ్బు ఇస్తారుకాని లోకంలో

ఎవరైనా చదువుకుంటే ఎవరు అప్పుకూడ ఇవ్వరు. కాలాన్నిబట్టి విలువలు మారుతాయని గ్రహించరు. పెళ్ళి చేయలేదే అంటారు తప్ప చదువు ఎందుకు చదివించలేదని ఎవరూ అనరు. అందుకే రమణ తన జీవిత నిర్ణయాన్ని తానే తీసుకుంది. ఎవ్వరిని యాచించకుండ, తల్లి, తండ్రులను కష్టపెట్టకుండా నర్సింగ్‌కోర్సులో చేరాలని నిశ్చయించుకుంటుంది. దానిలో ఇచ్చే స్టైఫండ్ డబ్బుతో భవిష్యత్తులో మెడిసిన్ చదువుకోవచ్చుననే అభిప్రాయానికి వస్తుంది.

"బ్రాహ్మణ జన్మనెత్తి, మాదిగవృత్తి, అవలంబిస్తావా అంటూ రోజుకు పదికాన్నులు చేసి ఆ చండాలమంతా ఇంటో కలుపుతావా" అని అవహేళనచేసాడు తండ్రి. ఇతర స్నేహితులంతా అలాగే వెక్కిరిస్తారు. ఎవరేమన్న వెనుదిరిగే తత్వం రమణలో కనిపించదు. స్నేహితురాళ్లను చూసి అసహ్యపడుతుంది. ఆధునిక యువతికి ప్రాచీన స్త్రీకి వున్న వ్యత్యాసం స్నేహితు రాళ్ళలో కనుపించదు. చాలా మంది స్త్రీలు గొర్రెదాటుగా వివాహంతో అంత మొందుతారు. అవకాశాలు వున్నాయని చదువుకుంటారే తప్ప దాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించరు. ప్రాచీన సాంప్రదాయాలలో పడి గిల,గిల తన్నుకుంటారు. వివాహమే తన జీవిత లక్ష్యంగా ఎన్నుకుంటుంది తప్ప తమ జీవిత లక్ష్యానికి వివాహం అడ్డువస్తే దాన్ని పరిత్యజించే ధైర్యం ఎంతమంది స్త్రీలకుంటుంది. స్వతంత్ర ఆలోచన లేకుండ పరిస్థితులకు తలవంచుతూ గదులు గదులుగా తనజీవితాన్ని గడుపుతుంది. నేర్చుకున్న విద్య ఒక గదిలో బంధింప పడటంవల్ల వాని వెలుగులు జీవితసమస్యలకు ప్రసరించలేకపోతాయి. నిజంగా ఆలోచిస్తే ఒక చీకటి కొట్టులాంటిది ప్రాచీన సాంప్రదాయంగలది. తర తరాలనుండి వంశమంతా అనుసరిస్తూ వస్తున్న సాంప్రదాయలు ఇంకోగదిలో భద్రపరచి ఉంటాయి. ఈ సాంప్రదాయాలు మనిషి

చెడ్డవా అని వితర్కించుకొంటే వారి పవిత్రతనే దూషించినట్లౌతుంది. నేర్చుకున్న విద్యా విధానాలతో వాటిని పరీక్షించడం మానివేసి వారసత్వంగా వాటిని శిరసావహించాలి. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న స్త్రీకి విముక్తి దొరుకుతున్న ఆశలేదు.

రమణకు కూడ ఈ దారుణమయిన పరిస్థితులే సంభవిస్తాయి. కృతనిశ్చయంతో స్వతంత్ర ఆలోచనతో తనజీవితాశయం సాధించడానికి ఎన్ని కష్టాలన్నైనా ఎదిరించి తన జీవితం తాను దిద్దుకోవడానికి సంకల్పించుకొంటుంది. అందుకే స్నేహితురాలు పద్మ డబ్బు సహాయము చేస్తానన్నా తిరస్కరిస్తుంది.

రమణ నర్సింగ్ కోర్సులో చేరిన తర్వాత రఘు ఏ ఆధారం లేకుండా జీవించలేడని తెలుస్తుంది. స్వతంత్రంగా జీవించలేని వ్యక్తులకి ఆలంబన అవసరం. రఘు మరోవ్యక్తి ఆలంబనతో జీవించగల పూలతీగ వంటివాడుకాని తను అలాంటిదికాదు. తనకి మానవసేవ, విస్తృత జీవితం కావాలి ప్రేమా, పెళ్ళి ఇవి తనని కట్టి పడేయ్యలేవు. అది ఒక పద్మే ఇవ్వగలుగుతుంది తెలుసుకొని, వాళ్ళిద్దరిని కలపడానికి నిశ్చయించుకుంటుంది. రఘుకు తనపై మనస్సు విరగటానికి స్నేహితురాలి సహాయంతో తాను ఒక క్రిస్టియన్‌తో సంబంధం పెట్టుకొన్నట్టు పుకారుపుట్టించింది. అది నిజమే అనుకొని రఘు పద్మను పెళ్ళి చేసుకుంటాడు. వారిద్దరికీ పెళ్ళికానుక పంపిస్తుంది. అప్పుడు నిజం తెలిసి భార్యా భర్తలు రమణతో తిరిగి స్నేహంగా వుంటారు. కొద్ది మాసాల తర్వాత పద్మకు పుట్టినకొడుకును ఎత్తుకొని, రఘుకు ఇవ్వబోతుండగా రఘు రమణనిచూస్తూ ఏడేళ్ళ క్రిందట తమ ఊళ్ళో జరిగిన సంఘటనలు జ్ఞప్తికి తెచ్చుకొంటూ పగటికలలు కంటుంటాడు. రఘుకి పాకిస్తాన్

దృష్టి ఇంకా అలవడలేదని హెచ్చరిస్తూ. క్లిష్టసమస్యలతో కూడుకున్న జీవితాన్ని ఎలా నెగ్గుకు రాగలుగుతాడా అని సందేహిస్తుంది. అందుకే అతనితో " నీవు మొట్టమొదటి సారిగా హేమావతి పేటలో కనబడిన దశలోనే ఇంకా వున్నావు. అప్పటినుంచి ఇప్పటికి ఏడు సంవత్సరాలు గడిచినా నీవు ఏమాత్రం ఎదుగలేదు'' అంటూ వెళ్ళిపోతుంది. యుగసంధి నవలలో సాంప్రదాయాలకు సంఘంలో జరుగుతున్న మార్పులకు మధ్య ఇమడలేక జీవిత సంఘర్షణలో ఎటుపోవాలో తెలియని పరిస్థితిలో రుక్మిణి పెళ్ళిమాత్రమే జీవితమనుకొని కేవలం ఆ ఒక్క దానికోసం బయటి ప్రపంచంలో అడుగుపెట్టి, తనకంటూ ఒక గమ్యం లేకుండా జీవిత ప్రవాహంలో ఎటుపడితే అటు కొట్టుకుపోయింది. దానికితోడు చదువురాకపోవడంకూడ తోడై తన జీవితాన్ని సక్రమమార్గంలో నడిపించలేకపోయింది. క్షణికావేశం వల్ల జీవితమంతా చీకటిలోనే గడుపవలసివచ్చింది. వెలుగును చూపిస్తుందనుకున్న ఓ చిరుదీపం భగ్గున మండి రుక్మిణి జీవితాన్నే దహించి వేసింది.

అదే బ్రాహ్మణవంశంలో పుట్టి చదువు కుంటున్నప్పుడే వ్యక్తి ఇష్టా ఇష్టాలకు ప్రాధాన్యమిస్తుంది. రమ, కాలేజీ చదువులో ఆమె అభిప్రాయాలు మరింత బలపడ్డాయి. సాంప్రదాయ ఒరవడిలో కొట్టుకుపోకుండా కాలానుగుణంగా మనుష్యులు మారాలనే నిజాన్ని తెలుసుకొంటుంది. ప్రతి జీవితానికి ముఖ్యమైన ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ఆ లక్ష్యసాధనకి జీవితంలో అత్యంత ముఖ్యమైన వాటిని కూడ త్యాగం చేయాలని అప్పుడే స్త్రీలోకానికంతా విముక్తి కలుగుతుందని విశ్వసిస్తుంది. తాను కోరుకున్న జీవితం తనకు లభించిందన్న మానసికానందంతో, మనస్ఫూర్తితో, ఒక విశిష్టమైన స్త్రీగా రమను

కళ్ళముందు వుంచారు రచయిత. పేరిద్దరి పాత్రలవల్ల, స్త్రీకి విద్యాభ్యాసం వుండాలని, విద్య లేకపోవడంవల్ల, రుక్మిణి ఎంత నష్టపోయిందో, అదే విద్య ఉండడం రమ కష్టాలలో ఒంటరిగా ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుందో రుక్మిణి, రమలద్వారా సందేశామిచ్చాడు రచయిత.

ప్రముఖ రచయిత్రి మాలతీచందూర్‌గారు '' యుగసంధి నవల '' రెండుమూర దశాబ్దాల కాలంలో, హైదరాబాద్‌లోని తెలుగు కుటుంబాలకి దర్పణం పట్టింది. యుగసంధి అంటేనే గడిచిన కాలంనుంచి, కొత్త కాలంలోకి అడుగుపెడుతున్న సమయం అని అందరికీ తెలుసు. పాతకాలపు గోడలు కూలిపోయి వాటిపై కొత్తపునాదులు వేస్తున్నపుడు భావాల పరివర్తనా సంకల్పాల సాధనలో కొత్తదారులూ, సంకల్పసిద్ధిలో మిశ్రఫలాలు అవి సాక్షాత్క-రిస్తాయి తెలుగు కుటుంబాల్లోన, నైజాం సంస్థానంలోని ఈ మిశ్రఫలాలు మిళిత మనదమే 'యుగసంధి' ఈ నవలలో కొన్ని పాత్రలు పాత, కొత్తల మధ్యనలిగి నశియిపోతే మరికొన్ని పాత్రలు కొత్త ధైర్యంతో, నూతనోత్సాహంతో, ప్రగతిపథంవైపు పయనిస్తాయి '' అన్న పంక్తులతో నవల్లోని స్త్రీ పాత్రలను పరిచయంచేసారు. మాలతీ చందూర్‌గారు బుచ్చిబాబుగారి చివరకు మిగిలేది, భాస్కర భట్లగారి యుగసంధిని ఉత్తమరచనలుగా పేర్కొన్నారు. చివరకు మిగిలేది సర్కార్ ప్రాంతాలకి, యుగసంధి హైదరాబాదు సిటీకి కొంతదాకే దర్పణం పట్టిన రచనలు అని చెప్తూ, ఈ నవలల రచయితల్లో కూడా పోలికలున్నాయని అన్నారు. ఇద్దరూ రేడియోలో ఉద్యోగచేయడం, అకాలమరణంపొందడమేకాక నవోదయంలో చివరకు మిగిలేది సీరియల్‌గా వస్తుండగానే ఆ పత్రిక ఆగిపోవడం, అలాగే తెలుగుస్వతంత్ర' లో యుగసంధి

వస్తున్నపుడే ఆ పత్రిక ఆగిపోవడంవల్ల కూడా ఈ రెండు నవలలకు పోలికలున్నాయని చెప్పారు. "యుగసంధి, చివరకు మిగిలేది నవలలాగానే చాలా ప్రఖ్యాతి పొందుతుందని అనుకున్నాం. అది నిజమైంది" అన్న మాటలు నవలా ప్రాముఖ్యాన్ని తెలియజేస్తాయి.[34]

దాశరథి రంగాచార్య రచించిన నవలలు చిల్లరదేవుళ్ళు, మోదుగుపూలు, మాయజలతారు, జనపదం మొదలగునవి వస్తు తెలంగాణ ప్రజల జీవితమూ, పోరాటమూ వస్తువులుగా వెలువడినవి ఈ నవలలన్నీ కూడా వర్గ సామరస్యాన్ని ప్రతిపాదించడానికి చేసిన ప్రయత్నాలే.

ఈ నవలలో అన్ని తరగతులకు చెందిన స్త్రీల జీవితాలు అద్దంపట్టినట్లుగా కనిపిస్తాయి. పార్వతి, డైసీ లక్ష్మి, రజని దీంట్లో ముఖ్యపాత్రలు. డైసీ చదువుకుని ఉద్యోగం చేస్తున్నా డబ్బుపైలోభానికి రోజుకొక్క పురుషుణ్ణిమారుస్తుంటుంది. కాని, రాజారావు విషయంలో మాత్రం నిజమైన ప్రేమను చూపిస్తుంది. రాజారావుభార్య పార్వతి పి. యు. సి. వరకు చదువుకున్నా ఆధ్యాత్మిక చింతనతో ఉంటుంది. ఆమెలో నాగరికతా ప్రభావం పడదు. భర్తలేని సమయంలో రామాయణ భారతాలు మాత్రమే చదువుతూ ప్రతినిమిషం భర్తక్షేమంగురించే ఆలోచిస్తూ ఇల్లాలు పాత్రను నిర్వహిస్తుంది. ఈమె చూడడానికి అందంగాలేకపోయినా మనసుమాత్రం చాలాసున్నితమైనది. నవలమొదట్లోనే రాజారావు డైసీ ఆకర్షణలోపడి పార్వతిని ఛీకొడుతుంటాడు. భవిష్యత్తులో ఎన్నో బంగారు కలలు కన్నతడు డైసీమూలంగా చెడు అలవాట్లకు బానిసైపోతాడు. ఇంట్లోబంగారు బొమ్మలాంటి భార్యను పెట్టుకొని ఆమెను నిర్లక్ష్యంచేసి ఎన్నో వ్యవహారాలలోమునిగిపోయి.

పట్నంవెళ్ళి, తాగి ముండలదగ్గరకు వెళ్ళి కాలక్షేపంచేసేమొగాళ్ళను తెలంగాణా గ్రామీణ జీవితంలోనేగాక నగరాలలోకూడా చూస్తాం, వీరి భార్యలకు అన్నీ తెలిసినా స్టేటస్ కోసం నోర్మూసుకుంటారు. స్త్రీ అనగానే ఆమెకు భర్త స్టేటస్సే తన స్టేటస్. వేశ్యల్లో వేరే సాంఘిక ప్రతిపత్తి ఉండదు.

యవ్వనంలో డైజీ అందాల పరిమళం వ్యాపిస్తుంది. డైజీని పెంచిన తండ్రి వ్యభిచారంలోకి తానే దింపుతాడు. పుష్పపరిమళం పేరగానికేం తెలుస్తుంది? అతనికి కావలసింది వ్యాపారమే; అలాచేతులు మారిన డైజీ రాజారావు సాన్నిహిత్యంలో సెదతీర్చుకుంటుంది. తండ్రి మైఖేల్‌వల్ల ఈ రంగంలోకి దింపిన మిత్రుడు సూరి డైజీని అడ్డంగా పెట్టుకొని రాజారావు దగ్గరనుండి డబ్బుగుంజడానికి ప్రయత్నిస్తుంటాడు.

పోచయ్య భార్య లక్ష్మి. పోచయ్యకు తన భార్యపై అమితమైన ప్రేమ ఉన్నా తాగుడువ్యసనానికి బలైపోతుంటాడు. రాజారావు ఒక రోజు లక్ష్మిని చూసాడు. ఆమె అందానికి ఆశ్చర్యపోయి ఆమె అందాన్ని డైజీ అందంతో పోల్చుకుంటాడు. డైజీ ఎంతో దుర్మార్గురాలిగా పట్టి పొగరుముండగా, కులుకులాడిగా కన్పిస్తుంది. ఆమె వల్లనే గుర్రప్పందాలు, పేకాట ఆడి కొంపగుల్లచేసుకుంటాడు. లక్ష్మిని వశంచేసుకుందామని ప్రయత్నిస్తుంటాడు. ఒక రోజు తను కట్టిస్తున్న ఆస్పత్రి భవనం దగ్గరికి వెళ్ళాడు నాల్గవ అంతస్తులో పనిలోనిమగ్నమై ఉన్న లక్ష్మిని పలకరించాడు. లక్ష్మిభయంతో వణికి పోయి గుండె దడ దడలాడుతుండగా వెనక్కి అడుగువేసింది. ఆమెనుపట్టుకుందామనుకున్న రాజారావు లక్ష్మితోసహా నాల్గవ అంతస్తునుండి క్రిందపడిపోతారు ఆస్పత్రిలో ఉన్న

రాజారావు కోలుకుంటాడు. కాని లక్ష్మి మాత్రం తన జ్ఞాపక శక్తిని కోల్పోతుంది. ఆస్పత్రిలో ఉన్న రాజారావుని చూడటానికి డైజీ రోజూ వస్తుంది. పార్వతి డైజీని చూసి ఆవేశానికి లోను గాకుండా డైజీతో సంతోషంగానే మాట్లాడుతుంది. ఆ సంగతి డైజీని ఆశ్చర్యపరుస్తుంది.

సాధారణంగా హిందూ భార్యలు భర్తలు పరాయి స్త్రీలతో ఉండటం సహించరు. అలా ఉండటం తమ భర్తల దోషంగాకాక ఆ స్త్రీల దోషంగా పరిగణిస్తారు. అందుకే పార్వతి ప్రసన్నత డైజీని ఆశ్చర్యంలో పడవేసింది.

పార్వతికి లక్ష్మిపై ఎటువంటి ఆసక్తి ఉండదు. లక్ష్మి ఒక పేదది. తమపని చేస్తున్నప్పుడుపడిపోయింది కాబట్టి ఆమె ఎలా ఉందో రోజూ చూడటం తన కర్తవ్యమను కుంటుంది. పార్వతికి పేదవారంటే, తిండిలేని వారంటే వార్పై దయగాని సానుభూతిగానిలేవు. ఆ పిడ విశ్వాసం ప్రకారం ఏజన్మలోనో పాపం చేసుకున్నవారు ఈ జన్మలో దరిద్రులై పుడతారని నమ్మకం. ఇటువంటి అభిప్రాయాలుగల పార్వతితో దరిద్రంసమాజంలోని అసమానతల ఫలితమని దోచుకునేవారున్నారు కాబట్టి దారిద్ర్యం ఉందని ఆమెతో వాదించే ప్రయోజనంలేదు. రాజారావు ఆస్పత్రిలో ఉన్నప్పుడు ఒక రోజు డైజీమ్మితనగర్భంలో పెరుగుతున్న పాపకి తండ్రి అతడే అని చెబుతుంది. ఆ సంగతి విన్న రాజారావు కోపంతో మండిపడి ఆమెను గెంటేస్తాడు. అదేసమయంలో లక్ష్మికి స్పృహవచ్చి 'నాపేరురజని ' అంటుంది. డాక్టరు విషయం గ్రహించి ఆమెకు పూర్వ స్మృతులు పోయాయనిచెబుతూ ఆమె మెదడుపై ఇప్పటిలో 'ఏమాత్రం భారం పడనివ్వద్దనీ, ఆమె పదిచెప్పినా మీరు నమ్మాల్సిందే. ఓపికతో

ఉండాల్సిందేనని చెబుతాడు. రాజారావు ఆమె మొహంలోని ఆకర్షణకు బందీ ఐతాడు. రజని అతనితో కబుర్లు చెప్తుంటుంది. కళ్ళతో మాట్లాడుతుంది. ఆమె పక్కనుంటే ఏదో అందని ఆనందాన్ని అనుభవిస్తున్నాడు. అతనికి లభిస్తున్నది మానసిక ఆనందమే. అతన్ని దగ్గరికి రానివ్వదు. తాకంగానే `టచ్ మీ నాట్' లా ముడుచుకపోతూ శవంలా పడిపోతుంది. రజని తన ఇంద్రియ తృష్ణ తీర్చుకోవడానికి ఉపకరించడంలేదు. ఆమెలో మార్పును తేవడానికి ఎన్నెన్నో ఊర్లు తిరుగుతారు. ఈ లోగా పార్వతి మగబిడ్డను కంటుంది. చాలారోజుల తరువాత పార్వతిని ప్రేమతో పలకరిస్తాడు. రజనిలో మొట్టమొదటిసారిగా రాజారావు తననుండి దూరమౌతున్నాడన్న తపన మొదలౌతుంది.

డైసీ సూరి దగ్గరికి తీస్తాడు. రాజారావు పూర్తిగా తనకాంట్రాక్టు పనులలో దివాలాతీస్తాడు. రాజారావు ఛీకొట్టినా రాజారావుపైన అభిమానంతో డైసీ అతనికి సహాయం చెయ్యడానికి ముందుకి వస్తుంది. తన వ్యాపారంలో వచ్చిన నష్టంతో రాజారావు రజని తన ఇంట్లో ఉందన్న విషయం మరచిపోతాడు. ఇంట్లోని దాసీలు `గుడిసెల్లముండ దొరసాని కూకున్నది'' అని ఈసడించుకుంటారు. తన్ని ఎవరూ సానుభూతి చూపించకపోవడంతో తనెవరో అర్థంగాక వెళ్ళగా డైసీకి దగ్గరవుతుంది. వేశ్యదృష్టితో చూసిన రాజారావు రజనిని బజారుముండని ఈసడించుకుంటాడు. ఆ మాటతో అహందెబ్బతిన్న రజని ఇంటిని వదిలి వెళ్ళిపోతుంది. డైసీ రజనికి సినిమాల్లో చేరుస్తానని ఆశ చూపిస్తుంది. సూరి సహాయంతో రజనిని ఉస్మాన్ అనే గూండాకి అమ్మడానికి ప్రయత్నిస్తుంది డైసీ. రజనిలో ఆలోచనలు ప్రారంభమౌతాయి. తను అక్కడికి తొందరపడివచ్చాను అనుకొని తిరిగి రాజారావు దగ్గరికి వెళ్ళిపోతుంది. అలావచ్చిన రజనిని రాజారావు తిరిగి ఆ ఉస్మాన్ కే అప్పగిస్తాడు. ఉస్మాన్

ఆమెను బలాత్కరించబోయి ఆమెతో ఘర్షణ పడతాడు. ఆఘర్షణలో సీసాపగిలి రజని తలకు గాయమౌతుంది. పోలీసులు ఉస్మాన్ని తీసుకెళతారు. లక్ష్మికి పూర్వస్మృతివచ్చి గూడెంలో వాళ్ళందరినీ గుర్తుపట్టి తన భర్త దగ్గరికి క్షేమంగా చేరుకుంటుంది. ఈ నవలలో లక్ష్మి దారితప్పి విచిత్ర పరిస్థితులలో మతిపోయి రజనిగా రూపాంతరం చెంది చివరకు లక్ష్మిగా పునర్జన్మనెత్తినా నవల చివరిదాకా తన శీలాన్ని కాపాడుకుంటుంది. అంతో ఇంతో చదువుకుని గౌరవంగా బ్రతికే మార్గంలేక గతిలేకవేశ్యావృత్తిని చేపడుతున్న డైసీ, పాత సాంప్రదాయాలతో పాత పద్ధతులతో తనమంచి తనంతో భర్తపాపాలను కడిగి వేసినపార్వతి ఈ నవలలో ముఖ్యపాత్రలు. వీరితో బాటు కార్మికులపరిస్థితులు కొంత సినిమాసమాచారం కూడా ఈ నవలలో కనిపిస్తాయి. దీనిలో డైసీ పాత్ర జాలిగొల్పుతుంది. స్త్రీకి ప్రాణమూ హృదయమూ ఉంటాయనే విషయంమనపూర్వీకులు అంగీకరించలేదు. స్త్రీ శరీరానికే తప్ప ఆమె మనో భావాలకి ప్రాధాన్యత ఇవ్వలేదు పురుషుడు. తనకు ఆనందాన్నిచ్చే ఉపకరణంగానే తప్ప పరిపూర్ణ వ్యక్తిగా పరిగణించలేదు. ఆ కారణంచేత శారీరక సౌందర్యం తగ్గగానే స్త్రీ జీవితం వ్యర్థ మౌతుంది. ఆధునికులు సాధారణస్త్రీకి ఇవి ఉంటే ఉండవచ్చునే విషయాన్ని అంగీకరించడానికి సిద్ధపడ్డారు.

డైసీ తను తల్లికావాలనుకుని తనలో ఎంత బలంగా ఉందో ఈ మాటలవల్ల తెలుస్తుంది. "నేను ఆడదాన్ని. . . . . . . . . . . . . . . . . . . తప్ప ఆ కోరిక ఉండటం. నాకు పాపకావాలి సార్, నేను తల్లిని కావాలి." అని అంటుంది. తనవేశ్యావృత్తి గురించి చెబుతూ ' నాది నీచమైన వృత్తి, ఈ వృత్తిదేశంలో ఉండకూడదంటున్నారు కాని దాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం ఏ చేస్తుందో నాకు తెలీదు. ఎవరూ సహాయం చెయ్యరని

నాకు తెలిసిపోయిం తరువాత ఆలోచించాను. ఈ సంఘటనన్ను ఒక విషపు పురుగులా చూస్తుంది దూర దూరంగా ఉండాలనుకుంటుంది' అని చనిపోదామనుకున్నా, చనిపోయిం తరువాత అందరూ ' కడుపు చేసుకుని చచ్చింది' అనేటట్లుగాని నాను ఖ్యాతి చూపించరని అందుకే చావలేదని అంటుంది.

చావుతరువాత కూడా తనకవమానం జరగొద్దని జనంతనను కీర్తించాలని, తనపేరు నిలిచి ఉండాలనే కాంక్షమనిషి మనస్తత్వాన్ని తెలియజేస్తుంది. జనంలో సగభాగం ఉన్న స్త్రీలు విప్లవ పోరాటాల్లో పాల్గొనటానికి ముందుకు రావాలని, వస్తున్నారనటానికి నిదర్శనమే అల్లంరాజయ్య 'అగ్నికణం' నవల్లో ప్రధాన పాత్రలయిన బియ్యక్క పోరాటజ్వాలలో ఎలా అగ్నికణంగా మారిందో రచయిత చిత్రీకరించారు.

ఇప్పటి వరకు అన్ని తెలంగాణ నవలల్లో పేదవాళ్ళని పెద్దవాళ్ళు హింసలు పెట్టడమే చూసాం. ఈ నవల్లో పెద్దవాళ్ళ కుటుంబాల్లో మళ్ళీ మొగవాళ్ళు ఆడవాళ్ళను హింసలకు గురిచేయడం కన్పిస్తుంది.

బియ్యక్క పాత్రను చదువుతున్నంతసేపు ఆనాటి రజాకార్ల పాలన పరిస్థితుల్లోని కథ ఇక్కడ ప్రస్తావించడం అప్రస్తుతం కాదనుకుంటాను. 1948వ సంవత్సరం జూలై 10వ తారీకు కృష్ణాపత్రికలో '' నాకాసిగ్గు? నా స్వాతంత్ర్యం ఎప్పుడో పోయింది '' అనే పలాకతో ఒక రజాకార్లచే చెరుపబడ్డ స్త్రీ కథనం పడింది. ఆ సంఘటన క్లుప్తంగా ఇలా ఉంది. రైలుపెట్టెలో ఉన్న ప్రయాణీకులు హైదరాబాదు విషయాలు చెప్పుకుంటున్నారు. రజాకారుదురంతాలు, కాంగ్రెసుకుల కష్టాలు వర్ణించి విషాదభరితులౌతున్నారు. ఇంతలో అదే పెట్టెలో ఉన్న ఒక స్త్రీ లేచి నిలబడింది ఒంటిమీదనున్న బట్టలన్నీ తీసివేసింది. నగ్నంగా నిలబడింది. ఏమిటీ

ఘోరమని అంతా తలలు వంచుకున్నారు. ఆమె అలాగే నిలబడింది. ఆ పెట్టెలో ఉన్న ఒక వృద్ధుడు ధైర్యం చేసి ఆడపిల్లవు అలా నగ్నంగా ఉండటం తప్పుకాదా అని ప్రశ్నిస్తాడు.

ఆ మాటతో ఆమె తొక్కతొక్కిన పాము రీతిగా లేచిందట 'తప్పా? నాకు తప్పా? ఏ నోటితో చెప్తున్నారామాట? నేను ఆడదాన్నా? నైజాం కిరాతకులు నన్ను వారం రోజులు ఇలా నగ్నంగా చెట్టుకు కట్టేసి అట్టే పెట్టారు. నా స్త్రీత్వాన్ని ఆనాడే దొంగలించారు. నా ఆడతనం ఆనాడే పోయింది. ఇంకా ఆ డదానినంటారేమిటి? చూడండి, నా వంటినిండా గాయాలు. స్త్రీత్వం ఒకసారి పోయినతర్వాత మళ్ళీ వస్తుందా? ఇలా ఉన్నది మా స్థితి. మీరిలా కూర్చొని కబుర్లు వింటున్నారు. నేనేం సిగ్గుపడవల్సింది లేదిక. 'మీరు పడవల్సింది' అని ఒక్కొక్క ప్రయాణికుని దగ్గరకు వచ్చి తన ఒంటిపైనున్న గాయాలను చూపించిందట. పెట్టెలో ఉన్నవాళ్ళంత సిగ్గుతో తలలు వంచుకున్నారు. ప్రముఖ కవి ఆరుద్ర ఆలోచనల ట్రైన్ కదలడానికి తెలంగాణాలో నిజాం రక్కస పాలకులచే చెరచబడ్డ ఈ స్త్రీ కథ చదివే వారు త్వమేవాహ రచన మొదలెట్టారు.[35]

ఆ స్త్రీ పాత్ర బియ్యక్కలాగా ఈ నవల్లో చోటు చేసుకుందేమోనన్న ఊహ వస్తుంది. ఈ నవల్లో ఖాసామియ్య క్రూరత్వం గ్రామాలలో ఎన్నెన్ని రకాలుగా విజృంభిస్తుందో, మనుషుల్ని ఎన్నెన్ని రకాలుగా గాయపరుస్తుందో బియ్యక్క జీవితం చెప్తుంది. ఖాసామ్య ఎలుగుబంటులను వేటాడదలచి మనిషిని ఒంటరిగా వేడి పకడ్బందీగా వేటాడుతుంది. మొదట ఆ మనిషి మీద సాంఘికంగా దాడి ప్రారంభమౌతుంది. సాధారణంగా ఇలాంటి కొలిదాడుల్లో ఎరలు మాత్రం స్త్రీలే!

నవల చాలామటుకు ఫ్లాష్‌బాక్‌లో నడుస్తుంది. అంటే ఒకరకంగా ఇది ఆత్మకథ రాసుకున్నట్లు వుంది చాలాచోట్ల! ఈ నవల్లో ప్రధానమైన పాత్ర బియ్యక్క పికిలి, ఇద్దరూ దళంలో చేరినవాళ్ళు. ఒకప్పుడు ఇద్దరు ఒకే గ్రామంలో అక్కాతమ్ముడుగా ఉంటూ గ్రామ దౌర్జన్యాల్ని తమకళ్ళలో చూసినవాళ్ళు.

పికిలి తనకు తెలిసిన బియ్యక్క కథను తనకు గుర్తున్నవరకు రాస్తాడు. దళంలో కలిసినపుడు బంకుటాపే బియ్యక్క చేతిలో పెడతాడు. బియ్యక్కతో తన స్నేహం, వీరిద్దరూనిజానికి అక్కాతమ్ములుకారు కాని అంతకంటె ఎక్కువ ప్రాణస్నేహితులని చెప్పొచ్చు. బియ్యక్క జీవితానికి పికిలి మాత్రమేతోడు; వారిద్దరూ కల్సి కథలుచెప్పుకోవడం, చెరువులో ఈదడం. ఆఇద్దరూ ఎప్పుడూ ఒకే జట్టుగా ఉండేవారు. బియ్యక్క గురించి ఊర్లో ఒక్కొక్కరూ ఒక్కొక్కతీరుగచెప్పుకునేవాళ్ళు. అవి వింటున్నా అప్పట్లో పికిలికి, తెలిసేది కాదు. ,పికిలి పేరు నిజానికి రామలింగు, బియ్యక్కే 'పికిలింక' అని పేరు పెట్టింది. బియ్యక్కను అందరూ ఎందుకు తిడుతుంటారో ఒకసారి బియ్యక్కనే అడుగుతాడు. దానికి సమాధానం ఏంచెప్పాలో తోచక ఉండిపోతుంది. పికిలి కారంముద్ద మింగుతానని బెదిరించగానే చిన్నవాడితో ఎలా ఎలా చెప్పాలో తెలియక తనకు కులంలేదని, తనకు పెండ్లిగాదని , ఎవడో ఒకడుతన దగ్గరికి వస్తాడని చెప్తుంది. పికిలికి ఒక్క ముక్క అర్థంకాక మౌనంగా ఉండిపోతాడు. బియ్యక్క అందంగా ఉండేది. బీడీలు తాగుతుండేది. సారాకి అలవాటు, సారాయి తాగినాడు మాత్రం బియ్యక్క మనసులోనున్న మాటలన్నీ బయటికి వచ్చేవి ' మొగకుక్కలకొడుకులందరికి నేను గావాలె, .. మీ పుటక ల ముండమొయ్య... తొందురు బాలిగానికి,పిట్టగాళ్ళ

మొండోనికి, కుష్టువ్యాధి రాయలింగనికి, మొగిలిగానికి అందరులంజకొడుకులకు నేను గావాలె. కాని నన్నెవడు సేసుకోడట. నేను లంజను... నన్నెవడు గిట్ల సేసింది. నాకు కులంలేదు, కులంలేని దానితోని కులికే మగబాడుకవ్ గాళ్ళందరికి భారీ భారీ కులాలున్నాయి'' అంటూ అంతూ పొంతులేకుండ తిట్టి చివరికి ఏటూ పేతకాక ఏడ్చేది.

'బయ్యక్కకు తల్లి, అన్న ఉన్నారు తల్లి ఎప్పుడూ గడిచిన రోజుల్లో పొందిన సుఖాన్ని నెమరు వేసుకుంటూ నశాన్ని పీల్చుకుంటూ ఉండేది. బయ్యక్క అన్న నర్సయ్య. మనిషి చాలా జీబురుమనిషి ఎప్పుడో మాసిపోయిన బట్టలతో, ఎర్రటి కండ్లతో ఉండేవాడు. ఎప్పుడో ఒక్కసారి గుడిసెకు వచ్చేవాడు. ఆ వచ్చినరోజు తల్లి, చెల్లెని గుద్దులు గుద్దేవాడు. అతనికి కోపం ఎవరి మీదో తెలుసు. అది తీర్చుకోలేక కసితో ఇంట్ల ఉన్న ఆ ఇద్దర్ని చితక బాదుతాడు.' (పే 29-30)

పికిలి, బయ్యక్క మంచెమీద ఉన్నప్పుడు మొగిలయ్య వస్తాడు. బీడిల కట్ట తెచ్చిస్తే తన మదాన్ని తీర్చుకుంటాడు. బయ్యక్క అట్ల మరో మొగోడితో అర్థాంతరంగా వెళ్ళిపోవడంతో పికిలికి బయ్యక్కపైన కోపం!

ఒకరోజు గౌరయ్య బయ్యక్కని రమ్మంటాడు, బయ్యక్క ఒప్పుకోక పోయేసరికి పంచాయతి పేరుతో పంతంతో తీసుకుంటాడు నర్సయ్య రోషం పట్టలేక తల్లి వీపు మీద గుద్దుతాడు. బయ్యక్క 'ఏడుసు.'' అంతయిపోయింది. గముసలి గబ్బిలమ్మ కొడుకు అన్నంత పనేసిండు. నేలసెక్క, దున్నపోతులా అన్ని గంగల గట్టిపోయినయ్. మా అన్నగాన్ని, అని చేతులు నరికి కుప్పలు పెట్టి, నుగ్గు నుగ్గు గొట్టిపారేసిండు'' అంటూ దొరల దౌర్జన్యాన్ని చెప్పుంది.

పికిలి రాసిన కథ బయ్యక్క గురించి పైపైకి మాత్రమే కన్పించే జీవితం. అద్భుతదీపం తర్వాత బయ్యక్క, తన జీవితపులో లోతుల్లోకి వెళ్ళి మనసుపొరల్లో దాగిన విషయాల్ని బైటికి తెచ్చే ప్రయత్నం చేస్తుంది.

తానెప్పుడు చెడిపోయిందో తనకు సరిగా గుర్తులేదు కాని ఈ మగవాళ్ళందరి మీద కసితో నిండి పోయింది బయ్యక్క హృదయం' దినమంత నల్లమిట్ట తిర్గి పిట పిట మాడితె తప్పెడు గింజనియ్యని లంజెకొడుకులు నేను కండ్లు మూసుకొని తెరిస్తె రెండు రూపాయలు పారేత్తరు .. నీతిని గోదాట్ల గలుప కడుపు నింపుతదా? నాకు కులమే లేనప్పుడు, నా కడుపు మాడిపోతున్నప్పుడు నీతిని నేనేం జేసుకోవాలె'' ఇది బయ్యక్క అభిప్రాయం. కడుపుల పిండాన్ని కరిగియ్యన్న నాడు మాత్రం కడుపులనాభి కలుక్కుమనేది. తాగి అందరినీ హేళనచేస్తూ, ఒకరకమైన తృప్తిని అనుభవించేది. కొందరు మాత్రం ఈ కోపం మంచిది కాదని, ఊరుమీదికోపాన్ని నీమీద చూపుకుంటున్నవ్ అని మందలించే వాళ్ళు.

బయ్యక్క, నర్సయ్య ఒంటపనికి కుదురుతారు ఇద్దరూ కల్సి పొద్దంతా పనిచేస్తారు. ఇద్దర్కి అయిదు రూపాయలు సంపాయించుకుంటారు. ఒక నెల పదిహేనురోజులు అన్నీ అలవాట్లు మానేసి హాయిగా ఉంటున్న సమయంలో బయ్యక్కకు నెలతప్పింది. మొగిలయ్యే దానికి కారణం అని తెలుసుకుని అతనిదగ్గరకి వెళ్ళి చెప్తుంది. అతను తప్పించుకుంటాడు. చివరికి ఎవరేమైనా కనడానికే నిర్ణయించుకుంటుంది.

ఒకరోజు కోమటి బాపయ్య తనతో రమ్మంటాడు, తండ్రి రాంగానే మాట మార్చి బయ్యక్కే తననురమ్మందని చెప్పాడు. అది విన్న నర్సయ్య బయ్యక్కను బాదితన్ని ఆ రోజు ఇంట్లోనుంచి వెళ్ళిపోతాడు. ఆ రోజునుంచి నర్సయ్య కన్పించడు. కొద్ది రోజుల్లోనే బయ్యక్క తల్లి చనిపోతుంది. బయ్యక్క ఒంటరిదైంది. అదే అదనుగా రోజు కొక్కరు. కోమటోడు, బాపడు, దొరబామ్మరిది పాపరాజు. అందర్నీ వదిలించుకోవడం కష్టమౌతుంది. వారందరూ కూడి బయ్యక్క గుడిసెలో వున్న సామానంతా చిందర వందర చేస్తారు. ఆ సమయంలో బయ్యక్కను ఆదుకుంది పికిలి కుటుంబం మాత్రమే. అదే ఒక రోజు వాళ్ళ ప్రాణాలకు ఉరి పెట్టినట్లయింది. పికిలితండ్రి ఊరికి ఎదురుతోనిన్ను కాపాడలేను అని ఒక నాటి రాత్రి చెప్తున్నప్పుడు పెద్దలందరూ ఇద్దరి చేతులకూ జనుప పగ్గాలు వేసి కట్టారు. తెల్లవారి పంచాయితీలో పికిలి తండ్రి ఎంకటికి, బయ్యక్కకి అక్రమ సంబంధం అంటగట్టి, బయ్యని ఊర్లోంచి వెలివేస్తారు. ఎంకటికి పదిహేనువందల రూపాయలు దండుగ విధిస్తారు.

ఆ రకంగా బయ్యక్క పల్లెలో తన జీవితానికి స్వస్తి చెప్తుంది. ఆ రాత్రే ఏడు నెల్ల పొట్టతో బస్సెక్కి వచ్చింది బస్టాండులో, రైల్వే స్టేషన్లో అడుక్కోవటానికి కూడ సిద్ధపడింది చివరకి దొంగతనంగా బొగ్గుబస్తాలు అమ్మేందుకు కుదిరింది. అట్లా కొద్ది రోజులు గడిచాయి. పడుకోవడానికి సమస్య, చోటు దొరకక ఎక్కడన్నా ముడుచుకుంటే మళ్ళ ఎవడో ఒకడు చేయేసేటోడు, ఒక తాగుబోతు దగ్గరికి వస్తుండంతో ఏదో ఒక గుడిసెలోకి జొరబడింది అది రాజారాం గుడిసె. ఆ నాటినుంచి పాత బయ్యక్క చనిపోయింది. ఆ గుడిసెలో కొత్త ప్రపంచాన్ని చూసింది. అందరికీ చేరువైయింది. మొట్టమొదటిసారి ఆ మొగోళ్ళలో

ఆకలిచూపులు కన్పించలేదు ఆ మెను 'అక్కా' అనిసంబోధించగానే గుండె గొంతుకలోకి వస్తుంది. కొద్ది రోజుల్లో మృత శిశువును కంటుంది. ఏ బిడ్డ కోసం ఊరందర్ని ఎదిరించిందో ఆ బిడ్డ లేదు. ఆరు నెలల్లో కోలుకుంటుంది. అక్షరాలు రాయటం నేర్చుకుంటుంది. రాజారాం పార్టీకి చెందినవాడు. కంపెనీలో జరుగుతున్న అన్యాయాల్ని చెప్తుకొస్తాడు. అతనికి సాయపడ్తూ, కాయితాలు పంచుతుంది. రాజారాంను జైల్లో వేస్తారు ఆ రోజునుంచి బియ్యక్క లాల్‌సలామ్ దళానికే అంకితమైంది. సంగాలను పెట్టడం, రాజకీయాలు నేర్పడంలాంటివి నేర్పుతుంది ప్రజలు. ఆ పోరాటంలో ఎందరు మన్నైపోయినా బియ్యక్క మాత్రం, వారందరి తరఫున బతికే వుంది. ''విప్లవం వర్ధిల్లాలి'' అని ఆ చెట్టుసాక్షిగా, అడివిసాక్షిగా తన జీవితాన్ని రాసి వారిముందు పెట్టింది.

అయితే బియ్యక్కలాంటిస్త్రీలు నిజంగా పోరాటంలో చేరడం సాధ్యమవుతుందా అన్న ప్రశ్న ఎవరికైనా కల్గుతుంది, రచయిత'' ఇక బియ్యక్కలాంటి పతితులు, భగ్నులు దగాపడిన చెల్లెళ్ళు, విముక్తి పోరాటంలో చేరడం సహజమై అనివార్యమైన విషయం.. ఇప్పుడా లోచిస్తే అలాంటిస్థితిలో పోరాటంలోకి వచ్చిన వాళ్ళ విముక్తి పోరాటంలో కీలకమైన పాత్ర నిర్వహించడం గురించికొంత కల్పితం అసహజత్వం ఉన్నట్లు తోస్తుంది..పోరాటంలో చేరడం అనివార్యమే అయినా వాళ్ళు పోరాటం ఉన్నస్థితిలోకి వచ్చినపుడు ఎంతో తర్ఫీదు అనుభవం ఉంటే తప్ప బియ్యక్కలాగా ప్రవర్తించలేరు'' అని రాసారు, అయితే ఇలాంటివాళ్ళు పార్టీలోకి వచ్చినపుడు వారికి అవగాహన కలిగించే అవసరం ఉందని, ట్రెయినింగ్ లాంటిది ముందు వాళ్ళకు ఇవ్వాలని ఇతర నవలల్లో కూడా పేర్కొన బడ్డాయి. అందుకే నవలగురించి అభిప్రాయ భేదాలొచ్చినప్పుడు,'' లోప భూయిష్టమైన ప్రవర్తన కల్గిన ఒకానొక స్త్రీ ప్రధాన పాత్ర

చెయ్యడం గురించి కొన్ని అభ్యంతరాలు వెలువడ్డాయి. నిజానికి అవి న్యాయమైన విమర్శలు కావు. ఉద్యమంలోకి వస్తున్న వాళ్ళలో, జీవితంలో దగాపడి దౌర్జన్యానికిలోనై వ్యక్తిగతమైన విముక్తితో బాటు సమిష్టి విముక్తిని ఆశించే వాళ్ళు కూడా ఉండవచ్చు. లైంగిక దౌర్జన్యమూ దోపిడీస్వైతం సామాజిక విషయాలే'' అన్న కాకర్లవెంకటనర్సింహంగారి మాటలు గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

'' వర్గ సమాజంలో స్త్రీ మొట్టమొదటి బానిస'' అని ఎంగెల్సు స్త్రీని స్త్రీ అన్న పదంలోకి'ప'కారం సత్వగుణాన్ని ప్రతిబింబిస్తూ. స్త్రీని సాత్వికురాలిగానే నిరూపిస్తుంది. అయినప్పటికి స్త్రీలు ప్రపంచంలోని వివిధ పోరాటాలలో పాల్గొని సాంప్రదాయిక వాదాలను, విలాసావాదులను విస్మయపర్చారు. ప్రపంచంలో ఏదేశంలోనైనా 18,19 వ శతాబ్దం ముందటి కాలంలో స్త్రీ బానిసగానే వ్యవహరించ బడింది;

సంస్థాన జనాభాలో స్త్రీలు పురుషులు సమానంగానే ఉన్నప్పటికి స్త్రీ చాలా వెనుకబడివుంది దాదాపు అన్ని వర్గాలలోని స్త్రీలు పురుషాధిపత్యం కింద బానిసగానే ఉన్నారని చెప్పవచ్చు, పాలకుల సంస్కృతి ప్రజలలోను ప్రవహించి, స్త్రీని నాలుగు గోడలకే అంకితం చేసింది. కాకపోతే ఉత్పత్తిలో పాల్గొనే స్త్రీ బాహ్యప్రపంచంలోకి వస్తూ దొరల, భూస్వాముల విషపుకన్ను పడి అదనంగా మరికాస్త దోపిడికి గురిచేయబడేవి.

దొరల గడీలలో తాత, తండ్రి, కొడుకులు మనవలు, అల్లుళ్ళు, ఒకరేమిటి దొర బంధువులలో ఎవరికీ కాదనలేని 'ఆడబాప' ఆ నాడు స్త్రీకి సమాజం ఇచ్చే విలువకు నిన్న నిదర్శనమాత్రమే.

తెలంగాణా సాయుధ పోరాట కాలంలో స్త్రీకి ఎంత అవమానం జరగాలో అంత అవమానం జరిగింది. ఇంటా, బయటా సుఖంలేని పరిస్థితి, ఆర్థికమాంద్యం తెచ్చిన పేదరికం దొరల, వ్యాపారస్థుల దోపిడి వారిని మానసికంగా ఆర్థికంగా బాగా దిగజార్చింది.

స్త్రీలకి ఎలాంటి రక్షణలేదు. పనికి వెళితే దొర సేత్సందార్లు, అధికార్ల కామానికి బలికావలసి వస్తుంది. వీరి కోరికలకు ' కులం ' అడ్డురాలేదు.

స్త్రీలపై దొరల దుండగాలను, దౌర్జన్యాలను వివరిస్తూ అనేక జయాలు పోరాట కాలంలో వచ్చాయి. వీటిని పరిశీలిస్తే ఆ నాటి స్త్రీల దుస్థితి వివరంగా తెలుస్తుంది. విసునూర్ దేశ్‌ముఖ్ తల్లిని అమ్మ అని, పిలవకూడదు. '' నా తండ్రికి భార్యనా '' అని గద్దిస్తుంది ' దొరసాని ' అంటే ' సానినా ' అని ఆక్షేపిస్తుంది. ఆమెను దొర అనే పిలవాలని శాసిస్తుంది. ఈమె మనిషికాదు. స్త్రీ అంతకంటేకాదు; బ్రహ్మరాక్షసి ఈ మె బంటే కొమరయ్య హత్యకు మూలకారకులు. అటువంటి సమాజంలో వివిధ ఆ చారాలతో, కట్టు బాట్లతో తర తరాలుగా అణచబడి వున్న స్త్రీ తన సంసారం, తన పొలం, తన వంట పిల్లలు, తన అడవి పనులతోనే రోజులో ఇరవైనాలుగు గంటల్లో, పదహారు, పద్దెనిమిది గంటలవరకు సతమతమవుతూ ఇపుడిపుడే తేరుకుంది, తనపై సాగుతున్న అణచివేతను అర్థంచేసుకుంటుంది. భగవంతుడు, పాపం, పుణ్యం, రివాజులు, పనికిరాదు అన్న పదాల మాటున ఇన్నాళ్ళు తనకి హీనంగా కట్టిపడేసిన తారులోని గుట్టును అర్థంచేసుకుంది. లోకంలో తనని గూర్చే కాక లోకం గూర్చి, తనూ తెలుసుకుంటుంది లోకం మారాలని ముందుకు వచ్చింది.

మగాడితో ఏ విషయంలోనూ తీసి పోకుండా, ప్రతి పనిలో భుజం, భుజం కలుపుతూ ఒళ్ళు వంచి కష్టపడే స్త్రీలందరూ తమ వ్యక్తిత్వాన్ని గుర్తించమంటున్నారు. ఆ ంతరి మాటలకూ తలూపుతూ గంగిరెద్దులా పడివుండం అని చెబుతున్నారు. తమను గురించి పట్టించుకోమంటున్నారు. తమకూ, సంఘాలు, రాజకీయాలు అవసరమే అని గుర్తుచేస్తున్నారు. తాము పోట్లాడతామంటున్నారు. మగాడితో అన్ని పనుల్లో, పాలుపంచుకునే ఆడది సంగంలో, పోరాటంలో ఎందుకు పాత్రురాలు కాకూడదన్నారు. తమ అన్నదమ్ములతో, కులంవాళ్ళతో, గూడెంవాళ్ళతో కలిసి తమ బతుకుల్ని సాగుతున్న దోపిడీని ఎదిరిస్తూ, భూమికోసం పోరడక తప్పదని చెప్పారు.

బతుకు పోరు కోసం ఎదురు తిరుగుతుంది న్యాయంగా తనకు చెందాల్సిన ధరగూర్చి గొంతెత్తి అరుస్తుంది. కష్టపడే కూలిబిడ్డ, చెమటోడ్చే కష్టజీవి ఎవడిపయన పడుండాల్సిన అవసరం లేదంటుంది. అదిరింపులు, బెదరింపులు, ఈ సడింపులు, ఛీత్కారాలు చెల్లవంటుంది. మొదట అధికారులు ఇచ్చినంతకూలి తీసుకుంటూ, రమ్మన్ననాడే కూలికిపోతూ నానా అవస్థలు పడేవారు. కంటికి నచ్చిన పడుచులతో సరసాలు చేస్తూ, వాడి లైంగిక మదాన్ని తీర్చుకోవటానికి వేరే పనికి పంపేవారు. ఇష్టమొచ్చినట్లు వాడుకొని నలిగిన పువ్వులా చేసి చేతులు దులుపుకుంటారు. దురదృష్టంకొద్దీ ఆ స్త్రీ కడుపు పండితే పాటు నాటువైద్యంతో సరిచేసేవారు కొందరైతే, కొందరు కులపెద్దల చేతులు తడపడం. ముడుపుకోసం 'నాదికాదుపో' అనడంతో సమస్య తీరిపోతుంది. ఈ గతకాలం దొరబాబుల వైభవం ఇకపై సాగవంటుంది.

తమబతుకులో ముడిపడి ఉన్న అనేకకూలీ పనుల్ని చేసిన కష్టాన్ని అతి తక్కువరేట్లకు బహిరంగంగా దోపిడీ చేసే కాంట్రాక్టర్లను నిలదీయడం నేర్చుకున్నారు. తమపై అన్నివిధాల దోపిడి, అణచివేతను, తమ శీలాన్ని శంకిస్తూ వెలగబెట్టే దగాకోరు అధికార్ల వరకు, అందరితో పోరాడి సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. పోరాటమార్గంలో అన్నలతో భుజం కలుపుతూ కదనరంగానికి సిద్ధమవుతున్నారు ఊరిపెద్దలు హేళన చేసినా ఇంట్లో వాళ్ళు గింజుకున్నా వారందర్నీ ఎదిరించక తప్పలేదు ఇంతవరకూ వేరు బిడ్డకొచ్చి ఓ అయ్యచేతిలో పెట్టి చేతులు దులుపుకుంటే భరించి సహించారు. తాము చేసేది తప్పు కాదని వాదించారు మగాడితో, అన్ని పనుల్లో పాలుపంచుకునే ఆడది 'సంగం'లో పోరాటంలో ఎందుకు ముఖ్యపాత్ర వహించకూడదని అడిగారు. తమ బతుకుపై సాగుతున్నదోపిడీని ఎదిరిస్తూ భూమికోసం పోరాడక తప్పదని ఖచ్చితంగా చెప్పారు. ప్రతి సమస్యలోనూ భాగస్వాములుగా ఉంటూ అన్ని పోరాటాల్లోను పాలు పంచుకుంటున్నారు.

ఎక్కడో చిన్న చిన్న ఈ తెలంగాణా నవలలో స్త్రీ పాత్రలన్నీ కొన్ని చిన్న చిన్న భేదాలుగా కనిపిస్తే మరికొన్ని నవలలో సజీవపాత్రలుగా తెలంగాణా పోరాటంలో ప్రముఖపాత్ర వహించిన స్త్రీలు కనిపిస్తారు. 1946 నుండి 1951 వరకు హైదరాబాదు సంస్థానంలో ఫ్యూడల్ జమీందార్ల మీద, రజాకార్ల రాక్షసత్వం మీదా, తరువాత భారతసైన్యం మీద తెలంగాణాలో స్త్రీపురుషులు చేసిన తిరుగుబాటు ఈ నాటొక ఇతిహాసమైంది. అదే ఆ నాటి రైతాంగానికి చావు బతుకుల పోరాటం. తెలంగాణా పోరాటంలో స్త్రీలు పురుషులకు తీసి పోకుండా కొరియర్లుగా దళాలలో చేరి కొండల్లో, గుట్టల్లో, ఎండకు ఎండి వానకు తడిసి

కష్టసుఖాలు పంచుకున్నారు. చాలా మంది స్త్రీలను శత్రువులు చింత బరిగెలతో పళ్ళు చిట్లిపోయేట్లుగా బాదారు. తమ కళ్ళముందే ప్రాణానికి ప్రాణమైన కన్న బిడ్డల్ని హింసిస్తుంటే కుటుంబ సభ్యులను అరెస్టుచేసి కాల్చి చంపుతుంటే చూస్తూ భరించారు.

భూమినిలుపు కోవడంలో, కూలీ పెంపుదలకోసం పార్టీ సహాయంతో పోరాడారు. భూసంస్కరణ చట్టాలన్నింటిలో కౌలుదారీ చట్టం చాలా అభ్యుదయ కరమైనది. ఈ చట్టం తెలంగాణా పోరాటం వల్లనే వచ్చింది. వీనో ముఖ్యమైన మార్పుగా వెట్టిచాకిరి నిషేధించబడింది. ముఖ్యంగా దేవిపల్లి జాగీర్దారీ వ్యవస్థలో ఈ వెట్టిని నిషేధించడంవల్ల స్త్రీల జీవితాల్లో కొంత మార్పువచ్చింది. ఈ మార్పు తమ మంచికే జరిగిందని చెప్తూ పెంపటి గ్రామానికి చెందిన సోమక్క '' మేం కమ్యూనిస్టులకు సాయంచేసినమంటే అది మామంచికే అనుకున్నం, ప్రజలకు భూమి వచ్చింది లేచే బాధ తప్పింది. గప్పుడు మేమిట్ల కూకొని మాట్లాడుతుంటిమా? గిప్పుడు మాట్లాడుతున్నాం. కొంచెం మంచి బట్ట కట్టుకుంటె గింత కుంకుంబొట్టు పెట్టుకొని పువ్వులు పెట్టుకుంటె 'ఏందే ఏమనుకుంటున్నవ్' అంటుండ్రి'' ఇటువంటి వాతావరణంలో ఉన్న స్త్రీలు తెలంగాణా రైతాంగ పోరాటం ద్వారా ఇంటి నాల్గుగోడలమధ్యనుండి బైటికిరాగలిగారు. '' ఆ రోజుల్లో ఈ గోడౌతల ఏముందో మాకు తెలియదు. మేం బైటికి వెళ్ళేవాళ్ళముకాదు, ఇప్పుడు మేము బైటికి వెళ్ళి వ్యవసాయపు పనులు చూసుకుంటున్నాము. పరదా లేకుండాపోయింది''. ఈ రకంస్త్రీలు ఆ పోరాటంలో పాలుపంచుకున్నందు వల్లనే రాములమ్మ, సుజాత, కమల లాంటి పాత్రలు నవలల్లో జీవం పోసుకున్నాయి. కథా కల్పితమైన పాత్రలుగాక సజీవ రూప చిత్రాలుగా మనముందు సాక్షాత్కరించాయి. స్త్రీలపై అత్యాచారాలు' ప్రజలమనిషి ''మినహా

అన్ని నవలల్లోనూ అత్యంత ప్రాధాన్యంతో చిత్రించబడ్డాయి. అన్ని నవలల్లోను భూమికొరకు ప్రజలు చేసే పోరాటంలో స్త్రీలు అగ్ర భాగాన నిల్చారు. కొన్ని నవలల్లో వాళ్ళే ముందు చొరవచూపితే ప్రజలు కదిలివచ్చారు.

గుగు నవలలో అంతమ్మ అనే కంసాలి స్త్రీపై జగ్గయ్య దొర తలపెట్టిన అత్యాచారం, ఆమె భర్త నాగభూషణం ఆలోచనల్లో, స్త్రీలపై ఆ గ్రామపెత్తందార్లు అమలు చేసిన అవమానాలు, స్త్రీల ఆత్మహత్యలు చెప్పబడ్డాయి. 'ఓనమాలు' నవలలో చాకలి పద్మాలు అనే సంఘ కార్యకర్త పాత్ర అతని భార్య మంగమ్మపై సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి దుర్మార్గం కన్పిస్తుంది. చదువులేకున్నా, భూస్వాముల దౌర్జన్యాన్ని అనుభవిస్తూ ఉండి 'సంగం' గురించి తెలుసుకొని, తనను, తనప్రజల్ని సంగం బాగుచేస్తుందనే ఆశయంతో ముందుకు నడిచిన రాములమ్మ పాత్ర, భూస్వామ్య కుటుంబంలో పుట్టి, విద్యావతియై తన కుటుంబంలోనే జరుగుతున్న అత్యాచారాలకి వ్యతిరేకంగా పార్టీలో చేరి కమ్యూనిస్టుగా మారిపోయిన సుజాత, ఉన్నత కుటుంబంలో పుట్టి, పార్టీకోసం తన జీవితం తుది వరకు ఉంటానని చెప్పే కమల, వీరంతా ఒకతరం. దళంలో ఉన్న రాధక్క, బీడీ కార్మికురాలు లక్ష్మి, రామక్క, బియ్యక్క వీరంతా ఒకతరం, వీరందరూ తమ పాత్రలద్వారా తెలంగాణ స్త్రీల పరిస్థితిని కళ్ళముందు పెట్టారు. ఫ్యూడల్ వ్యవస్థలోని స్త్రీల పరిస్థితిని, జీవితాలను, వాస్తవాలను బట్టబయలు చేశారు.

తర తరాలనుంచి అణగ దొక్కబడి ఉన్న తమజాతిని చైతన్యవంతులుగా చేయటానికి సిద్ధపడి, త్యాగాలు చేసిన వాళ్ళు వీరు! ఒకే రకమైన ఆశయంతోనూ, మార్పును కోరుతూ, చైతన్యంతో ముందుకు సాగిపోతారు. అందుకే వీరు స్త్రీలందరికీ ఆదర్శప్రాయమై నిలుస్తున్నారు.

## 5వ అధ్యాయం

1. స్త్రీ ॥ నవల ॥ పేజి.- 18
2. తెలుగు నవలల్లో సామాజికచైతన్యం. పేజి - 63
3. స్త్రీ - పేజి - 18
4. మనకు తెలియని మన చరిత్ర - తెలంగాణ పోరాటంలో స్త్రీలు, పేజి - 6
5. తెలంగాణ విమోచనోద్యమం - పేజి - 134
6. గంగు - పేజి - 247
7. ,, పేజి - 365,366
8. ,, పేజి - 376
9. ,, పేజి - 379
10. వర వరరావు - తెలంగాణ విమోచనోద్యమం - పేజి - 140
11. ,, ,, - పేజి - 143
12. ,, ,, - పేజి - 307
13. మనకు తెలియని మనచరిత్ర - తెలంగాణ రైతాంగపోరాటంలో స్త్రీలు - 22
14. తెలంగాణ విమోచనోద్యమం - పేజి - 382
15. ,, ,, - పేజి - 428
16. మాక్సింగోర్కీ - అమ్మ, - పేజి - 440
17. వీరతెలంగాణ విప్లవపోరాటం - పుచ్చలపల్లి సుందరయ్య - పేజి - 410, 411
18. ,, ,, - పేజి - 420
19. ఐ. ,, - పేజి - 428,429
20. లెనిన్ 5- 1. లెటర్ ఫ్రమ్ అఫార్ పేజి - 351
21. వర వరరావు - తెలంగాణ విమోచనోద్యమం
22. ,, ,,

23. డి. ఎమ్ ప్రేమావతి - దాశరథి రంగాచార్య నవలల సవిమర్శక పరిశీలన జనపదం, పేజి-174

24. కోడూరి శ్రీరామమూర్తి - తెలుగునవలా సాహిత్యంలో మనోవిశ్లేషణ, అభ్యుదయ - పేజి - 19

25. ఇంగ్లీషు హిస్ట్ డీస్ అండ్ సెక్స్ థీరీస్ - పేజి - 56

26. పి. సంజీవమ్మ - తెలుగు నవలల్లో సామాజిక విశ్లేషణ - పేజి - 311

27. నవలారంగం - సరికొత్త అభిప్రాయ - స్రవంతి, పేజి - 27

28. డి. రామలింగం - దాశరథి రంగాచార్య - ఎ క్రానికల్ ఆఫ్ తెలంగాణా లైఫ్, ఇండియన్ లిటరేచర్ మే, జూన్ - 1982.

29. వర వరరావు - తెలంగాణ విమోచనోద్యమం - 389

30. నా చిన్నప్పటి చందమామ, చినగూడురు, ఫిబ్రవరి - 9 - 1991

31. తెలుగు నవలానుశీలనం - యం. సుజాతారెడ్డి - పేజి - 180

32. చెడిపోని రచయిత - 'జాతర' ముందుమాట,

33. భారతి - డిసెంబరు - 1989

34. మాలతీ చందూర్, - స్వాతి - మార్చి - 1986, పాతకెరటాలు, పేజి - 65

35. ఎల్. సంగయ్య - ఆరుద్ర జీవితం రచనలు సమగ్ర పరిశీలన - పేజి - 77, 78

36. కాకర్ల వెంకట నర్సింహం - అరుణతార, ఫిబ్రవరి - 1990.

ం

# ము గిం పు

భారతదేశ చరిత్రలో తెలంగాణ ప్రజా పోరాటాలకు గల ప్రాధాన్యాన్ని నా సిద్ధాంత వ్యాసంలో సప్రమాణంగా నిరూపించటం జరిగింది. తెలంగాణ జన జీవితాన్ని చిత్రించిన ఆత్మకథిక నవలలన్నిటిలో తరతరాలుగా సాంస్కృతికంగాను, ఆర్థికంగాను, సాంఘికంగాను కూడా పల్లెప్రజలు, పట్టణవాసులు, గిరిజనులు అధికార వర్గాల వారిచేత ఎలా అణచి వేయబడ్డారో చిత్రించాయి. క్రూరమైన ఈ దోపిడీ విధానం కారణంగా సమకాలీన ప్రజానీకమే కాక ఆ తరువాత అనేక తరాల వరకు ఆ జాతికి విముక్తి లేకుండా పోయింది. నిజాం పరిపాలనలోని వివిధ అధికార సంస్థలు అమాయకులైన ప్రజానీకాన్ని దారుణంగా పీడించాయి. ఒక విధంగా సంఘటిత ప్రజా పోరాటానికి నాంది తెలంగాణాలో జరిగిందన్నది సత్యదూరం కాదు. తరతరాలుగా అణచివేయబడుతున్న జాతి తలెత్తి, బతకాలంటే అజ్ఞానాంధకారం పటాపంచలు కావడం ప్రధానమని సందర్భానుసారంగా నా సిద్ధాంత వ్యాసంలో ప్రతిపాదించాను. సామాన్య ప్రజానీకంలో చైతన్య ప్రచార సాధనంగా 'సంగం' ప్రాధాన్యతను పాత్రపోషణ సందర్భంగా నిరూపించాను. ఒక జాతిలో చైతన్యం ప్రజ్వరిల్లినపుడు స్త్రీలు సహితం ఏ విధంగా ముందడుగు వేస్తారో నిరూపించాను. తర్వాత కాలాలలోని భారతదేశంలోని సంఘటిత పోరాటాలకు తెలంగాణ ప్రజా పోరాటాలే మార్గదర్శకమని నిరూపించాను.

• • •

# ఉపయుక్త గ్రంథ సూచిక

## ఉపయుక్త గ్రంథ సూచిక

ఆనందమోహన్, పులి,
"వసంతగీతం"
గోదావరి ప్రచురణలు - 1
ఆగస్టు - 1990.

ఆళ్వారుస్వామి, వట్టికోట
"ప్రజలమనిషి" ద్వితీయముద్రణ,
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ - 4, జనవరి - 1963.

ఆళ్వారుస్వామి, వట్టికోట
"గంగు", ద్వితీయముద్రణ
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ - 4, జనవరి - 1974

కృష్ణారావు, భాస్కరభట్ల
"యుగ సంధి"
ఆదర్శ గ్రంథమండలి
విజయవాడ, హేవిళంబి.

కృష్ణారెడ్డి, పరిపల్లి
"ఉప్పెన"
హైదరాబాద్ బుక్ ట్రస్టు
హిమాయత్ నగర్, హైదరాబాద్- మార్చి - 1981.

6. జంగయ్య, బోయ

"జాతర"

సాహితీ మిత్రులు

నల్లగొండ, ఆగస్టు- 1988.

7. జాతశ్రీ,

"సింగరేణి మండుతోంది"

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

హైదరాబాద్- మార్చి - 1988.

8. తిరుపతయ్య ఎం. వి.

"బతుకు"

చతుర, మే- 1987,

సంచిక 4, సంపుటి- 10.

9. దక్షిణామూర్తి, పోరంకి

"ముత్యాలపందిరి"

యం. శేషాచలం అండ్ కం.

ప్రథమ ముద్రణ, మే- 1969.

10. నవీన్

'ముళ్ళపొదలు"

అనసూయ పబ్లికేషన్, వరంగల్- 1973

11. పవన్‌కుమార్, ఎస్.ఆర్

"నల్ల వజ్రం"

ఆ బంపి పబ్లికేషన్స్

గోదావరిఖని, నవంబర్- 1987

12. రంగాచార్య, దాశరథి
" చిల్లరదేవుళ్ళు "
యం. శేషాచలం అండ్ కం
మద్రాసు.

13. రంగాచార్య, దాశరథి.
" మోదుగపూలు "
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజయవాడ- ద్వితీయముద్రణ, అక్టోబర్- 1976.

14. రంగాచార్య, దాశరథి
" మాయజలతారు "

15. రంగాచార్య, దాశరథి
" జనపదం "(రెండుభాగాలు)
నవయుగ బుక్ హౌస్, హైదరాబాద్ , ఆగస్టు, నవంబర్- 1976.

16. రాములు. బి. యస్.
" బతుకు పోరు "
హైదరాబాద్ బుక్ ట్రస్టు, హైదరాబాద్- 1991.

17. రాజయ్య, అల్లం
" కొలిమంటుకున్నది "
సృజనప్రచురణ, హనుమకొండ సెప్టెంబర్- 1979.

18. రాజయ్య, అల్లం

ఊరు"

పి. డి. సి. ప్రచురణలు,

హైదరాబాద్ - మే, 1982.

19. రాజయ్య, అల్లం

" అగ్ని కణం"

విప్లవ రచయితల సంఘం

నెల్లూరు జిల్లా, 21 - 8-1983.

20. రాజయ్య, అల్లం, సాహు

" కొమరం భీం"

పి. డి. సి. ప్రచురణలు

హైదరాబాద్ - ఏప్రిల్ 20- 1983.

21. రామాంజనేయులు, తిరునగరి,

జనసాహితీ సాంస్కృతిక సమాఖ్య,

ఆంధ్రప్రదేశ్ - జూలై- 1986.

22. రామ్మోహనరావు, మహీధర

" ఓనమాలు"

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజయ వాడ - తృతీయముద్రణ - 1980.

23. రామ్మోహనరావు, మహీధర

" మృత్యువునీడలో"

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజయవాడ -

24. వసంతరావు, దేశ్‌పాండె
" అడవి "
చతుర, ఫిబ్రవరి - 1988.

25. శివరామకృష్ణ, బొల్లిమంత
" మృత్యుంజయులు "
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
విజయవాడ — ఏప్రిల్ - 1977.

26. సాధన
" అడవిలో అన్నలు "
అరుణతార పత్రిక
ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్ - 1989.

<u>ఇవేకాకుండా:-</u>

27. ఆనందలక్ష్మి. సి - తెలుగు నవలలో కుటుంబ జీవన చిత్రణం
నవజ్యోతి — విజయవాడ.

28. ఇనాక్. కొలకలూరి— తెలుగువ్యాస పరిణామం

29. కాత్యాయని. విద్మహే - తెలంగాణ పోరాటం - తెలుగుకథ, నవల

30. కాంతారావు. టి. యల్— అస్తిత్వవాద భావధోరణులు
అభ్యుదయ, 1980.

31. కిషన్ చందర్ - క్షేత్రయాత్ర (నవల)

32. కలంబొమ్మలు - వ్యాస సంకలనం

33. కుటుంబరావు, కొడవటిగంటి — సాహిత్యంలో విప్లవోద్యమం - 1971

34. కొమరయ్య. ఎ. — మహీధర నవలలు - సామాజిక పరివర్తనం
(పి. హెచ్. డి. థీసిస్)

35. కృష్ణారావు. వై. వి — ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యానికి ముందు రైతు
పోరాటాలు, రైతు సంఘాలు,
విజయవాడ — 1981.

36. కృష్ణకుమారి, నాయని - నవల - భాష
అభ్యుదయ, జనవరి - 1980

37. ఖండేరావు, కులకర్ణి - హైదరాబాద్ అజ్ఞాత చరిత్రపుటలు,
నవభారతి, 1979.

38. గిరిజనపోరాటకథలు — అడవిలో వెన్నెల
కరీంనగర్ బుక్ ట్రస్టు, కరీంనగర్.

39. గోర్కీ, మాక్సిమ్ - అమ్మ (అను, ఉప్పల లక్ష్మణరావు)
ప్రగతి ప్రచురణాలయం, మాస్కో.

40. చలం, — స్త్రీ (నవల)
సీల్ హౌస్ పబ్లికేషన్స్, హైదరాబాద్,

41. చెరబండరాజు. — మాపల్లె (నవల)
ఏప్రిల్ - 1978.

42. తిరుమలరావు, జయధీర్ - తెలంగాణ రైతాంగ పోరాటం
ప్రజాసాహిత్యం, సాహితీ సర్కిల్, హైదరాబాద్.

43. దక్షిణామూర్తి, పోరంకి - తెలుగు నవల - నూరు సంవత్సరాలు - భాష,
శైలి, మాండలికత - తెలుగు నవల, ఇతివృత్తం, పరిణామం
అభ్యుదయ - 1980.

44. నర్సింగరావు, మందుముల - యాభైసంవత్సరాల హైదరాబాద్, స్మారక సమితి - 1977.

45. నవీన్ - ఆధునిక సాహిత్యంలో విభిన్న ధోరణులు, చైతన్య స్రవంతి
అంపశయ్య (నవల)

46. నాగభూషణశర్మ, యం - తెలుగు నవల కథాకథన శిల్పం - తెలుగునవల - నూరు సంవత్సరాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి - హైదరాబాదు/73

47. నారాయణరావు, గొల్లపూడి - తెలుగు గద్య నవల
ప్రజాశక్తి బుక్ హౌస్ - 1985.

48. నారాయణరావు, కోదాటి - నా చిన్న నాటి జ్ఞాపకాలు.

49. నారాయణరెడ్డి, రావి - వీరతెలంగాణ, నా అనుభవాలు:- జ్ఞాపకాలు
ఆంధ్ర కమ్యూనిస్టు సమితి, విజయవాడ - 1972.

50. హేమావతి. డి. ఎమ్. - దాశరథి, రంగాచార్య రచనల్లో
జనపదం - స విమర్శక పరిశీలన
నవయుగ డిస్ట్రిబ్యూటర్స్, హైదరాబాద్ - 1988.

51. మాణిక్యరావు, వెల్దుర్తి - హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

52. రంగాచార్య, దాశరథి - తెలుగు నవల - పుట్టుక, పరిణామం, అభ్యుదయ - 1980.

53. - పరిశీలన
గౌతమి ఎడ్యుకేషన్ సొసైటీ
సికింద్రాబాద్.

54. రమణారెడ్డి, కె. వి. - తెలంగాణ పోరాట పాటలు
- ఉన్నవ వెలుగు నీడలు
- తెలంగాణ పోరాట సాహిత్యం ,

55. రమాపతిరావు, అక్కిరాజు - తెలుగునవల, దృక్పథం
మహతి.

56. రామానుజరావు, దేవులపల్లి - యాభై సంవత్సరాల జ్ఞాపకాలు,- 1981
- హైదరాబాద్‌లో స్వాతంత్ర్యోద్యమము
- జనార్ధనా పబ్లికేషన్స్, హైదరాబాద్.
- ఆదిమ నివాసులు

- తెలంగాణలో జాతీయోద్యమాలు.

57. రంగనాయకమ్మ, ముప్పాళ - స్త్రీ సేతు, స్వీట్ హోమ్ పబ్లికేషన్స్ విజయవాడ - 1984

58. రామచంద్రారెడ్డి, ఆరుట్ల - తెలంగాణ పోరాట స్మృతులు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్,

59. లక్ష్మీనారాయణ, ఉన్నవ - మాలపల్లి (నవల) ఎమెస్కో, మద్రాసు.

60. వర వరరావు - తెలంగాణ విమోచనోద్యమం,

తెలుగు నవల - సమాజ సాహిత్య సంబంధాలు,

ఒకవిశ్లేషణ,

యువ ప్రింటర్స్ - విజయవాడ.

'ప్రజల మనిషి', ఒకపరిచయం

యుగప్రచురణలు, హైదరాబాద్.

61. వీరభద్రరావు, కొత్తపల్లి - తెలుగు సాహిత్యంపై ఆంగ్ల భాషాప్రభావం

62. వీరభద్రరావు, మాదాల - జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల పాత్ర.

63. వెంకటేశ్వరరావు, గంగినేని - ఎర్ర జెండాలు త్రిలింగ పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 1952.

64. వేంకట కుటుంబరావు, బి - ఆంధ్ర నవలా పరిణామం.

65. వేణుగోపాల్, అమ్మంగి - నవలా రచయితగా గోపీచంద్, జయమిత్ర పబ్లికేషన్స్, హైదరాబాద్ - 1988.

66. వెంకటేశ్వర్లు, పుల్లాభొట్ల - తెలుగు నవలాసాహిత్య వికాసం - 1974.

67. వెంకటరామారావు, కె - ఆంధ్రదేశ చరిత్ర, ఆధునికయుగం,

68. శ్యామలాదేవి చెరుపోలు - విశ్వనాథవారి నవలల్లో ముఖ్యస్త్రీపాత్ర, చిత్రణం, హైదరాబాద్ - 1987.

69. శ్రీరామమూర్తి, కోడూరి - తెలుగు నవల- మనో విశ్లేషణ

అభ్యుదయ - 1980

70. సంజీవమ్మ, టి. - తెలుగు నవలల్లో సామాజిక విశ్లేషణ

71. సరస్వతీదేవి, ఇల్లిందల - భారతీయ నారి, నాడూ - నేడూ -

యువభారతి - 1975.

72. స్త్రీ శక్తి సంఘటన - మనకు తెలియని మన చరిత్ర, తెలంగాణ రైతాంగపోరాటంలో

స్త్రీలు, - హైదరాబాద్.

73. సంగయ్య - ఆరుద్ర రచనలు - సమగ్ర పరిశీలన.

74. సింగరేణి కార్మికకథలు - బొగ్గుపొరల్లో, కరీంనగర్ బుక్‌లింక్స్, కరీంనగర్.

75. సుబ్బారెడ్డి, మద్దూరి - తెలుగులో జాతీయోద్యమ కవిత్వం.

76. సుదర్శనం, ఆర్.ఎస్. - సమాజం - సాహిత్యం - 1972.

- తెలుగు నవల 50 నుండి 65 వరకు,

భారతి - జూలై - 1965.

77. సుందరయ్య, పుచ్చలపల్లి - విప్లవ పథంలో నా పయనం

ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ

- వీర తెలంగాణ విప్లవ పోరాటం - గుణపాఠాలు,

విజయవాడ.

78. సుజాతారెడ్డి, ముదిగొంటి - తెలుగు నవలానుశీలనం

హైదరాబాద్ - 1990.

79. సుబ్రహ్మణ్యశర్మ, మరాఠం - తెలుగు నవల - కొత్తపోకడలు

80. సూర్య నారాయణరాజు - వట్టికోట ఆళ్వారుస్వామి రచనలు ఒక పరిశీలన

(సిద్ధాంతగ్రంథం ఎమ్. ఫిల్, ఓ. యు.)

81. సుబ్రహ్మణ్యం, జి.వి. ఆంధ్రసాహిత్య విమర్శ - ఆంగ్లప్రభావం.

82. హనుమంతరావు, మాడపాటి - తెలంగాణ ఆంధ్రోద్యమము, 1-2
ఆంధ్ర చంద్రికా గ్రంథమాల
హైదరాబాద్ - 1949.

పత్రికలు:-

1. అరుణతార
2. సృజన
3. నూతన
4. ప్రజా సాహితి
5. అభ్యుదయ
6. స్వాతి.

## ENGLISH


1) BHANUMATI. B. - The Development of Local Government in the Nizam's Dominion. M.Phil Thesis, Histoty Department, O.U. - 1980.

2) DESAI. V.H. - Saga of Hyderabad Freedom Struggle, Bharatiya Vidya Bhavan, Bombay - 1990.

3) FORSTER. E.M. - Aspects of the novel. Oliver stally Bass - Penguin Books - 196

4) Rajendra Prasad - The Asif Jah's of Hyderabad, Their rise and decline. Vikas Publishing House Pvt. Ltd., New Delhi - 1984.

5) ROLGH FOX - The novel and the people. Foreign languages publishing house, Mosco - 1956.

6) SRINIVASULU . B. - Role of the Telugu Press in the movement of Cultural Revival in Telengana. M.Phil Thesis in History, O.U. - 1982.

7) SHAKUNTALA RAO SASTRI - Women in epic age Bharatiya Vidya Bhavan, Choupathy, Bombay - 1954.


## ARTICLES


VAIKUNTHAM . V. - Peasants in Colonial South India South Indian History Congress - XI Session, 1-3 Feb. Calicut University, Calicut, 1991.

KHUSRO-A.M. - Economic and Social effects of Jagirdari Abolition and land reforms in Hyderabad 1958.

HARAGOPAL .G. - Political economy of Tribal Movements as reflected in three Telugu Novels - A Note, Paper Presentation, Vijayawada - 1991.

Telugu Novel - Yuvabharathi - Volume I - 1975.

A preparatory note - Introducing fifty telugu novels.

ARTICLES BY SUDHAKAR REDDY B.K. IN DECCAN CHRONICLE (SUNDAY MAGAZINE)

1) Roots of agrarian unrest I, II
2) Chirag Ke neeche andhera
3) The seed of liberation
4) Hyderabad a flash back.
5) From two eyes to two hands.
6) Star in the eye
7) Reforms - After the blood and sweat.